శ్రీ

# ఆంధ్రసాహిత్యపరిషత్పత్రిక

## కాకినాడ

రెండునెలల కొకసారి ప్రకటింపఁబడును.

(Journal of the Telugu Academy.)

సంపుటము. ౩౮. { విరోధి. చైత్ర-భాద్రపదములు } సంచిక ౧-౩.



కాకినాడ

పరిషత్కార్యాలయమునఁ బ్రకటింపఁబడినది.

చందా, పోస్టువ్యయములతో సంవత్సరమునకు రు ౩-౦-౦.

1949-50.




# ఆంధ్రసాహిత్యపరిషత్పత్రిక

## కాకినాడ

రెండునెలల కొకసారి ప్రకటింపఁబడును.

## (Journal of the Telugu Academy.)

సంపుటము. ౩౮. { విరోధి. చైత్రి-భాద్రపదములు } సంచిక ౧-౩.



కాకినాడ

పరిషత్కార్యాలయమునఁ బ్రకటింపఁబడినది.

చందా, పోష్టువ్యయములతో సంవత్సరమునకు రు ౩-౦-౦.

1949-50.

# విషయసూచిక.

శ్రీ వాణీ గిరిజాశ్చిరాయదధతో వక్షోముఖాఙ్గేషు యే
లోకానాంస్థితిమావహ న్త్యవిహతాం స్త్రీపుంసయోగోద్భవామ్
తేవేదత్రయమూర్తయస్త్రిపురుషా స్సంపూజితావస్సురై
ర్భూయాసుః పురుషోత్తమామ్బుజభవశ్రీకన్ధరాశ్శ్రేయసే.

# స్వవిషయము.

పరిమళపత్త్రికను ప్రకటించుట కొన్ని యనివార్యకారణములచే కాలస్యమైనందులకు సహృదయులైన పాఠకులు క్షమింతురుగాక.

ఈ పత్త్రికయందు బద్దెనరేంద్రుని నీతిసారముక్తావళిని ప్రకటింప నారంభించితిమి. ఇది యముద్రితమగు నొక ప్రాచీనగ్రంథము. శ్రీ మానవల్లి రామకృష్ణకవిగారు దీనిని ప్రథమమునఁ బ్రకటించి యాంధ్రలోకమునకు బరమోపకార మొనర్చియున్నారు. వారి ముద్రణయు, చిత్రాడలో ప్రకటితమైనట్టియు ముద్రితప్రతులును, మా భాండాగారమునందలి తాటియాకు ప్రతియు దీని కాధారములైనవి. మఱికి సింగనార్యకృతమగు సకలనీతిసమ్మతమున నుదాహరింపఁబడిన పద్యములతో నీ గ్రంథభాగములను సరిచూచి పాఠభేదముల నిచ్చితిమి. గ్రంథము లభించినరీతిని ప్రకటించుటయే మాయుద్దేశము. పండితులిందలి గుణదోషములవిమర్శించి సంస్కరించుకొందురు గాక.

సాహిత్యవిమర్శనములందు విషయము ప్రధానముగాని వ్యక్తి దూషణము గాదు. ఎన్నడో సాహిత్యప్రపంచమున తమ కీర్తిని సారము భాషాసేవ మొనర్చి కీర్తిశేషులయిన శ్రీ వేదమువారి యొక్కయు తదితర ప్రాచీన పండితబృందముయొక్కయు పాండిత్య నిరసనాపూర్వకముగ నింకను బత్రికలందు వ్యాసములు ప్రకటింప బడుట కడుంగడు శోచనీయము. శ్రీ వేదమువారు నేటివిమర్శక బృందమునకు బాడితులే గాకపోవచ్చును, వారి రచనలు దోష పూరితములు గావచ్చును. అయినను వారినింకనుదడవి నిందింపనేల? శ్రీ వేదమువారును యితర పండితులు నొండొరుల గ్రంథములపై తీవ్రవిమర్శనము గావించిన కాలము నొక వాదోపవాద యుగ మనవచ్చును. వారి సారస్వతసంఘర్షణముల నాంధ్రలోక మున నొక యపూర్వమగు నలజడి కలిగినది. పెక్కు గ్రంథము లా దినములలో టీకలతో, వ్యాఖ్యానములతో బ్రకటింపబడినవి. నేడాంధ్ర గ్రంథముల జదివి పాఠకులు రసాస్వాదన మొనర్పగలు గుట వారి వారి యమూల్యగ్రంథ ప్రకటనమువలనే యనుట మనము విస్మరింపదగినది కాదు. వారి ప్రకటనములగల దోషముల మన ముచితరీతిని సంస్కరింపవలెను గాని వారిని నిందించుటతగదు. మఱి యొక విషయము. ఒకే గ్రంథమును పలువురు బ్రకటించుటలో నన్యోన్య దూషణ మేటికి? పూర్వ ప్రకటిత గ్రంథములగల దోషముల సంస్కరించి మాగ్రంథమున మెఱుగుపెట్టితిమని వ్రాసి కొనిన జాలదో? ఇంతకును భాషావిషయముల నిదమిత్థమని నిర్ణయింప గలుగుటయు సుకరము కాదు. కొన్ని యాధునిక విమర్శనముల జూచుటచే మాకుగలిగిన యనుతాపమును పండితలోకమున కెఱుగ బఱచుటకై వ్రాసితిమి. యిట్లు తీవ్రవిమర్శనానలసంతప్తులై కాహోలు కవితాప్రపంచమున మహాకవులు సైతము

తే. బోధ మల్పంబు గర్వ మభ్యున్నతంబు
శాంతి నిప్పచ్చరంబు మచ్చరము ఘనము
కూప మండూకములుబోలెఁ గొంచె మెటేఁగి
పండితంమన్యులైన వైతండికులకు.

తే. నికటమున నుండి శ్రుతిపుట నిష్ఠురముగ
నడరి కాకులు బిట్టు పెద్దఱచినప్పు
డుడిగి రాయంచ యూరక యుంట లెస్స
పైఁడి కాకన్న పెందేసిఁ జనుట యొప్పు.

అని పరాకరణ చెప్పుచుండిరి. భర్తృహరియు దన సుభాషితమున

శ్లో. బోద్ధారో మత్సరగ్రస్తాః
ప్రభవః స్మయదూషితాః
అబోధోపహతాశ్చాన్యే
జీర్ణమఙ్గే సుభాషితమ్.

అని వ్రాయవలసివచ్చినది. విమర్శకులు న్యూనతాపాదకము లగు నిందావాక్యములవదలి వాఙ్మయవిషయముల మాత్రమే విమర్శింపవలయునని నా యాశయము.

## గ్రంథస్వీకారము.

1. అభిషేకనాటకము:— శ్రీ బులుసు వెంకటేశ్వరులు గారిచే రచింపఁబడినది. వెల రు 2—0—0 లు.

ఇది సుప్రసిద్ధమైన నాటకమునకు నాంధ్రీకరణము. గ్రంథకర్తలు పాఠకులకు చిరపరిచితులు. అష్టావక్రచరిత్రము అహల్యా గౌతమీయము మను పద్యకావ్యములను, మహాపురుషులు, శ్రీ మహాత్మా జీవిత కథామృత మను వచన గ్రంథములను వీరిదివఱలో రచించిరి. దిఙ్నాగకృతమగు కుందమాలను గూడ నాంధ్రీకరించిరి. వీరు సులభమగు శైలిని దమ గ్రంథముల రచించియున్నారు. ఆంధ్రీకరణము మూలానుసరణముగ నున్నది. గ్రంథమున కుపోద్ఘాతముగ భాసమహాకవినిగూర్చి కొన్ని విషయములు విపులముగ జర్చింపఁబడినవి. తిరువనంతపుర నాటకముల కర్త సుప్రసిద్ధప్రాచీననాటకకర్తయగు భాసుఁడే యనియు నతనికాలము క్రీ. పూ. 4,5 శతాబ్దములై యుండుననియు నిర్ధారణ మొనర్చిరి. కాలనిర్ణయమున భిన్నాభిప్రాయములు గలవు. వీరి నిర్ణయానుసారము భాసుఁడు పతంజలికి పూర్వుఁడును పాణినికి కొంచెము తరువాతి వాఁడునగును. అందుకు గొన్ని యడ్డంకులు గలవు వానిని దెలియఁగోరువారు భాసునిగూర్చి వ్రాయఁబడిన గ్రంథములఁ జూడనగును. గ్రంథకర్తలు విశేషపరిశ్రమ మొనర్చి భాసుని గూర్చిన వాదోపవాదముల సంగ్రహముగను స్పష్టముగను మనకు దెలిపియున్నారు. వీరి యాంధ్రీకరణమును పాఠకులకు దెలుపుటకై రెండు పద్యములు:—

మ. రమణీయంబగు నీ యశోకవనిలో రాజిల్లు పత్రంబు పై
తను మందోదరి కూడఁ బ్రాణపతి సౌందర్యంబు వీక్షించు న
న్నెమకంబో ర్తిన్, పరిమళానిలాభంబు లతలన్ బాఁ ద్రుమంబున్ యథే
చ్ఛము పోకన్ పెఱికించి పెట్టినని ధ్వంసంబాటయాశ్చర్యమా. (3-1)

చ. అసిత భుజంగమంబు సరియౌనన బోలిన యొక వేణితో
వసపసుపట్టి నెన్నడుము పెత్త్రివిభున్ దలపోయుచుండమ
చ్ఛ్వసితము విస్ఫురాంతము వక్త్రముతో గృశ దేహయష్టినిం
పెనఁగును మా త్రజమున పెండి సాతసమూల మోహమునన్. (2-7)

(శ్రీ) ద్రావిడ భాషా సంబంధములు — దేశి. మదరాసు విశ్వవిద్యాలయాంధ్ర ప్రధానోపన్యాసకులగు శ్రీ కోరాడ రామకృష్ణయ్య ఎం. ఏ. గారిచే వ్రాయబడినది. వెల రు 2—8—0.

ఆంధ్రభాషాస్వరూపవిమర్శకప్రపంచమున శ్రీ రామకృష్ణయ్యగారిని వారి అమూల్యమగు వ్యాసములను జదువని వారుండరు. వీరు ద్రావిడభాషాస్వరూపనిర్ణయపరిజ్ఞానమున సిద్ధహస్తులు. ఆంధ్రము, తమిళము, కన్నడము, తుళు మొదలగు ద్రావిడ భాష లొకకుటుంబమునకు జెందినవనియు, నాకుటుంబము సంస్కృతాది భాషాకుటుంబమునకు భిన్నమనియు వీరు శాస్త్రీయముగ విమర్శకాగ్రేసరులతో నేకీభవించి, యా సిద్ధాంతములను స్పష్టముగ నిరూపించుటకై భాషాచరిత్రము, సంధి మున్నగు గ్రంథములను, పెక్కు వ్యాసములను బ్రకటించిరి. ద్రావిడభాషాకుటుంబముకూడ సంస్కృత ప్రాకృత భాషాజన్యమను వాదమును లేకపోలేదు. వాదోపవాదముల సారమును భాషాస్వరూప విమర్శకు లెఱుంగుదురు. ఈ గ్రంథమున గల వ్యాసము లిదివఱకే భారతి మున్నగు పత్రికలలో వెలువడి యున్నను వానిని దగురీతిని సంస్కరించి గ్రంథరూపమున నొక విలక్షణత గలుగునటుల కూర్పఁబడినవి.

సంస్కృతాద్యార్యభాషాసంప్రదాయముల ననుసరించినపద్ధతి మార్గపద్ధతియనియు, నాంధ్రము, తమిళము మున్నగు దక్షిణదేశభాషల నాయాభాషాస్వరూపముల నెఱిఁగి యేర్పడిన పద్ధతి దేశిపద్ధతి యనియు వ్యవహరింపఁబడుచున్నది. ఆంధ్రకన్నడభాషల నేఁడు ప్రకటితమగు సారస్వతమున మార్గపద్ధతియే హెచ్చుగ గన్పడుచున్నను దేశిపద్ధతి ననుసరించు యక్షగానోదాహరణములు, షట్పదులు, ద్విపదలు, ఏలపాటలు, పదములు మున్నగునవి పెక్కులు గలవు. కేవలము భాష యందేగాక ఛందస్సునందు నవి విలక్షణమార్గముల నడచినవి.

ఈ గ్రంథమున భాషాలక్షణములను వ్యాసమున గ్రంథకర్తలు తమ వాదానుసారము ద్రవిడభాష లేకకుటుంబజనితములని నిరూపించుటకు పెక్కు యుపపత్తుల నిచ్చియున్నారు. ద్రవిడభాషావిశేష లక్షణములు సోదాహరణముగ నిందు నిరూపింపఁబడినవి. వీనితో నేకీభవింపని ప్రాకృతజన్యవాదులు పైకొమిందలి విషయముల బాగుగ గమనించి తమ తమ సిద్ధాంతముల బలాబలములను విమర్శించుకొన వలసియున్నది. సారస్వతలక్షణములు, ఛందస్సాహిత్యరీతులు మున్నగు నితర వ్యాసముల జాను తెనుఁగున గల ద్విపదలు, పాటలు మున్నగు వాని ప్రత్యేకత చర్చింపఁబడినది. కేవలము మాత్రాగణబద్ధములగు గేయములు సంస్కృతాదిభాషలయందును కొన్ని గలవు. శ్రీ రామకృష్ణయ్యగారు చిరకాలపరిశోధనాఫలితముగ భాషాస్వరూపమును గూర్చి వ్రాసిన విషయము లమూల్యములు. అందలి గుణదోషనిర్ణయము నకు భాషాస్వరూపవేత్తలే ప్రమాణము.

# అనంతుని ప్రశస్తి

(విద్వాన్ రావూరి దొరస్వామిశర్మ కవి)

అనంతామాత్యుండను పంచమవేదమైన భారతము దెనుంగు బాస నభిరామముగా రచియించినట్టి యజ్ఞసేనచరితాంకు తిక్కకవి నాయకుండాదట చొప్పి భవ్యభారతీ ... కేళనిన్న కవిరత్నము. ... 

అనంతుని ఛందోదర్పణము తెలుగు కృతులకన్న ప్రాంధ్రివాఙ్మయమున నెక్కువ వన్నెకెక్కినది. ఇక్కవి తరువాతి లాక్షణికులెల్ల రచే బేర్కొనబడియె. చిత్రకవి పెద్దన 'త్ర్యక్షవరప్రసాద కవితాధ్వని వేములవాడ భీము నత్యూర్జితభక్తివిస్ఫురదనంతు ననంతుని' నని తన లక్షణసారసంగ్రహమున లాక్షణిక కవిస్తుతి పద్యమునం బేర్కొనియె

మరియు బెద్దన యితనిఛందమునే చాలవఱ కాధారముగా గొని గ్రంథము రచించె. ముద్దరాజు రామన కవిజనసంజీవనిలో సఖండాఖండబిందుప్రసక్తమున ననంతుని మతమును విమర్శించెను. ఇంక నేయే తావుల ననంతుని బేర్కొనెనో ప్రస్తుత ముద్రిత కవిసంజీవని యసమగ్రమగుటచే జెప్పవీలులేదు. సులక్షణసారములో లింగమగుంట తిమ్మకవి యనంతుని ఛందములోని యనేక పద్యములు గ్రహించెనని కవుల చరిత్రలో వ్రాయబడియున్నది. ఇది యముద్రిత సులక్షణసారవిషయము. ప్రస్తుత ప్రచారములోనున్న ముద్రిత సులక్షణసారమున రమారమి 40 పద్యము లనంతుని ఛందములోనివి యెత్తి వ్రాయబడియున్నవి. ఇవ్విషయము నారచించిన సులక్షణసార విమర్శలో స్పష్టముగా నిర్దేశింపబడియున్నది.

అప్పకవీయమున ఛందోదర్పణ పద్యములు పది గైకొనఁబడి యున్నవి. (చూ. అప్పకవీయములోని యుదాహృత గ్రంథముల పట్టిక). ఇందే మరి పూర్వగ్రంథముల సంగ్రహమున ననంతుని ఛందము పేర్కొనఁబడియె. పంచాశద్వర్ణనిర్ణయసందర్భమున ననంత మతము ఖండింపఁబడియున్నది. భీమన పలుచెప్పె ననంతామాత్యుండు చేసెనుగ జాతులిరువదినాల్గని జాతిపరిచ్ఛేదాది యందుఁ గలదు. పెండియుఁ బద్యపరిచ్ఛేదాదియందు వారధుత్తుండగు భీమసత్కవి ననం తామాత్యుని, పెద్దపద్యరుచిం బాతనిఁ గాచిరాజు బసవప్పన్ భైరవప్పన్ శ్రీధరున్ బరమాత్మ్యోపమంబుల మదింపలంచి చెప్పంబూనితిన్ వారిచేత రచింపబడినట్టి ఛందములు మరినెల్ల నందముగా" అను పద్యమున ననంతుఁడు స్తుతింపబడియె

సర్వలక్షణసార సంగ్రహకర్త కుందుమంచి తిమ్మకవి యనం తుని యర్ధబిందు ప్రాసపద్యమును జర్చించియున్నాఁడు. ఇతఁడే యందే రెయొకచో భోజరాజీయ పద్యము స్వీకరించెను.

కస్తూరిరంగకవి యానందరంగరాట్ఛందమున నప్పకవిని పేర్కొనఁడయ్యెఁగాని యనంతునిఁ బేర్కొని, యాతనిఛందములోని పద్యములఁ బెక్కింటి నుదాహరించె "చనుసుత్రామ గంధాధర్వణ మాను మదనంతనకవి రాక్షసజయదేవనుత శ్రీధరగోకర్ణ నీలకంఠాది భీమన చ్ఛందంబుల్" అను పద్యములో దశవిధచ్ఛందంబులం దనంతచ్ఛంద మొకటిగాఁ బరిగణింపఁబడియున్నది. పెండియు ననంతచ్ఛందమున నిరువదినాల్గు జాతులున్నట్లు, ఆర్యాగీత్యాదులు చెప్పఁబడినట్లు పేర్కొనఁబడియె. రంగకవి ఛందోదర్పణమునుండి ౩౩ పద్యముల గ్రహించియున్నాఁడు. అనంతచ్ఛందములో నివిగా నందుఁ బేర్కొనఁబడిన యీ క్రింది నాల్గు పద్యములు ప్రస్తుత ముద్రిత ఛందోదర్పణ మునఁ గానరావు.

(1) ధాత్ర్యామోక్షప్రద యను నిలువరింపఁ డుఖములు (రంగ-2-134)

(2) ఓఁ దివిముఖముత్తరగ హాసింపఁ దెనసి (రంగ-2 135)

(3) పద్మాక్షసమానయుగ (రంగ-3-110)

(4) కృష్ణుఁ డిచ్చె నాలుగేసి కోట్లు (రంగ-3-259)

మొదటి రెండు పద్యములలోని విషయము పరికింప ఛందోదర్పణమున నవియుండవని స్పష్టమయ్యెను. మూఁడవ పద్యము కథా సందర్భమున నేదో కావ్యమునకుఁ జేరినదిగాఁ దోఁచెడి. ఆపద్యము పూర్తిగ క్రింద రచించెద.

క. పద్మాక్షసమానయుగ మున

పద్మావతిఁ బొంది ధరణిపాలక సుతుఁడు

ద్యునోత్సవంబునఁ దనముఖ

పద్మములు నలరించెననుచుఁ బరిజనులలరన్.

ఈపద్యత్రయమే గ్రంథస్థములో? నాల్గవది కావ్యచింతామణిలోనిదని యప్పకవి చెప్పెను.

రాఘవపాండవీయవ్యాఖ్యలో 'ప్రథమాంత విభక్తులపై' అను ననంతచ్ఛందః పద్యమును రెండుచోట్లను, పోతిమిశ్రమునకు లక్షణముగా 'తీవతీఁగయను' చను పద్యమును ముదరాజు పెదరామన యుదాహరించెను. తీవతీఁగయను పద్యమునేఁటి ఛందోదర్పణమున లేదు. ఆపద్యము శైలిచే కృష్ణసంబోధనము పరికింప ననంతుని పద్యముగా నుండవచ్చునని తోఁచెడి. అట్లున్న చతుర్థాశ్వాసమున వ్యాకరణభాగములో నుండును. చిత్రకవి యనంతన 'ప్రథమాంత విభక్తులపై' నను పద్యమును దన హరిశ్చంద్రనలోపాఖ్యాన వ్యాఖ్యలో నుదాహరించె.

మఱి యింకఁగొందఱు లక్ష్యగ్రంథములలో నితనినుతించిరి. చారు చంద్రోదయకర్త చెన్నమరాజు 'అధికలక్షణసమ్మతై తనర్చు భైరవునవంతు భీమునిఁ బ్రశంసచేసి' యని వ్రాసెను.

'నన్నయభట్టు భీమన యనంతుఁ డథర్వణుఁ డాకృ-ష్ణ...' అని
కవిసత్తములచే ఛందశ్శాస్త్రకారులయినవారిగా పెద్దన పేర్కొనెను.
ఇంక ననంతుని గురించి చెప్పవలెనా! శ్రీనాథుఁడు, పోతన, నిశ్శంక
కొమ్మన, మడికిసింగన, జక్కన, గౌరన మున్నగు కవులు ననంతుని
తునికి సమకాలికులు. అనంతామాత్యుఁడు లాక్షణికుఁడు ప్రబంధ
కవియునై విశ్వవిదితకీర్తిఁ బొందినట్టి యుభయగ్రంథకర్త కీర్తిశరీరుఁడు.

—ఛందోదర్పణోపోద్ఘాతపరామర్శనము—

శ్రీ గిడుగు వేంకటసీతాపతిగారు తమ యుపోద్ఘాతమునఁ జర్చించిన విషయములు కొన్నిటితో నాకు్ఐకమత్యం లేకపోవుచున్నది. ఆయంశములను నాయభిప్రాయకారణములను గ్రిందఁదెలిపెదను.

(1) సీతాపతిగారిట్లు వ్రాసిరి "అనంతుఁడు భీమకవినిగాని కవిజనాశ్రయమునుగాని ఎరిగియున్నట్లు కనబడదు. అనంతుని ఛందోదర్పణమును ఎదుటనుంచుకొని అప్పకవి కొన్ని వృత్తములకు లక్ష్యములు వ్రాసినట్లు స్పష్టముగా కనిపించుచున్నది...... ఈలాగున అనంతుడు కవిజనాశ్రయము ఎదుటనుంచుకొని తనఛందోదర్పణమును వ్రాసియుండునేమో అని ఎంత పరిశీలించిచూచినను పద్యములలో పోలిక ఎక్కడనయినను కనబడలేదు" (6-7 పుట)

భీమనానంతనల పద్యములనుఁ బోలికలున్నవని యీక్రింది పద్యములవలన స్పష్టపడును:—

క॥ వ్రాద్యావనపద్యకావ్యము
గద్యము పద్యమని చెప్పఁగా ద్వివిధముగున్
గద్యంబ పాదపదవిక
రద్యోతిత వచనసాంద్రరచనలఁ జెల్లున్.

క. నాలుగు పాదంబులచే
నాలుగు ప్రావళ్లు గూడినం బద్యము

పద్యావళియును నిరుదెలుంగున
నోలిని వృత్తములు జాతులును దగం గృతులన్.

క. కమనీయ వృత్తములు గణ
సమక నిబద్ధములు జాతులు సమాత్రో
సమక నిబద్ధములగు నొ
క్క మాత్ర లఘువై ద్విమాత్రకము గురువయ్యెన్.
(భీమన ఛందము-సంజ్ఞాధికారము)

క. హృద్యంబుగఁ గవితచెప్పిన మెప్పిదెఁ గృష్ణా.

సీ. వరఁగుఁ గవిత గద్యపద్యంబులన పేర
కల్పనంబువలదు గద్యమునకు
పాదనియతినొప్పుఁ బద్యంబు వియు వృ
త్తములు జాతులనఁగ నమరుఁ గృష్ణ

క. వృత్తంబులు గణబద్ధము
లుత్తమములు జాతులెల్ల నొప్పఁగ మాత్రో
యుత్తంబులు లఘువనఁ బడు
నొత్తమ యొకమాత్ర గురువనొప్పు ద్విమాత్రన్.
(అనంత-1ఆ-5, 6, 7 పద్య)

సీ. మొదల నమనిన మొదలుకడ నొదవు వెనుక
భజస లగునట్లు లఘువ్రము బరఁగెనేని
యరతలగు నట్లు మార్చేసి గురువులవి
లఘువులున్నను మగణంబు నగణమగును॥
(భీమ-సంజ్ఞ-16-పుట క్రింది పాఠము.)

గీ॥ గురులఘువులోలి మూఁడేసి కూర్చి గణము
లాది మధ్యావసానంబులందు గురువు
లొందు భజసలు లఘువు లొందు యరత
లనఁగ నయ్యష్టగణము లొప్పును మనుజుఁడ. (అనంత-2-12)

క. కోపవతి గురువు లఘువు లఘువు గల్గు
నీపదఃషట్పులు గల దీర్ఘము లనగ నగు దీర్ఘ
స్వరయుతమై యనుస్వారగా
పరములు తద్గణము రెండుగా నెన్నంబడున్. (భీమ-ఛం-21)

క, గురువును లఘువును లఘుత్రయము
సరవిన్ హావ (గురు గలలు గురులఘు సంజ్ఞల్
వరుసన గగ లల గణములు,
కరయుగ వర్ణములు ద్విగుణమై యొప్పారున్. (అనంత-1-15)

(భీమన చెప్పిన గురు లఘు పునరుక్తిని దీసివేసి గలలు గురు లఘు సంజ్ఞలని యనంతుఁడు మార్చి వ్రాసె)

గీ. ఙాకు వడిచెల్లు రత్నకంకణ మనంగ
ఞాకు వడిచెల్లు బర్హి పింఛంబనంగ
ణాకు వడిచెల్లుఁ గనకమండప మనంగ
నాకు వడిచెల్లు దివ్యగంధంబనంగ
మాకు వడిచెల్లు విజిత కంబరుఁడనంగ. (భీమ-ఛం-69)

ణాకు నిట నాల్గు చెల్లుఁ ఖాండవవనేశ
నాకు నిటనాల్గు చెల్లుఁ గందర్పజనక.
మాకు నిట నాల్గుచెల్లు సంపదలరాజ. (అనంత-1-116.)

(ఙా, ఞా ల తోడి శబ్దములు లేమిం జేసి యనంతుఁడవి మానెను.)

క. ధర జ ఝ లను నీ రెండ
క్షరములు విస్తృతి లేని శబ్దము మొదలన్
మరి అలవములను నేన
క్షరములు తమ తమ కొల్లు కమలాధీశా. (భీమ-ఛం-72.

క. ధర నొక్కటి నల్లై తగు రగణము అనలు (అనంత-1-118.)

(చతుర షట్కల వ యిట్టి భిన్న పాదములుగలవు గాని పై పాదమే పెద్ద నానందాంబు లాడించుటచే నదియే గ్రాహ్యము.)

వినయంబు విద్యాంబు పెంపు జ్ఞానమున్. (భీమ-వృత్త-7.)
వినయంబు బొనరిం పన గ తువటన్. (అనంత-2-13.)
ఉద్యన్నాత్రగాజాక్షి బైనన్
విద్యున్మాలావృత్తంబయ్యెన్. (భీమ-వృ-25.)
మాద్యద్భక్తి నాగాంగనాక్షిన
విద్యున్మాలా వృత్త బొప్పున్. (అనంత-2-22.)
చిత్రజోపమ బాలముఖి
వృత్తమయ్యెను రసపలన్. (భీమ-వృ-32)
చిత్రజాతుని గురునికై ...
పొత్తుగా మాలముఖి గుణన్. (అనం-2-24)
మత్తావృత్తంబగు మాధనంబు
ద్యత్తేజ స్వీగయుతముగాగన్. (భీ-వృ-37)
మొత్తంబారున్ మభనములు నిర్వ్యా
దాత్తంబై సన్నుతిగ కారా
మత్తావృత్తంబగు మహీగృష్ణా. (అనంత-2-27)
నందితప్రియరసంబుపై రవం
బొంది వచ్చిన రథోద్ధతంబగున్. (భీమ-వృత్త-44)
నందగోపవరనందనున్ రమా
నందు బ్రస్తుతియొనర్చి మన్మతిన్
అందమై రసర వాహ్యాయంబు లిం
పొందజెప్పిన రథోద్ధతంబగున్ (అనంత-2-37)

సమాజ్వ్యలాంగా [illegible]
నవుర్వ వంశస్థ [illegible]

(భీ.వి.-వృత్త-54)

నమోనమో దేవ[illegible] వంశస్థ వి
రామనుజుశ్రీలన్, [illegible] రేఫయున్ అన[illegible]-499
జలరుహవక్త్ర [illegible] నొనరప్ప [illegible]
జప్పున్ (భీమ-వృత్త-56)
తెలిగి [illegible] వృత్తనిగాతిన్.
(అనంత-2-46)

అనంగ సన్నిభ రుచి[illegible]
ఘనంబుగా జభస [illegible] (భీమ వృ-64)
అనంగకోటి విలసద[illegible] వైష్ణవున్, ... ...
కనన్ జభంబులు సజ[illegible]తిన్ (అనంత-2-61)
పారంబుగాఁ దభ జజంబు వసంత రాజా
శారా వసంతతిలకంబగు గా[illegible]తంబై (భీ-వృ-69)
ధీరోత్తముల్ గిరియతిర్ తభజాగగల్ పెం
పార వ్వసంతతిలకాఖ్య మొనర్తురొప్పన్ (అనం-2-63)
ననరసలగముల్ పెనంగిన పద్యశ్రో
ధన వినుమవరాజితంబగు రేచనా (భీ-వృ-70)
చనుననయుతమై రసంబు లగంబులై
తనరఁగ నవరాజితం బహిరాద్యకృతిర్ (అనం-2-66)
శ్రీనివాస రసభావలిఁ జెంది గగంబుల్
భూనుతంబుగ నొడంబడి భూనుతమయ్యెన్ (భీ-వృ-74)
శ్రీనివాస పురుషోత్తమ సింధువిహారా
భూనుతంబు రసభాగఁబొందిగ యుక్తిన్ (అనం-2-68)

జరల్ జరల్ జగ ముగూడఁ [illegible] రేవ [illegible]
స్ఫురద్వీరాసమై [illegible] పంచచామరన్.
(భీ[illegible]-వృ [illegible]-పుటక్రింది పాఠము)

సులక్షణసారములో నిప్పద్యమే [illegible] నిట్లుగలదు.
('జరల్ జరల్ జగంబుగూడ [illegible] [illegible] [illegible] వీర పంచచామరంబగున్' [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible])

జరేఫలుగ జరేఫలన్ [illegible]
ప్రరూఢమైన [illegible] [illegible]-2-76)
కడిమిగ [illegible] [illegible] [illegible]
శదళముఁ [illegible] [illegible] [illegible]-87)
పదునయిదు రఘుత్రులను [illegible] [illegible]
బదిమగు నడ విరతియు [illegible] [illegible]
బాదవిహారినుతులఁ [illegible] [illegible]
శదళముఁ [illegible] [illegible] (అనం[illegible]-2-84)
శ్రీరమణీ ప్రియమల్లియరేచ విశిష్ట [illegible] [illegible]
ఘారసమంబుల [illegible] బగు [illegible] [illegible]
(శ్రీ-[illegible]-108)

(ఘారసమంబుల [illegible] [illegible] [illegible] [illegible]-అని సులక్షణ సారస్థపాఠము)

[illegible]కిరీట ముఖాభరణాంచిత [illegible] శ్రీ[illegible] ఘాఘాసమంబుల భానువిరామము [illegible] (అనం-2-95)

పంచశరాభ [illegible]పుణ్యా [illegible] [illegible] పరిమితమైనన్.
[illegible] [illegible] [illegible]
[illegible] [illegible] (భీమవృ-[illegible])

అం[illegible] తల్లి[illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible]డన్
[illegible] [illegible] [illegible] [illegible] [illegible]విమొఱ్ఱి [illegible]

మహా [illegible]మొంచెన్ (అనంత-2-1[illegible]1)

ధీ[illegible]సారత[illegible] [illegible] స్థిరగుణా! [illegible] [illegible] భుజంగ
విజృంభితా

[illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible]సనవరతాంబై
[illegible] తంబుగాన్ (భీమ-వృ-128)

శ్రీ[illegible] [illegible]ంచెన్ జంగమముల్ సనాతనం
జ:దరేఫసలాన్ జగన్

ఘో[illegible] [illegible] [illegible] [illegible] [illegible]గున్
భుజంగ [illegible]విజృంభితన్ (అనంత-2-114)

పజ నొ[illegible] [illegible] [illegible] [illegible]

[illegible]సి [illegible] నొ[illegible] కి[illegible]

స్పదని[illegible] వి సుకవివరులు [illegible]

డుదు [illegible] బహుశ్రుతులు [illegible] (భీ-వృ-130)

పదునొ[illegible]డు [illegible] [illegible]ములు గదిసి [illegible]

[illegible]దితము[illegible] బుధులు వలుకుదురు లయహారిన్ (అనం-2-188)

వారశ్రీసంసేవ్య[illegible]తాగా, [illegible]రంబునిత్తా జగగస్వరూపం
బారంగం బూర్వాపరార్ధంబులైనన్ నారీప్లుతంబన్నది నామ
[illegible]రమ్యన్ (భీమ-వృ-184)

క్షీరోదన్యస్తమధ్య గేహా[illegible]తాగా, సారంబునుత్యుత్తతజల్గంబున్
బూరింపంగా[illegible]ముల్ రెంటరెంటన్, నారీప్లుతంబమ్యో
ననంతమూర్తీ (అనం-2-120)

చారిత్రనిదాన తజావములు, ధ్రువమ్యో సకారచతుష్కముతో
నారంగఁబడ నష్టభయార్ధములన్, విరచింపజనోహార వృత్త
మాగున్ (భీమ-వృ-188)

ధాత్రీరాజరమేశ తేజుఁ [illegible] ప్రసన్ను [illegible] సహితమ్మునతోఁ
సారంగ నగంబులు [illegible] సద్విధరా.
(అనం-2-121)

రవి దివిజ రాజ [illegible] రాజ [illegible]
కువలయప్రియు లిప్పుడుఁ గూడ [illegible]
నవిరళముగఁ బ్రావడి [illegible] ధరలోనఁ
గవిజనశ్రేయుఁ [illegible] సన్నుతి [illegible]
(భీమన-జాతి-27)

రవితుల్య [illegible]
రవి సుధాకరలోచన రాజరాజవర సరోజ
రవికులేశుఁ గొలుతు [illegible] ధాత్రి
నవిరళంబగు మధురా [illegible] పద్యములు (అనం-3-42)
ఇంద్రగణములు మూఁడిన [illegible]
చంద్రాస్య ద్విపదకుఁ జనుఁ జెప్ప రేక. (భీమ-జాతి-30)
ఇంద్రులు మువ్వురు నినుఁ డొక్కరుండు
సాంద్రమై యొక్కొక్క చరణంబునకు (అనం-3-48)

క. ఒక్కటి మొదలిడి [illegible]
వక్కడఁదుదఁ దాఁ [illegible] తెక్కల్
లెక్కించికూడఁ బడ [illegible]
యొక్కటి మటియుఁదఁ గూడ సద్దిష్టముగన్
(భీ [illegible] ప్రత్యయ-5)

క. ఒక్కటి మొదలుగ నిను [illegible]
[illegible] లఘుయుతంబులన్నియుఁ [illegible]
యొక్కటి కలియఁగఁ దోఁచును
గ్రక్కున సద్దిష్ట [illegible] (అనం-3-68)

క. [illegible] ప్రకృతి వికృతి [illegible]
[illegible]
[illegible]
మ్మున కగ్గోచ్చరంబున క్రియాసమభిహారమగున్.

(శ్రీమ-ద్రోణాభి-కార-7)

సీ. లోకేశవు మున్ముమ్ము జూసిన్లిల్లు నవ్వుల
చూపుఁ జూపుత్రప పిప్పసొంపులగుఁ బలు
ఇటు వచ్చువచ్చు నీవేలసిల్పుతి
కృష్ణమునిన నాశ్చత్వంబు పోఁకరియుందు,
ఇటిస్త్రమున్క శౌరికి నిముత్తపందనఁ
క్రియాసమభిహారంబు ప్రకాశింప నెకొ

(అనంత-4-10)

క. వరఁగ నికారోపరి త
త్స్వారము యుకారంబుతోడ సద్భుకముగా నె
వ్వారి యుల్లిడి యిట్లన నె
వ్వారి గిల్లిట్లనఁగుపంక్తివర్గంబయ్యెన్.

క. స్వరగణము గూడి కృతిఁ ద
త్స్వరమైన నకార మొండిమాత్రమై చనఁగా
దొరవీవు నజాఁను ననకేఁయు
దొరవీ వున్నజాఁడు ననిన మన్నాధిమగున్.

(భీమ-ద్రోణ-14-15)

క. మొదల నికారముపై న
చ్చొదవి యకారముగ దీఁ యొదయుండిది యొ
ట్లొదవె ననక దినోదయంబు
డిదెట్లొదవె నఁగ గుసంధు లినకళినయునా.

క. నిక్కమగు సుప్రయోగము
దిక్కృతదురితాయ భగవతేస్తు నమో౽యం
చక్కఁదనీకను నమరులు
మ్రొక్కుదురని తెల్పుబంతములఁ గూర్పహరీ.

(అనంత-4-అ-24, 26, 28 ప)

క. అని యిట్టివిశదదోషము
లనఁజనుఁ గృతినివియు వెండి యతిశయతరమై
చనుఁ గొన్నియెడల ధీరుల
మనములరఁగఁ జెప్పిరేని మల్లియరేచా.

(భీమ-దోష-84)

క. ఇట్టివి దశదోషములనఁ
బట్టగుఁ గృతులందునివియు భాసురముగఁ జే
పట్టుదురు ధీరులొక్కొక
పట్టున దండమ్ములలరఁ బల్కెఁ గృష్ణా.

(అనంత-4-84)

ఈపైపద్యంబులయందు సమపద ప్రయోగము, సమప్రాస ప్రారంభణము, సమవిషయచ్ఛాయ, సమానుకరణము భీమనానంతుల ఛందములందు సమప్రకరణంబులం జక్కఁగాఁ బొడకట్టుచున్నవి గదా! ఇంకనిట్లే సూక్ష్మముగా విచారించినకొలఁది తోఁపఁగలవు.

మఱియు మానినీకవిరాజ విరాజితములకు మూఁడెడల వళులు, వళ్ళపేళ్ళు, ప్రాసభేదములు, సీసభేదములు మున్నగు విషయములందు గొంతవఱకుఁ గవిజనాశ్రయమును జూచియే యనంతుఁడు వ్రాసికొని యున్నాఁడని యాయుభయ గ్రంథముల నొకచోటఁ బట్టికొనిచూచిన వారికి స్పష్టపడఁగలదు. అందుఁ గొన్నింటికి సూచన:- స్వరవర్గ ప్రాది బిందు సంయుక్త ఎకటిపోలిక సరసయతుల పేరులనట్లేభీమనంజూచి

యనంతుఁడు గ్రహించి మఱికొన్ని యెక్కువగాఁ జేర్చియుండును. భీమన చెప్పిన షడ్విధశబ్దాలంకార ప్రాసముల ననంతుఁడు చెప్పె. అందు భీమన సుకరప్రాసమును విడిచిపెట్టి యనంతుఁడు చతుష్ప్రాసము క్రొత్తగాఁ జెప్పె.

దుష్కర ప్రాసములోని యుభయగ్రంథముల విసర్గప్రాస సామ్యముం దిలకింపుఁడు—

స్వఃకాంతా సమమోహిదు, రఃకృతరతిచిహ్నదుష్కరప్రాసంబు (భీమ)
దోఃకీలిత ఘనకటకయుగ్మా, రఃకలితరమాభిరామరంజిత (అనం) సీసములు-
కవిజనాశ్రయమునందు సమ, విషమ, అవకలి, ప్రాస, అక్కలిప్రాస, వడి, అక్కలివడి సీసములను సప్తభేదములుగలవు. కావ్యాలంకారచూడామణిలో భీమన చెప్పినవి మాత్రమే కలవు. అనంతుఁడు భీమన రచిత సీససప్తకముతో మఱి మూఁడు క్రొత్తభేదములు కల్పించి మొత్తము పదివిధములుగా వ్రాసె. అవి సర్వతః ప్రాస, వృత్తప్రాస, సర్వలఘుసీసములు భీమన పెద్దన కాలములకు ముందున్న గ్రంథములందు లేక వారియనంతరకాలీనుఁడగు బమ్మెరపోతన కృతియందుండుటచే సర్వతఃప్రాస సర్వలఘు సీసలక్షణము లనంతుఁడు చెప్పినాఁడని యూహింపనగును. భీమన లక్షణమును బోలియున్న యనంతుని విషమ సీసలక్షణము చూడుఁడు.

సీ॥ హా సేమగణములుగను నొనర నగణమొండెఁ ద
ద్వ్యహా చర్యమొండె గురుక సహితముగ నొనర్ప ను
త్సాహమమ్యే నిదియునుం బ్రశస్తముగ నొనర్పను
ద్వేహితోరుచరిత యదియు విషమ సీసమై చనున్.
బ్రాలువట్లు లీలనోలిని నిలిపి యా
గణముకాని యొండు గణమునిడక
యభిమతార్థ రచన యభినుత మైయుండఁ
జెప్ప విషమ సీసమొప్పుఁ గృతుల (భీమన)

సాహాచర్యమనుర సప్తసవిత్ప [illegible]
శ్రావణమేఘ నొక్కగురుండు [illegible] లు భజింపఁగా
నీహితప్రదాన లీలలెసఁగు [illegible]
శ్రావణ రీతులుల్లసిల్ల సంస్తుతించు [illegible]
ప్రాసమాలును పదులు భాసురంబుగనిట్లు
విలసితముగ పాటపెలందించు[illegible]
సత్కృత నొనర్చి యు[illegible]
విషమసీస [illegible] విమధిశ[illegible] ([illegible])

భీమనానంత ఛ్ఛందంబులందిట్టి పోలికలు [illegible] పసిగాఁబొడ గట్టుచుండ శ్రీసీతాపతిగారట్లు నుడువుట యెంత [illegible] వింతగానున్నదని చెప్పక తప్పదుగదా! సీతాపతిగారు చూపిన [illegible] పోలిక పద్యములు —

అజశివ చక్ర నిరంతరార్చిత పద్మ[illegible]
భుజగకులాధిపతల్పుఁ బూనినుతింపఁగా
నజయుతినొంది నజాభరార్చితస్తు[illegible]
బుజావగునుర్వి మనోజ్ఞ బుద్ధ[illegible]గ[illegible] (అనంత)
అజమృడ వాసవసంతతార్చిత పాదపం
కజయుగళున్ హరి నిక్కపారు మనోజ్ఞ నా
బుజావగు వృత్తమునందుఁ బ్రీతినుతింపఁగా
నజజభరంబులు పొల్పునద్భుత దిగ్గతిన్ (అప్పకవి)

ఇట్టిపోలికలు పైని చూపిన భీమనానంతుల పద్యములలో లేవా చదువరులే నిర్ణయించుకొందురుగాక. మఱియు మిక్కిలి పై మనోజ్ఞ వృత్తము మద్రిత భీమనచ్ఛందమున వృత్తాధికారమునఁ గానరాదు గాని ప్రక్షిప్త పద్యములలో నిదొకటిగా నిలుచబడియున్నది. అవద్య [illegible]

"నజభ భర ప్రకటంబు, సిద్ధి [illegible]
బజప మనోజ్ఞమగున్ [illegible] డగాన్"

ఇప్పద్యము భీ[illegible]కృత[illegible] గా [illegible] కారణము గాన రాదు. ఇది యేమో భీమనచ్ఛందమునందలి [illegible] సుందరి [illegible] వైఖరిని చూసి వసంతుడు గ్రహించినాడా? [illegible] గ్రహింప వలయునా? కొన్ని పోలికలు—

క. పరగు [illegible]
చరముల కగ్గలము [illegible]
స్థర [illegible]
[illegible] లఘుగ్రాహి [illegible]
(శ్రీ [illegible] -1[illegible])

క. [illegible]
[illegible]
ధ్ధుర [illegible]
జరగు లఘుగ్రాహి [illegible] (అనంత-2-180)

భీమన పద్యములో పరగు శబ్దము పునరుక్తముగా నుంటచే వసంతుడు రెండవ పరగుకు మారు 'జరగు' వ్రాసెను. భీమన లఘుగ్రాహి లఘువిఘాతులు రెంటి పేర్లే చెప్పె. లఘువారి త్రిభంగు లుంటచే వసంతుడు 'లఘుగ్రాహి మొదలని' మార్చెను.

క. క్రమమున బ్రస్తారమున
[illegible] [illegible] [illegible]
[illegible] లగక్రియ [illegible]
ధ్వమునన[illegible] [illegible] కృతులన్ (భీమన)

క. క్రమమున బ్రస్తారమున...
... ... ...[illegible]
[illegible] లగక్రియ [illegible]
ధ్వములన [illegible]... [illegible] (అనంత)

[illegible]

[illegible] గ్రంథములందున్న [illegible] కనబడుచున్నవి. [illegible] ఏ [illegible] గ్రంథ[illegible] లో ఇవి ప్రక్షిప్తములన వలెనో తెలియుట[illegible] [illegible]రు.

ఛం [illegible] [illegible] ఉదహరించెనని [illegible]. ఇది వాస్తవమని [illegible] గ్రంథముల పోలికలనుబట్టి విశదము కాఁగ[illegible].

ఇంకొ[illegible] [illegible] విచారింపబడి[illegible]న్నది.

(అనంతుని ఛంద[illegible])

సీ. వృత్తం[illegible] [illegible] నాల్గు[illegible]
[illegible] చెల్పి విరతులనుసాపఁ
బ్రాసనీ[illegible] బల్పు[illegible]ర్ధము[illegible]
[illegible] సెల్లు [illegible] ప్రాస సీస
[illegible] [illegible] పాదము[illegible]
[illegible] [illegible] బరఁగు
నర్థమర్ధము [illegible] వైత్రెచనఁ
జెప్ప [illegible] సీసము[illegible].
నవకలికి నిట్టు [illegible] ప్రాసంబు [illegible],
[illegible] లిట్టి సంగతులనడు[illegible]
నది [illegible] తుదనుగీతి
[illegible] సీస[illegible] బద్మనాభ. (8-24)

గీ. అగు సమప్రాస సీస మాఱు [illegible]లందు
నాలుగింట వృత్త ప్రాస నామసీస
మన్నిచోటులఁ బ్రాసంబు నందెనేని
సర్వతః ప్రాససీసంబు జలజనాభ. (8-25)

క. [illegible] సీసమా[illegible]. (8-27)

"వృత్తంబునకువలె – అనేక ... [illegible] ... శ్రయములోను ఛందోదర్పణములోను ఉన్నది. ఇది సీసగర్భిత ... [illegible] సీసము; అవకలి సీసమునకు లక్ష్యముగా ఉన్నది. [illegible] వృత్తపాద సీసమును సమసీసమును పేర్కొన్నారు. వీటికి [illegible] శ్రయములో లక్ష్యపద్యములు లేవు; సీసభేదములను పేర్కొన్న [illegible] వేరే ఉన్నది; ఆగద్యలో ఈ రెండు భేదములు పేర్కొన [illegible] ఉదాహరణములన్నీ చూడగా ఈపద్యము అనంతునిదే అయినట్లు [కవి]జనాశ్రయములో ప్రక్షిప్తమనిన్ని ఊహింపవచ్చును." అని శ్రీ సీతాపతి గారు వ్రాసిరి.

(పుట 40)

కవిజనాశ్రయమున "వృత్తంబునకువలె" అను పద్య మొకటి మాత్రమున్నది. తర్వాత యునంతచ్ఛందములోని గీతము లేదు. సర్వ లఘుసీసము లేనేలేదు. కాని భీమన సమపాద వృత్తపాద, సర్వతః పాద, సర్వలఘు సీసములు చెప్పలేదని తేలుచున్నది. సమపాద సీసమునే భీమన పాదసీసమన్నాడేమో. భీమన వృత్తంబున కను పద్య ములో సమసీసము పేర్కొనబడినది గాని వృత్తపాదసీసము పేర్కొనబడినదా? "వృత్తంబునకువలె నిందు నాల్గుడుగుల పెను బాదములు నిల్పి విరతులునుపఁ బాదసీసమగు" అన్నది వృత్త పాద సీసమని సీతాపతిగారి తలంపేమో కాబోలు? పాదసీసమని లక్షణమునఁ బేర్కొనఁబడియున్నచో దీనిని వృత్తపాదసీసమని వక్కా ణించిన (నాల్గుడుగులఁ బాదములుండుటచే [illegible]) వృత్తంబునను వృత్తపాద సీసము కావుట తప్పదుగదా! [illegible] సమతల వృత్తంబు నకువలె నను పద్యము తెలుఁగువారి గీతములో [illegible] బుగింట వృత్తపాద సామసీస' మని వ్రాయనేల? వృత్తపాద సీసము చెప్పఁబడిన పద్యము భీమనచ్ఛందములో లేదు. వృత్తంబునకువలె నను పద్యములోనే వృత్త పాదసీసము పేర్కొనఁబడినట్లు సీతాపతిగారు వ్రాయుట వింతగా

మున్నది. సమసీసమునకు లక్ష్యము కవిజనాశ్రయములో లేదఁట. 'వృత్తంబునకువలె' నను పద్యమే సమసీసముగ నున్నది. ఇది యవకలి సీసమునకు లక్ష్యముగా నున్నదని వారు వ్రాసిరి. "అవకలికి నిల్లు (అర్ధమార్గమునకు) ప్రాసంబు (వళ్లు) లతికయిల్లు" ననికదా యావద్య ముందే లక్షణము చెప్పఁబడియున్నది. ఆలక్షణ మీపద్యమున నించుకయు నన్వయింపదే.

భిన్న వృత్త ప్రాససీస నామములు పేర్కొనఁబడలేదనియు సమసీసమునకు లక్ష్యము రచించినాఁడనియు నేర్పడినది. "సీసభేదములను బేర్కొన్న గద్యలో నీ రెండుభేదములు పేర్కొనఁబడలేదు" అని సీతాపతి గారు. ఈ రెండనఁగా వృత్తప్రాస సమసీసములు.

వృత్త బునకువలెనను పద్యమున వృత్తప్రాససీసము బేర్కొనియున్నఁ గదా భిన్న మఱి గద్యలో దానిం బేర్కొనుట ? ఇఁక సమసీసము - భిన్న సీసంబులు విషమ సమసీసంబులని రెండు తెఱంగు లయ్యెననియు, మఱి సమసీసములు నేనుదెఱఁగు లయ్యెననియు గద్యములో రచించె. ఇట్లగుటచే సమసీసమునొక భేదమని గ్రహింపవలయు. విషమసీసములు రెండు, సమమున నైదు ప్రాత్త భేదములు కలిపిన నేడగు సీస సామాన్యలక్షణము తొలుత రచింపఁబడియున్నది. అదియే సమసీస లక్షణము. కవిజనాశ్రయము ప్రతులలో నేది కవి రచితమో నిశ్చయముగాఁ జెప్ప వీలులేదు. అందే వృత్తంబునకు వలె నను పద్యము పిదప నొక ప్రతిలో "ఈ క్రమసీసము, వడిసీసము, అక్కిలి వడి సీసము, అవకలి సీసము, సమసీసము అనఁగా నైదు తెఱఁగులయ్యె" ననియుఁ బిదప విషమ సీసపద్య లక్షణముగలదనియు 67 పుట యడుగున ముద్రితమై యున్నది. ఈ గద్యము నాయూహకుఁ గేలూఁత యొసఁగుచున్నదిగదా !

'వృత్తంబునకు వలె' అను పద్యమున ప్రాస, అక్కలిప్రాస, వడి, అక్కలివడి, అవకలి, సమ, విషమములేమను, 'అగు సమప్రాస' అను పద్యమున సమప్రాస, వృత్తప్రాస, సర్వతఃప్రాసములు మూఁడును, సర్వలఘు యొకండును, చేర్చ 11 సీసములగును. అనంతుఁడు పేర్కొన్నవి 10 సీసములే కదా. అనంతుని పద్యములను బట్టి చూచిన ప్రాససీస వృత్తప్రాస సీసములు రెండొకటియే యని తెలియుచున్నది. "వృత్తంబునకుఁ బలె వెలయఁ బాదములఁ బ్రాసముల్నిల్పి విరతు లనుఁబ్రాస సీసములగు నాలుగింటఁ (ప్రాసములు) వృత్తప్రాస నామసీసము." ఛందోదర్పణము ద్వితీయాశ్వాసములోఁ బ్రాస వృత్తప్రాస సీసములున్నవి, ప్రాససీసమున 6 చరణములందుఁ బ్రాసమున్నది గాన 'అగు సమప్రాససీస మా అనుగులందు' అను ననంతుని లక్షణమును బట్టి యది సమప్రాససీసమే యగు. అత్తఱిఁ బ్రాససీసమను పేరితోఁ బ్రత్యేక పద్యము లేదనవలసి వచ్చు. కాన నీపద్యము అనంతునిది కాదనవలసియున్నది. దీనికిఁ బాఠాంతరము లేవేని కలవో ! సీతాపతి గారుపోద్ఘాతమునఁ బ్రాససీస మనుదానినే సమప్రాస సీసమని సీసముల వివరణపట్టికలో (పు-౪౪) వ్రాసియున్నారు. అప్పుడు 'వృత్తంబునకు... ...ప్రాస సీసములగు' అను భాగము వ్యర్థమే యగును గదా!

భీముని యొక సీసము రెండు సీసభేదములకు లక్ష్యములుగా నొసఁగెను. 'పాదంబు నాలుగు పాదములుగాఁ జేసి (భీమ-జాతి-15) యను పద్య మవకలి సీసమునకు మాత్రము లక్ష్యముగా ముద్రింపబడియున్నది గాని యందు 'నిప్పాట సమసీసములు చెప్పఁడమరంగ' అనియు 'అవకలి సీసమిప్పాటఁ జెప్పఁబనిచె' అనియుఁ గలవుగాన సమావకలి సీసలక్ష్యంబున కది లక్ష్యమని తెలియుచున్నది. భీముని మతమున సమసీసము నొక భేదమే. కాన విస్తరంబుతోఁ బనిలేదు. 'వృత్తంబు

వకు వలె' అను పద్యమందలి ప్రాకృతమంటి ప్రాససీసముం బవసి యొక్క-
లివడి సీసములు, అవకలి సమసీసముల లక్ష్యములు లొకటిరెంటి నొకటి
చెప్పఁబడినవి. అట్టి లక్ష్యములఁ దమ వ్యాఁకు జాతులు క్రమము
దప్పక కూర్పఁబడియున్నవి. కావ్యాలంకార చూడామణిలోని భీమన
ప్రోక్తసప్తవిధ సీసము లేయున్నవి. ఒక్కొక్క భేదమునకు నొక్కొ-
క్క సీస లక్ష్యమందున్నను భీమన జాతులలోఁగల పూర్వాపర సీసభే
దముల క్రమము దప్పక యుండియున్నది. ఈ విషయములన్నియుఁ
జూడఁగా వృత్తంబున కను పద్యము భీమన చేయునిది, ఛందోదర్పణ
ములోనిది గ్రహింపఁబడినదనియు నూహింపవచ్చు. అనంతుఁడా
పద్యముతో మఱిరెండు పద్యములు చేర్చియుండును. లాకున్న ఛందో
దర్పణమున నీపద్యము ప్రక్షిప్తమై దీనికిమూఁడు నుత్తే యితర
పద్యములా యుండవలయు ననక తప్పదు. ఇఁక నొకటి విచారింప
వలయు. వృత్తంబునకువలె నిత్యాది పద్యంబులచే ననంతుఁడు 11 సీస
ములు చెప్పినవాఁడగునని పైనిఁ జెప్పితి. 10 సీసములే యనంతుఁడు
చెప్పినట్లు లక్ష్యములవలనఁ దెలియనగుచున్నది. 10 సీసములకే యీ
పద్యార్థమెట్లు సరిపడునో మఱియుది భీమన మతమున కెట్లు పొసఁగునో
యించుక వివరించెద. "వృత్తంబునకువలె వలయు నాల్గుగుల నెపఁ
బ్రాసములునిల్పి విరతు లునుపఁ బ్రాస సీసంబగు" (భీమన) క్రింద
గీతలుగల పదముల యేకవచన ప్రయోగమును గమనింపుము. వృత్త
మువలెఁ బ్రాసముగలది ప్రాససీసమని యర్థము. భీమన మతమున
సీసభేదములలోనిది యొకటి. "వృత్తంబులకుఁ బోలె వలయు నాల్గడు
గులఁ బ్రాసముల్నిల్పి విరతు లునుపఁ బ్రాససీసములగు. (అనంత,)
ఇందలి బహువచన ప్రయోగము దిక్కి వుంచుము. సీసము లుపజాతులు.
వీనికి వృత్తనియమము లేదుగదా. అట్లయ్యు వృత్తంబులకువలెఁ బ్రాస
యతు లనిది వ్రాసినఁ బ్రాససీస నామకంబులగును అప్రాస సీసాం

తచ్ఛేషములే తరువాతఁ జేర్కొనఁబడిన యతిప్రాసనీసాదులని యనంతుని యభిప్రాయ మిట్లుండఁ బ్రాసనీసంబనునని యేకవచనపుటర్థము మును మోహించి యిదికాక ఛేదకుని యర్థము చేయుటచేత నీపొరబాటు సంభవించియుండునని తలంచెద.

అనంతుఁడు భీమనచ్ఛందంబునుండియే కాక కావ్యాలంకార చూడామణి నుండియుఁ గొన్ని పద్యములఁ బోలి రచించినాఁడని యీ క్రింది పోలికలం బట్టి నిశ్చయము కాఁగలదు.

అనంత— శ్రీరూపాధరున్ ఘోరాఘారీ.
పెద్దన— శ్రీరూపాధరున్ గారూపాధరున్.

అనంత— భుజంగప్రయాతాఖ్యఁ బూరించుచోటన్ ...
ఆజస్రంబుగాఁ బూర్వ యాద్యంతమొప్పన్.

పెద్దన— భుజంగప్రయాతంబు పొందారు నంతం
బజస్రంబుగా నయ్యయాయంబులొందన్.

అనంత— భారసవంబుల నొప్పఁబన్నగరాడ్యతిన్
సూరిజనంబులు సెప్ప సుందర వృత్తముల్.

పెద్దన— భారసవంబుల నొప్పఁ బద్మజవిశ్రమం
బారఁగ సుందర వృత్తమై బుధవర్ణ్యమై.

అనంత— మందాక్రాంతన్ మభనతతగా మండితాకాయతుల్గాన్

పెద్దన— పొందందంబై మభనతతగా భూషితంబై తనర్పన్
మందాక్రాంతాహ్వయమగు శివామందవిక్రాంతిచేతన్.

అనంత— జసంబులు జసంబులున్ యలగసంగతిన్ పొంగమై
పొసంగ నమృతాంశుభృద్యతులు పొందఁ బాదంబులై.

పెద్దన— జసంబులు జసంబులున్ యవనిమక్త రూపంబులై
పొసంగఁ బృథివీ సమాఖ్యయగుఁ బూనవిక్రాంతితోన్,

మఱియు నొకే వృత్తలక్షణములు రెండుగ్రంథములందు నొక్కే ప్రాసములతో వ్రాయఁబడియున్నవి. అందుకొన్ని—

సరసిజము (అనం) మాళింబిల్లంగో లొప్పెటన్.
(పెద్ద) చాళుక్యత్రినేత్ర పాలపశేణ్యా.
క్రౌంచపద (అనం) అంచిత లీలన్ప్రభావ శోభన్.
(పెద్ద) అంచిత సుయ్యోగ క్రౌంచపదాఖ్యన్.
లయహారి – (అనం)–పదునొకండు తగణగణాలు నిడిసి సగణంబునుఁ
భువి విదితంబుగ బుధులు వలుకుదు రెలయహారిన్.
(పెద్ద) – పదునొకండు నగణములఁ బొదలి సగణయుగ గురువు
పృథుల పదరచనదగి రొందవి మిత్రి వ్రాలన్
మొదట మొదటు సభలవని చదువుదురు కవివరులు
హృదయమునఁ జతుంతలు గదుర లయహారిన్,

ఇంకను మూనిసీ కవిరాజవిరాజిత యతులు, సీసభేదములు మున్నగు వానిఁజూడ ననంతుఁడు పెద్దనంబాచి కూడ రచించెనని తోఁచుచున్నది.

(౨) గ్రంథప్రచారము – 'ఇంబు' అనే ప్రయోగమునకు ఆ ఆదర్శము (రాఘవపాండవీయాదర్శవ్యాఖ్య) లోనే "ఇంబడరఁగా భజనంబులని యనంతుని ఛందఃప్రయోగము" అనికూడా ఉన్నది. ఇది అప్పకవీయములో లయగ్రాహి లక్ష్యలక్షణ పద్యముగా కనిపించుచున్నది; గాని ఛందోదర్పణములో కానరాదు. అయితే అప్పకవి "పదునేడవ శతాబ్దమధ్యమునందుండిన లక్షణవేత్త" అని వీరేశలింగము పంతులుగారు వ్రాసినారుగదా; అప్పకవిపద్యమును ముద్దరాజు రామన ఎట్లుదాహరించియుండును? – అని సీతాపతిగారు వ్రాసిరి. (పుట 10)

రాఘవపాండవీయాదర్శములో 'ఇంబడరఁగా భజనంబు' లను సంకలనము చేయుచున్నది. ఇది ఛందోదర్పణములోని వేదముమాట

యథార్థమే. సీతాపతిగారు ప్రకవీయమున గలదనియు రామన యప్పకవికిఁ బూర్వుఁడగుట నతఁడుదాహరించుట నగపడదనియు నుడివిరి. కాని యీ పద్యభాగము భీమనచ్ఛందమునఁ గలదు.

భీమన – "ఇంబడరఁగా భజసనఁబులు కడన్ భజసనంబులు
భకారము నొడంబడ లయుగ్రాహింబరఁగఁజెప్పు"

(వృత్తాధికారము. 127)

అప్పకవి – "ఇంబడరఁగా భజసనంబుల తోడ స్భజసనంబుల
వడంబడి భయంబులు లయుగ్రాహిఁబరఁగుప్రావిరమంబులు"

(4 ఆశ్వాసము)

రాఘవపాండవీయాదర్శములో "ఇంబడరఁగా భజసనఁబు" లను వఱకే యుండుటచే భీమనాప్పకవుల ఛందములయందది సమానము కావుటంజేసి యుభయగ్రంథములలో దేనిని చేర్కొన్నను బాధకము లేదు. రామన తనకుఁ బూర్వుఁడగు భీమనపద్యము దాహరించెననుట సమంజసమగును గాని యనవసరముగా నప్పకవీయము లోనిదని చెప్పి కాలము సరిపడక తికమకలు పడనేల ?

మతియొక్క – ముఖ్యాంశము – రాఘవపాండవీయాదర్శకర్తృత్వమును ముద్దరాజు రామన్నకుఁ గట్టిపెట్టినారు వీరేశలింగము పంతులు. అట్లే వ్రాసికొన్నారు సీతాపతిగారు. "ప్రథమాంత విభక్తుల పై నను పద్యమున 16 వ శతాబ్దాంతమున నుండినవాడని వీరేశలింగము పంతులుగారు చెప్పిన ముద్దరాజు రామన్న రాఘవ పాండవీయాదర్శములో రెండు చోట్ల ఉదాహరించినాఁడు" (పు-9)

సూక్ష్మముగాఁ బరిశీలించిన నిది తప్పని తెలియఁగలదు రాఘవపాండవీయాదర్శగద్య "శ్రీమన్మదన గోపాల కృపాకటాక్ష సంప్రాప్త సార సారస్వత సంపదానంద నందవరకలక్ష్మీర పారావార తారక-సుధాధామ ముద్దరాజు గణయామాత్య పెదరామ ధీమణి

ప్రదర్శితం" ఇతియూ, "కవిజనసంజీవని గద్యా, "శ్రీమదమరేశ్వర గోపాల కృపాకటాక్షప్రాప్త ప్రసాదసంప్రాప్త సదానంద సంపద... లాంఛనాకార ముద్దరాజు గణపయామాత్య పుత్ర పెదరామ సచివ సోదర రామభద్ర ప్రణీతం" ఇతియూఁ గలవు. అనర్ఘ్యకర్త ముద్దరాజు పెదరామయ్య; కవిజనసంజీవని కర్త పెదరామయ్య సోదరుండు రామభద్రుండు మఱియుఁ గవిసంజీవని యను శారికలో నిట్లుగలదు.

(సీ-గీ) అనుచు బుధులెల్ల వినుతింపఁ గలరు ముద్ద
రాజు గణపయ్య సద్భార్యారాశి పూర్ణ
చంద్ర పెదరామ పినరామ సచివమణుల
కనుఁగుఁ దమ్ముఁడ రామభద్రాఖ్య కవిని.

(ప్రథమ తరంగము

ముద్దరాజు గణపయామాత్యునకుఁ బెదరామయ్య, పినరామయ్య, రామభద్రుఁడను సుతత్రయముండె. కవిజన సంజీవని కర్త కడగొట్టు కొడుకు; అనర్ఘ్యకర్త జ్యేష్ఠుఁడు. ఇట్లుండ జ్యేష్ఠకనిష్ఠ సోదరులిర్వురు నొక్కరేయని పైవారభిప్రాయపడుట ప్రమాదవశముననేయని విదితమగుచున్నది. ఇది మనకప్రస్తుతమయ్యుఁ గవులపేరు లందుఁ బొరపాటు తటస్థించినది గాన దానిందెలుపుట వాఙ్మయచరిత్ర సంశోధకులకు మేలుసేఁతయగుఁ గదాయని తెలిపినాఁడ.

ఆభాగముననే సీతాపతిగారిట్లు వ్రాసిరి. "చిత్రకవి అనంతయ గారి హరిశ్చంద్రనలోపాఖ్యానప్రకాశికలో ద్వితీయాశ్వాసాంతమున (వావిళ్ళప్రతి) నఱ్ఱట వృత్తవ్యాఖ్యలో 'కొలిచెద నాదిదేవు (అప్పకవీయము)' అని (లక్షణము) ఉన్నది. ఈగ్రంథము మొదట అచ్చొత్తించిన పూండ్ల రామకృష్ణయ్యగారో పూర్వలేఖకులో అప్పకవీయ పద్యమును ఈవ్యాఖ్యానములో మార్చి ఉండవలెను......'

పూర్వోక్త రాజకృష్ణదాసుగారి వెలువరించిన పూర్వలేఖకులను బట్టి భావ్య మని నాతలంపు. అదియును వారు సొంతముగా దార్చియుండరు. 'కొలిచెద వందగోవ సుతు' నని యనంతుని ఛందము నారబ్ధము. అనంతా మృతపులిఖ్వర నర్కుట లక్షణము 'కొలిచెద' అనుపదముతో మొదలు పెట్టఁబడియె. 'కొలిచెద'నని యుండుటచూచి లేఖకులు కాలాదిక ములఁ జింతింపక తనకువచ్చియున్న యవ్విధీయ పద్యమే యనుకొని వ్రాసియుండవచ్చునని తోఁచెడి.

(౪) వళిభేదములు - సంస్కృతయతికిని తెనుఁగువళికిని భేదము గలదు. 'యతిర్విచ్ఛేద సంజ్ఞకః' అనియే నిర్వచనము. తెనుఁగువళి ప్రథమాక్షరమునకు యతిస్థానస్థితాక్షరమునకు మైత్రి గూర్చుట యగును. 'ఆద్యో వళిః' అను సూత్రమనుసరించి 'చరణాద్యక్షరమే వడి' యిత్యాదిగా లాక్షణికులు రచించినను యతి పర్యాయపదములు వడి కిని సంబంధించుననియే వారి తాత్పర్యము. యతివడులకు వారు భేదము పేర్కొనలేదు. సీతాపతిగారు "వాసనగల మొదలివ్రాయి వడియనఁ బరఁగు" నిత్యాది సందర్భమున వడికి బదులుగా యతివిరతి మొదలైన పర్యాయపదములలో నేదియేదిన్ని వాడకూడదన్నట్లే తోఁచు"నని వ్రాసిరి.

ఆద్యో వళిః సూత్రమునకు నాంధ్రలాక్షణికులు దమయనువాదమున వళీ శబ్దమే పేర్కొన్నను దరువాత మధ్య మధ్య వళియతుల రెంటిని వాడియున్నారు. అప్పకవి "చరణ చరణమున నాద్యక్షరములు వళులయ్యె" ననుపద్యమునకు తరువాత "విరతి విశ్రాంతి విశ్రామవిశ్రమములు, శ్రాంతి విరమణ విరమ విరామయతులు ననఁగ నివితొమ్మిదియును వళికాఖ్యలయ్యె"నని వివరించెను.

'పూనినచో నఖండ యతిపొల్పగు' అని భీమనయు, 'నజభజ జరవర్గము దనర్చి దిశాయతి, నేమముగా వడినిల్పిన పెక్కులు' అని

చిన్నకోట పెద్దనయు, 'సప్తవింశతి యతుల్ సత్క-పుష్పగిరి చెప్పె కరణి వళ్ళన్నియుఁ గానరాఁగ' అని చిత్రకవి పెద్దనయు, వళులమరుఁగనిత కిరి హాయులకు, అనంతాయతు, లిడనగుఁ గృతులందు" అని ముద్దరాజు రామనయు వళియతుల సేకార్థమునే పర్యాయములుగా వాడి యున్నారు.

అప్పకవి తోలఁత మన యనంతమాత్యుఁడును యతివళులు పర్యాయపదములని యే రచించెను. "విరతులు విశ్రాంతులు మఱి విరామములు విశ్రమములు విశ్రామంబుల్, విరమంబులు యతు లనఁగా, విరమణములు నాఁగవళ్లు వెలయు మురారీ (ఛందో 1-77) మఱియుఁ బోలికవడి, ఎక్కటివడి, నిత్యయతి, స్వరయతి, యిత్యాదిగా నుభయశబ్దములు పర్యాయములుగా నుపయుక్తములై యున్నవి. అప్పకవియు యతిప్రకరణమున నుభయమును వాడెఁగాన యతిపర్యాయ పదములు వడికి వాడకూడదను శాసనము నిలువఁ జాలదని నాయభిప్రాయము.

వళ్లభేదములు దెల్పుచోటఁ గావ్యాలంకార చూడామణిలో 12 విధములు కనుపట్టుచున్నవని యున్నది. అవి (1) స్వరజలు (2) వృద్ధివళి (3) వర్గజలు (4) ముకారవళి (5) ఇతరేతర వర్గజలు (6) సబిందువర్గజలు (7) ఏకతరయతి (8) ప్రాదియతి (9) ద్వ్యక్షర త్ర్యక్షరపూర్వాక్షరవళి (10) ఆదేశవళి (11) దేశీయవళి (12) మాచన-జవరాలు. (వీనికి నుభయయతి యనుట).

12 యతిభేదములు కవిలోకసంజీవని యందును 16 యతులు కావ్యాలంకార చూడామణియందును నున్నట్లు కస్తూరి రంగకవి చెప్పియున్నాఁడు.

“వృద్ధిరాజిల్ల భూరిగాంభీర్యమున (కావ్యాలంకార చూడామణి)
యతులు స్వరవర్గ సరస గుణిత విభాగ
బిందు కాకుస్వరాఖండ భిన్నవృద్ధి
దేశ్యములు ప్రాది యెక్కటి యాదేశములును
పోలికగూఢస్వరమునఁ బొల్చును బదాఱు.”

(రంగరాట్ఛందము-3-10)

ఈ గీతము ముద్రిత కావ్యాలంకారమున లేదు. మఱి యీయతి పేళ్లను భిన్నములుగా నున్నవి. రంగకవి గీతములోని యతులకు ముద్రిత చూడామణిలోని యతులకుఁ గల పోలికఁ బరికింతము.

| రంగకవి — చూడామణి. | రంగకవి — చూడామణి |
|---|---|
| (1) స్వరయతి — స్వరజలు | (9) భిన్నయతి — — |
| (2) వర్గయతి — వర్గవళి | (10) వృద్ధియతి — వృద్ధివళి |
| (3) సరసయతి — ఇతరేతరవర్గజలు | (11) దేశ్యయతి — దేశ్యవళి |
| (4) గుణితయతి — గుణితస్వరవళి | (12) ప్రాదియతి — ప్రాదివళి |
| (5) విభాగయతి — — | (13) ఎక్కటియతి — ఏకతరవళి |
| (6) బిందుయతి — సబిందువర్గవళి | (14) ఆదేశయతి — ఆదేశవళి |
| (7) కాకుస్వరయతి — ప్లుతాక్షరవళి | (15) పోలికయతి — మకారవళి |
| (8) అఖండయతి — — | (16) గూఢస్వరయతి — — |

ఇందు విడిపోయిన వానింగూర్చి కొంత వివరణము:—

(5) విభాగయతి — ‘ఏసి’తో సంధిఁగలిసినప్పు డుభయయతి.

(9) భిన్నయతి — ధరించు, ధరియించు అను నించుగాగమ యుక్తరూపంబులందు హల్లునకు నచ్చునకుఁ గ్రమముగా యతి.

ఇవి రెండు ముద్రిత చూడామణిలో లేవు. అనఁగా వీనికి సరి యగు యతులు నామాంతరముచేనైనఁ జెప్పఁబడ లేదని గ్రహించునది.

(8) అఖండయతి — సంధిఁగూడిన శబ్దముల నఖండములుగా భావించి యజ్ఝల్లుల కుభయయమునకు యతిఁగూర్చుట. చూడామణిలోని

చెన్నకేశవా, కడలాలుంబవరాలును (స.ప.-70-71) అను పద్యములు ఈయతిక్రిం జేరును.

(16) గూఢస్వరయతి – అదంతసాంతములగుచు నత్తుముదలనుగల శబ్దము సంధిఁగూడినఁ బదాంతమందలి అకారస్వరము గూఢమై యోత్వంబగును. అట్లువచ్చినను గూఢస్వరంబగు అకారమునకు వళి గూర్పవచ్చునని దీనిలక్షణము. అన్యోన్య శబ్దములో అకారము గూఢస్వరము. 'అన్యోన్య విరుద్ధ భావనములైనఁ దత్ఫలమొందఁడం దెటన్' అనులక్ష్య మప్పకవి యీయతిభేదము క్రిందఁ జూపెను. అన్యోన్య శబ్దమున అకారమునకే కాక ఓకారమునకు హల్లునకు వళులు చెల్లునని యప్పకవి నిత్యసమాస విశ్రాంతిక్రిందఁ బెద్దన పద్యమునే యుదాహరించెను. చూడామణిలోని "వినుమన్యోన్య పదంబున కొనరింతురు కవులు కొందఱొనోలాయున్' అనులక్షణము, 'ధన్యుఁడు విశ్వభూవిభుఁడను లక్ష్యము గూఢస్వరయతి యందుఁ జేరును.

(4) గుణిత స్వరవళి, ద్వ్యక్షరత్ర్యక్షరవళి యను రెండువిధములు ముద్రిత చూడామణిలోఁ గలవు. ఇందు దేనిని గుణితవళి యన వలెనో నిర్ణయింప వీలులేదు. గుణిత శబ్దమునకు నిఘంటువులందు "హల్లులతో అచ్చులను హల్లులను జేర్చి చెప్పుట" యను నర్థముగలదు. ముద్రిత చూడామణిలో ద్వ్యక్షర త్ర్యక్షరపు కాక్షరవళియని యొకటిగా శీర్షిక యుంట చేతఁగాఁబోలు సీతాపతిగారు వళిభేదపట్టికలోఁ బై సమాసమొక యతిభేదముగానే భావించి కాకుస్వరయతి పంక్తిలోఁ జేర్చినారు. (చూ-ఛందో-ఉపోద్ఘాత-16-పుట). ద్వ్యక్షరత్ర్యక్షరవళిని సంయుక్త యతియందుఁ జేర్పవలయు. ఇతవఱకుఁ బరిశీలింపఁగాఁ దెలిన యంశము రంగకవి యున్నదనిచెప్పిన 16 యతులందు భిన్న విభాగములు రెండు చూడామణిలోఁ గానరావు. అవియు నొకవేళ నుండి యెట్లోవదలిపోయెనేమో. యతులు స్వరవర్గగుణితేతి పద్యము

చూడామణిలోఁ గానమిచ్చేకనే యిట్టిసందేహము. ముద్రిత ప్రతియందు 'పరస్పరుపల్లు నాలు' గనియే యున్నది. అంతయేల? అనంతుని ఛందమునను 24 యతులు పేర్కొనఁబడిన పద్యము గానరాదుగదా.

యతి వివరణములో "అనంతుఁడు వపలకుమాత్రమే మైత్రి చెప్పి దీనికి అభేదయతి అనిపేరు పెట్టినాడు. వబలకు అభేదమున్నది గాని వపలకు లేదుగదా? గనుక, ఈపేరు వీటికి సార్థకము కాలేదు" అని వ్రాసినారు సీతాపతిగారు (పు-19)

వబయోరభేదయనియే ప్రసిద్ధమయ్యు వపయోరభేదయని యున్నట్లు నన్నయ లక్షణసారమున 'వపయోరభేదయనియెడు నవమున' నను పద్యమునఁగలదు. (చూ-ఛందోదర్పణముపైఁ తరువాతి కవుల సవరణలు. (8)

అభేదవిరతియందు వపలకు, ఏకతరయతియందు లళలకు రూపాంతరములున్నప్పుడే చెల్లునని గ్రహించునది. ఇట్లే నకారమునకు వ్యాకరణ వశమునఁగలిగిన యాదేశణకారమునకుఁ బ్రాసమైత్రి సందర్భించుననియు, సిద్ధణకారమునకు నకారము ప్రాసస్థానమునఁ జెల్లదనియుఁ గొందఱభిప్రాయము. నానాఁటి కిట్టి నిర్బంధములు సడలిపోయెను.

19 పుటలో సీతాపతిగారు "ఋకారయతికి లక్ష్యముగా అప్పకవీయములో భీమన చాటుపద్యము (గరళపుముద్ద...... సంహారణ గుణాభిరాముఁడగు మైలమ భీమన ఖడ్గపుత్రికన్) ఉన్నది. ఈభీమనే కవిజనాశ్రయకర్త అయితే ఋవళిభేదము తన లక్షణగ్రంథములో ఎందుకు పేర్కొనలేదో" అన్నారు.

అతని యూహా సరియైనదే. లక్షణగ్రంథరచన తరువాత నెప్పుడో యీ చాటువుచెప్పి యుండవచ్చు. నన్నయాదులు తమ లక్షణగ్రంథములఁ జెప్పని వానిని తరువాత గ్రంథములఁ బ్రయో

గించియున్నారు గదా ? అంతియేల; మనయీనంతుండే గల గ్రంథమునం జెప్పని కకార తకారార్ధ బిందుప్రాస, ఖండయతి, దగ్ధ ప్రాస, రగ యతి ప్రాస, అఖండయతి, త్రికోణేతర ప్రాస, అభేదయతి (న—బ), వృద్ధియతి మొదలగునవి ప్రయోగింపలేదా ?

పృథ్వీవృత్తమునకుఁ గొందఱు 4 తర్వాతఁ గొందఱు 11 తర్వాత యతులనిరి. "కాతం గొల్లు మతగున 18 తర్వాత" అని సీతాపతిగారువ్రాసిరి. అట్లగా సులక్షణసారమని యంతని యభిప్రాయము కాబోలు. 'త్రయోదశ యతింగృతిస్ జస జసల్ నతంబై యవల్, దయాజలనిధీ చెలంగునిన్ పృథ్విధాత్రిందగన్" అను పద్యము ముద్రిత సులక్షణసారమునం గలదు, దీని కర్తపేరు లేదు. అవతారికలో టీకాకారులు 'కవి శిరోమణియగు తాతంభట్టు రచించినాఁ'డని తెలిపియుండుటయే యిందుల కాధారము. తాతంభట్టు కవిచింతామణి మాత్రమే రచించె. సులక్షణసారకర్త లింగమగుంటతిమ్మకవి. ఈ యంశము కవుల చరిత్రమునందుం గాననగును. ముద్రిత సులక్షణ సారము నిక్కమగు సులక్షణసారము గాదని పెక్కురమతము. నా మతమునదియే. పరిషత్తునందుఁగల సులక్షణ సారపు వ్రాతప్రతి యందలి విషయమునకును ముద్రిత ప్రతి యందలి విషయమునకుం బోలికయే లేదని శ్రీ చిలుకూరి పాపయ్యశాస్త్రిగారు కావ్యాలంకార చూడామణి పాఠభేదముల పీఠికయందు వ్రాసియున్నారు. వాఙ్మయ పిపాసువులకీ సందియము దీర్చుటకు నయ్యముద్రిత సులక్షణసారమును వెలువఱుపవలసియున్నది. సులక్షణసార కర్తృత్వమూ, తద్గ్రంథమునం గూర్చిన యాశయములు విస్తరముగా సులక్షణసార విమర్శనాఖ్య గ్రంథమున రచించియున్నాను. సులక్షణసారకర్త తిమ్మకవిగాన, తాతంభట్ట మతమునకాదు. సులక్షణసారమునం 18 తర్వాత యతి యున్న, రమ్యకేయతేరముగానుండును.

(4) ప్రాసము - "అనంతుఁడు చెప్పక విడిచిన మరియొక విశేషములు అప్పకవి చెప్పినాడు. ఈప్రాసములలో కొన్ని అనంతునికి పూర్వము ప్రసిద్ధులయిన కవులు వాడినారు గనుక కొంతవఱకు అతని పరిశీలనలో లోపమున్నదని చెప్పకతప్పదు" అని సీతాపతిగారు విరచించిరి.

నేఁడెన్ని సాధనసంపత్తులున్నను సమగ్రముగా వ్యాకరణ చ్ఛందో విశేషములను బరిశీలించి వ్రాయనలవిగాకున్నది. ఎంత పరిశీలించినను యింకను నేమూలనో విడిచిపోయినవి యుండును. అనంతుఁడు చాలవఱకుఁ బరిశీలించియే రచించె.

అప్పకవి చెప్పిన 7 విశేషములు :—

* 1. వేఁడు-పండ్లు, "చూడగ లకారరేఫలకుఁ గూడ డకారంబు చను" నని లక్షణమును "పాఁడి మరగి బ్రతుకు వాండ్రిలవేల్పులు... ... పండుకొఱకు వింత యిండ్లకుఁబోకు" మను లక్ష్యమును ననంతుఁడు వ్రాసెను. డలసంయుక్తమునకు డకారమునకుఁ బ్రాసము చెల్లునని లక్షణమందును, 'పండు - ఇండ్లు' అను లక్ష్యమందుఁ గలవు. 'పాఁడి - వాండ్రు' అనుచోట నరసున్నకు నెఱసున్నకు మైత్రియున్నది. కావున 'వేఁడు - పండ్ల'కు మైత్రి క్రొత్తగాఁ జెప్పవలసినది లేదని తెలియుచున్నది. ఇదిచెప్పలేదని శ్రీ సీతాపతిగారుదాహరించుట సరిగాదు.

2. లోక - భాషాక్ష్మత్మ ; క్ష్మత్మలోని 'క్ష్మ' 'క్ష్మ' నడిమి ప్రాసి ప్రాణ్లేకాని సంయుక్తముగాదు. దీనికి వేఱే లక్షణవిధాన మనావసరము.

3. సమలకు, (7) ఐదలకుఁ బ్రసిద్ధ కవి ప్రయోగములు గానరావు. మఱి ఐదలకు రూపాంతరములున్న ప్రయోగాలే గానవచ్చెడి. (చిట్టెలు - వెదలు)

* ఈవిశేషములు సీతాపతిగారి రచన ననుసరించినవి.

**4.** తమ-మ్రలం – భ_క్తిముక్తిరహార ; కమ్మని లతాంతముల కు మ్మెనసిరును గన్నయనప్రయోగముగలదు.

5. దధ, ంథ – ంథ ; కాదన కిట్టి పట్టి యుపకారము తెలుకుఁ జేకవిప్రసంబోధనఁ జేసిచేసె (వన్నెలా) దీనికి విప్రసంపాద నేకాది పాఠాంతరములు గలవు.

దీనికిఁ దిక్క-నాది ప్రయోగములు గలవు.

6. లఘ్వలఘు యుకార ప్రాసము – ఇది సంధిగత ప్రాసము నఁజేరుటచే వేఱుగా జెప్పనక్క-ఱలేదు. కాని యనంతుఁడు "వ గకా రముసకే సంధిగత ప్రాసమున సభ్యసజ్ఞ నిచ్చియున్నాఁడు. ఇందు 4, 6 మాత్ర మనంతుఁడు పరిశీలింపక వదలెనని చెప్పవచ్చును.

(5) యతిప్రాసములు – వీనింగూర్చి శ్రీ జయంతి రామయ్య పంతులుగారి వాక్యములు (చూ. కవిజనాశ్రయ పీఠిక) సమాచీనము లుగా నున్నవని నాయభిప్రాయము.

వానిపై సీతాపతిగారి యాక్షేపము– "యతిప్రాసముల నియ మములను త్యజింపవలయుననిగాని త్యజించరాదనిగాని శాసించి నిర్బం ధించకూడదనియు...... నాయభిప్రాయము ఈనియమములు శబ్దా లంకారములవలె ఐచ్ఛికముగా వాడుకోవచ్చును. లేదా ఇవి విడిచి పెట్టి...... రసవంతములుగా కావ్యములు చెప్పవచ్చును. సంస్కృత శ్లోకములకు తెలుగు పద్యములలో ఉండవలెనన్న నియమములు లేవు. అంతమాత్రాన కాళిదాసాది మహాకవుల కావ్యములకు ఏమిలోటు కలిగినది ? వాటికంటె తెలుగు కావ్యములకు యతి వల్లను ప్రాసముల వల్లను వచ్చిన ఘనత ఏమి" (86–పుట)

ప్రాచీనులు నియమించిన నియమములను త్యజింపవలయునను వాదమున కర్థము లేదని నామతము. త్యజింప

కాదనియేల కాసింపరాదో? శబ్దాలంకార ప్రాసము లైచ్ఛికములుగావచ్చు. వడిసీసాదు లైచ్ఛికము గావచ్చు; యతి ప్రాసము లెట్లైచ్ఛికములగునో? అట్లైచ్ఛికములన్న, నిఁక భాషాప్రయోగాదులు, వృత్తగణాధిరచనలు సర్వమైచ్ఛికమే యనవలసివచ్చును. తరువాత దేనికి నియమము. ఎవరిమట్టుకు వారే - ఎవరికి వారే యమునాతీరే - భవతు; కన్నడమునఁ బ్రాసము, తమిళమున యతి ప్రాసములు లేవా? సంస్కృతమున లేవంత మాత్రమున మనము వానికి స్వస్తిచెప్పవలసినదేనా? సంస్కృతమున లేకపోవుటచే నేమిలోటు లేదుగదా? తెలుఁగున నుంటచే నేమియు లోటులేదు. ఆయా భాషా ఘనత దానికున్నది. యతిప్రాస నియమము సంస్కృతభాషకంటె విలక్షణముగా నుండుటయే మన తెనుఁగునకు ఘనత. యతిప్రాస నియమము వదలక నన్నయనాఁటినుండి నేఁటివఱకు వ్రాయుచున్న కావ్యములు రసవంతములు కావా? తిక్కనాదుల కావ్యములందు యతిప్రాస నియమమున్నదిగదా? సంస్కృతకావ్యములకన్న వీరి కావ్యములు రసవత్తరములని విజ్ఞులనుచున్నారే.

మఱియు వారే యిట్లువ్రాసిరి. 'శబ్దస్వరూపము నిర్ణయించుట కత్యంతోపయోగకరములని రామయ్యపంతులుగారి అభిప్రాయము. వడి ప్రాసములు లేకపోయినా సంస్కృత భాషాశబ్ద స్వరూపము వేద కాలమునుండి నేటికిని ఎక్కువ చక్కగా నిర్ణయించవచ్చునుగదా."

సంస్కృత భాషయందుఁ బాణినీయాదులవంటి బృహద్వ్యాకరణము లుంటచేతను, వేదవేదాంగాదులు శ్రుతులగుటచేతను శబ్దస్వరూపము చక్కగా నిర్ణయింపవచ్చుఁగాని, తెనుఁగున నేఁటి దనుక నట్టి వ్యాకరణములు మచ్చునకేమి పుట్టమిచేతను. సంస్కృతమందువలె శ్రుతిపరంపరగా రామిచేతను బూర్వము పుట్టిన నేఁడుపుట్టిన నేఁడు పుట్టుచున్న ముందుగా పుట్టఁగల తెనుఁగులక్షణ గ్రంథములు ప్రాచీన గ్రంథములలోని వలిప్రాసగణముల సాధనములవల్లనే రచియింపనై

యుండుటచేతను, వళిప్రాసములం దవ్యాజింప వీలులేదు. పరుషసరళములు వ్యాకరణములను లొంగిన భాషయై వ్యవహారభ్రష్టమైనదిగాన నాఁటికిని నేఁటికిని మాఱకయున్నది. తెనుఁగు జీవద్భాషగాన దాని స్వరూపము మాఱుచుండును. అందు శబ్దస్వరూప నిర్ణయమునకు వళి ప్రాసములకు మించిన సాధనము లేదు.

“ఆంధ్ర వాఙ్మయాభివృద్ధికి నియమములు బాధకములుగా నుండియుండక పోయినవని రామయ్యగారి యభిప్రాయము. నన్నయ తిక్కన మొదలయిన మహాకవులు సయితము వడిప్రాసముల కొఱకు పొల్లుమాటలు వాడుక చేసినట్లు వందలకొలది ఉదాహరణములు చూపించవచ్చును.” అని సీతాపతిగారు వ్రాసిరి.

ఏభాషలోఁ గొన్ని నియమములుండితీరును. వానికి లొంగి తదనుగుణముగా రచియింపవలసినవారు కవులు. తన్నిమిత్తము కొన్ని సందర్భములందుఁ బొల్లుమాట లుపయోగింపవలసివచ్చును. గద్యముగా వ్రాసికొన్నచోనే నియమము లేదు. వళి ప్రాసములు నిర్బంధములన్నచో గణములుగూడ నంతో నిర్బంధములుగావా? ప్రారంభించిన పద్యమున మనము కొన్న శబ్దము వేయవలయునన్నచోటనే యట్లు వ్రాయ వీలుండదు. కాన గణములు వళిప్రాసములవంటి నిర్బంధ విధానము లేకదా. అంతయేల; యతిప్రాసనిర్బంధములు లేని సంస్కృతభాషయందుఁగూడఁ బద్యములందుఁ బదములను క్రమముగాఁ గుదుర్పలేక దూరక్లిష్టాన్వయ రచనలుసేయుట, తుహి* చవైఅపీత్యాద్యసాంఖ్యాకనిరర్థకపదము నెడనెడఁ గూర్చుట మన మెఱుంగనిదిగాదు. దీనికిఁ గారణము గణనిర్బంధమేకదా. ఇట్టి వాదముచే నింకఁ బద్యరచనగూడ మానవలసివచ్చు. ఈనియమములు వలదనుకొనువారు గద్యమున రచన సాగింపవచ్చునని నాయభిప్రాయము.

* తుహిచస్మహ వై పాదపూరణే — అమరము.

(౮) క్రౌంచపదము :—

అంచితలీల నిర్మించినకౌరిన్ హరిదిభపరిమితయతికలోపం గూడన్
కూర్చి రచింపఁ గ్రౌంచపదంబిమ్మగి భమసభనననలనయ
మొందున్ (ఛందోదర్పణము.)

గణములు - భమసభననయ - ఇది 24 ఛందములో బుట్టిన వృత్తముగానున్నది. పూర్వార్ధమునఁ బ్రాసయతి యుత్తరార్ధమునఁ బ్రథమాక్షరముతో మైత్రిగల రెండుయతులుఁగలవు. ఇట్టి లక్షణమే భీమన విన్నకోట చిత్రకవి పెద్దనాదులు రచించిరి. తిక్కన యిట్టి లక్షణవంతమగు పద్యమే రచించె. అప్పకవి పూర్వార్ధమునఁ బ్రాస విశ్రమము వదలెను నన్నెచోడుఁడు ప్రాసవిశ్రాంతి యిడ్డు, ద్వితీయార్ధమున యతి ద్వయముంచెనుగాని ప్రథమాక్షరముతో నాయతులకు సంబంధము లేదు.

"చంచుల నాస్వాదించుచు లేఁ దూం -
డ్లకరువు ప్రియులకు - నలఁదుచు మైరో."

ఇందుఁ బ్రథమార్ధమునఁ బ్రాసనియమము, ద్వితీయార్ధమున యతినియమముగలవు సీసమునందువలెఁ బ్రథమాక్షరమునకు ద్వితీయార్ధయతులు సంబంధపడకున్నవి!

సంస్కృతమున నీక్రౌంచపదము 24 ఛందమునఁబుట్టి యట్లున్నది. తెనుఁగునందలి రెండు గడపటి గురువులు సంస్కృతమున సగణముగానున్నది సంస్కృతమున నళిప్రాసములు తెనుఁగునందు వలె లేవుగదా.

నీకావతిగారు చూపిన సంస్కృత క్రౌంచపద లక్షణము—

"క్రౌంచ పదా భ్మౌ స్నౌ సన నాగా విషుశరవసుముని విరతిరిహ భవేత్" —ఈలక్షణ ప్రకారము 5-5-8-7-యతి స్థానములని తెలియుచున్నది.

క్రౌంచ పదాభ్యాం స్యాద్యతి ర్నాగా — అని యుండవలయును. ఛందోదర్పణోపాఖ్యాతమునఁ బైసూత్రశ్లోకమున్నది; అచ్చట నిట్లు పాఠము.

తెనుఁగున 10–18 పై మాత్రమే యతులు చెప్పఁబడెను. ఇచ్చట పదాంతమును తెల్పును. సంస్కృతమున నొక పాదాంతమును దరువాతి పాదముతోఁ గలుపరాదని విరతి యుండవలెనని దానియర్థము. మనకట్టి నియమము లేదు. అక్షర స్థానములు ప్రధానముగాఁగల మనయతికి దానితో సంబంధము లేదు. ఇక మొదట 5 తర్వాత యతియొకటి కలదు. అందులకే కొందఱు మనవారు 5 తర్వాతనే ప్రాసయతి పాటించినారు. కన్నడమునఁ బై సంస్కృతలక్షణలక్షిత పద్యమే గ్రహింపఁబడినది. అందుఁ బూర్వార్ధమునఁ బ్రాసయతి గలదుగాని, శేషమున యతి లేదుగాన నుత్తరార్ధమున యతులు చెప్పఁబడవు.

ఇందు మఱొక్క యంశము గమనింపదగ్గది; వృత్తరత్నాకరమునఁ గ్రౌంచపదలక్షణము సీతాపతిగారు వ్రాసినట్లు గాక యీ క్రిందిరీతిగా నున్నది— “క్రౌంచ పదా భ్మౌ స్భౌ న న న నా గా మునిశరవసుశర విరతియుతా”

గణములు– భ మ స భ న న న న గ; యతులు– 7, 5, 8, 5. వృత్తరత్నాకర వ్యాఖ్యాతలలో నొకఁడగు నారాయణ పురోహితుఁడు పై పాఠమే గ్రహించి వివరించి యీక్రింది యుదాహరణము నొసంగెను.

“పాండుసుతేభ్యో మహీంతు నరేంద్ర దేహి శకుని మతరత సకలభ్రాత।
నైవహి చేత్త్వం రణాయ కురుష్వ బుద్ధి మతుల విపుల ధనుర్బాణైః।
యాదవనాథే తదేతి గిరైవ మహావదతి సదసి ఝటితి సభాపతిః।
క్రౌంచపదాక్రాంతగాంచ ధరాం నవాత్ర్య దిశతి మతిరహిత గిర మచ్చాత్।
పై లక్షణమునకే లక్ష్యము సరిగానున్నది.

శ్రీనాథుఁడను టీకరియొక వ్యాఖ్యాత క్రౌంచపదలక్షణ మిట్లు గ్రహించినాఁడు— "క్రౌంచపదాభ్యాం స్యాన్నననానగా విషుశరమునివసు యతిరిహ భవేత్" – (భమసజనననవగ)

సీతాపతిగారు 'క్రౌంచపదాభ్యాం నననాన్గా' విషు అనుచోట '1' అను గుర్తింగూర్చుటకుఁ గారణము దెలుపలేదు.

క్రౌంచపదవిషయమున నిట్లు సీతాపతిగారిలక్షణమునకును వృత్తరత్నాకరాదిలక్షణమునకును ఛందోవ్యాఖ్యాతృలక్షణమునకును దేనికిని లక్షణములకును మిక్కిలిభేదములున్నవి. దీనింగూర్చి యింకను శోధింపవలసియున్నది.

అనంతరంగరాట్ఛందము దీనిని బంచశరవృత్తమని పేర్కొనుచున్నది.

'మిందిన రుద్రప్రౌఢిని బందొమ్మిటను యతితగి పొసఁగిన యొంటెన్,
బంచశరంబౌ రంగనృపాల ప్రభుతిలక భమసభ నవన యాప్తిన్."

భీమన ఛందమున 'పంచశరాఖ్యాయుంచితవృత్తా' యను లక్షణమును జూచి పంచశరవృత్తమన్నాఁడేమో. రంగకవియు నప్పకవివలెఁ బ్రాస యతి యుంచలేదు.

త్రిభంగి:—దీని లక్షణములో నచ్చుతప్పులతో నున్నదని విన్నకోట పెద్దనాప్పకవులు చెప్పిన చోటనుఁ గొంతమార్చి సీతాపతి గారు తమ యుపోద్ఘాతమున వ్రాసిరి వారిపాఠమునఁ గొంతభాగము.

న స న స న స స స + లును భ మ స గ లును + నసరి
నటింపఁ గణింకన్ నలువంకన్ బెంపు దొలంకన్.

మునుకొని సభ ముఖ + మున వెడఁ గవలుపఁ + జనుగడు
నొప్పగు వీణల్ నెరజాణల్ వేలువు గాణల్,

అప్పకవిగారి పాఠము:—

న న న న న న స స + న (సుభ) ము స గ లును + జనరి పటింపఁ
గణింక నలువంకం బెంపు దొలంకన్,
మునుకొని వఖ ముఖ + ములు వెడఁ గదలువఁ + జను గదు
నొప్పగు వీణె నెర జాణ్వేలువు గానల్,
వనరుహజనితుని + తనయులు మొదలుగ + ఘనసుతు
లావట లోఁడ స్తుతి చూడ స్వామునిఁ బాడన్,
వినఁగలిగిన సది + జననము ఫలమని + మునిజను లిందు
శుభాంగుఁ డగుభంగిం జెప్పఁ ద్రిభంగిన్.

ఉత్తరార్ధ మనుసరించి చూచిన యతులకు మాఱు ప్రాస యతులే యుండవలెనని తెలుచున్నది. ఇతర లాక్షణికు లట్లే చెప్పిరి. అచ్చు ప్రతిలోని పద్యమునఁ జెప్పఁబడిన గణము లా పద్యమున్న వైఖరికి సరిగానే యున్నది. సీతాపతిగారి సవరణకును ముద్రిత ప్రతి పాఠమునకును ప్రధానముగా నొక గణమందే భేదము. 'కణంకన్' అని పఠించిన 'కన్నలు' భగణమగు; 'కణంక' అని పఠించిన 'కసలు' నగణమగు భీమన త్రిభంగి క్రొత్తగానున్నట్లు పానయనంతుని త్రిభంగిగూడఁ గొంత విలక్షణముగా నున్నదని యేల యొప్పుకొనఁ గూడదు?

“న న న న లును స స భ ము లును స గ యుక్తములైనన్ మృదువైనస్ బ్రస్తుతమైనన్ - అని భీమన. ఇందు న గణ ద్వయము లోపించి యున్నది.

అచ్చు ప్రతిలోనున్నట్లే యుంచి ప్రథమ ద్వితీయ పాదముల లోని యతి స్థాన స్థితి పదములను గొంచెము సవరించిన సరియగునని తలంచెద; సవరణ:—

“న న న న న న స స + లును న ము స గ లును + జనరి పటింపఁ
గణింక నలువంకం బెంపు దొలంకన్,
మునుకొని వఖ ముఖ + మున వెడ… …(తక్కినవి ముద్రిత
ప్రతి పాఠములోనివి.)

(7) టిప్పణి:—

సీ॥ ఒక్క నెలవున నెనిమిది యొకట నాల్గు
రెండి లఘు వెక్కినవి నాల్గు వీనిలోన
నగణ పునరుక్తి నొక్కటి డిగియె నా
దొంతి పదునాల్గు నిరువది తొమ్మిదింట (ఛందో-1-30)

దీనికి సీతాపతిగారిట్లు వ్రాయుచున్నారు. "ఈ పద్యములో నాల్గవపాదము చక్కగా అర్థముకాలేదు. 'నగణ పునరుక్తి నొక్కటి డిగియె' అంటే చంద్ర గణములు ప్రస్తరింపగా కడపటి ।।।।। (న ల లము) ఒక లఘువు తక్కువగా రెండు నగణములని అర్థము కావలెను. 'ఇరువది తొమ్మిదింట' అంటే అర్థము పొసగలేదు."

పై పద్యమునకు సీతాపతిగారూహింపఁ గడంగిన యర్థము సరిపడదు. అందులకు సరియగు నర్థము దెల్పెద. ఈ పద్యము గణాష్టక ద్వ్యక్షరగణ సూర్యేంద్ర చంద్రగణములు దెల్పిన తరువాతనున్నది. ఇది యన్నిగణములు చేర్చివచ్చిన సంఖ్యను దెల్పును

ఒక్క నెలవున నెనిమిది – మ య ర స త జ భ నలు– 8

ఒకట నాల్గు – గగ, లల, హ, వలు 4

రెండి లఘు వెక్కినవి నాల్గు – సూర్యేంద్ర గణప్రస్తారమున మొదట లఘువున్న గణములకు రెండియు మూఁడు లఘువున్న గణములకు రెండియు ముందు లఘువులుంచవలయును. అట్టివి నాల్గు – సూర్యగణముల నగణము, ఇంద్రగణముల నల, నగ, సలలు – మొత్తము. నాల్గు – వీనిలోన నగణ పునరుక్తి నొక్కటి దిగియె – గణాష్టకమందు న గణమున్నది, సూర్యగణముల నగణమున్నది. నగణ పునరుక్తిని దీసివేయవలయును. (4—1) 3

దొంతి పదునాల్గు చంద్రగణములు. 14

ఈ 29 గణములయందే నాల్గైదుమాత్రాగణములు సైత మంతర్భవించును. ఏకాక్షరగణద్వయమును జేర్చి 31 అన్న బాగుండును. గ-ల- వీనిని ప్రత్యేక గణములుగా నప్పకవి చెప్పదే యని గణము లను మూలాల ఖాతంబులనుటచే 29 లోఁ జేర్చక విడిచెఁ గాఁబోలు.

ప్రథమాశ్వాసములలోని 21-22 పద్యముల కర్థము సంశయముగా నున్నదని మూలములోఁ బుట యడుగున ముద్రితము. సీతాపతిగారు తరవస్తువారి ప్రతిలోని పద్యములను జూపి వాని యర్థముస్పష్టముగా నున్నదని తెల్పిరి. కాని యీ ప్రతిలోనివే స్పష్టములుగా నున్నవని క్రిందఁ జూపెద.

జగణము నలమగు, గ (ల) గములు
భ (వ) గణములగు, గలము నగణభావంబుఁ గనున్
గ గ ము భ గ ణ స గణములగుఁ,
ద గణము స (భ) ల మగును సంస్కృతముఁ దీర్చినచోన్

వివరణము:—

IᴗI-IIII, ᴗᴗ-ᴗII, ᴗI-III, ᴗᴗ-ᴗII-IIᴗ,
ᴗᴗI-IIᴗI-(ᴗ$^{I}$II).

గ (ల) గములు భ (వ) గణములగు = గలములు న గణములగు నను పాఠము సరిపడదు. గలమే నగణ నామాంతరము కలది. గ గములు భ గణములగు నను పాఠ మంగీకరింపవచ్చుఁగాని పునరుక్తిగా మూఁడవ పాదమున గగము భగణ సగణములగునని కలదు గాన గగములు గణములగు నను పాఠము సరియగు నేమో! లేదా 'గ గములు భ గణములగు' నను పాఠమేగ్రహించి, మూఁడవ పాదమున 'గగము హ గణ స గణములగునని మార్చుకోవలె. నాల్గవ పాదములో సలమన్న భలమన్న బాధకముగాదు. 22 వ పద్యము పైపద్యమున కుదాహరణముగా నుండును. అన్నిటికం దుదాహరణములు లేవు. నడుమ నే పద్యమేని లోపించెనేమో, సీతాపతిగారు మార్చిచూపిన 'మొగిళులు నలమగు' అను పద్య చతుర్థపాదమున (తగణము వాకిళ్లుభలము వాకిళులనఁగన్) యతి భంగమేర్పడుచున్నది. నాపాఠ మిక్రిందిది. నిజమైన పాఠ మూహించి రచించుట కష్టము.

"మొగిళులు నలమగు, నిటులన నగణము, హగణమగునిట్లు నా,
హాన గణముల్,
భగణము లిట్లనఁ, దండ్రి, భగణము వాకిలి భలంబు వాకిళులనఁగన్."

# త్రిపురవిజయము.

సీ. స్ఫురిత విశ్వంభరా భూతంబు రథము త
        ద్రథ మధ్యమునఁ బొల్చు రాతివిల్లు
విల్లు విద్యోతిగ్గు వెలుగుఁ జక్రంబులు
        చక్రి కులపతి చారునారి
నారి బట్టగ బారు నాగరికవు గరి
        కరిమీఁద విహరించు ఘనశరంబు
శరము నాభినిగన్న శతవృద్ధు సారథి
        సారథిఘోటలు సైంధవములు
గాఁగ నేగెఁ గడకతోఁ బురములు
గెలిచివచ్చి గెలువు గిరిజతోడ
చెలఁగి చెలఁగి చెప్పి చెలువొందు శంభుండు
కాచుగాతమనలఁ గరుణతోడ. 1

(సోమయాజి)

సీ. బాణంబునకు నారి పంకింపదని కాని
        గరి గన్నుమూఁడిగి నివ్వెరగు నొందు
బలువు కొక్కటమెట్టి బలువైనదని
        యురదంబుసాగ దొక్కుడుగునైన
మృదువదక్రమశుద్ధి బెనువైనవని కాని
        హరులు చూపట్టవే యనువునందు
మిగుల నేర్పరియని మేటి మాటయు కాని
        జడుఁడూ సారథి యెన్న చందములను
చక్రయుగ్మంబు సరిపడ జగుసుటరిది
విల్లు పెనువున మోపెట్ట వీఁగుబలము
లనక త్రిపురంబు లొక్క కోల నడనిగూల్ప
నీక చెల్లినయదికాద నీలకంఠ. 2

(ఎఱ్ఱాప్రగడ)

సీ. పైఁగానే కట్టక మొగ్గాన బట్టక
చక్కఁగా దివిఁ బాలు చక్రములును
బాయానఁ గట్టక లలిమేత వెట్టక
వర్ణహీనంబయిన వారువములు
తనను బెట్టక జీవితము గాను ముట్టక
సత్యసంపద మూఁపు సారథియును
కడచీల తట్టక ఘనముగా మెట్టక
గంభీరసంపద గలుగు నిషువు
గలిగి తనరారు నరదంబు గడఁక నెక్కి
త్రిపురవిజయంబు జేకొన్న దేవదేవు
డిందుశేఖరుఁ డానంద మొందిరుండు
మనల గరుణావిధేయుఁడై మనుచుఁగాత.

(రంగనాథుఁడు)

సీ. తొలికల్కి మునికోలఁ దోఁచు వారువములు
వారువములఁ గన్న సారథియును
సారథిఁగన్న యస్త్రము వస్త్రమును మోఁచు
గరి గరితోడ దొడరెడు నారి
నారిమీఁదటి తేరు తేరిమీఁదటి విల్లు
నావిల్లుపై బంటు లరుగు పథము
మెఱుఁగుఁ జిప్పలజోడు మొయిజోడుపైఁ గతుల్
గతులపై విజ్జోడు కండ్లు గండ్ల
సరి వెలుఁగుచున్న మొలికియు సంఘటించి
విషమ లక్ష్యముల్ సమదృష్టి విరుగనేసి
జయము చేకొన్న విలుకాఁడు చక్రవర్తి
కరుణ దళుకొత్త మనలను గాచుఁగాత. 4

(భాస్కరుఁడు.)

సీ. సారథి శతధృతి చక్రంబు లొసగూడి
జరగవు రథమును సంఘటించి
యుతకంబు చోకున శౌర్వాని యురదంబు
చేతికి బిరుసైన జాళివిల్లు
గటికాను శౌర్యక గడగడ వడకుచు
ముప్వంక వోయుసి దివ్యనారి
మేను సిరుసు లేక పొదలాడనోపక
వర్ణహీనంబైన వారువములు
నట్టి సాధనములు నీకు నెట్టులొదవె
త్రిపురములనెట్లు గెలిచితి దేవదేవ
యనుచు న[illegible]కాశచలు లాడనలరు శివుడు 5
చిత్తమిగుల్కొత్త మనవల రక్షించుగాత.

(చిమ్మపూడి అమరేశ్వరుఁడు.)

సీ. తలకమ్మి కొండయు విలుకమ్మి కొండయుఁ
గడయును నడుముగాఁ గలుగుతేరు
సరసిజముకుళంబు సద్వ్యాక్య సకలంబు
మాతయు నాలియా మాతలియును
మిన్నులఁజనువాఁడు కన్నులవినువాఁడు
వంక పర్యంకంబులైన శరము
చల్లని పవనంబు నెల్లయున భువనంబు
మేఁపును మోఁపుగా మొఁగు నారి
శాఁశ కోర్పువిల్లు [illegible]తి[illegible]ల గుత్తాలు
పగలు రేయునఁ దిరుగు బండి కండ్లు
గలఁగఁ బురజయంబుఁ [illegible] కొన్న నిసుఁగోల్తు
చిరశుభాంక సోమశేఖరాంక. 6

(పాలకురితి సోమయ్య)

సీ. తివిరి రాశికి నెక్కు తిరుగు చక్రంబుల
మెట్టులఁ జదలమయి మెఱయు గేరు
బహుముఖంబులనేర్పు పచరించు సారథి
వ్రాసి చూపఁగరాని వాగువములు
గట్టియై వీఁక నక్కు అదిర్చు విలుకొమ్మ
శ్రుతిహితంబుగ మ్రోఁత చూపు నారి
విజయానుకూలంబు విలసిల్లు బాణంబు
పరిలేని కోటు లసంఖ్యాకులము
వనరు నబ్బుటయును బురత్రయము గాఁగ
పృథులవిఖ్యాతిఁ గైకొన్న రథికవరుఁడు
జయమునుఁ దేజంబు భూతియుఁ బ్రియము మెలఁగ
మనలఁ గరుణావిధేయుఁడై మనుచుఁగాత. 7

(కామరౌల్ని అన్నమరాజు.)

సీ వరఘోటకములు నూతన పదవంబునని చూచు
నూతుఁడు కార్ముక స్ఫురణమూచు
కార్ముక మరదంబు గదియుంగ ననిచూచు
నరదంబు బాణంబు నందఁ జూచు
బాణంబు గరిబట్టియాడఁగఁ జూచు
గరి మార్గవిచిత్రంబు గలఁపఁజూచు
మార్గ చక్రంబుల మాయింతునని చూచు
జక్రముల్ భటకోటి జయము చూచు
గాన యేమిసెప్పఁగా నిట్టిగతి చోద్య
వేద్య మొదునయిన వినఁగఁ గలదె
త్రిపురవిజయమ ధామ ధీరతాగుణభీమ
రథికసార్వభౌమ రాజమౌళి. 8

(పేరమరాజు జక్కన.)

సీ. కొంగ్రొత్త హేమకోదండంబు విలసిత
శింజినీఘణాబున నెక్కువెట్టి
హరినీలమణికాంతి నుగడునమ్ముల శరధి పొం
దెడలించి వలచేత నేర్చిపట్టి
స్వరముల సకలించు గరువంబుల గుణా
ధార ఘాతంబగు తేరఁ బూన్చి
నలుదిక్కులను జూడ్కు లొలయుంగ సకలంబుఁ
గనువాని సారథిగా నొనర్చి
కడఁగి రథచక్రములు తన కన్నులట్ల
యేచ నలక యేఁగి త్రిపురంబు లేర్చి సకల
లోకములు నెమ్మిఁ బ్రోచు పినాకపాణి
మనలఁ గరుణాబ్ధి యగుఁడై మనుచుఁగాత 9

(మారన)

సీ. జడిగట్టుఁ బడగలు పడగల మీఁదిచోఁ
గడలెక్కి కండ్లను గండ్ల నడపు
నూత్నించు జోడును జోడుపై జరియించు
బట్లును బంట్లకుఁ బోయరాని
ధనువును ధనువుతోఁ దగిలిన యరదంబు
నరదంబు క్రిందికి నరుగు నారి
నారి నిడిగించు బాణము బాణమొదవించు
నూతు గుణ మూర్తిసంజాతమాగులు
గాఁగ నద్భుతార్థకలితపదార్థావళి
యుల్లసిల్ల నొప్పుచున్నదివుడు
త్రిపురహరణకరణధృతదత్తవీరము
నోరథంబు దేవ నీరథంబు. 10

(పిళ్ళారిక్షని కొమ్మయ్య.)

శా. కవలదు తేవ గర్వములు గట్ట వరేణ్యము నూతుచేంటియూం
మదసలి చక్రముల్ సరసమోహపు కిల్లు బకళ్లు నాటింమస్ ?
గుదిగొను నమ్ముత్ర శార్ఙ్గమునకుం బనుపడ్డది గాన వింతపెం
పొదవం బురత్రయంబు నెటులొప్పితివో త్రిపురాంతకేశ్వరా. 11

(జైతరాజు మహామ్మయ విష్ణుకథానిదానము.)

# అర్ధనారీశ్వరము.

ఉ. పాపము పోరము స్నేలదోఁ బాపటసేసయు నేలు మల్లికా
దామము తోలు దువ్వలువ వట్టవిభూతియుఁ జందనంబు పై
పామునఁ జాలనందముగ సన్నిధిసేసినఁ జూడఁ గంటినే
నామదిలోఁ గుమారగిరినాథుని శైలసుతాధినాథునిన్. 1

(రావిపాటి త్రిపురాంతకుఁడు.)

సీ. తల్లిదండ్రులతోడి తగు లొల్లకుండియుఁ
దల్లితండ్రుల తోడి తగులు వలచి
కందర్పు మీఁది యుత్కంఠికంబు సెల్లియుఁ
గందర్పు మీఁది యుత్కంఠిక మొదవి
సంసారకేళిప్రసక్తి వోఁదట్టియు
సంసారకేళిప్రసక్తి గలిగి
సగుణవిశేషయోజన మొల్లటించియు
సగుణ విశేషయోజనము మరఁగి
తే. సగము పురుషుండు కంజాక్షి సగముగాఁగ
నర్ధనారీశ్వరాకృతి ననువు వలచి
మారుఁడు లింగమధ్యంబు నందునుండి
హరివిరించుల కంతఁ బ్రత్యక్షమయ్యె. 2

(వీరమాహేశ్వరము - నిశ్శంకుని కొమ్మన.)

సీ. కెంజాయ జడముడి కేశపాశంబును
బాలచందురుఁడును బూవుదండ
యురగకుండలమునుఁ దరళతాటంకంబు
వనజాప్తుఁడగు కన్ను వాలుగన్ను
పాము (పఁబుగ) లపేరు ముత్యాలహారంబుఁ
గడుఁ గొంచెమగు జన్ను ఘనకుచంబుఁ
బులితోలుదుప్పటి వెలిపట్టుచీరయుఁ
బాపపెండెంబునుఁ బసిఁడియందె
మృదువుఁ దెలుపును నగుభూతి మృగమదంబు
నింతయొప్పౌనె కుడివంక నెడమవంక
నిమ్మహాదైవమున కని యిచ్చమెచ్చి
యర్ధనారీశ్వరునిఁ గొల్తు రఖిలజనులు.
(పెదపాటి సోమయ — కేదారఖండము.)

# శివస్తుతి

సీ. కల్హారమకరంద కలితమందాకినీ
లహరీపరీతకోలాహలంబు
బాలేందుచంద్రికా పరభాగశోభావ
భాగసంభావితారగ్వధంబు
సేవాసమాసన్న సిద్ధసీమంతినీ
తాలవృంతోత్తాలతాండవంబు
శాక్యాయనీదత్త కర్ణాపతంసక
ర్పూరఖండామోదపూరితంబు
మారుతంబు నా ముందట మలసిమూడఁ
గలుగునో కో యొకనాఁడని కన్నులార
శివునిఁ గాంచెడి పుణ్యంబు చింతసేయు
మొదలివేలుపుఁ బొడఁగంటి మ్రొక్కఁగంటి
(సోముని హరివంశము—2-178).

సీ. గరళకూటవినీలకంఠాయ శంభవే
మదనాంతకాయోన్నమః శివాయ
కాద్రవేయాధిప గ్రైవేయభూషాయ
మధుజిత్సఖాయోన్నమః శివాయ
కుంభినీధరసుతాకుచకుంభపరిరంభ
మహాలోలుపాయోన్నమః శివాయ
వేదాదినిశ్శేషవిద్యావధూమౌళి
మణికలాపాయోన్నమః శివాయ
గంధదంతావళ జలంధరాంధకాది
విబుధపరిపంథి వాహినీనిబిడగర్వ
బంధఘోరాంధకారసంహారకిరణ
మాలినే శాశ్వతాయోన్నమః శివాయ

(శ్రీనాథుని భీమఖండము 8-211)

ఉ. వాలినభక్తి మ్రొక్కెడ నవారితతాండవకేళికిన్ దయా
శాలికి శూలికిన్ శిఖరిజాముఖపద్మమయూఖమాలికిన్
బాలశశాంకమౌళికిఁ గపాలికి మన్మథగర్వపర్వతో
న్మూలికి నారదాదిమునిముఖ్యమనస్సరసీరుహాళికిన్

(బమ్మెర పోతరాజు-భాగవతము)

సీ. పాతాళకుహరంబు పరగు సొమ్ములపెట్టె
వెలుకుగుబ్బలి పెద్దకొలువుమేడ
కలశపాథోరాశి కరమొప్పు వంటిల్లు
మలఁగి పారెడి నీరు మ... ... ... ... ...
శరధికూఁతురు గుబ్బచనుదోయి కవదోన
బిడ్డఁ డాపసునెమ్మి వింటిబద్ద

చెన్నొందు దితిసుతశ్రీ చీరలఁడిండిగం
మింట గట్టని కొండ యెక్కిరింత
......... రాకారమైష యాకాశమెల్లఁ
బూవుఁ బందిరిక వలువ నెమ్మోముదమ్ము
లక్ష్యశాలలునై నీకు నమరఁగాదె
వర్ణితానూన చిద్భావ వామదేవ

లయగ్రాహి :

సింధుర నిశాటమద సింధుఘట జన్మ సుర
సింధు కనకాంబురుహ గంధవిచరత్సు
ప్బంధయుతవితత్యసిత బంధుర జటాపటల
బంధ విలసత్కుముద బంధు (బ్రమదాన)
(ష్కంధ) లలితాంగు నను సంధిత జగత్కలుఁ
గంధర వినీలతర కంధరును(దార)
స్కంధ వృష వాహనుఁగబంధమథనప్రియు జ
లంధరహరుం గొలి(చెదఁదంధకవిరోధిన్)
(పోతరాజు భైరవుని శ్రీరంగ మాహాత్మ్యము)

సీ. ఎనిమిది రూపంబు లేకమై కనుపట్టి
దీపించు నెవ్వాని దివ్యమూర్తి
గణుతింపఁదగు దేవగణముల యాఁకలి
వెసదీర్చు నెవ్వాని నోసలి కన్ను
రాజసంబున జొరరాని చోటులు చొచ్చు
వడిమెయి నెవ్వాని వాహనంబు
నాణెమై యిరువది నాల్గుపీఠములందు
రాణించు నెవ్వాని రాణివాస

మదనగమంగోపఁ బాయురాపట్టి మోహా
మిచ్చ నొదవించు నెవ్వాని యిల్లువిల్లు
చెరయు నెవ్వాని కలుకులు చేసియగుచు
నెందు నెవ్వాని సేవింతు రెల్లసురలు

(నిశ్శంక కొమ్మయ.)

సీ. దీపించు నేవేల్పు దివ్యాలకంబులఁ
కాళీకుచాంగరాగంబు భూతి
కొమరొందు నేవేల్పు గురుజటాభరసీమ
నమృతాంశుఖండంబు నభ్రగంగ
కడుమించు నేవేల్పు గాత్రవల్లిక చుట్టు
వ్యాఘ్రచర్మము వారణాజినంబు
కరమొప్పు నేవేల్పు కంఠపీఠంబున
భుజగేంద్రహారంబు పునుకపేరు
నట్టివేలుపు శంకరుం డాదిమూర్తి
వేదవేదాంతవేద్యుండు విశ్వభర్త
వికసితోజ్జ్వలవదనారవిందుఁ డగుచు
నుచి (తరీతిఁ) బేరోలగంబున్న యంత

(శ్రీ గిరన్న—శ్రీరంగమాహాత్మ్యము).

సీ. ఔఁదలం జదలేటి లేఁదరంగంబులు
బాలచందురుని నుయ్యాల (లూఁగఁ)
తొడవుల తలలఁ జెన్నడరు మానికముల
చాయ దిక్కుల నెఱసంజ పఱుపఁ
దోరంపుఁ జేనికతోలి యుత్తరికవు
కుత్తుక కఱతోడఁ బొత్తుసేయ
బూడిద పూఁతల బూదర పరచిన
పునుకలపే రురంబునఁ దలిర్ప

మూడు లోకంబులను గావ మొనసినట్లు
చేతము మొత్రన కైదువు (చెన్ను మీఱ)
వేల్పుఁబడువుచూడ్కికిఁ గుదురు నీ వేడ్క
సేసె ముక్కంటియన్న యాదాబువేరు

(ప్ర)బంధపరమేశ్వరుని హరివంశము ఉత్తర-6-38

సీ. తమ్ములఁ బెనరించుఁ దళుకువెన్నెలపోగ
కన్నె గేదగిఱేకు గారవింపఁ
బదినాలు పడగలఁ బఱపైన పదకంబు
నవడి ముత్యపుబన్నసరముఁ గోవ
మిసమిసమనమించు భసితాంగరాగంబు
వరఁగుజందనచర్చఁ జోధవింప
మెఱయు మువ్వన్నె లమరుపుట్టముకొంగు
చెఱఁగులునునుబట్టుచేలఁ బెనుప
మించి తలమీఁద నురువుపై మేనఁగట్టి
యాడుదోఁడగ నుమతోడఁ గూడి జగము
లెల్ల రక్షించు నిను భజియింతు మ్రొక్కు
భయదదురితలతాదాత్ర ఫాలనేత్ర

(పోతరాజు పితయ్య—త్రిపుర విజయము).

శివతాండవము :

ఉ. శరధక్కారవ వాద్యమి పాటక సంగాతుంగరంగత్తరం
గరవప్రస్ఫుటతాళసమ్మిళితతక్కాజాతఘంజస్ఫుర
ద్వరపుష్పంధయమందరధ్వనులు గీతంబొప్పఁ దార్యత్రికం
బిరవైయుండఁగ నీదు తాండవమునం దేపారు సర్వేశ్వరా.

(జైతరాజు ముమ్మయ - విష్ణుకథానిధానము)

ఉ. ఆడఁగ గంబడల్ వ్రేఁకి యాడఁగ జాహ్నవి విక్కటిల్ల వ
ల్లాడఁగ భూతధాత్రి యసియాడఁగ వాసుకి ఫణాసంబు నూ
టాడఁగ ముజ్జగంబుఁ గొనియాడఁగ నిచ్చలు నీవు తాండవం
బాడఁగ గౌరి విస్మరసమాడఁగ జేయన చే మహానటా.

శా. ఆడెం దాండవ మార్భటిన్ పటహలీలాటోప విస్ఫూర్తి సం
క్రీడాడంబర ముల్లసిల్ల గరళగ్రీవుండు జూటాటవీ
క్రోడాఘాటకరోటికోటరకుటీకోటీలుఠద్భిందు వీ
చీడోలావటలీపరిస్ఫుటతరస్ఫీతధ్వనిప్రౌఢిమన్.

(శ్రీనాథుని భీమఖండము – 4-148.)

సీ. కపిలజటాజూట గంగాసముత్తుంగ
వీచీఘటలు మిన్ను వీఁకఁదాఁకఁ
బ్రబల హాహార్గళ పరికంపిత స్ఫార
ఢక్కా ధ్వనిని దిశల్ పిక్కటిల్ల
జ్వాలాకరాళ భీషణ శారదస్థూల
శూల యుద్ధప్రథల్ మార్ప్యఁ బొదువఁ
బ్రకట బంధుర దీర్ఘ పటువజ్ర నిష్ఠుర
పదఘట్టనము లుర్వి యదలనొదవ
విమల శార్దూల చర్మాంచలములు దూల
మహిత మండన ఫణిఫణామణులు గ్రాల
నసము రౌద్ర రసావేశ మావహింప
నారభటి భూరితాండవం బాచరించె.

(పోతరాజువీరయ – త్రిపురవిజయము.)

# అంబికాస్తుతి

చం. చులుకన జానపుందిగుచుఁ జోఁ కటకాముఖపాణి యొంటిఁ బె
ల్లోలయు నఖాంకురంబునఁ గడిసి యొప్పడు గెంజిగురాకు గుత్రిచే
వలవడి కర్ణపూరమున వంటిన తుమ్మెదవోని పార్వతీ
బలనకటాక్షవృష్టి సుఖలం జరితార్థులఁ జేయుఁ గావుతన్.

(రావికోలను అన్నమరాజు - అమరుకము.)

ఉ. కూడెడు వేడ్కలీల్లమద కూకటఁ బొత్తఁగఁ బోడు పైవలుల్
(జాడగ) దోఁపఁ గొమ్ము మొత్తల చన్నులమించు దలిర్పసిగ్గునం
జూడఁగ నేరము తె లంటఁ జూపులనీనహిమాద్రియింట నీ
వాడుట శూలికిన్ మనము వాడుటగాదె తలంపనంబికా.

(త్రిపురాంతకుఁడు - అంబికాశతకము)

సీ. ప్రణవపీఠిక నెక్కి భాసిల్లు నేదేవి
యామ్నాయ హేమహర్మ్యాగ్ర వీథిఁ
జరియించు నేదేవి సహజారుణజ్యోతి
రానందమూర్తియై బ్రహ్మనాడి
నేదేవి తనరెల్లు నిచ్ఛాక్రియాజ్ఞాన
శక్తిభేదమున విశ్వంబునిండి
తోడునీడయుఁబోలెఁ దూలకించు నేదేవి
మొల్లకాలంబు విశ్వేశుఁగూడి
యట్టిదేవి జగన్మాత యఖిలవంద్య
నిఖిల విద్యాధికేశ్వరి నిత్యమహిమ
నొకతెఱఁగున శ్రీగిరిని క్రేవ నుల్లసిల్లు
నలఘుకల్యాణశుభగాత్రి యద్రిపుత్రి.

(నిశ్శంకుని కొమ్మయ - వీరమాహేశ్వరము.)

ఉ. ఆదిమశక్తి యాతరుణి యాద్యకుటుంబిని యాకుమారి మ
త్తైదువ యాతిలోదరి చిదాత్మక యాసతి విశ్వమాత యా
పైదలి సర్వలోక గురుభామిని యా చపలాక్షి యుంచు బ్ర
హ్మాదులు వచ్చి నిచ్చలు హిమాద్రికి నిన్నుతియింతురంబికా.

సీ. శారదకర్పూర నీహారరుగ్భాసింపఁ
గవితాసుధాబ్ధి ప్రఖ్యాతి నొసఁగు
యావకారుణదేహదీప్తిఁగాఁ జింతింప
మదకుంభినీయానసౌరుబు గొలుపు
నీలజీమూతసన్నిభఁగాఁ బరిలోకింప
సకలమాయామహాప్రపంచము నడంచుఁ
గనకచంపకదామ గాఁగాఁ శీలింప
సంహాస్యమానంబు సంహరించు
శంభుదేవి విశాలాక్షి సదయహృదయ
యోగిజనసేవ్య యోగ పయోజనేత్ర
శ్రీకరకటాక్షలేశ రక్షితనిలింప
ముజ్జగంబును మోహించు మాలదుంప.
(పిల్లలమర్రి వీరయ్య - పురుషార్థసుధానిధి.)

ఉ. నందుని కూర్మిపట్టి యనఁగ యశోదకృశోదరంబు నిం
దందగ నావహించి ప్రకటంబుగ విష్ణునితోడఁబుట్టువై
సుందరి గోకులైకనవశోభనమై జనియించి తాం జగ
ద్వందితయొప్పు మహిషాసురదారణి నాదిమ శక్తిఁగొల్చెదన్.

తే. గీ. తనువులందెల్ల నెలసి చేతనయనంగఁ
బ్రజ్ఞయన మాయయనఁగ బూరణియనంగఁ
పరయనఁగ శాంతియనఁనొప్పు వరపురంధ్రిఁ
బరమభద్రదాయినిఁ బ్రస్తుతింతు.

సీ. చంద్రబింబానన చారునేత్రత్రయ
శోభిని సురముని స్తుత్యచరితఁ
గాళిఁగాత్యాయనిఁ గంసదర్పహారిణి
నహిత భయంకరి నభయదాత్రి
బ్రహ్మవాదినిఁ గామపాలిని సిద్ధ సా
దామిని రేవతీతనుజ సచల
యోగ ప్రదాయిని యోగిని గంధర్వి
లక్ష్మి సరస్వతి లజ్జఁగీర్తి

శ్రీ

# నీతిశాస్త్రముక్తావళి

## బద్దెనృపాల ప్రణీతము

సీ॥ రాజనీతియు [1]నసద్రాజ లక్షణమును
మంత్రిమార్గంబు [2]దుర్మంత్రివిధము
నధికారవిధియుఁ గార్యవిచారము నుపాయ
గతియును రాజ్యరక్షాక్రమంబు
నిలనరాజకవృత్తి[3] హితసేవకస్థితి
దుస్సేవక[4]క్రియ దుష్టరాజ
సేవాఫలము[5] దానశీలతా[6] మహిమ వి
వేక సంగతియును లోకనీతి

పద్ధతులుచేసిభువి[7] నీతిప్రజ్ఞ వెలయ
బద్దెనీతియుఁ గోమటిపడుచు నోళ్ళ
కతన దబ్బుఱ పాఠంబుగదియఁ గవులు
తప్పులెడలింప నెంతయునొప్పు భువిని. ౧

---

1 లసద్రాజలక్షణమును (గ)
2 మార్గమును. గ. ప్రతి.
3 యలయరాజికవృత్తి (గ)
4 సేవన (క)
5 బలము (క)
6 దానబలతా (గ)
7 గ. ప్రతి... కవిబ్రహ్మ వ్రాయ
నలరిబద్దెనీతి పామరులనోళ్ళ
దవిలి దబ్బరపాఠమై...ల...
తప్పులెడలించి సత్కవు లొప్పుననగ.

చ॥ పరువడి[1] నాంధ్రభాషఁగల బద్దెననీతియు సంస్కృతంబులోఁ
బరఁగ బ్రతాపరుద్ర నరపాలునిచే రచియింపఁబడ్డ యా
నరవరు నీతిసారము వినంజదువం గడుమంచిదంచుఁ జె
చ్చెరఁ గవి నీతిపద్ధతులుచేసె వినోదము బాలబోధకున్.

క॥ శ్రీవిభుఁడ గర్వితారి
క్ష్మావరదళనోపలబ్ధ జయలక్ష్మీశ్రీ సం
భావితుఁడ సుమతిశతకముఁ
గావించిన ప్రోడఁ గావ్యకమలాసనుఁడన్. ౧

క॥ రాజవరమకుట మణిగణ
పూజితపదయుగుఁడ హేమ[4] భూభృద్ధైర్య
భ్రాజితుఁడ బద్దెనాఖ్యుఁడ[5]
రాజోచిత నీతులొప్ప[6] రచియింతుఁ దగన్. ౨

---

1 (గ). పరువడి యాంధ్రభాషగన బద్దెనకావ్యము సంస్కృతంబునై
పరఁగ ప్రతాపరుద్ర నరపాలుఁడు సేయఁగబంచెనద్ది యా
నరవరు నీతిసారము వినంజదువన్ దగినవిధంబుచె
చ్చెరఁగవి బ్రహ్మపద్ధతులునన జగంబున బాలబోధకున్

2 పైపద్యములు బద్దెనకృతములు గావు.

3 ఇది (గ) (చ) ప్రతులలేదు. చిత్రాడప్రతిలో మొదటి యర్ధ-కారము ముద్రిం
పఁబడలేదు. ఒక వేళనందుండిన నుండవచ్చును.

4 పదయుగళమేరుభూభృ...(గ)

5 బద్దనాఖ్యుఁడ (గ) (చ).

6 నీతులెల్ల (గ). నీతులెలమి (ప).

క. న్యాయము ప్రజపెక్కువకు ను
పాయము[1], ప్రజకల్మి సిరికుపాయం బగుటన్
న్యాయమె భండారము నర
నాయకులకు నండ్రు కీర్తినారాయణుఁడా-

క. ప్రజఁ దల్లి పెంచు తెఱఁగునఁ[2]
ప్రజలన్ బతిపెంచఁ బెరిగి పదపడితల్లిన్
ప్రజ ప్రోపు సందియము, పతిఁ
ప్రజప్రోపది నిక్కువంబు బద్దెనరేంద్రా. ౮

క. ధాత్రీకుటుంబకత్వజ
గత్త్రాణనిసర్గమతులు గావున శుద్ధ
క్షత్రియులుండఁగ నొరుల న
పాత్రుల నమ్ముదురె బుధులు బద్దెనరేంద్రా. ౯

క. పత్నిధరిత్రియు[4] పురుషులె
రత్నము లెప్పుడుఁ[5] బురంధ్రిరత్నములు శిరో[6]
రత్నములు నవని[7]పతులకుఁ
బత్నులె రత్నములె దలఁప బద్దెనరేంద్రా. ౬

---

1 ప్రాయము (క).

2 ప్రజతల్లిబెనుచుతెరగున (క) ప్రజఁదల్లివెంచువిధమున (చ)

3 బతివెంచునదియె (చ) బెనుపవలయు (క) ప్రజఁబలిపెంచునెపెరిగి (ప) (స)

4 (క) ధరిత్రియె

5 (చ) లెపుడును

6 (క) శిలారత్నములు

7 (చ) లవనీపతులకు

క. స్ఫురిత రుచిరత్నచామీ
కరరచనలు కారణములు[1]గా వొప్పునకున
బరివారమె[2]మై లక్ష్మియ
నరపతులకునండ్రు[3] కీర్తినారాయణుఁడా. ౭

క. మేదిని కనురాగము సం
పాదించి కృతార్థుఁడైన పతికిని విషయా
స్వాద[4]న భూషణమగు నవ
పాదము పెఱపతి కుదారవైరోచనుఁడా. ౮

క. దుష్టజన నిగ్రహంబును
శిష్టప్రతిపాలనంబుఁ జేసిన[5] పతికిన్
దృష్టముగానగు సుగతి[6]య
దృష్టము[7]గావింప నొండు దీక్షితులేలా.[8] ౯

క. భూపగుణ మలిగి చెఱుపఁగ
నోపుట, కరుణించి మనుప నోపుట, జడుఁడై
కోపప్రసాదగుణములు
చూపని[9]పతి పతియె నన్నెచోడనరేంద్రా. ౧౦

---

1 విలసితభూషణములు (గ)
వీజనధారణములు (చ)

2 పరివారము (గ)
పరివారము మెయిలక్ష్మియ (చ)

3 నరపతులకుఁదోడవు (చ)

4 స్వాదము (గ)

5 సేసిన (గ)

6 గనగుసుగతి (గ)
గానఁగఁబడదా (చ)

7 సాధింపనొండు దీక్షలుగలవే (గ)
,, దీక్షలవేలా (చ)

8 ఈపద్యము (గ) ప్రతిలోసంకీర్ణపద్ధతి యందుఁగలదు.

9 సూపని (క)

క. తలవర్గము[1] సామంతుల
బలమున కగ్గలముగల[2] నృపాలున కొప్పున్
బలిమి, పెరనృపతి[3] కాజ్ఞా
బలసంపద[4] యెంతదవ్వు బద్దెన రేంద్రా. ౧౧

క. స్వాయత్తుఁ డుత్తముండు ప
రాయత్తుం డైన భూతలాధిపుకంటెన్[5]
స్వాయత్తుకంటె[6] మేలు భ
యాయత్తుం డంద్రు దశదిశాభరణాంకా. ౧౨

క. అనుజులు తనుజులు గురుజను
లనుఁగులు బంధులు ప్రధానులను[7] సిరిపొత్తీఁ
జనుఁగాని యాజ్ఞ పొత్తీ[8]ఁ
జన దధిపతికి[9] న్న రేంద్రచతురాననుఁడా. ౧౩

## 2 దుష్టరాజ పద్ధతి

చ. అలుక ప్రతాపమీఁగియలవాలము[10] బుద్ధి, పరాపవాదముల్
పలుకుట ప్రొద్దుపోక, ప్రజబాధదలంపమి పేర్మి, ప్రల్లదం
బలవు, వికార మొప్పు[11] వినయంబుమహాత్త్వము, చేటు[12] బొంకువా
క్ఫలము,[13] జఘన్యులైన నరపాలురకుం బరపక్షభైరవా. ౧౪

---

1 బలవర్గము (క) (చ) 2 గన (చ) 3 పెరకుమతి (గ) (స)
4 సంపదకెంతదవ్వు (క)(స) 5 భూతలాధీశునకున్ (గ) (చ)
6 కన్న (చె) 7 ప్రధానులని (క)(చ) 8 యాజ్ఞపొత్తున (క)
9 పతికినినరేంద్ర (గ) ఈపద్యము (గ) ప్రతిలో మంత్రిపద్ధతియందుఁ గలదు. పతికిన్ వివేక (చ) (స)
10 అరవాలము (గ) (ప) 11 మొప్ప (గ) 12 చెయ్యుబొంకు (గ)
13 వాగ్బలము (క). ఈపద్యము (చ) ప్రతిలో లేదు.

క. పరదోషకథ వినోదము[1]
పరపీడోత్పాదనంబు బలిమిఁ బరస్త్రీ[2]
హరణము సుఖముగ మనుపతి
పరమోత్పాతంబు ప్రజకు బద్దెనరేంద్రా. ౧౫

క. దోషములేకయ యలిగెడు
రోషాయత్తునకు నెవ్వరును వెఱతురు ని
ర్దోషక్రోధికిఁ బామున
కీషద్భేదంబు[3] గలదె యేమిటనైనన్[4]. ౧౬

## 3 మంత్రి పద్ధతి

క. ఆప్తు నవివేకి నొల్లర
నాప్తుని విద్వాంసు నొల్లరార్యులు మంత్రి
వ్యాప్తికి మంత్రి వివేకియు
నాప్తుఁడుఁగావలయు దశదిశాభరణాంకా. ౧౭

క. పదను దొరఁకొనుడుఁ జెచ్చెర
వదలక వెదవెట్టు హాలికవర్గము రీతిన్[5]
అదను[6] దొరకొనుడు కార్యము
వదలక తా నిర్వహింప[7]వలయున్ బతికిన్.[8] ౧౮

---

1 కథావినోదము (చ) 2 బలిమిఁబరస్త్రీ (చ)
3 కీషద్భేదంబుగలదె (చ) 4 యేమిటనైన్నన్.
కీషద్వైషమ్యమున్నె (చ)
5 కరణిం (చ) వలెనే (గ) 6 హదను (క) పదను (స)
,, (స)
7 పదను దొరకొనుడుఁ జెచ్చెర హదను దొరకునెడ (ప)
వదలక కార్యంబుఁదీర్పవలయున్ బతికిన్ (చ) (స)
8 (గ) ప్రతిలో నీపద్యము కార్యపద్ధతియందున్నది.

చ. వెడమతియై యుదారగుణ వీరగుణంబులు బీజమాత్రమే
ర్పడినను నూఁగి పోటుఁగరపందగు,[1] దానగుణంబు లోభికిన్,
బొడువఁగనోడు భీతునకుఁ బోటును నేర్పడఁ[2] జెప్పుచుండగా
దొడరిన మంత్రి తానెః పగతుండగు నన్ననగంధవారణా[4] ౧

## 4 దుర్మంత్రి పద్ధతి

క. మానుగ భూరచి[5] నుపశమ
హీనుం జెలిచేసి మంత్రమెఱిఁగించుట య
జ్ఞానము పతి గరదునకును[6]
బానస మిచ్చినవిధంబు బద్దెనరేంద్రా. ౨

క. రోసి[7] తనవలన డెందము
గాసిల్లినవానిఁ జెట్టఁగావగవక[8] తా
నాసన్నవర్తిఁ జేయుట
దోసము[9] పతికిండ్రు నయవిదులు[10] బద్దెనృపా. ౩

---

1 నీగినాటుగఅపందగు (క)
నీగిపోటుఁ గఅపందగు (చ)
2 బుట్టగ నెప్పుడు (గ) 3 తాన (చ)
బుద్ధిగ నెప్పుడు (చ)
బోటుగుణంబులు (ప)
4 (గ) ప్రతిలో నిది దుష్టరాజపద్ధతిలో నున్నది
5 మానుగభూపతి యుపశమ (చ)
6 పతితునకును (చ).
జ్ఞానంబది గరదునకును (ప)
7 నోసి (గ) (చ) 8 బట్టఁగావగవక (క) 9 మోసము (చ)
జెట్టఁగా వగవక (ప)
10 సిద్ధముగ బద్దినృపా (చ)

క. స్థిరమతి నేకస్థితిజను[1]
పురుషుని నమ్మినది పెక్కు బుద్ధులమై నా
సరవెల్లి పొడలుచూపెడి
నరుపొరువునఁబోక యేల నయతత్త్వనిధీ.[2]

క. ఆప్తు లెఱింగిన నాప్తుల
యాప్తు లెఱుంగుదురు, తత్తదాప్తశ్రవణ
ప్రాప్తమగుచుండుఁ గావున
నాప్తపరంపరను మంత్రమవియున్[3] బతికిన్. —౨౩

## 5 అధికారపద్ధతి

క. తన కెన్నడుండియును[4] ద
క్కని భృత్యులఁ బెనుపమనుపఁగా జనదు[5] ప్రయో
జనమునకుఁ దగిన వెలయి[6]
చ్చునది నరేశ్వరుఁడు నన్నెచోడ నరేంద్రా. —౨౪

---

1 స్థిరమతియనఁగా భువిజను (చ)

2 నరుపొరు గేమిటికిఁ గీర్తినారాయణుఁడా. (చ) — ఈ ప్రతిలో 'నరుపొరు వేమిటి' యను పాఠమునుఁ జూపఁబడియున్నది.
నరుతెరువున నేలపోక (ప)

3 నాప్తపరంపరలమంత్ర మవనింబతికిన్. (క)

4 తనకెక్కడనుండియు (చ)
తనకెక్కటినుండియు (,,)

5 మనిపిచెరుపఁగావలదు (చ) బెరుగమనుపఁగాఁజనదు (ప)

6 దగిన మేలిచ్చునది (చ). ఈపద్యము (గ) ప్రతిలోఁ గన్పడదు.

క. సకల వ్యసనికిఁ జుట్టము
నకు మంత్రికి నిష్టభృత్యునకు నజ్ఞకు నా
జ్ఞకుఁ బోటుకాని కర్థా
ధికార మియ్యఁజన దధిపతికి బద్దెనృపా. 25

క. క్షితి జనులకుఁ బరిజనులకు
సతతము ప్రెగ్గడను[2] జూపఁ జనదు ధరిత్రీ
పతి ప్రెగ్గడయై ప్రెగ్గడఁ
బ్రతిహస్తునిఁ జేయవలయు బద్దెనరేంద్రా! 26

క. జనపతి తన ప్రజభారము
తనముఖమున నడిపికొనక తక్కినఁ బాలియున్
బెనుపిచ్చు వారితోడన
చనువార ప్రజల్[3] నరేంద్ర చతురాననుఁడా. 27

---

1. కర్థాధికా మిచ్చుట చనదు సయ్యగతిన్ బద్దెనృపా. (క).
2. ప్రెగ్గడ... బద్దినరేంద్రా. (చ).
3. తిని చెరకు రతని యుల్లము (సామ్యము)
జనువారువు బ్రిజనరేంద్ర చతురాననుఁడా. (చ) (శ)
తిని చెరకు రతని యనుగుల
జనువారువు...... నరేంద్ర చతురాననుఁడా (గ)

# 6. నియోగ పద్ధతి.

క. తాను తనఁ బెద్దమనిచిన
మానిసిఁ బతి తగినయెడల మన్నింపమి[1] ను
జ్ఞానము తన మనువు గజ
స్నానము వలె నందు[2] కీర్తి నారాయణుఁడా. 28

క. మనువు కొఱయైన[3] జీతము
దనియఁగ నిచ్చునది యెంత దయగల్గిన దా
రనివాని నెఱతనమునకుఁ
జొనుపుట దుర్నయము నన్నెచోడ నరేంద్రా. 29

# 7. కార్యవిచార పద్ధతి.

క. ఇది దేశం బిది కాలం
బిది యాయం బిది వ్యయంబు[5] నిదియనుపాత్రం
బదశక్తి[4] యను విచారము
వదలమి మతి పతి కుదారవైరోచనుఁడా. 30

1. మానిసి పతిఁ దగినయెడల మన్నింపమి (క)
2. స్నానంబగు మీఁద గీర్తి నారాయణుఁడా (గ)
3. కొఱయేని (గ) గొఱయేని (చ) (జ)
4. నిజ సంపద సాకిశక్తి (గ) (చ).
5. వ్యయంబు (జ)

క. పరశత్రు క్షితిపు నిజశత్రు క్షితిపులఁ
బరికింపఁగ దొడరుటొప్పు భంగమువలనం బ
ట్టారులను దన్ను నెఱుంగుట[1]
పరమ జ్ఞానంబు పతికి[2] బద్ధనరేంద్రా. 31

క. పతి యిమ్మెకాని భృత్య
ప్రతతికిఁ దనయిమ్ము[3] చనదు పరుసని కార్య
స్థితి యిమ్మెకాని భూతల
పతికిం దనయిమ్ము చనదు బద్ధనరేంద్రా. 32

క. ఆద్యావస్థన పరులన్[4]
భేద్యుల జేయునది తదవుసేయుట యను నఖ
చ్ఛేద్యము మీఁదికి కుఠార
చ్ఛేద్యంబగు నండ్రు రాజసిద్ధాంతవిదుల్. 33

క. వక్రులఁ[5] బతి యన్యోన్యా
పాయక్రియలం జక్కఁజేయునది[6] దానను ని
ర్వక్రంబు గాని[7] తుది దహ
నక్రియ యుద్ధంబు కీర్తినారాయణుండా 34

---

1. బ, ట్టారులందుఁ దన్ను నెఱుఁగుట (క)
   బట్టారులం దన్ను నెఱుంగుట (చ)
2. దలఁప (క)
3. యిమ్ము (చ) యిమ్ము (గ)
4. ఆద్యావస్థన పరులను (గ)
   ఆద్యావస్థాన రిపులను (చ)
   ,, నృపతులు భేద్యులఁ జేయుచునది... నీతి సిద్ధాంతవిదుల్ (స)
5. వక్రిని (చ)
6. యన్యోన్యాపాయ క్రియలచే చక్కజేయునగు. (గ)
7. కాని తుద దహనక్రియ తథ్యంబు (చ).

క. సాధింపఁగఁడిఁది శత్రుని
సాధించిన బలిమి[2] వ్యర్థ, నిజక్షితిజనులన్
బాధించు కంటకులఁ బరి
శోధింపని[3] నాఁడు నన్నచోడనరేంద్రా. 85

## 8. ఉపాయపద్ధతి.

ఉ. వారని యుల్కఁజేసి బలవంతుఁడు వైరిని[4] విగ్రహించినన్
దూరము వోవుటొండె, వినతుండయి వానిన చొచ్చి[5] యుండెఁగా
కీరవ మొ౯ కోల్మతివిహీనత నేసఁగుతోడఁ దాకినన్
బోరుట[6]; నీతిమార్గమిది భూనుతరాజమనోజభూభుజా. 86

ఉ. బాలని కృష్ణుతోఁ దోడరి సఖ్యము సేయుట మాన[7] నిద్దఱున్
దూలుదు రట్లుగాకధముతోడ[8] విరోధము గన్నమం[9] బురుల్
మాలున కాన[10] బుద్ధిగల మానిసికిన్ దనతోలిగాని దు
శ్శీలు నవజ్ఞసేసి[11] చెలిసేయుడగుం[12] బరవస్తుభైరవా. 87

---

1. సాధించి కడిది... సాధించని (గ)
2. బలిక (చ)
3. బరిశోధింపనినాఁడు (చ)
4. కడకం బలవంతుడు (క) (గ)
5. వానిని కొల్చుటొండె (గ)
6. రేసుగుతోడ దోషలుం బోరగు (గ)
   ,, లాఘవం బోరగు నెన్నుచంపమది బుద్ధియు రాజ... (క)
7. కోల్పడి మాన మిద్దఱున్ (క)
8. రట్లుగా కధముతోడి (క)
   రట్లుగా కధముతోడ (చ)
9. గొన్నదా (గ)
10. మాలుట గాని (క)
11. నవజ్ఞసేన (గ)
12. నవజ్ఞసై రొుదరు సేయునగుం (ప)

క. అలుగుచుఁ జెరుపఁగ నయ్యెడు
కోఁదిఁ విచారింప శత్రికొన యోధులకుఁ దా
నలుగుటయె తనకు నలిగిన
యలుకవిధంబండ్రు[1] సకలదిశాభరణాంకా. 88

క. చనవున ధనమున మదమున
జనపతి తమ్ములఁ సదాప్తజనముల గడవన్[2]
మనిపెడు[3] గృహప్రధానుఁడు
తన సంతతికింతకు దాని దాత్రము జగతిన్.[4] 89

---

1. యోధులకుఁదో
 నలుగుట తన కలుగుట యా
 యలుకయని ధనంబు సకలదిశాభరణాంకా. (చ)
2. తమ్ములను దాఁపు జనులను గడవన్ (క)
 తమ్ముల సదాప్త జనములు నడచన్ (గ)
 తమ్ములఁ సదాప్త జనముల గాడఁగా (చ)
3. మనిపెడు (క)
4. మను మండెడి పగ్గడకును
 మాను పొలఁగిన కొలకులను మాన్పగుఁ బిదపన్ (చ)

# 9. రాజ్యరక్షాశిక్షణ

క. క్రూరుఁ బ్రజవిముఖు, నోడఁగ[1]
నేరదు సౌమ్యునకుఁ గాన నృపతి ప్రజను[2] పా
ధారణ రూపంబున నయ
పారఁగుడై యేలవలయు[3] బద్దె నరేంద్రా. 40

చ. నయమునఁగాని భూమిప్రజ నమ్మదు, నమ్మనఁగాని యర్థసం
చయమునుఁ దంత్రవృద్ధియును సాగదు, సాగినఁగాని శత్రులన్
జయికొని[4] తీర్పరాదు, ప్రతిపక్షు[5] నడంగినఁగాని భూమి యు
క్తయమునఁగ నేలరాదనిరి కార్యచతుర్ముఖ[7] బద్దెభూపతీ. 41

క. నమ్మ ప్రజమూఁగు, బొంకమి
నమ్మికకును మొదలుగాన[6] నరపతి తన క
ల్యమ్మయిఁ[9] నవ్వక లోకము
నమ్మింపఁగవలయుఁ గీర్తినారాయణుఁడా. 42

---

1. క్రూరుఁడగ విముఖ నొందఁగ (క)
2. నృపతియుఁ బ్రజపా (క)
3. ధారకుఁడై యేలవలయు (చ)
4. చాలదు, చాలినగాని (క) (గ)
5. బయిచని (గ)
6. రిపుశత్రు (చ)
7. కార్య చతుర్ముఖ (చ)
8. మొదలు గాఁగ (క)
   సాక్షిగాఁగ (చ)
9. కాకిమ్మయి నడపుచు (చ)

క. తన్నుజగమెల్ల నమ్మఁగ
మన్నదియే మనువ,[1] యాగి మగటిమి నెఱుకన్
మన్నించి జనులు[2] నమ్మఁగ
మన్నది దాఁబతికి నీతిమతి బద్దెనరేంద్రా-[3] 43

క. రాజుల నతిక్రమింపఁగ[4]
భూజనులకు భయము పొడి వారయక యున్నన్[5]
రాజులు వెలతురు గావున
రాజులకుం బాడి రాజరాజమనోజా. 44

చ. జనులు కృషిప్రసంగ మొనరప్పఁగ[6] సుంకము గోకులంబు నం
దనవనముల్ జలస్థలపథస్థ[7]వణిక్క్రియ దుర్గరక్షణం
బనఁగలయున్ని[8] మార్గముల నర్థముఁ బొందుక[9] కేవలంబు కాఁ
వున పాలియించు రాజు సిరిఁబొందును రాజమనోజభూభుజా.

---

1. కాచమున (గ)
2. యిన్నింటి యొడలు నమ్మఁగ (గ)
3. నిదియ, మతి బద్దెనృపా (గ) ఈపద్యము (చ) ప్రతిలో లేదు. అచ్చుకూడు (ప) ప్రతిలోనిదని కవిగారు జూపించిన పాఠము.
   క. తన్ను జగమెఱుఁగ నమ్మఁగ
   మన్నది కాచమున నీగి మగటిమి నెఱుకా
   నన్నుతము నరులు నమ్మఁగ
   మున్నగఁ బలెఁ బతికి నిదియ మతి బద్దెనృపా.
4. నతిక్రమింపమి (గ)
5. యుండదన్ (గ)
6. ఆరిగప్పను (క) (గ)
7. పథస్థ (స)
8. యున్ని (ప)
9. పూర్వక (స)

క. పరికింప నీతిమార్గము
నరపతులకు నిదియ[1] బహుజనద్వేషముగా
దొరకొనియెడు లాభంబులు
పరిహరణీయంబు లండ్రు బద్దెనరేంద్రా. 46

చ. నవసిన వారిఁ బ్రస్తవమునన్ స్మృతిఁ బొందిన వారివారి, నా
హవముఖవీరులన్, బనుల యందుఁ బ్రగల్భుల, వేఱులేని బాం
ధవుల, సమజ్ఞులన్[2] బుధులఁ దప్పని కాఁపుల భక్తి[3]యుక్తులన్
ధ్రువముగఁ బ్రోవలేని నృపతుల్ కుపతుల్ పరపక్షభైరవా 47

## 10. అరాజక పద్ధతి

క. సతికంటె నచల వసుమతి;
సతి పతిలేకున్నఁ జెడదు; సత్యము[4] ధాత్రి
పతిలేనినాఁడు సత్య
చ్యుతి వసుమతి కండ్రు నన్నెచోడ నరేంద్రా. 48



---

1. తెల్ల (చ)
2. [illegible] (చ)
3. శక్తి (మ)
4. చెడుట సత్యము (గ)
 చెడుట [illegible] (చ)

## ఆంధ్రసాహిత్యపరిషత్తు — ప్రతిష్ఠాపకులు.

శ్రీ శ్రీ మహారాజా రావు వేంకటకుమారమహీపతి సూర్యారావు బహద్దరువారు
పిఠాపురము మహారాజావారు, పరిషద్యావజ్జీవాధ్యక్షులు.

శ్రీ శ్రీ వేంకటగిరి మహారాజావారు.

శ్రీ శ్రీ బొబ్బిలి మహారాజావారు.

## ఉద్ధారకులు.

శ్రీ రాజా వేంకటాద్రి అప్పారావు బహద్దరువారు, ఉయ్యూరు జమీందారువారు.

## కార్యదర్శులు.

కిడాంబి రాఘవాచార్యులుగారు, ఎం. ఏ., బి. ఎల్.

వింజమూరి వెంకన్నపంతులుగారు, ఎం. ఏ., (సహాయకోశాధ్యక్షులు.)

## కార్యనిర్వాహక సభాసభ్యులు.

శ్రీ దివాన్ బహద్దర్ కొమ్మిరెడ్డి సూర్యనారాయణమూర్తినాయుఁడుగారు, (కోశాధ్యక్షులు.)

,, పిల్లారిశెట్టి రంగబ్రహ్మరావునాయుఁడుగారు.

,, కోకా శివనాథశాస్త్రిగారు

,, కొమ్మిరెడ్డి కేశవరామమూర్తినాయుఁడుగారు, బి. ఏ.

,, వెంపటి రామబ్రహ్మంగారు.

,, నిడుదవోలు వేంకటరావుగారు, ఎం. ఏ.

,, ఏలేశ్వరపు వెంకటరమణసుబ్బారావుగారు, బి. ఏ., బి. ఎల్.

,, ప్రతివాదిభయంకరం పార్థసారథిగారు, బి. ఏ., ఎల్. ఎల్. బి.

,, కుందూరి ఈశ్వరదత్తుగారు, బి. ఏ.

,, కేశవరపు కామరాజుగారు.

,, వేదుల శ్రీరామచంద్రకీర్తిగారు, ఎమ్. ఏ. (ఆనర్సు)

,, వెంపరాల సూర్యనారాయణశాస్త్రిగారు.

---

# శ్రీసూర్యరాయాంధ్రనిఘంటువు.

## చతుర్థసంపుటము.

---

శ్రీ పిఠాపురము మహారాజావారి ధనసహాయముచే రచియింపఁబడుచున్న పెద్దనిఘంటువులోని రాయల్ సైజు 1000 పుటలుగల ప్రథమసంపుటమును, 955 పుటలుగల రెండవసంపుటమును, 960 పుటలుగల మూఁడవసంపుటమును, 950 పుటలుగల చతుర్థసంపుటమును, ముద్రితములై విక్రయమునకు సిద్ధముగానున్నవి. ఇందు ప్రథమ సంపుటమున అకారము మొదలు, ఔకారము వఱకునుగల యచ్చులాదియందుఁగల సంస్కృతాంధ్రశబ్దములన్నియుఁగలవు. రెండవసంపుటమున 'క' మొదలు 'జ' వఱకుఁగల శబ్దములును, తృతీయసంపుటమున 'చ' మొదలు 'తృ' వఱకుఁగల శబ్దములును, చతుర్థసంపుటమున 'తె' మొదలు 'న' వఱకుఁగల శబ్దములును గలవు. ఇదివఱకున్న నిఘంటువు లన్నిటికంటె నిది సర్వవిధముల నుత్తమమయినది. ఈపుస్తకమును రచియించుటకు ముద్రించుటకు విశేషద్రవ్యము పట్టినను ధనవంతులకేగాక జనసామాన్యమునకుఁ గూడ లభ్యముగా నుండవలయు ననుతలంపుతో నీ క్రింది వెలలు నిర్ణయింపఁబడినవి. ప్రథమసంపుటము సాదాప్రతి వెల రు 5 లు, ద్వితీయసంపుటము సాదాప్రతి రు 4 లు, తృతీయసంపుటము సాదాప్రతి రు 4 లు, చతుర్థసంపుటము సాదాప్రతి రు 4 లు

---

Printed by N. Achutaramayya at the Cocanada Printing Works Cocanada, and Published by K. Raghavacharyulu, Secretary Telugu Academy, Cocanada.

శ్రీ

# ఆంధ్రసాహిత్యపరిషత్పత్త్రిక

కాకినాడ

రెండునెలల కొకసారి ప్రకటింపఁబడును.

(Journal of the Telugu Academy.)

సంపుటము ౩౮. | విరోధి. ఆశ్వయుజ-ఫాల్గునములు | సంచిక ౪-౬.




కాకినాడ

పరిషత్కార్యాలయమునఁ బ్రకటింపఁబడినది.

చందా, పోష్టువ్యయములతో సంవత్సరమునకు రు 3-0 0.

1949—.0.

# ఆంధ్రసాహిత్యపరిషత్పత్రిక




## కాకినాడ

రెండు నెలల కొకసారి ప్రకటింపఁబడును.

## (Journal of the Telugu Academy.)


సంపుటము ౩౭. { విరోధి. ఆశ్వయుజ-ఫాల్గునములు } సంచిక ౪-౬.





కాకినాడ

పరిషత్కార్యాలయమునఁ బ్రకటింపఁబడినది.

చందా, పోష్టువ్యయములతో సంవత్సరమునకు రు ౩-౦-౦.

1949—50.

# శ్రీ ఆంధ్రసాహిత్య పరిషత్పత్రిక.

## విరోధి సంవత్సరము (1949–50)

## విషయసూచిక.

---



---

# కీ. శే. కళాప్రపూర్ణ జనమంచి శేషాద్రిశర్మగారు

వీరు సుప్రసిద్ధ కవివరులు. కావ్యతీర్థ, స్మృతితీర్థ, అభినవాంధ్ర వాల్మీకి బిరుదాంకితులు, శతాధిక గ్రంథకర్తలు. హాలాస్య మాహాత్మ్యము, లలితోపాఖ్యానము, బ్రహ్మపురాణము, బ్రహ్మాండపురాణము, రామావతారతత్వము, కృష్ణావతారతత్వము మున్నగు సద్గ్రంథముల నెన్నియో రచించి యాంధ్రభాషామతల్లి కలంకారములుగ గూర్చియున్నారు. కవిత్వమునందే గాక జ్యోతిశ్శాస్త్రము, యోగవేదాంతాది శాస్త్రముల వీరికి ప్రవేశము గలదు. ఆంధ్రవిశ్వకళాపరిషత్తు వీరికి కళాప్రపూర్ణ బిరుదము నొసంగి గౌరవించినది. వీరు ప్రథమమున కొంతకాలము అనకాపల్లిలోను, తరువాత కడపలో మునిసిపలు హైస్కూలునందును ప్రధానాంధ్రోపాధ్యాయులుగ నుండి 1937 సంవత్సరమున విశ్రాంతి గైకొనిరి. వీరి పాండిత్య మపారము. వీరు ముక్తేశ్వర గ్రామమున జరిగిన యాంధ్రసాహిత్యపరిషద్వార్షికోత్సవమున కధ్యక్షులుగ నుండిరి. సరళస్వభావులు. 'శాంతరసమొలుకు బ్రహ్మతేజము'తో విరాజిల్లు చుండెడివారు. వీ రాధునిక యాంధ్రవాఙ్మయ నిర్మాతలలో నొకరనినచో నతిశయోక్తి కాజాలదు. వీరు వికృతి సంవత్సర అధికాషాఢ బహుళ పంచమి స్థిరవారమున బ్రహ్మైక్యము నొందిరి. వీరి యాత్మకు బరమేశ్వరుడు శాంతి నొసంగు గాత.

శ్రీయనగానంబరఁగు దేవుఁడు చిత్తమువల్లవింప భ
ద్రాయితమూర్తియై హరిహరంబగు రూపముదాల్చి విష్ణురూ
పాయిత నమశ్శివాయయని పల్కెడు భక్తజనంబు వైదిక
ధ్యాయితకిచ్చు మెచ్చు పరతత్త్వముఁగొల్చెద నిష్టసిద్ధికిన్.

## గ్రంథస్వీకారము.

శ్రీకాంచీఖండము :— శివశ్రీ ముల్లంపల్లి మల్లికార్జునారాధ్యుల పుత్రులును చిట్టిగూడూరు నారసింహసంస్కృతకళాశాలాధ్యాపకులునగు వీరేశ్వరశర్మగారిచే రచియింపఁబడిన యెనిమిదాశ్వాసముల ప్రబంధము. మూలము స్కాందపురాణాంతర్గతమగు కాంచీమాహాత్మ్యము. దీని నిదివఱలో ప్రాచీనకవియగు దగ్గుపల్లి దుగ్గనయు, నధునాతనులలో కొప్పరపు సుబ్బరాయకవియు నాంధ్రీకరించిరి. శ్రీవీరేశ్వరకవి మూలగ్రంథానుసారముగ రచింపక నందలి కథలను సవ్యాఖ్య నాపాదింప యత్నించినటులఁ బీఠికయందుఁ దెలుపఁబడినది. దారుకావనవిహారము, దక్షయజ్ఞము, పార్వతీపరిణయము మున్నగు కథలతోఁగూడి ప్రాచీనకవుల దలపించు ప్రౌఢకవిత్వధోరణి నీగ్రంథము రచింపఁబడినది. శ్లేషయమకానుప్రాసములనిన గవికిష్టము. సాధీయస్సమిదగ్ని... అనిదంపూర్వవచఃప్రకాశము, సాధ్వమాళిబంధాంకురలు మొదలగు ప్రౌఢకవిప్రయోగములుగలవు. ఒక్కెడఁ బీరికవిత్వము సుగ్రాహ్యమై యుండును. ఒక్కెడ దీర్ఘసమాస కఠినపదోపశోభితము.

శా. సంధ్యారంభకఠోర వహ్నిముదిశానాగ్రస్థహేళాలసం
బంధ్యాగ్రోగ్రకృపాణరేఖలయి కప్పెట్టెన్ శిరశ్చంద్రికల్
వింధ్యప్రాంశుఫణీంద్ర భీమఫణావిర్భూతహాలాశ్చటా
వంధ్యప్రక్రియమై తమశ్చుత్రగవిసె న్నారిన్మహాఘోరమై.

ఈగ్రంథము కవిసార్వభౌములగు శ్రీ చెళ్లపిళ్లవారిచే బ్రశంస నందినది.

౪. కామధర్మార్గళము
౫. వైద్యనిఘంటువు
౬. రోగదర్పణ విమర్శము
౭. ధనుర్విద్యావిలాసము
౮. ఖడ్గలక్షణ శిరోమణి.

మదరాసు దొరతనమువారు 1948 సంవత్సరము మే నెలలో శాస్త్రగ్రంథముల గొన్నిటిని బ్రకటింప నిశ్చయించి యిందులకొఱకు సంఘము నేర్పఱచియున్నారు. ఆసంఘము మదరాసు ప్రాచ్యలిఖిత భాండాగారమునందును తంజావూరు సరస్వతీమహాలు లైబ్రరీయందు నుగల కొన్ని గ్రంథముల బ్రకటింప నిర్ణయము చేసినది. వారి నిర్ణయానుసారము మదరాసు ప్రాచ్యలిఖిత భాండాగారమునందలి వైద్యాముద్రిత గ్రంథముల బ్రకటించుచున్నారు. వీనిలో మొదటి రెండును వైద్యగ్రంథములు గ్రంథకర్తలపేర్లు తెలియవచ్చుటలేదు ముక్త్యాల గ్రామమున నార్షకపాఠశాలయందలి సుప్రసిద్ధ వైద్యులగు శ్రీ వేటూరి శంకరశాస్త్రిగారిచేఁ బరిష్కరింపఁబడినవి. వైద్యపారిభాషిక పదములనుగూర్చి శ్లోకరూపముగ నిఘంటువులు పెక్కులుగలవు కాని యాంధ్రమున వాని పర్యాయపదములను దెలుపు గ్రంథములంతగా లేవు నిఘంటువుల నరయగ పర్యాయపదములు లేక నొకవిధముగు మూలిక వృక్షవిశేషము మొదలగు నర్థము లీయఁబడుట యుండుట దెలిసినవిషయము. ఇటీవల వృక్షశాస్త్రజ్ఞుల సహాయమున వృక్షశాస్త్రపర్యాయపదములను దెలిసికొనుచున్నారు. ఆంధ్రదేశమున బ్రచారములోనున్న తేట తెలుఁగు పర్యాయపదముల నీ నిఘంటువు దెలుపుచున్నది. అందువలననిది వైద్యులకేగాక యితరులకుఁగూడ నుపయోగకరముగ నుండుననుట నిస్సంశయము. ప్రచారమందున్న యితర నిఘంటువుల సహాయమున దీని బరిష్కరించితి మని శ్రీ శాస్త్రిగారు వ్రాసియున్నారు. వెల రు 2-12-0.

ఔషధయోగములు — ఇట్టి గ్రంథము లాంధ్రలోకమున నెక్కువగా గలవు. వాటిలోని ముఖ్యములగు నౌషధములను దేశీయవైద్యులు వాడుచున్నారు. ఇదియును శ్రీ శ. రం. శాస్త్రిగారిచే బరిష్కృతము. వారు వీనినెల్లను దెలిపినరీతిని వైద్యులుగాని సామాన్యజనులుగాని వానిని వాడుట మంచిదికాదు. తగురీతిని వాని గుణావగుణములను విమర్శించి నిర్ణయింపవలసియున్నది. ఈగ్రంథమున నాయాయోగములకు మూలశ్లోకము లీయబడియున్నవి. తెలుఁగు వివరణము వ్యావహారిక భాషలోనున్నది. వెల రు 8-12-0.

జ్యోతిషదర్పణ విషయము - ఇది యవనజాతకము - ప్రథమస్కంధమునకు. ద్వితీయస్కంధమునకు కొందరు శ్లోకములును లోపించినవి. చతుర్థస్కంధ ... సంపూర్ణము. గూఢ గ్రంథము విమర్శస్కంధ సహితము, ... తెలియుచున్నది. గ్రంథకర్తపేరు తెలియరాదు. దొరకిన గ్రంథభాగము శ్రీ వేదము లక్ష్మీనారాయణశాస్త్రిగారిచే బరిష్కరింపఁబడినది భాషావ్యావహారికము- రెండుస్కంధములగల విషయములను సంగ్రహముగ భూమికయందు బరిష్కర్తలు దెలిపియున్నారు. ప్రకటింపఁబడిన భాగము స్వల్పమగుటచేతను, మాతృకాప్రాచీనమగు నిర్వచనముచేతను గ్రంథోపయోగము విమర్శనీయము. వెల రు 1-8-0.

ధనుర్విద్యావిలాసము — ఆంధ్రదేశమును బరిపాలించిన రాజులందఱును ధనుర్విద్యను బోషించియుండిరి. ధనుర్విద్యనుగూర్చిన సంస్కృతగ్రంథములు పెక్కులుగలవు. అగ్నిపురాణము, అభిలషితార్థచింతామణి, శివతత్త్వరత్నాకరము మొదలగు గ్రంథముల కొన్నిభాగములు యుద్ధతంత్ర వివరణముతోఁ గూడియున్నవి. ఆంధ్రమున నీగ్రంథముగాక పాకలపాటి రాజగోపాలరాజ ప్రణీతమగు ధనుశ్శాస్త్రము గలదు. ఈగ్రంథము మైత్రేయసగోత్రుఁడు నృసింహగురుపుత్రుఁడు నైన కృష్ణమాచార్యునిచే రచింపఁబడినది. గ్రంథకర్త శకుంతలాపరిణయమును పద్యప్రబంధముగ గూడ రచించియున్నాఁడు. ధనుర్విద్యా

విలాసగ్రంథ రచనాపేక్షకులగు శ్రీ విజయపతిరాజభూపాలుని కాలమున క్రీ. శ. 1775 ప్రాంతమున నిర్మాణింపబడినది. ధనుర్విద్యను గూర్చిన పెక్కువిషయములు శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రిగారిచే నిర్మలమగు పీఠికయందు వివరింపబడినవి. కృష్ణసింహరాయలగు పద్మనాయకవంశీయుల చరిత్రమును గలదు. ఇది మూడాశ్వాసముల పద్యగ్రంథము. ధనుర్నిర్మాణము మొదలు నిశ్శస్త్రప్రయోగ ప్రతిప్రయోగమువరకు గల విషయములు వివరింపబడినవి. శ్రీ తుమరాజాగారు ప్రకటించిన ధనుర్విద్యావిలాస మంత్రటీకలు విపులమైనవని శ్రీ శాస్త్రిగారు వ్రాసియున్నారు. అవియును గొన్ని భాండాగారమునందు దక్క లభించుటలేదు. ఈ గ్రంథముతో బాటు కూడ మదరాసు ప్రాచ్యలిఖిత గ్రంథాలయమువారు ప్రకటించినచో బాగుండును. నేటియుద్ధతంత్రమున ధనుర్విద్యకు ప్రసక్తిలేకున్నను ప్రాచీనుల ధనుర్విద్యాకౌశలము, శ్రద్ధయు నట్టి గ్రంథమువలన మనకు విదితమగును. వెల రు 4-14-0.

ఖడ్గలక్షణశిరోమణి— ఇదియును పైగ్రంథమువంటిదే. ప్రాచ్యలిఖితభాండాగారమున నాంధ్రశాఖాధ్యక్షులగు శ్రీ నిడుదవోలు వెంకటరావుగారిచే ప్రకటింపబడినది. గ్రంథకర్త నవనప్ప - కాలగోత్రములు తెలియవు. తంజావూరు రాజు రఘునాథ నాయకులు, విజయ రఘునాథరాయల యాజ్ఞచే నీగ్రంథమును రచించితినని గ్రంథకర్త తెలిపికొనియుండుటచే పదునెనిమిదవ శతాబ్దము చివరివాఁడు. గ్రంథమునకుగల యాంధ్రాంగ్ల పీఠికలయందు దక్షిణదేశ సామ్రాజ్యమును గూర్చియు, గ్రంథమునుగూర్చియు పెక్కువిషయములుగలవు. ద్వాత్రింశదాయుధములలో ముఖ్యమగునది ఖడ్గముగావున నద్దాని గుణాగుణంబుల వివరింతునని కవి తెలిపియున్నాఁడు. పారశీకాదియన్య భాషాపదములు పెక్కులు గ్రంథమునగలవు. మదరాసు దొరతనము వారును ప్రాచ్యలిఖితగ్రంథభాండాగారాధికారులును మిగిలిన గ్రంథముల బ్రకటించి యాంధ్రలోకమున కుపకారము నొనర్తురుగాక యని యాశించుచున్నాము.

ఉ. మండలనాథు నాజ్ఞకు సమస్త జనంబులు నోడి పాడిమై
నుండక మేరదప్పి బలియుం డబలున్ మననీక పెద్ద మీ
న్గాండిక మీనుమ్రింగుక్రియఁ గ్రొవ్వునఁ జంపుచునుండెనేని[2] య
మ్మండల మేలనిల్చు[3] మతిమంతులకున్ బరపక్షభైరవా. ౪౯

క. మండలము చెడినఁ బతిచెడు
మండలమును బతియుఁ జెడ్డ మాత్రమె చెడు[4] న
మ్మండలముఁ బతియుఁ గావడి
కుండలక్రియ నుండవలయుఁ గొమగుర[5] భీమా. ౫౦

క. నాయకవిరహితమును బహు
నాయకముఖ్యమును[6] బాలనాయకమును, స్త్రీ
నాయకమైనను చెడు[7] నర
నాయకు రాజ్యంబు కీర్తినారాయణుఁడా. ౫౧

---

1. ద్రావు (క) (గ) (స)
2. జంపుచు నుండిరేని (గ) (స)
   జంపుచునుండ వేక (క)
3. యుండు (గ) (స)
   మేలియుండ (క)
4. మండలమున్ పతియుచెడిన మాత్రమునచెడున్. (గ)
5. కొమరరభీమా (గ). ఈ పద్యము (చ) ప్రతిలోలేదు.
6. ముఖ్యంబు (గ) (క)
7. స్త్రీ, నాయకమైచెడుసిరి నర, నాయకులకునంద్రము. (చ)

# ॥ సేవకపద్ధతి

క. నరపతుల లక్ష్మి విద్యా
పరిణతు[1] చతురులకు వీరభటులకు సేవా
పరులకుఁ దక్కఁగఁ దక్కె
వ్వారికి[2] నగోచర ముదారవైరోచనుఁడా. ॥౨

ఉ. అచ్చుగ నాప్తుఁడయ్యు శుచియయ్యు[3] మహాహితుఁడయ్యుఁ బంచినన్
జెచ్చెరఁ గ్రచ్చకాఁగ[4] పనిసేయఁగనోపియు విద్యగల్గియున్
మెచ్చగ నర్థమిచ్చియును మిక్కిలిబీరము గల్గియున్ భటుం
డిచ్చ మెఱుంగఁడేని పతి కేవ[5] యగున్ బరపక్షభైరవా. ॥3

క. పతికలిగి తానె పొలియును[6]
బతి నలిగించుటయుఁ[7] దానె భంగమునొందున్
బతి హితమె[8] కాని భటునకు
బతితో నాగ్రహము చనదు బద్దెనరేంద్రా. ॥౪

---

1. లక్ష్మీ విద్యాపరిణతి, (చ)
2. సేవా పరిణతులకుఁ బొత్తరయఁగఁ బరుల కగోచరము (క)
   ఈ పద్యము (గ) (ప) ప్రతుల లేదు.
3. సఖుడయ్యు (గ)
4. గ్రచ్చగాకి (గ) గ్రుచ్చెగాక (క)
5. కేవమగున్ (గ) కేటికగున్ (క)
6. పొలియున్ (క)
7. నలిగించియును (చ)
8. మతమె (చ) ఇది (గ) ప్రతిలో లేదు.

క. నృపదార నిరీక్షణమును
నృపదాసీసంగమంబు నృపనయవిద్యా
నిపుణు లొడంబడ రెన్నడు
నపథ్యములు[1] గాన దశదిశాభరణాంకా. ౫౫

క. నరపతి ప్రస్తనమునఁ దన
పరిభవమునఁదక్క నొండు పట్టు[2]ల నెల్లన్
బురుషులకు నాత్మరక్షా
కరణము సైరణయటంద్రు[2] ఘనసీతివిదుల్. ౫౬

చ. విడువక కొల్వఁగాఁదగు వివేకిని యట్టి[3] నరేశ్వరుండు చొ
ప్పడఁ దగఁడేని[4] మల్లకునిఁ బాయక కొల్వఁదగున్ వివేకి నాఁ
బడఁడఁట తాను మల్లకుని[5] భంగియులేదఁట యిట్లు రెంటికిన్
నడిమి నరేంద్రుకొల్వుగహానంబు[6] బృహస్పతియంతవానికిన్ ౫౭

---

1. ... సవ్యములె (గ)
నపథ్యములు (క)
2. రమణీయమంద్రు — కార్య విధిజ్ఞుల్ (గ) పట్లనుసేవా, పరులకు...... కరణీయ
మంద్రు కార్యవిధిజ్ఞుల్ (చ)
నొండుపట్లను సేవా
పరులకు నిజాత్మరక్షా
పరతయ రమణీయమంద్రు బద్దినరేంద్రా. (చ)
కరణము రమణీయమంద్రుగద బద్దినృపా. (ప)
3. వివేకి వివేకి నరేశ్వరుండు (క)
4. చొప్పడరగునేది (ప)
చొప్పడం దగునేని (గ)
5. బడెడియట్టి మల్లకపు భంగియు (గ)
6. గ్రహణంబు (క). ఈ పద్యము (చ) ప్రతిలో లేదు.

# 12 దుష్టసేవకపద్ధతి

ఉ. జీతము లూఁదికొండ్రు పతిచిత్తము గూడఁగఁబోరు పోయలన్[1]
భూతలనాథుఁడిఁక విడచిపోదురు పోవక యుండిరేనియున్
వేతురు[2] విగ్రహావ్యసనవృత్తి భయస్థులుగారు గాన సం
ఘాతమనస్కులై మనుమగల్ ప్రతిపక్షులుగాక భృత్యులే ౫౮

ఉ. చెందియుపాయ[3] మెవ్వరికిఁ జేయఁగనోపని దుష్టవర్గమున్
బొందఁగనేమి నేర్పుగుట భూమిప్రసిద్ధము[4] లిఙ్గితేంగియున్
మందవిచారులై నిమిషమాత్రన[5] పాయముచేయు దోషులన్
బొందఁగ నిచ్చు నెవ్వరికి బుద్ధియె రాజమనోజభూభుజా. ౫౯

క. ఉఱువాని కొల్వకుండియు[6]
నుఱువని తా నాశ్రయించి యుండియుఁ బతిఁ బ
ల్మఱుఁ బఱతు రేని వారల
కొఱగామికి[7] మేరయెద్ది కొమరురభీమా. ౬౦

---

1. పతిచిత్తముఁ గూడరు తారు స్వేచ్ఛులై (ప)
    ,, వారు ,, (స)
   పతిచిత్తముఁ గూడరు దారు గ్రచ్ఛులై (గ)
2. భూతలనాథు వీడొదలి పోవఁగఁ జూతురు పోవకుండినన్ రేతురు (ప)
    ,, వీడుకొలి ,, ,, వేతురు (స)
   భూతలనాథునిన్ దొగ ... ండుగబోదురు పోవరేనియున్ వైతురు (గ)
   ఈ పద్యము (చ) ప్రతిలో లేదు.
3. యపాయమెవ్వరికి సేయఁగనోపెడి భృత్యవర్గముల్ (ప)
   యుపాయ మెవ్వరికిఁ జేయఁగనోపడు భృత్యవర్గమున్ (గ)
4. పొందగ నియ్యకుండుటది భూమిప్రసిద్ధమె యిఙ్గితేంగియున్ (గ)
   భూమిప్రసిద్ధము (ప)
5, నిమిషమాత్రమపాయము (గ). ఇదియు (చ) ప్రతిలోఁ గన్పడదు.
6. ... రదని కొల్వకున్నది (గ)
   ఉఱరేని కొల్వకుండిన (ప)
7. యుండెడు పతి బల్మఱు లేతువన్న యభృత్యుల కొఱగామికి (ప)

క. భేదమున శత్రుజనసం
వాద మనుష్ఠించె నేని వధ్యుం డు శిర
శ్ఛేదము సేసిన వృత్తి
చ్ఛేదంబున కర్హుఁ డంద్రు సేవకు నార్యుల్. ౬౧

---

## 13 దుష్టరాజపద్ధతి

క. కోప ప్రసాద గుణములలోఁ
గోపము[2] చూపుచుఁ బ్రసాదగుణ మియ్యడలం
జూపని నరపతి[3] గొల్చిన
పాపమునకు మేర యెద్ది బద్దెనరేంద్రా. ౬౨

ఉ. జీవితమీఁదు, మున్గడవఁ జేసినవృత్తి క్రమక్రమంబునం
బోవఁగఁ జూచుఁ దేజమునఁ బుట్టిన[4] లాభముదవ్వుసేయు స
ద్భావము బొంకుగాఁదలఁచుఁ[5] బాయక నేరమ రోయుఁగావునన్
సేవకులకు విరక్త నృపసేవ విపజ్జలరాశి ముంపదే. ౬3

---

1. శత్రుజనసంపాదన మొనరించలేని వధ్యుడు రానిచ్ఛేదముసేసియు (గ)
శేని వలను గరానిచ్ఛేదము (ప). ఇది (గ) ప్రతిలో సంకీర్ణపద్ధతియందుఁ గలదు.
2. కోప ప్రసాదములలోఁ గోపమెచూపుచు (క) (స)
,, గోపము చూపుచు (చ)
3. నృపతిం (చ)
4. బుట్టెడు లాభముదప్పఁ జేయు (చ) (స)
5. బొంకుగా వగచు (క) (గ) (స)

క. గడుసరి లోభుల కియ్యని
నుడువుల విస్తరము విని జనుల్ మతిచెడి చే
డ్వడియుండు టొండుపట్టుల[1]
కడుపునకును విఘ్నమండ్రు బద్దెనరేంద్రా[2]. ౬౪

క. నరనాథు కరుణభృత్యులు
సిరివలన నెఱింగికొనక[3] సిరివెలిగాఁ గ
ర్ణరసాయనములు వల్కెడు
ధరణీపతి కొల్వు[4] విడువఁ దగినది కాదే. ౬౫

క. పెనులేనివాఁడు నవసిన[5]
జనులం గలయట్టివేళ జనపతిఁ బ్రోవ
న్మనుచూడ్కి[6] యీని పతికిని
బనిసేయఁగ భటుఁడు బేల బద్దెనరేంద్రా[7]. ౬౬

క. పనివినినఁ గొలువ వలయును
పని వినఁడేఁ దసఁడానె పనివినవలయున్[8]
పని వినని నృపతిఁగొలిచిన
బని చెడు మనుజాధముండు బద్దెనరేంద్రా[9]. ౬౭

---

1. మతిజెడి యుండెడి పట్లన్ (గ) 2. కొమరెరభీమా (గ) 3. భృత్యుల సిరవలన న తెలియుగాన (గ) 4. ధరణీతలనాథు విడువఁ దగఁనది కాదే (గ) 5. తన లేమివాడు నరసిన (ప) 6. మనుచుండె (ప)

7. ఈ పద్యము (చ) ప్రతిలోలేదు. (గ) ప్రతిలోని పాఠము.
... కూర్మికన్నుల
ధనహీనుండైననాడు తడవటుకడకన్
మనుచుండి యీని పతికిని
పనిసేయు భటుండు బేల బద్దెనరేంద్రా

8. దన్నుఁదానె పనిచిన వలయున్
పనివినియు వినని నరపతి
పనిచేయు భటుండు బేల బద్దెనరేంద్రా. (ప)
పనిదెలుపక వినవలయును
బనిదెలిపిన యంతసైనఁ బాటింపఁ జనున్ (స)

9. మహీ బద్దినృపా (చ)

క. దొరవడయు[1] పలయు నొందెను
సిరివడయఁగవలయు నృపతిచేఁ భృత్యునకున్
దొరతనము సిరియు[2] వెలిగా
నరపతి తన యెఱుకముద్దె[3] నయతత్త్వనిధీ. ౬౮

చ. అతిహితవృత్తినైహిక సుఖార్థము గొల్చెద రెల్లవారు భూ
పతుల పరత్రకేఫలము భక్తిపురస్సర మిష్టమైన దై
వతమునుగొల్చినన్[4] మఱుభవంబునఁ బుట్టమి సంభవించు నా
శ్రితజనసేవకల్పకుజసేవయ[5] నన్నన గంధవారణా. ౬౯

క. కెలసము సేసియు నవసియుఁ
గొలిచిన ఋణమెట్లయీని కువలయపతియుఁ[6]
క్కొలు వేల యుత్తరోత్తర
ఫలసారమె రాజసేవ బద్దెన రేంద్రా. ౭౦

---

1. దొరతనము (చ)
   ధరవడయ (గ)
2. దొరయును సిరియును (చ) (స)
   ధరయును సిరియును (గ)
3. తల యెఱుక (చ) (గ). నరపతులను గొల్చుటేల (ప) (స)
4. భజించినన్ (గ)
5. నాశ్రితజనకల్పసేవ కుజసేవయ (గ)
6. గొలిచినఁ గొదవట్లయేనిఁ గువలయపతిజా (చ)
   కొలిచినఁ గొలువియ్యలేని కువలయ పతులకా (ప)
   నవసినఁ గొలిచిన కొదవట్లయీని కువలయపతులకా గొలువేటికి (స)

క. నేరము చేసియు[1] నలుగక[2]
నేరకయుండెడు విరక్త నృపతిం గడవన్
దూరస్థులు గాకుండెడు
వారలు దుర్మతు లుదారవై గోచనుఁడా. ౨౧

క. అనవస్థితుఁ[3] డవిచారుం
డను నభూపతికి నాప్తుఁడై కట్టనుఁగై[4]
మనఁ బ్రేతవిభుని ప్రజ గా
ననుచరుఁ డట పోవు దశదిశాభరణాంకా. ౨౨

క. ఆశ్రయణీయుండగు పతి
యాశ్రయ మాశ్రయము గాక యార్యులకు నయో
గ్యాశ్రయమది యాశ్రయమె[5] ని
రాశ్రయ మెట్లట్లు దశదిశాభరణాంకా. 23

---

1. గలిగిన (గ)
2. వేరమి దొడరిన దిద్దఁగ నేరకయుండెడి (చ)
    ,, నలుగఁగ ,, విరక్త
3. అనవస్థిరు (గ) నృపతుల కొలువుల్ (స)
4. డనదగుభూపతికి నాప్తుడవు వా
   డనుగై మను నోలిక ... ప్రజగా
   కను చరుడెటవోవు ... (గ)
   మననూతి యఋతి ప్రజగానను చరుఁడట (ప)
5. యాశ్రయ మాశ్రయము జనుల కశ్రమముని
   యోగాశ్రయము దలంచిచూడ (క)

# 14 దానశీలతాపద్ధతి

ఉ. దానగుణంబ యెన్నఁగఁ బ్రధానగుణంబది మున్ను గల్గినన్
గాని విశేషమై[2] పురుషకారము నిల్వదు లోభినాఁగఁ జ
న్నని[3] యశంబు సత్త్వము సహిష్ణుతయున్ విభవంబు విద్యయున్
మానము బీరమున్ వృథయ మాసిసికిం బరపక్ష భైరవా. ౨౪

ఉ. శ్రీ యగుచేలఁ జొప్పడును[4] జేకులు నర్థములియఁ జొచ్చినన్
బాయుఁడు[6] వెండి లచ్చికి నుపాయము గల్గునొ లేదొ యంచభి
ప్రాయము పుట్ట లోభి గుణభావముఁ జేకొనెనేని వాని శ్రీ
వాయునకాఁగ నమ్మనది భావన నన్నన గంధవారణా. ౨౫

ఉ. ఎత్తిన కాల కాని[7] సిరి కెన్నఁడు నిల్చిన కాల నిల్వఁగాఁ
జిత్తము లేదు కాన సిరి చెందిననాడ పరోపకారముల్
హత్తి కడంగి సేయుఁడెడరైనఁ బదంపడి వేఁడుకొందమన్
చిత్తమె కాని యుత్తమనుచిత్తము పుట్టునె యెట్టివారికిన్.[8] ౨౬

---

1. యెందును (గ) (ప)
2. విశిష్టమై (చ)
3. మన్నని (గ) (ప)
4. దనువు మన్ననయున్ వృథ బద్ధిభూపతీ (చ)
5, శ్రీయగుఁ జెల్లఁ జొప్పడఁగఁ జేకులు (క)
6. పాయఁడు (క) ఈపద్యము (గ) (చ) ప్రతుల గన్పడదు.
7. కాలెకాని (గ)
8. ఇది (చ) ప్రతిలో లేదు.

# 15 లోకనీతిపద్ధతి

కం. బలిమికిఁ గాఁడి తపంబున
కలుగమి సిరికోర్పు విద్యకభిమానము వా
క్ఫలమునకు[1] బొంకు వారయమి
కులమున కాచారమొప్పుఁ గోమఠరభీమా. ౭౭

కం. కుల మాచారముఁ దెలుపును[2]
గలిమి శరీరంబె తెలుపుఁ గల విద్యగతుల్
పలుకులనె తెలుపుఁ[3] గోరిక
కొలఁదులఁ గూడుములు తెలుపుఁ గోమఠరభీమా. ౭౮

కం. హీనునకుం బలిమి పరా
ధీనునకు సుఖంబు దుర్మతికి రిపుజయము
జ్ఞానికిఁ బరత్రి[4] నలిగెడు
వానికి[5] సైరణ యసంభవము బద్దినృపా. ౭౯

---

1. వాక్ఫలమునకు (గ)
2. చెప్పును (చ)
3. గలిమి శరీరంబెచెప్పుఁ గల విద్యలు దా
బలుకుబడిచెప్పుఁ గూరిమి
కొలఁదులు కూటంబెచెప్పుఁ గోమఠరభీమా (చ)
గలవిద్యలు తాఁబలుకులనెచూపుఁ గూరిమికొలఁదులు చెయ్యులనెచూపు(స)
4. సుచరిత (గ)
బరము (చ)
5. యలిగిన (క)
కొలిచినవానికి (గ) (చ)

ఉ. చేతులు వత్సరూపముగఁ జేకొని[1] చేపి యభీష్టవస్తుసం
ఘాతము లెప్పుడుం గురియు కామదుఘత్వగుణప్రసిద్ధి[2] ధా
త్రీతలధేనువుండఁ దమిదీఱమి[3] నన్యులనాశ్రయించి తృ
ష్ణాతురులైనఁ జొప్పగు నెయర్థము రాజమనోజభూభుజా. ౨౦

క. దొరలేనివాని విద్యయు
దరిద్రుమహిమయును మూర్ఖు తపమును బాడిం
బొరయని నరపతి రాజ్యము[4]
పరికింప నిరర్థకంబు బద్దెనరేంద్రా. ౨౧

క. జూదము సహగృహవాసము
వాదము కరిసనము పొత్తు వడ్డికిఁ దొడరన్
గాదిది తమలో[5] విరసో
త్పాదన కారణము లగుట బద్దెనరేంద్రా. ౨౨

క. తలకెడవై యందఱుఁ జు
ట్టలు[6] దోతురు లక్ష్మిఁబొందుటయుఁ బాయుడుఁ దోఁ
బలుకరు గావున లక్ష్మీ
లలనయ చుట్టంబు మనుజులకు బద్దెనృపా. ౨౩

1. వత్సరూపమున చేకొని (క)
వత్సరూపమునఁ జేకొనఁజేసి (చ)
2. శుభప్రసిద్ధి (చ)
3. దగతీఱమి కన్యుల (చ)
4. బొరయని రాజ్యము మిగులన్ (చ)
5. వడ్డియు దొడరన్ గా దమలోనను (చ)
గాదు తమలోన (గ)
6. తలవెండ్రుకలందఱు చుట్టలు (క) (చ) (ష)
7. దోచుటయు (చ)

క. చేరఁబడి చెలులు చుట్టలుఁ
గోరి యభీష్టంబు పంచి కుడువనిసిరి ని
స్సారము నిరర్థకంబు వి
చారింప నపారవిభవసంపన్నులకున్ ౮౪

క. ఎందును గార్యవిచారము
డెందము గలవాఁడె తీర్పు డెప్పరమైనన్
బొందించు నతఁడు గావునఁ[2]
బందకు మతిపుట్టు దంద్రుడు బద్దినరేంద్రా. ౮౫

క. ఎంత మతిమంతులకు ధృతి
మంతుల కింతుల కటాక్షమార్గణవర్గం
బంతఃకరణము దూరని
యంతకె ధైర్యంబు దశదిశాభరణాంకా.[3] ౮౬

క. కర ముచితజ్ఞులు జాగులు
నొరు లొరిమెకు నెల్లవారి యుచితజ్ఞతయున్
బురులొప్పఁదమ్మఁ[4] దొడరిన
నరిది యనుష్ఠింపఁ దశదిశాభరణాంకా. ౮౭

---

1. ఇది (చ) ప్రతిలో లేదు. (గ) ప్రతిలో దానపద్ధతియందు గలదు
2. డెందము గలఁగదు గావున (చ) (ప) ఈపద్యము (గ) ప్రతిలో లేదు.
3. ఈపద్యము (చ) ప్రతిలో లేదు.
4. కర ముచితజ్ఞులచేగమి లొరులొరిమెకుఁ దమ్ముఁడా మె. (ప)
ఈపద్యము (గ) (చ) ప్రతుల లేదు.

క. స్నేహలతలు సద్గుణసం
దోహజలంబున నె పెరుగు దుర్గుణయుక్త
స్నేహితులవలన మాత్ర
స్నేహముఁ జెడునండ్రు రాజసిద్ధాంతవిదుల్.[1] ౨౮

క. అలుకయు పగ సౌజన్యమె
చెలి, యాసయ[2] కష్ట, మొప్పె సెగ్గము,[3] విద్యా
బలము గురుత్వము,[4] రాజ్యము
ఫల మాజ్ఞయ యండ్రు బుధులు బద్దెవరేంద్రా. ౨౯

క. క్రూరాహు లెగసి కరచిన
వారిధి యేమేర దప్పివచ్చినఁ బతి దాఁ
గ్రూరుండైనను ప్రజసం
హారముగాకున్నె దశదిశాభరణాంకా.[5] ౩౦

క. ఆయంబు వ్రయము[6] నొడిచిన
శ్రీయగు, సమమైన దళము చెడకుండు, వ్రయం
బాయమున కధికమైనను[7]
పాయదు పేదఱిమి[8] సార్వభౌమునికైనన్. ౩౧

---

1. నయవిశేష విధిజ్ఞుల్ (గ)
2. మాసయ కష్ట (చ)
   అప్పెకష్ట (గ)
3. మురువుసేవ్యము (గ)
   మప్పసెగ్గము (చ)
4. విద్యాబలమే శీలము (చ)
   ,, వినయము (గ)
5. హారంబగుగాక బ్రతుకునాశయుగలదే (గ) చెన్నపట్టణపు ప్రతి
   హారముగాకుండ నిలుచునా బద్దెనృపా. (ప)
6. వ్యయము (స)
7. బాయమును నొడిచెనేనియు (చ)
8. పాయదు పెనులేమి (ప)
   పాయును సిరియెంత (చెన్న)

క. దళమునకుఁ దగని భోగము
వలసిన యువి మేరఁదప్పి[1]వచ్చిన చేతం
గల ఫురులు మేని పురులును
బొలియుం బురుషులకు నంద్రు [2]భూపదిలీపా. ౯౨

క. పరిభవము దొడరు నెడలను
సురతమునందక్క నెల్లచోఁ బురుషున కా
భరణము సైరణ సతికా
భరణము లజ్జాగుణంబు బద్దెన రేంద్రా.[3] ౯3

క. చెడినట్లయుండి మనుదురు
చెడని తెరంగున నెయుండి చెడుదురు మనుజుల్
చెడితిమని వగవఁ జెడమని
కడువీఁగఁగఁ జను నె యెఱుకగలవారలకున్.[4] ౯౪

క. ఎట్టిది పురుష పురాకృత
మట్టిద మతిసంభవించు నట్టిర చెలులున్
జుట్టలు నగుదురు కర్జం
బట్టిద వర్తిల్లుఁగడఁక యట్టిద పుట్టున్.[5] ౯౫

---

1. దళమునకు దగినభోగము వలయున యదిమేరదప్పి (ప)
2. బొలియును భూపతులకంద్రు (ప) ఈపద్యము (గ) (చ) ప్రతులలేదు.
3. ఇది (గ) ప్రతిలోలేదు.
4. ఇది (గ) ప్రతిలోఁ గన్పడదు.
   చెడితినని వగను జెడనని
   కడువీగునుజెందఁ దెలుకగల మనుజుడిలన్ (చ)
5. గడఁకలట్టిన పుట్టున్ (క)

చ. పిసిడియెకష్టుఁ, డాజిముఖభీతుఁడెబూతు, కృతఘ్నువృత్తికిన్
విసువనివాఁడె మాలఁ, డవివేకియెచీఁకు, శఠుండె సోమరి
వ్యసనియు[1] కాతసుం, డనృతవాదియెకల్లరి, మూర్ఖెచిచ్చుఛాం
దసుఁడె మృగంబు కొండియఁడెదాయ దరిద్రుఁడెవేదురెయ్యెడన్

క. వలను గలవా రసాధ్యుల
కలుగ రపథ్యముల చవులనాఁగరు లోభిం
గొలువరు విరక్తవనితం
గలువరు దుర్జనుల గోష్ఠి గలయరు ప్రీతిన్.[2] ౯౭

క. సందియము లేమి ప్రాలకు
నందము, పురుషానుకూలయగుటకులస్త్రీ
కందము, మగవానికి నిజ
మందము[3] మర్యాద పతికి నందం బొదున్. ౯౮

చ. కులముకు పుత్రుచేఁ జెలిమి కూర్పుమిచేఁ దనయుండుముద్దుచేఁ
బలుకనృతంబుచే నెలతపానముచే[4] మునిసంగమంబుచే
వలను ప్రతిజ్ఞచే దొరవివాదముచే పురుషుండు లేమిచేఁ[5]
గలిమిమదంబుచే మది[6]వికారముచేఁ జెడు బద్దెభూపతీ. ౯౯

---

1. శఠుండె దొంగ దుర్వ్యసనియు (చ)
శఠుండ పామర వ్యసనియు (క)
శఠుండ మూర్ఖ దుర్వ్యసనియ కావరుండు. (ప)
2. ఇది (చ) ప్రతిలో లేదు. చవులకలకరు (ప)
చవుల కడఁగరు (చెన్న)
3. మగవానికి నలువందము (గ)
,, నలవందము (క)
4. నడత పానముచే (క)
బిడెము పానముచే (చ)
5. గుణమొప్పలేమిచే (చ)
తన యొప్పు లేమిచే (క)

క. కడఁగి యగోచర వస్తువు
పడయుదునని యెంత[1] యాసపడఁ దొడఁగ జనుం
డెడ పసి వేదనపడఁ జే
డ్వడు బేలయనాఁగ నిడుమపడుఁ గడుఁజెడగన్. ౧౦౦

చ. అమరఁగ విద్యగల్గిన మహాత్మున కెద్దెసవోయినన్ స్వదే
శము, కడవన్ సమర్థున కసాధ్యమ యెద్ది కడంగి[2] చేసినన్
సమధురవాణికైన గుణశాలికి నెయ్యురె యెవ్వరన్ బటు
త్వము[3] గలవానికిం గొలువు తద్దకుటంగట[4] బద్దెభూపతీ. ౧౦౧

క. అగుటయుఁ గామియు విధివశ
మగు టెఱుఁగక[5] తనవశంబె యని డెందములోఁ
వగ చెడుమూఢుఁ[6] గనుంగొని
నగఁడె విధాతృండు కీర్తి నారాయణుఁడా. ౧౦౨

క. కాని యదికాద యయ్యెడు
దాని కవశ్యంబు[7] నన్యథాభావమిలన్
కానేర దింత యెఱుఁగని
మానిసి చింతాసముద్రమగ్నుఁడు కాఁడే. ౧౦౩

---

1. యాసపడుచుండు జనుం
డెదపడని మనోవేదన
పడుఁగీడ్వడు బేలనంగఁబడు నిడుమఁబడున్ (ప). ఈపద్యము (గ) ప్రతిలో లేదు.
2. దొడంగి చేసినన్ (గ)
3. భటత్వము గలవానికిన్ (గ)
4. తద్దపరంగది (ప)
5. మగుటెంచక (గ)
6. ముగుదం (గ)
7. కాని యది గాదు యెయ్యది దాని కనన్యంబు (గ)

ఉ. మాసినవాఁడెమాల యభిమానియె మేనువు దానధర్మముం
జేసినవాఁడె వేల్పు కృషి సేయనివాఁడె దరిద్రుఁ డాప్తులన్
బాసినవాఁడె బేల యొరుఁబల్కనివాఁడె ప్రభుండు రాజులన్
డాసినవాఁడె ధీరుఁడు దృఢంబది నన్నగంధవారణా. ౧౦౪

ఉ. వాన సమస్తజీవుల కవశ్యము[1] ప్రాణము ప్రాణమైన య
వ్వానయు బల్మెఱుం గురియవచ్చినఁ దిట్టుదు రెల్లవారలున్
హీనమనస్కులై యొఱులయిండ్లకుఁ బల్మెఱుబోవు నేనియుం
మానిసికట్ల[2] వచ్చు ననమానమునూనము మానభంగమున్ ౧౦౫

చ. సిరిగలనాఁడె[3] మేనఁదనజీవము గల్గిననాఁడె కాలముం
దిరుగనినాఁడె తేజమెడఁ ద్రెవ్వనినాఁడె యనేకదుస్థితుల్[4]
పొరయనినాఁడె మానవులు[5] బుద్ధిదలంచి పరోపకారముల్
తిరముగఁ జేయుటొప్పు[6] నదితీరినఁ జేయ విధాతశక్యమే. ౧౦౬

క. అజ్ఞానమూఢునకు స
ర్వజ్ఞునకుం దక్క దుఃఖవారణ మత్య
ల్పజ్ఞులకుఁ బాయదని[7] త
త్వజ్ఞులు చెప్పుదు రుదారవైరోచనుఁడా. ౧౦౭

---

1. కవన్యము (గ)
2. యిండ్లకు నెప్పుడుబోవునట్టి సన్మానికినైన వచ్చు (గ)
3. నాఁడెయనుటకు (చ) ప్రతిలోఁ జోటగలదు.
4 చోటను దుఃఖసంఘముల్ (చ)
5. పొరయనియట్టి చోటఁదగఁ బుద్ధిదలంచి (చ)
6. జేసికొంకె తుదతీరినఁ జేయను ధాతశక్యమే (చ)
7. దుఃఖవాసరమతి యల్పజ్ఞులకుం గాదని (గ)

క. తీర్థప్రదాన నిజభో
గార్థం బార్జించు[1] సర్థమర్థము ధరన
వ్యర్థ ధనలోభివడసిన[2]
యర్థ మనర్థకము దశదిశాభరణాంకా. ౧౦౮

క. ఒనరఁ బురాకృతకర్మకు[3]
ననురూపము చిత్తవృత్తియగుటయు కర్మం
బను సూది పిరిది త్రాడై
చను మతి తనవశముగాదు సర్వజ్ఞనిధీ.[5] ౧౦౯

క. ఆపదఁదూలినఁ[6] బగతుర
చేపడినను జాలలేమిఁ జెందినచోటన్
భూపతి కోపించినచోఁ[7]
బ్రాపగు నాతండు ఘనుఁడు బద్దెనరేంద్రా. ౧౧౦

క. ఆపద్వినీతులగుదురు
కాపురుషులు పరమపురుష[8] కారణికగుణుల్
(శ్రీ) పాటింప వినీతులు
నాపద్దశకంటె[9] దశదిశాభరణాంకా. ౧౧౧

---

1. మూపార్జించు యర్థమది యర్థము (గ)
2. వ్యర్థధనలోభి బడసిన (గ)
3. బురాకృతఫలమునక (చ)
4. యగుటను (క) (చ)
5. సర్వజ్ఞనకున్ (గ) (చ)
6. యగుచో వైరులచేపడుసెడ యధికలేమిజెందిన పిదపన్ (గ)
7. గోపించినతరి......టంబు వలయు బద్దెనరేంద్రా (గ)
8. పురుషకారగుణుల్ శ్రీ। ప్రాపింప వినీతులగుదు। రాపద్దశకంటె (చ)
9. యాపత్సమయమున (గ)

క. నయమన్నఁ బాలు ద్రావరు
భయమన్న నమేధ్యమైన భక్షింతురు నా
నయము భయంబులలోపల
భయమే నయమండ్రు బుధులు బద్దెనరేంద్రా.[1] ౧౧౨

క. గృహమెప్పు గృహిణిచేతను
గృహమును గృహిణియును నొప్పుఁ గొడుకులచేతం
గృహమును గృహిణియుఁ గొడుకులు
బహుసంపద నొప్పుచుండ్రు బద్దెనరేంద్రా.[2] ౧౧౩

ఉ. సున్నము లేని పీడెమును జూడఁగ రంజన లేని వేశ్యయున్
వెన్నెల లేని రాత్రియును వేదము శాస్త్రము లేని విప్రుఁడున్
జన్నులు లేని జవ్వనము చందమెఱుంగఁగ లేని కావ్యమున్[3]
మన్నన లేని రాజ్యమును మానుగ[4] నొప్పదు బద్దెభూపతీ. ౧౧౪

చ. ధరణిపుఁ డాజ్ఞచే శుభము దైవముచేతఁ దపంబు శాంతిచే[5]
సురతము ప్రౌఢిచేఁ బలుకు సూనృతుచేఁ గుల మాత్మవేదిచేఁ
బురు[6] లుపకారిచేఁ గవిత పూజ్యతచే సతి సాధుశక్తిచేఁ[7]
బురుషుఁడు తాల్మిచే మహిమ పుణ్యముచే వెలయున్ యశోనిధీ.
౧౧౫

---

1_2. ఇది (గ) (చ) (ప) ప్రతుల గన్పడవు. బద్దెన కృతముగాదని తోఁచెడిని.
3. శాంతములేని తపోవిశేషమున్. (క)
4. చిన్నములేని రాజ్యరమ చెప్పగనొప్పదు. (గ)
మన్ననలేని కొల్వు మతిమానఁగనొప్పదె (క)
5. నరుఁడు దైవముచే దైవంబు మర్త్యుచే (చ)
దైవముచేతను వేల్పు మర్త్యుచే (ప)
6. పరులుపకారిచేఁ గలిమి బంధులచే దొర ధర్మబుద్ధిచే (చ)
7. సతి నాథుభక్తిచే (ప)

చ. పలువురతోడి విగ్రహము బాంధవవర్గముతోడి గర్వముం
గులసతితోడి రాపుఁడును[1] గ్రూరునితోడి సఖిత్వముం మహా
బలయుతుతోడి పోరుఁ[2] బరభామలతోడి రహస్యభాషలుం
దలఁపఁగ హానికార్యములు తప్పవు నన్నన గంధవారణా.[3] ౧౧౬

చ. ధరణియతల్లి తన్గనిన తల్లియ వేల్పు గుణంబమేనికా
భరణము బుద్ధిరూపు కులభామయ సంపద బొంకవేధ సో
దరుఁడిలఁ బ్రాపు చంపమి యధర్మవు క్రోధము పాతకంబు మ
త్సరమ వినాశహేతువు విచారమెసారము బద్దెభూపతీ.[4] ౧౧౭

చ. అఱమఱలేక చెడ్డయెడ నక్కఱదీర్చిన యట్టిచుట్టముం
దఱిఁదమకించు భర్తకు[5] పతాపము సేయక పొందు కోమలిం
నెఱయఁగ లేమిఁజూచి కడు నెయ్యము తోడుతఁ బ్రోచుభూపతిన్[6]
మఱతురె మున్ని[7] జన్మముల మానగుణోన్నత బద్దెభూపతీ ౧౧౮

---

1. కులసతితోడి పోరు కడుక్రూరుని (చ)
2. రాపు (చ)
3. కార్యము లందారగుణాకర బద్దెభూపతీ. (క) ఈపద్యము (గ) ప్రతిలోలేదు.
4. ఈపద్యము (గ) (చ) ప్రతులలేదు.
5. తఱిఁ దగనీని చోటనుపతాపము (చ)
6. నెఱయఁ గ్రమక్రమంబెఱిఁగి నెయ్యముఁ జేసినయట్టి భూపతిన్
7. కోటి జన్మముల (చ)

ఉ. నేరుపుకంటె విద్య[1] మఱి నీతివిల సము[2]కంటె బుద్ధి యా
చారముకంటెఁ బావనము సత్యముకంటె[3] సుఖంబు నెల్లచో
సైరణకంటె మైమఱపుఁ జాగముకంటె యశంబు దుర్జనుం
జేరుటకంటె నగ్గు మఱి చెప్పఁగ లేదు[4] ధరాతలంబునన్. ౧౧౯

చ. [5]కరిసనమోపిచేసినను గర్ణునిఁగొల్చిన హీనమాడినన్[6]
దిరిసన ధాత్రి[7]రోసి పర దేశముపోయిన విద్యగల్గినన్
సిరి తనపూర్వజన్మమునఁ జేసినయంతయకాక కల్గునే
ఔరలిన ప్రేలఁబడ్డఁ[8] దలపోతలుపోసిన వెచ్చనూర్చినన్. ౧౨౦

ఉ. శ్రీవిభుఁడైన బద్దెనృపశేఖరుసేసిన నీతిశాస్త్ర[9]ము
క్తావళి శిష్టలోక హితమయ్యెడుఁ గావుత నాఁడునాఁటి[10]కిం
దీవ్ర గర్భుఁడున్ శశియుఁ దిగ్మమరీచియు భూతధాత్రియున్[11]
దేవగణంబులుంబుధులుదిక్పతులుం గలయంతకాలమున్[12] ౧౨౧

---

1. ఈపద్యము (క) (చ) ప్రతుల లేదు.
   వింత (ప)
2. విచారము (ప)
3 సత్యముకంటె మహావ్రతంబు సం
   సారముకంటె మాయ గుణిసంగతికంటె సుఖంబు దుర్గుణిం (ప)
4. మఱిఁ జెప్పఁగ నెద్ది (ప)
5. ఈపద్యము (క) (ప) ప్రతుల లేదు.
6. కరిసన మొప్పఁజేసి కడకన్ నృపుగొల్చిన జూదమాడినన్ (చ)
7. దిరిసిన నిల్లు (చ)
8. మిట్టిపడ్డ (చ)
9. బద్దెవిభుచేసిన నిస్తులనీతిసార (చ) నిర్మల (ప)
10. శిష్టలోక హృదయప్రియమై యలరారుఁగాత (చ)
11. హరియుఁ ద్రిజమ్ముళ్ళగ్నులగఁ జంద్రసూర్యులున్ (చ)
12. ఇది (క) ప్రతిలో లేదు.

ఉ. [1]బద్దెనసీతి యెన్వరు ప్రభాతమునం బఠియించిరేని వా
రెద్దెస కేఁగిరేని తమయింట సుఖంబున నున్నయట్ల యా
పద్దశవాయు శత్రులును బంధుల గావున భద్రవాక్యముల్
పెద్దలు పెంపుచేసి కడుఁబెంపుననుండుదు రెల్లకాలముఁన్. ౧౨౨

క. పెద్దలనీతుల లోపల
బద్దెననీతియె సునీతి పరమార్థము[2] (శ్రీ)
పెద్దయగుఁ జదువఁగలిగిన[3]
బుద్ధియుఁ బ్రాజ్ఞతయుఁగలిగి భువిలోవెలయున్.[4] ౧౨౩

గద్య. ఇది (శ్రీ) లక్ష్మీవల్లభ పాదపద్మారాధక[6] కమలాప్త
కులపవిత్ర నన్నన గంధవారణ రాజరాజమనోజాంక[7]
బద్దెనాఖ్యప్రణీతంబైన రాజనీతిప్రకారం[8]బన్నది
సర్వము సంపూర్ణము.[5]

---

1. ఇది (గ) (చ) (ప) ప్రతులలేదు.
2. నీతియను నీతి పరమార్థము (క)
   నీతియె సునీతి పరమార్థము (గ) (ప)
3. జదువ దొరిగిన (గ)
4. శుభము పుణ్యము గలుగున్.
5. పద్మారాధన (చ)
6. రాజమనోజ రాజాంక (చ)
7. నీతి పారంబందు లోకనీతిప్రకారం బన్నది చతుర్థాధికారము (చ)
8. (గ) ప్రతిలో గద్యలేదు.

# (ప) ప్రతిలోని యధికపద్యములు

క. అతిమహిమోన్నతియును సం
పతియును జేయునది యర్థభారనియోగ
స్థితి తంత్రములకు మంత్రికిన్[1]
బతిజేయుట బుద్ధి[2] గాదు బద్దెనరేంద్రా.

చ. పెఱికినవాని నాటుచును బెంపుగఁ బూచినవానిఁ గోయుచున్
గుఱిగలవాని నొంపుచును గూడినవన్నియుఁ బాయఁజేయుచున్
గఱకుల నెల్ల నేఱుచును గంటకవర్గము వేళ్ళ నెత్తుచున్
మఱువని రాజు వర్ధిలును మాలకరింబలె బద్దెభూపతీ.[3]

క. (శ్రీ) తన్వీచిత్తజరూ
పాతి[4]శయోన్నతుఁడ బద్దెనాఖ్యుఁడ బుధసం
ప్రీతి మనస్కుఁడ సేవక
నీతులు రచియింతు[5] సభమనీషులు పొగడన్.[6]

క. విను పేదఁ గూర్మి కన్నులఁ
గని నిర్ధనుఁడైననాడు కడవకక్రేవన్
మనుచుండి యూసి పతికిని
పనిసేయఁగ భటుఁడు బేల బద్దెనరేంద్రా.[7]

---

1. సత్యార్థమార్గభార నిమగ్నస్థితియును దంత్రము మంత్రికి (చ)
(గ) ప్రతిలో (ప) ప్రతిలోని పాఠమే కలదు. స్థితియును దంత్రము మంత్రిని (స)
2. బతియిచ్చుట నీతిగాదు (చ)
3. ఇది (గ) (చ) ప్రతుల లేదు.
4. శ్రీతన్వీ భూషితవిద్యాతి. (చ) శ్రీతన్వీవిభూసుత. (చ)
5. వివరింతు (చ)
6. మెచ్చన్. ఇది (చ) ప్రతిలో సేవకనీతి ప్రకరణమందు మొదటిపద్యము.
7. ఇది (గ) (చ) ప్రతుల లేదు.

క. భానుకులభూషణుండను[1]
భానుతవిక్రముఁడ బద్దెభూపతిఁ గవి స
న్మానితుఁడ లోకనీతు ల
నూనోక్తి నొనర్తు నధికనూత్నప్రౌఢిన్.[2]

క. పరివారము వలపేటికి
నరనాథుఁడునాకుఁ గూర్చునా వలదుసుమీ
నరనాథు కూర్మికంటెను
బరివారము కూర్మిమేలు బద్దెనరేంద్రా.

క. చేతనగువాఁడు వైరుల
కేతెఱఁగున వంగనేని హీనుండగునా
యేతము సిడిదా వంగదె
పాతాళము నీరు తేను బద్దెనరేంద్రా.

---

1. దీపకుండను (చ)
2. లోకనీతులు, సేనర్థి నొనర్తు నధికనిపుణత్వమునన్ (చ)
ఇది (చ) ప్రతిలో లోకనీతి ప్రకరణమున మొదటిపద్యము.

క. సతియును బతియును జెలిమియు
వితతముగా నడవ దేని విడువఁగవలయున్
సతి రంభయైనఁ గానియుఁ
బతి యింద్రుండైనఁ జెలిమి ప్రాణంబైనన్.

ఉ. ఏలినవాని సారభము నింతిని జీవధనంబు విద్యయున్
దేలఁగబుచ్చి మైమఱచి త్రిమ్మఱి సత్యముఁ జూడకుండినన్
బోలఁగ దీవెయట్ల తనుఁబొందిన మానును బొందునట్ల య
ప్పాలసుఁడైన నొండ్లకును బాల్పడు నన్ననగంధవారణా.

క. సుతుకడకును దన కూర్చిన
సతికడకును వేల్పుకడకు సద్గురుకడకున్
బతికడకు రిత్తచేతుల
మతిమంతుల కేఁగఁజనదు మహి బద్దెనృపా.

చ. ఒరుసతితోడి కూటమియు నుత్తముతోడి విరోధమున్ మహా
నరపతితోడి హాస్యమును నాగముపై శయనించు నిద్రయున్
గురుల నవజ్ఞగాఁ బలుకు క్రూరుని నెచ్చెలి సేయువారికి[1]
న్మరణము శీఘ్రమేకలుగు[2] మానగుణోన్నత భద్రభూపతీ.

క. నెలనెల కొక్కొకపరి క్రొ
త్తలుఁ ప్రాతలు నగుట సవ్విధంబున ధరణీ
శుల కిల నూత్నప్రియముగఁ
గొలుచుట భటులకును నీతి కొమరుర భీమా.

1. క్రూరుల నాప్తులఁ జేసికొంటయున్ (చ)
2. మరణము దెచ్చు శీఘ్రగతి (చ)

క. చాఁజాలినఁ దగజీతం
బీఁజాలని రాజు గొలుతు రేల రణములోఁ
బోఁజాలక నిల్చిన యటు
పోఁజాలక తిరిగనేనిఁ బ్రోతురె నృపతుల్.

క. నరపతి చెడఁడే తప్పని
పరివారముఁ గాఁపువారుఁ బారక విద్వ
ద్వరకవి గాయక నర్తక
పరివారము లేనినాఁడు బద్దెనరేంద్రా.

క. తగఁ బ్రోచువాఁడె దైవము
తెగఁబలికినవాఁడె వెఱ్ఱితిమిరుండెంతే
సెగఁబెంచువాఁడె చుట్టము
జగముల నరులకు వివేకచతురాననుఁడా.

ఉ. పట్టము లంచముంకొనయు వైద్యము వేశ్యయుఁ బూట[1]కూలియున్
జెట్టియు మెట్టయున్నగతి చేగము[2] భోగము పన్నిదంబుఁ బై
ఘట్టములుం గవీంద్రుఁడును[3] పుంగ్రుషినాఁడిన నాఁడికోలు చే
పట్టిన నబ్బుఁగాని బడిబాలిన నబ్బదు బద్దెభూపతీ.

క. క్షితి నవ్వు ధనము దాఁచఁగ
నతిశయముగఁ దనువు డాఁప నవ్యాధి నవ్వున్
సుతు ముద్దాడఁగ నవ్వున్
బతిఁ జూచిన జారకాంత బద్దెనరేంద్రా.

---

1. జోస్యము నొజ్జ కూలియున్ (చ)
2. జట్టియు బొట్టకూలియును జాగము భోగము పన్నిదంబుచే
పట్టుటయున్ గవిత్వమును పన్నును సుంకము వాడికోలు చే
పట్టునఁ గొల్లుపోఁబు తరివాటినఁ జేరదు భద్రభూపతీ (చ)
సాగము (చ)
3. చేపట్టులముల్ గవీంద్రులును (చ)

ఉ. కొలువఁగఁ గొల్వఁగాఁ బతికిఁ గోపమువచ్చినఁ గాణయాచికై
నిలువఁగ నిల్వఁగా ఋణము నిక్కమువచ్చిన నక్కఱైనచోఁ[1]
బిలువఁగ బిల్వఁగా సఖుఁడు వీఁగుచుఁ[2]బోయినె మానఁగాఁదగున్
గొలువును గాణయాచియును గూర్మి సఖిత్వము గొబ్బగొబ్బనన్.

క. పదివేల సురలు గొల్వఁగ
బ్రదికెడు నింద్రునకు నేలఁ బాతెడు క్రిమికిన్
మదిలోని మరణభయమును
బ్రదుకాసయు నొక్కఁడీటె బద్దెన రేంద్రా.

చ. వెరవరి గానివానిఁ గడు వేసరుచుండెడివాని మాటలన్
సరసుఁడుగానివాని మతిచాలనివానిని లంచమిచ్చినన్
బొరసెడువానిఁ బోయినెడ పొందికెఱుంగని[3]వాని ధీరుఁడై
పరఁగనియట్టివానిఁ బనిఁబంపినఁగీడు వివేకభూషణా.

ఉ. అక్కజమైన భాగ్యనిధియైన నరుం డొకరుండు పుట్టితే
నొక్కనివంక వేవురు ప్రయోజకులౌదురు వాఁడుచిక్కితేఁ
జిక్కుదు రువ్వలో గణనఁ జేయఁగఁ బెట్టినలెక్కఁ బెంపగాఁ
జిక్కిన సున్న లాకృతిని జేవదొలంగి వివేకభూషణా.

---

1. కూర్మి గల్గుచో (చ)
2. ప్రియుఁడు......విడువగా వలెన్ (చ)
3. బొరసినవానిఁ, బోవునెడఁ బ్రొద్దులు పుచ్చినవాని, భీతునిన్
బరుసనివాని రాజు పనిపంపుటకీడు ... ... (చ)

ఉ. క్షీరము నీరికై తన విశేషగుణంబు నొసంగె నీయనా
నీరును బాలకై దహననిష్ఠురకీలలనింకె నిండ నా
నీరువియోగమైన పగ నేఁ దెగటార్చెదనంచుఁ బొంగె నా
నీరు మరల్చిన న్మరలె నెయ్యము లిట్టివి రాజభూషణా.

క. అనఘా విను ముద్యోగికి
ధనమొండెను కీర్తియొండెఁ దగుచావొండెన్
వినుము నిరుద్యోగికి మఱి
ధనకీర్తులు లేవు చావు తథ్యంబరయన్.

క. గోరంట బావినీళ్ళకు
నీరంటిన తలకుఁ దేగమీయని దొరకున్
మూరంట బడ్డబండ్లకుఁ
బారంటనె తొలఁగిపొమ్ము బద్దెనరేంద్రా.

క. పతి యెఱుఁగక చెప్పిన మన
వతి విషమంబుగను దోఁచు నది యెట్లన్నన్
సుతుఁ జంపఁ జూచుఁ గామిని
పతిగలయం జేరువేళ బద్దెనరేంద్రా.

క. తనమనవి తానె చెప్పిన
మనుజుని కందేమి ఫలము మహిలో వనజా
నన తనకుచములు తానే
పనిగొనె నందేమిసుఖము బద్దెనరేంద్రా.

ఉ. వేదముకంటె విద్య మురవిద్విషు[1]కంటెను వేఱుదైవమున్
జాదులకంటెఁ బువ్వులును జాహ్నవికంటెను బుణ్యతీర్థముల్
జూదముకంటె వాదమును సుంకరికంటెను బాపకర్ముఁడున్[2]
లేదనుకంటెఁ గష్టమును[3] లేదు మహిం బరపక్షభైరవా.

1. పురవిద్విషు (చ)
2. సోదరుకంటెఁ జుట్టమును జూదరికంటెను బాపకర్ముడున్ (చ)
3. బాపమును (చ)

ఉ. న్యాయము వాయుడున్[1] నృపతినాఁడు ... మస్తము పాడు సజ్జనుల్
పాయుడు నూరుపాడు, కులభామినిఁ బాయుడు నిల్లుపాడు, లేఁ
బ్రాయము రూపసంపదయుఁ బాయుడు దేహముపాడు, ధర్మముల్
వాయుడు మూఁడులోకములు పాడగు నన్నన గంధవారణా.

## (గ) పరిష్కృతిలోని యధికపద్యము

క. జన్వన మంకురమైనను
పువ్వుల నేమగును నెలమిపు... నైనన్
నవ్వులకైనను దాశము
గ్రొవ్విరులకునైన నొప్పు కొనుకుంభీమా. (102)

## (చ) చిత్రాడవారి ప్రతిలోని యధికపద్యములు

క. శ్రీరామారమణీయు ను
మారామారమణు వాగ్రమాహృదయేశున్
గోరి మురారిఁ బురారి న
ఘారి హృషీకేశు నీశు నజుఁగొల్తు మదిన్. ౨-౧

క. ఆలిని భృత్యునిఁదగ దయ
నేలినపతి పెద్దయగును నేర్పెత్[2]యింటన్
మాలుదు రతఁడొల్లనినాఁ
డాలూర్వశియైన భృత్యుఁ డజ్ఞుఁడైనన్. 3-౮

క. ఒరుసిల్లరిగెడు కాంతకు
వరవున కనురక్తయైన వనితకు విషయా
తురలై క్రుమ్మరు[3]సతులకుఁ
బరిభవములు వచ్చునండ్రు బద్దినరేంద్రా. ౧౪

---

1. దప్పు నా నృపతి (చ)
2. నేర్పరికంటెన్.
3. క్రమ్మరు

క. సిరికిరుచి శైత్యంబా
హారమునకు వేఁడి రుచియు నంగజకేళిన్
దారుచి యనుకూలస్త్రీ
సారంబగు చెలిమి రుచి రసజ్ఞులకెల్లన్. ర-౧౭

ఉ. తక్కువపేదవాని తగుదానము దానము, పెద్దదారిలో[1]
నెక్కటిబూని యగ్గలిక నేగు చలంబుచలంబు, పోరిలోఁ
బెక్కువిధంబులం బోరుచు బీరముబీరము, రాత్రియేకతం
బొక్కనియాలుపైఁబడినవొల్లని శౌచము శౌచము[2]ర్వరన్ ర-౧౮

క. రిపుపొత్తు పాముపొత్తును
గపటుండగు విప్రుపొత్తు గడుసరిపొత్తున్
విపరీతభార్యపొత్తును
నెపమునఁ దావిడువకున్న నేరమువచ్చున్. ర-౨౨

ఉ. ఏనుఁగు దోమఁ జేయు గుణహీను గుణోన్నతుఁ జేయు సింహమున్
బూని యజంబుసేయు మగపొల్ల బరాక్రమశాలిఁ జేయు స
న్మానుని హీనుఁ జేయు గడుమందునిఁ జాలవివేకిఁ జేయుఁ దా
గాన ధరిత్రి దైవమును గాదనరాదు వివేకభూషణా. ర-౨౪

క. ఖ్యాతిగ బద్దెన చెప్పిన
నీతియకడునొవ్వ సకలనీతులలోనన్
భాతి యొనర్చుచు భువిలోఁ
బూతసుబుద్ధియు యశంబుఁ బుణ్యము[3]నిచ్చున్. ర-3౨

---

1. పెద్దవారిలో
2. పర్వను
3. గల్గున్

# సకలనీతిసమ్మతమున నుదాహృతములైన యధికపద్యములు

గీ. తడవుబెంప నేర్చి తమ కాలముల వృక్ష
ములును బశువులు ఫలములును బాలు
నొసఁగునట్లు రాజు పొసగంగఁ బ్రజఁబ్రోవ
బ్రజయుఁ బిదపఁ బతికి ఫలములిచ్చు. ౧౦౯

క. జనపతికిఁ బ్రజాపాలన
మున సద్గతిగలుగు నర్థమునునగుఁ దప్పి
డనమున ధర్మక్షయమును
ధనహానియు నపజయంబుఁ దగసిద్ధించున్. ౧౧౦

క. వ్యవసాయము కొలఁదియు దే
శవిధముఁ గాలంబుఁ బూర్వసంచితమగు సొ
మ్ము విచారింపక యుబ్బునఁ
దివిరి వ్యయముసేయు నరుఁడు దీనతఁబొందున్. ౧౩౦

గీ. తనకు నాయమైన ధనములో నాలవ
భాగ మొండె మూఁడుపాళ్ళ పాల
నొండె నర్థమైన నుచితంబుగాన మి
క్కిలి వ్యయంబుసేయ వలవదధిప. ౧౩౧

క. ధనధాన్య వాహనములెడఁ
జనవీఁదగుఁ గానియెట్టి చనవరికైనన్
వనితలయెడ భూప్రజయెడఁ
జనవిచ్చుట బుద్ధిగాదు జనపాలునకున్. ౧౭౩

క. నృపరాజ్యాంగము లందొక
విపరీతాంగంబ రాజ్యవిభవముఁ జెఱుచున్
నృపమంత్రులకును భేదము
చపలస్థితినొదవ సకలజగముం బొలియున్. ౧౭౮

క. కొండీయము విన్నపములు
దండువ యర్థార్జనంబు తరుణములభృత్యుల్
నుంకుచు నునికియెఱావుగ
నుండెడి భూవిభుఁడు ప్రజకు నుత్పాతమిలన్. ౧౨౦

క. నుడివిన జీతంబెప్పుడుఁ
గడవక తాఁబెట్టు నృపుడుగా నొకచక్కిన్
గడువర్జించిన నైనను
విడువరు సద్భృత్యులెపుడు విడువరు కొలువున్. ౨౧౨

క. భూపతి విరక్తుఁడైనను
నాపత్కాలమున విడుచు టవినీతి యగున్
ఆపద్పైకొను నయ్యెడ
'నోపివిడువకుండు నాతఁడుత్తముఁ డరయన్. ౨౧౪

క. దవ్వులనెయుండి శాత్రవు
లెవ్వని తేజమున కులుకరెక్కాలము వాఁ
డివ్వసుధ తల్లి యొప్పెడి
జవ్వన మది సెఱుచుకొలుకు జనియించుటగున్. ౨౨౧

గీ. శత్రుశోణితమున శాత్రవకామినీ
చారునయన బాష్పసలిలములను
నవనిఁ దడపఁడేని యారాజు లావును
జీవనంబు వేఱచెప్ప నేల. ౨౨౩

# పద్యసూచిక

| | | | |
|---|---|---|---|
| 22. స్థిరమతి నేకస్థితి జను | 19 | 4– 4 | |
| 23. అప్రులెత్తింగిన నాప్తుల | 20 | 2–42 | 691 |
| 24. తనకెన్నఁడుండియును దక్కని | | 2–30 | 420 |
| 25. సకలవ్యసనికిఁ జుట్టము | 23 | 2-12 | |
| 26. క్షితిజనులకుఁ బరిజనులకు | 13 | 2–14 | 172 |
| 27. జనపతి తన ప్రజభారము | 14 | 2–10 | 114 |
| 28. తాను దయబెద్దమనిచిన | 21 | 2–28 | |
| 29. మనుపుకొ నర్హమైన జీతము | 22 | 2–31 | 421 |
| 30. ఇది దేశం బిది కాలం బిది | 24 | 2-24 | 128 |
| 31. పరశక్తియు నిజశక్తియు | 26 | 2–19 | |
| 32. పతి యిమ్మై కాని భృత్యప్రతతికి | 28 | 3– 6 | |
| 33. ఆద్యావస్థనె పరులకా | 91 | 2–43 | 955 |
| 34. వక్రులఁ బతి యన్యోపాయక్రియలం | 29 | 2–17 | |
| 35. సాధింపఁగడిఁది శత్రుల | 30 | 2–13 | 113 |
| 36. వారని యల్కఁ జేసి బలవంతుఁడు | 32 | 2–39 | |
| 37. చాలనికృష్టుతోఁ దొడరి | 92 | | |
| 38. అలుగుచుఁ జెరుపఁగ నయ్యెడు | 33 | 2–38 | |
| 39. చనవున ధనమున మదమున | 90 | 3–15 | |
| 40. క్రూరుఁ బ్రజవిడుచు | 34 | 2–18 | 105 |
| 41. నయమునఁ గాని భూమిప్రజ నమ్మను | 35 | 2– 3 | |
| 42. నమ్మి ప్రజమూఁగు | 36 | 2– 8 | |
| 43. తన్ను జగమెల్ల నమ్మఁగ | 37 | | |
| 44. రాజుల నతిక్రమింపఁగ | 38 | 2-37. | |
| 45. గనులు కృషిప్రపంచ మరికప్పము | 40 | 2- 9 | 99 |
| 46. పరికింప నీతిమార్గము నరపాలులకు | 41 | 2–23 | 228 |

| | | | | |
|---|---|---|---|---|
| 47. | నవసినవారి ప్రస్తవమునకు స్మృతి | 42 | 2-29 | 413 |
| 48. | సతికంటె సబల వసుమతి | 43 | 2-46 | |
| 49. | మండలనాథు నాజ్ఞకు | 45 | 2-34 | 90 |
| 50. | మండలము చెడినం బతి చెడు | 46 | | 108 |
| 51. | నాయక విరహితమును బహునాయక | 44 | 2-47 | |
| 52. | నరపతుల లక్ష్మీ విద్యాపరిణయ | | 3-16 | |
| 53. | అచ్చుగ నాప్తుండయ్యు | 47 | 3- 4 | |
| 54. | పతిగలిగి తానె పాలియును | | 3- 5 | |
| 55. | నృపవారనిరీక్షణమును | 48 | 4-19 | |
| 56. | నరపతి ప్రస్తవమున | 93 | 3- 7 | |
| 57. | విరుపక కొల్వంగాదగు వివేకి | 53 | | |
| 58. | జీతము లూదికొంద్రు పతిచిత్తము | 49 | ... | 501 |
| 59. | చెంది యుపాయ మెవ్వరికిం జేయంగ | 50 | | |
| 60. | ఉఱువాని కొల్వకుండియు | 51 | | |
| 61. | భేదమున శత్రుజనసంవాద | 94 | | |
| 62. | కోపప్రసాదగుణములలో | 52 | 2-27 | 447 |
| 63. | జీవితమీయఁడు మున్నడవం జేసిన | 55 | 3-12 | 448 |
| 64. | గడుసరి లోభుల తియ్యని | 56 | | |
| 65. | నరనాథు కరుణ భృత్యులు | 57 | | |
| 66. | పెనులేసినాడు నవసిన | 58 | | |
| 67. | పనివినినం గొలువవలయును | | 3- 2 | |
| 68. | దొరపడయవలయు నొండెను | 59 | 3-10 | 446 |
| 69. | అతిహితవృత్తి నైహికసుఖార్థము | 95 | | |
| 70. | కెలసము సేసియు నవసియు | | 3-11 | 496 |
| 71. | నేరము చేసియు నలుగక | 89 | 2-36 | 409 |

## (చ) ప్రతిలోఁ యధిక పద్యములు



## (ఛ) ప్రతి



## సకలనీతి సమ్మతములోనివి.

శ్రీ

# ప్రగడపువారి కందములు

---

శ్రీ రమణీ కుచలిప్త సు
సౌరభఘనసారగంధసారవనీరా
సారఘనసారసారస
సారరజోవత్స వత్ససారవిదారీ

క. ఇమ్మహి నిరసించుట కగుఁ
గిమ్మె ? నవఘళించె నేవగించెను బలుమే
లమ్మాడెఁ దెగడె నెకస
క్కెమ్మాడెఁ దుఱుంగలించెఁ గేడించెననన్. 2

క. పేరోష్ఠను మరుభూమికి
మోరబారతనాలమెట్టు మొలకబుపయు నా
వారిజము [1]శాడిసము నిం
డారును గంకెళిపేరు లంబుహూత్రా. ౩

క. వెలుగనఁగఁ గంపకోటన
నిలఁ బ్రాచీనంబుపేరు లెన్నగఁ [2]బ్రాప్య
చలిపందిర నీర్వెట్టుడు
వలిచప్పర మనఁగ నవ్యవనజదళాక్షా. 4

క. కవపరుగన గవ్యూతియు
గవిదిడ్డి యనంగఁ బఱకంబున కాఖ్యల్
బవిరి వేడెంబు చుట్టన
నివి వలయాభిఖ్యలయ్యె నిభరాడ్వరదా. 5

1. శాడిదను 2. బ్రపయా అని యుండదగును.

క. నెత్తంబు దరి యమంగాఁ
గోత్రశ[1]మన బురుజనంగ కురుజులనంగా
నిత్తెజె నట్టాలకమగుఁ
జిత్తజశతకోటిరూప జితరిపుచాపా. 6

క. విడిదియనా నుపకారిక
కడపయు గుమ్మంబు గడప గమిసనఁగా నీ
నుడి దేహళీ సమాఖ్యలు
గడియనఁ జేర్గళంబు కమలదళాక్షా 7

క. కోణిగన్న మదనకై[2]నా
నొనగుం గోపానసికిని నుర్వీస్థలిఁ జూ
రనఁగ వలీకంబున కగుఁ
గనదున్మీలాంబుజాక్ష కౌస్తుభవక్షా. 8

క. చీఁకటిమ్రాననఁ గానుక
మ్రాఁకనఁ దాపించమునకు మహిలో నెలయుక్
దాకో[3]ప్పు గోస్తనియనం
బోఁకలగు గువాకనాఁగ భూసురవినుతా. 9

క. అందుగన సల్లకీతరు
వందును కుందములు మల్లియలు మొల్లలనన్
బిందంబు చాలు నాఁగను
బృందంబున శాఖ్యలయ్యెఁ బృథ్వీరమణా. 10

1. క్రొత్తడము  2. మదనచేతులని నిఘంటువుల గలదు.  3. దాఁక-ద్రాక్ష శబ్దభవము

క. గురుపోతు నాఁగ గవయము
రురుదుప్పి యనంగ గొఱియ రోహిషమనఁగా
మఱి యేఁదు ముంటికలలము
చిఱుతపులి మృగాదకంబు శ్రీ నరసింహా. 11

క. దిట్టకఱిపక్కి కాటుక
పిట్టమ్మ్రుపులుంగు మందపిచ్చుక యనఁగా
నిట్టొప్పు ఖంజరీటము
పిట్ట పులుఁ గనంగఁ బక్షిపేరు రమేశా. 12

క. భూరి కలవింక మగు బం
గారపుఁ బిచ్చుకయు గిజిగాఁడు ననంగా
సారసము బెగ్గురనఁ గా
నీరేజదళాయతాక్ష నిగమాధ్యక్షా. 13

క. రాఁ బులుఁగు మల్లెజేగుఱు
నా బోరువ నాఁగఁ గంక నామంబులగుఁ
గూబనఁగా ఘూకంబగు
జాబిలిరాబోమడికంబుచాల్గలసామీ. 14

క. కొంగన బకంబగున్ సా
రంగంబన వానకోయిలకుఁ బేరిలలో
నం గాలకంఠకము గు
డ్లంగియుఁ గూకురనఁ బద్మదళేక్షణదక్షా. 15

సీ. పిన్నగ్రద్దయు బింకిపిట్టయు దోచిగాఁ
డనఁగ వాతాపివిహంగమునకు
గ్రుడ్డికొక్కెర పేరు కోయష్టికము గంప
పులుగునా కుంకుభ[1] మలరుచుండు
వర్తికయగు మీలవల్లంకి[2] వెలిచెనాఁ
గారండవంబనఁ గన్నెలేడి
కూఁకటి మూఁగనా గొఱలుఁ గళింగంబు
నాడెలన శరారి నీడజంబు

పట్టు జీనువు లకుముకి టిట్టిభంబు
కొనరు బిసకంఠికయు వెల్లకొక్కెరనఁగ
మద్గు నీర్కాకి నీర్కోడి మఱిప్లవంబు
రాజహంసాక్ష సంస్తవ రాజహంస. 16

సీ. వెలయఁ గాపట్యంబు బేలుఁదనంబు నా
సంచు సంపద సాతు సంతగుంపు
మాంసహీనపు డొక్క మరుఁ గరంకమునాఁగ
గలిమంబు మాంసంబు గరువులనఁగ
గర్భచిహ్నంబులు గండరువన శిల్ప
కర్మంబు మఱుగు బాగంబునడుగు
లన నంగసంధులు చను నుదిలవిచార
మల్లులు భుజములు చెల్లు కొడిమె

1. కకుభము 2. మీనవల్లంకి.

లనఁగ నపరాధములు దాఁబయనఁగ నీచుఁ
డోలమున గోపనము గర్తమోదమునఁగ
నలుగులన భృంగములగు వీవలి సురుల్తో
డంబుకరి వేల్పు పక్కిసిడంబు డాల్పు. 17

కం. తీవె మెడనూలు కంటెన
గ్రైవేయకమా లలంతికయుఁ బతకంబు
న్నైవలమనఁ గాఁ గొలుసనఁ
గా వరప్రాలంబిపేరు కమలదళాక్షా. 18

కం. నెరిసూడిగంబు ముంగా
మురి పోచీ పారిహార్యమునకుం బేరుం
గరమన బటువన నూర్మిక
ధరణిం బాసికము పారితథ్యంబు హరీ. 19

కం. ధారుణిఁ గర్ణిక కమ్మనఁ
బేరు తులాకోటికొప్పుఁ బెండెంబనఁ గే
యూరమన దండకడియము
నారదసన్నుతచరిత్ర నారదగాత్రా. 20

కం. పేరొప్పు నందెయన మం
జీరంబనఁ గింకిణీలు చిఱుగంటలనం
జారదము గజ్జెయన నిం
పారంగా క్షుద్రఘంటి కాఖ్య రమేశా. 21

క. బరణి కరాటముఁ గ్రోవియుఁ
గరవటము కరండమునకుఁ గంకతి యనఁగా
నెరిదువ్వెన కొగి వీవన
వరవ్యజనంబునకుఁ బేరు వారిరుహాక్షా. 22

క. ఒజ్జలి కొఱనాకర్మకం
బొజ్జలు కరచలనఁ బేరునాగి సూరులకుఁ
పొజ్జయనఁ జరణమొప్పును
సజ్జికమన సుందరంబు సారసనేత్రా. 23

క. లాయంబు మందురాభిధ
గాయంబును గంటి గురియ గాతబెనకుపెఁ
బాయనఁ బుండన వ్రణముగుఁ
కాయజదశకోటిభానికాయదకాయా. 24

క. వరచరపాత్రికగుఁ గొ
ప్పెరబొక్కెనఁ దణగమన్న బిస్త్రీయనఁగా
జరిబాబ[1]నఁ గుతినీయన
ధరకౌశేయమున కాఖ్య ధవళాబ్జాక్షా. 25

1. జరబాజు

క. గుఱి సూటి యనఁగ లక్ష్యము
గఱియన[1] వాజంబు గొఱక కాండంబనఁగా
సరిగనఁగా బలకయు ము
ద్గర మొప్పును గుదెయనంగఁ గంజదళాక్షా. 26

క. వసికొయ్యయు సెలకట్టెయు
నెసఁగును శల్యంబునకు నీటె సురియనా
పసగాంచుఁ గుంతమునకును
నసిపత్రియుఁ జూరకత్తి కంబుజనేత్రా. 27

క. పెను నినుపకట్ల గుదెయగుఁ
బవిదగు పరిఘంబు భిండిపాలము సెలగో
లనఁగాఁ బొల్చును నేజా
యనఁ దోమరమునకుఁ జెల్లు నంబుజనేత్రా. 28

క. నెరి తులువ వాలనంగాఁ
గరవాలము పట్టిసంబు గజమునఁ బరఁగుం
బరుజుపిడి ఫుంఖ మొప్పును
క్షురియము పిడియము కటారి సూరినుతాంఘ్రీ. 29

1, బాణము తొక్క

క. తెఱఁగు వజా హూరజమును
గరఁచియు జాడ్పునదెఱంగుఁ గై నడిచొప్పన్
గరమొప్పు భంగి కాఖ్యలు
మఱియు బిడీబిడియనంగ మహిఁ గ్రమముహరీ. 30

క. రబ్బసమనంగ గొలమగు[1]
జొబ్బిలుటయు నిర్గమంబు సొరిదిగ నిలలో
నుబ్బెనన గుబ్బటిలెనన
నిబ్బరమున నంటరంబు నీరజనేత్రా. 31

క. కణిక కలము పేనాయనఁ
గను దూలికయందుఁ జేరు కంపంబనఁ గొం
కనవడఁకు వణఁకుఁ జెల్లును
ఘనతప్తసువర్ణచేలకగిరాట్పాలా. 32

క. బమ్మెడి గొనె[2] ద్రమ్మాన్పడెనన
సిమ్మహి నిర్జీవమొందుటెసఁగును బేరుల్
కమ్మె పరమాన జాబగు
నుమ్మలిక్షన దుఃఖమగు మనోజనిభాంగా. 33

1. రబ్బసమనఁ గలకలమగు ననియుండును. 2. బిమ్మిటిగొను

క. కరిమురి బంధనమున వే
రజిముజి పడుగుంట యొగ్గమనఁగాఁ జెల్లున్
గరములు నెత్తెలు నూఁదులు
వరజలచరబంధనములు వారిరుహాక్షా. 34

క. కనదాఖ్య లొప్పనవుటా
తెను బెంపెసలాడఁ[1] దొంగలించెను దులకిం
చెనునాఁగను బోరామియు
నెనరనఁగాఁ బ్రియముపేరు నీరజనాభా. 35

క. ఈయెడ నర్మము పేరా
సయన వలపు రన బాతిసీయనఁగ నిషా
రాయనఁ జెలువము పొలుచును
సోయగమన నవకమనగ సుందరముహరీ. 36

ఇందులో బాతిసీ, ఇషారాశబ్దములు ప్రయోగ మహితములుగావు.

క. ఎలప్రాఁప లేఁత దవ్వయుఁ
గలికియు లేకోడెనాఁగఁ గను నూతనముల్
జిలిబిలి చదురులు కందువ
లలరుఁ జమత్కార్యవాక్కు లంబుజనేత్రా. 37

---

1. పింపిసలాడు

క. జత బొసటయుఁ బరోసన
లతనాఁగ సహాయమునకు రాజీఁలు బేరుల్
సుతి తిత్తియుపాంగంబును
రతిపతిశతశతసహస్రరమ్యశరీరా. 38

క. కలపయును దుక్కియును నాఁ
గలి యేఁరన హాలమనకును గాంచును బేరుల్
హలుగన మచ్చన మరుతన
వెలయును లాంఛనముపేరు వేంకటరమణా. 39

క. తేజి రవా[2]ల్కుత్తళమన
వాజికి నాఁ బేరు గడ్డవంకన నదియుం
జాజనగా శోభాఖ్య బి
డౌజసురానీకపాలుడవు జలజాక్షా. 40

క. నెల చంద్రు మాసమగుఁ దా
పలుఁ జీడీల్నాఁగ మెట్లు పడికట్లును నా
వెలయును సోపానాఖ్యలు
నిల నేకతమన్న గోప్య మింపారుహరీ. 41

1. గుఱుతులేక మఱక - కావలయును.
2. రవాలు — రవగాలు — అశ్వగతివిశేషము అవి శబ్దగత్యాకరము — అశ్వము — సాంబ. నిఘం. ప 71.

క. ప్రారించుటకగుఁ బేరు పె
లారిచె నీలిచెననా నలరుఁ జిత్రం బిం
పారబ్బుర మక్కజమన
వారికి నీళులనఁ బొలుచు వారిజనయనా. 42

క. బోదెలుఁ గుదురులు గనిమలుఁ
బాదులనాఁ బేరు లాలవాలమ్ములకున్
జాఁదుట రుద్దుట త్రోముట
నాఁదగు గర్షణము పేరు నలినదళాక్షా. 43

క. తొడిబొడ్డ నీరె జంపుల
కడియనఁగా దంతు కందుకంబున శాఖ్యల్
మెడజడ్డిగ మఱితనఁ బే
రడరు గళంబునకుఁ బేరు లంబుజనాభా. 44

క. కోరడి కట్టయు సుద్దియు
సారువయున సేతువునకుఁ జనుఁ బేళ్లవనిన్
సౌరు వహి మంజులంబును
సారసదళనయన చారుసారసఘటనా. 45

క. పారకడచుట వాకట్టుట
నరయఁగ వాగ్బంధనమ్మునకుఁ బేరొప్పున్
బరవస మనఁగా ధైర్యము
సరిపణి యనవెడదఁగోలును జలజదళాక్షా. 46

క. సాము గరిడీ ఖళూరిక
నామంబగు ఖురళియందు నసికినెనా ఖం
డా మొహరా తరవారన
నౌమహి చషకంబు కప్పెరనఁగ మహేశా. 47

క. ఫలక కేడెంబు కేవడ
మలరును ఖేటంబు పేరు లఘుకోటమియుం
గలుగుండునాఁగఁ గాతర
మలతాను కరఘ్లు పీచి కలరు రమేశా. 48

క. బొమి కెముక యెమ్ము కీకస
మమరును జొబ్బిలె వెలార్చెనా నిర్గమమున్
దుముదారన దళకర్త్రయు
విమలగుణవికాస దివ్యవినుతరమేశా. 49

క. అలరనఁగను సూనంబౌ
నలరనఁగాఁ బేరనొప్పు నానందంబున్
అలరనఁ గా లాలితమును
నలరుఁ బ్రకాశించెననుట కంబుజ నేత్రా. 50

క. సారె కులాలచక్రము
సారెయనఁగ నక్షమొప్పు సారెకునిలలో
సారె విపంచీతంతువు
సారె ముహుర్ముహురటంట సారసనేత్రా. 51

క. కందనఁగ డింభకంబును
గందును వీక్షింతుననుట కరమొప్పుఁ జుమీ
కందనఁగా మాలిన్యము
కందనఁగాఁ గందుననుట కమలదళాక్షా. 52

క. కట్టనఁ గంటన గొప్పును
గట్టనఁగా బంధనంబు గాంచును బేరున్
గట్టనఁగా సునితాంతము
కట్టనఁగను గందికట్టు కమలదళాక్షా. 53

క. కమ్మయు నాఁ గన్నికయగుఁ
గమ్మయనా సౌరభంబు గాంచును భువిలోఁ
గమ్మయునాఁ బత్రికయగుఁ
గమ్మయనాఁ దాళశాఖ కంబుదళాక్షా. 54

క. కన్నులన లోచనంబులు
గన్నులు భస్మాన్నతిపకంబులు భువిలోఁ
గన్నులు పర్వంబులు దగుఁ
గన్నులు జంద్రకములొప్పఁ గాయజజనకా.

క. కటిక యనఁగఁ గర్కశమును 55
గటికయనఁగ సాంద్రమునకు గాంచును బేరుల్
కటికయనఁగఁబుళింకుడు
కటికయనఁగ సౌవిదల్ల కమలదళాక్షా. 56

క. పురియనఁగా బర్హంబును
బురియన సూత్రంబు పేరు భూమీస్థలిలో
సరియనగా హారంబును
సరియనఁగ సమానమునకు సారసనేత్రా. 57

క. దళమనఁగా నిబిడంబును
దళమనఁగా సేనపేరు దనరుచునుండున్
గలమనఁగాఁ దూలికయగుఁ
గలమనఁ గాఁ దరణమునకుఁ గంజదళాక్షా. 58

క. పొడి యనఁగాను బరాగము
బొడియనఁగాఁ రత్నమునకు బొల్చును బేరుల్
కడలియనా వారాశియుఁ
గడలియనఁగఁ గ్రామమునకు గంజదళాక్షా, 59

క. కడిమి యన విక్రమంబును
గడిమియనఁ గదంబమునకుఁ గాంచును బేరుల్
వడనానపూప మొప్పును
వడనాగ నిదాఘమునకు వారిరుహాక్షా. 60

క. గోలయనఁగ ముగ్ధాంగన
గోలయనఁగ గలకలంబు కుంభినిలోనన్
రాలునన నిర్గతంబును
రాలనఁగా శిలలపేళ్లు రాజీవాక్షా. 61

క. వెన్నెల యనఁగాఁ జంద్రిక
వెన్నెలయన నతికిఁ బేరు వేడుకతోడన్
మన్ననఁనఁగ జీవించుట
మన్నెయనఁగ బ్రభువుపేరు మన్మథజనకా. 62

క. సింగిణులనఁ జాపంబులు
సింగిణులనఁ గోళకములు చెలువలరంగా
సంగళ్లనంగ షండులు
సంగళ్లనఁగాను విపణు లంబుజనేత్రా. 63

క. బటువనఁగా వర్తులమును
బటువనఁగా నుంగరంబు భావింపంగాఁ
గటువనఁగా దుర్భిక్షము
కటువనఁగా శవధురంబు కాయజజనకా. 64

క. లగ్గనియనఁగను శుభమగు
లగ్గు బలాత్కారగభుక్తి లాలితమొప్పన్
బుగ్గలనఁగ బుద్బుదములు
బుగ్గలనంగాఁ గపోలములగు రమేశా. 65

క. కేరళ మనఁగా దేశము
కేరళము[1]న నిందకొప్పు గీశనుతాంఘ్రీ
వారిజమనఁగాఁ గ్రవ్యము
కారిజమన[2] నీడజంబు గమలదళాక్షా. 66

క. దిడ్డనఁగా దేశంబును
దిడ్డటలంకారమునకుఁ దేజిలుఁ బేరుల్
ముద్దుగ యనంగఁ బ్రియమును
ముద్దుగనం బాణసంజ్ఞ మురదైత్యహరా. 67

క. ససియనఁగా సస్యంబును
ససియనఁగా సుష్మపేరుఁ జను భువిలోనం
బసియనఁగా గోధనమును
బసియన నాఖేటసంజ్ఞ పద్మదళాక్షా. 68

క. గంటనఁగా ఘంటికయగు
గంటన శరమాలమొప్పు ఘనతరలీలన్
దంటయనఁగ యుగ్మంబును
దంటయనఁగఁ బ్రౌఢుపేరు ధవళాబ్జాక్షా. 69

క. పాప యనఁగఁ బృథుకంబును
బాపయనఁగ భుజగమునకు భాసిలుపేరై
క్రేపనగా వత్సంబును
గ్రేపనఁగా శృంగమునకుఁ గీశనుతాంఘ్రీ. 70

1. కేగడము. 2. కోజము, కేర్జము.

క. ఒడ్డనఁగాఁ దీరంబును
నొడ్డనఁగ సమాహ్వయము[1]న కొప్పు రమేశా
గిడ్డి[2]యనఁ గ ఖర్వంబును
గిడ్డియనఁగ దేవగవియుఁ గీశనుతాంఘ్రీ 71

క. వెల్లియనఁ గ ధవళంబును
వెల్లియుఁ బ్రవహించుటొప్పు వేడ్కఁదలిర్పన్
వల్లెయనఁ గ వసనంబును
వల్లె సమీచీనమనెడు వాక్యంబు హరీ 72

క. వలపనఁగా మోహంబును
వలపనఁగా గంధమునకు వర్తిలు బేరుల్
వలతేఁ డన ధీవరుఁడు
వలతేఁడన మన్మథునకు వారిరుహాక్షా 73

క. రసదాడనఁ బుండ్రేక్షువు
రసదాడి యనంగ నొప్పు రంభావిధమున్
నిసువనఁ గా నంకురమును
నిసువ[3]నఁగా డింభకుండు నీరజనేత్రా 74

1. ద్యూతము 2. గిడ్డ యగును 3. శిశువు.

క. నెత్తంబనఁగా ద్యూతము
నెత్తమ్ము ప్రదేశమునకు నెగడుం బేరై
హత్తియన వారణంబును
హత్తియనఁగ సక్తమయ్యె సనుత రమేశా 75

క. కైవారమనఁగ వినుతియుఁ
గైవారము వర్తులంబు గాంచును బేరుల్
దైవాఱు నన నితాంతము
దైవాఱుననన్ సమగ్రతయగు రమేశా 76

క. పొలసనఁగా మత్స్యంబును
బొలసనఁగాఁ గ్రవ్యమునకుఁ బొల్చును బేరుల్
వల[2]యనఁగా మోహంబును
వలయనఁగా జాలమునకు వారిరుహాక్షా 77

క. వాఁతయనఁగ రక్షాభిధ
వాత[3]యనఁగ వక్త్రమునకు వర్తిలు బేరై
బాతులనఁగ బక్షులకున్
బాతు బుభుక్షా సమాఖ్య పద్మదళాక్షా 78

---

1. వాయి - వాతులు = వక్త్రార్థమున వాతశబ్దము మృగ్యము.
2 సాంబనిఘంటువు ప 22 అన్యదేశ్యమని యాంధ్రవివరణము.

క. కానన(గా విపినంబును
గానన వీక్షించుననుట కాంచును బేరుల్
కోనయన(గ విపినంబును(
గోనన గోబృందమునకు( గొఱలు రమేశా 79

క. ఏడ్తెఱయు సాంపరాయము
నేడ్తెఱయు నితాంతమునకు నిల( బేరొప్పున్
దోడ్తోనన సంప్రతియగు(
దోడ్తోన( బూర్వమునకు( దొడరు రమేశా 80

క. సారువ యన( గేదారము
సారువయన సేతువునకు( జను( బేరవనిన్
బూరుగ యన శాల్మలియును
బూరుగ[1] యన( గాహాళంబు భూసురవినుతా 81

---

1. సాంబనిఘంటువు ప 90 కాహాళి కొక చెట్టు కలదు బూరుగయన – అని యున్నది. కాని కాహాళమను యర్థమున బూరగ యనియే కలదు. లక్ష్మీనారాయణీయమున బూరుగ యన బూరయని యర్థమీయ(బడినది.

తే. గీ. కమ్మగవనాటుకయుఁ బాడఁ దప్పు ము
భూతి రుద్రాక్షమాల త్రిపుండ్రరేఖ
ధవళదంతవాటి స్ఫాటికత్వములు
నంగవికృతియు సజ్జాతి భృంగిఁ బొలిచె

తే.గీ. గజ్జవరిఁ ద్రొక్కి జూడఁ జాగదవిధంబు
గీతమున రాడఁజేసె సంకీర్తనంబు
పాడె మూడాదిగీతప్రబంధవితతి
భృంగి పంచాంగకంఠ్యైన తీరుగాను

నందికేశ్వరునికిః—

మహాస్రగ్ధర. శనిరాబ్రిష్టాచ్యుతాడుల్తు నతనితలఫాగ్రజిథిసంబంధిజూటా
వనిఖేలద్భాలచంద్ర స్వయముపచరుస్పృష్ఠ్యర్ణవ్రభాసం
జనితాస్వాద్భాలభాగస్థలసితభరితస్థానక శ్రీసమగ్రా
నవపద్మం బుణ్యపద్మ స్మరణనతనివాసాకు నా నందికేశున్.

(వీరమాహేశ్వరాచార సంగ్రహము)

సీ. తుహినధాత్రీధరోత్తుంగగాత్రస్ఫూర్తిఁ
బరిపూర్ణచంద్రికాప్రభ బ్రమయుచు
కలితబంధురతరస్కంధఘంటాధ్వని
నదిగి దిశావలు లదురుకొనియు
పవిచండనిష్ఠుర పటుపాదఖురహతిఁ
బరి వైరియై మహీభాగ మగల
వరభోగభోగీంద్రవాలవాతోద్ధతిఁ
జెదరి ధారాధరశ్రేణు లవియ
వర్ణికాయతశృంగశీవ్రహతములఁ
బెల్లుకొని పద్మజాండభు చిల్లులొందఁ
జండగతివచ్చు కైలాసశైలమనఁగ
నెసగు వడివాగెతో వృషభేంద్ర డమరె.

సీ. పాటించు నెవ్వాని బహుళంబు సత్వబలధరిత్రి
గాంభీర్యమగు మహామూర్తిగౌరవంబు
కావించు నెవ్వాని కాంతియై దిశలకు
వాడని మందిర వైభవంబు
గర్జించు నెవ్వాని గళము ఘనోల్లస
ఘోరమై భయము గుండెల లటల
మెచ్చించు నెవ్వాని మహిమ కేతనవైరి
నావశ్యలి గా పల్లువల్లవముల
నది రమణంబున నవ్విభవగ్రిబధి
నిర్భరారూఢినొప్పఁ బాల్గుమొప్పవింతదెఁ
బృథులపదపాతఃక్ష్మాతభీతవన్న
గేశ్వరంబైన శ్రీవృషకేశ్వరంబు.
సీ. గురుగోత్రతటములు గోరాడ నును మొక్క
వోయిన వలిగొమ్ముద్రోయి మెఱయు
ఘనమేఘతలములు గాల్ద్రొవ్వ క్రొమ్మెఱుఁగు
గుంపననూనిన గొరిసెలొప్ప
భూరిదిగ్భిత్తులతో రాచికొన సన్న
గలుకెక్కి కప్పారు కంఠ మొప్ప
వలఘు వాయుస్కంధములు దాఁకి కారలు
దొరుగ నాడెడు నిడుదోఁక యులర
తారశిఖరి గెలించిన మేనిశకల
మనఁగ ధవళాంగకల్పితంబైన పసిఁడి
పల్లమును రత్నకింకిణీ పరికరంబు
నమర వృషభేంద్రుఁ డాయితంబై తనర్చె

(ప్రెగడగారి హరివంశము)

విభూతికి :—

సీ. భసితంబు వేదోక్తపదనిరూఢంబగు
భసితంబు మునిజనప్రాణపదము
భసితంబు సర్వేశుభక్తి కారాధంబు
భసితంబు సకలశుభప్రదంబు
భసితంబు దుష్కృతఘపటలానిలంబగు
భసితంబు లౌకికపావనంబు
భసితంబు భవరోగభంజనౌషధమగు
భసితంబు ప్రత్యక్షభర్గమూర్తి
భసిత మనవరతాశేషభయవిహారంబు
భసిత మసమానసుజ్ఞానవైభవకరంబు
భసిత మాభరణము యోగివిసరమునకు
భసితమహిమ వర్ణింపంగ బ్రహ్మతరమె

సీ. కపిలవర్ణము గోవు కడునొప్పు నందినాఁ
జనియించెఁ దద్గర్భమున విభూతి
నల్లనిమొదవు వర్ణనకెక్కు భద్రనాఁ
దద్గర్భమున భసితంబుపుట్టె
నెఱ్ఱని ధేనువు నేపారు సురభినాఁ
గలిగె భస్మంబు తద్గర్భమునను
పొగచాయగల యావు పొలుచు సుశీలనాఁ
క్షారంబు వొడమె దద్గర్భసరణి
చిత్రవర్ణములను సురుచిరము దాల్చు
కల్జి మనోభిధాన మంగీకరించుఁ
బ్రభవమొందె దదీయగర్భమున రక్ష
పంచముఖముల నిట్లుద్భవించె భూతి

(కుంటముక్కల తిమ్మకవి - శైవాచారసంగ్రహము)

శా. ఆజ్ఞాసిద్ధికరంబు ముక్తిదము పత్రిందసలబ్ధాయి శై
వజ్ఞానాంకురశిష్టబీజము ప్రభావప్రాభసంవిత్కళా
జిజ్ఞాసావిభవప్రదాయకము సత్సూత్రాంతరంబు బూర్జిత
ప్రజ్ఞామూలము భక్తలోకము సతీపంచాక్షరీమంత్రమున్

(వీరమాహేశ్వరము)

సీ. కమలజాండంబులు కందుకంబులు సేసి
చెండాడ [illegible] దనోపువారు
విలయవహ్నిం బట్టి చేసపాకముగ వ్రచ్చి
యాతపముగ ధరింపనోపువారు
తివిరిసంహారభైరవునైనం బోటవోట
నొకమాత్ర వసివాల్పనోపువారు
కాలచక్రక్రియాఘటనంబు ద్రిప్పి
యొండొకలాగు గావింపనోపువారు
ప్రమథవీరులు వివిధరూపములతోడ
హాసవలను ఘనదాకసనాద్మలఘుగతులు
నెలయు గోటానకోటులు కొలువ... ... ...
రతడు హరుగొల్వసెత్తెంచునవసరమున

బ్రహ్మకు :—

చ. వలపెటువంటిదో మనసలివాడసపచ్చునె యద్దిరయ్య వ
య్యెలజవరాలుదాం జదువులోన జపంబులలోనం బాయు ద
గ్గలముగ నెల్లప్రొద్దును మొగంబున గట్టిన యట్టులుండు నీ
వలువకునంచుంగామకులు నవ్వువిధాతిశుభంబు లీవుతన్

(జైతరాజు మామత్రయము - విష్ణుకథానిధానము)

సీ. పైఁడిచాయలతోడి పణసవంపుటముల
మెలఁగుటేఁజాల తెరు గలుగుచు నలసి
మొకరితుమ్మెదలపై నింపతేలపు సధార
లోనఁగు బీరమున గూర్చుండునలని
సత్కవీంద్రుల మానసములలో విహరించు
గోముకాలి కింపులుఁగులుకునతని
దిక్కులు నాల్గింట లెక్కదప్పని యొప్పు
నాననంబుల మాటలాడునతనిఁ
గనిరి యింద్రానలాంతకదనుజవరుణ
పవనభవసఖేశానపూర్వకముగాఁగ
నమరులందరు మధుకైటభాసురేంద్ర
మదవిమర్దకనాభిపద్మజాని నజుని

(నిశ్శంకుని కొమ్మయ)

సీ. మహనీయతర యజమాన సూత్రంబులు
జపియించు ముఖచతుష్టయముదనర
పావననవనీతపరిసేవనంబున
మెఱుగెక్కియున్న శ్రీమేనువెలఁగ
బహుచిత్రవిప్రాదనూత్నపత్త్రశోభితమైన
హరిణాజినోత్తరీయంబు మెఱయ
శ్రీవత్సలాంఛనశ్రీమూర్తిచింతనా
సంభృతానంద బాష్పములు దొరుగ
శారదాదేవి సావిత్రి శ్రద్ధ తుష్టి
మఱియుఁ గుశసూత్రి కాంచి ధామములు వెట్టి
నమ్మఁగొలువంగ దర్భాసనమ్ము మీఁదఁ
జూడ నొప్పెఁ బితామహసోమయాజి

(కుడిచెర్ల తిప్పరాజు – కాంచీమహాత్మ్యము)

సీ. వేదాంతవేద్య మహావిద్య నిష్ఠయుం గూడి
హేమాద్రి మణిగణ ఖచితమై మొనసి కొలువఁ
క్రతుమరీచ్యంగిరఃకణ్వాదితాపసముల్
బలుమారు గనుసన్నఁ బనులు సేయ
సురసిద్ధకిన్నర గరుడవిద్యాధర
తుంబురాదు లనంత గరిమ నుతింప
నారదవిశ్వావసుప్రముఖామరగాయక
శతరుద్రము ఖ్యాతసూక్తముల మెఱయ
భారతిఁ గూడి యూపడంగ నరితుఁడగుచు
సత్యలోకేశ్వరుం డందు సంస్తుతింప
నిమ్మహాసృష్టి కెల్లను నిర్గమకర్త
చూడుమీ బ్రహ్మలోకంబు సుభగమూర్తి

(పిడపర్తి సోమన - కేదారఖండము)

సరస్వతికి :—

చం. అమృతమువంటితల్లి కమలాసనుపట్టపుదేవి వేదశా
స్త్రముల విహారభూమి కలవాణులకెల్లను బల్కుదోడు వి
శ్వమున సమస్తవిద్యల విశారద శారద నాదువక్త్రప
ద్మమున వసించి మత్కృతి జమత్కృతి పుట్టఁగఁ జేయుఁగావుతన్

ఉ. వెన్నెలరూపు గప్పురపుఁ జేలువు నజ్జపుబొమ్మ తెల్లఁ దా
బన్నినవొప్పు లెప్పుడునఁ బంకజగర్భముసందుఁ బొల్చి క్రీఁ
గన్నుల బ్రహ్మఁ జూచి చిలుకం బలికించుచునున్న వాణి యు
త్పన్నవశబ్దభావగసతత్త్వము మత్కృతి కిచ్చు నెప్పుడున్

(గంగరాజు చౌడన్న - నందచరిత్రము)

కలితోర్ధ్వ బాహువాదుజలుకుచిలుక
శృంగారరసమునఁ జిన్ని చక్కనిరాజు
పసిఁడికిన్నెరపైని వసుధేదోడు
వలువనశబ్దామృతపద్యములు కేలిస్పృహములు
ప్రభుపటుఠ్ఠంబు సత్కృత్యమునను
వేదాదివిద్యలు విపంచి ప్రస్థలపుటలు
చక్కని సొంపుగా మక్కువింత
యెపుడు నేదేవి యాదేవి యుండుకొనగ
చంద్రచందనమందారసారవర్ణ
శారదాదేవి మామకస్వాంతపీఠి
నిండువేడుక విహరించుచుండుగాత

(శ్రీనాథుని నైషధము)

ఉ. చీటికిమాటికిన్ మొగుచు చేతులు మాళిఘటించి మ్రొక్కెదన్
హాటకగర్భబోటికి మహాప్రతిభాంచితకల్పవాటికి
వాటికిఁ దార్కశాస్త్రపటువల్లభమంజులపుష్పమంజరీ
జూటికి వల్లకీస్ఫురితసద్గవరాటికి వాగ్వధూటికిన్

(భావన పెమ్మన - అనిరుద్ధ చరిత్రము)

విష్ణుస్తుతి.

సీ. ఎవ్వాని వాకిట నీరేడు జగములఁ
బన్నిన విభుఁగన్న పద్మములరు
నెవ్వాని యురమున నిందిర సవతియై
చిరలీలఁ గౌస్తుభ శ్రీ వెలుంగు
నెవ్వాని చేతుల హేతులారంగ గదా
కరవాల శంఖ చక్రములు మెఱయు
నెవ్వాని యంఘ్రి నున్నటి బావములు కాఁగ
గంగపుట్టిన పుణ్యకథలు వాఞ్ఛ

వ్యాప్తి వరించి ప్రపన్న [illegible] రాజీవా
పుండరీకనయనా భుజగశయనా
చిన్మయాత్మహరి హృషీకేశ గోవిందా
నిను భజింతు రఘుకులోత్తమ [illegible]

(భాస్కర రామాయణము - యుద్ధకాండము)

శా. శ్రీరామాస్పదమైన వక్షమునఁ దా శ్రీవత్సచిహ్నంబుదా
నారూఢంబుగఁ దాల్చి శ్రీకి నెలవై చిహ్నంబై [illegible] టనొం
పారం దిద్దినచేఁత [illegible] కృష్ణాస్యుని కృష్ణ మహామ
ప్రారంభంబు [illegible] సంబుగాఁ జేయుతన్.

ఉ. శ్రీకి నిరంతరంబుఁ [illegible] లీల ను
త్సేకముఁ బొందియున్న [illegible] నిత్యర
మ్యాకృతియైన కౌస్తుభము [illegible] చరించు నుత్తమ
శ్లోకుఁడు [illegible] లోకముఁ గాచు గావుతన్.

(ఎఱ్ఱాప్రగడ నరసింహ పురాణము)

ఉ. శ్రీస్తనకుంకుమద్రవవిలిప్త భుజాంతర [illegible] విస్ఫుర
త్కౌస్తుభ [illegible] రోరుహ
ప్రస్తుతమత్త భృంగ [illegible] భోగిభోగత
ల్పాస్తరణుండు లంచు సుకృతాత్ము [illegible] కిల్బిషముల్.

శా. శ్రీరామాకుచ [illegible] వక్షంబుతోఁ
బారావారతరంగసంగతలసత్ [illegible] నాగంబుపైఁ
గారుణ్యామృతపూర [illegible] శ్రీలబెంపొందుగం
భీరస్వాంతుఁ డనంతుఁ డాశ్రితజనాభీష్టప్రదుండెల్లడన్.

(అనంతుని ఛందము)

శా. శ్రీరామాకృపాలిప్తస [illegible] శ్రీఁ బొల్చి వక్షంబునన్
శ్రీ [illegible] బు వెలుంగఁ గౌస్తుభము [illegible] దీపమై [illegible]

ద్దేకీఖేలనలోలదిత్సుఁడగు శ్రీదేవుండు కృష్ణుండు
సద్భావంబొప్పఁ గృపావలోకనమునం జూచుం గాత త్రైలోక్యమున్.

(రెడ్డిపల్లె బుద్ధరాజు – కృష్ణమహిషీకల్యాణము)

శా. ఓనారాయణ యోముకుందహరీ యో భక్తచింతామణీ
యోనీలాంబుదవర్ణ యోగుణనిధీ యోలోకరక్షామణీ
యోనీరేరుహపత్రనేత్ర కృప నాయుల్లంబు పొందవే
యోనాథ నా భవబంధముల్ సెడుపవే యోదేవకీనందనా.

(నాచనసోమని హరివంశము)

శా. ఓలక్ష్మీపతి యోపురాణపురుషా యోపుణ్యసంకీర్తనా
యోలోకేశ్వర యోగజేంద్రవరదా యోద్వారకావల్లభా
యోలీలామనుజావతారపటనా యోకృష్ణ యోయచ్యుతా
యోలి న్నాదు మనస్సరోవరములో నోలాడవే యోహరీ.

మ. జయనారాయణ పుండరీకనయనా శార్ఙ్గీ జగన్నాయకా
జయపీతాంబర భక్తవత్సలవిరించిస్తోత్రపాత్రక్రియా
జయ జంభారివిరోధివిక్రమకళాశ్లాఘాఘనాఘోషక్రియా
జయగోవింద ముకుంద మందరధరా శౌరీమురారీహరీ.

చం. అసదృశసర్వశాస్త్ర నిచయంబుల సొప్పుఁబురాణపంక్తిలో
మిసిమిసమస్తవేదముల మీఁగడ మంత్రచయంబులోని యా
య్యసుర విశిష్టధర్మముల యుక్తతపంబులచేవహించునిం
పెసఁగఁగ నీదునామము మునీంద్రులు సెప్పుదు రద్ది నచ్యుతా.

ఉ. అంగజగాల మోవదకు వ్యాధులకెల్ల బొజంగు భీతికిం
గ్రొంగ దరిద్రవృత్తమునకు గోయ్య యఘంబుల వేరువిత్తు దు
స్సంగతి వెన్నసమ్మెట విషప్రకరంబుఁ గడత్తె జేప నీ
మంగళనామధేయము సమాశ్రితభక్తవిధేయ మచ్యుతా.

(జైతరాజు మమ్మయ – విష్ణుకథావిధానము)

సీ. నారాయణునకుఁ బ్రణామంబు గావింతు
మంగళాకరుఁ డగు నచ్యుతునకుఁ
గైటభారికి సాష్టాంగంబు పాటింతు
మ్రొక్కు సేయుదు నాదిమూలమునకు
వందనం బొనరింతు వాసుదేవునకును
ఉపాస మొనర్తు గదాధరునకుఁ
బ్రణుతి సాటింతుఁ బరిపూర్ణమూర్తికి
నంజలి ఘటియింతు నఖిలశక్తి
ననుచు నానందభరితులై యమరదైత్య
మునినరోరగ ఋష్యులు వినతులగుచుఁ
గొలువనొప్పు జగత్పతిఁ గొలుతునన్ను
నఖిలభూతాత్మ యాదినారాయణాత్మ.

సీ. అరఁగాఁబడిన నల్లనేరేడుపండు
మెఱుఁగున మెఱుఁగారు మేనివాఁడు
పెద పెద విరిసిన విరితమ్మిరేకులఁ
దెగడు కన్నులుగల మొగమువాఁడు
మొద్దైన యేనికతుండంబు మెచ్చని
యిరుదోయి చేతులం బరగువాఁడు
దొమ్మిదిరూపుల తుమ్మెదవాయుని
పువ్వుదామరగల బొడ్డువాఁడు
గలిమిముద్దియ యురమునఁ గలుగువాఁడు
కడగిమిన్నేటిసెలయైన యడుగువాఁడు
వన్నెగల పైడిచీరల వన్నెకాఁడు
నేడు నాచూడ్కి జట్టయి నిలిచెననుచు

సీ. కమలజాదసన్నుతుఁడు గోపబాలకుఁడై యాడ సి
మూర్తిత్రయముఁ గేళిఁ గిరిధరుఁడై మూఁడవలింపఁ
చతురాస్య జనకుండు జనని యాదవుఁడు సి
యమునికిం ... నికరము నవచలింప
హరుశిరోమాల్యము ... ధనుర్భంగము సి
యెయింపఁ ... నంగళింప
శివుని రథంబును జెనకెడు దళములు సి
యజ్ఞదము సజ్జనుల ననుసరింప
ననుసరింపఁగ సృష్టి సకలజగము
జగము లోఁగొంబోవ నిల్చిన జలధీశ
యీశ వాణీశ సర్వేశ హృదయవాస
వాసుదేవ జగత్త్రయావాసదేవ.

సీ. సూర్యబింబోలు గౌస్తుభమున్పైఁ బ్రకాశించు
మెఱయుచు బరిపేద మతిశయిల్ల
మేఘంబు సరియైన మేనిపైఁ బీతాంబ
రప్రభయును దటిత్ప్రభలు మించ
నిండుఁ జందురు నవ్వు నెమ్మోగంబున సుప్ర
సన్నతయును సుధాసారమమర
జలజంబుఁ దెగడెడు చరణంబులను దివ్య
దీర్ఘికయును బుట్టదేన దారుగ
హస్తముల శంఖచక్ర గదాంబుజంబు
లమర ధర్మార్థ కామమోక్షముల మాడ్కి
నఖిలలోకేశుఁ డాద్యుఁ డవ్యయుఁ డమేయుఁ
డమ్మహాత్ముండు మెఱయ నారాయణుండు.

సీ. ప్రాణంబుతోఁగూడ రక్కసి చన్నులఁ
బాలుద్రాగిన ప్రౌఢబాలుఁ డితఁడె
వేల్పుకుడిఁ జాణాటమవిరచి లోకములు మె
చ్చించిన యాజగజ్జెట్టి యితఁడె
దుర్వృత్తుఁడగు కంసు దునుమి యాతని తండ్రిఁ
బట్టంబుగట్టిన ప్రభువితండె
సత్యభామకు పారిజాతంబు ప్రేఁగల
కోర్కెదీర్చిన రసికుండితండె
వెన్నలును గోపికాచిత్తవిత్తములును
సరసి మ్రుచ్చిలసేర్చు నా హరి యితండె
శ్రుతిశిరోభాగములఁ దన శుభగచరణ
సరసిజామోదమును నూను జతురుఁ డితఁడె.

(సోమరాజు యుద్యోగము)

సీ. తొమ్మండ్రు కొడుకులఁ దొలివేలుపుల చేతఁ
బొడమించెనేదేవు బొడ్డుదమ్మి
మూడుత్రోవలఁబాఱు మున్నీటి కర్తనాఁ
బరగు నేదేవుని పాదతటిని
వండ్రెండు రూపుల పగలింటిరాజు దా
వలతి యేదేవుని వలనుఁ గన్ను
వేయిపూనికపుఁదివ్వెలతోడఁ బడగల
మ్రొల్చు నేదేవుని పులక పాన్పు
మనుజులకెల్ల నేదేవుని మూర్తివెలుఁగు
హృదయగేహంబులో దీప మెత్తిపట్లు
హరి మురారి సద్దేవు మహానుభావు
మనసులోఁగంటి భవములం మానినంటి.

సీ. పుండరీకములతోఁ బురుడించు గన్నులఁ
గారుణ్యమును దేన గడలుకొనఁగ
మందారశాఖతోఁ మలయుచుఁజాలెడు గేలఁ
బాంచ జన్యంబును వందుమెఱయ
నుదయాద్రితటముతో నుద్దించు నురమునఁ
గౌస్తుభంబును దివాకరుఁడుఁ దోవఁ
నాకలోకంబుతో నవ్వు పాదంబున
నాకాశనది యును నమృతమొఱప్ప
నమృత ధారాధరము మాటలాడినట్లు
భాగ్యదేవత రూపు చేఁబట్టినట్లు
లలితగతినున్న సద్గుణాలంకరిష్ణు
విష్ణుఁబొడగంటి భవములు వీడుకొంటి.
సీ. పన్నగంబుల రాజుఁబగవాఁడుగూడి నీ
కయనంబుఁ బయనంబు సంతరింప
దుగ్ధవారాసికూతురు నాలుఁగూడి నీ
శరణంబుఁ జరణంబు నవధరింపఁ
జందురు చెలికాఁడు నైదోడుగూడి నీ
యుల్లంబు నొల్లంబు నుపచరింపఁ
దామరబగవాఁడు దయితుండుఁగూడి నీ
బడినూవు గుడినూవ్వుఁ బరికరింపఁ
గంధమాదనమనోద్యానగతులుమాన
నేకతంబున్న మునులను నేకతంబు
లేక పొదగానవచ్చునీలీలఁగాన
నన్నుఁడేనాటి ధన్యుండ నంబుజాక్ష.

(బోము

సీ. సీలాద్రి దనరు మాణిక్యపు శిఖరంబు
క్రియ నూత్నరత్నకిరీటమొసఁగ
గగనంబు నడిమిచక్కటినొప్పు నరుణాంశు
కరణిఁ గౌస్తుభము వక్షమున వెలుఁగ
జలరాశి బొదివిన సాంధ్యపయోదంబు
క్రమమున పీతాంబరము వలిర్ప
మేచకాభ్రంబున మెరయు సురేంద్ర చా
పము లీల వనమాల ప్రస్ఫురిల్ల
నల్లనుసుజాయ మేనొప్పఁ దెల్లదమ్మి
విరుల సిరిగన్న కనుదోయి యురుదుగాఁగ
నమరు జగదీశ సకలహితార్థజన్మ
జన్మవిరహిత వసుదేవజాతఁగాంచి

(వెంగడగారి నరసింహపురాణము)

దశావతారములకు - భీమన చెప్పినది.

సీ. శ్రుతి సుధామ్మోభక్త సురజననీ వధూ
మల్ల శంకర ధర్మమహితబుద్ధి
కనకాక్షకిటి నరమృగకుబ్జ రామరా
మానంత బౌద్ధ కల్క్యాహ్వయముల
నముచిమంతరకుదానవబలార్జునపంక్తి
ముఖముష్టికస్థి విముక్తఖలుల
పుచ్ఛాగ్రపృష్టవిస్ఫురదంష్ట్రనఖగుణ
పరశుబాణకరాంగఖుర పుటముల
జెరివి తార్చి మెత్తి చేరి బంధించి ని
ర్జించి యేసి మార్చి చెరిచి మొట్ట
గడఁగనున్న శౌరి కరుణాకరుఁడు శుభా
కరుఁడు మాకు భీష్టపరుఁడుగాత.

ఆంధ్రకవి రామయ్య - విష్ణుకంచిమాహాత్మ్యము

సీ. శ్రుతులును నిర్జరస్థితులును మఱుగడింప
నిగుడింపఁజాలు నీనేర్పుకలిమి
ధరణియు రిపుగర్వసరణియు ధరియింప
హరియింపఁ జాలునీయులవుకలిమి
ధాత్రి నర్మిలిగన్న మాతను బాలింపఁ
లాలింపఁజాలు నీలావుకలిమి
గేహాని రవిసుతావాహిని సాధింప
భేదింపఁ జాలునీపేర్మికలిమి
జనులఁబాతకజనులనుజనుపనురుప
నలరు నీనేర్పుకలిమిదివ్యములలు నీకు
మత్స్యకూర్మ మహీధర మనుజసింహ
ఖర్వ రామత్రయీబుద్ధ కలికిగతులు.

శ్రీలక్ష్మికి - ఎఱ్ఱాప్రగడ నరసింహపురాణము.

ఉ. చందనచారుపత్రికము సంస్తుతకౌస్తుభకర్ణికంబున
స్పందితలాంఛనభ్రమరసంజమనోజ్ఞము నై తనర్పు నో
విందు మహాస్థలాంబ యరవిందముగా సొగయించియున్న యా
యిందిర మాచుగాత కృపనింపఉజాపుల భక్తసంతతిన్.

పోతరాజు భాగవతము - దశమస్కంధము.

మ. హరికిం బట్టపుదేవి పుణ్యములప్రోవర్థంబు పెన్నిక్క చం
దురు తోఁబుట్టువు భారతీగిరిసుతల్ తోనాడు ప్రాఁబోడి తా
మరలందుండెడు ముద్దరాలు జగముల్మన్నించు నిల్లాలు భా
సురతన్ లేములఁబాపు తల్లిసిరియిచ్చు న్నిత్యకల్యాణముల్.

సుదర్శనము — వీరమాహేశ్వరము.

సీ. ద్వైతేయకాంతల తళుకుఁ గెమ్మోవుల
పిటకాస్త్రిలకు విడుకోలు
వేల్పుటిల్లాండ్ర గ్రొవ్విందకు జన్నులమీఁది
యాభువు పయ్యెదలకు నిలువనీడ

విశ్వజగత్త్రయీవిజయలక్ష్మీ గాఢ
బిరుదోత్సవములకుఁ బెండ్లివిందు
పరిపంథివాహినీ పరిచిత పరాభవ
ప్రాప్తి సంకథనము బాయుదోవ
చేసి యట్టిది విలసిల్లుఁ జక్రమహిమ
నది ప్రయోగింపనత్తె నయ్యచ్యుతుండు
విలయసమయసముద్భూతవిపులదహన
దారుణ స్ఫూర్జనంబు సుదర్శనంబు.

పోతరాజు భైరవుని శ్రీరంగమాహాత్మ్యము.—

సీ. ప్రళయ మార్తాండ మండల చండతర సము
ద్భూతభూరిప్రభాపుంజమగుచు
ఘన సహస్రార నిర్గత మహోగ్రానల
జ్వాలావలీఢ దిగ్జాలమగుచు
సహజ తేజోవిశేష క్షణాంతరుద్భూత
సర్వ దివ్యాస్త్ర విస్తారమగుచు
గళిత నిర్ఘాత సంఘాత భీషణఘోష
నిర్భిన్న రాక్షసీ గర్భమగుచు
సకలశుకముఖ్యముని యోగిజనసమగ్ర
మహిత నిగమార్థ సంస్తూయమానమగుచు
వచ్చు మానసవేగమై వనజనాభ
దాసభయకర్శనంబు సుదర్శనంబు

భావన పెమ్మసంగారి అనిరుద్ధ చరిత్రము.

సీ. రక్షోవధూవృత్త వక్షోజ పరిలిప్త
కుంకుమక్షోదంబు గ్రొవ్వడంచి
శక్రారి మదవతి వక్త్రాలకా భోగ
ఘనతమః పరిభాగ గరిమ నడంచి

శ్రీవత్సక యాదవనిగ్రహవే . . . . . క్రమాస
కల్హార దీపుల గర్వమాణచి
దైవతాహితవీరతరుణీసముల్లాస
దరహాస చంద్రికా దర్పమణచి
చటుల సంవర్త పరివర్త చండకిరణ
శతశతాఖిల పరిదీప్తహార ఘోర
దర్శనం బగుపట్టి సుదర్శనంబు
గలుగ నీ కసాధ్యంబులు గలవె కృష్ణ.

సోముని హరివంశము:—

సీ. దైతేయ మదవతీ ధమ్మిల్లములలోడ
విరుల నెత్తావికి వీడుకోలు
దనుజశుద్ధాంత కాంతాకటాక్షములతోఁ
గలికికాటుకలకుఁ గానివావి
దానవమానినీ స్తనకుంభములతోన
జనవుజవ్వాదులకుఁ బాయు తెరువు
దైత్యావరోధవధూ మధురములతో
సొబగునిడెతులకుఁ జాగ్గుమొదుగు
చేసె సురసుందరీ కరాశీరజాల
వృంతచలితాంతకుంతలనిలసదంద్రి
కలవధూటీలలాటికాలంకృతంబుఁ
బడిలకుఁబుడఁ జక్రంబ సీధరము గాదె.

మ. సతతంబు న్నాతియింతు జంతువులయు సంహార క్రియారతునా
తత శౌర్యతపితాదివతమగుటన్ సంగ్రామ భీమభ్రమా
గతగేహాతిరదీప్తిశాతటలురత్కంఠ చ్ఛిదాచ్ఛాతప
తతజహ్వాళిత కేళితామగపరతశ్చక్రమ్ము చక్రమున్,

సోమని హరివంశము – పాంచజన్యము.

సీ. పడగలు పన్నగరాజు పడగలమీఁద స
ర్వంసహాకాంతి పేరుర (రణ) ము నూప
నొఱ్ఱాకులూగిన యూతయాస్తగిరులచే
నాకాశలక్ష్మి కోలాటమాడఁ
దరలెత్తి సప్తసాగరములుఁ బొరలంగ
వరుణుండు గొండిలి పరిభవింప
మొకములఁబాయు వేరొక చందముగనిల్చి
కమలసంభవుఁడు పెక్కుణ మొనర్ప
మంగలములోని పేలాలమాడ్కిఁ జుక్క
లెక్కడక్కడఁ బడ దిక్కు లెనిమిదియును
బగులఁ బాతాళములును గుబ్బతిలఁ జెలఁగ
శౌరి పూరించ నప్పాంచజన్యరవము.

భావన పెమ్మసంగారి అనిరుద్ధ చరిత్రము.

ఉ. ధన్యవిభూతిశోభితుఁడు దాపరసేతుఁడుఁ దొత్తె నూర్జిత
ధ్వన్యతులోగ్రతాదళితదానవసైన్యము ధూతభూతచై
తన్యము దోషితీండ్రముఖదైవతసంస్తుతిమాన్యము న్నదీ
జాన్యుదరాంతరస్థితసమున్నతజన్యము పాంచజన్యమున్.

గరుత్మంతునికి – అనుశాసనికము – సోమయాజి.

చం. ఘనతరకంధరుండు దృఢకాయుఁడు దీర్ఘనఖుండు రక్తలో
చనుఁడు మహోత్తమాంగకుఁడు సానుసంగత పక్షసారమం
డనుఁడు పరిస్ఫురద్ద్యుతివిడంబితబాలదివాకరుండు లో
కనయనపర్వనిర్వహణకారి సుపర్ణుఁడువొప్పె భూవరా.

భావన పెమ్మసానిగారి ఉసిరజ్జ చరిత్రము.

సీ. ఘనపక్షవిక్షేపజనితవాతాహతిఁ
 బర్వతశ్రేణుల పాదుగదల
విపులాస్యకర్ణికావిర్భూతదీప్తుల
 మలయాద్రి జూవ్వల వెలుఁగఁజార
శతకోటిశరచండజవభవారవముల
 శరధులు ఘూర్ణిల్లి పొరలుగదవ
వితతాద్భుతాపాది విభ్రమాదిత కాంతి
 దెసల హేమద్యుతి దీటుకొనఁగ
సిద్ధచారణగణసుత శ్రీ(దన)ర్చి
మింటఁబరగు రెక్కలతోడి మెరువనఁగ
పశ్చాదపరాశ శిఖలంబుఁ బిచ్ఛలింపఁ
పక్షిదేవుండు పుండరీకాక్షుకడకు.

పెగ్గడ వారివంశము.

సీ. సర్వ(ప్రధీనుఁడై) చను పతంగుఁడు గ
 ఁడో కాక యారయ నస్మాంబుజగమన
నెఱకలు వడసి యెయ్యెడఁ బ్రవర్తిల్లెడు
 మెరఁగాంచెనో కాక మేరుశిఖరి
అంబరశ్యామిక యంబుధి పొగరుగా
 భ్రమసి యెక్కెనో కాక బాడబాగ్ని
హైమమై పరగు బ్రహ్మాండంబు పక్వమై
 తగఁబుట్టెనో కాక ఖగ మొకండు
వైనతేయుండు నీతృశవ్యాప్తిదీప్తుఁ
డౌతఁడో కాక యితఁడని యఖిలజనులు
బహువిధానుమానారంభపరతఁజూడ
పరుగుదెంచెఁ బక్షిప్రభుఁ డభ్రవీథి. (అ5-141వ)

సోముని హరివంశము.

మ. ...దమ...దిగ్దంత...సంరశిఖరాహం...పశ్చిత ని
ర్ఘ...రా...ర్జ...బజ్జరిత...ఘ్ఛా...మై...రో...మృవి
స్ఫు...ఁ...త్కుంతము వచ్చెన్ ...శేషుండు భా
స్వ...బి...గ్ర ద...ట్టుచుఁ దమున్నవన్.
(స్వ...బి...ప్రతిబి...బం...సము మిక్కిలి...ఱు...ంబున్.)

(ముద్రితప్రతి)

నన్నయభట్టు - ఆదివర్వము.

ఉ. అలఘు...తర...పక్షపుటఘోర...చల
వారితమహోర్ణవుండు బలవన్నిజదేహసముజ్జ్వలప్రభా
ధూతపతంగతేజుఁ డుదితుండయి పొర్చుచుఁ దల్లికిన్ మనః
ప్రీతి యొనర్చుచు న్నెగసె భీమజవంబున నభ్రవీథికిన్
నిశ్శంకుని కొమ్మన.

సీ. తెలుగురాయఁడు తమ్మికొలఁకుల చెలికాని
బండిబోయినితోడి పాలివాఁడు
పన్నగస్త్రీలకు బాలింత్ల పసపాప
మగుడింప నోపిన మగల మగఁడు
దంభోళి కొకయాకు కానుక సేసి
యమృతంబుఁ దెచ్చిన యవఘళుండు
వినతముద్దులపట్టి వనధిచెంగటఁబోవు
వగకు నాఁకలిగొన్న భవ్యబలుఁడు
పక్షములు దాల్చివచ్చిన పసిఁడికొండ
యట్టి వి సిల్లు మేటి వాహనము గాఁగ
నడచె నాతని దైవసైన్యములు దాను
నసురకులమర్దనుండు జనార్దనుండు.

ఆంధ్రకవిపరాశరుఁ డెఱ్ఱ - కాంచీమహాత్మ్యము.

సీ. గజ కచ్ఛపంబులె... రుని ...
కుక్షిలోనికిని రాజభిక్షు
సకల లోకములు నే జవసత్త్వసంపన్న
ఖురళికాయాత్రకు గోష్పదంబు
బలభేది వజ్రమే యాలఘు రేక లలోనఁ
జక్కెఁ బెంపె ... ... చితవుల్ల
కద్రూతనూజవర్గంబులే మహాసీయు
నాగ్రకాగ్నులకుఁ జొక్కాకు పటువ
యారెఁడు హారిఁగొల్వ నచ్చోటి కరుగుదెంచె
శంఖచూడాసుదక్షిణాక్ష మపరోక్ష
వాహనోదాగశాఖిలసామాన్యైక
జనితదాక్షిణ్యుఁడైనట్టి వినతపట్టి.

భైరవుని శ్రీరంగ మహాత్మ్యము.

ఉ. ఆయతచండతుండనిహతాహినికాయుని తప్తహాటక
చ్ఛాయుని సర్వవేదమయసన్నుతకాయుని దేవదానవా
జేయుని సప్తమయుని నశేషవిహంగకులాధిపత్యధౌ
రేయునిఁ బ్రస్తుతింతు సుచరిత్రవిధేయుని వైనతేయునిన్.

భాగవతము - దశమస్కంధము.

క. అక్షీణకనకసన్నిభ
పక్షయుగోద్భూతఘోరపవమానమహా
విక్షేపకంపితానే
కక్షోణిధరేంద్రుఁడగుచు గరుడుఁడు వచ్చెన్.

భాస్కరుని రామాయణము – యుద్ధకాండము.

సీ. కుప్పించు సురవడి కుంభిని వడిగ్రుంగి
సర్వాధిపతితలల్ చదియనడుమ
నెగయు నూఁకున మీఁదికెత్తిపాఱిన తరు
శ్రేణులు చుక్కలం జెదరనడువ
నెఱఁలు పాఱించునేవునం గడలెత్తి
యేచు వారాసులు నెడములొత్తఁ
బఱచు బల్విడి నభ్రపంక్తులు సుడిఁగొంచు
వలయంపుఁగొండ యావలికిఁదూలఁ
బర్వతములు పడఁక బ్రహ్మాండకోటర
మగ్రువ గగనవీథి నరుగుదెంచె
రఘుకులేంద్రబంధవిఘటితత్వరితకాంత
రంగుఁడగుచు నవ్విహంగవిభుఁడు.

భైరవుని శ్రీరంగమాహాత్మ్యము – విష్వక్సేనునికి.

కం. శ్రీరమణీచరణసేవా
చారనిరూఢావధాను సత్కారిజయు
శ్రీ రాజమాను దానవ
వీర ఖగశ్యేనుఁదలతుఁ విష్వక్సేనున్.

రామకవి రామయ్య – కాంచీమాహాత్మ్యము.

శా. ఇష్వాసక్రకచాదిసాధనవరాహీనప్రభాంగీకృతా
భివ్యంగద్యుమణిద్యుతిప్రకరుఁడై పీతాంబరాలంకృతున్
విష్వక్సేనుని గౌస్తుభాభరణు సుర్విన్ శ్రీయుతుఁ గొల్చియా
విష్వక్సేనుఁడు వంచరించు గణరాడ్విఖ్యాతుఁడౌ చక్కటిన్.

నన్నయ భట్టు ఆదిపర్వము - కేశునికి.

చం. ఉమాధవపాదపాబ్ధికాంబు పత్కృత స్ఫూర్జ సరస్వరవ్యాతి
సహితము నిరాదహితల మహాప్రసహస్రఫణాళిదాల్చి యు
న్నహిపతి రసజ్ఞత్రికిన్ జలధిశాయికిఁ గాంచన శయ్యాత్మయైన యు
య్యహిపతి యుష్మత్కాంతకుఁ దనరఁ దుదుఁ మానుగంబున న్నుఁ
దయ్యెడున్.

భైరవుని శ్రీరంగమాహాత్మ్యము.

మ. శయనంబై యుపధానమై నిలయమై సచ్ఛత్రమై పాదుకా
ద్వయమై సింహపీఠమై మృదులవస్త్రంబై సమస్తోపచా
క్రియలం జక్రికి నిత్యసన్నిహితమూర్తిం బొల్చు శేషాహి న
న్నయమేధానిధిఁ గావ్యలక్షణకళాచార్యుం బ్రశంసించెదన్.

హనుమంతునికి - భైరవుని శ్రీరంగమాహాత్మ్యము.

చం. పరిచరుఁ గాఁగ నేలె నిరపాయచరిత్రుని శత్రుకానన
స్ఫురదురుపత్రిహోత్రుని సముజ్జ్వలమేరుసమానగాత్రునిన్
బరమపవిత్రుని న్మునిసుపర్వతతిస్తుతిపాత్రునిన్ మనో
హరఫలశేషపీకబలికాంబుజమిత్రుని వాయుపుత్రునిన్.

చినమల్లు శ్రీగిరన్న - శ్రీరంగమాహాత్మ్యము.

శా. సంతోషంబునఁ బొంది యేలె విమలస్వాంతు న్మహాదానవ
ధ్వాంతవ్యూహవిదారణోజ్జ్వలవివస్వంతున్ యశఃపూరితా
శాంతున్ సాహసవంతు నిర్భరజయాయత్తైక విశ్రాంతు ధీ
మంతున్ భర్మనగేంద్రకాంతుని హనూమంతున్ జవాత్యంతునిన్.

రాయసం గణపయ - సౌగంధికాపహరణము.

శా. అంతంతం గబళింపఁగాఁ గడఁగి బాలార్కున్ ఫలభ్రాంతి వే
శంతోల్లంఘనకేలి దాఁటెను సరస్వంతు న్మహాదానవా
క్రాంతారామమహీరుహంబుల మదక్రీడఁ ద్రుంచెన్ హనూ
మంతుండున్ గపి యున్నవిం గవులె సామాన్యాటవిచారముల్.

భాగవతులకు — ఎణికి సింగరాజు పద్మపురాణము.

సీ. హరిసేవనామృతాహ్లాదుఁ బ్రహ్లాదును
సన్నుతచారిత్రు శక్తిపుత్రు
సంగీతవిద్యావిశారదు నారదుఁ
బుణ్యతమశ్లోకుఁ బుండరీకు
భారతసంహితాభ్యాసు వేదవ్యాసు
నతులపావనవేషు నంబరీషు
నవిరళజ్ఞానవిద్యాసముత్సుకు శుకుఁ
క్లిష్టాఘకర్దమగ్రీష్ము భీష్ము
వరు విభీషణు సనకు సనందుఁ గపిలు
వాయునందను శేషాహి వైనతేయు
లాదియగు భాగవతులను సాధువారిఁ
బరమభక్తిఁ దలంపుదుఁ బ్రతిదినంబు.

భైరవుని శ్రీరంగమాహాత్మ్యము.

మ. వినుతింతున్ హరిభక్తిపెంపున జగద్విఖ్యాతులై పుణ్యకీ
ర్తనులైనట్టి పరాశరుం గపిలు వేదవ్యాసుఁ బ్రహ్లాదు న
ర్జును రుక్మాంగదు నంబరీషుని వసిష్ఠుం బుండరీకుం బురు
త్రనయున్ భీష్ము విభీషణున్ సురమునిన్ దాల్భ్యున్ శుకున్
శౌనకున్

నారదునికి:-

సీ. ఉదయార్కమండఁబోర నొలచికొనష్టిట్టి మ
వ్వామాన చెంగావి గోపవము మెఱయ
ఘనమ్ముల జరిగొన్న విద్యుల్లతలమాడ్కి
యజ్ఞోపవీతంబు లరుతఁబొలయ

ననుకైవకుసుమఁ బెట్టిన పల్లవంబుల
చాయు పస్నవు గుజ్జుజడలుగ్రాల
గందుపోఁ జపలేటిఁ గడిగిన శశిరీతి
యొడగలి ముత్యంపు గొడుగుబవర
జగతిఁ దనుకాంతి యాపపుచంద్రికావి
భాతిఁ బ్రసరింప దివినుండి పార్థివేంద్ర
కొలువునకు వచ్చె నభయెల్ల నెలమిఁజూడ
నారదుఁడు సర్వలోకవిహారశీలి

బమ్మెరపోతరాజు భాగవతము - ప్రథమస్కంధము.

సీ. తనచేతివల్లకితంత్రీచయంబుల
సతతనారాయణశబ్దమొప్ప
నానాకవంగీతహారిగీతవరసుధా
ధారల యోగీంద్రతతులుచొక్క
కపిలజటాభారకాంతిపుంజంబుల
దిశలు ప్రభారత ధీ (తదీధితి) వహింప
తనులగ్నతులసికాదామగంధంబులు
గగనాంతరాళంబు గప్పికొనగ
వచ్చెమింటనుండి వానవనందను
గదకు మాటలాడ ... తోడ
భవ్యవిమలకీర్తిపారగుఁ డారాధ
నయవిశారదుండు నారదుండు.

పిల్లలమర్రి పీరయ్య - శాకుంతలము.

సీ. కర్పూరనవపరాగవిపాండుతనుకాంతి
యాకదారచారుచంద్రికలుగాయ
వికటారకూటపల్లకదారముల
బద్ధముగుటంబు రేమొండ చిగురులీన

హారిణాజినోత్తరీయచ్ఛాయయు బ్రహ్మకే
జఃకృశానుని పొగచాయయునెఱయ
కాటికఃపావిత్రశ్రీహాకబ్జలాంఛంబు
నొసలిపైఁ జీకటి మూఁగువార
నచతురాననపద్మజాగ దవలిశాత
శంకరుం డచతుర్భుజచక్రపాణి
యఖిలలోకైకసంపూజ్యుఁ డగుచుడెంచె
నారదుఁడు శాంతిజితశరన్నీరదుండు.

నిశ్శంకుని కొమ్మయ - వీరమాహేశ్వరము.

సీ. కడిదియూర్ధ్వంబుల గదిసి యూఁకలిదీర
మించు జూవుల నారగించువాఁడు
గడియసేపైన నొక్కెడ నూరకుండక
త్రిభువనంబుల సంచరించువాఁడు
నూరుతంత్రులవీణ నూతనంబగు క్రియా
హేవాక మొప్ప వాయించువాఁడు
గోర్లుదాటించి నిర్నిమిత్తంబుగ
వీకున బోరుగావించువాఁడు
మునివరేణ్యుండు పద్మగర్భునికి నింపు
గొనలుసాగంగఁబుట్టిన కొడుకుగుజ్జ
చనిమె శర్వాణిఁగొలువంగఁ దనువిలాస
శారదాంబుదవర్ణుండు నారదుండు.

చంతలూరి చిక్కన్న - నాచికేతూపాఖ్యానము.

సీ. ప్రాలేయకిరణబింబస్ఫూర్తి దలపించు
విశదంపు దనుకాంతి దిశలువ్రాఁక
జగినిండ దొలఁకెడు జటుజటాకులసొంపు
పాటించు ఘనజటాభరము మెఱయ

కాంచనమాంగజీవికాసంబు గెడగూడి
చెలువునూపుచు మృగాజినమువనర
కమనీయకోమలకరపయోరుహమునఁ
బ్రకటితమగు విపంచిక దలిర్ప
హారికథాలాపశోభితమైన యట్టి
యాననంబు బ్రసన్నత నలరుచుండ
గగనమునుండి సమవర్తి కడకువచ్చు
నమరసంయమివరుఁడు విద్యాగురుండు.

కవిస్తుతి.

కవులకు - వాల్మీకిస్తుతి - శాకల్యమాని గంగాధరుని
బాల భారతము.

శా. శ్రీరామాయణకావ్యకల్పక వరించి స్వాదఘంటాప థో
ద్ధారప్రౌఢమనీషిసర్గమునిమార్తాండుం దపఃకీర్తి ల
క్ష్మీకరణ్యున్ భువనైకవంద్యుఁడగు వాల్మీకిం గవిగ్రామణిన్
ధారాళస్థిరభక్తియుక్తిఁ దలఁతుం దత్త్వజ్ఞచూడామణిన్.

రెడ్డివల్లి ముద్దరాజు అష్టమహిషీకల్యాణము.

ఉ. రామకథాసుధారసము బ్రహ్మపయోంబుధి మగ్గియుండగా
నేమునివాక్యమందరమహీధరసన్మథనంబుచే సము
ద్ధారిత సంగ్రహించి విబుధప్రకరంబున కిచ్చెనర్థమై
నామహితుం బ్రచేతసుని యాత్మజుఁగొల్చెద నాదిసత్కవిన్.

శ్రీనాథుని భీమఖండము.

శా. శ్లోకంబుల్ శతకోటికాండములుగా సూత్రించి రామాయణం
బేకైకాక్షర మెల్లపాపముల మాయింపంగ నిర్మించి సు
శ్లోకుండైన పురాణసంయమివరుం జూతు న్మనోవీథి వా
ల్మీకిన్ బ్రహ్మపదావతీర్ణకవితాలీలావతీవల్లభున్.

తిక్కన్న - పాల్కురికి - గంగాధరుని బాలభారతము.

శా. [illegible] [illegible] [illegible] [illegible]
[illegible] [illegible] [illegible] [illegible]
[illegible] [illegible] [illegible] మహాపాతక
[illegible] [illegible] [illegible] [illegible] దనన్.
[illegible]

ఉ. తలతును భారతీ [illegible] విద్యావిశిష్ట [illegible] గా
[illegible] [illegible] దివ్య [illegible]
[illegible] [illegible] సపరాంభ [illegible]
[illegible] పారాశర్య [illegible].
[illegible] [illegible] - ఆంధ్రగిరి రామయ్య [illegible].

శా. [illegible] [illegible] [illegible]
[illegible] [illegible] [illegible]
[illegible] [illegible] [illegible] [illegible]
లక్షింపుచు గాళిదాసు [illegible] [illegible] దనన్.
సంస్కృతకవులకు - [illegible] విష్ణుకథా [illegible].

ఉ. భారవిఁ గాళిదాసు శివభద్రుని మాఘుని బాణ భామహుం
జోరు మయూరునిం దలఁచుచు న్మతియుం గవృత్తై విశుద్ధశ
బ్దార్థలు వారినెల్ల నవపద్యల సామ్యముఁ బ్రస్తుతింతు నం
సారసుకై కసారవిలసత్కవితారసవైభవాప్తికై.

గంగాధరుని బాలభారతము:-

సీ. శైవార మొనరింతు గంభీరసాహిత్య
ఘంటాపథోద్భాసుఁ గాళిదాసు
వర్ణింతు సజ్జ్వలవాణీసుధాపూర
పాథోధిపరిబాణు భట్టబాణు

ప్రణుతింతు సద్గంధభాషా విశాలత్త్వ
హారభారాహుళీయాంచితసు మహోదారు
సన్నుతి గావింతు చాంద్రాపాద్రి
గోముల కాళిదాసు కోమటిత్తు
భక్తిసంజలి రచియింతు బ్రిపరసేన
భాస శివభద్ర భవభూతి భట్టినిర్ణి
భారవి మురారి హేరంబ చోరగణుల
మాఘయుఁ దక్కిన సుకవుల మదిదలంతు

శ్రీనాథుని సీసపద్యము:-

సీ. వర్ణింతు రసభావభావనామహనీయ
కవితాసముల్లాసుఁ గాళిదాసు
గణుతింతు నిరవద్యగద్యపద్యనిబద్ధ
పరితోషితస్థాణు భట్టబాణు
భజియింతు సాహిత్యపదవీమహారాజ్య
భద్రాసనాసీను బ్రిపరసేను
వర్ణింతు నంభోధివార్యుదిసంభార
గంభీరవాక్యమహోత్కర్షు హర్షు
భాస శివభద్ర సౌమిల్ల ధమిత్రులకు
మాఘ భారవి బిల్హణ మల్హణులకు
భట్టచిత్తపకవిదండిపండితులకు
కీలుకొలుపుదు నొసలిపైఁ గేలుదోయి.

అమరేశ్వరుని విక్రమసేనము:—

సీ. భట్టనారాయణభాషారమాదేవి
లబ్ధవర్ణుల కర్థలబ్ధిఁ జేయు
బాణవాగ్భవమణిప్రసవమంజరి విశా
రదుల కలంకారరమణఁ జేయు

రాజశేఖరభారతజనహంసకస్యాగ్
సోమపీఠమ్ములకు భావసిద్ధిఁజేయు
మూర్ధాభిషిక్తమై గతి పాక
మిటులకు రోమహర్షణముఁజేయు
పని తెలుఁగింగి వాక్ఛాసనగారు కోరిది స
మస్కరించి దండి నమస్కరించి
వామనుని గీర్వాణ క్షేమంకరుని నిజ నలగ
భారతిసుతుఁ దలఁచి గౌరవమున.

కవిస్తుతి - నన్నయభట్టు - గంగాధరుని బాలభారతము:

కం. శబ్దార్థరసవిశారదు
శాబ్దికమూర్ధన్యు శబ్దశాసనబిరుదున్
శబ్దార్థయమానవిస్ఫుర
దబ్దఘటారభటి నన్నపార్యు నుతింతున్.

శ్రీనాథుని భీమఖండము:—

కం. నెట్టుకొని కొలుతు నన్నయ
భట్టోపాధ్యాయు సార్వభౌము(కవితా
పట్టాభిషిక్తు భారత
ఘట్టోల్లంఘన సమర్థు (పటిష్ఠ) గాఢప్రతిభున్. (ఆ1–28)

కవినుతి – తిక్కనసోమయాజికి – గంగాధరుని బాలభారతము.

ఉ. ఆంధ్రకవిత్వతత్త్వపదమందుచితకీర్తిని దిక్కయజ్వ నీ
రంధ్రతరప్రభావనిధిఁ బ్రస్తుతిసేయుదు నుల్లసత్
కంధరగభీరమంజులతరగర్జితవిభ్రమభవ్యభంగి సై
రంధ్రికమైన చాటుమధురస్ఫుటబంధురవాగ్విజృంభికన్.

ఉ. పంచమవేదమైనవరఁగు భారతసంహిత నంధ్రభాషఁ గా
వించె బదేనుపర్వములు విశ్వజగద్ధితబుద్ధి నెవ్వఁ డ
క్కాంచనగర్భతుల్యున కఖండితభక్తి నమస్కరింతు ని
ర్వంచితకావ్యవైభవవిరాజికిఁ దిక్కనసోమయాజికిన్.

(భీమఖండము 1–9)

కవిస్తుతి .. [illegible] — [illegible]
[illegible]

సీ. [illegible]
సంధిత [illegible]
సంభృత [illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible] బంధన [illegible]
[illegible] వేము [illegible]
రసికజనపద్మదినరాజు రంగరాజుఁ
[illegible] కృతికర్త్రి [illegible]
[illegible] (శ్రీ) [illegible]
[illegible]

వసిష్ఠుఁడు – పద్మపురాణము .. [illegible] సింగరాజు.

చం. [illegible] శ్రుతిస్మృతిప్రకరణ [illegible]
ధనపదవీమహత్త్వసముదగ్రకళత్రుఁ [illegible]
జనితనితాంతపుణ్యగణసంచయపాత్ర [illegible]
జనితహితప్రభావమునిసంఘవరిష్ఠు వశిష్ఠు నయ్యెదన్.

చం. పరమవివేకసాగరుఁడు పంకజసంభవసంభవుండు సు
మరహితవర్ణితుల్యుఁ డనఘాతపోనిధి విష్ణుభక్తి త
త్పరుఁ డఘదూరుఁ డాఢ్యుఁడు కృపారసదీప్తుఁడు దివ్యబోధను
స్థిరుఁడగు నవ్వసిష్ఠుఁ దరుదెంచి [illegible].

భారతము – (వ్యాసుఁడు)

ఉ. ప్రాంశుపయోదనీలతనుభాతు సముజ్జ్వలదండధారుఁ బిం
గాంశుజటాచ్ఛటాధరు నిగమపుంజపదార్థతత్త్వని
స్పంశ [illegible] కృష్ణమృగచర్మకృతాంబరకృత్యు భారతీ
వంశవివర్ధనుం ద్రిదశవందితు సాత్యవతేయు గొల్చెదన్.

వ్యాసస్తుతులకు — శ్రీనాథకవిసార్వభౌముని కాశీఖండము.

సీ. [illegible] వేఁడుము వ్రేర్వేర్పడఁ జేయుచున్న
శ్రుతులఁ దనయునోలి శాస్త్రవతిని
[illegible]శాస్త్రంబులు [illegible] చదివించి
వెల్లిగోల్పడు వెలయించఁజనిన
[illegible]గాథలు [illegible] పురాణంబులు
[illegible] పట్టి [illegible]
[illegible] వేదత్రయి [illegible] భాగ
తముచేసి పురుషార్థసమితిఁ బ్రోదె
భక్తిసద్భావ సంస్కృతి పొంగుకతన
పట్టి మొదలఁబండినపోర్చిన వట్టిగనియె
సవ్వడిపట్టి సద్గురు మూర్తియుంచి భక్తి
విష్ణుమాహాత్మ్యకథ మాకు విస్తరింతు.

నిశ్శంకునికొమ్మయ — వీరమాహేశ్వరము.

సీ. పులినంబు తొలుచూలు పుండరీకాక్షుని
అవతారభేదంబు కవులరాజు
బహుపురాణగ్రంథభారతసంహితా
పరిగుంభనక్రియాపండితుండు
శక్తిపౌత్రుండువాఁడు కారణాన్వయకర్త
శ్రుతులేర్పరించిన సూత్రధారి
సిద్ధనిగారమూర్తింపఁబాధ్యతుండు
శుకునికూరిమితండ్రి సకలవేది
కాళికేయుండు యోజనగంధిపట్టి
తత్వనిర్ణీత ఘన తపోధర్మరాశి
నైమిశారణ్యమునిసభాభూమి కలిమి
నేగ నొసగాడు. వ్యాసమునీశ్వరుండు.

జాహ్నవీయాత్రఁ బవిత్రక్రియ నెవ్వఁడు
బ్రాహ్మణోత్తమునొక్క బ్రహ్మహత్యాదోషము
బంధమోచనదీపంబు వెలిగింపఁజేసె ని
శ్శంక నెవ్వఁడు పారలౌకికప్రతిభను
సద్భక్తహస్తమున సకలలోకైకవిభుఁ
డార్యసేవానితోడి మండలిక కాంచు
నిష్ఠతోడుత నాశ్చర్యనియమవృత్తిఁ
దపము సలుపుచుండె నంబికానాథుని గూర్చి.

గౌతమునకు — వెలపాటి సోమనాథ కేదారఖండము.

సీ. చరియించువారికి సంకల్పసిద్ధిగా
నిర్మించె నెవ్వఁడు నిజవనంబు
పార్వకాలిక ఫలసస్యంబు గల్పించి
వరమునిశ్రేణి నెవ్వఁడు బ్రోచె
చీకటి తప్పఁ జేసిన నెవ్వఁడఁ బలించె
నిందుశీతలమువెల్గు పేయూషముగను
సర్వసురశ్రేణి కొమరిరేకుఁ డనఁగఁ
బలికె నెవ్వఁడు ప్రతాపంబు మెరసి
యట్టి శ్రీవీరశైవాగమాదివేది
యైన గౌతమసంయమి యాశ్రమంబుఁ
బొంత నెంతయు నొప్పారి పొగడనగదు
సనకముఖానన శ్రీవైజయంతిపురము.

భైరవుని శ్రీరంగమాహాత్మ్యము:— (మార్కండేయునికి)

శా. చండాంశుప్రతిమప్రతీకరుచు లాక్షా చక్రవాళంబునన్
నిండం బర్వఁ బ్రవాళపాటలజటా నీకంబు దూలం గ్రియా
పాండిత్యప్రథమానసంయమికదంబం బర్థి సేవింప మా
ర్కండేయుం డరుదెంచెఁ దన్మఖదిదృక్షా కౌతుకోల్లాసియై.

వీరమాహేశ్వరము —

సీ. కల్పాంతవార్ధి మహోర్మాలి బంటిగా నేఁదు
శీర్షరుద్రాంటి కైనైఁ దిగినాఁడు
వటపత్రవిధిని నె ల్కటినున్న బా...ని
తాపసాధవ్రుఁడు ముద్దాడినాఁడు
తనపేర నే తపోధనమాళి సృష్టి
స్థితిపురాణంబు సాధించినాఁడు
హరుని మెప్పించి సంహారకాలుని జయా
స్పదమే మునిరాజు మాన్పినాఁడు
గరిమొనటువంటి సంయమీంద్రుని మహాత్మ
దనయుఁడుగ మృకండుని ధర్మపత్ని
సహజశివభక్తిరతుని విశ్వప్రసిద్ధ
ఘనయశకీర్తి మార్కండేయుఁ డనెడివాని.

మృకండునికి – జైతరాజమహాత్మ్యము విష్ణుకథానిధానము

సీ. ఆయువగ్గలముగా నాశీర్వదింపుచో
నేపుణ్యుఁ బురుడింతు రెల్లవారు
జనులకు నేమహాత్ముని పురాణము సర్వ
వర్ణాశ్రమాచారనిర్ణయంబు
నేయమ్మ చేసిన యీశ్వరస్తోత్రముల్
పఠియించినను మృత్యుభయము వాయు
...   ...   ...
శివలింగములఁ బ్రతిష్ఠించినాఁడ
నట్టిలోకైకమాన్య మహానుభావు
సుతునిగాఁ బడసి వెలసిన సుకృతమయుని
ఘనమృకండుమునీంద్రుని గరివిభుండు
గని మోఁదొలుమేన సుకృతఫలము సఁజేసి.

అగస్త్యునికి - భీమేశ్వరపురాణము - శ్రీనాథుఁడు.

సీ. ఎవ్వాఁడు వింధ్యాద్రి నిట్టింతు లెంకించె
గంభీరకలశవాహుంకారగర్జ
ప్రణవపంచాక్షరోపనిషత్ప్రపంచంబు
నెవ్వాఁడు శివునిచే నాగికొనియె
గడసిల్లుధరయొద్ద గడవ నెవ్వాఁడు
కాసునఁ గటిలచందమునవగించె
నంభోధు లేడింటి నాపోశనంబె త్రి
కలిగించె నెవ్వాఁడు క్రమ్మఱంగ
భీమనాథేశ్వరుఁడు గారిచె ప్రియాడి
దక్షిణాముఖకల్యాణదగ్నసమున
వత్సరము వత్సరమున నెవ్వానిఁజూచు
నతఁడు గగనాగ్రమాణిక్య మరుగుదెంచు

కాశీఖండము:—

సీ. ప్రణవపంచాక్షరోపనిషత్ప్రపంచంబు
కడదాఁక నెఱిఁగిన కలదలాని
వాతాపిదైత్యు నిల్వలునితోఁ గూడంగ
జఠరాగ్ని వేల్చిన సవనకర్త
కోపించి నహుషుని గుంభీనసంబుగా
హుంకారమిచ్చిన యుగ్రతేజు
వానకాలమునందు వండువట్టిన నీటి
కాలుష్యముం దెలుపు కతకఫలము
పాండుభసిత త్రిపుండ్రాంక ఫాలభాగ
భద్రరుద్రాక్షమాలికా భసితవక్షు
భార్యయును దానునేతెంచు పరమశైవుఁ
గాంచె వింధ్యాచలేంద్రంబు కలశభవుని.

ఋశ్యశృంగునికి – భాస్కరుని రామాయణము – బాలకాండము.

ఉ. అంగన లేగుదెంచి పదమారఁగఁ గాంచి రథీశ వేదవే
దాంగుని సర్వసంయమికులాబ్జవతంసుని నిర్జితేంద్రియా
సంగుని లిప్తభూతలపదంగుని సద్గుణసంగునిన్ వ్రతా
భంగుని సంతతోదితతపఃకృతభంగుని ఋశ్యశృంగునిన్.

దేవేంద్రునికి – శ్రావణ పెద్దన[illegible] అనిరుద్ధచరిత్రము

సీ. ఉచ్చైశ్రవంబును నైరు[illegible]దను[illegible]భి
పౌ[illegible]పాళీవిలోలాలి[illegible]లర
వాన్వితమై వాలు శత్రిస దాటంబు
వాహనంబులు వీరవైరిభీమ
నాఁకులమిఁచు నూరంచులకైదువు
కౌమరారుపరివార మమరగణము
కట్టన వ్రుదేవులు పౌలోమి యింగలి
నెల్లభోగములకు నెల్లయగుచు
విలసదమరికరాంభోజవీజ్యమాన
చామరానిలసంచారచలితచారు
చికురభారుఁడై మాడఁగఁ జెలువుమిగిలి
వేయుఁగన్నుల యింద్రుఁడీ విభుఁడు దనరె.

అగ్నిదేవునికి – పురుషార్థసుధానిధి – పిల్లలమఱ్ఱి వీరయ

సీ. భర్గ భట్టారకు భార్యామూర్తికి
షాణ్మాతురుని కూర్మిజనకునకును
మునిరాజమునెక్కు మేటిరాతున కము
రాధీశు పొరుగు దిశాధిపతికి
హరిణవాహుని నెయ్యపు నంగడీనికి
సామిధేనిప్రియాస్వాంతునకును
యాయజూకులయిండ్ల ననుఁగుజట్టమునకు
స్వాహాస్వధాప్రాణవల్లభునకు

దండములు పెట్టెదము మోడ్చెదము కరములు
సేవ యొనరించెదము మమ్ముఁ గావు ప్రోవు
యాగవేదికివిచ్చేయుము మారగింపఁ
బ్రథమజన్ములయింటి కల్పద్రుమంబ.

వీరమాహేశ్వరము—

సీ. కలికిచీకటుల మూఁకలు నుగ్గునూచముగా
నురిది నూఁక గ్రాగు నెగతసంబు
బొట్టెటిరాజుని చోళమంబు గదలించి
వాహ్యాళిగదలెడి వైభవంబు
క్రతుభాగములుదెచ్చి కైతవ్యగాకుండ
వేల్పుల కందించు వెరవుసొంపు
మూడుమూర్తులుదాల్చి మురువుతో జన్నంపు
వేదిపై గొలువుండు విభ్రమంబు
నీకెఁజెల్లు నొరులు నీతోడిసాటికి
బేరుగ్రుచ్చి యెన్న లేరు జగతి
వశమెనిన్నుఁబొగడ స్వాహావధూకుచా
భ్యున్నతప్రకాశ యోహుతాశ.



# ఆంధ్ర సాహిత్య పరిషత్తు

## కాకినాడ.



**1949 - 50**

## విరోధి సంవత్సర ఆయవ్యయ

## పట్టిక.

# విరోధిసంవత్సరము (1949-50)

# ఆయవ్యయపట్టిక.

| వివరము. | | మొత్తము. |
|---|---|---|
| 1. సంవత్సరాది నిలువ | | 248-10-2 |
| 2. బ్యాంకినుండి వచ్చినవడ్డీ | | 700-10-0 |
| శ్రీబొబ్బిలివారి పత్రము పై | | |
| ములవలన | 400-0-0 | |
| శ్రీవెంకటగిరివారి ,, | 300-0-0 | |
| చిల్లరజమ, వడ్డీ | 0-10-0 | |
| | 700-10-0 | |
| 3. పత్రిక చందాలు | | 18- 0-0 |
| 4. పుస్తక విక్రయము | | 1998- 0-9 |
| 5. కొత్తపల్లి సుబ్రహ్మణ్యముగారి ఖాతాకుజమ | | 3- 7-0 |
| | మొత్తము | 2968-11-11 |

## 1949-50 విరోధిసంవత్సరము ఆయవ్యయపట్టిక.

| | వివరము. | మొత్తము. |
|---|---|---|
| 1. | బ్యాంకి వ్యయములు | 3- 8-0 |
| 2. | బదుళ్లుతీర్చినవి | 500- 0-0 |
| 3. | పోస్టువ్యయము | 19- 2-9 |
| 4. | ఉద్యోగుల జీతములు | 658- 8-0 |
| 5. | ఉద్యోగుల ప్రయాణవ్యయములు | 5- 0-0 |
| 6. | పత్రికలకు కాగితము & ముద్రణము | 167- 8-0 |
| 7. | చిల్లరబైండింగు | 62- 2-0 |
| 8. | నిఘంటుబైండింగు | 702-13-0 |
| 9. | పత్రికలకు చందాలు & కొనిన పుస్తకములు | 196- 1-3 |
| 10. | సాహితు | 37- 6-0 |
| | | 2352-13-0 |
| | సంవత్సరాంతమున నిలువ | 605-14-11 |
| | మొత్తము | 2958-11-11 |

| | | |
|---|---|---|
| 1. | విప్రనారాయణ చరిత్రము | [illegible]– 6–0 |
| 2. | జైమినిభారతము | 17– 7–0 |
| 3. | యుద్ధమల్లుని బెజవాడ శిలాశాసనము | 10– 0–0 |
| 4. | జ్యోతిశ్శాస్త్రసారము | 0– 8–0 |
| 5. | జ్ఞానప్రసూనాంబికా శతకము | 0– 4–0 |
| 6. | సర్వేశ్వరశతకము | 0–15–0 |
| 7. | కావ్యాలంకార చూడామణి | 0– 8–0 |
| 8. | అకారాద్యముద్రిత గ్రంధనామావళి | 0– 8–0 |
| 9. | ప్రాకృతభాషోత్పత్తి | 0–12–0 |
| 10. | శివతత్త్వసారము | 5– 8–8 |
| 11. | చంద్రభానుచరిత్రము | 2–11–0 |
| 12. | శివరాత్రిమాహాత్మ్యము | 5– 5.6 |
| 13. | ఆర్యభాషావిభాగము | 0– 8 0 |
| 14. | హాస్యరంగములు | 0–15 0 |
| 15. | మన్నారుదాస విలాసనాటకము | 2– 4.6 |
| 16. | కాళిందీకన్యాపరిణయము 1 భా | 5– 2.0 |
| 17. | డిటో 2 భా | 2– 7–0 |
| 18. | రెడ్లనాటి రెండుశాసనములు | 0– 4.0 |
| 19. | ఆంధ్రధాతుమాల | 0–12–0 |
| 20. | శాసనపద్యమంజరి 1 భా | 18– 1–9 |
| 21. | ........ డిటో 2 భా | 1–10–9 |
| 22. | శతకసముచ్చయము 2 భా | 1– 4–0 |
| 23. | పరిషత్పుస్తకభాండాగారము 2 భా | 0– 8–0 |
| 24. | డిటో 3 భా | 0– 8–0 |
| 25. | సూత్రాంధ్రవ్యాకరణము | 1– 0–0 |

| | | మొత్తము |
|---|---|---|
| 26. | రసాభరణము | 0– 8–0 |
| 27. | షోడశకుమార చరిత్రము | 0–15–0 |
| 28. | ఆంధ్రీకృతహంససందేశము | 0– 3–0 |
| 29. | రామకావసనము | 1– 7–3 |
| 30. | సింహాసనద్వాత్రింశిక 1 భా | 6– 4–9 |
| 31. | డిటో 2 భా | 5– 9–0 |
| 32. | నిఘంటుచరిత్రము | 1– 8–0 |
| 33. | ఆంధ్రకౌముది | 1– 0–0 |
| 34. | Dravidian Lexic graphy | 0–12–0 |
| 35. | Defence of Literary Telugu | 0– 8–0 |
| 36. | చాటుధారాచమత్కారసారః | 1– 0–0 |
| 37. | సాంబోపాఖ్యానము | 6–10–0 |
| 38. | రసార్ణవాలంకారము | 0–15–0 |
| 39. | కవిజనోజ్జీవని సమస్యలు | 0– 4–0 |
| 40. | రఘునాథరామాయణము | 1– 7–0 |
| 41. | రజతోత్సవ సంపుటము | 2–14–0 |
| 42. | అరవదేశమునందలి ఆంధ్రవాఙ్మయము | 0– 4–0 |
| 43. | లక్షణసారసంగ్రహము | 0– 8–0 |
| 44. | తార్కికన్యాయవివరణము | 1– 0–0 |
| 45. | కావ్యాలంకారచూడామణి పాఠభేదములు | 0– 8–0 |
| 46. | సీతారామచరిత్రము | 2– 9–0 |
| 47. | విడిసంచికలు | 9– 0–0 |
| 48. | ఉత్తరరామచరితము | 1–14–0 |
| 49. | అమరుకము | 1–14–0 |
| 50. | చంపూరామాయణము | 1–14–0 |
| 51. | ఆధునికాంధ్రవాఙ్మయ వికాసవైఖరి | 1–14–0 |

# శ్రీసూర్యరాయాంధ్రనిఘంటువు.

## చతుర్థసంపుటము.

---

శ్రీ పిఠాపురము మహారాజావారి ధనసహాయముచే రచియింపఁబడుచున్న పెద్దనిఘంటువులోని రాయల్ సైజు 1000 పుటలుగల ప్రథమ సంపుటమును, 955 పుటలుగల రెండవసంపుటమును, 980 పుటలుగల మూఁడవసంపుటమును, 950 పుటలుగల చతుర్థసంపుటమును, ముద్రితములై విక్రయమునకు సిద్ధముగానున్నవి. ఇందు ప్రథమసంపుటమున అకారము మొదలు, ఔకారము వఱకునుగల యచ్చులాదియందుఁగల సంస్కృతాంధ్రశబ్దములన్నియుఁగలవు. రెండవసంపుటమున 'క' మొదలు 'జ' వఱకుఁగల శబ్దములును, తృతీయసంపుటమున 'చ' మొదలు 'తృ' వఱకుఁగల శబ్దములును, చతుర్థసంపుటమున 'తె' మొదలు 'న్ర' వఱకుఁగల శబ్దములును గలవు. ఇదివఱకున్న నిఘంటువు లన్నిటికంటె నిది సర్వవిధముల నుత్తమమయినది. ఈపుస్తకమును రచియించుటకు ముద్రించుటకు విశేషద్రవ్యము పట్టినను ధనవంతులకేగాక జనసామాన్యమునకుఁ గూడ లభ్యముగా నుండవలయు ననుతలంపుతో నీ క్రింది వెలలు నిర్ణయింపఁబడినవి. ప్రథమసంపుటము వెల రు 5 లు. ద్వితీయ సంపుటము రు 4 లు, తృతీయసంపుటము రు 4 లు, చతుర్థ సంపుటము రు 4 లు.

---

Printed by N. Achutaramayya at the Cocanada Printing Works, Cocanada and Published by K. Raghavacharyulu, Secretary Telugu Academy, Cocanada.

శ్రీ

# ఆంధ్రసాహిత్యపరిషత్పత్రిక

## కాకినాడ

రెండునెలల కొకసారి ప్రకటింపఁబడును.

## (Journal of the Telugu Academy.)

సంపుటము. ౩౯. | వికృతి. ఆశ్వయుజ-ఫాల్గుణములు | సంచిక ౪-౬.



కా కి నా డ

పరిషత్కార్యాలయమునఁ బ్రకటింపఁబడినది.

చందా, పోష్టువ్యయములతో సంవత్సరమునకు రు ౩-౦-౦.

1960-61.

శ్రీ

# ఆంధ్రసాహిత్యపరిషత్పత్త్రిక

## కాకినాడ

రెండునెలల కొకసారి ప్రకటింపఁబడును.

## (Journal of the Telugu Academy.)


సంపుటము. ౩౯. { వికృతి. ఆశ్వయుజ-ఫాల్గుణములు. } సంచిక ౪-౬.







కాకినాడ

పరిషత్కార్యాలయమునఁ బ్రకటింపఁబడినది.

చందా, పోష్టువ్యయములతో సంవత్సరమునకు రు 3-౦-౦.

1950—51.

# వికృతిసంవత్సరము

# 1950–51

## ఆశ్వయుజ–ఫాల్గుణములు

## విషయసూచిక.

# కీ. శే. శ్రీ శ్రీ విక్రమదేవ ప్రభువర్యుల

## — నిర్యాణము —

జయపురాధీశ్వరులగు శ్రీ శ్రీ విక్రమదేవవర్మ ప్రభువర్యుల నిర్యాణముచే నాంధ్రసారస్వతప్రపంచమున కొరతీరని లోటు వాటిల్లినది. వీ రాంధ్రవిశ్వవిద్యాలయమున సహాధ్యక్షులగుటయే (Pro-Chancellor, గాక మహాద్వితరణమొనర్చి విశ్వవిద్యాలయమున వైజ్ఞానికశాఖ నేర్పరచియున్నారు. నిరంతర సాహిత్యగోష్ఠినుండి కవిపండిత బృందముచే కీర్తింపబడుచు వారికి దగు సహాయమొనర్చుచు నాంధ్రవాఙ్మయాభివృద్ధికై తమ జీవితమును గడపిన ధన్యమూర్తులు-మహాదాతలు. ఆంధ్రసాహిత్యపరిషత్తునకు వీరు పోషకులై ప్రతివత్సరము జరుగు సభల నలంకరించుచు వాదోపవాదములందు పాల్గొనుచు తమ యుపన్యాసములచే శ్రోతల రంజింపజేయుచుండిరి. కాకినాడలో జరిగిన పరిషద్రజతోత్సవమునకు నితరసభలయందు నగ్రాసనాధిపతులుగనుండిరి. ఇటీవల పరిషత్తునందలి యాదరముచే శ్రమయుతపరిణతవయస్కులయ్యు జయపురమునుండి విచ్చేసి పరిషద్భవనమును దెంచి జయప్రదముగ సభాకార్యక్రమమును నిర్వర్తించిరి. ప్రథమమునుండియు నాంధ్రభాషాసాహిత్యమునందలి యాదరముచే వీరు పరిషత్కార్యముల పాల్గొనుచు కార్యనిర్వాహకవర్గము వారికి జేయూత నొసంగియున్నారు.

వీరు స్వయముగ సంస్కృతాంధ్రోత్కళాదిభాషల పండితులై కవులై పెక్కుగ్రంథముల రచించిరి. వీరిచే రచింపబడిన "శ్రీనివాస కల్యాణము, మానవతీ చరిత్రము, బాలగోపాల శతకము, నీతిగీతికలి" మున్నగు గ్రంథము లాంధ్రలోకమునకు దెలిసినవే. ఉత్కళాంధ్రసారస్వతాభివృద్ధికిని పెక్కుధార్మికసంస్థలకును వీరొసంగిన మహాద్విరాళములకు లెక్కలేదు. కవిపండితవర్యులవలన పెక్కుగ్రంథముల కృతి నొంది వారిని బహూకరించియున్నారు. వీరుత్కళభాషయందు కవీశ్వరు

లనియు, పెక్కుగ్రంథముల రచించి మన్ననగాంచిరనియు దెలియుచున్నది. కొన్ని యుపనిషత్తులను కళాపూర్ణోదయాది యపూర్వప్రబంధములను వీరుత్కళభాషలోని కనువదించిరి. కళాప్రపూర్ణేతి బిరుదాంకితులు. బాల్యమునుండియు నిరాడంబరజీవితులై సుప్రసన్నవీక్షణములచే గవిమిత్రుల నాదరింపుచు ప్రజాదరమునుబొంది రాజ్యపాలన మొనర్చుచు సకలాంధ్రలోక గౌరవాదరములకు పాత్రులైన వీరిజీవిత మాంధ్రలోకమునకు మార్గదర్శకమగుగాక !

భగవంతుడు వీరి యాత్మకు శాంతిని జేకూర్చుగాత !



# అరుంధతీవసిష్ఠము

శ్రీ బులుసు వేంకటేశ్వరులు బి. ఏ.,

## పీఠిక

శ్రీమహనీయరూపుఁడు వశీకృతచిత్తుఁడు నిర్జితేంద్రియ
గ్రాముఁడు సిద్ధసాధనుఁడు కర్మరహస్యవిదుండు జ్ఞానతే
జోమయుఁ డార్యపూజితుఁడు సూనృతవాగ్మి మహేశసన్నిభ
శ్రీమహితుండు మద్గురువిశిష్టపదంబుల నాశ్రయించెదన్. ౧

చ. కొలిచినవారి కెల్లరకుఁ గోరిక లిచ్చెడుకల్పవృక్షమై
తలఁచినవారి నెల్లరను ధన్యులఁ జేసెడు యోగమూర్తియై
తెలచెడువారి నెల్లరను దివ్యులఁ జేసెడు జ్ఞానరాశియై
విలసిలుమద్గురూత్తముని విశ్రుతపాదము లాశ్రయించెదన్. ౨

శా. నిష్కామప్రభుతాత్ముఁడై వెలయుచున్ నిత్యోత్సవశ్రీమహా
విష్కారంబున నెల్లవారలను దృప్తింబొందఁగాఁ జేయుచున్
నిష్కామక్రియమాణ సంతత మహానిర్నిద్ర సంచారియై
దుష్కామాంతకుఁడైన మద్గురుని గొల్తున్ సర్వసంసిద్ధికిన్. ౩

మ. గురుసంపూజన మాచరింపఁ గలభక్తుండౌను శక్తుండు మో
క్షరమన్ జేకొన గుర్వనుగ్రహము యౌఁ గామ్యార్థసంసిద్ధిస
త్వరమార్గంబు, గురుండనంగ శివుఁడే తథ్యంబుకానన్ మహే
శ్వరుఁడౌ మద్గురుదేవుపాదముల నద్వైతస్థితిన్ గొల్చెదన్. ౪

చ. గురుకృప మున్నుఁ గావ్యములఁ గూర్చితిఁ జేర్చితిఁ దత్పవిత్రస
చ్చరణపయోజమూలమున జన్మము ధన్యము గాఁగ నింకనొం
డరసి రచించి కావ్యముఁ గృపాంబుధి నాతనిఁ బూజచేయఁగాఁ
దొరఁగితి; దైవపూజకును దోయజసంతతి కెక్కుడున్న దే? ౫

సీ. కావ్యంబు పరమార్థకారణం బనియును
నది గురూత్తమునకు నంకిత మని
గురుదేవ సంసేవ పరమౌషధం బగు
భవరోగముల కన్న భావమునను
బుద్ధివికారముల్ పొడమకుండుటకు స
త్కాలవ్యయంబె మార్గం బనియును
సరససారస్వత పరివస్య యనియును
మిత్రవాంఛను దీర్పమే లగు నని

గీ. కావ్యహేతువు లిన్నిటఁ గాఱఁద్రోలు
గురుకటాక్షము నాపైని బరగి యిట్టు
లీసపర్యను గొనఁగ విలాస మనియుఁ
గావ్యము రచింపఁ దొరఁకొంటి నవ్యముగను. ౬

గీ. సర్వగీర్వాణకవుల కంజలి ఘటించి
నన్నయను దిక్కనను గొల్చి యున్నపెక్కు
రాంధ్రకవివర్యులకు జోహారు లొసఁగి
వాక్పవిత్రతఁ బడసి కావ్యం బొనర్తు. ౭

మ. కవితావస్తు వరుంధతీ ఘటజలోకశ్రేష్ఠవృత్తాంతమై
చవు లూరించుఁ బదింబదిం జదువ; శశ్వత్పుణ్యసంవర్గకం
బవు విన్నన్ దలపోయ మెచ్చ; నిఁక భాగ్యంబున్న వెల్గొందు స
త్కవికావ్యంబుఁ బఠించుకంటె నని విఖ్యాతిన్ జనం బెంచుతన్.

మ. చిరకాలంబు ధనాధికారిజనులన్ సేవించి సేవించి త
త్పరతన్; స్వల్పధనాధికారములు సంప్రాప్తింప జీవించి; యీ
ధరపైఁ బేరును బెంపుఁ గాని జనికిన్ ధన్యత్వముం గాని మో
క్షరమన్ గైకొనుబుద్ధిఁ గాని కనమిన్ జన్మంబు వ్యర్థంబగున్. ౯

చ. జననపరంపరాంబుధిని జిక్కఁ దరింపఁగ నుద్యమించి సా
ధనఘనసిద్ధిఁ గాంచుట ముదంబొ వ్యథామయ మోహవాగురన్
జెఁగొని స్రుక్కుటల్ సుఖమొ నిక్క మెఱుంగరు మూఢమా
నవుల్;
వినుతవివేకు లెంతయును లెస్స గణింతురు జ్ఞానసంపదన్. ౧౦

శా. ప్రాచీనార్యఋషీశ్వరుల్ మును బరబ్రహ్మంబుఁ బ్రాపించి య
ర్వాచీనప్రజకున్ మహోపకృతిగాఁ బ్రజ్ఞానతత్త్వంబులన్
సూచింపంగఁ దదీయసచ్చరితముల్ సూక్ష్మంబుగాఁ జూచినన్
బ్రాచుర్యం బగు జ్ఞానతత్త్వ మని సంభావింతు నేతత్కథల్. ౧౧

మ. తలపోయం దరమే వసిష్ఠునిమహత్త్వం బేరికైనన్! తదం
ఘ్రులు సేవించి మహాపతివ్రత యనన్ లోకంబులన్ దివ్యకీ
ర్తుల వెల్గొందు నరుంధతీసతి నహో! స్తోత్రింపఁగా శక్యమే?
పలుకుల్ వేయును నేల వారిస్మృతియే భాగ్యంబు లోకాళికిన్.

చ. గురుకృపకల్మి వారి నిటు కోరి స్మరించెడుభాగ్య మబ్బె మ
ద్గురుకృప కీడు లేదు; పరితోషము కల్గదు వేఱొకంట; త
ద్గురువరుపూర్ణసత్కృపకు దోయిలి పట్టెద భక్తితో నిరం
తరమును; దాన నీఁగెద వ్యథల్ చరితార్థతఁ గాంచ జన్మమున్.

మ. కవితాకన్య వరించియుండు టొకభాగ్యం; బెన్న నాపైని యా
కవితాకన్యక నుత్తమర్షిజనసద్గాథాప్రకారంబులన్
మిత్రులన్ దన్పుట భాగ్య; మాతరుణి సుస్నేహంబునన్ సద్గురు
ప్రవరశ్రీపదసేవ నిల్పుట మహాభాగ్యంబు నిక్కంబుగన్. ౧౪

చ. కవి యయి సత్కథాగణముఖంబునఁ దత్త్వదధిన్ మథించి యుం
పవు నవనీతమున్ బ్రజల కందఱి కందఁగఁ జేసి జన్మమృ
త్యువుల జయింప నెల్లరకుఁ దోడ్పడఁగావలెఁ గాని యాజవం
జవముఁ గూల్చి కాల్చువిరసం బగుగాథల వ్రాయఁ జెల్లునే?

చ. గసికులు వారె సర్వగుణరక్తులు వారె విరక్తచిత్తులై
యొసఁగినపుణ్యమూర్తులును నెన్నఁగ వారె విరాగరాగులై
విసమునసే మహామృతము పిండినవారును వారె యట్టితాపస
రసికావతంసులను భక్తిఁ దలంచెద జ్ఞానభిక్షుకై. ౧౭

క. ముక్తిసతీనవయౌవన, రక్తుని జ్ఞానప్రకాశరమశృంగారా
సక్తర్షి ప్రవరు యథా,శక్తిని స్మరియింతుగురుని పష్ట్యంతములన్,

క. కమనీయాద్భుతరూపున. కమలప్రజ్ఞానచక్షుఁ డౌపుణ్యునకున్
కమలాసనకమలప్రియ, కమనీయకపాలపాణికారుణ్యునకున్. ౧౮

క. ఆత్మేంద్రియనిగ్రహున, క్వాత్మునకుం గామకామహార్యత్మునకున
ఆత్మీయశిష్యగణవర,మాత్మునకున్ సతతపరమహార్ణాంబుధికిన్,

క. కరుణాకరపరమాదర, సరసాలాపప్రకారు సర్వజ్ఞునకున్
నరనారాయణపరమే, శ్వరమూర్తికిఁ బ్రాపు ప్రోపు భగవం
తునకున్. ౨౦

క. శిష్యశ్రీశైలమహా, ముష్యాయణగిరికి స్పర్శముఖవేదికి సం
పోష్యబహుశిష్యయుతునకు,ఋష్యగ్రణి కఖిలవిబుధబుధవృషభంబు
నకున్. ౨౧

క. జ్ఞానాబ్ధిశీతకిరణున, కానందసుధాప్రవర్షకాంబుదమునకున్
నానాగమసారామృత,పానంబున విజ్ఞుఁ డగు బ్రహ్మణ్యునకున్. ౨౨

క, పట్టం బగ్గము లేకయు, నట్టడవిని దింగి వేల్పునగరులలోనన్
ముట్టక యుంటక చను జగ,జెట్టికిఁ బుట్టువుల నీఁగుసిరిమంతు
నకున్. ౨౩

క, తెలువుల మేటికిఁ బలికిన,పలుకులఁ దేనియలు జాలువాఱఁ జెపి ని
చ్చలపుండలిసికోలంబున,బలుప్రోడగఁ బుట్టుగొన్నబమ్మరుసికినిన్.

వ. అంకితంబుగా మదభ్యుదయ పరంపరాభివృద్ధి నిమిత్తంబుగా
నే నొనర్పంబూనిన "అరుంధతీవసిష్ఠము" నను గథాక్రమ
మెట్టి దనిన. ౨౪

—: కథా ప్రారంభము :—

శ్రీకమలాసనుండు నిజసృష్టిసువర్ధన మాచరింప స
త్తోకముదంబునన్ హృదయతోయరుహంబున నుండి బ్రహ్మతే
జోఽనుపటిలాత్మవిగ్రహుల సుస్థిరచిత్తులఁ భావనాత్మను
శ్లోకుల సృష్టిచేసె నవసుందర దేహుల బ్రహ్మనిష్ఠులన్. ౨౬

ఉ. యోగసమాధియుక్తము మహోజ్జ్వల మైనతపోవిశేషమున్
ద్యాగవిరక్తియుక్తమును ధన్యము నొసఁగి దేహ మిచ్చి నా
నాగమవిజ్ఞతాబల మనంతముగాఁగ ననుగ్రహించి తే
జోగరిమం బొసంగి కృపఁజూచెను వారల నవ్విరించియున్. ౨౭

ఉ. వారలలోన నెన్న సరివారలె లేని తపోమహత్త్వవి
స్ఫారుఁడు రూపమన్మథుఁడు పంకజనాభునకుంగుర్నై జగ
ద్భారము సృష్టిభారమును దాల్చి ప్రజాపతి నాఁగ ఖ్యాతిఁ బెం
పారినసత్తపోధనుఁడు భవ్యుఁడు కర్దమనామ నొప్పెడున్. ౨౮

చ. అతఁడు సరస్వతీతటమునందలి దివ్యవనప్రదేశ సం
స్థితి బహువత్సరంబులు విశేషతపం బొనరించె; నంత నం
చితముగ విష్ణుమూర్తి కృప చేసెను దర్శన మిచ్చి దుర్దమ
వ్రతతనుమర్దన ప్రబలవర్ధన విజ్ఞుని కర్దమర్షినిన్. ౨౯

క. ఆపరమాత్మునికటాక్షము ప్రాపింపఁగ భక్తియుక్తిభయసాధ్వసశో
భాపరవశుఁడై పలికెను, గాపట్య మొకింత లేనిఘనభక్తిహృదిన్.

సీ. "పరమేశ! నీకృపఁ బడయఁగల్గెడివాఁడె
బ్రతుకుఫలంబును బడయువాఁడు
పుండరీకాక్ష! నీపొత్తిఁ గెడివాఁడె
బ్రహ్మప్రబోధంబుఁ బడయువాఁడు

లక్ష్మీశ ! ని న్నుపలక్షింపఁగలవాఁడె
పరమేశ్వరుం డయి పరగువాఁడు
పద్మప్రియా ! నిన్ను భావింపఁగలవాఁడె
తాఁ బరబ్రహ్మమై తనరువాఁడు
గీ. ఆదిపూరుష ! నిన్ను నే నరయఁగంటి
భక్తవత్సల! నిన్ను నేఁ బడయఁగంటి
ధన్యమయ్యెను మజ్జని తావకీన
దివ్యదర్శనభాగ్య సందీప్తి కతన. 3౧

క. శరణంబం దెదఁ ద్వత్పద,సరసీరుహయుగళిఁ జేరి సమ్యక్కృప న
న్నరయుము నీవాని గ నో,పరమాత్మా! దేవ దేవ!భవభయదూరా!

సీ. ఏయుగమ్మున నైన నిందిరారమణ ! నిన్
దలపోయుటే ఘోరతపము కాదె?
అంబుజోదర ! నిన్నె యర్చించుటే కదా
యోగఫలంబును త్యాగఫలము
కమలదళాక్ష ! సంయమిలోకసామ్రాజ్య
పట్టభద్రత భవద్వందనంబు
లోకేశ ! ని న్నుపశ్లోకించుటే బ్రహ్మ
నిర్వాణపద మగు నిశ్చయంబు
గీ. గరుడవాహన ! కౌస్తుభాభరణ ! శంఖ
చక్రధారణ ! ని న్గని సఫలమయ్యె
మామకీనభవంబు ; రమ్యత్వదీయ
రూపదర్శన మొసఁగు సారూప్యఫలము." 33

క. అని పెక్కుగతులనాతఁడు,వినుతింపఁగ విష్ణుమూర్తి ప్రియమునవత్సా!
వనుఁ దలఁచిన కార్యం బే,"మని యడిగినఁ గర్గమహర్షి యనె
భక్తిమెయిన్, 3౪

గీ. "దేవదేవ! యెఱుంగవె నీవు సర్వ;
మేను బలుకంగ వినుట నీ కిచ్ఛయయ్యె
నేని బలుకుదు బలికింప నీవు తండ్రి!
అవ్యయానంద సంధాయకాగ్రగణ్య! ౩౫

గీ. నలువ సృష్టించి యాత్మనందనుల; వారి
జీవసంతతి సృష్టింపఁ జేసె నాజ్ఞ;
ఆనియోగిజనంబు లధ్యాత్మచింత
మునిఁగియుండంగఁ గోపించి యనియె నలువ. ౩౬

గీ. 'ఈనియోగిజనంబులు నా నియోగ
మేమఱిరి; సృష్టికార్య మిం కేమిగాను?
పరమపాపులు వట్టినిర్భాగ్యు లైరి
గోముఖవ్యాఘ్రము' లటంచుఁ గోపపడఁగ. ౩౭

గీ. వార లాతనిశాపంబుబారిఁ బడఁగ
నిచ్ఛగింపక పెండ్లాడి సృష్టికార్య
నిర్వాహణు లైరి; మఱి నేను నీరజాక్ష!
నీయభిమతంబుఁ దెలియంగ నిశ్చయించి. ౩౮

క. తప మొనరించితి దేవా!, కృపచూపితి వీవు నన్నుఁ గించిజ్జ్ఞుని నీ
సుపదంబు లాశ్రయించిన, కృపణుని న న్ననికరించి యిమ్మాత్మజ్ఞ
ప్రభూ! ౩౯

మ. నలసారం బగుసంసృతిం బడి యనంతా! కామలోభాదికం
బుల చేతన్ హతులై నశింతురుగదా! పుణ్యాత్ములుంగూడ నీ
విలసత్పాదము లాశ్రయించియె మహావిజ్ఞానపుంబల్మి నేఁ
జలుపం జూచెద జీవయాత్రను సరోజాక్షా! యకామ్యాత్మతన్".

క. అని విన్నవించుకర్దముఁ
గనుఁగొని "మునిచంద్రమా! యకల్మష మగునీ
ఘనచిత్తవృత్తి యెఱుఁగుదుఁ
బనిగొనుమా బ్రహ్మాయాజ్ఞ భద్రంబు లగున్. ౪౧

క. స్వాయంభువమనుపుత్త్రిక
నీయందనురాగ మూని నెగడును దానిన్
జాయంగాఁ గైకొను మది
శ్రేయం బగు నీకు మౌనిశేఖర! మఱియున్. ౪౨

సీ. సౌందర్యసౌజన్యసౌభాగ్యసంపదా
స్పద లౌచు నుత్తమచరిత లగుచు
త్రిభువనఖ్యాతలై దివ్యర్షిచంద్రమ
పాణిగృహీతులై భవ్య లగుచు
పరమపతివ్రతాతరుణీ లలామలై
యుత్తమబహుపుత్త్రయోగ్య లగుచు
అన్వయాలంకారలై సాధువర్తన
లోకకల్యాణసుశ్లోక లగుచు
గీ. వెలయఁ గలయట్టి తొమ్మండ్రులలన లుద్భ
వింపఁగలరు భవద్వీర్యవిలసిత యగు
ధర్మపత్నికిఁ, బిదప నుత్తమమునీంద్ర!
నేన జన్మింతు సుతుఁడనై నిక్కువముగ. ౪౩

క. నాయందె మనసు నిల్పుము
నాయం దర్పింపు మఖిలనాథుఁడ ననుచున్
నీయజ్ఞఫలాదికమును
మాయాతిమిరంబుఁ జీల్చి మహితవివేకా! ౪౪

# సాంఖ్యదర్శనము

( ఆంధ్రీకృతసాంఖ్యతత్త్వ కౌముది )

శ్రీ ఎం. వి. వి. కె. రంగాచార్యులుగారు

ఈ గ్రంథమును సటిప్పణముగా రచించిన యాంధ్రవిశ్వకళా పరిషదధ్యాపకులగు శ్రీకొల్లూరి సోమశేఖరశాస్త్రి, శ్రీ శైలేశ్వరసేను గార లాంధ్రవాఙ్మయమున కపూర్వసేవ నొనర్చిరనుట నిశ్చయము. విశ్వకళాపరిషత్తున కిదియొక నూతనవికాసమును గలిగించి మార్గదర్శి కాగలదని యాశింపదగును. దర్శనవిధానములలో సాంఖ్యము పునాది. "సంఖ్యాం ప్రకుర్వతే యస్మాత్" ఇత్యాది ప్రవచనములలోని భావము దిగినకొలది లోతు హెచ్చును. "యత్సాంఖ్యైః ప్రాప్యతే స్థానం తద్యోగైరపి గమ్యతే। ఏకంసాంఖ్యంచ యోగంచ యః పశ్యతి సపశ్యతి" (భగవద్గీత 5 అ. 5 శ్లో) యన్నచో భిన్నదర్శన సాంప్ర దాయములను గమ్యస్థానమందే గాక దాని ననుగమించు విధానమం దును సమన్వయపఱచు కృషి యావశ్యకమని స్ఫురించును. 'సాంఖ్య యోగాపృథక్ బాలాః ప్రవదన్తి న పండితాః' (గీ 5-4) సాంఖ్య మును యోగమునుండి వేఱుగ నిర్వచించువా రల్పజ్ఞులు (బాలురు) గాని పండితులుకారు. సాంఖ్యము గీతాశాస్త్రమునందు ప్రాముఖ్య స్థానము పొందినది. ప్రథమమున విషాదము సహజము. జ్ఞానవిజ్ఞాన పరత్వము సాంఖ్యము. "ఏషాతేఽభిహితా సాంఖ్యే" (గీ 2-39) అని నిర్వచించి వ్యవసాయాత్మికా బుద్ధి యేకాగ్రత గలదని విధిం చుటచే (గీ 2-41) పృథగ్భానము నిరసింపఁబడుచున్నది. అయినను "ఏవముక్త్వార్జునః సంఖ్యే" (గీ 1-47) అని యర్జునునిగురించి యుద్ధ ములోను మఱల "కథం భీష్మమహం సంఖ్యే" (గీ 2-4) యని, యర్జునుడే యుద్ధమును గుఱించియు రెట్టించి యుండుటచే నీ సాంఖ్య మునకును యుద్ధమునకును గల యనువాదన పరిశీలించదగియున్నది "ప్రకృతింపురుషంచైవ విద్ధ్యనాదీ ఉభావపి" (గీ 13-20) నిశ్చిత

ద్వైతభేదమున ప్రారంభించి యష్టప్రకృతులు (భూమిరాపో౽నలో వాయుః ఖంమనోబుద్ధిరేవచ అహంకార ఇతీయంమే భిన్నా ప్రకృతి రష్టధా) (గీ 7–4) త్రిగుణాత్మకము (గీ 14–5) పంచవింశతి వికార ములు పైగా లెక్కించిన జిజ్ఞాసువులు సాంఖ్యు లనఁబడుట విచిత్రము గాదు. ప్రారంభమున "చతుర్వింశతి తత్వాని" యని యుండినను పరిణామమున నీసంఖ్యయు వృద్ధినొందినది. సేశ్వరసాంఖ్యమున నట్లు పెంచబడిన వనుటకును నాధారము కానబడును.

సంఖ్యాత్మకము సాంఖ్యమైనచో నేకేశ్వరత్వమున సాంఖ్య మునకు తావు గన్పడదు. "ఏకమేవ" "అద్వితీయం" అన్నచో పరిణామమునకును వీలుండదు. ఆవశ్యకతయు నుండనోపదు. 'శాశ్వ తం పదమవ్యయం' గలిగినచో మార్పులేల? ఎట్లు గలిగినవి? 'బహు స్యాం ప్రజాయేత' అన్నను బహుత్వ ముత్తర ప్రయోజనమగుట పూర్వోక్త మగు నేకత్వమునకు భిన్నమా, కాదా? కార్యమునకును కారణమునకును గల సంబంధ మెట్టిది యను పెక్కు సందేహము లుద్భవించును. వేలకొలది దర్శనకారు లిట్టి ప్రశ్నల నెన్నిటినో పలుశతాబ్దముల నుండియు నెదుర్కొనుచుండిరి.

ప్రసిద్ధమగు కపిలసాంఖ్యము పరిణామ సిద్ధాంతమున కునికి పట్టు. బౌద్ధ సాంప్రదాయము నందు నీ పరిణామవాదమే గుర్తించ బడెను. సత్కార్య వాదమున నీ రెండిటికిని పోలిక గలదు. వైశేషి కము కంటె సాంఖ్యమే బౌద్ధమతమునం దాదరింపఁబడె ననుట సత్యదూరముగాదు. కాణాదుని యణుప్రమాణము లంతకుపూర్వమే పూర్వపక్షము చేయబడనోపును. త్ర్యణుకపరిశీలన మిటీవలి ప్రకృతిశక్తిశోధనలలో (Atomic Research) ననుకరింపఁబడు చున్నదనుకొనిన " అణోరణీయాన్ మహతోమహీయాన్ "

యన్నట్లు వైశేషికులును తమ యారంభవాద దర్శనమున నాశక్తికి సహేతుక మగు నాధారము సూచించినట్లు కనుపించదు. ఇంక నణుత్వము మించి ప్రకృతి వికారములమార్గము పట్టినతోడనే పరిణామ సూత్రములకు తావు గలుగును. ఇప్పటికిని గూఢముగానుండిన ఖగోళాంతర కిరణములు (Cosmic Rays) కొంతవఱకు మానవ వేద్యములయిన స్వయంప్రకాశాకర్షణ తరంగములు (Radio-magnetic waves) మొదలు జీవచరిత్ర గల స్థావరజంగమము లుద్భవించు విధాన మంతయు బరిణామ సిద్ధాంతము ననుసరించునదే.

కాని పరిణామ విధాన మేకముఖముగ నెల్లప్పుడు ముందుకు సాగినట్లును తోచదు. అగ్నిపర్వతములు హఠాత్తుగా లేచి గ్రామముల నాశన మొనరించు చున్నవి. నదు లాకస్మికముగ బొంగి జంతుజననష్టము కల్గింపుచున్నవి. ఆకాశమం దొకచోట గోళ మొకటి ఛిద్రమై ధూళిధూసర మగును. వేరొకచో నీ ధూళియే క్రమముగా గోళాకారము నొందుచు రాను రాను గట్టిపడి లోకనివాస యోగ్యమగుచుండు ననుపించును. సృష్టి స్థితి లయము లన్నియు నెల్లెడలను సర్వకాలములందును, గలుగుచునే యున్నవి. ఈ మార్పునే పరిణామముగా స్థూలదృష్టిని గ్రహించవచ్చును గాని, పరిణామ మనిన పెరుగుటయే యన్నచో ననుభవ వైరుధ్యము వాటిల్లును. సృష్టి లయముల యుద్ధమే సాంఖ్యము కాబోలు. స్థితి యనునది వీటితో బరస్పర సంబంధము గలది. స్థితి ఎన్నటికి నొకేరీతి నుండజాలదు. మార్పుజెందక తీరదు. ద్వంద్వములు పరిణామమందును వేఱుగుచుం .డును ఈనాడు గల జంతుజాలములకు నేబదివేల సంవత్సరముల క్రిందటి జీవములకును భూగోళముపైని యాత్రయందే విశేష భేద ముండినటుల ననుభవవేద్యము. ఇక గోళాంతర ప్రవృత్తియం దర్బుదములు మించిన కాలప్రవాహమున మార్పు లెన్ని గలిగినవో

నిర్వచింప నలవికాదు. అయినను గీతమునకు జాళేసువలె నొక కట్టుబాటు మాత్రము సూచితమగుచున్నది.

ప్రతిపరిస్థితికి నొక ప్రత్యర్థి యుండకమానదు. "అవును" అని యనిన వెంటనే "కాదు" అని యేల ననరాదని శంక యంకురించును. వీని సమన్వయ మావశ్యక మగును, మానవ విజ్ఞానము పరస్పర వైరుధ్యమున కోర్వజాలదు. పూర్వపక్షము వెనుక సిద్ధాంత మావశ్యకము "ద్వంద్వః సామాసికస్య చ" (గీ 10–౩౩) యని ఎటులనో రెండు పక్షములకు విరోధము సమ్మేళించినగాని సమగ్రత సాధింపఁ బడదు. దీనినే పాశ్చాత్యులు హేతువాదభావకమగు అవిరోధవిధాన మందురు. (Dialectical movement) ఇందు ప్రాతిపదికము (ప్రతిపాదకము) (Thesis) పూర్వపక్షము (Antithesis) సిద్ధాంతము సమన్వయము. (Synthesis) అను త్రిస్థాయిని తార్కికబుద్ధి వెలుగును. వీనిలో నారదముని ప్రేరితమగు వికల్పము ప్రముఖము. పూర్వపక్షము లేనిదే యడుగు ముందునకు నడువదు. స్తబ్ధత జెంది నిర్జీవవంతమగు ప్రమాదము వాటిల్లును. తార్కికశక్తిని సానబెట్టునది వికల్పమే. బ్రహ్మమానసపుత్రుని, నీ మహావ్యక్తి కే కీగా నెఱింగినవారు బుద్ధియోగమున నుత్తీర్ణులగుదురు. వారే విజ్ఞానమార్గమున వికసించి "ఏకంసాంఖ్యంచ యోగంచ యః పశ్యతి సపశ్యతి" యనినట్లు తత్త్వము నెఱింగినవా రగుదురు. ఇట్టి మానసిక యుద్ధమున కాటపట్టయి యున్న మనోవైకల్యములను (Mental Conflicts) విరోధించు మార్గమును దర్శింపఁజేయగలుగుటచేతనే నిద్దానికి సాంఖ్యశాస్త్రమను రూఢినామ మేర్పడుచున్నది. ఇది పఠించి మననము చేసిన బెక్కుసంశయములు మంచువలె కరంగు నటన నున్నిందేహము. ఈకృషి యంతయు ప్రకృతిజన్య సంక్షోభములను వైరుధ్యములను (Conflicts) సార్థకముగ గ్రహించి యన్వ

యించి తుద కధిగమింప (Overcome, Resolve, assimilate) గలుగు జ్ఞానసంపాదనకొఱ కని వేఱ జెప్పనక్కఱ లేదు. అటుపైన "జ్ఞానం విజ్ఞానసహితం యద్జ్ఞాత్వా మోక్ష్యసేఽశుభాత్" యన్నటుల నిశ్చలజ్ఞానజనితభక్తి సిద్ధించును. నారద భక్తిసూత్రముల కును పరిణామ సాంఖ్యమునకును సాన్నిధ్యము గ్రాహ్యము.

సాంఖ్యదర్శనమును నవయుగమున నాంధ్రలోకమునకు జారిత్రాత్మిక పరిశోధనల సమకూర్చి యీయఁగలుగుట ప్రశంసనీయము. సాంఖ్యములోని తత్వములు, ఉపనిషత్తులందును వినబడుచున్నను వీని సంజ్ఞార్థములలో భేదముండును. కాలానుగుణముగ నొకేపదమునకు సాంకేతికము మార్పు జెందును. ఇదియు శబ్దవిజ్ఞాన పరిణామకృతము. ఇవి క్లుప్తముగా ముఖబంధమున (పు 4 to 7) సూచితములు. ఇంతకుమించి ముఖబంధమున మూడవభాగ (పు 7 to 10) మితర దర్శనముల సామ్యవైషమ్యముల నొకించుక విరళముగా జర్చించిన బాగుండు నని తోచెడిది. ఇందు ముఖ్యముగా 1 మొదలు 12 ప్రశ్నలను గుఱించి స్వల్పముగా పర్యవసానము లుదహరింపఁబడినవి. గాని యందులకు గారణ ప్రసంగముగాని తత్వతః యున్లెందులకు గావలసెనో పూర్వసంబంధ నిరూపణముగాని (Context) వాని కాధారముగ దీసికొనఁబడిన సాధికారవాక్యములుగాని తెలుపఁబడలేదు ఉదాహరణమునకు 12 ప్రశ్నలో, "కాపిలదర్శనమునకు నిరీశ్వరసాంఖ్యమనియు పాతంజల దర్శనమునకు సేశ్వర సాంఖ్యమనియు వ్యవహారము" అని వ్రాయబడినది. గాని మాక్సుమూలరు దొరవారన్నటుల (Maxmuller) నీ వ్యత్యాసము సర్వతోముఖము కాదు. సేశ్వరసాంఖ్యులు కపిలాచార్యానుయాయులందును గలరని ప్రతీతి. "సిద్ధానాం కపిలోమునిః" అని గీత (1-26) నిరీశ్వర వాదిని చేర్చియుండదు. లేదా, లౌకికముగా బౌద్ధాచార్యుని

విష్ణువున కవతారమని నటుల (బుద్ధః కలికి రేవచ) కపిలమునికిని సిద్ధత్వము సిద్ధింపజేయగలిగినచో సేశ్వరనిరీశ్వర సాంప్రదాయములకు భేదమే లుప్తమగును. "చాతుర్వర్ణ్యం మయాసృష్టం" (గీ 4-13) అని బోధించి వర్ణాశ్రమధర్మముల నిరూపించి "శ్రేయాన్ స్వధర్మోవిగుణః" (గీ 3-35) అని శాసించి "ఏవం ప్రవర్తితంచక్రం నానువర్తయతీహ యః" (గీ. 3-16) దీనికి వాని జన్మము వ్యతిరేకించినచో వృథా యని నిందించి తుదకు "సర్వధర్మాన్ పరిత్యజ్య" అని సాహసముతో ప్రబోధము చేయగలిగినంత తార్కిక వైషమ్య సమన్వయశక్తి భగవద్గీతకు జెల్లినదిగాని యందులకు పునాది బెడ్డలలో నిమిడియున్న సాంఖ్య తత్త్వముల కైకైక దృష్టి చాలకపోయి యుండవచ్చును. సాంఖ్యతత్త్వ కౌముది వంటి వెన్నెల వెలుఁగులు వృద్ధియగుటవలననే సంపూర్ణసమన్వయవిధానము గీతాముఖమున గల్గిన యావశ్యకత యని రూఢమగుచున్నది.

కపిలసాంఖ్యులందఱు నిరీశ్వరవాదులు కాకపోవచ్చును, పాతంజలీయులలోను గొందరు నిరీశ్వరయోగు లుండవచ్చును, సామాన్య సూత్రముల కెల్లప్పుడును భిన్నోదాహరణము లుండుట సహజము. మీమాంసకులు కర్మబద్ధులయి జైమినిసిద్ధాంతము ననుసరించి యపూర్వఫలము నొందుటలో నీశ్వరాపేక్ష వర్జింప గలుగుదురు. విరక్తవాద మవలంబించిన వేదాంతులలోను, భక్తాగ్రేసరు లుండుట యరుదుగాదు. ప్రాథమికసంగ్రహగ్రంథములలో (Elementary text books) సూచింపఁబడు విధులు సర్వతోముఖముగ వర్తిల్లునటుల గనుపించును. దీనికి వైషమ్యము లుగ్గడించుట పూర్ణవిజ్ఞానమున కవసరము. సృష్టివైచిత్ర్యములలో ననేకత్వమెట్లు పరిఢవిల్లునో మనుజ మానసిక వికాసములోను బహుత్వ పరిణామము తప్పదు. తారతమ్యములు గణించు మార్గము సాంఖ్య

ములో ముఖ్యమయినను విభేదములు మాత్ర మసంఖ్యాకము లని మెఱువరాదు. వీని పరస్పర సంబంధములును వైరుధ్యములును సాంఖ్యులు తత్త్వభేదముల సాధనముతో గ్రహింతురు. వేదాంతులు సాంఖ్యతత్త్వముల నతిరేకించి వివర్తవాద సహాయముతో నద్వైత సిద్ధికొఱకు బాటుపడుదురు. యోగులు పాతంజల కైవల్యము నొందుటకును సాధన సల్పుదురు. ఈ విధాన మిశ్రమములచే పెక్కు మతములేర్పడినవి ఇందుకు భేదశ్రుతులు అభేద శ్రుతులు భేదాభేదశ్రుతులు వ్యాఖ్యానము లెన్నియో బయలుదేరినవి. సాంఖ్యకారికలును నీ మిశ్రమ వ్యవసాయమునకు దూరముగాను, యజ్ఞాదికములు హింసాయుతములని యంతకంటె శ్రేష్ఠతర సాధనమని చెప్పుటచే (2వ కారిక) పూర్వమీమాంసాదర్శనము ఖండితమగును. ప్రధానవికార పురుష భేద వివేకము అమృతభావము. మానసికవృత్తి భేదములు నాయా కారణ కార్యసంబంధములను పాశ్చాత్యతత్త్వ పరిశీలన యుగమునకు జాలకాలము క్రిందట, కపిలసాంఖ్య దర్శనమున నిరూపింపఁబడినవి. ప్రకృతిజన్య పరిణామసూత్ర మవలంబించిన మతములు సాంఖ్య దర్శన ప్రాప్తము లనుటలో బొఱపాటుండదు. గ్రంథమునందాంధ్రీకరించబడిన కారికాస్వరూపము ప్రాచీనమనుటలో సందేహము లేదు. 72 కారికలు నీ యాకారమున సాంప్రదాయ సిద్ధముగ 1500 సంవత్సరములకు బూర్వమునుండి వాడుకలో నుండినటుల నాధారములు గలవు. వీని ననువదించుటలోను టిప్పణములందును విశేష పరిశ్రమ చేసి మిక్కిలి సూక్ష్మవిషయములను గూడ విపులముగను గ్రాహ్యము లగునటులను ప్రబోధము సల్పిన గ్రంథకర్తలాంధ్రలోకమున కపూర్వ విజ్ఞానదాన మొసంగి రనుట యతిశయోక్తి కాదు. ఇందుల కెల్లరు కృతజ్ఞులు.

ఆధార గ్రంథముల పట్టికలో 1810, 1822, 1856, 1887 మున్నగు ప్రాచీన ప్రచురణములు సూచింపబడినవి. సామాన్య

ముగా సూత్రయుగము దర్శనప్రతిష్ఠయైన కొలది కాలమునకు సంఘ
టించిన దనినచో ననుభవ విరుద్ధము కాదు. శ్రుతి మంత్ర బ్రాహ్మణ
ఆరణ్యక, ఉపనిషత్, సూత్ర కాలముల కొంతవఱకు వేఱుజేయుటకు
వీలుండును. సూత్రానంతరము కారికలు స్మృతివిశేషములు చందో
బద్ధ శ్లోకపూర్వకములై యుండును. గీతయందలి యనుష్టుప్ ఛందము
వంటి సులభ మనోహర గమనిక కారికలందు గన్పింపదు. అయినను
సూత్రప్రమాణము కారికలలో లేదనుకొనుటయు సరికాదు. వృత్తి
పరిపూర్ణత లేకున్నను స్మృతి సౌకర్య చిహ్నముగా నీ వాక్యములు
చర్చింప వీలుగల్గినది,

శ్లో॥ వత్సవివృద్ధినిమిత్తం క్షీరస్య ప్రవృత్తిరజ్ఞస్య ।
పురుషవిమోక్షనిమిత్తం తథా ప్రవృత్తిః ప్రధానస్య ॥57॥

క్షీరమువంటి యచేతన ప్రవృత్తి దూడ యను పరప్రయోజ
నకర మెట్లగుచున్నదో యట్లే ప్రకృతియును, పురుష మోక్షసాధ
నము కావచ్చును. ఇందిమిడియున్న వాదప్రతివాదములు గ్రాహ్య
ములు. క్షీరప్రవృత్తియు, ప్రధాన ప్రవర్తనమును నీశ్వరాధిష్ఠితము
లనకూడదా యనిన నా యీశ్వరేచ్ఛకు స్వార్థముగాని కారుణ్యము
కాని మూలము కావలెను. నిష్కాముడగు పరమేశ్వరునకు స్వార్థము
దూరము. కరుణయా యనినచో, సృష్టికిపూర్వము శరీరేంద్రియ
సంబంధము లేనప్పుడు దుఃఖమేది? మోక్షమెందులకు? లేక కృప
యాసృష్టి: 'సృష్ట్వా దుఃఖం తన్నివారణార్థం కృపఇతి పరస్పరా
శ్రయదోషం, మరియు సృష్టిలో దుఃఖము లేకుండ నెందులకు జేయ
లేదు? వారివారి కర్మ కారణమందురా? ఈ కర్మల నీశ్వరు డధిష్ఠిం
చెనా, లేదా? ఈశ్వరాధిష్ఠానము లేనిదే యచేతనమగు కర్మచే
సహజప్రవృత్తి గలుగనేరదు. శరీరాదు లుద్భవించనిది దుఃఖస్థా

నము లేదు. కాగా కర్మల నధిష్ఠించి శరీరాదుల సృజించి జీవులకు దుఃఖమును గల్పించి పిమ్మట దయచే నా దుఃఖముల దొలగించుట కన్న మొదటనే కర్మ నధిష్ఠింపకుండుట యుక్తముగదా? (pp 111 – 112) ఇట్లీశ్వరా ధ్వర్యమును నిరోధించి యచేతనమగు ప్రకృతి ప్రవర్తించునను పక్షమున స్వార్థముగాని కారుణ్యముగాని యవసరము లేదు. అచేతన ప్రవృత్తికి పరోపకారమే ఫలము. కాన నది యుపపన్నము గావచ్చును కావున వత్సవివృద్ధికి క్షీరమువలె పురుషవిమోచనము కొఱకు ప్రకృతి ప్రవర్తింపవచ్చునని నిరూపింపఁబడినది. కాని యిందులకు భిన్నమగు బంధకారణమును ప్రకృతియే యని మఱువరాదు. తార్కిక మూలసూత్రమునుబట్టి విరుద్ధము శంకించుచుండవలయును. ఇఁక ప్రసిద్ధ సాంఖ్యోపమాలంకారము మాత్ర ముదహరించెదను.

శ్లో॥ రంగస్య దర్శయిత్వానివర్తతే యథా నర్తకీ నృత్యాత్।
పురుషస్యతథాఽత్మానం ప్రకాశ్యనివర్తతే ప్రకృతిః॥59॥

సభ్యుల యెదుట నృత్యము చేసిన వేశ్యవలె ప్రకృతి పురుషునికి తాదాత్మ్యము ప్రదర్శించి వెడలిపోవును. ఫలసిద్ధియైన వెనుక నివృత్తి గలుగును. ఇట్లనేకానుభవవేద్యములగు నిదర్శనములతో విరాజిల్లుచుండిన కపిలసాంఖ్య దర్శనము సులభశైలిలో దెలుఁగున బ్రచురింప గలుగుట ముదావహము.


టిప్పణమునం దచ్చటచ్చట నాధారగ్రంథసూచన లుండినను నేయే ప్రసంగ సందర్భమున కేయాధారము మనస్సులో నుంచుకొని యుండిరో విపులముగా నుగ్గడించ లేదు. ఉ॥ అచేతనములకు సప్రయోజన ప్రవృత్తి కలదను విషయము పాశ్చాత్య దర్శనములందును

(Schopenhaur, Hordemann) మున్నగు వారిచేతను సమర్థించ బడినవి" (p 191) ఇట్టి సాధారణ భావములకు గ్రంథము పుటసహితముగా నచ్చటచ్చటనే యిచ్చినచో బరిశీలనకృషికి సాహాయ్యమొనర్చును.

షడ్దర్శనములలో బునాది యనదగు కపిల సాంఖ్యమునకు, తదాపి రామానుజీయభాష్యాదరణీయ మగు పరిణామసిద్ధాంతమునకు పాశ్చాత్య నూతనభావ సమర్థనమున కుపకరించు తత్వకౌముదిచే భావిప్రపంచ సమస్యలు శాంతియుతముగ సమర్థించుట కవకాశము గలుగునా యని యూహింపుచు గ్రంథసహాయముచే నఖిలమానవ సౌభ్రాతృత్వమును తార్కిక మానవత్వమును (Dialectcal Humanism) నూతన దర్శనముపై నాధారపడునట్లు కృషిసలుపుట కాంధ్రులు స్నాతకదీక్ష వహించగలరని నమ్ముచున్నాను.

---

# విస్మృత-కవికావ్య-చింతామణి



(ఈయుణ్ణి వేంకటవీరరాఘవాచార్యులు, యం. ఏ.)

— కాకినాడ —

సారస్వతక్షేత్రమునఁ గృషిచేయుకర్షకుల యత్శ్రద్ధవలన సంస్కృతవాఙ్మయమున విస్మృతములు, ఉత్సన్నములు, నామమాత్ర జ్ఞాతములు నగుకృతికల్పకములు వందలకొలఁది కలవని సాహిత్య గవేషణనిరతులవ్యాసంగములనుబట్టి తెలియుచున్నది. విస్మృతులు, నామమాత్రజ్ఞాతులు నగు నుత్తమసంస్కృతకవులుకూడఁ బగళ్శతము గా నున్నారు. మఱుఁగుపడిన యట్టికావ్యములను, కవులను గూర్చిన విషయములు రసికవినోదమునకై యిట నివేదింపఁబడును.

౧. సభ్యకంఠాభరణము :—

కవి నామరహితమగు పైగ్రంథము సుభాషితకోశమని తోఁచెడిని. ఉత్సన్నకల్పమగు నీకృతినుండి యీారొక్క శ్లోకముమాత్రము హరిభాస్కరుని "పద్యామృతతరంగిణి" లో లభించుచున్నది.

1. నింబాన్యోక్తి :—

'యది చన్దనచమ్పకామ్రవల్లీ-
వనజన్మా సహభూశ్చ కేతకానామ్,
అమృతోపచిత స్తథాపి మాత
ర్నహి నిమ్బో (నిజ) నిమ్బతాం జహాతి.'

—(పద్యా. త. IV. ౫౮౦ ప. – 'సభ్యకణ్ఠాభరణాత్')

పైపద్యమున కనురూపమగు నీక్రిందిశ్లోకము గనఁదగును:

'శర్కరాశతభారేణ నిమ్బవృక్ష ఉపార్జితః,
పయసా సిఞ్చితస్యాపి న నిమ్బో మధురాయతే.'

సూక్తిసుందరమున నీక్రింది నాలుగుశ్లోకములును సభ్యకణ్ఠాభరణమునుండి యుదాహరింపఁబడినవి:—

2. రాజమిళనవర్ణనము:—

శా. 'క్షుత్క్షామార్భక సమ్భ్రమోక్తినిగడైః
కిర్మీరితా సర్వతో
భార్యాక్రన్దితశఙ్కుకీలితహృదో
గచ్ఛామ్యదుత్వం గతాః,
ప్రభ్రష్టాః పదతః కదాపి న హి యే
తేఽద్య త్వదీయైర్గుణై
రాకృష్టా విదుషాం వరా వయ మహో!
త్వాం ద్రష్టుమభ్యాగతాః.'
—(సుభాషితరత్నభాణ్డాగారమ్, III. 105 పు. ౧ ప.)

3. శా. 'కల్యాణం భవతాం, యశః ప్రసరతాం,
ధర్మః సదా వర్ధతాం,
సంపత్తిః ప్రథతాం, ప్రజా ప్రణమతాం,
శత్రుక్షయో జాయతామ్,
వాక్యం సంవదతాం, వపుః ప్రభవతాం,
లక్ష్మీపతిః ప్రీయతాం,
ఆయుష్టే శరదాం శతం విజయతాం
భానాయుదీర్ఘాయుషే.'
—(సు. ర. భా. III. 116 పు. ౨౩ ప.)

౪. శా. 'దృష్ట్వైవాఙ్కుశముద్రయా నిగడితో
దారిద్ర్యదన్తావలో
వాచా సున్దరయార్చయా మమ కృతో
గఙ్గావగాహోత్సవః,
అభ్యుత్థానసమస్క్రియార్ఘఘటనై
ర్మానోఽపి దానోత్తరో
లీలేయం భవతో వయన్తు విమహాం
మూర్ధానమధ్యాసితాః',
—(సు. ర. భా. III. 116 పు. ౨౭౮ ప.)

౫. శా. 'పద్మా సద్మని కేశవస్య గహనే
రత్నాని రత్నాకరే,
హేమాద్రిర్హిమసానునా వ్యవహితః
స్వర్గే సురాణాం తరుః,
జమ్బూద్వీపధరాసు భూమిపతయో
జామ్బూనదైర్దుర్మదా
స్త్వం తావత్ సకలాస్తథాఽపి సులభో
భాగ్యైర్ద్విజానామిహ.'
(—సు. ర. భా. III. 116 పు. ౨౭౯ ప.)
(సూ. ము. 1-2 పు. ౧౮ ప. 'ఏతే సభ్యకణ్ఠాభరణాత్')

సభ్యకంఠాభరణకర్తనామము తెలియదు. పై పద్యము లైదును సభ్యకంఠాభరణకర్తయే రచించెనో, లేక యితరకవుల పద్యముల నీతఁడు తనకోశమున నుదాహరించుకొనెనో తెలియదు.

౨. అన్యోక్తికంఠాభరణము: చంద్రచూడరచితము :—

చంద్రచూడుఁడు పైసూక్తికోశమును సంధాన మొనర్చెనో, లేక స్వయముగా నిర్మించెనో తెలియదు. భట్టపురుషోత్తముఁ డీతని జనకుఁడు. పైకృతినే కాక చంద్రచూడుఁడు † 'ప్రస్తావచింతామణి' యను సుభాషితకోశమును, 'కార్తవీర్యోదయము, ‡ చంద్రశేఖర వివాహము' * అను కావ్యములను గూడ రచించెను.

---

† నామసామ్యము గలయీ క్రింది గ్రంథకర్తలకంటె మన చంద్రచూడుఁడు భిన్నుఁడని యెఱుఁగవలెను. (1) ఆచారసారము (ఆ. రత్నము) ను రచించిన చంద్రమౌళి (2) చన్ద్రశేఖరుఁడు: ధర్మవివేకకర్త. (3) చంద్రశేఖరుఁడు: పురశ్చరణదీపికా కర్త. (4) మహామహోపాధ్యాయ, చంద్రశేఖరుఁడు: స్మృతిప్రదీపకర్త. (5) చంద్రశేఖర వాచస్పతి: విద్యాభూషణునితనయుఁడును, ద్వైతనిర్ణయ (=నిర్ణయ సంగ్రహ) ధర్మదీపికా (=స్మృతిదీపికా) స్మృతిసారసంగ్రహములకుఁ గర్త. (6) చంద్రశేఖరశర్మ: దుర్గభంజన (=సంకల్పస్మృతిదుర్గభంజన) ము. (7) చంద్రచూడభట్టు (=చంద్రశేఖరశర్మ): ఉమాపతికి (ఉమణభట్టునకు) తనయుఁడు; ధర్మేశ్వరునికి (=ధర్మభట్టపౌరాణికునకు) పౌత్రుఁడునగు నీతని కాలము క్రీ. 1575-1650 ఈతనికృతులు – కాలదివాకరము; కాలసిద్ధాంతనిర్ణయము; గృహవాస్తునిర్ణయము; పాకయజ్ఞనిర్ణయము, పిండపితృయజ్ఞప్రయోగము, శ్రాద్ధనిర్ణయము, సంస్కారనిర్ణయము (=చన్ద్రచూడీయము)

‡ దీని మాతృక బికనేర్ మహారాజభవనమునందలి గ్రంథాలయమునఁ గలదు.

(R. L. Mitra : 'Catalogue of Skt. Mss in the Library of H. H. the Maharaja of Bikaner' - No. 296. Calcutta, 1880.

Also 'Kavya Volume' of the Catalogue of Skt. Mss of the Calcutta Skt. College – 1904. Ref. No. 13)

* 'List of Mss. of Fort William' – Asiatic Society of Bengal Calcutta.

"ప్రస్తావచింతామణి" వ్రాఁతప్రతి జర్మనీ దేశమున బెర్లిన్ నగరము నందలి ప్రాచ్యగ్రంథనిలయమునఁ గలదు. ఆ గ్రంథమును గూర్చిన విశేషములు డాక్టర్ వేబర్ (Dr. Weber) కూర్చిన లిఖితగ్రంథ వర్ణనాత్మకసూచికయందుఁ గలవు.

కవీంద్రవచనసముచ్చయము, సదుక్తికర్ణామృతము, సూక్తిముక్తావళి, శార్‌ఙ్గధరపద్ధతి, సుభాషితావళి, అనుప్రాప్తసుభాషిత కోశములందు చంద్రచూడునిశ్లోకము లెవ్వియు నుల్లేఖింపఁబడ లేదు. ఈకవిరచనలుగా సూక్తిసుందరమున నేఁడును, పద్యవేణిలో రెండును, రసికజీవనమున నొకటియు, సుభాషితసారసముచ్చయమున నొకటియు, పద్యామృతతరంగిణియందు రెండును పద్యములుదాహరింపఁ బడినవి. మఱియు, చంద్రచూడుఁసుభాషితకోశములు రెంటినుండియు నాల్గుశ్లోకములు పద్యామృతతరంగిణియం దుల్లేఖింపఁ బడినవి. పద్యామృతతరంగిణీరచనాకాలము క్రీ. 1673 అగుటచే చంద్రచూడుఁ డింతకంటెఁ బూర్వుఁడని నిర్ణయింపఁ దగును; కాని యెంతపూర్వుఁడో, అనఁగా నాతనికాలమునకుఁ బూర్వావధి యేదియో నిర్ణయింప నాధారములు లేవు.

చంద్రశేఖరకవిశ్లోక మొక్కటి పద్యామృతతరంగిణి (11 ప.) యందును, పద్యవేణి (24 ప.) యందును నుదాహరింపఁబడినది ఈతఁడును, పై చంద్రచూడుఁడు నభిన్నులే కావచ్చును; కాని, దీనిఁ నిర్ణయించుటకుఁ బ్రమాణమేదియు లేదు.

అన్యోక్తికంఠాభరణమునుండి కవిపేరెత్తక, పద్యామృత తరంగిణియం దీక్రిందిపద్యములు రెండు నుదాహరింపఁ బడినవి:—

6. పనసవృక్షముపై నన్యోక్తి (దుర్జననింద):

"ఆమన్త్రణా సురభిణా మరుతా కృతా దా,
దత్తం ఫలం చ పురతః కటు కణ్టకాఖ్య (ఢ్య) మ్,
భగ్నం ముఖం విముఖతా చ తతః శుకానాం,
రాజ్ఞాం పురః పనస! కీర్తిరియం తవైవ."

—(పద్యా. త. 56 పు. ౨౩౭ ప. — 'అన్యోక్తికణ్ఠాభరణాత్')

7. పలాశము (మోదుగుచెట్టు) పై నన్యాపదేశము:
(మహాపదవియందున్నను అల్పుఁడు ఘనకార్యములను
జేయలేఁడు.)

"గుచ్ఛాన్ పౌష్పా నచ్ఛమాణిక్యశోభాన్,
స్వర్ణాలీభిర్వీక్ష్య సమ్యగ్జ్వలితః,
ఇన్ద్రోద్యానే స్థాపితో రత్నవేదీ్యాం
కామాన్ దుగ్ధే కుత్ర ముగ్ధే పలాశః?"

—(పద్యా. త. 58 పు. ౨౩౮ ప. — 'అన్యోక్తికణ్ఠాభరణాత్')

3. ప్రస్తావచింతామణి: చంద్రచూడుఁడు:—

పై సుభాషితకోశమునఁ గవి ప్రస్తావోచితములగు పద్యరత్నములను స్వకీయపరకీయకావ్యములనుండి సంధానము చేసియుండును. లేక వేదాంతదేశికులసుభాషితనీవి, వేంకటాధ్వరికృతసుభాషితకౌస్తుభములయందువలెఁ బై సూక్తికోశమునందును చంద్రచూడుని వే వివిధాంశములపై రచింపఁబడిన ప్రాస్తావికశ్లోకములు సంగ్రహింపఁబడి యుండును. ఈకోశమునుండి యీ క్రింది రెండుపద్యములు మాత్రము కవినామధరపీఠములుగా "పద్యామృతతరంగిణి"లో నుదాహృతములై యున్నవి:

8. రోమావళీవర్ణనము:—

"గమ్భీరనాభీసరసో గృహీతా,
రోమాలిశైవాలలతోపభోక్తుమ్,
ఉరోజచక్రాఙ్గయుగేన మన్యే,
ముఖేన్దుమాలోక్య తథైవ ముక్తా."

—పద్యా. త. 39 పు. ౧౫౫ ప. —('ప్రస్తావచిన్తామణేః')

9. సమర్థుఁడగు రాజపుంగవుని పరిపాలనము :—

"సాఙ్కర్యం హన్త జాతేర్న భవతి, విషయో —
పస్థితి స్త్వాదిపూర్ణానాం,
హేత్వాభాసాః ప్రమత్తే వ్యధికరణతయా౽
వస్థితిః కాన నేష్టు,
ధూమాద్యత్రానుమానం ప్రసరతి పరతః
పర్వతే వహ్నిరస్తీ—
త్యాశ్వస్యోద్యత్కుతర్కా వ్యభిచరతి మతిః
సాధనవ్యాప్త్యబాధా."

—(పద్యా. త. 16 పు. ౪౫ ప. —'ప్రస్తావచిన్తామణేః')

పై పద్యమునందలి తర్కపరిభాషాపదచమత్కారమును గమనింపఁదగును. ఇంకను సుభాషితకోశములం దుదాహరింపఁబడిన చంద్రచూడునికవితాశకలము లిట నుల్లేఖింపఁబడును:

10. ప్రతాపవర్ణనము:—

శా. "కాన్తారే జలసృక్షవైరిణి ముహు
స్త్వద్వైరివాహాఽఽభువో,
ఛాయై రాక్షలలోచనైః ప్రతిపదం
రుద్ధక్రమాశ్చఙ్కి మే,

పృథ్వీచన్ద్రరుచే పటచ్చరదశా-
సంఘట్టదీప్తప్రభం,
నిష్ప్రత్యఞ్జలిసఞ్చితాశ్రుభిరలం
యుష్మత్ప్రతాపానలమ్.' *

11. "కాష్ఠానుషఙ్గాత్ పరివర్ధమానే,
జాగ్రత్ప్రతాపజ్వలనే త్వదీయే,
శ్రీ కార్తవీర్య! ప్రసభం పతన్తి
ప్రత్యర్థిపృథ్వీపతయః పతఙ్గాః." *
—'చన్ద్రచూడస్యైతౌ' (సూక్తిసుందరము - 25 పు. ౧౩-౧౪ ప.)

12. ప్రభుకీర్తి, శత్రురాజమహిషులు:—

(అ) శా. 'త్వత్తేజఃప్రతిభాభయాదపసృతాః
ప్రత్యర్థిభూభృత్ స్త్రియః,
కాన్తారే ఘనకణ్టకిద్రుమవన-
వ్యస్తప్రయుక్తామ్బరాః,
ఆర్యాణాం పురతస్త్రపాపరవశా
గచ్ఛేయురేతాః కథం,
క్షౌమాకారతయా న చేత్ పరిణమేత్
తత్రావకీర్ణం యశః' * —(సూ. సు. 22 పు. ౭౯ ప.)

(భావము:— మహాప్రభూ, దుర్నిరీక్ష్య మగు నీ తేజఃపుంజమునకు దిగ్భ్రమనొంది నీశత్రురాజస్త్రీ లడవులపాలైరి. సాంద్రారణ్యములలో దట్టముగానున్న కంటకవృక్షములవలన వారివస్త్రములు తొలఁగఁగా, ధవళమగు నీకీర్తి యను పట్టువస్త్రమే వారికి మానసంరక్షకము కానిచో వివస్త్రలగువారు పెద్దలకంటఁ బడుటెట్లు?)

---

* పై 10-12 పద్యములు మూఁడును 'కార్తవీర్యవిజయము' నందలివి కావచ్చును.

13. (అ) శా. 'చన్ద్రశ్చన్దనమిన్దు రిన్దురమణాం
పీయూష మీశాదయో,
విశ్వస్యోపకృతావనేన మహతా
తే తేఽవతారా ధృతాః,
ఏతద్ యత్ర న విద్యతే త్రిభువనే
న స్థానమేవం విధం,
జానే జఙ్గమపారిజాతసగుణం
బ్రహ్మైవ పూర్ణం యశః'

-(సూ. సు. 22 పు. ౯౦ ప.)

14. (ఇ) శా. 'చన్ద్రాద్ రూప్యకమణ్డలోః సముదయద్
గౌరాంశుగఙ్గాజలైః,
జ్యోత్స్నాచన్దనచర్చనైర్వికసితై-
స్తారాప్రసూనైరపి,
ఏతద్విష్ణుపదం కిమిచ్ఛతి భవత్-
కీర్తిర్మహాభోగినీ,
పూజాపూర్తివిధాయిలక్ష్మతులసీ-
ధామ్నా కదాఽన్విష్యతి?'

-(స్థూ. సు. 22 పు. ౯౧ ప.)

15. (ఈ) శా. 'గఙ్గాసాగరసఙ్గమే కృతశత-
స్నానా బదర్యాశ్రమే,
స్థిత్వాసౌ పరిధాయ తద్గుణమయం
శ్వేతం ధుకూలం పునః,
బ్రాహ్మం వైష్ణవ మైన్ద్ర మైశ్వరమపి
స్థానం స్పృశన్తీ ముహుః,

కాన్తిస్తే పతిదేవతా యుగశతం
దీర్ఘాయురాకాఙ్క్షతి.'
—'ఏతే చన్ద్రచూడస్య' (సూ. ము. ౯౨ ప.)

16. ఖడ్గవర్ణనము:—
స్రగ్ధరా. 'చూడాపీడాభిరామః స్ఫురదురుమణిభి
రుద్రికా కల్పసూత్రై-
ర్దోర్దణ్డః కుణ్డలీన్ద్రస్తవ జయతి జగ-
న్మణ్డలాధార ఏమః,
క్షీరభ్రాన్త్యారికీర్తిం సపది సముదితాం
పాతుకామః ప్రసర్ప-
జ్జిహ్వాముచ్చైః కిమేనాం చపలయతి చమత్-
కారిణీం ఖడ్గధారామ్.'
—(సూ. ము. 36 పు. ౧౩౯ ప. — 'చన్ద్రచూడస్య.')

ఈ క్రిందిపద్యములు రెండును చంద్రచూడరచితములుగా 'పద్యవేణి' లో లభించుచున్నవి:

17. కావ్యప్రశంస:—
'చిత్రేణ వర్ణనిచయేన విరోచమానం,
శుద్ధోజ్జ్వలైరపిగుణైః కృతగాఢబన్ధమ్,
సహోయముత్కా—వ (వ్య?) విధేః (?) ప్రథితం నిదానం (?)
కావ్యం వితానమివ కస్య న తాపశాన్త్యై'
(ప. వే. 224 పు. ౭౮౦ ప. — 'చన్ద్రచూడస్య')

18. చంద్రునిలోనియంకము:—
శా. 'సూర్యేఽస్తం సముపాగతే సఖి పురః
పశ్యేద మస్యోన్నతం,

నీచైరమ్బుజమాననం విదధతీ
మిత్రప్రియా మ్లాయతి,
పూర్ణస్యాపి కుముద్వతీపరిచిత-
స్యాప్యస్య శీతద్యుతే-
ర్యత్తస్యాం స్వకరార్పణం తదధునా
లగ్నో ముఖే కాలిమా.’

—(ప. వే. 169 పు. ౫౯౦ ప. –‘చన్ద్రచూడస్య’; సుభాషిత
సారసముచ్చయము, ౨౫౪ ప.)

గదాధరుని ‘రసికజీవనము’ న నుల్లేఖింపఁబడిన చంద్రచూడుని పద్య మొక్కటియు నిట నొసఁగఁ బడును:—

19. సూర్యకిరణవర్ణనము:—

స్ర. ‘సిన్దూరాణీవ సీదత్కృపణకులవధూ-
మూర్ధ్ని యే సంచరన్తః,
ప్రేక్ష్యన్తే దిక్షు శైలాః శిఖరభువి లస-
త్పద్మరాగాఙ్కురా యైః,
ధున్వన్తే ధ్వాన్తధారాః సహదురితచయై-
ర్దూరదృశ్యాః సుదృశ్యాః,
పాన్తు త్వాం పద్మబన్ధోరకరుణకిరణాః
పూరణాః పద్మబన్ధోః.’

—(ర. జీ. I. 4 పు ౫౩ ప. –‘చన్ద్రచూడస్య’:
సు. ర. భా. I. 29 పు. ౧౯ ప)

ఇఁక, పద్యామృతతరంగిణిలో చంద్రచూడునిరచనములుగాఁ జేర్కొనఁబడిన రెండు శ్లోకము లీక్రింద నుదాహరింపఁబడును.

20. యమునానదీమహిమ:—

స్ర. 'ఘత్రప్రోన్మత్తకణ్ఠానపతితమపి
క్రవ్యకణ్ఠాలఖణ్డామ్,
తస్యావశ్యం వయస్యా భవతి సురపతేః
స్వఃస్థలే కిం న వశ్యా,
పాపధ్వంసాయ హాలాహలమమృతమిదం
పుణ్యసంవర్ధనార్థం,
హన్యాదన్యాయమూలం భగవతి యమునే!
వారి కూలఙ్కషం తే.'
—(పద్యా. త. 12 పు. ౪౪ ప. —'చన్ద్రచూడస్య')

21. కీర్తనరూపభక్తిః:—

'హరినామ హేమ సులభం
సుప్రేమోత్తమతమం రత్నమ్,
సులభో మానసశిల్పీ
కణ్ఠాభరణం కుతో న కురుషే తత్.'
—(పద్యా. త. 65 పు. ౨౬౭ ప. — "చన్ద్రచూడస్య")

౪. చంద్రశేఖరకవి:—

చంద్రశేఖరనామకు లగుసంస్కృతకవు లెందఱో కలరు. అందు పద్యామృతతరంగిణిలో నుదాహరింపఁబడిన కవియొక్క వ్యక్తిత్వవిశేషముల నిర్ణయింప నాధారములు లేవు. ప్రమాణమును జూపలేము కాని యీతఁడును బాలోక్తచంద్రచూడుఁడు నొక్కఁడే కావచ్చును. ఈతనిరచనగా లభించినపద్య మొక్కటియు నిట నుదాహరింపఁబడును:

22. శివతాండవవర్ణనము :—

పృథ్వీ. 'తృతీయనయనోదరస్ఫుటకృపీటజన్మోద్భట-
స్ఫులిఙ్గపటలీమిషాన్నభసి కీర్ణపుష్పాంజలిః,
జటాపటకుటీతటీసురసరిత్తటీ కేలిభిః
శుభాయ నటనార్భటీ భవతు ధూర్జటీ జన్మనః'
—(పద్యా. త. ౧౧ ప. – పద్యవేణి. ౨౮ ప. 'చన్ద్రశేఖరస్య')

౫. సూక్తిరత్నాకరము:— సంధానకర్త ?

పైసూక్తిరత్నాకరమును గూర్చినకవిపేరు గాని, కాలము గాని తెలియుటలేదు. ఈ కోశమునుండి నాల్గు శ్లోకములుమాత్రము కవినామరహితములుగా 'సూక్తిముక్తావళి' లోఁ గ్రోడీకరింపఁబడినవి. సూక్తిముక్తావళి క్రీ. శ. 1258 (=శక. 1179) వ వత్సరమున, పింగళవత్సర చైత్రప్రతిపత్తిథి, ఆదివారమునాఁడు పూర్తి చేయఁబడిన ట్లీక్రిందిపద్యమును బట్టి తెలియుచున్నది:

"శాకేఽఙ్కాద్రీశ్వరపరిమితే, వత్సరే పిఙ్గళాఖ్యే,
చైత్రే మాసే, ప్రతిపది తిథౌ, వాసరే సప్తసప్తేః,
పృథ్వీం శాసత్యతులమహసా యాదవే కృష్ణరాజే,
జల్హాస్యార్థే వ్యరచి భిషజా భానునా సేయమిష్టా."
—(సూక్తిముక్తావళి, 463 శ్లో.)

దేవగిరినుండి రాజ్యపాలన మొనర్చిన యాదవవంశమునకుఁ జెందినకృష్ణరాజుకాలమున (క్రీ. 1247–50) పైసూక్తిముక్తావళి సంధానము చేయఁబడినది. సంధానకర్త వైద్యభానుఁ డనుకవిశేఖరుఁడు; ఈతఁ డారోహాకభగదత్తజల్హణునికృతిగా దీనిని గూర్చెనఁట. ఇందుదాహరింపఁబడుటచే సూక్తిరత్నాకరము క్రీ. 13 వ శతాబ్దమునకు బరము కాదని నిర్ణయింపఁజనును; 13 వ శతాబ్దిలో, తత్పూర్వశతాబ్దులలో యిది చెందియుండు ననుట సంభావ్యము.

సూక్తిరత్నాకర మత్సన్నప్రాయ మగుప్రాక్తనసుభాషిత సుధానిధి. ఇది యంతరించుటవలన వాఙ్మయమునకుఁగొప్పకొఱఁత కల్గిన దనఁదగును. దీనిలో మనము కని విని యెఱుఁగని కవిచంద్రుల నామములు, వారికృతిభూషణములనుండి యేర్చి కూర్చినపద్య రత్నములు నెన్ని యుదాహృతములో? ఇవన్నియు నష్టప్రాయము లైనవి.

నష్టశేషము లగుసూక్తిరత్నాకరము నందలిపద్యములు నాలుగు నీక్రింద నుల్లేఖింపఁ బడును:

(అ) అభిసారికావర్ణనము:—

23. 'అగ్రే ధను శ్శరకరః స్వయమస్తి కామః
పశ్చాత్ త్వరా శశధరోదయసంశయోత్థా,
ధ్వాన్తం దినాన్తవికసద్విభవం సమన్తాత్,
కిం కేవలా పధి వధూ ర్దయితాభిసారే.'

—(సూ. ము. 258 పు. ౧౧ ప., 'సూక్తిరత్నాకరాత్')

(ఆ) గ్రీష్మవర్ణనము:—

24. 'క్వాపి క్వాపి దిగన్తే, కుశధవళః కోఽపి కోఽపి ఘనలేశః,
తిగ్మద్యుతిదగ్ధానాం, తారాణాం భస్మవద్భాతి.'

—(సూ. ము. 213 పు. ౪ ప)

25. 'తతః ప్రావిరభూద్గ్రీష్మ స్తప న్వసుమతీమిమామ్,
సపిణ్డః కాలకూటస్య, స_ప్తజిహ్వస్య సోదరః.'

—(సూ. ము. 213 పు. ౨ ప)

26. 'తపనం బిభ్రదాకాశో జగత్ క్వాథవిశృఙ్ఖలమ్,
స్ఫురల్లలాటనయనం హారం నాటయతి స్ఫుటమ్.'

—(సూ. ము. 213 పు. 3 ప.)

పైమూఁడుపద్యములకుఁ జివర 'సూక్తిరత్నాకరాదేతే' అని యాకరసూచన కలదు.

౬. ద్రావిడ- గోపాలభట్టు (=గోపాలభట్ట-ద్రావిడ్)

గోపాలభట్టు హరివంశభట్టద్రావిడునితనయుఁడు; క్రిందఁ జేర్కొనఁబడు కేశవభట్టద్రావిడునిసోదరుఁడు. శుద్ధాద్వైతమత సిద్ధాంతస్థాపనాచార్యు లగువల్లభాచార్యునిసోదరుఁ డగువిఠ్ఠలేశ్వర కవియే కేశవభట్టునకు గురువు. కావున సోదరులగు గోపాల - కేశవ భట్టు లిరువురును క్రీ. శ. 1550–1600 ప్రాంతములకుఁ జెందిన విఠ్ఠలేశ్వరునికి సమకాలికు లగుట చే, వీరును క్రీ. 16 వ శతాబ్దమున నుత్తరార్ధమున జీవించియుండి రనఁదగును.

గోపాలభట్టు రచనలు:

(i) రసికరంజని (=భానుకరునిరసమంజరిపై వ్యాఖ్య)

(ii) రుద్రటునిశృంగారతిలకముపై వ్యాఖ్య.

(iii) మమ్మటునికావ్యప్రకాశమునకు వ్యాఖ్యను రచించిన గోపాలభట్టును రసికరంజనీకర్తయు నభిన్నులుగా నే తోఁచును. *

పై వ్యాఖ్య లేవియు ముద్రణభాగ్యము నందినట్లు తెలియదు.

౭. ద్రావిడ కేశవభట్టు: రసికసంజీవని:—

పూర్వోదాహృత ద్రావిడ- గోపాలభట్టునకు సోదరుఁడు, ద్రావిడహరివంశభట్టునకుఁ గుమారుఁడు నగు కేశవభట్టు విఠ్ఠలేశ్వరునిశిష్యుఁ డనియు, క్రీ. 16 వ శతకమున నుత్తరార్ధమున జీవించియుండు ననియుఁ బూర్వప్రకరణమునఁ జెప్పఁబడియే యుండెను

రసికసంజీవని యను మూఁడువిలాసములు గలసాహిత్య గ్రంథము నీతఁడు రచించెను. ఇందు మొదటివిలాసమున నవతరణి

* ఈయనరచనము లింకను Catalogus Catalogorum, 1వ భాగమునఁ జేర్కొనఁబడెను

కాంశములు, రెండవదానిలో నాయికాచర్య, మూఁడవదానిలో మాన, ప్రణయ, రాగ, శృంగారాదివిషయములు వివరింపఁబడెను. ఈగ్రంథమింకను సూర్యాలోకభాగ్యము నందలేదు.

౮. విఠ్ఠలేశ్వరకవి (=విఠ్ఠలదీక్షితులు)

పై కేశభట్టునకు గురువు విఠ్ఠలేశ్వరకవి. ఈయన బాలంభట్టునకుఁ బ్రపౌత్త్రుఁడు, లక్ష్మణభట్టునకుఁ బౌత్త్రుఁడు, శుద్ధాద్వైతమత స్థాపనాచార్యులగు వల్లభాచార్యునకు (క్రీ. 1479-1530) తనయుఁడు, గోపీనాథపండితున కనుఁజుఁడు. వల్లభాచార్యుల కనజుఁడు, మహావిద్వత్కవియగు అయోధ్యారామచంద్రభట్టు (జన్మ. క్రీ. 1484 ప్రాంతము). విఠ్ఠలేశ్వరునిజననకాలము క్రీ. 1515. ఈయనకు 'అగ్నికుమారుఁడు' అని నామాంతరము. † ఈయనకు గిరిధరుఁడు, రఘునాథుఁడు మొదలగుతనయులు లేఁడుగురు.

వీ రందఱు నాంధ్రులనియు, వీరివాసస్థానము నేఁటి పశ్చిమగోదావరీమండలమునందలికవిపండితావాసమగు 'కాకఅపట్టు' అనియు, వీరియింటిపేరు కంభంపాటివా రనియుఁ దెలియుచున్నది.

జనకునివలెనే విఠ్ఠలేశ్వరుఁడును మహావిద్వాంసుఁడే కాక బహుగ్రంథనిర్మాణనిపుణుఁడై ఖ్యాతినందెను. ఈయనకృతులలో ముఖ్యములు :

(అ) కృష్ణప్రేమామృతము. (కావ్యము)

(ఆ) యమునాష్టపది (లఘుకావ్యము)

(ఇ) రససర్వస్వము (సాహిత్యగ్రంథము)

(ఈ) రీతివృత్తిలక్షణము (సాహిత్యగ్రంథము)

(ఉ) శృంగారరసమండనము (భండార్కర్ ప్రాచ్యగవేషణాలయమునఁ గలదు)

---

† పదమంజరి మొదలగుగ్రంథముల రచించినహరదత్తున. కగ్గుబాలదిగురుపుత్ర కుమారునితనయుఁడు అగ్నికుమారుఁడీతనికంటె భిన్నుఁడని తెలియఁగునది.

(ఊ) జయదేవుని గీతగోవిందమునకు వ్యాఖ్య.

విఠ్ఠలునితనయు లగుగిరిధరరఘునాథులు శ్రీకృష్ణస్తోత్రములు రచించిరి. పద్యవేణిలో నుల్లేఖింపఁబడినవిఠ్ఠలేశ్వరునిపద్యములై దిట నుదాహరింపఁబడును. యోషిదవయవసౌష్ఠవవర్ణనాత్మకములగునీశ్లోకములు బహుశః శృంగారరసమండనము నందలివి కానోపు.

27. –(చిబుకవర్ణనము):

'కిం వర్ణయామి తస్యా, శ్చిబుకగతశ్యామబిన్దుసౌన్దర్యమ్,
మన్యే రసికశిరోమణి, మాధనమన ఏవ సంలగ్నమ్.'

28. 'అధికాస్య దధరసుధా, స్థలేదితి ప్రాప్తశఙ్కయా విధినా,
రచితం తదుపష్టమ్భే, చిబుకం పాటీరమాదధతా.'
–(ప. వే. 71 పు. ౨౩౩—౩౪ ప; 'విఠ్ఠలేశ్వరస్య')

29. (పాదాఙ్గుళీభూషణముద్రావర్ణనము):

'చరణాఙ్గుల్యాభరణా, న్యతిరురుచురమన్దకాన్తికాన్తాని,
విషమానఙ్గభుజఙ్గమ, ఫణమణయ ఏణశాబాక్ష్యాః'.
–(ప. వే. 61 పు. ౧౯౩ ప.– 'విఠ్ఠలేశ్వరస్య.')

30. (నీవీగ్రన్థివర్ణనము):

'వివిధమణిజటిలకనక, ప్రసూనలసదసితపట్టగుచ్ఛాభ్యామ్,
సతతాతిపీతదామ్నా, శుశుభే గ్రన్థిః ప్రియానీవ్యాః'.
–(ప. వే. 63 పు. ౨౦౧ ప. –'విఠ్ఠలేశ్వరస్య'

31. (కంఠవర్ణనము):

'మణివరహీరకహాటక, ఘటితం ముక్తావలీప్రాయమ్,
ప్రకట ఇవ భాగ్యనిచయో, భూషణమస్యా బభౌ కణ్ఠే.'
–(ప. వే. 68 పు. ౨౨౧ ప.– 'విఠ్ఠలేశ్వరస్య')

౯. సదాశివకవి:

కవిలోకరంజన మొనరించినసదాశివకవిచరిత్రగాని, కాలముగాని తెలియుటలేదు, పద్యవేణి, పద్యామృతతరంగిణి, రసికజీవనము,

విద్యాకరసహస్రకము, సుభాషితరత్నభాండాగారము, సుభాషిత సారసముచ్చయము, సుభాషితహారావళి, అనుసుభాషితకోశములలో సీతనిశ్లోకములు కొన్ని యుల్లేఖింపఁబడెను. పద్యామృతతరంగిణిలో నుదాహరింపఁబడినయీతనిశ్లోక మొక్కటియుఁ బద్యవేణియందును, సుభాషితహారావళియందును గన్పట్టుచున్నది. సుభాషితసార సముచ్చయమున నుదాహరింపఁబడిననాలుగుపద్యములలో నొక్కటి మాత్ర మేయితరకోశములందుఁ గానరాదు. పద్యవేణిలో నీతనిశ్లోకములు పదునొకండు లభించుచున్నవి. ఇం దెనిమిదిపద్యము లేయితరకోశములందును గానవచ్చుట లేదు.

సదాశివకవిపద్యముల నుదాహరించుకొనినసుభాషితకోశము లెవ్వియును క్రీ. 16 వ శతకమునకు (అనఁగా క్రీ. 1500 కు) ప్రాక్తనములు కాకపోవుటచే నీకవి తత్కాలమునకుఁ గాని, అంతకించుక పూర్వకాలమునకుఁ గాని చెందియుండనోపు.

మన కుపలబ్ధము లగుసదాశివునిపద్యములలో వర్ణితము లగు విషయములు: కవివర్ణనము, యోషిదవయవసౌష్ఠవము, ప్రణయము, చంద్రసూర్యులు, ఆరోగ్యము, ఋతువులు, క్రీడలూ మొదలగునవి.

సదాశివకవి కావ్యకళలవ మిఁక నుదాహరింపఁబడును:

32. (ఆశీస్సు) — మన్దాక్రాన్తా వృత్తము —

'బృ (వృ) న్దారణ్యే తపనతనయాతీర వానీరకుఞ్జే,
గుఞ్జత్పుఞ్జభ్రమరపటలీకాకలీకేలిభాజి,
ఆభీరాణాం మధురమురళీనాదసంమోహితానాం,
మధ్యే క్రీడన్నవతు నియతం నన్దగోపాలబాలః' ౧

—(రసికజీవనమ్ I. ౭౮-వ., 'సదాశివస్య';
సా. ర. కో. 24 పు. ౧౩౨ వ.)

33. (ఆశీస్సు) :

'త్వాం పాతు నీలనళినీదళదామకాన్తేః,
కృష్ణస్య పాణిసరసీరుహకోశబన్ధః,
రాధాకపోలమకరీలిఖనేషు యోఽయం,
కర్ణావతంసకమలం విపులీచకార.' ౨

—(ర. జీ 1. ౭౦ ప., 'సదాశివస్య'; సు. ర. భా 23 పు. ౧౨౬ ప.)

34. (సూర్యప్రణామము) :

'ఆనన్దయన్తమరవిన్దవనాని ధూన్వై
రుద్వేజయన్తమసకృన్నవకైరవాణి,
ప్రక్షాళయన్త మభితో భువనాని ధామ్నా,
భాస్వన్తమన్తక మహాం విపదాం భజామి.' ౩

—(ప. వే. ౫౦ ప. 'సదాశివస్య')

35. (కీర్తివర్ణనము) :

స్ర. 'బీజం చే దిన్దిరాన్తి-
స్స్ఫుటకరటతటీముక్తముక్తామణిః స్యా-
చ్ఛన్దిశ్చే దాలవాలం
యది భవతి సుధా వారిసే (సి) క్తేన్దుమాళిః,
తత్రోత్పన్నా లతా వా-
ప్యమృతకరనిభం చే త్ప్రసూనం ప్రసూతే,
మన్యే తత్ స్యాత్తదానీ-
మవనిధవ! భవత్కీర్తిలేశోపమార్థమ్.' ౪

—(ర. జీ. ౧౭౪ ప., 'సదాశివస్య' సు. ర. భా. 144 పు. ౨౫ ప.)

పై పద్యమునఁ బేర్కొనఁ బడిన 'అవనిధవు'ఁ డెవరో తెలియుట లేదు.

36. (ప్రతాపవర్ణనము) :

'ఉదితేఽపి తవావనీన్ద్ర! తేజ-
స్తపనే స్ఫారగభస్తిభారభాజి,

తవవైరినృపాయశ స్తమాంసి,
స్ఫురదుజ్జృమ్భిత మాచర న్తి చిత్రమ్.' ౫
(ర. జీ. 2. ౧౩౦ ప. 'సదాశివస్య;' సు. ర. భా. 139 పు. ౭ ప.)

35–37 శ్లోకములలోఁ బ్రశంసింపఁ బడినభూపాలుఁ డెవరో తెలిసిన చో సదాశివకవికాలము తెలిసియుండెడిని.

37. (రాజవర్ణనము):

శా. 'కల్పక్షోణిరుహోయ మిత్యనుదినం
భూమీసురై ర్భావ్యసే,
కామోఽసావితి కామినీభిరభిత-
శ్చిత్తే చిరం చిన్త్యసే,
(శ్రీ)నారాయణ ఏవ కేవలమితి
ప్రేమ్ణా శ్రియా ధ్యాయసే,
త్వం కాలోఽయమితి ప్రతిక్షితిధరై-
రేకోఽప్యనేకాత్మభృత్.' ౬

–(ర. జీ. ౧౨౧ ప. –'సదాశివస్య'; సు. ర. భా. 117 పు. ౨౫౫ ప.)

38. (కవితాప్రశంస):–స్రగ్ధర–

'మాధ్వీ మాధుర్యధారా-
మధరయతి, సుధాసాధుతాం వ్యాధునీతే,
వైదగ్ధ్యం దుగ్ధరాశే-
ర్విధురయతి, విధోర్ద్ధితీర్ధిక్కరోతి,
ముగ్ధాముగ్ధాధరా న్తం
తిరయతి, మధుపధ్వానధూతిం విధత్తే,
మధ్వోద్ధత్యావఘాతం
రచయతి, సరసో యస్య వాచాం ప్రపఞ్చః'. ౭
–(హ. శే. ౭౯౦ ప. –'సదాశివస్య.')

39. (ఉద్యానవర్ణనము):

శా. 'క్రీడత్కిన్నరకన్యకాకరతలా-
క్రాన్తక్వణద్వల్లకీ-
క్వాణోత్క్రామిత కామకార్ముకకల-
క్రేంకారకోలాహలమ్,
ఉన్నిద్రేన్దుకళాదరిద్రకుముద-
వ్యామోదముగ్ధాధ్వని,
ధ్వాంక్షధ్వాన్ మధుపేన్ద్రమన్ద్రనినదై-
రుద్యానముద్ద్యోతతే.' ౮

—(ప. వే. ౨౬౨ ప. —'సదాశివస్య')

పై పద్యమునఁ బూర్వార్ధమున కకారానుప్రాసచమత్కారమును, ఉత్తరార్ధమున దకారధకారానుప్రాసమును గుర్తింపఁదగును.

40. (అ) (కోకిలాన్యోక్తి):

ఆ. 'తావత్కోకిల! విరసాన్,
యాపయ దివసాన్ వనాన్తరే నివసన్.
యావన్మిళదళిమాలః
కోఽపి రసాలః సముల్లసతి.' *

---

*—(రసగంగాధరము, 330 పు; భామినీవిలాసము, 1. ౫౭ ప; వ్రజనాథుని పద్యతరంగిణి, గ్రా. ౧౮౭ ప; ర. జీ. ౪౭౨ ప. —'సదాశివస్య' సు. ర. భా. 235 పు. ౧౨౭ ప. — పై పద్యము జగన్నాథునిరసగంగాధరముననే కాక, తత్కృతభామినీవిలాసమునఁగూడ నుండుటచే నీశ్లోకము జగన్నాథుని దగుట నిశ్చయము. రసికజీవనకర్త యీపద్యమును సదాశివునిదిగాఁ జేర్కొనుట ప్రమాదము. రసికజీవనము — కలకత్తాప్రతిలోనే స్ఖాలిత్యమున్నదిగాని, బొంబాయి ప్రచురణమున నీపద్యము— III. 59 పు. ౫౮ ప. — 'జగన్నాథరాయస్య' అని సరిగానే యున్నది.)

40. (అ) (వసంతశోభ) :

'రాగారుణైః కిసలయైర్విశిఖై రిదానీ-
మాసజ్య కార్ముకలతాముదియాయ కామః,
కిఞ్చాధునా సుదసరోజముఖీవిముక్తా
తల్లాజనృష్టిరివ చఞ్చతి చన్ద్రికాపి.' ౯

—(ప. వే. ౭౦౪ 'సదాశివస్య'; సు. సా. స. ౨౪౬ ప.)

41. (హిన్దోలక్రీడ) :

'స్నిగ్ధేన్ద్రనీలమణిదామసమానసూత్ర-
హిన్దోలికావలయలోలశరీరయష్టిః,
ఏషాభినన్దయతి మాం ద్విరదేన్ద్రశుణ్డా-
పర్యాకులా కనకచమ్పకమాలికేవ.' ౧౦

—(ప. వే. ౫౩౬ ప.— 'సదాశివస్య'; సు. సా. స. ౧౧౦ ప.)

42. (పుష్పావచయము) :

'తుఙ్గస్తనస్తబకచుమ్బితపల్లవీభి-
రుల్లోలనీలలలితాలకవల్లరీభిః,
ఏతాభిరున్నమితపాదాగ్రధరాన్తరాభి-
రుచ్చీయతే కరసరోజగతం సరోజమ్.' ౧౧

—(ప. వే. ౫౭౪ ప.— 'సదాశివస్య'; సు. సా. స. ౯౦ ప.)

43. (కుచవర్ణనము): —శిఖరిణి—

'కుచావస్యాః కామద్విపకలభకుమ్భావితి పరే
వదన్త్యన్యే వక్షస్సరసి కమలే, కాఞ్చనముఖే,
అసౌ మే సిద్ధాన్తః స్ఫురతి మదనేన త్రిజగతీం,
వినిర్జిత్య న్యుబ్జీకృతమివ నిజం దున్దుభియుగమ్. ౧౨'

.—(ప. వే. ౩౧౧ ప. —'సదాశివస్య'; సుభాషితహారా, ౧౭౭.౧౫; పద్యామృతతరంగిణి, ౧౪౯ ప. – 'సదాశివస్య.' ర.జీ. ౭౯౭ ప. –'సదాశివస్య'; విద్యాకరసహస్రకము, ౯౭౨ ప; సు. ర. భా. 278 పు. ౩౯౧ ప.)

44. (శరత్కాలసరోవరము):

ఆ. 'సుగభిసమీరసమాహత-
పీచి (?) పరివర్తితాని పద్మాని,
షట్పదపటలసమాహత-
మమ్బుని రేణుం కిరన్తిహ.' ౧3

—(ప. వే. ౭౪౭ ప. – 'సదాశివస్య.')

45. (వియోగినీవిప్రలాపము): –స్రగ్ధర–

'వార్యన్తాం మన్దమన్దం
మధుకరనికరప్రౌఢఝఙ్కారధారాః,
క్షిప్యన్తాం యత్ర కుత్ర
ప్రతిదిశమధునా భూరిభారాశ్చ హారాః,
దహ్యన్తాం సర్వ ఏతే
కమలదళయుతాః కించ హా పుష్పహారాః,
తారా నారాచధారా
వికిరతి హృదయే మన్మథోఽయం హతాశః'. ౧౪

—(ర. జీ. ౯౭౨ ప.–'సదాశివస్య'; సు. ర. భా. 298 పు ౪౧ ప.)

46. (ప్రియావిప్రలంభము)—(ప్రాకృతభాషాగాథ—

'పిఅసహి కస్స కహిజ్జం,
కో ఉణ జాణాది పరస్స వేఅణం గరుఅం,

మమ ఉణ తుహిణమరీచీ
దళిఅ-విఓవేణ దూసహో హోఇ.' ౧౫

—(ప. వే. ౨౯౮ ప.– 'సదాశివస్య')

47. (చంద్రోదయము) -స్రగ్ధర-

'కర్పూరీయన్తి భూమౌ,
సరసి సరభసం కైరవీయన్తి, గఙ్గా-
కల్లోలీయన్తి నాకే,
దిశి దిశి పరితః కేతకీయన్తి కిఞ్చ,
హంసీయన్త్యన్తరిక్షే,
కమలదళదృశాం మౌక్తికీయన్తి కణ్ఠే,
శుక్లీయన్త్యమ్బరాశౌ,
విశదబిసరుచో శర్మయః శీతరశ్మేః.' ౧౬

—(ప. వే. ౫౭౮ ప.– 'సదాశివస్య'; సు. సా. స. ౨౦౦ ప.

పై శ్లోకమునందలి నామధాతుప్రయోగచమత్కారమునకు భావనావిలాసమునకు సాదృశ్యము గలపద్యరత్నములు కావ్యరత్నాకరమునుండి యిట నుదాహరింపఁ బడును:

I. (చన్ద్రోదయము) :

శా. 'ఏష స్వర్గతరఙ్గిణీజలమిల-
ద్దిగ్దన్తిదన్తద్యుతి-
ప్రఖ్యశ్రీరాజతకుమ్భవిభ్రమధరః
శీతాంశు రభ్యుద్యతః,
హంసీయ-త్యమలామ్బుజీయతి లస-
చ్ఛిణ్డీరపిణ్డీయతి,

స్ఫారస్ఫాటికకుణ్డలీయతి దిశా-
మానన్దకన్దీయతి.'

—(సు. ర. భా. 315 పు. ౯౪ ప.— 'శఙ్ఖధరస్య.')

II. (కీర్తివర్ణనము)

శా. 'కర్పూరంతకి కేతకంతకి, శరద్-
రాకాశశాఙ్కన్తకి,
శ్రీచన్ద్రన్తకి, చన్దనన్తకి, సుధా-
సారాచ్ఛపూరన్తకి,
కైలాసన్తకి, దుగ్ధసాగరలసద్-
స్వచ్ఛాచ్ఛదుగ్ధన్తకి,
శ్రీశమ్భున్తకి (?) కీర్తయస్తవ విభో
దర్వీకరేన్ద్రన్తకి'

—(సూక్తిసుధార్ణవము, ౭౨ ప. —'ధనూ?భట్టస్య')

III. (యశోవర్ణనము)

శా. 'కర్పూరన్తి, సుధాద్రవన్తి, కమలా-
హాసన్తి, హంసన్తి చ,
ప్రాలేయన్తి హిమాలయన్తి, కరకా-
సారన్తి, హారన్తి చ,
త్రైలోక్యాఙ్గనరఙ్గలఙ్ఘిమగతి-
ప్రాగల్భ్యసంభావితాః,
శీతాంశోః కిరణచ్ఛటా ఇవ జయ
స్త్వేతర్హి తత్కీర్తయః.'

—(సు. ర. భా. 142 పు. ౪౯ వ).

IV. (కీర్తి ప్రశంస) -ఆర్యావృత్తము-

'కుచకలశే ష్వబలానా-
మలకానా మథ పయోనిధేః ఫలినే,
క్షితిపాల! కీర్తయ స్తే
హారన్తి, హారన్తి, హీరన్తి.' -(సు. ర. భా. 110 పు. 7 ప)

V. (యశః ప్రశంస)

శా. 'కైలాసీయతి, కేతకీయతి, హసత్-
కున్దీయతి, ప్రోచ్ఛలత్-
క్షీరోదీయతి, చన్దనీయతి, లసత్-
కర్పూరపూరీయతి,
పీయూషీయతి, శర్కరీయతి, శర-
చ్చన్ద్రీయతి, క్ష్మాపతే!
స్వర్గఙ్గీయతి, శంకరీయతి, భవత్-
కీర్తిః కరీన్ద్రీయతి' —(సు. ర. భా. 143 పు. 80 ప.)

VI. (కీర్తివర్ణనము)

శా. 'కైలాసీయతి, క్షైరవీయతి, లసత్-
కర్పూరపుఞ్జీయతి,
క్షీరోదీయతి, మౌక్తికీయతి, నభో-
గఙ్గాతరఙ్గీయతి;
హంసౌఘీయతి, మానసీయతి, శర-
న్మేఘీయతి, క్షోణిభృ-

స్నాన్తీయత్యమృతీయతి, క్షితితలే
దేవ! త్వదీయం యశః’.
—(సు. ర. భా. 142 ప. ౫౩ ప.)

VII. (యశోవర్ణనము) —స్రగ్ధర—
‘క్షీరోదీయన్తి సద్యః సకలజలధయో,
వాసుకీయన్తి నాగాః,
కైలాసీయన్తి శైలా, దివి చ దివిషదః
శఙ్కరీయన్తి సర్వే,
యౌష్మాకీణే సమన్తాత్ ప్రసరతి సితరాం
దిక్షు కీర్త్యౌతానే, *
ముద్యోసాకాచభూపాః కిమితి న సహసా
మౌక్తికీయన్తి భోజ’. (భూప-పాఠా.)

—(పద్యా. త. ౭౦ ప- ఇందు ‘భూప’ అని పద్యాంతిమపదము ; ర. జీ. ౧౯౧ ప. బొంబాయి ప్రతిలో ‘భోజ’- అని శ్లోకాంతపదము ; ఇది సరియగు పాఠమే యగుచో భోజునకు సమకాలికుడు, ఆశ్రితుడు నగునేకవియో యీ పద్యమును రచించెనని నుడువనగును. సూ. సు. ౫౭. ప. ఇందు ‘రూపమ్’- అని పద్యాంతపదము. సు. ర. భాం. 143 ప. ౭౫ ప. ఇందు ‘దేవ’ అని శ్లోకాంత శబ్దము.)

VIII (కీర్తిప్రశంస) :
శా. ‘గఙ్గీయత్యసితాపగా ; ఫణిగణం
శేషీయతి ; శ్రీపతిః,
శ్రీకణ్ఠీయతి ; కైరవీయతి కులం
నీలోత్పలానాం వనే ;
కర్పూరీయతి కజ్జలం ; పికకులం
లీలామరాళీయతి ;

* (చారు కీర్తిపతానే-పాఠా.)

స్వాః కుమిళ్ళాయతి కేమిష్ఫనామపి ఘటా
త్వతీక్ష్ణ త్రిసంఘట్టతః'.
—(సు. ర. భా. 142 పు. ౫౪ ప.)

IX (ప్రతాపవర్ణనము) :

శా. 'తాటజ్కస్తికి, చమ్పకస్తకి, సహ
ప్రాంశుస్తకి (?) ప్రస్ఫురద్-
గోమేదస్తకి, పీతిహోత్ర విచల-
జ్వాలాజటాలస్తకి,
తాలాద్రిస్తకి (?) కేశవామ్బరమహత్-
కాన్తిస్తకీహ (?) ప్రభో,
విద్యుద్దీప్తిగణస్తకి ప్రతిదినం
భూమౌ ప్రతాపాస్తవ'.
—(సూ. సు. ౧౦౦ ప- కవిపేరు లేదు)

X. (దానప్రశంస)

ఆ. 'త్వయి వితరతి కనకాచల-
కుచపాళిర్ఘటతి సమ్పుటతి,
(శ్రీ)ఫలతి, కనకముకుళతి,
బదరతి సజ్జామళాహా! వసుధాయాః.'
—(రసపారిజాతః II. ౩౨ ప. 13 పు.)

XI, (మహావరాహస్తుతి)

శా. 'భూయాదేవ సతాం హితాయ భగవాన్
క్రోలావతారో హరిః,
స్నిగ్ధోఃక్లేశ మపాస్య యస్య దశనః
[illegible] భువః.

తారా హారతి, వారిద స్తిలకతి
స్వర్వాహినీ మాల్యతి,
క్రీడాదర్పణతి క్షపాపతి, రహ-
ర్దేవశ్చ తాటఙ్కతి.' ('భానుకరస్య')

—(ర. పా. 1. ౭ ప. 2 పు; రసతరంగిణి, 47 పు; సు. హారా. ౪౭ ప;
ర. జీ. ౫౩ ప; ప. వే. ౭౫౩ ప; పద్యరచన ౧౦ ప, 2 పు.
సు. ర. భా. 19 పు. 32 ప.)

XII. (జ్యోత్స్నావర్ణనము):

శా. 'యః శ్రీఖణ్డతమాలప త్త్రతి దిశః
ప్రాచ్యా స్మరక్ష్మాప తేః,
పాణ్డుచ్ఛ త్త్రతి ద న్తప త్త్రతి వియ-
ల్లక్ష్మీమ్మురజ్జీదృశః,
కేళి శ్వేతసహస్రప త్త్రతి ర తేః
కిం చ క్షపాయోషితః,
క్రీడారాజతసీధుపాత్రతి శశీ
సోఽయం జగన్నేత్రతి.'

—(సు. ర. భా. 316 పు. ౧౦౪ ప.)

48. (ప్రియునిప్రణయాలాపము): —మందాక్రాంత—

'త్వం సర్వస్వం కమలనయనే! జీవితం త్వం మదీయం,
దీర్ఘాపాఙ్గి! త్వమసి హృదయం మామకీనం ద్వితీయమ్,
త్వం ముగ్ధాక్షి! ప్రణయసరసోఽభ్య స్తరః స్నేహపాశ
స్త్వం ప్రాణానాం పరతరమసి, త్వంమమాఙ్గేసుధాఽసి.' ౧2

—(ప. వే. ౨౨౭ ప.)

49 (ప్రియునిదృఢప్రణయోక్తి): —వసన్తతిలక—

'నిద్దన్తు సుందరి ! జనా గురవో హసన్తు,
భిన్దన్తు మర్మవిశిఖా మమ మన్మథస్య,
విన్దన్తు నామ మహిమానమమీ స్త్రియో మా,
మన్మానసన్తు భవతీం న జహాతి కశ్చిత్.' ౧౮

—(ప. వే. ౨౭౮ ప. —"సదాశివస్యైతౌ.")

సదాశివకవికవితావిలాసములు:

పైనుదాహరించిన 46 వ పద్యమునుబట్టి సదాశివకవి ప్రాకృత కవితానిర్మాణనిపుణుఁ డనియు, తక్కినశ్లోకములనుబట్టి గీర్వాణ భాషయందు మనోహరభావనా విలాసములు గలకవితారచనమున నిష్ణాతుఁ డనియు, నెన్నియో ప్రసిద్ధసూక్తికోశము లీతనికవితా శకలములను భద్రపఱచుటవలనఁ గవికావ్యప్రపంచమునఁ బ్రఖ్యాతుఁ డనియుఁ జెప్పవచ్చును. ఈతఁ డేకావ్యము నైనను రచించె నేమో కాని, మన కేదియు లభింపలేదు.

సదాశివుని కవితామంజరి విశిష్టమనోహరభావనాసురభిళమై యొప్పుచుండును. చంద్రకిరణప్రసారము నువర్ణించునెడ నీతనిభావనా పటిమ మహోన్నతిస్థానము నందుకొన్నది:

స్వచ్ఛబిసకాంతిగలచంద్రిక భూమండలమునఁ గర్పూరమై వఱలెను, సరోవరములయందుఁ గలువలను బోలియు, ఆకాశమునందు గంగాతరంగముల కరణిని. వివిధదిక్కులయందు మొయిగిలిపూవుల శోభతోడను, అంతరిక్షమున హంసలకాంతితోడను, కమలదళ

నేత్రలకంఠములయందు ముత్యాలపేరువలెను, సాగరమున ముత్తెపుఁ జిప్పలకరణి నొప్పుచున్నఁదట. ( 47 ప.)

నిగనిగలాడు నింద్రనీలమణిహారమును బోలినత్రాడుగల యీ యెలయందు నూఁగుమనోహరశరీరముగలనారీరత్నము మత్తేభ హస్తముచే నిటునటు నూపఁబడుచామీకరచంపకహారమువలె నా కానందమును గూర్చుచున్నది. ( 41 ప.)

తరుణీమణికుచద్వితయ మితరులు వర్ణించినరీతి నేనుఁగుగున్న కుంభస్థలములు గావు, సరోవరమునందలి తామరమొగ్గలజంటయుఁ గాదు, స్వర్ణకలశములును గావు; కాని, త్రిలోకవిజయమునందిన మన్మథుఁ డధోముఖముగా నుంచినదుందుభిద్వయ మని నే నుద్ఘోషించుచున్నాను. ( 43 ప )

౧౦. నందనకవి: 'ప్రసన్నసాహిత్యరత్నాకరము-'

పాణినీయవ్యాకరణమునను, సాహిత్యవిద్యయందును నిష్ణాతయైననందనకవి పై సుభాషితకోశమును సంధానము చేసెను. గ్రంథారంభమున స్వకీయకృతులనుగూర్చి విపులముగా నుద్ఘాటించుకొనినయీతనియితరరచనలు లుప్తప్రాయములుగాఁ దోఁచును. ఈతఁడు సదాచారనిష్ఠాపరుఁడై, 'శివప్రజ్య' యనుశీర్షికతో గ్రంథము నుపక్రమించెను. ఇందు 1000 శ్లోకములు, 6 ఉల్లాసములుగా సంకలన మొనర్పఁబడెను. ఇందలి శ్లోకములలోఁ జాలవఱకు దీర్ఘవృత్తములే. పేర్కొనఁబడినకవులసంఖ్య యించుమించుగా 200. ఈ కవిమండలిలోఁ 'ఉమాపతిధరుఁ' నవీనుఁడుగాఁ గన్పట్టును. వంగదేశ

మున క్రీ. 11 వ శతాబ్దమున రాజ్యపాలన మొనరించినకవిరాజు, రాజకవియు నగులక్ష్మణసేనునియాస్థానవిద్వత్కవులలో రత్నపంచకము- జయదేవుఁడు, ఉమాపతిధరుఁడు, గోవర్ధనాచార్యుఁడు, శరణుఁడు, ధోయీకవిచక్రవర్తియు ననుమహామహులు విశేషవిఖ్యాతి నందిరి. అందు గీతగోవిందకర్తయగుజయదేవకవిచంద్రునిచే

'వాచః పల్లవయ త్యుమాపతిధరః'-

అని ప్రశంసింపఁబడినకవిశేఖరుఁడే పైయుమాపతి. కావున నందనకవి సంధానించినసుభాషితకోశము క్రీ. 11 వ శతకము కంటె నవీనము కాదనఁ దగును. కవీంద్రవచనసముచ్చయమును, ప్రసన్నసాహిత్యరత్నాకరమును ప్రాచీనసూక్తికోశము లన్నిటికంటెను ప్రాక్తనములు. నందనకవిగ్రంథమున కింకను సూర్యాలోకభాగ్యము పట్టలేదు దీనివ్రాఁతప్రతి యొకటి నేపాళమహారాజగ్రంథాలయమునను, మఱియొకటి ప్రయాగవిశ్వవిద్యాలయమున గీర్వాణాచార్యులలో నన్యతములగు డాక్టర్, మహామహోపాధ్యాయ కావ్యతీర్థ- ఉమేశమిశ్రులయొద్దను గలదు. ఇది వెలువడినచో మన మిదివఱకు విని యెఱుఁగనికవితల్లజులనామములు, వారి వారిరచనలు నెన్ని బయలుపడునో!

'కతి కవయః, కతి కృతయః, కతి లుప్తాః, కతి చరన్తి, కతి శిథిలాః'-

అని మహావిద్వత్కవి నీలకంఠదీక్షితు లుద్ఘోషించినట్లు, ఎందఱు కవులు విలసిల్లిరో, అం దెందఱు విస్మృతులో, ఎన్నికృతు లుదయించినవో, అం దెన్ని పాఠప్రవచనమున జీవించి సంచరించుచున్నవో, యెన్ని జీర్ణప్రాయములై విస్మృతి నందినవో, యెన్ని యుత్సన్నములైనవో యెవరు చెప్పఁగలరు? తెలియవచ్చినకృతుల

5६...

# గ్రంథస్వీకారము

## (1) హమారీ ఆదిమజాతియా (హిందీగ్రంథము)

ఈగ్రంథము మన దేశపు ఆదివాసులనబడు ఆదిమజాతి జనుల గూర్చినది; దీని రచయిత హిందీలో జాల జాతీయ గ్రంథముల రచించి ప్రసిద్ధిజెందిన శ్రీ భగవాన్ దాస్ కేలా. ఇట్టి గ్రంథము మన దేశభాషలలో వ్రాయుట కిదియే మొదలు. శ్రీ అఖిలవినయ యను విద్వాంసు లీ రచనలో దోడ్పడియున్నారు. ఈ ఆదిమజాతి జను లడవులలో గొండలలో వసింతురు. పూర్వ మొకప్పుడు అనగా నర జాతి కాదికాలమందు వీరు మైదానములలోనుండి యార్యద్రావిడాది నాకరికుల దాడికి దాళలేక గిరిగహనముల శరణుజొచ్చిరని కొందరి యూహ. ఈ మన్యపు జనులు నేటికిని కేవల మజ్ఞానులు, అనాగరి కులు, నిరక్షరులు, కడుబీదలుగ నున్నారు. మన యాంధ్రప్రాంతములో విశాఖజిల్లాలో సవరలు, గోదావరులలో కోయులు, రాయలసీమ హైదరాబాదులలో చెంచులు లంబాడీలును ఆదిమజాతివారే. ఇట్లే హిమాలయప్రాంతపు పహాడీలు, ఉత్తరమధ్య దేశపు గాండు, ఖాండు, కోయలు, గుజరాతు రాజస్థానపు భిల్లులు, ఓఢ్రప్రాంతపు సవర కోయలు, అసాంలో నాగఖాసీకచారీలు, దక్షిణపు ఇరుళర్ తోడా మలయర్ ఇత్యాదులు నీ కొండజాతుల శాఖలే. ఇప్పుడు మన దేశపు మొత్తముమీద వీరి జనసంఖ్య $2\frac{1}{2}$ కోట్లు. అజ్ఞానదైన్యములలో, సవర్ణహిందువుల నుండి విడియుండుటలో, దగుమతజ్ఞానము లేక గొప్ప లోష్టములను క్షుద్రదేవతలను బూజించుటలో వీరలకు వెల్లడిప్రాం తపు హరిజనులతో బోలికకలదు. కాని కొన్నిటిలో వీరు హరిజనుల కన్నను గడు హీనస్థితిలో నున్నారు. ముఖ్యముగా మన జాతీయ జనకు డగు గాంధీమహాత్ముని నేతృత్వమువలన హరిజనుల యుద్ధరణమునకై

సంచియుద్యమము సాగుచు, వారి పరిస్థితి కొంత బాగుపడుచున్నది. కాని మన్యపు జను లింకను యథాగతిలోనే యున్నారు. ఈ గిరిపరిసరములు చూచుటకు ప్రకృతిసంపదతో సుందరముగ నుండును. అవి దుర్గమములు. లోగడ, క్రైస్తవ మిషనరీలు మాత్ర మీ మన్యములలో గొన్ని బడులు ఆసుపత్రులు నడిపిరి. వారి ముఖ్యాశయము క్రీస్తు మతవ్యాప్తి. ఇటీవల నాదివాసిసేవను హిందువులు కొందరు చేయుచున్నారు. నిజమే కాని, యాదివాసుల యుద్ధరణము దేశవ్యాప్తమగు మహాసమస్య. ఈకృషిలో మనప్రభుత్వమునకు ప్రజాసామాన్యపు సహాయ మెంతయో కావలెను. ఇందును గూర్చి జనులకు దగు పరిజ్ఞానమును ప్రోత్సాహము నిచ్చుట కీగ్రంథము అత్యంతోపకారి.

ప్రస్తుతపు హిందీగ్రంథమున మొదట వీరల వేషభాషలు, ఆహార విహారములు, ఆర్థిక, సాంఘిక, మతపరిస్థితులు, కొంత జాతుల సామాన్యలక్షణములను దెలిపి, పిమ్మట నాయాప్రాంతములలోని ప్రత్యేకవిశేషములు వివరింపబడినవి. అంశములన్నియు సుబోధముగ సులభశైలిలో వ్రాయబడినవి. ప్రాచీనకాలపు యార్యేతర జనుల విచిత్రాచారములు సంప్రదాయములు నీ యాదిమజాతులలో నేటికిని నిలిచియున్నటుల స్పష్టపడియున్నది. వీరల భజనగీతములు, సమిష్టినృత్యములు వేషాలంకారములు, పండుగలు యుత్సవములును హృద్యముగ వర్ణింపబడినవి. ఈ మన్యపు జనులలో నాయాప్రాంతములందు 200 వఱకు విడివిడి భాషలు కలవు. ఇవి మైదానపు ([illegible]) భాషలకన్న భిన్నములు. ఆదిమభాషలలో వేనికిని లిపి సాహిత్యములుకూడ లేవు. కొందరు సంస్కర్తలిందుకై చేసినకృషియు [illegible] ఫలింపలేదు. ఈ వన్యజనులకు వారి స్వభాషలోనే ప్రారం

ధ్యాయులు ముందుగ నేర్చుకొనవలెను; క్రమముగా నాయా ప్రాంతీయములగు ఆంధ్రము హిందీ మున్నగు సాహిత్యభాషల ద్వారలో గోండజనులకు నేర్పవలసి యుండును. లేనియెడల ప్రాంతీయసంస్కృతి వీరిలో వ్యాపించదు. మఱియు భాషాసమస్య యింకను క్లిష్టమై విభేదములు పెరుగునను గ్రంథకర్తయాశయము సవ్యమే యనితోచును ఇట్టి యాదిమజాతుల కితర రంగములలో నుద్ధరణ జేయుటలో జాల సమస్య లేర్పడుట సహజము. ఆరోగ్యము, మతబోధ, సాంఘికోన్నతి, విద్య, ఆర్థికదశ, ఇట్టి రంగములలో గలుగు సమస్యల నీ గ్రంథములో జక్కగ వివరించి వాని పరిష్కార పద్ధతులను దెలిపి, యీసందర్భములో సంస్కర్త లోరిమిని, నిదానమును, జాగ్రత్తను వహించవలె నని శ్రీ కేలాగారు దూరదృష్టితో సూచించిరి.

ఆదిమజాతి నుద్ధరింపువారి దృక్పథములు రెండువిధముల నున్నవి–ఎల్విను మహాశయుని బోలిన కొందఱు నృతత్త్వ విజ్ఞానులు; త్రాగుడు, మన్యపు జ్వరములు, నిరక్షరత, యిట్టిదోషములను తొలగించుట యాదిమజనోద్ధరణ కావశ్యకమని యందఱు నంగీకరింతురు. కాని వీరి ప్రత్యేక వేషభాషలు, అభాసాచారములు, నృత్యవిహారాది పద్ధతులు యిత్యాదు లిప్పుడున్న రీతిని వీరిలో నికముందును మాఱక నిల్చియుండుట నృతత్త్వ విజ్ఞానుల యభీప్సితము. ప్రకృతిలో మైదానములు నగరములతోడ గిరిగహ్వరాదులు, యడవులు వన్యమృగములు నిలిచియుండి, వానిని చిత్రవస్తు ప్రదర్శన శాలలందు చూపబడునటుల, నరజాతి ప్రాథమికస్థితిని మన్యప్రజనుల సంస్కృతి పై చిత్రిని, భాషా వివిధతను చూచి యానందించుట కిప్పటి వన్యజనుల పరిస్థితులు మారకుండ నిల్పియుంచవలెనందురు. అందువలన మన కొకరీతి యానందమును నృతత్త్వవిజ్ఞానులకు శాస్త్రీయ తృప్తియు గల్గినను, యాదిమజాతుల భవిష్యత్తు ముందుతరములలోను

పగతి లేకుండ వీరల మూఢత్వాదులును దురాచారములు నష్టీ
్రరపడి, యాదిమజాతులను హీనదశలోనే యుంచును. మఱియు భార
తీయసంస్కృతివృద్ధికి సమన్వయమునకు గూడ నాదిమజాతుల హీన
సంస్కృతిని మార్చి వారలకు మైదానపు జనులతో సామరస్యమును
సాహచర్యమును హెచ్చించుటావశ్యకము. అట్టి యాశయము
తో నాదిమజాతి సేవకసంఘము మున్నగు కొన్ని జాతీయసంస్థ
లేర్పడి యా ప్రాంతములలో నాయా తెగలలో పరిణామము గల్గించి
యున్నత సంస్కృతిని వ్యాపింపజేయుటకు దృఢముగా కృషిచేయు
చున్నవి. ఆయా జాతులలో గల యువకవివాహము స్త్రీ స్వాతం
త్ర్యము యిట్టివానికి భంగము లేకుండ వారలలో సంస్కరణమును
జరిగింపవలెను.

విశాలజాతీయవాది యగు కేలాగారును తమ యభిమతమును
గ్రంథమందిటులనే తెలిపి, యాదిమజాతుల యుద్ధారకులలో ప్రము
ఖులయిన శ్రీ అమృతలాల్ ఠక్కర్ మున్నగు మహనీయుల జీవిత
చర్యలను వారి సేవనుగూడ గ్రంథమున వివరించియున్నారు. మరియు
నగ్రగణ్యులగు (ఇటీవల గీర్తిశేషులయిన) శ్రీ ఠక్కర్ బాపాగారికి
గ్రంథరాజ మంకితముగుట యుచితముగ నున్నది. 1941 సం॥
జనాభా లెక్కలనుండి యాయామన్యపు శాఖలు ఉపశాఖలు వీని జన
సంఖ్య ఇత్యాదులు పరిశిష్టముగ నీయబడినవి. ఈ గ్రంథము సం
స్కృతిసాహిత్యమునకును దీనోద్ధరణకృషికిని, భారతీయైక్యసాధనకును
తోడ్పడును కనుక విద్యావంతు లందఱు చదువదగినది. సుమారు
३५0 పుటలుగలవు వెల రు ३-८-0. దీని ప్రాప్తిస్థానము, 'భారతీయ
గ్రంథమాలా, దారాగంజ్, ప్రయాగ, ఉత్తరప్రదేశ్'.

## हमारी आदिमजतियाँ (हिंदी पुस्तक)

यह पुस्तक हमारे देश के आदिम जातियों के बारे में है, जो आदिवासी भी कहलाती हैं। इसके रचयिता हैं हिंदी के ख्यातनामा और अनेक राष्ट्रीयग्रंथों के रचयिता श्री भगवानदास केला। हमारी देशीय भाषाओं में अबतक एसाग्रंथ यही पहला है। विद्वान श्री अखिल विनय ने भी सहायता दी। ये आदिम जाती लोग जंगल और पहाडों में बसते हैं। कोई समझते हैं कि ये लोग पहले (नरजातिं के आरंभ-काल में) शायद मैदान में ही रहते थे लेकिन आर्य द्राविड जैसे उन्नत जातियों के हमले को रोक न सके और इन्हे गिरिगहन को शरण लेना पडा। अभी ये जंगली लोग अज्ञानी, असंस्कृत, निरक्षर और निरे गरीब हैं। हमारे आंध्र प्रांत में विशाखजिला वाले 'सवर', गोदावरी जिले के कोया, रायलसीमा और हैदराबाद प्रांत के 'चेंचु' और 'लंबाडी' भी आदिम जातिवाले ही हैं। हिमालय प्रांत के पहाड़ी जन, उत्तर प्रदेश और मध्यप्रदेश के खोंड और कोद, गुजरात और राजस्थान के भिल्लोग, उडिया के सवर और कोद, असाम के नाग, खासी और कचारी, और दक्खिन के इरुलर, तोडा और मलयर जैसे भी ऐसे पहाडी ही हैं। सारे देश में उन लोगों की जनसंख्या अब अढाई करोड है। अनजानी, दीनता, सवर्ण लोग से अलग रहना, धार्मिकता के बदले काष्टलोष्ट और क्षुद्रदेवता पूजन ऐसे विषयों में उन लोग को मैदान प्रांत के हरिजन लोग से सादृश्य है। लेकिन, कई और विषयों में वे हरिजन

लोगों से भी और गिरे हैं। खासकर महात्मा गांधी के नेतृत्व से हरिजनोद्धार का उद्यम ठीक जारी रहा है और हरिजनों की हालत में कुछ सुधार हो रही है। मगर, जंगली लोग अभी अधोगति में ही रहते। देखने को और प्रकृति की संपदा में वन और गिरि परिसर बहुत सुंदर है, लेकिन दुर्गम हैं। पहले इसाई मिषनरी लोग आदिवासियों के बीच मदरसे और हास्पिटाल चलाते थे, मगर मिशनरियों का मुख्याशय तो इसाई धर्मका फैलाव है। आजकल कई हिंदू भी आदिमवासियों की सेवा कर रहे हैं। लेकिन उनके उद्धार की समस्या बहुत बडी है। इस काम में हमारी सरकार को प्रजा संस्थाओं से भी काफी मदद होनी चाहिये। इसलिये उनके बारे में इस पुस्तक ठीक परिज्ञान और प्रोत्साह देनेको उपयोगी है।

इस किताब में, पहले आदिमजाति वालों की वेषभाषाएँ, रहनसहन, आहार विहार, अर्थिक सामाजिक और धार्मिक परिस्थितियों का सामान्यलक्षण बताने के बाद, हरएक प्रांत के प्रत्येक विषयों पर भी रोशनी डाली। रचना सुबोध और सुलभशैली में है। प्राचीन कालके आर्येतर लोग के बहु तेरे रीति रिवाजें अबतक उन जंगली जातियों में अबतक टिके रहे हैं। ये, उन के लोकगीत, संयुक्तनृत्य, वेषभूषाएँ, त्योहार और उत्सव भी इस पुस्तक में हृद्यरूप से समझाये गये हैं।

उन पहाडी लोग में कोई दो सौ अलग बोलियाँ प्रचलित हैं। वे मैदान प्रांत की भाषाओं से भिन्न हैं। आदिम लोग की उन


गयी को शिश बेकाम होगयी। आदिम जाति लोग को प्रारंभिक शिक्षा देने वाले पहले उनकी बोलियाँ सीखना चाहिये। लेकिन, बाद उन को हिंदी तेलुगु जैसी प्रांतीय साहित्यिक भाषाओं को भी सिखाना होगा, नही तो, प्रांतीय संस्कृति जंगली लोग में नही फैलायगी और देश की भाषा समस्या भी बहुत जटिल हो जायगा, भाषा विभेद ज्यादह होगा, मान्य लेखक का यह आशय ठीक ही है। अन्यरंगों में भी आदिम जाति वालों के उद्धार के काम में बहुत समस्याए फैलते हैं। स्वास्थ्य, धर्मबोध, समाज सुधार, शिक्षा, आर्थिकोन्नति एसी समस्याओं का विवरण, और उनकी सुलझनकी सूचनाए इस किताब में बताई गयीं। इस सिल-सिले में सहन, धीरता और सावधानी से ही समाज सेवक को काम करना चाहिये। दूरदर्शिता से ये सब इस पुस्तक में श्री कैलाजी ने ठीक बतादिया। येसुधारक दो प्रकार के होते हैं। एल्विन जैसे नृतत्व विज्ञानी आदिम लोग के मद्यपान, जंगली बुखार, निरक्षरता जैसे नुकसानों को निकालकर सुधार करना आवश्यक मानते हैं, लेकिन वे समझते हैं कि उन के वेषभाषा आचार व्यवहार नृत्य विहार रहन-सहन आदि अबकी जैसे ही होने चाहिये। जैसा प्रकृति में मैदान गाँव और शहर के साथ गिरिगहन रहते हैं और वन्यजंतु भी रहते हैं और अजायबघर में भी रखी जाती हैं, एसा लोक-संस्कृति की विचित्रता देख आनंदपाने के लिये आदिम जाति लोग की वेषभाषा और रहन-सहन आदि नरजाति की आरंभिक दशा को दिखाने के लिये बेबदल रखना चाहिये, यद्यपि इस इति से नृतत्व विज्ञानियों को संतोष होता, आदिम जाति लोग की

प्रगति अगली पीढ़ियों में भी ऐसा ही स्थगित रहेगी; भारतीय संस्कृति की समन्वय, अभिवृद्धि और परिशुद्धि के लिये भी, जंगली लोग और मैदानवाले लोग के बीच फरक निकालकर साहचय और समन्वय बढाना चाहिये। ऐसे आशयों से प्रेरित होकर आदिम जाति सेवकसंघ जैसी राष्ट्रीय संस्थाएँ भिन्न-भिन्न प्रांतों में उनजातियों को उन्नति मिलवाने के लिये दृढरूप से कोशिश कर रहे हैं। शुल्क विवाह, स्त्री स्वातंत्र्य जैसे उनकी अच्छी रीति रिवाजों को रख कर ही उन में सुधार करना होगा।

कुशल राष्ट्रवादी श्री केलाजी भी इसी आशय को समर्थन करते हैं। आदिमजाति के प्रमुख सेवकों का वृत्तांत भी यहाँ दिया है। यह बहुत समुचित है कि यह पुस्तक ऐसे सेवकों के अग्रणी श्री थक्करबापा को ही अंकित की है जो हाल में स्वर्गवासी हो गये।

मिलने का पता:
भारतीय ग्रंथमाला, दारागंज,
प्रयाग, उत्तरप्रदेश.

[कीमत रू ३-८-०.



# 2. వేణీసంహార నాటకము

ఆంధ్రానువాదము :

శ్రీ బులుసు వేంకటేశ్వరులు బి. ఏ. గారిచే రచింపఁబడినది.

---

సంస్కృతనాటక వాఙ్మయమున సుప్రసిద్ధమగు భట్టనారాయణుని వేణీసంహారనాటక మిదివఱలో బ్రహ్మశ్రీ వడ్డాది సుబ్బరాయ కవిగారిచే ననువదింపఁబడి యాంధ్రలోకమున బ్రచారము నందినది. గ్రంథకర్త లీ నాటకమును దిరుగ ననువదింప నవసరము గన్పట్టుటచే, నట్లొనర్చితిమని వ్రాసియున్నారు. కవి, నాటక విశేషములు యనువాదములు మున్నగువానిని గూర్చి పీఠిక యందు శ్రీ దివాకర్ల వేంకటావధానిగారు విమర్శించి, గ్రంథకర్తల యనువాదమును పలువిధముల బ్రశంసించిరి. గ్రంథకర్త లిదివఱలో దిఙ్నాగుని కుందమాలను, భాసుని యభిషేకనాటకము ననువదించి యున్నారు. వీరి కవిత్వము సులభగ్రాహ్యమై లలితముగ నున్నది.

మూలగ్రంథము భీముని ప్రతిజ్ఞానిర్వహణము దుశ్శాసన వధ మొదలగు నితివృత్తమును గలిగి వీరరౌద్ర భీభత్సరసముల కాకరమై యుండును. చంచద్భుజ భ్రమితచండగదాభిఘాత సంచూర్ణితోరు యుగళస్య సుయోధనస్య, చత్వారోవయమృత్విజః, యత్సత్యవ్రత భంగభీరుమనసా మున్నగు శ్లోకములు వాఙ్మయ ప్రపంచమున సుప్రసిద్ధములైనవి. అట్టి భట్టనారాయణుని కృతి నన్యభాషాను వర్తన మొనర్చుట దుష్కరము. అయినను రసానుగుణ్యముగ నాంధ్రీకరణ మొనర్ప యత్నించిన గ్రంథకర్తల సాహసము సర్వదా ప్రశంసనీయము. మచ్చున కొండు రెండు పద్యములు.

చ॥ నలువుర మేము ఋత్విజులనన్; హరియే యుపదేష్ట ధర్మజుం
డలరును సోమయాజియయి; యాదువు నీవును సోమిదమ్మవున్
ఖలులగు కౌరవుల్ పసులు; కాంతపరాభవదుఃఖశాంతియే
ఫలము, నరాధిపాళి బిలువంగను మ్రోఁగెడుఁ గీర్తిదుందుభుల్
(1-23)

మ॥ మును సత్యవ్రతభంగభీతమయి యొప్పంగాంచియున్ మందమై
ఘనవంశస్థిరశాంతిఁగోరి యెటులో కన్పట్టి లేనట్టి వే
యన ద్యూతారణిఁ ద్రౌపదీవసన కేశాకర్షణన్ బుట్టి రాఁ
జిన కౌంతేయక్రుధాగ్ని యే కురువనశ్రీఁ గాల్ప జృంభించెడిన్.
(1-24)

# కళాపూర్ణోదయము

# ఆంధ్రగీర్వాణ భాషాశ్లేష విచిత్ర పద్యద్వయము

బ్రహ్మశ్రీ వెంపరాల సూర్యనారాయణశాస్త్రి గారు

మహాకవి పింగళి సూరనార్యుఁడు రాఘవపాండవీయము నందుఁ జూపిన నానావిధశ్లేషఘటనాపటిమను మించి యపూర్వపద్ధతిని రెండుపద్యములు కళాపూర్ణోదయమున రచించినాఁడు. అట్టి రచన "న భూతో న భవిష్యతి" యని ఘంటాఘోషముగాఁ జెప్పఁదగును. రెండును దెనుఁగు భాషలోని కందములు. మొదటిది యారోహక్రమమునఁ బదవిభాగభేదముచే నాంధ్ర, మొకమాఱును సంస్కృత మొకమాఱు నగును. ఆ రెం డర్థములును బ్రకృతకథలో జక్కఁగా నదుకుకొనును. రెండవది యారోహమునందుఁ దెలుఁగును అవరోహమున సంస్కృతమునై కథ కుపస్కారక మగుచున్నది. ఈవిషయము ప్రాజ్ఞలోకమునకు విదితమే.

ఆ రెండు పద్యములకు వ్యాఖ్యానముగా రచింపఁబడిన రెండు సీసపద్యముల సాహాయ్యమున మొదటఁ బదవిభాగము చేసి, కవి యిచ్చిన వ్యాఖ్యానపదముల సరిపుచ్చిన మహనీయులు బ్రహ్మశ్రీ ఆకుండి వ్యాసమూర్తి శాస్త్రులు వారనియుఁ దెలుఁ గర్థము చెప్పిన మహామహులు బ్రహ్మశ్రీ దేవులపల్లి నరసింహశాస్త్రుల వారనియు సరస్వతీముద్రితప్రతి పీఠిక యందుఁ గలదు. సూరనార్యుని నామముతోపాటు వారి పవిత్రనామములును మనకు స్మర్తవ్యములు. తరువాత వావిళ్ల వారి ప్రతియందుఁ జిన్న చిన్నమార్పులతోఁ బైవ్యాఖ్యానే యనుసరింపఁబడెను. మూఁడవది బ్ర॥ శ్రీ మల్లాది సూర్యనారాయణ శాస్త్రులవారి వ్యాఖ్య ఇందుఁ బైవ్యాఖ్యకు మెఱుఁగు

పెట్టఁబడినది. ఇన్ని వ్యాఖ్యానము లున్నవి కావుననే యిప్పుడీ వ్యాసమునకై నా యత్నము. "సతి కుడ్యే చిత్రమ్" అని కదా యభియుక్తోక్తి.

ఈ రెండు పద్యముల పూర్వోత్తరము ఇంచుక ముందుగా తెలిసికొనవలసి యున్నది. ధర్మపురియందు మదాశయుండను నొక రాజు గలఁడు. ఆతని పురమున నజ్ఞాతవాస మొనర్చుచున్న నలుగురు విప్రపతివ్రతలకుఁ నాలుగు వేదములును బుత్రులై పుట్టినవి. వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ, తుర్యాగము లను నామములే కాక వేద వేదాంగాది సకలవిద్యలును, గవిత్వపాటవమును బాల్యముననే లభించినవి. పసితనముననే రాజును దర్శింప నెంచిరి. రాజునకు యాగేచ్ఛ గలదనియుఁ బండితులు యాగమునకై ప్రేరింతురనియు నా యాగము నడపించు శక్తిలేని యా రాజపురోహితుఁడు పండితుల కెవ్వరికీ రాజదర్శనము లేకుండఁ జేయుచున్నాఁడనియు వీని యా నలువురు బాలురు పండ్లమ్ముకొనువారి వేషముతోఁ బండ్ల పుటికలు తలఁదాల్చి కోటలోనికిఁ బోయి రాజసన్నిధిని బండ్లగంపలు దించి భయపడుచు నిలిచి యుండ, రాజు వారిని గాంచి యాదరముతో "మీకు సంతోషమా, ఏచింతయు లేదు గదా" యని యడిగెను. వారిలోఁ ప్రథమాగముఁడు రాజు నెదుటికి వచ్చి

"క॥ మాయమ్మ మాన్యసునివే రాయలకై కావ దేవరా జే జే జే!
మాయాతుమ లానినయది షాయక సంతోషమున్నపల మిలసోమా"
కళా ౬,౧౬౮.

అని పలికెను. "ఓ ప్రభువా! నీకు ముమ్మాటికీ జయము! నీవు రాజవై ప్రోచుటచే మామనస్సులకు సంతోషము విరివిగ యున్నది. ఇది మాకు సిద్ధించిన ఫలము. మా అమ్మతోడు నిజము" అని పామరులవలె నచ్చతెనుఁగున దన ప్రశ్నకుత్తరమ్ముగ నుగ్గుల్లు

చదివిన పద్యమును విని రాజు సంస్కృతముగా నాపద్యము నే పద విభాగము చేయఁగా యజ్ఞము చేయు మని తన్నుఁ బురికొల్పు నర్థముగూడఁ గలదని గ్రహించి, వారిని బూజించి, తెల్లఁబోయి చూచుచున్న సభ్యులతో వీరి వాక్చాతురి మీకుఁ దెలియలేదా వినుం డని

సీ॥ ఆయంబు సరకు సేయకును శోభన మూలధనుఁడ ధనం బచ్ఛి
దంబు ముఖ్య, మైనయట్టిది తన్నునదియు తేని కజు యఃజించువా
నికి లక్ష్మి చేరుఁ బోత, కములు చేరవు రక్షకా! కోవిదులా క
ల్గిరా యసమోదుఁడవై యరుగకు, సమ్మిశ్రభావంబు సలుపుమా
యీ లక్ష్మి కోవిదు లనియెడు దేవభాష, వరుసఁ బదవిభాగ
విరచనతో నర్థ మరయఁ దోఁచుచున్నయది కరంబు, దెలియఁ
జూడుఁ డేతదీయాంధ్ర వచన సం, దర్భమునను శబ్దచిత్రవిదులు
కళా. ౬. ౧౬౬.

అని సంస్కృతభాషాపరముగాఁ బదార్థ మెఱుక చేసి సభ్యులసన్నుతులతో నానలువురు బాలురను బురోహితులుగా స్వీకరించెను. ఆ కందపద్యమునకు మూఁడు వ్యాఖ్యలలోఁ గల విశేషములను దెలిసి కొందము.

పదవిభాగము:—మా, ఆయమ్, మాన, సునీవే, రాః, అలవా, ఏకా, అవత్ + ఏవ, రాజే, అజేజే, మా, ఆయాతు, మలాని, న, యది, పాయక, సంతః, అసముత్, పల, మిల, సా, అమీ. అని కి వ్యాఖ్యలంచు సమము.

1 వ్యాఖ్య:—సునీవే = శోభనమూలధనుఁడా, ఆయమ్ = లాభమును, మా మాన = సరకుచేయకుము (గణింపకుము) రాః = ధనము అలవా = అచ్ఛిదము, ఏకా = ముఖ్యమైనదియు, అవదేవ = తన్నునదియు,—అజంయజతీతి అజేట్, అజేజే = అజుని బూజించు, రాజే,

రాజుకొఱకు, మా=లక్ష్మి, ఆయాతు=చేర్చును, మలాని=పాపములు, న=చేరవు. పాయక=ఓరక్షకా! సంతః=కోవిదులు (పండితులు) (సంతి) యది=కల్గిరా, కల్గినచో, అసముత్=సంతోషసహితుఁడవు గాక, నపల=(వారిని) చేరకుము, మిల=కూకుము, అమీ=యీపండితులు, సా=ఆలక్ష్మి అని వ్యాసమూర్తి శాస్త్రుల వారు వ్యాఖ్యానించినట్లు సరస్వతీ ముద్రణము.

II వ్యాఖ్య :—పై వాక్యానుసారమంతయు గలదు. కాని ఆయమ్=వచ్చుబడిని, అవత్+ఏవ, అవదేవ (తన్ను రక్షించునట్టి వారిని) రక్షించునది అనియుఁ జిన్న మార్పుతో వావిళ్ళవారి ప్రతి.

III వ్యాఖ్య :—మొదటివ్యాఖ్యానుసారమే కాని యీక్రింది పదముల వివరణమున విశేషించినది. అలవా=భిన్నభిన్నముకానట్టి రాశి=ధనము, ఏకైవ=ఒకటియే, అవత్=కష్టసమయములందు రక్షించునదగును. కావున మూలధనము వెచ్చింపరాదనుట. రై శబ్దము పుం లింగము, విశేషణములు స్త్రీలింగ నపుంసక లింగములు. క్షిప్తశేష కావున లింగవిపరిణామదోషము లేదు. అజేజే (అజాన్ యజతీతి వా, అజేన యజతీతి వా) బ్రహ్మవిష్ణు మహేశ్వరుల నారాధించునట్టి, లేక ఛాగపశువుచే యజ్ఞము చేయునట్టి, సంతః=సత్పురుషులు కోవిదు లగుసత్పురుషులకు వేదమే లక్ష్మి యనియు, వారినోట లక్ష్మి నివసించు ననియు శ్రుతి చెప్పుచున్నది కావున అట్టివారి కాశ్రయ మిచ్చి యజ్ఞము లాచరించి యింకను లక్ష్మి కాశ్రయుఁడవు కమ్మ అని భావము. అని బ్ర. శ్రీ. మల్లాది సూర్య నారాయణ శాస్త్రులవారిచే సంస్కరింపఁబడిన ప్రతి.

I వ్యాఖ్యలోఁ గవి యిచ్చినపద్యములోని దండాన్వయము లోని పదములు చక్కఁగా సన్నిహితము సరిపుచ్చఁబడలేదు. కాని "సెవల అను పదమునకు వారిని చేరకుము" అని వ్యాఖ్యానించుటలో౦ బె

మూలమందున్న "అరుగకుము" అని కాని 2, 3 వ్యాఖ్యలలో నున్నట్లు 'తొలఁగకుము' అని కానియుండిన సమంజసముగా నుండును.

II వ వ్యాఖ్యలో అవత్+ఏవ=కాపాడునదియ యని యర్థము గలదు. 'ఆవత్=తన్నునదియ' అని మొదటి వ్యాఖ్యలోనుండ రెండవదానిలో ని ట్లుండుట వింతగా నున్నది. 'ఆవత్' అనుటకు 'అవత్' అనుటయు, తన్నును అనుటకు రక్షించును అనుటయుఁ బ్రమాద మనుకొనవలెను. ఏమన :— లోకమున 'అవరక్షణే' అనుకొనుట పండితసామాన్యమున గలదు. కాని ధాతుపాఠమున "అవ రక్షణ, గతి, కాంతి, ప్రీతి, తృప్త్యవగమ, శ్రవణ, సామర్థ్య, యాచన క్రి, యేచ్ఛా, దీ. ప్త్యవా. ప్త్యాలింగన, హింసా, దాన, భాగ, వృద్ధిషు," అని యిన్ని యర్థములందుఁ గలదు. కవి యిచ్చిన తృప్త్యర్థకమే 'తన్నునదియ' యనునది. కావునఁ గాపాడునది యనుట స్థూలదృష్టిని వ్రాయఁబడిన దని తెలియ నగును. ఇఁక "ఆవత్" అనునది (తిఙన్తము) క్రియాపదము గాని విధేయవిశేషణము కాదు. అవధాతువునకు లఙంతరూపము. ఆడాగమము రాఁగా "ఆవత్" అని యగును. భూతార్థమున విహిత మగులఙ్ఞునకు వర్తమానార్థక మెట్లనినచో :—"ఛందసి లుఙ్ లఙ్ లిటః 3.4.6. ధాత్వర్థానాం సంబంధే సర్వకాలేషు ఏతే వా స్యుః. పక్షే యథాస్వం ప్రత్యయాః స్యుః అని కౌముది వైదికప్రక్రియ తివ పాదము. వేదమున సర్వ కాలములందును లుఙ్ లఙ్ లిట్టులు వికల్పముగా వచ్చు నని యుండుట చే లక్షార్థమున వచ్చిన లుఙ్ప్రత్యయము కాన సాధువు. కావ్యములందు వేదభాషకుఁ బ్రయోగము తగునా? అని యిట శంకింపఁ బనిలేదు. ఉపద్యమము చెప్పినప్రథమాగమాదులు నరాకృతి నున్న వేదము లసి స్ఫురింపుట చే యిట్టివైదికప్రయోగము ప్రదర్శింపఁ బడినది. వ్యాఖ్యావ పద్యమున "శబ్దతంత్రనిదులు" తెలియఁ జూడుఁ డనుటయు

నీభావమునకు స్ఫోరకము. మఱియు "రై" శబ్దము "అర్థ రై వి భవా అపి" అనుకోశమును బట్టి లోకమునఁ బుంలింగమై యుండ స్త్రీలింగవిశేషణములగు "అలవా, ఏకా" అనువానితో నన్వయ మై ట్లన్నచో:—ఇదియును వైదిక ప్రయోగ మనుకొనిన సాధు వగును. రై శబ్దము వేదమున స్త్రీలింగముగాఁ గలదు. శ్రు. సచంత య దుషసః సూర్యేణ చిత్రా మస్య కేతవో రా మవిందన్ అని ఋగ్వే దము. "చిత్రాం నానావర్ణాం, రాం రాయం-లక్ష్మీం, అవిందన్- అలభంత అని సాయణభాష్యము. రాం అనువిశేష్యమునకు చిత్రాం అనుస్త్రీలింగవిశేషణము పైఋక్కునందుఁ గలదు. కావున నే ప్రథ మాంగమునిచోట స్త్రీలింగముగా రైశబ్దమును జెప్పించిన సూరనా ర్యుని యౌచిత్యము సత్యముగదా!

ఇట్లు వైదిక శబ్దమాత్ర ప్రయోగమే కాదు. పై పద్యము నుత్తరార్థమందలి యర్థమును వైదికమే. శ్రు. సక్తుమివ తితఉనా పునంతో, యత్ర ధీరా మనసా వాచ మక్రత. అత్రా సఖాయః సఖ్యాని జానతే, భద్రైషాం లక్ష్మీ ర్నిహి తాధివాచి. (ఋగ్వేదము) "ధీరాః ధ్యానవంతః, మనసా ప్రజ్ఞానేన, వాచం శబ్దమయీంశ్రియం అక్రత అకృషత, అత్ర సఖాయః సమానఖ్యాతిమంతః సఖ్యాని సా యుజ్యాని (ఇతి కైయటః) జానతే, ఏషా లక్ష్మీ రధివాచి నిహితా లక్ష ణాత్ భాసనాత్ పరివృఢా భవతీతి అని పాతంజలమహాభాష్యము. పండితులు ప్రజ్ఞానముచే వాగ్రూపయగు లక్ష్మిని బడసి తత్స్వ రూపు లగుచున్నారు. వారి వాక్కులందు మంగళప్రద యగులక్ష్మి నివసించి యుండును. అని గలదు. ఈభావమును నుత్తరరామచరిత మున భవభూతియుఁ జెప్పియున్నాఁడు.

శ్లో॥ "ఆవిర్భూతజ్యోతిషాం బ్రాహ్మణానాం యే వ్యాహారా స్తేషు మాసంశయో౽భూత్ భద్రా హ్యేషాం వాచి లక్ష్మీ ర్నిష క్తా, నైతే వాచం విప్లుతార్థాం వదంతి."—

గీ॥ భూమి తేజస్సమేశ్వ తాభూమిసురుల
పలుకులం దెప్డు సందేహపడుట దగదు
భద్రయోగ లక్ష్మి నివసించు వారినోటఁ
గల్ల యగుమాట వారికిఁ గలుగ దెపుడు.

జయంతి రామయ్యపంతులుగారి యాంధ్రీకరణము.

ఓరాజా! మూలధనము దాచుకొనుచు లోకులను దృష్టి పఱుప రాబడిని వెచ్చించుకొనుము. అవిచ్ఛిన్నముగా ధనము నీ యక తృప్తి కలుగదుగదా! ఆధన మెట్లు వచ్చు నందువా పరమే శ్వర ప్రీతిగా యజ్ఞము లొనర్చిన జాతవేదుని దయవలన పాపములు పోయి లక్ష్మి లభించును. ఆయాగము నెట్లు చేయుదు నందువా వేదవిధిజ్ఞు లగు పండితుల నారాధింపుము. వారినోట లక్ష్మి వసించి యుండును. కావున వారు లక్ష్మీస్వరూపు లని తెలిసి, అట్టివారు వచ్చి రని తెలియఁగానే తొలఁగిపోక వారిని గలసికొని పూజింపుము” అని యుపదేశము.

యజ్ఞస్వరూపుఁ డగుజాతవేదుఁడు లక్ష్మీప్రదాత యని శ్రీ సూక్తమున “హిరణ్యవర్ణాం హరిణీం సువర్ణరజతస్రజాం,చంద్రాం హిరణ్మయీం లక్ష్మీం జాతవేదో మమావహ” ఇత్యాది వాక్యములు చాలఁ గలవు. కావున యజ్ఞము లక్ష్మీప్రద మనుటకును, పండితులు శ్రీస్వరూపు లనుటకును, వేదసూక్తులే యాధారమని గ్రహించుకోఁ దగు నని పై పద్యముయొక్క భావము.

పైని జూపినయర్థములకై శబ్దములుగూడ వేదములోని వని తెలిసికొనుటకు శబ్దతంత్రవిదులు దూరదృష్టి నుపయోగింపఁ డని హెచ్చరించుచున్న సూరనార్యుని చమత్కారమునకు జోహారు సేయుట దక్క నట్టిట్టన శక్యమా!

పురోహితునకుఁ బండ్లమ్ముకొను వారిమాటలవలెఁ బామరోక్తులా? రాజునకు యజనోపదేశమా? ఆయుపదేశ మంతయు వేదోదితమును వైదికభాషయునా? అందును వేదపండితులకు నగ్రస్థానమా? భాషాద్వయసంశ్లేషమా? ఆహా! రెండర్థములును బ్రకృతమున కెంత సొగసు గూర్చినవి! ఇఁక రెండవపద్యము నరయుదము.

II అవరోహణమున సంస్కృతముగల కందము.

మదాశయుని సభలో "మాయమ్మాయన" అనుపై పద్యము చెప్పినప్రథమాగమాదులు పలువురును మదాశయుఁడును గూడఁ గళాపూర్ణునిసభయందుండ మణిహారప్రభావమున బాలిక యగు మధురలాలస చూచినట్లు వెనుకటికథ నంతను జెప్పెను. కళాపూర్ణుఁ డాభాషాశ్లేషవైచిత్రి కబ్బురపడుచు, నెదుట నున్న ప్రథమాగమాదుల నరసి "అట్టి కవితాపాటవము మీ కిప్పుడును గలదా" అని వినోదముగా నడుగ ప్రథమాగముఁడు జేసిప్రశ్న కుత్తరముగా కందపద్యముతో.

క॥ తా వినువారికి సరవిగ భావనతో నాను నతిపభావి సుతేజా!
దేవర గౌరవమహిమన మావలసినకవిత మరిగి మాకు నధీశా ౧౩౭

(మిక్కిలి ప్రకాశించు పరాక్రమముగల ఓ రాజా! మీ రొసఁగిన గౌరవాతిశయము చేతనే వినువారికి యుక్తమగునట్లు మాకుఁ గావలసిన కవిత్వము స్వయముగా మావశమై యుండును.) అని పలుకఁగా విద్యాపూర్ణుఁ డగు కళాపూర్ణుఁడు "బళిరా నా ప్రశ్న కిచ్చినసమాధానము విచిత్ర మగుపద్య మయ్యెనే" అనెను "అట్లు" అని కవీంద్రుఁడు నవ్వెను. రాజు "తిరుగఁ బఠింపుమా" అనఁగా ని ప్రభు ప్రభుని బుద్ధికుశలత మెచ్చుకొనెను. ఇట్లు వారిద్దఱు పరిపుచ్చుకొనఁగా, నందలి వైచిత్రి తెలియక తెల్లఁబోయి చూచుసభ్యులం

గాంచి కళాపూర్ణుఁడు "తిరుగఁ బలికెదవుగా" యనఁగా మరలఁ జదువు మని యాటి నడుగుచున్నారు గాఁబోలును అట్లుగాదు వినుఁ డని

సీ॥ ఏలు మా నాయక యిల గిరు లెంతకా, ల మ్మంత కాల మోనస్సుతుండ
మిన్నుల శోభిల్లెదు లవకుమారసమాన, మానుఁడ మహిమనమానమైన
గౌరవం బొసఁగుచుండఁగ ప్రభు విల్లు గ్గంగ నోయి! ప్రభువుఁ డీ
గౌరవమున
నభినవ తేజస్సుఁ బై వాణి రసములు కురిసెడునట్టిది గలుగఁగఁగాను
గీ॥ వినుతి సేయుచివాఁడై యుండును మహోగ్ర
మున్నయది సంస్కృతింబునఁ జెప్పనిరాజ,
వరుసఁ దుది నుండి మొదలికిఁ దిరుగఁ జదువ
నా తెనుఁగుపద్యమున బుధు లరసికొనుఁడు

కళా. ౬. ౧౬౨

అని పలికి సభ్యుల నానందింపఁజేసి ప్రథమాగమాదులను గౌరవించెను. తరువాత నింకను నెత్తయో కథ గలదు. అది యట్లుండు గాక! ఇఁక నీపద్యమునందలి విశేషములుఁ గూడఁ దెలియఁ దగిన వగుటచే వెనుకటిమూఁడు వ్యాఖ్యలను ముందు తెలియుదము. మూఁడువ్యాఖ్యలు నర్థనిర్ణయమున నొక్కటియే. మాటలలో నీషద్భేద ముండినను వేఱు కాదు.

పదవిభాగము :—శాధి, ఇన, క్ష్మామ్, ఆగిరి, మత, వికససి, లవమాన, మహిమనవరగౌరవదే, జాతే, సువిభో, ఇతి, నను, నా అతకి, నవభాతి, గవి, రసకిరి, వా, సువితా.

వ్యాఖ్య :—ఇన = రాజా, ఆగిరి = పర్వతము లున్నంతకాలము, క్ష్మామ్ = భూమిని, శాధి = శాసింపుము, మత = సన్నుతుఁడా, వికససి = మిగుల శోభిల్లుచున్నావు, లవమాన = రామపుత్రుఁ డగులవుని యొక్క.


యెన్నెన్నియో భావముల కాటపట్టై యొప్పారెడియీపద్యమువంటి దేభాషయందైన నెన్నఁడైన నుండెనా? ఉండునా? "యేన అస్మిన్నతివిచిత్రకవిపరంపరావాహిని సంసారే కాళిదాసప్రభృతయో ద్విత్రాః పంచషా వా మహాకవయ ఇతి గణ్యంతే" అనుధ్వన్యాలోకమునకు లక్ష్యమైన మహాకవులలో సూరనార్యుఁ డొకఁ డని యీయొక్కపద్యమే ఘంటాఘోషముగాఁ జాటుచున్నది. ఇట్టి చిత్రము లాపద్యమం దింక నెన్నియున్నవో యనిపించుచున్నది. శబ్దశాస్త్రవేత్తలను సూక్ష్మముగాఁ బరిశీలింపు మనుచున్నాఁడు. అది మనసున నుంచుకొని విమర్శించిన నింకను వైచిత్రి కనవచ్చును గాఁబోలును! బుద్ధిమంతులగు శబ్దశాస్త్రవిదు లింకను, సూక్ష్మేక్షికఁ బరయుదురు గాక!

ఈ రెండు పద్యముల భావమును వరుసగాఁ బరికించినయెడలఁ బండితులకలననే రాజునకు లక్ష్మి కలుగు ననియు, వారిపోషణము రాజున కావశ్యక మనియును రాజాశ్రయము గలిగినచో నేమాత్రము విజ్ఞానముగల వరపుత్త్రుఁడైనను నసవంత ముకుపాధ్యుఁ గలకవి యగు ననియు, నన్నయభట్టారకుఁడు రాజనరేంద్రుండు లోకమున నజరామరకీర్తి గలవారి నొనర్చె ననియు "కవినాచ విభుః విభునాచ కవిః కవినా విభునాచ విభాతిసభా" అని కవికిని విభునకు నన్యోన్యాశ్రయ మావశ్యక మనియుఁ దెలియవచ్చుచున్నది. ఇన్ని భావధ్వనులతో వింతశబ్దవైచిత్రితో నలరారు నీపద్యద్వయము కళాపూర్ణోదయమునకే కాదు. సకలకావ్యసారస్వతమునకును రత్నదీపకళికయ్యనక తీఱ దని మనవిచేయుచు, నిం దేదేని గుణముగ్రహించి, నాలోపము లేవేని దోఁచిన మన్నింప విజ్ఞులను గోరుచు, నీవ్యాస రచనకు మార్గములు వేసి, ప్రోత్సాహమిచ్చినాదరమూర్తులగు పండితమిత్రులకు నమఃశిష్యుఁడనై వందనము లర్పించుచు, నింతటితో విరమించుచున్నాను.

శ్రీ తిరుపతి వేంకటేశ్వర ప్రాచ్య పరిశోధనాలయము వారి నూతన ప్రకటనములు – శ్రీ వేంకటేశ్వర స్తుతి రత్నమాల

బ్రహ్మశ్రీ. శ్రీ చేటూరి ప్రభాకరశాస్త్రిగారిచే సముకూర్పఁబడి తిరుపతి శ్రీ వేంకటేశ్వర ప్రాచ్యపరిశోధనాలయమువారిచే ప్రకటింపఁబడినది. వెల రు 1–2–0. శ్రీ శాస్త్రిగారు ఆంధ్రవాఙ్మయమున ప్రబంధశతకాదులలో గల శ్రీ వేంకటేశ్వరస్వామి స్తుతుల సేకరించి యొక యపూర్వ పద్యగ్రంథముగ ప్రకటనమునకు సిద్ధము గావించిరి. కాని ప్రకటితము గాకపూర్వమే వారు కీర్తిశేషులయిరి. వారు సమకూర్చిన గ్రంథమును పాఠకులు భక్తిశ్రద్ధలతో బఠించిన యానందము నొందుదురనుట నిర్వివాదాంశము. ప్రాచీన ప్రౌఢ ప్రబంధములు మొదలు యాధునిక గ్రంథములవఱకు పదునాఱు గ్రంథభాగములిందు గలవు. భక్తుల కీ గ్రంథము తంగేటిజున్నువంటిది. అతిమనోహరమైన యీ పద్యకావ్య మెల్లరకు నిరంతర పఠనీయము కాగలదనుట నిస్సందేహము. (4) Reports of the Summer School of Hindu Religion at Tirumalai for Years 1949 & 1950 శ్రీ తిరుపతి దేవస్థానము వారిచే నడుపబడుచున్న హిందూ మతోపన్యాసముల వివరించు 1949, 1950 సంవత్సరముల నివేదికలు. 1949 సంవత్సరమున శ్రీ సి. కణ్ణన్ రాజావారిచే ప్రారంభింబఁడి వివిధమతధర్మముల బోధించుటకై ప్రతి సంవత్సర మీయుపన్యాసములు పలువురు పండితులచే నిప్పింప బడుచున్నవి. ఇది ముఖ్యముగ దేవస్థానము యాజమాన్యమున నడుపబడెడి విద్యాలయోపాధ్యాయులకొఱకు ప్రథమమున నేర్పడినను, జన సామాన్యమునకు గూడ మిక్కిలి యుపయోగకరమని వేఱె చెప్పనక్కఱలేదు. ఈ నివేదికలయందు దెలుపఁబడిన యుపన్యాసముల పట్టికను గాంచినచో వని వేద ధర్మశాస్త్రేతిహాసములకును, వివిధ మత సిద్ధాంతములకును

ప్రాచ్య హిందూ సంస్కృతికిని సంబంధించినవగుట స్పష్టము. 1960 సంవత్సర ని వేదికయందు ముఖ్యమగు యుపన్యాసముల సంగ్రహము గూడ జేర్పఁబడినవి. ఇంకను విపులముగ నున్నచో నాయా పండితుల పరిశోధనా ఫలితములు పాఠకులకు లభింపగలవు. ఆంగ్ల, ద్రవిడాంధ్రభాషల నీ యుపన్యాసము లిప్పింపబడుట, వీని ప్రాశస్త్యమును, దేవస్థానమువారి సమత్వభావము నెఱుకపఱచుచున్నవి. ఇట్టి యుపన్యాసములు శ్రీ దేవస్థానమువారు ప్రతి సంవత్సరమునందును నిర్విఘ్నముగ నిత్యోఽధికముగ జరుపుదురు గాక యని యాశింపుచున్నాము.





# ఆంధ్ర సాహిత్య పరిషత్తు

## వికృతిసంవత్సర కార్యనివేదిక.

(1960—61)

వికృతిసంవత్సరముతో పరిషత్తునకు ముప్పదితొమ్మిది సంవత్సరములు గడచినవి. పత్రికాముద్రణ గ్రంథప్రకటనములకు గొన్ని యార్థికాది విషయములగు నడ్డంకులు కలుగుచున్నవి. భాషాభిమానులందఱును పరిషత్తునందభిమానమును వహించి నూతనమార్గముల దీనిని నడపుటకు యత్నింపవలసియున్నది. పూర్వముద్రిత గ్రంథములు పునర్ముద్రణము నొందవలసి యున్నది. నూతన గ్రంథములు ప్రకటనార్హములగువానిని వెంటనే ప్రకటింపవలసియున్నది.

నూతన పరిషద్భవన నిర్మాణకార్యమున స్థలము సంపాదించుటకు, భవనప్రవేశమహోత్సవమునకు, భాండాగారము సమకూర్చుటకును గార్యనిర్వాహకవర్గమువారు లోకులకు ఋణపడవలసివచ్చినది. వానిని దీర్చి పరిషత్తునకు మూలధనము సమకూర్చుటకై పరిషత్సభ్యులందఱును తమ శక్తికొలంది ప్రయత్నింపవలసి యున్నది.

పరిషద్భాండాగారమున ముద్రితగ్రంథములు సుమారు 6000 ను, తాళపత్రగ్రంథములు 4678 ను గలవు. తాళపత్రగ్రంథములు శిథిలములుగాకుండ వానికి ప్రతులను వ్రాయింపవలసియున్నది.

ఈ సంవత్సరమున బద్దెన నీతిశాస్త్రముక్తావళియు, ప్రగడపువారి కందములు, ఉదాహరణపద్యములను గ్రంథమున గొంత భాగమును బ్రకటించియుంటిమి. శివలీలావిలాసమున రెండాశ్వాసములు (అవతారికాభాగము కాక) ప్రకటింపఁబడినవి. మిగిలినగ్రంథ మెచ్చటనైన నున్నచో భాషాభిమానులు దాని నొసంగి గ్రంథమును బూర్తిచేయ సహాయపడుదురని కోరుచున్నాము.

పుస్తకభాండాగారమునువేర ప్రథమమునుండియు తాళపత్ర గ్రంథవివరణము ప్రకటింపఁబడుచున్నది. అది ప్రబంధ, వచన, లక్షణాది గ్రంథములు మొదలగు విభాగముల ననుసరించి మొదట ప్రక

## — పుస్తకవిక్రయము —

| నం | వివరము | మొత్తము |
|---|---|---|
| 1 | జైమినీ భారతము | 93-14-0 |
| 2 | యుద్ధమల్లుని బెజవాడ శిలాశాసనము | 16- 2-6 |
| 3 | జ్యోతిశ్శాస్త్రసారము | 2- 0-0 |
| 4 | జ్ఞానప్రసూనాంబికా శతకము | 0- 2-0 |
| 5 | సర్వేశ్వర శతకము | 1-14-9 |
| 6 | అకారాద్యముద్రితగ్రంథసూచిక | 0- 8-0 |
| 7 | చంద్రభానుచరిత్రము | 6- 2-0 |
| 8 | శివరాత్రి మాహాత్మ్యము | 14-14-3 |
| 9 | ఆర్యభాషావిభాగము | 2- 7-9 |
| 10 | ప్రాస్వరంగములు | 1- 6-0 |
| 11 | ప్రాకృత భాషోత్పత్తి | 8- 0-3 |
| 12 | శివతత్త్వసారము | 6- 2-9 |
| 13 | నారసింహపురాణము | 1-0-0 |
| 14 | మన్నారుదాసవిలాస నాటకము | 3-14-0 |
| 15 | కాళిందీ కన్యాపరిణయము మొదటిభాగము | 5- 5-9 |
| 16 | డిటో రెండవభాగము | 2-10-0 |
| 16 | రెడ్లనాటి రెండు శాసనములు | 0-15-0 |
| 18 | ఆంధ్రధాతుమాల | 4-8-0 |
| 19 | శాసన పద్యమంజరి మొదటిభాగము | 33- 1-6 |
| 20 | డిటో రెండవభాగము | 1- 0-3 |
| 21 | శబ్ద[illegible]సముచ్చయము రెండవభాగము | 0-10-0 |
| 22 | [illegible]ంధ్ర వ్యాకరణము | 4- 7-0 |
| 23 | రసాభరణము | 3-12-0 |
| 24 | షోడశకుమారచరిత్రము | 2- 0-3 |
| 25 | హంస సందేశము | 0- 7-3 |
| | మొత్తము | 212-5-3 |

# ఆంధ్ర సాహిత్య పరిషత్పత్రిక

## కాకినాడ



దేశభాషలందుఁ దెలుఁగు లెస్స.

సంపుటము ౪౦

సంచిక ౪-౬

# ఆంధ్ర సాహిత్య పరిషత్పత్రిక

## కాకినాడ

రెండు నెలల కొకసారి ప్రకటింపఁబడును.

( Journal of the Telugu Academy )

చందా సంవత్సరమునకు మూఁడు రూపాయిలు.

సంపుటము ౪౦. { ఖర / అశ్వయుజ - ఫాల్గుణములు. } సంచిక ౪-౬.

## ఖరసంవత్సర విషయసూచిక.

# సంపాదకీయము

ఈపరిషత్పత్త్రిక నెంతత్వరలోఁ బ్రచురింపఁ దలంచినను అని వార్యమైన యంతరాయములచే నాలస్యమైనందులకుఁ బాఠకులు మన్నింతురుగాక. మా పరిషత్తునందలి యపారాభిమానముచేఁ గడచిన మైదువత్సరముల ఆయవ్యయముల సరిచూచి యీసంవత్సర మాదాయ వ్యయముల నెట్టి ప్రతిఫలాపేక్షయు లేక యత్యుదారతతోఁ బరిశీలించిన శ్రీద్రోణంరాజు కామేశ్వరరావు (చార్టర్డు అక్కౌంటంటు) గారికి, ఈవిషయమున వారి కన్నివిధములఁ దోడ్పడి మానుండి ప్రతిఫలము నే మాత్రము నపేక్షింపని శ్రీచిల్లూరి విశ్వేశ్వరరావుగారికి, శ్రీమైలవరపు వెంకటరత్నము, బి.ఏ., బి. కామ్. గారికి మాహృదయపూర్వక వందనముల సమర్పించుచున్నాము.

అడిగినదే తడవుగా నతికాలములో "స్వప్న వాసవదత్త" యను భాసకృతి ననువదించి యిచ్చి పరిషత్తునకమోఘమైన సేవగావించిన శ్రీమధునాపంతుల సత్యనారాయణ శాస్త్రిగారికి, శ్రీ చిలుకూరి పాపయ్యశాస్త్రిగారికిని మాహృదయ పూర్వక వందనముల నర్పించు చున్నాము.

మాపరిషత్తునందలి నిరంతరాభిమానముచే నెన్నోవిధములఁ దోడ్పడి దానియభివృద్ధికిఁ గారణభూతులైన శ్రీమతి ప్రభల వెంకట సుబ్బమ్మ, శ్రీపురాణం భద్రయ్యనాయఁడుగార్ల మృతికి హృదయ దాహకమగు సంతాపమును వెలిఁబుచ్చుచున్నాము.

## శ్రీమతి ప్రభల వెంకటసుబ్బమ్మగారు

ఈమె సుప్రసిద్ధులగు జయంతి రామయ్యపంతులుగారికి సోదరి; విశాఖపట్టణములో న్యాయవాదిగను, సాలూరు ఎస్టేటు దివానుగను ఖ్యాతిఁజెందిన ప్రభల సుందరరామయ్యగారి ధర్మపత్ని. ఉద్యోగము నుండి విశ్రాంతి నొంది ధవళేశ్వరమున నివసించుచుండ, సుందరరామయ్యగారు కాలధర్మమందిరి. లేక లేక కల్గిన ఒక్క పుత్రుఁడును పుత్రికయు అంతకుమున్నే గతించిరి. దంపతు లిరువురును విద్యావంతులు, సాహిత్య

ప్రియులు, తమ సర్వస్వమును లోకారాధనకై వినియోగింప, కృత నిశ్చయులు. వెంకటసుబ్బమ్మగారికి సమగ్రమగు పాండిత్యమేగాక, తెనుఁగునఁ గవితాధోరణికూడఁ గలదు.

ఆంధ్రవిశ్వవిద్యాలయమునకు, తిరుపతి వేంకటేశ్వర ప్రాచ్యవిద్యా సంస్థకు, రాజమహేంద్రవరమున క్షయరోగ చికిత్సాశ్రమమునకు భూరి విరాళముల నిచ్చియున్నారు. దేవాలయములకు, మందిరములకు, ధర్మ శాలలకును విశేషసాహాయ్యము చేయుచుండెడివారు. ఆర్తులకు, విద్యా ర్థులకు, నెన్నఁడును లేదనుటయే యెఱుఁగరు.

ఆంధ్రసాహిత్యపరిషత్తునకు స్థిరవాసములేని కొఱంతఁదీర్ప సంక ల్పించుకొని, భవననిర్మాణముఁ జేయించి, 1946 లో శ్రీశ్రీ జయపురా ధీశ్వరులగు శ్రీవిక్రమదేవవర్మగారి యాధిపత్యమున, ఆంధ్రవాణి కర్పిం చిరి. ఆనాఁటి సభకేతెంచిన పండితుల నెల్ల యథోచితముగ సత్క రించి, విద్వాంసులయెడ తమకుఁ గలయాదరాభిమానముల వెల్లడించిరి.

పెండ్లిండ్లు చేసికొందు మనియు, బహుకుటుంబికులమనియు, ఆయమ నర్థించి, రిక్తహస్తములతో వెడలినవారు లేరు.

అడిగినంతయు నిచ్చువారు కలరు. ఏదేనొక కార్యమునకుఁ బట్టినదంతయు నిచ్చువారు గలరు; కాని తమకుఁగల సర్వస్వమును దాన ధర్మములకు వినియోగించెడివా రరుదు. తాము స్వయముగఁ జేసిన ధర్మములతోఁ దృప్తినొందక, వారి జీవితాంతమున నిల్చియున్న ఆస్తిలో ఆంధ్రసాహిత్యపరిషత్తున కాఱువేల రూప్యములను హరి జనసేవకసంఘ యాజమాన్యమున కాకినాడలో నున్న హరిజన వసతిగృహమునకు ఆఱువేల రూపాయలును చెందునట్లును, మరణశాస నము వ్రాయించియుంచిరి. ఎనుబదేండ్లకు పైఁబడిన ప్రాయమున 26-5-52 ని, ఈ జగత్కుటుంబిని భర్తృసాన్నిధ్యమున కేఁగెరి. వారి యాత్మకు శాంతి కల్గుఁగాక !

## పురాణం భద్రయ్య నాయఁడుగారు

వీరి జన్మస్థానము కిర్లంపూడి. పీఠికాపురియందలి యున్నత పాఠశాలాధ్యక్షులగు శ్రీ కూచి నరసింహము పంతులుగారి వాత్సల్యమున మెలఁగి వీరు మొదటిఫారము మొదలు మెట్రిక్యులేషను వఱకు విద్య నభ్యసించిరి. అనంతరము స్థానికమైన శ్రీ పీఠికా పురాధీశ కళాశాలలో శ్రీ బ్రహ్మర్షి రఘుపతి వెంకటరత్నము నాయఁడుగారి పాదపీఠముకడ యఫ్. ఏ. లో నుత్తీర్ణులైరి. పిమ్మట మదరాసు క్రిస్టియన్ కళాశాలలో డాక్టరు స్కిన్నరుగారికిఁ బ్రియశిష్యులై బి. ఏ. ఆనర్సు నందుఁ బ్రథమ శ్రేణిలో నుత్తీర్ణులై యాకళాశాలలోనే మొదటి యుద్యోగమున బి. ఏ. విద్యార్థులకు విద్యగఱపిరి. అటుతరువాత ప్రభుత్వ కళాశాలలో నుపన్యాసకపదవి నధిష్ఠించిరి. అచట నుపన్యాసకపదవి మొదలు క్రమక్రమముగ విద్యాపతి (Director of Public Instruction) వఱకుఁగల యున్నియుద్యోగములు చేసి తమబోధకతా శక్తియందు, పరిపాలన దక్షతయందు, సౌశీల్యమునందు నసమాన విఖ్యాతినందిరి. ప్రభుత్వోద్యోగవిరామసమయమున శ్రీశ్రీశ్రీ పీఠికాపుర మహారాజులుంగారి కోరికను బాలించుచు స్థానిక కళాశాలకు నధ్యక్షులుగా నుండిరి. ఆసమయమున శ్రీశ్రీశ్రీ మహారాజులుంగారు వీరిని పరిషత్కార్య నిర్వాహకసభ్యునిగా నియమించిరి. నాఁటినుండి వీరు పరిషత్తునెడఁ జూపిన యాదరాభిమానము లమోఘములు. వీరి యాదరణమువలననే 2-2-1951 తేదీ జరిగిన సంగీత నృత్యసభ జయప్రదమై పరిషదార్థికస్థితి కొంతకుదుటఁబడుటకుఁ గారణమయ్యెను. వీరిమరణముచే బరిషత్తున కొక యధినేతయు నవలంబనమును గతించెను. పరలోకమున వీరవ్యయానందముల నందుదురుగాక !

---

# 1951—52 ఖరనామ సం॥ర ఆదాయ వ్యయ పట్టిక

| | | |
|---|---|---|
| సంవత్సరాది నిలువ | | 337- 1-11 |
| బ్యాంకినుండి వడ్డి | | |
| శ్రీ వేంకటగిరి మహారాజావారి గవర్నమెంటు పత్రముమీద వచ్చిన వడ్డి. | 450- 0-0 | |
| శ్రీ బొబ్బిలి మహారాజావారి గవర్నమెంటు పత్రముమీద వచ్చిన వడ్డి | 400- 0-0 | 850- 0- 0 |
| పత్రిక చందాదార్లు | | 149- 0-0 |
| బదుళ్లు, చిల్లర ఆదాయములు, తెచ్చినవి | 270-12-0 | |
| బెనిఫిట్ పెర్ఫార్మెన్సువల్ల | 3,008-0-0 | 3,278-12-0 |
| పుస్తకవిక్రయము | | 1,642- 6-9 |
| | | 6,257- 4-8 |

1951—52 ఖరనామ సం॥ర ఆదాయ వ్యయపట్టిక.

| | | | |
|---|---|---|---|
| బ్యాంకివ్యయము | | 2-14-0 | |
| డిస్కవుంటు | | | |
| డిపోజిట్టులు | | | |
| ఆంధ్రా బ్యాంకి | 1,687-14-0 | | |
| ఇంపీరియల్ బ్యాంకి | 367- 1-7 | 2054-15-7 | 2057-13-7 |
| బదుళ్లు తీర్చినవి | | | 1,763-8-0 |
| పోష్టువ్యయములు | | | 28- 1-6 |
| ఉద్యోగుల జీతములు | | | 1,110- 0-0 |
| ఉద్యోగుల ప్రయాణవ్యయములు | | | 41- 1-0 |
| పత్రికకాగితము, ముద్రణము | | | 512- 2-0 |
| చిల్లర బైండింగు | | | 51- 3-0 |
| నిఘంటు బైండింగు | | | 369-12-0 |
| పత్రికలకు చందాలు, కొనిన పుస్తకములు | | | 159-13-6 |
| సాదరు | | | 62- 8-0 |
| చితా నిల్వ | | | 101- 6-1 |
| | | | 6,257- 4-8 |

శ్రీ సాహిత్యపరిషత్తువారికి,

యీపై పట్టికలు పరిషత్తువారిచే వుంచబడిన లెఖలతోను, ఓచర్లతోను సరిచూచి తయారుచేసినాను. అచ్చొత్తించిన పుస్తకముల నిల్వ తేల్చవలసియున్నది. చందాదార్లయొక్క బాకీలు తేల్చవలసి యున్నది. ఈ సూచనలకు లోబడి యీపై పట్టిక సక్రమముగా యున్నదని చెప్పగలను.

కాకినాడ,
28—8—52.

ద్రో. కామేశ్వరరావు,
చార్టర్డు అక్కవుంటెంటు.

# పుస్తక విక్రయము

| | |
|---|---|
| 1. అకారాద్యముద్రితగ్రంధసూచిక | 1- 14-0 |
| 2. అమరుకము - ,, జయంతి రామయ్యపంతులుగారు | 5- 9-6 |
| 3. అరవదేశమునందలి ఆంధ్రవాఙ్మయము అక్కిరాజు ఉమాకాంతముగారు | 1- 6-0 |
| 4. ఆర్యభాషావిభాగము - శ్రీమాన్ మేడేపల్లి వేంకటరమణాచార్యులుగారు | 3- 4-3 |
| 5. ఆంధ్రధాతుమాల | 4-14-3 |
| 6. ఆంధ్రకౌముది - గణపవరపు వేంకటపతికవి | 4- 2-3 |
| 7. ఆధునికాంధ్ర వాఙ్మయవికాసవైఖరి జయంతి రామయ్యపంతులుగారు ,, | 12- 6-3 |
| 8. ఉత్తరరామచరిత్రము - జయంతి రామయ్యపంతులుగారు బి. ఏ. బి. ఎల్. | 4- 0-0 |
| 9. ఉన్మాదసహస్రము, (వేయిపద్యములు) వెఱ్ఱికి వేయివిధములు క్రో. సూర్యరావుగారు | 0-12-0 |
| 10. కవిజనోజ్జీవని-సమస్యలు-శ్రీకోటి రఘునాధ తొండమాన్ మహీపాలుఁడు | 0-15-9 |
| 11. కావ్యాలంకారచూడామణి పాఠభేదములు | 0- 8-0 |
| 12. కాళిందీ కన్యాపరిణయము (ప్రథమభాగము) అహోబలపతి | 14-15-3 |
| 13. డిటో ద్వితీయభాగము | 5- 7-0 |
| 14. చంద్రభానుచరిత్రము- తరిగొప్పుల మల్లనకవి | 19- 4-6 |
| 15. చంపూరామాయణము - (ఆంధ్రము) జయంతి రామయ్యపంతులుగారు ,, | 1- 0-0 |
| 16. చాటుధారాచమత్కారసారః- (సంస్కృతము) | 1- 8-0 |
| 17. జ్ఞానప్రసూనాంబికాశతకము | 0- 4-0 |
| 18. జైమినీభారతము- వచనము - సముఖము వేంకటకృష్ణప్పనాయకుడు | 102- 3-3 |

| | |
|---|---|
| 19. జ్యోతిశ్శాస్త్రసారము — కపిస్థలం కృష్ణమాచార్యులుగారు | 2- 3-0 |
| 20. నమస్కారములు ,, ,, | 0- 4-0 |
| 21. నీతిభవనము ,, ,, | 0- 4-0 |
| 22. పరిషత్పుస్తకభాండాగారము | 1- 0-0 |
| 23. ప్రాకృత భాషోత్పత్తి - శ్రీమాన్ మేడేపల్లి వేంకటరమణాచార్యులుగారు | 4- 3-6 |
| 24. బాలభారతము-(అగస్త్యకృతమునకుఁ దెలుఁగు) కొత్తపల్లి సూర్యరావుగారు | 5-14-0 |
| 25. మన్నారు దాసవిలాసనాటకము - రంగాజమ్మ | 11- 9-6 |
| 26. యుద్ధమల్లుని బెజవాడ శిలాశాసనము జ. రామయ్యపంతులుగారు బి. ఎ. బి. ఎల్. | 4- 4-6 |
| 27. రసాభరణము - అనంతకవి | 0- 3-6 |
| 28. రసార్ణవాలంకారము - ప్రకాశవర్షకవి | 2- 1-3 |
| 29. రఘునాథరామాయణము (ప్రథమభాగము) రఘునాథభూపాలుఁడు | 3- 1-0 |
| 30. రజతోత్సవసంపుటము (ఆంధ్రసాహిత్యపరిషత్తు) | 3- 8-0 |
| 31. రాయవాచకము - విశ్వనాథనాయని స్థానపతి | 9- 6-9 |
| 32. రెడ్డినాటి రెండుశాసనములు | 2- 6-0 |
| 33. లక్షణసారసంగ్రహము ... | 11-13-9 |
| 34. లౌకికన్యాయవివరణము - శ్రీమాన్ మేడేపల్లి వేంకటరమణాచార్యులుగారు | 2- 0-6 |
| 35. శతకసముచ్చయము (మొదటిభాగము) | 2-12-0 |
| 36. డిటో (ద్వితీయభాగము) | 2-10-0 |
| 37. శాసనపద్యమంజరి - జయంతి రామయ్య పంతులు బి. ఎ. బి. ఎల్. | 25- 6-3 |
| 38. శాసనపద్యమంజరి (ద్వితీయభాగము) | 4- 1-3 |
| 39. శివతత్త్వసారము - మల్లికార్జున పండితారాధ్యులు | 7-14-0 |

| | | |
|---|---|---|
| 40. | శివరాత్రిమాహాత్మ్యము - శ్రీనాధ మహాకవి | 26- 6-9 |
| 41. | షోడశకుమారచరిత్రము - వెన్నెలకంటి అన్నయ్య | 4-14-6 |
| 42. | సర్వేశ్వరశతకము - యధావాక్కుల అన్నమయ్య | 0-14-3 |
| 43. | సాంబోపాఖ్యానము - రామరాజు రంగప్పరాజు | 2-12-0 |
| 44. | సింహాసనద్వాత్రింశిక (ప్రథమభాగము) కొఱవి గోపరాజకవి | 11- 0-6 |
| 45. | డిటో (ద్వితీయభాగము) ,, | 11- 0-3 |
| 46. | సీతారామచరిత్రము - బాలకాండము మంత్రిప్రగడ సూర్యప్రకాశకవి | 1-4 -0 |
| 47. | సూత్రాంధ్రవ్యాకరణము - చిన్నయసూరి | 3- 9-6 |
| 48. | హంససందేశము (తెలుఁగుపద్యములు) కల్లూరి వేంకటరామశాస్త్రిగారు | 1- 0-3 |
| 49. | హాస్యతరంగములు - కొత్తపల్లి సూర్యరావుగారు | 0-14-0 |
| 50. | Dravidian Lexicography జయంతి రామయ్యపంతులుగారు బి. ఏ. బి. ఎల్. | 2-14-3 |
| 51. | Defence of Literary Telugu జయంతి రామయ్యపంతులుగారు | 2- 5-3 |
| 52. | పరిషత్పుస్తకభాండాగారము III భాగము | 1- 7-0 |
| 53. | శ్రీ సూర్యరాయాంధ్రనిఘంటువు I భాగము | 361- 0-0 |
| 54. | డిటో II భాగము | 284- 0_0 |
| 55. | డిటో III భాగము | 273- 8-0 |
| 56. | డిటో IV భాగము | 269- 8-0 |
| 57. | శ్రీ పిఠాపురం మహారాజావారి ప్రచురణములు | 67- 5-3 |
| 58. | కొత్తపల్లి సూర్యారావుగారి గ్రంథములు (సుబ్రహ్మణ్యము) | 3- 0-6 |
| | మొత్తము | 1,642- 6-9 |



# అరుంధతీ వసిష్ఠము

శ్రీ బులుసు వేంకటేశ్వరులు బి. ఏ.;

( ప రి శి ష్ట ము )

క. అని చెప్పి కపిలదేవుని
మనమున కెక్కన్ నుతించి మఱి కర్దమునిన్
మనమార సంస్తుతించి య
తని యాత్మజులన్ విరించి తగఁ గని యనియెన్. ౧౯

చ. "సరసిజనేత్రలార! విలసద్గుణరాజితలార! మీర లా
పరమఋషీంద్రపత్ను లయి భాసిలఁగాంతురు దివ్యకీర్తులన్
బరఁగుదు రస్మదాదులకు భావన కందనిపూజసేయురై
కర మరుదైన మీకత జగత్త్రితయంబున కొజ్జబంతి యౌ. ౨౦

క. నాకంటె మిన్నలై సుభ
గాకారులునై యొసంగునట్టిమహర్షుల్
చేకొందురు మిమ్ము సతులుగ
లోకంబులు శుభములన్ వెలుంగఁగ మీచే." ౨౧

చ. అని కొనియాడి ధాత తనయాత్మజుఁ డైనమరీచిమౌనిచం
ద్రుని గని "వత్స! నీవు కళనుం గొని పత్నిగ గార్హాధర్మజీ
వనమున సంతతిన్ నిలుపు భావ్యము నీ కిది నిన్ను నీమె దే
వునిగను గొల్చి కీర్తిరమఁ బొందును లోకులు సంతసింపఁగన్". ౨౨

గీ. అని విరించి మరీచికి నాజ్ఞచేసి
కర్దమునియింట విడిచి శీఘ్రమున నేఁగె
నారదాదుల నాత్మనందనులఁ గూడి
సకల పుణ్యాస్పదం బాత్మసదనమునకు. ౨౩

ఉ. అంతటఁ గర్దమర్షియు బ్రియంబును గాంచి మరీచిమౌని న
త్యంతకుతూహలంబున సుఖాంబుధిఁ దేల్చుచు నాదరింపఁగా
నంతటిమౌనిచంద్రముఁడు నంతటిజ్ఞానియు నంతయోగ్యుఁ డా
వంతయుఁ గష్ట మందక యె యబ్బెఁగదా యని పొంగిపోయెడున్. ౨౪

గీ. కార్యమునయందుఁ గార్యము కలిసివచ్చు
ననియు సమవయస్కులు నని యందఱకును
నొక్కసారియె యుద్వాహ మొనరఁజేయఁ
దలఁచి వెదకం దొడంగు నుత్తమవరులను. ౨౫

మ. అనసూయాగుణగౌరవంబుఁ దలపోయం జొచ్చి సాదృశ్యస
ద్గుణసంపన్నుఁడు తుల్యరూపవిభవోద్భూతప్రకాశుండు స
జ్జనమందారుఁడు దివ్యశక్తినిధి విజ్ఞానప్రభావాఢ్యుఁ డౌ
మునితర్నం బగునత్రిమౌనిఁ దలఁ చెన్ ముమ్మాఱు సంప్రీతిగన్. ౨౬

చ. అమలినకర్దమర్షి హృదయంబునఁ బుట్టినపూజ్యభావ ము
త్తమముగఁ బాఱి పాఱి వినుతం బగుసద్వ్రతదీక్షు నున్నయ
త్రిమునిని జేరి యాతనికిఁ దీవ్రముగా జనియింపఁజేసె ను
త్తమతరుణీ వివాహదృఢతత్పరతన్ క్షణమాత్రలోపలన్. ౨౭

ఉ. భావన కెంతశక్తి తలఁపన్ విలసిల్లునొ యారయ, యంచు సం
భావనఁ జేసి యత్రిముని - పావనకర్దమయోగశక్తిసం
భావన కాత్మ మెచ్చి యిఁక మానునె కాక వివాహ మంచుఁ గ
న్యావరకాంక్షఁ గర్దమగృహంబును జేరెను దత్క్షణంబునన్. ౨౮

మ. అహహా! మౌనితపఃప్రభావములు భావాతీతశక్త్యున్నతుల్
విహితాత్మక్రియ లంతరార్థములు గంభీరంబు లూహింపఁ; బ్ర
త్యహముం దోఁతు రలోకజీవనులుగా నార్యర్షు లెన్నంగ, లో
క హితశ్రేష్ఠులు వారె వారిఁ బొగడంగా నౌనె యెవ్వారికిన్! ౨౯

గీ. కర్దముఁడు దేవహూతి యుత్కంఠమీఱ
నత్రి కెదు రేఁగి యర్ఘ్యపాద్యంబు లొసఁగి
యుచితసంభావభావితు నొనరఁ జేసి
ప్రీతిఁ గూర్చిరి తాము సంప్రీతు లయిరి. ౩౦

గీ. శ్రద్ధ యనుకన్య కనురూపచరితుఁ డైన
పతి నరయఁ గోరి కర్దముఁ డురువివేక
మునఁ దలంచెను నంగిరోమునిని మిగుల
నిశ్చలం బైనయాత్మలో నిమిషమాత్ర. ౩౧

చ. ఘన మగునిష్ఠ నాత్మ శితికంఠపరాయణమై చెలంగఁ బెం
పున గనునంగిరోముని యపూర్వముగాఁ గనియెన్ హృదంతరం
బున నొకయంతరాయమును బూనినసనిష్ఠకు నంత దివ్యదృ
ష్టిని బరికింపఁ దోఁచిన దశేషభవిష్యకథావిశేషముల్. ౩౨

మ. అతిచిత్రంబులు దైవలీలలు మహాహంకారులై మానవుల్
మతిలో నెంతురు సర్వముల్ నిజకృతుల్ గా నాకు నేఁ డిట్టిస
ద్వ్రతభంగంబులు పెండ్లిబేరములు సంప్రాప్తించెఁగా! యంచు స
మ్మతి నేతెంచెను గర్దమర్షికడ కా మాన్యాత్ముఁడున్ వెంటనే. ౩౩

గీ. కర్దముఁడు దేవహూతియుఁ గౌతుకమున
నతని కెదు రేఁగి యర్ఘ్య పాద్యంబు లొసఁగి
సర్వసత్కారము లొనర్చి సంతసమున
నాత్మమందిరమున నిల్పి రతులభక్తి. ౩౪

గీ. పూర్ణసుగుణాబ్ధి యగుహవిర్భువును దలఁచి
తుల్యరూపగుణంబులు తోఁచినంత
ఘనుఁ బులస్త్యుని దలపోసెఁ గర్దముండు
క్షణము హృదిలోనఁ దలపోసి సన్మనీష. ౩౫

మ. సుదతీరత్నములందు శ్రేష్ఠమయి తేజోరాశియై కామ్యముల్
మది వర్జించి తపఃప్రభావమున సమ్మాన్యాత్మయై యొప్పుచున్
ముదమొప్పన్ విహరించుచున్ వెలయుపూవుంబోఁడి పుణ్యంబులన్
బ్రోదుల్ సేయు నరుంధతీరమణి కేపుణ్యుండు పాత్రుండౌనో ? ౪౮

క. అని కర్దముఁ డత్యంతము
మనమునఁ దలపోసెఁ దుల్యమహిమాన్వితు నె
వ్వనిఁ బ్రార్థింతునో యని నె
మ్మనమునఁ బొడకట్టఁడయ్యె మహితుఁ డెవండున్. ౪౯

గీ. కలఁడు కలఁడు వసిష్ఠర్షి కలఁ డటంచు
నెంచుచుండును గాని యేరీ ? తదీయ
దివ్యతేజంబు సైరింపఁ దివురవార
లనుచు భయమందుఁ దలపోయ నతని నితఁడు. ౫౦

చ. భువనములందుఁ బొల్పెసఁగుపుణ్యుల నెల్లర నుత్తమర్షులన్
మిపులఁ బ్రసిద్ధులై చనుమనీషుల నెంచి వసిష్ఠమౌనియే
తపును బరిగ్రహింపఁ గడుధన్య నరుంధతి నంచు నెంచి యా
ప్రవిమలమానసాంబురుహుఁ బ్రార్థనచేసెను గర్దమర్షి తాన్. ౫౧

ఉ. కర్దమమౌని ప్రార్థనముఁ గాంచి వసిష్ఠుఁడు దివ్యదృష్టి సౌ
హార్దముతోడఁ గర్దమగృహాంగణభూమికి నేఁగుదెంచివన్
గర్దమదేవహూతు లతిగౌరవ మొప్ప సమాదరించియున్
మార్దవ మొప్పఁ బల్కియును మాన్యతఁ గొల్చి రనంతభంగులన్.

క. కరుణాళుఁడై వసిష్ఠుఁడు
పరమమనీషిని గ్రహించి పరిచర్యల నా
దరమేదురతను గాంచెను
నరుంధతిని సుగుణభూషణాంచితరూపన్. ౫౩

ఉ. కాంచినయంత నామె తనకాంత యటంచు గ్రహించి యాత్మలో
నెంచెఁ బరీక్షచేయ ధర నెంతటిరత్నమహత్త్వ మైన నో
క్కించుక గీటుఱాయిపయి గీఁచినయంతటఁ గాదె వ్యక్తమా
నంచు వసిష్ఠమౌని; యిది యాఁ గద ! యుత్తమభంగి యెన్నఁగన్.

గీ. "ఓయి కర్దమ ! నీయింట నున్నవారె
యిసుక వంట యొనర్చెడియిగురుఁబోండ్లు?
అట్టు లైన మనోభీష్ట మగును మనకుఁ
దెలుపు" మనఁ దెల్లవోయిరి లలన లెల్ల. ౫౫

గీ. తండులంబులు తెచ్చినఁ దగినరీతి
వండిపెట్టంగ వనితలు వలఁతు లగుదు
రంతియే కాని యిసుక నేయింతి వండఁ
గల దనుచు నూఱకుండిరి లలన లెల్ల. ౫౬

గీ. ఇతనికోరిక తీరనియెడల నేమి
సంభవించునో యని భయసంభృతుఁ డయి
కర్దముఁడు తెల్పె నీమాట కంబుకంఠి
యగు నరుంధతి కామె యిట్లనియెఁ బ్రీతి. ౫౭

క. "ఇది యెంతటిపని? తండ్రీ !
మది సంశయ ముడిగి చెప్పుమా యా ఋషికిన్
ముదమొదవ వండిపెట్టుదు
నిదె యిమ్మని యిసుకఁ దెచ్చియిమ్మా ! నాకున్." ౫౮

శా. ఈమాటల్ విని కర్దముండు మదిలో నెంతో ముదం బంది యా
భామారత్నము చేయఁజాలు నని చెప్పంబోయె నమ్మౌనితో
ఏమో ? యెంతటి శక్తి యున్నదియొ? మేలే కాద యట్లైనచో
నీముష్టింపచుఁ డిట్లనన్ గతము లున్నే యంచు లోకుల్ వెసన్. ౫౯

చ. ఎవరికిఁ దోఁచినట్లుగ నెల్లరుఁ బల్కికొనన్ వసిష్ఠుఁ డ
య్యువిద కొసంగె నాయిసుక నొప్పుగఁ గొల్చి సమంచితంబుగాఁ
దవిన తెఱంగునన్ నలువిధంబుల భక్ష్యము లేహ్య చోష్యముల్
మివు లగుపానముల్ జలుప లేమయుఁ గైకొని భక్తిపెంపునన్. ౬౦

గీ. ఇది యపూర్వము దీనినె ట్లీపడంతి
చేయఁజాలునొ చూత మచ్చెరు వటంచు
సిద్ధసాధ్యులు దేవతల్ శ్రేణి గట్టి
యంబరంబున నిల్చిరి సంబరమున. ౬౧

ఉ. ఈచెవి నాచెవిం బడి యనేకజనంబులు మౌనిశేఖరుల్
చూచి తరింత మంచుఁ గడుఁ జోద్యమటంచును జేరవచ్చి సం
కోచము లేక యమ్ముని నకుంఠితతేజుని జ్ఞానమూర్తి భా
షాచతురాననున్ గని ప్రశంస యొనర్చిరి భక్తియుక్తులై. ౬౨

మ. తరుణీరత్న మరుంధతీవనిత చేతఃప్రీతిగా మౌనిశే
ఖరుఁ డైనట్టి వసిష్ఠుఁ డిచ్చునిసుకన్ గైకొంచుఁ బాత్రంబులన్
సరిగా నాల్గిటఁ బోసి భక్ష్యమును జోష్యం బంతటన్ లేహ్యముల్
వరపానీయములన్ బొనర్చె క్షణకాలంబందు నేర్పొప్పఁగన్. ౬౩

ఉ. ఆయమచేతిచల్వ యది యట్టిదయేమొ క్షణంబులోన నా
ప్యాయపుభక్ష్యచోష్యములు నయ్యెను లేహ్యము లయ్యె నంతఁ బా
నీయము లయ్యె నయ్యిసుక; నిశ్చయ మిట్టి పవిత్రహస్తముల్
చేయఁగ లేనిదెద్ది యని చిత్తరులై కరులైరి చూపఱుల్. ౬౪

చ. ధణధణ దేవదుందుభులు తద్దయు మ్రోసె, సురాళిఘంటికల్
గణగణ మ్రోఁగెఁ, దూర్యయుగళంబుల నాదము లొప్పె, నప్సరో
గణముల యాటపాటలును గమ్మని నృత్యములున్ జెలంగె, నా
క్షణమునఁ బుష్పవర్షమును గాఢముగాఁ గురిసెన్ బొరింబొరిన్. ౬౫

మ. దిశ లెల్లన్ శమితంబులయ్యెఁ దమయుత్సేకంబులన్ వీడి స
ద్యశమున్ గాంచఁగ శాంతముల్ గనియె సంద్రంబుల్, సుహృత్పాళికిన్
వశమయ్యెన్ సకలేంద్రియంబులును సంప్రాప్తించె లోకాళికిన్
బ్రశమానూనసుఖం బరుంధతి యొనర్పన్ వంట చిత్రంబుగన్. ౬౬

మ. జయనాదంబుల దేవకామినులు పుష్పవ్రాతముం జల్లఁగా
భయభక్తిప్రతిపత్తులన్ ఋషిసమీపప్రాంతముం జేరి "ఓ
ప్రియమౌనీశ్వర ! సిద్ధమయ్యెను మనోభీష్టంబు తీరంగ వం
ట యిదే ర"మ్మని చేరఁజీరెను వసిష్ఠబ్రహ్మ నక్కాంత తాన్. ౬౭

శా. "సంతోషించితి నేల భోజనము ? నీసాంగత్యమే కోటివేల్
కాంతా ! నే నిదె వత్తునిప్పుడె లసద్గంగా జలాపూర్ణ మ
త్యంతప్రీతిద మాకమండలువుఁ జేతం బూని నా రాకప
ర్యంతం బిద్ది గ్రహించి యుండు"మని తా నందించె నమ్మౌనియున్.

క. అందించిన నాకాంతయు
నందించి మహాప్రసాదనయసంగతిఁ దా
నందికొనె నాకమండలు
వందక సందేహ మించుకైనను భక్తిన్. ౬౯

మ. జలపూర్ణంబగునాకమండలువు హస్తం బందునం బట్టి యా
లలనారత్నము నిల్చె నమ్మునియు సంలక్షించి యక్కన్నె న
మ్మలవేగంబున నేఁగె నెచ్చటికో యేమో యెందుకై యేఁగెనో
తెలియన్ రా దటఁ బ్రొద్దు క్రుంకినను నేతేఁడయ్యె నేపాటికిన్. ౭౦

క. దినములు కడచనెఁ బక్ష
మ్మును నిండెను నెలలుకూడఁ బోయెను గానీ
మునిమ్రుచ్చు రాకపోయెను
వనితామణి యేకదీక్షవదలక నిలిచెన్. ౭౧

ఉ. తిండియుఁ దిప్పలున్ గనక దీర్ఘదినంబులు వాసరంబు ల
ట్లుండి చలింపదయ్యె "నిటు లొప్పదు దాని నటుండ నిచ్చి యో
యండజయాన ! తిండి తిని యాపయిఁ జేయుము నిత్యకృత్యముల్
దండితనంబు వీడి యనఁ దా బదు లాడదు కంటఁ జూడదున్. ౭౨

శా. రాఁడయ్యెన్ మునిరాజు జాడ కనఁగా రాదయ్యెఁ దన్వంగి యి
ట్లేఁడుల్ పూఁడులు నేఁగుదెంచినను గానీ దీక్ష యేమాత్రమున్
వీడంజాలక యుగ్రనిష్ఠ నిలుపన్ వెన్వెంటనే లోకముల్
పీడెత్తెన్ నిజధర్మముల్ తొలఁగఁగాఁ బెంపేది రార్యర్షులున్. ౨౩

మ. కలగెం దోయధు లెల్లఁ జక్కనినదుల్ గాంభీర్యముల్ వీడి కాఁ
కలఁ దేలం దొడఁగెన్ జగం బులిసె శోకం బందె భూదేవియున్
వెలవెల్బోయె దివాకరుండు ఋషిసద్బృందంబు లెల్లన్ మన
శ్చలనం బందెను తాఱుమాఱయె సమస్తం బింక వేయేటికిన్. ౨౪

ఉ. కర్దమమానిచంద్రుఁ డధికంబగుప్రేముడిఁ జేరవచ్చి "నీ
దుర్దమ నిష్ఠచే జగ మధోగతి పొందఁగ నున్న దమ్మ ! యీ
దుర్దశ మాన్పఁగాఁ బరమదుస్సహ మీతప మింత మాను నిన్
గర్దమమానిపుత్త్రి వని గాసిలి తిట్టుదు రట్లు కానిచో". ౨౫

మ. అని యెంతెంతని వేఁడుకొన్నఁ జెవియం దావంతయున్ జేర్ప దే
మని మాటాడదు లోక మెట్లయిన నేమా నాకు నానిష్ఠ నా
కును జాలున్ బలుమాట లేల యిఁక నొక్కో నాఁగ నాదివ్యదీ
క్షను మానంబె సమస్తమున్ దెలుపునాఁగా నుండె నక్కాంతయున్.

గీ. తండ్రి ప్రార్థించి విఫలుఁడై తలఁచె లోన
నిట్టి దుర్దమవ్రత నిజం బెంచి చూడ
నాకు గౌరవహేతువే నాక కాదు
సకలలోక సంరక్షిణి సత్య మంచు. ౨

గీ. తండ్రి ప్రార్థించి విఫలుఁడై తప్పుకొనినఁ
దల్లి ప్రార్థించె మిక్కిలిఁ దా నరుంధ
తీరమణి పక్షపాతంబు తేటపఱుప
దయ్యెఁ దలిదండ్రులందు భేదంబుఁ జూపి. ౨

గీ. ఋషివతంసులు నొకరొక్కరే క్రమమునఁ
"తల్లి! యుడుగుము నీదీక్ష దయదలిర్ప
లోకముల నేలు" మన్న నాళీకనయన
యతనితోఁడిద లోక మం చాత్మఁ దలఁచు. ౭౯

మ. తలఁపఁ గొందఱు దీక్షయే యెఱుఁగ రేధైర్యంబునుం జూడ రా
ష్ట్రులు వారల్ కడు హీను లెన్నఁగను మందుల్, కొంద ఱీదీక్షయం
దలఁతిశ్రద్ధను జూపి బాధ యగుచో నావంకకే చూడ, ర
త్యలఘుల్ సువ్రత ముత్తముల్ విడువ రేయాతంక మేతెంచినన్. ౮౦

ఉ. ఈగతి నాయరుంధతి యహీనమహావ్రత దీక్షచేత స
ద్యోగ మహాగ్ని వెల్వడి మహోన్నతభంగి సమస్తలోకముల్
క్రాఁగఁగఁ జేయుచుండ సురకామిను లుత్తలమంద నింద్రుఁ డా
వేగముతోడ నేఁగి కడు వేఁడె విరించిని రక్షసేయఁగన్. ౮౧

మ. చతురామ్నాయము లొక్కపెట్టునను ఘోషల్ పెట్టఁ బద్మాసనుం
డతులప్రౌఢిమఁ గోలుపోయినటు లాహా! యంచుఁ జింతించుచున్
మతి దిట్టంబొనరించుకొంచు నిజహంసారూఢుఁడై కర్దమ
ప్రతికూఁతున్ వెదకందొడంగె మది సంభావించి యేతత్కృతిన్. ౮౨

గీ. నలువ విచ్చేసి యాయరుంధతిని గాంచి
"బిడ్డ! యుడుగుము. నీమనోభీష్ట మేమి?
జగము లల్లాడిపోయె నీసరణి తగునె?
మాను వ్రత" మని మఱి బతిమాలుకొనియె. ౮౩

గీ. నలువయంతటివాని నైనను గనంగ
నిష్టపడదాయె మాటాడ నెంచదాయె
నాయరుంధతి నిలుచుండి నట్లె నిలిచి
పట్టినకమండలువు నట్లె పట్టియుండె. ౮౪

ఉ. ఈమెఁ గదల్ప నింక వెఱ వేమియు లే దని బ్రహ్మ యాదిగా
నా మహితర్షి చంద్రులును నద్భుతకంఠనినాద మేర్పడన్
"ఓమహనీయతాపస! ఋషీశ! వసిష్ఠమహర్షి! శీఘ్రమే
యీమహిమాస్పదన్ గనఁగ నిచ్చటి కే పఱతేవె సత్కృపన్.

ఉ. నీకృప లేనిచో బ్రదుకనేరము దేవ! క్షణంబుకూడ నీ
యాకృపగల్గుచోఁ దృణము నేనియు మేరుసమానమే యగున్
మాకయి లోకసంకటము మాన్పుకోసము వేగ వచ్చి నీ
వీకమలాయతాక్షి వ్రత మింతకుఁ బూర్ణసమాప్తి చేయవే! ౧౬

గీ. లోకసంరక్షణార్థమై నీకు జన్మ;
మరయ మముబోంట్ల రక్షించుటగు వ్రతంబు;
కుంభసంభవ! విచ్చేసి కొమరుమిగులఁ
బెండ్లికొడుకవు కాఁగదే ప్రియ మెసంగ". ౧౭

క. అని వేఁడుకొనుచు నుండఁగ
మునిమూర్ధన్యుఁడు వసిష్ఠమునిచంద్రుఁడు న
వ్వినువీథినుండి దిగియెను
ఘనతేజము దిక్కులందుఁ గ్రమ్ముకొనంగన్. ౧౮

ఉ. వచ్చి నమస్కరించిన తపస్వుల కెల్లఁ బ్రతిప్రణామముల్
మెచ్చి యొనర్చి పద్మభవు మేదురభక్తి నుతించి వెంటనే
యచ్చపలాక్షిఁ గర్దముని యాత్మజఁ జేరి "లతాంగి! యీఁగదే
వచ్చితి నాకమండలువు భద్రము చేసితి విచ్చు మెచ్చితిన్". ౧౯

క. అను నవ్వసిష్ఠుపలుకులు
విని కన్నులు విచ్చి చూచి వినమితశిరయై
తనచేతికమండలువును
మునిచేతం బెట్టి కదలి మ్రొక్కె నతనికిన్. ౨౦

మ. సుమవర్షంబులు దేవతల్ కురియ యక్షుల్ కిన్నరుల్ నృత్యముల్
సమదస్ఫూర్తి నొనర్పఁగా మఱియు గంధర్వుల్ జయధ్వానముల్
ప్రమదం బారఁగఁ జేసి గీతవితతిం బాడంగ దివ్యంబు ది
వ్య మటంచుల్ జనముల్ నుతింప శుభముల్ప్రాప్తించెలోకాళికిన్.

గీ. "పడఁతి! లె మ్మింక శుభములు పడయఁగలవు
సిద్ధ మిది త్వన్మనోభీష్టసిద్ధి యగుట"
యని వసిష్ఠుఁ డరుంధతిహస్తయుగళిఁ
బట్టుకొని లేవనెత్తెను బ్రణయ మొప్ప. ౯౨

క. అహహా! మహర్షి పాణి
గ్రహణం బొనరించినంతఁ గన్నియ కపుడే
స్పృహ వచ్చి సిగ్గు గదిరినఁ
దహతహపడి లోని కరిగెఁ దరుణులు నవ్వన్. ౯౩

గీ. "తడయఁ జూడకు మింకఁ గర్దమమునీంద్ర!
శీఘ్రముననే వివాహసంసిద్ధిఁ గూర్పు"
మంచు నానతియిచ్చె నాయంచరౌతు
అవ్వసిష్ఠుఁడు వినఁ జెలువువ్వతోడ. ౯౪

మ. సుముహూర్తం బది నిశ్చయించుకొని యచ్చో సర్వసంభారముల్
సమకూర్చెన్ ఋషికర్దముండు పరమాశ్చర్యంబుగన్ మున్నె యా
త్మమహత్త్వప్రతిపాదకుల్ పరమసంభావ్యాత్ము లైనట్టి మా
నిమహాశ్రేష్ఠులుఁ జేయఁజాలనివి యున్నె యెట్టికృత్యంబులున్.

గీ. పెండ్లిపెద్దలు చనుదెంచి విడిసి యుండి
రతనిగృహమందు జామాత లంద ఱతని
నుతితతులఁ దన్పివా రైరి నతు లొనర్చి
యతఁడు గావింపఁ బెండ్లిండ నబ్బురంబె! ౯౬

మ. తనతోమ్మంద్రుకొమూర్తు లిట్లు పరమాత్మజ్ఞానవిజ్ఞానులన్
ఘనవాసీంద్రుల రూపమన్మథుల నిష్కాన్యాత్యులన్ దేవదే
వనికాయ స్తవనీయులన్ ద్రిభువనప్రఖ్యాతులన్ బ్రహ్మజీ
వనులన్ భర్తలుగా గడించి రని యాబ్రహ్మర్షి యుప్పొంగుచున్.

ఉ. మునికులసంప్రదాయమున మున్నటు లొప్పినశాస్త్రపద్ధతిన్
గని మనమందుఁ గర్దముఁడు కాంచి సదాచరణంబు వీనిమే
ళనమునఁ జేయఁబూనెను జెలంగి వివాహమహోత్సవంబులన్
వినుతవిధాన మొప్పఁగఁ బవిత్రగతిన్ సుమనోనుకూలతన్. ౯౮

గీ. బ్రహ్మమునుముందు నతనియాధ్వర్యవమున
సర్వదేవతాఋషిగణసన్నిధాన
మందు దివ్యవైభవముతో నలరెఁ గర్ద
మాత్మజలపెండ్లి లోకంబు లలరఁ బ్రీతి. ౯౯

చ. మునివరసామగానరవముం బురుడించుచుఁ గోకిలాంగనా
జనకలగానమాధురులు షడ్జములన్ బెనుపొందుచుండఁగా
ననవరతంబు నధ్యయనమందునఁ బాల్గొనుకీరరాజముల్
గొనకొని కల్పఁగాఁ దొడఁగెఁగూర్మిశ్రుతిన్ మునివేదఘోషతోన్.

ఉ. నృత్తము సల్పునచ్చరలు నెమ్మికులం బొనరించునాట్యసం
పత్తిఁ దదీయనూతనవిపర్యయముల్ కనినన్ మనంబులన్
హత్తుకొనంగ మైమఱచి యాటలు మాని నిజాత్తశాస్త్రమా
వృత్తిరొనర్చుకోఁ దొడఁగ నెల్లరు నవ్విరి సిగ్గుచేటుగన్. ౧౦౧

చ. అరవిడి నూత్నశోభల నయోచితభంగి దిశాముఖంబులన్
బరఁగఁగఁ జేయు పద్మములఁ బావనభంగిఁ గరేణుయూథముల్
సరసముగా గ్రహించి సుమసంగతిచే గజమాల లెన్నొ చే
కురిచి నవీనదంపతులకున్ గయిసేయుచు భక్తియుక్తులన్. ౧౦౨

ఉ. మందలు మందలై తమ కమందసుఖం బిది యంచుఁ జెప్పఁగా
డెందములందు నెంచిరొ కడిందిపొదుంగులతోడ దివ్యగో
బృందము లాప్రదేశమునకే పఱతెంచి పయస్సులన్ మహా
నందముతోడుతన్ గురిసి నందినులే యనఁ బొల్చు నిమ్ములన్.

గీ. పండి యుండినపండు లీపెండిలికయి
నిల్చియున్నవో నాఁగ నా నిమిషమందె
రాలిపడిపోయి యామునిరాజిభుక్తి
కొఱకుఁ జూపును వారి కకుంఠభక్తి. ౧౦౪

గీ. పిల్లతెమ్మెరలనె పంపి మెల్లమెల్ల
వారినును మేనులకు సుఖప్రమద మీయ
వాయుదేవుఁడు చూపు హృద్భక్తియుక్తి
తనసదాగతిత్వమ్ము సార్థకము గాఁగ. ౧౦౫

మ. తనకున్ రక్షకులై జగంబుల నితాంతప్రేమ వాటించుచున్
మనువారేకద ! వీర లంచుఁ దనకున్ మర్యాదగా వారికిన్
దనభక్తిన్ బ్రకటింపఁగా శమితతీక్ష్ణత్వంబునన్ మందమై
యినుఁ డొప్పున్ సమశీతలుం డయి గుణాకృష్టాత్ము లిట్లుండరే ?

గీ. స్వచ్ఛమై శారదాభ్రంబుచంద మగుచు
నొప్పె వినువీథి నీలిమ నొప్పుమిగిలి
సరసహృదయంబులను బోలి సరసులందు
నీరములు గాంచె స్వచ్ఛతన్ నిశ్చలతను. ౧౦౬

ఉ. ఈగతిఁ బంచభూతములు హృష్టములై మఱి హృష్టి నిచ్చి తే
జోగరిమన్ జెలంగఁ బరిశుద్ధమనస్కులు సంతసింపఁగా
నాగమవేదులై చెలఁగునార్యఋషీశులఁ జెట్టవట్టి శో
భాగురుతన్ జెలంగిరి శుభప్రదకర్దమపుత్త్రికామణుల్. ౧౦౭

గీ. సృష్టికర్తయు వారి నాశీర్వదించి
యాత్మధామంబునకు నేఁగె నంచమీఁద
తక్కుదేవత లాశీర్వితానములను
గురిసి వారలపైఁ జేరుకొనిరి దివిని. ౧౦౯

వ. ఆ పిమ్మట యథావిధివివాహసంస్కారానంతరము
దేవహూతీకర్దములు తమతొమ్మండ్రుముద్దు
గుమ్మ లగుకూఁతుండ్రను దొమ్మండ్రుగు
రల్లుండ్రకు నొప్పగింతలు పెట్టి కన్నులనీరు గ్రమ్ముకొన ౧౧౦

ఆ. "ముద్దుబిడ్డలార! ముదముతోడుత నేఁగి
పతులవెంట వారె గతులు కాఁగ
మమ్ము మఱవకుండ మహితయశస్సము
పార్జనమ్ముఁ గాంచి వఱలుఁ డమ్మ!" ౧౧౧

చ. అని తమకన్యలన్ బతుల కర్పణచేసి సగౌరవంబుగా
ననుపమవస్తుసంతతు లనంతము వారల కిచ్చి నిత్యనూ
తనములు కట్టుఁబుట్టములు ధన్యత వారి కొసంగి మేలిభూ
షణము లొసంగి పంపిరి ప్రశాంతమనస్కత వారి నెల్లరిన్. ౧౧౨

గీ. తుద కరుంధతీదేవిని ముదము మీఱ
నవ్వసిష్ఠునితోఁ బంపునవసరమునఁ
గనులవెంబడి నశ్రువాహినులు పాఱె
దేవహూతికిఁ గర్దమధీమణికిని. ౧౧౩

గీ. ఇది యగునరుంధతీవసిష్ఠేష్టకావ్య
రాజమున ద్వితీయాశ్వాసరాజ; మీశ!
గురువరా! త్వత్కృపామృతభరితమామ
కీనవాఙ్మయ మిదియు నంకితము నీకు. ౧౧౪

---

# క్రీడాభిరామ పాఠములు

బండారు తమ్మయ్య

క్రీడాభిరామము రావిపాటి త్రిపురాంతకుఁడు సంస్కృతమున రచించిన ప్రేమాభిరామమను రూపకము ననుసరించి పదునేనవశతాబ్ది యందాంధ్రభాషలోఁ గూర్పఁబడిన వీథినాటకము. దీనికర్త విజయనగర రాజుల భాండాగారాధ్యక్షుఁడుగా వినుకొండలోనుండిన వినుకొండ తిప్పనామాత్యుని పుత్త్రుఁడు వల్లభరాయఁడని గ్రంథమును బట్టి కాననగును. కాని నిక్కమయిన శ్రీనాథుని వీథినాటక మిదియే యనియుఁ గర్తృత్వమును వల్లభరాయని కారోపించి శ్రీనాథకవి సార్వభౌముఁడే దీనిని రచించెననియుఁ గొందఱ యభిప్రాయము. ప్రౌఢదేవరాయల యాస్థానములో గౌడడిండిమభట్టుతో వివదించుటకయి కర్ణాటరాజధాని కేఁగునప్పుడు మార్గమధ్యమున వల్లభరాయని సందర్శించిన సందర్భమున నీకృతిరచనోద్యమము నాతనివలన విని శ్రీనాథుఁ డందాతనికి విశేషముగఁ దోడ్పడియుండునని నా యభిప్రాయము. ఈ గ్రంథ కర్తృత్వమును గూర్చి పండితలోకమునఁ జాలవఱకుఁ జర్చలు మున్నె జరిగియున్నవి. ప్రస్తుత మిచ్చట వానితో మనకుఁ బ్రసక్తిలేదు. కృతికర్త యెవరైనను గ్రంథ మమూల్యమయినది. పదునాల్గవ శతాబ్దినాఁటి సాంఘికపరిస్థితులను, అప్పటి కాకతీయరాజధానియగు ఏకశిలానగరమునకు సంబంధించిన విశేషవివరములను నెఱుంగఁగోరు పరిశోధకులకీ గ్రంథపఠన మత్యావశ్యకము. ఇట్టి యీయుత్తమగ్రంథమునకు గ్రంథపాతములతోఁగూడి శిథిలాతిశిథిలమైన తాళపత్రప్రతియొక్కటి మాత్రమే తంజావూరు సరస్వతీమహాలు పుస్తకాలయమునందుఁ జిక్కియున్నది. దానిని బట్టి యీకృతిని దొలుదొలుత 1909 సంవత్సరములో శ్రీమానవల్లి రామకృష్ణకవిగారు అశ్లీలపద్యములను బద్యపాదములను గొన్నిటిని దొలఁగించి భాషాభిమానులందఱకు నందుబాటుగా స్వల్పమూల్య (0-5-0) మేర్పఱచి ప్రకటించి పాఠకలోకమునకు మహోపకార మొనరించియున్నారు. అటుతరువాత మఱి యిరువదియేండ్లకు శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రిగారి పరిష్కరణముతో విపులపీఠికతోఁ బ్రథమముద్రణ

మున రామకృష్ణకవిగారు తొలఁగించిన యాకొలఁది యశ్లీలపద్యము లను బాదములను గూడఁ జేర్చి, పదియాపాయల మూల్యమేర్పఱచి ప్రాజ్ఞలోకమునందు మాత్రమే ప్రచారమొనర్చు నుద్దేశముతో మదరాసులో శృంగార గ్రంథమాలికాధిపతి శ్రీ గంటి సూర్యనారాయణ శాస్త్రిగారిచే (Scholars edition) ప్రకటింపఁబడినది. అటుతరువాత మఱి యిరువదియేండ్లు గతించినను మరల నీగ్రంథ మెచ్చటను బ్రకటిత ముగాక వలయువారి కిప్పుడు దొరకుట దుష్కరముగా నున్నది. ఈ గ్రంథమందలి పద్యసంఖ్య రమారమి మూఁడువందలు మాత్రమే. అశ్లీలములని రామకృష్ణకవిగారు ప్రథమ ముద్రణములో విడిచిన పద్యములను మానివేసి యిప్పుడుగూడ భాషాసేవకులకుఁ బ్రస్తుత పరిస్థితులఁ బట్టి యుచితమగు తక్కువ వెలకు దొరకునట్టు లీకృతిని మరలఁ బరిశుద్ధముగాఁ బ్రకటించు నావశ్యకత యెంతయేనిఁ గలదు. ద్వితీయ ముద్రణావసరమునఁ దాము తంజావూరులోని మూలప్రతిని బరిశోధించి గ్రంథపాఠములను దప్పులను బెక్కింటిని జక్కఁజఱచితిమనియు, ఆ తాళపత్రప్రతి యప్పటికే తునాతునకలయి యుండుటచే ముందిఁక దానిని బట్టి సాధుపాఠములను నిర్ణయించుట సాధ్యముకానేరదనియు శ్రీ ప్రభాకరశాస్త్రిగారు తమ పీఠికలో వ్రాసియున్నారు. ప్రథమముద్రణముకన్న శాస్త్రిగారి ద్వితీయ ముద్రణము సర్వవిధములఁ బ్రశస్తతరముగ నున్నదని చెప్పనక్కఱలేదు. కాని యెడనెడ నిందలి పాఠములు గూడఁ గొన్ని సందిగ్ధములుగనే యున్నవి. కావునఁ బ్రథమ ద్వితీయ ముద్రణములను బురస్కరించుకొని యీ గ్రంథమును మరలఁ బ్రకటింపనెంచు భాషాభిమానుల పర్యాలోచనమున కయి కొన్ని ముఖ్యపాఠములను గూర్చియిందుఁ జర్చించుచున్నాను.

అవతారికా భాగము

"సీ. వాచాల సురధునీ వీచికాగంభీర వాచావిలాసుఁడు బైచమంత్రి" ............... అను పద్యముయొక్క యెత్తుగీతి నాలవపాదము "మల్లికార్జునమంత్రికి వల్లభునకు" అను దానిలో గీతగీసిన భాగము "మల్లికార్జును సుతునకు" అని యుండవచ్చునని ప్రభాకరశాస్త్రిగారు అన్నోజ్ఞాపికలో సూచించినారు. కాని యింతకన్న "మల్లికార్జును

పుత్త్రుఁడు వల్లభునకు" అనునది కవిపాఠమయి యుండునని తలంచుట సమంజసము. షష్ఠీవిభక్తి విశేషణములను విభాషగాఁ బ్రథమా విభక్తి రూపములతోఁ బ్రయోగించుట ప్రాచీనకవి సమ్మతము గదా !

గంధవతీపవిత్రతీరపుర ♦ ఘుస్మరపాదబిసప్రసూన పు
ష్పంధయచక్రవర్తి ♦ శ్రితపర్వత దుర్గమహాప్రధాన రా
ద్గంధగజంబు, తిప్పన య ♦ ఖండిత ధీనిధిగాంచెఁ బుత్త్రిలన్
బాంధవకల్పవృక్షముల ♦ బైచన మల్లనతిప్ప మంత్రులన్."

అను పద్యమునందు వర్ణితుఁడయిన తిప్పనకృతికర్త వల్లభరాయని తండ్రియై యుండునని తలంచి శాస్త్రిగారా పద్యము నాల్గవపాదమందలి "మల్లన" అనునది "వల్లభ" అని యుండవలెనని సూచించినారు. కాని యిది సరిగాదు. ఇచ్చట గ్రంథస్థపాఠమును మార్పనవసరము లేదు. వల్లభరాయని తాతయుఁ దండ్రియుఁగూడ నిరువురు తిప్పనామాంకితులే. పయిపద్యము తరువాత "అందు" అని వచనములోఁ జెప్పి, బైచనమల్లనతిప్పమంత్రు లనుసోదరులలోఁ గనిష్ఠుఁడయిన తిప్ప మంత్రినిగూర్చి వెనువెంటనే,

సీ. మూఁడు గ్రామగ్రాస ♦ ములతోడఁ గూడంగ
మోపూరు పాలించె ♦ ముల్కినాట
నాశ్వలాయనశాఖ ♦ యందు ఋగ్వేదంబు
కరతలామలకంబు ♦ గాఁ బఠించెఁ
బ్రత్యక్షమొనరించి ♦ భైరవస్వామిచే
సిద్ధసారస్వత ♦ శ్రీవరించెఁ
గామకాయనసవి ♦ శ్వామిత్రగోత్రంబు
వంశగోత్రంబుగా ♦ వన్నెకెక్కె
గీ. నెవ్వఁడా త్రిపురాంతకా ♦ ధీశ్వరునకు
రాయనవరత్నభండార ♦ రక్షకునకుఁ
బ్రియతనూజుండు చంద్రమాం ♦ బికకుసుతుఁడు
మనుజమాత్రుండె వల్లభా ♦ మాత్యవరుఁడు.

అనుపద్యము రచింపఁబడినది. ఇందెత్తుగీతి మొదటిపాదమున నుదాహృతుఁడయిన త్రిపురాంతకాధీశ్వరునకే (తిప్పనకే) సీసమునాల్గు పాదము

లందు వర్ణింపఁబడిన విశేషణములు వర్తించును. అతనిభార్య చంద మాంబ. వారిసుతుఁడే కృతికర్త వల్లభరాయఁడు. ఇతని తాత తిప్ప మంత్రి "గంధవతీప్రతీర.........అనుపద్యమునకు ముందు మఱియైదు పద్యములలో విపులముగా వర్ణితుఁడయి యందు మొదటిదానిలో

"తిప్పమంత్రిజగదు దీర్ణవితీర్ణుఁడు
ద్వాహమయ్యెనధికవైభవమున
హారితగోత్రజలధి హరిణాంకుఁడగు తిప్ప
నార్య తనయఁబెద్ద మాంబనెలమి.

అని చెప్పఁబడినది. కావున వల్లభరాయనికి పెద్దమాంబ భర్త తిప్పన తాత యనియు, చందమాంబ భర్త తిప్పన తండ్రియనియుఁ బయిపద్య ములనెల్ల సవిమర్శముగఁ జదివినఁ దెల్లమగును.

## గ్రంథభాగము

1. ఈవీథినాటకముయొక్క ప్రస్తావన పద్య మీక్రిందివిధముగాఁ బూర్వ ముద్రణములు రెంటియందును బ్రకటితమయినది.

గతిరసికుండ! షట్చరణ! గానకళాకమనీయ! యోమధు
వ్రత! వికచారవిందవన వాటికనేమిటికింబరిత్యజిం
చితి వటవీ ప్రదేశమునఁ జెట్టులునేమలు నేమిగల్గినన్
బతిచెడి సంచరించెదవు ప్రాఁబడిపోయెనె నీవివేకముల్."

ఇది కథానాయకులలో నొకరుండు దేశాంతరగతుండయి మరల నోరుఁ గంటి పురంబునకేఁగుదెంచు గోవింద మంచనశర్మనుద్దేశించి యాతని ప్రేయసి కామమంజరి పుత్తెంచిన మదన సందేశములో అన్యాపదేశ ముగఁ జెప్పఁబడినదని తరువాతనున్న వచనభాగమువలన ద్యోతక మగును. తుమ్మెదకుపయోగించిన విశేషణములుగూడ పుంలింగాత్మక ములుగనే యున్నవి. అట్టిచోఁ బద్యము మూఁడునాల్గు పాదములిప్పు డున్న ప్రకారము సరియగు నర్థమిచ్చుటలేదు. పురుషునిఁగూర్చి చెప్పి నప్పుడు "పతిచెడి (లేక పతివిడి) సంచరించెదవు" అనుటలో సారస్యము లేదు. కావున నిచ్చట "చెట్టులఁజేమల నేమిగల్గునజ్ రతినటు సంచరిం చెదవు" అని కవి పాఠమయి యుండునేమో!

2. చలిని వర్ణించిన—

"ప్రక్కలువంచు వంచిముని పండ్లను బండ్లను రాయురాచిబో
మ్మక్కిలఁజేయుఁజేసితల యల్లనఁగాళ్లుల సందుసందిలో
చక్కికినొక్కనొక్కియిడు చంఁడగుమ్మడిమూటగట్టి పీఁ
పెక్కిదువాళిచేసిచలి యిక్కడనక్కడఁబెట్టువేసవన్"

అను పద్యమున జంటక్రియలలో మొదటిదానికి తద్ధర్మార్థక రూపమును రెండవదానికి క్త్వార్థక రూపమును రామకృష్ణకవిగారు వాడియున్నారు. ఇందుకు ప్రభాకరశాస్త్రిగారు "వంచివంచి రాచిరాచి చేసిచేసి అంది యంది నొక్కినొక్కి" అని రెంటినిగూడ క్త్వార్థకరూపకములుగాఁ జేసిన మార్పు వ్యాఖ్యాతరము. కాని రెండవపాదములో "తలయల్లనఁ గాళ్లుల సందుసంది" అను ప్రథమ ముద్రణపాఠమును "... ...గాళ్ళకు సందియంది" అని మార్చుటలోని సారస్యము బోధపడుటలేదు. 'అందు' అను ధాత్వర్థమిచ్చట సరిపడునా? "తలను గాళ్ళసందునకుఁ జొనిపిచొనిపి" అను భావముతో "తల యల్లనఁ గాళ్లుల సందిసంది" అని కవిపాఠమయి యుండునేమో?

3. ఈ చలివర్ణనములోనే యటుతరువాతి పద్యములో—

"కుమ్ములు హవ్యవాహములు గుత్తపుపుగ్గడితంపుఁదోఁపురెం
టమ్ములు దట్టుపున్నుమృగ నాభియుజాదును నోడెవద్దిరా
యమ్మకచెల్ల! యింకనవ యౌవనదర్పసఖింపచంబులో
కొమ్మలచన్నులన్ సరకు గొన్నటులున్నవి వోతుపారముల్."

గీతగీసిన భాగమును "సరకుగోనటులున్నవి" అని శాస్త్రిగారుమార్చి నారు. ఇందువలనఁ బ్రథమముద్రణ పాఠార్థమునకుఁ గేవలము వ్యతిరే కార్థమువ్యక్తమగుచున్నది. అటుతరువాతి రెండుపద్యము లందును జెప్పఁబడిన "ప్రాలేయంబుదువాళిసేసిన భయభ్రాంతంబులై యూష్మ ముల్ వాలాయంబుగఁ బ్రాఁకెనంధ్రవనితా వక్షోజశైలాగ్రముల్" స్థూలద్రిత్రిపటావకుంఠనములున్........వధూగాఢోప గూహం బులున్ । గేలీగర్భనికేతనంబు లును గల్లెంగాక లేకున్న నీ ప్రాలేయాగమ మెవ్విధంబున భరింపన్ వచ్చురా! టిట్టిభా!" అను విశే షణంబులను బట్టి మొదటి ముద్రణపాఠమే సమంజసమేమోయని

తోఁచునుగాని యీపద్యములం దుదాహృతములయిన యితర పదార్థములు, స్థూలపటావకుంఠనములు (గుత్తపుసుగ్గుసితంపుఁదోఁపు రెంటమ్ములు) కస్తూరీ కాలాగురులేపనములు (తట్టుపున్గు, మృగనాభి, జాదు) చలికినోడెనని పయిపద్యములోఁ జెప్పుటచే వధూకుచములందలి యుష్ణతనుగూడఁ జలిసరకుసేయ నేరదను భావముతో శాస్త్రిగారి సవరణమే కవిపాఠమైయుండునేమో యని కూడ గోచరింపఁగలదు. విజ్ఞులాలోచింతురుగాక !

4. కోఁడికూఁతను వర్ణించిన—

"మంచన ! వింటివోవినవొ ¶ మన్మథుఁడే కళిలాపురంబులోఁ
జంచలనేత్రలంబతుల ¶ శయ్యలపై రతికేళిరాత్రిఁబో
రించి ప్రభాతకాలము ప ¶ రిస్ఫుటమైనను దమ్మదారవ
ట్టించుచునున్నవాఁడిదె కు ¶ టీగతకుక్కుటకంఠకాహళిన్"

అను పద్యములో గీతగీసిన ప్రథమముద్రణ పాఠములను శాస్త్రిగారు 'ధర్మదార' 'కంఠనాళముల్' అని మార్చినారు. ధర్మశబ్దమునకుఁ బ్రాకృతరూపము "దమ్మ" కావున నిచ్చట "ధర్మదార" అను మిశ్రసమాసముకన్న "దమ్మదార" అనెడి యాచ్ఛికరూపము కవ్యుద్దిష్టమయి యుండునని తలంతును. మన్మథుఁడు దమ్మదారవట్టించుటలోఁ గుక్కుటకంఠము కాహళిగా నుపకరించెననుట సమంజసముగాఁదోఁచును. కావున "కంఠనాళముల్" అను ద్వితీయ ముద్రణపాఠముకన్న "కంఠకాహళిన్" అనుపాఠమే కవిప్రయుక్తమని గ్రహింపఁదగును.

5. సూర్యోదయమును వర్ణించిన "అదె మాణిక్యపుఁబూర్ణకుంభము—— యుదయంబయ్యెడు భానుబింబముదిశా వ్యోమావకాశంబులన్ బడియా ర్వెన్నె పసిండి తీఁగలగతిన్ బ్రాఁకెం బ్రభాజాలముల్" అను పద్యములోఁ జివరిపాదమున రెండుముద్రణములందును 'ప్రాఁకెన్' అను భూతకాలికరూపము గ్రహింపఁబడినది. ఇంతకన్న "ప్రాఁకెడిన్" అను తుమున్నర్థకరూపము కవిప్రయుక్తమనుట లెస్స.

6. ఓరుగల్లునందలి లక్ష్మణవర్యుల వంటపూటిల్లు వర్ణనలో నచ్చటి వితంతురత్నము గూర్చి చెప్పిన "పూవుంబోఁడులు లేరె విప్రి

విధవల్ భూమండలిందాని.........'' అనునది రామకృష్ణకవిగారి కూర్పులో అశ్లీలతాదోషముచేఁ బూర్ణముగ ముద్రితముగాని పద్య ములలో నొక్కటి. ఇది ద్వితీయముద్రణములోఁ బూర్ణముగఁ బ్రకటిత మయినది. ఇందులోఁ జివరిపాదమున "సౌవర్ణస్విర్పట్టబంధ సుషమా సౌభాగ్యలక్ష్మిన్ గనున్" అనుచో "గనున్" కన్న "సనున్" కవి పాఠమని తలఁచుట యుక్తమేమో.

7. దీనితరువాత నున్న,

"కోయిలపంచమస్వరము ♦ కోల్పిన భంగిని విద్దకంచి రా
మాయణ మాఱుకాండములు ♦ నచ్యుతజాగరవేళఁ బాడెనా
రాయవితంతురత్నమను ♦ రాగముతోడ సమశ్శివాయ శాం
తాయసమస్తదోషహర, ♦ ణాయ, సమానమె దానికెవ్వరున్."

అను పద్యములో రామాయణశబ్దమునకు ముందు ప్రథమముద్రణమం దున్న "విద్దకంచి" అను విశేషణమును "విద్దికూచి' యనిద్వితీయముద్ర ణమునఁ బ్రకటించి ప్రభాకరశాస్త్రిగారు "అచ్చుతప్పులు, అర్థాను గుణముగాఁ జేయఁబడిన సంస్కారములు" అను పట్టికలో "కూచి" కి "కంచి" యని మాత్రము సవరణ చూపినారు. కాని యిచ్చట "విద్ద కంచి" "విద్దికంచి" అను పాఠమేది గ్రహించినను గవిభావము వ్యక్త మగుట లేదు. శాస్త్రిగారుకూడ నిందలి యర్థవివరణమునకుఁ బూను కొనలేదు. ఇచ్చట అపపాఠము తాళపత్రప్రతిలో నెలకొనెననియు, "కంఠమెత్తి" అని కవి ప్రయోగించి యుండుననియు నెంచుట సమం జసమేమో! ఆవితంతురత్న మచ్యుతజాగరవేళఁ గంఠమెత్తి గాన మొనర్చిన యీరామాయణ మోటుగంటిప్రాంతముననే యంతకు మున్ను మున్నూఱేండ్లకిందట రచింపఁబడి ప్రచారమందున్న రంగ నాథుని ద్విపదరామాయణమని తలంచుటయే యొప్పిదమని నాయూహ. ఈ గ్రంథమునందే యంతకుముందు "దుర్గతాళంబున వీరగుంభితక ధుంధుంకిటత్కారసంగతివాయింపుచు..." అను పద్యమున పల్నాటి వీరుల కథను శ్రోతలు తన్మయులగునట్లు ద్విపదప్రబంధమున నొకస్త్రీ గానమొనర్చెనని వర్ణితమైనది. ద్విపదకావ్యరచనమునందు మన పూర్వ మహాకవు లుద్దేశించిన దిట్టిప్రయోజనమే. నేఁటికిని తోలుబొమ్మలాట

గా౯ండు బిచ్చగాం డ్రు రంగనాథరామాయణమును పాటగాఁ బాడెదరు పయి పద్య మందలి నమశ్శివాయే త్యాద్యనుకరణ పదములను జూచి, సుబ్రహ్మణ్యకవికృతమగు అధ్యాత్మరామాయణ కీర్తనలందు మొదటికీర్తనలో "నమశ్శివాయ, భవాయ తే" అని యుండుటచేఁబూర్వో దాహృతరామాయణ మీయధ్యాత్మరామాయణమై యుండునని మిత్రులొకరు తలంచిరి. అదిసరిగాదు. అధ్యాత్మరామాయణ కీర్తనకర్త సుబ్రహ్మణ్యకవి చిత్తూరుజిల్లాలోని కాళహస్తిసంస్థానమున క్రి॥ శ॥ 1760 ప్రాంతములో నుండి యున్నవాఁడు. క్రీడాభిరామనూతనికి ముందు మున్నూఱేండ్లక్రిందటనే వెలసినది.

8. మాచల్దేవివారాంగన గృహమందలి చిత్రశాల వర్ణనలో

"తియ్యని వింటిజోదు రతి ♦ దేవిచనుంగవ నొత్తిగిల్లి యొ
య్యొయ్యనవంక చక్కఁబడ ♦ నొత్తెడుఁ జూచితె పుష్పబాణముల్
మయ్యెరవ్రాసెఁజిత్తరువు ♦ మాఁగిలి మాఁగిలి; చిత్రకారుఁడా !
దయ్యముగాక ! పీనిపస ♦ దానము టిట్టిభ! పీనికీఁదగుఁ"

అను పద్యమునఁ జిత్రకారుని నైపుణిని మెచ్చుటలో నాల్గవ పాదమున 'పీనిపస' యను ప్రథమ ముద్రణపాఠమును 'నీవిపస' అని శాస్త్రిగారు మార్చినారు. కాని యర్థమునుగాని తత్ప్రయోజనముగాని వివరింపలేదు. పసదనము (పారితోషికము) అను పదమునకు 'పసదా నము' అను రూపాంతరమును గూడ గ్రహించి గాని లేక పస (లెస్స, మంచి) యను విశేష్యమును దాన శబ్దమునకు విశేషణముగఁగైకొని గాని "నీవు పస దానముటిట్టిభ ! పీని కీఁదగుఁ" అని కవివ్రాసియుండు నేమో యని నాయభిప్రాయము.

9. జారథర్మాసనము వర్ణనలో

"మును తనకూఁతు డీ ♦ ముగఁజూపి, రోవట్టు
పర దేశివిటునిచేఁ ♦ బణముగినిపి"

అను పద్యపాదమందలి 'గినిపి' యను పాఠమును శాస్త్రిగారు 'గినిసి' యని మార్చినారు. రెంటను అర్థము సుగమముగాలేదు. "పణము గొనియు" అని కవిపాఠము కానోపును.

# కళాపూర్ణోదయము—కొన్ని విశేషములు

శ్రీ ఉప్పూరి సూర్యనారాయణ శాస్త్రిగారు

( అనువృత్తము )

మధురలాలసాకళాపూర్ణుల వివాహసమయమున సంతర్పణభోజనముల వర్ణించుసందర్భమున :—

"సురుచిభక్ష్యభోజ్యలేహ్యచూష్యపేయభేదముల్. ౭. ౮౩ కొ".

అనునొకయుత్సాహవృత్త మేలూరిప్రతినుండి లభ్యమైనది. ఇది యితర వ్రాఁతప్రతులం దెచ్చటను లభ్యము కాలేదు.

మఱియు శబ్దరత్నాకరమునను జిన్నయసూరినిఘంటువునందును 'పటవణి' అనుపదముకడ "అరిగెలపటవణి నలరుచోట్లు" కళా. ౮. అని లక్ష్యము చూపఁబడినది. నేఁటివఱకున్నముద్రితాముద్రితప్రతులం దెచ్చటను నీపద్యము కానరాలేదు. ఏలూరిప్రతియం దాపద్యము లభించుటయేగాక దానికిఁ బూర్వము మూఁడుపంక్తులగద్యమును పరమున నొకకందమును, ఒకయుత్పలమాలయు లభ్యములైనవి. ఇందుఁ గథాభాగ మేమియు లేకున్నను వర్ణనలు మనోహరముగా నున్నవి. క్రొత్త ప్రతిలో వరుసగా,

"౮ ఆ. ౨౨౦. ౨౨౧. ౨౨౨. ౨౨౩" పట్లు గమనించునది.

ఇది గాక ౨ ఆ. ౭౧ పద్యము.౫ ఆ. ౧౪ పద్యమును నితరముద్రణములయందు లేవు. ఏలూరిప్రతిలో నున్నవి. ఇవి మల్లాదివారిప్రతియందుఁగూడ నున్నవి. ఇంతేగాక యితరముద్రణములందు లేనిపదునేనుగద్యభాగములు, ఏలూరిప్రతినుండి నూతనముద్రణమున సంగృహీతములైనవి. ఇందుఁ జిన్నవియుఁ బెద్దవియుఁ గలవు. ఇవి ఆయాయి సందర్భముల కెంతయో యుపకరించినవి. (చూ. నూతనపాఠములు, అనుక్రమణికలో.)

## కొన్ని అపరూపములు

అచ్చుప్రతులలో నచ్చటచ్చటఁ గొన్ని సంప్రదాయవిరుద్ధము లైనపదములు గలవు. ప్రామాణికనిఘంటువులను వ్యాకృతుల ననుసరించి వానిసాధురూపములను జూపెదను. అనుగతము లగుసాధురూపములఁగాక వేఱుగా సూరనార్యుఁడు వాడునా? ఇందు చి. ని. అనినఁ జిన్నయసూరినిఘంటువును శ. ర. అనిన శబ్దరత్నాకరమును, సూ. ని. అనిన సూర్యరాయాంధ్రనిఘంటువును ఆం. భా. అనిన ఆంధ్రభాషార్ణవమును వాచ. అనిన వాచస్పత్యమును, గ్రాహ్యములు.

(1) గీరెనంగింజలు. ఇది గీరనంగింజలు,అని సాధురూపము. అత్వమునకుఁగాని ఎత్వమునకుఁగాని నిర్ధారకము లేకున్నను బహుగ్రంథముల దీనిరూప మత్వఘటితముగ నున్నది. దీనికి బాలక్రీడావిశేష మర్థము. కాళహస్తి. ౩.౩౩. హంస. ౩. ౧౮౬ శశాంక ౨. ౧౯. ప్రయోగములు గాంచనగును.

(2) రావురేక. ఇది రావిరేక, అని. శ. ర. రావ్రేక, అని దీనిరూపాంతరము. చిన్నయసూరి గూడ, ఇన్మధ్యరూపమునే గ్రహించెను. బహుగ్రంథముల నిది ఇన్మధ్యముగానే ప్రయుక్తమైనది. (చూ. శ. ర.) కాన ఉన్మధ్య మప్రసిద్ధము అననుగతము.

(3) స్రుకక్కళ్లు. ఇది సృక్కు క్రియమీఁదనుండి స్రుక్కుడు, స్రుక్కుళ్ళు, అని యగును. "స్రుక్కులు తరగలు పొక్కిలి సుడి" నీలా, ౨ ఆ. మఱియు, చి. ని. శ. రలు గూడ నీరూపము నున్మధ్యముగానే గ్రహించినవి. కాఁగా నన్మధ్య మప్రసిద్ధము.

(4) మొగమాట. ఇది, మొగము+ఓడు. మొగమోడు, దీని కృదూపము, మొగమోటు. ఇట డుఁ లోపము. ఓకారమునకు నిర్ధారకప్రయోగము శ.ర. లో చూపినాఁడు. కాఁగా నిది మొగమోట కాని మొగమాట కాదు-పెక్కుగ్రంథములం దిది యోకారఘటితముగానే యున్నది. మోమోటు, మోమోడు, మున్నగురూపములుగూడ, ఓడు, నే సూచించుచున్నవి. మోమాటు, అనురూపము నెవ్వరును గ్రహింపలేదు.

(5) పట్టము. కత్తి యనునర్థమున నిది 'పట్టెము, అని చి. ని. శ. రలు. దీనిరూపాంతరము 'పట్టియము, రామా. ౧. ౨౨. చంద్రాం. ౫. ౬౫. ఈరెండుప్రయోగములును నిర్ధారకములు. కాఁగా అన్మధ్య రూప మప్రసిద్ధము. వ్యాకృతివిరుద్ధమును. 'ఇయ, గలరూపము ఏ, త్వఘటితమునకు మూలముగదా!

(6) ముకుల. ఇది ముదల అని, చి. ని. శ. ర. లు. దీనిపై ముదలకించు, ముదలపెట్టు, అనురూపము లప్రయుక్తమం దగును. ప్రభా. ౫. ఉ. హరి ౪. ఆ. ఈప్రయోగములు శ. ర. లోఁ గాంచనగు. విభిన్నగ్రంథములఁ బ్రయుక్తమై సిఘంటుసమ్మతమైనరూపము ముదల గాని 'ముకుల' గాదు.

(7 కపాలభాతి. నౌలి. ఈరెండును యోగషట్కర్మముల లోనివి. నౌలికి, కపాలభాతి, అని వాచస్పత్యము. కాన పైరూపము లప్రసిద్ధములు.

"ధౌతి ర్వస్తి స్తథా నేతి ర్నౌలికీ త్రాటక స్తథా
కపాలభాతి శ్చైతాని షట్కర్మాణి సమాచరేత్" (వాచ)

(8) పట్టవర్ధనము. ఇది పట్టెవర్ధనము, అని చి. ని. శ. ర. లు గ్రహించినవి. పట్టె, అనుదానికి లలాటపట్టి అని, శ. ర. పట్ట అను దాని కీయర్థము లేదు. పట్టిమీఁదినుండియే యైనచో పట్టివర్ధనము, అగును గాని అన్మధ్యము కాదు. కాఁగా, పట్టెవర్ధనము, అనియే గ్రాంధిక రూపము.

(9) గోర్మొసలి. దీనికి, కోలుమొసడి, కోల్మొసడి, కోలుమొసలి, కోల్మొసలి, అని రూపాంతరములు. సరళాదిగా, రేఫమధ్యముగా రూపములు గానరావు. పెద్దమొసలి అనియర్థము. కోలు, క్రి. వి. ణ. మిక్కిలి యనునర్థముకలది. దీనికి కన్నడమున 'కోల్' అనియుఁ గలదు. కాఁగా గోర్మొసలి, అప్రసిద్ధరూపము (చూ. సూ. ని.)

(10) కిరుచుకత్తి. కిరుసుఁగత్తి, అని గ్రాంధికరూపము. కిరుసు= ఇరుప్రక్కల వాయి గలిగినవాట మైనకత్తి. దీనికిఁ దమిళమున, కిరుచు, అని గలదు. తెనుఁగున,

గీ... కిరుసు, దురుసుమాస్టీని బదరి యయ్యారుసుపట్టి
గురుసుమదోన్నతనుని దూటి గరుసు మీాటి, కువల. ర. 30.

అని యమప్రాసమం దుపనిబద్ధ మై సాంతముగా నున్నది. మఱియు నితరప్రయోగము లనేకములు సాంతముగా నున్నవి. కాఁగా, కిరుచు కత్తి, అగ్రాంథికము (చూ. సూ. ని) ఇట్లే 'కిరుసుఁగైదువు' మొ॥

(11) సేవలు. ఇది భక్ష్యవిశేషార్థమున 'సేవెలు, సేవియలు' అని యుండును. చి.ని. శ. రలు గూడ నీ రూపములనే గ్రహించెను. గోదుమ నూకతో సన్నగా తాలికలు చేసి పాలు పోసి వండెడిభక్ష్యవిశేషము అనియు నర్థవివరణము చేసియున్నారు.

"తెగినజందెము లేల తెచ్చెద రనఁ గావు
వినుఁ డివి సన్న సేవియలుగాని. జై. భా. ౧. ఆ."

అని యిన్మధ్యమునకు నిర్ధారకము. మఱియుఁ బెక్కుప్రయోగములం దిది యియాంతముగను, ఎత్వఘటితముగ నుండుటచే అన్మధ్యరూప మగ్రాంథికము.

(12) దినస్సు. ఇది 'దినుస్సు, దినుసు' అని. చి. ని. శ. రలు గ్రహించినవి. గ్రంథములందును, వ్యవహారములందును గూడ నున్మధ్య రూపమే ప్రసిద్ధముగా నున్నది. నిర్ధారకప్రయోగము లేదు. కాన అన్మధ్య మప్రసిద్ధము.

(13) దసలీనూలిపట్టు. ఇది 'దసిలీ' అనుపదము కడ కళాపూర్ణోదయమే యిచ్చి 'దసిలీ నూలుపట్టె' అన్నది శ. ర. ఒక దినుసుపట్టు అని యర్థము. దీని కనేకప్రబంధములలో 'దసిలి, దసిలీ' అనురూపములకు ప్రయోగము లున్నవి. (చూ. సూ. ని.) కాఁగా 'దసలీ' అప్రసిద్ధము.

(14) గవిసెన. ఇది 'గవుసెన' అని యున్మధ్యముగా బ్రసిద్ధము. వీణ మున్నగువానికిఁ దొడుగుగలీబు అని యర్థము. దీనికే 'గాసెన' అని రూపాంతరమును గలదు. 'గవు' 'గా' అగుట కవకాశ మున్నది గాని 'గవి' గా, అగుట కవకాశము లేదు. ఇట్లే "గవులి 'గాలి' గవులు,

గాలు, గవుడ, గౌడ" ఇత్యాదు లగుచున్నవి. కాఁగాఁ 'గవిసెన' అగ్రాంథికము. (చూ. సూ. ని.)

(15) ఒడ్డాణించు. ఇది 'ఒడ్డారించు' అనినచోఁ బ్రకరణానుకూలము. ఒడ్డాణమునకు స్వర్ణాదిచే నిర్మింపఁబడిన పటకాయనియర్థము. ఇటనలకూబర మల్లయుద్ధసందర్భము గాన 'ఒడ్డారించు=ఎదుర్కొను,ప్రతిఘటించు' అను నర్థమే పొసఁగును. తమిళమునఁ గూడ 'ఒడ్డారం=పోటిపందెము' అనునర్థము గలపదము గలదు. ఆం. భా. కూడ నీయర్థమున నమధ్యముగానే గ్రహించినది. (చూ. సూ. ని.)

(16) మడము. గుదికాలు అనునర్థమున నిది 'మడమ' అని గ్రంథములందును, వ్యవహారమందును గలదు. శ. ర. కొన్ని ప్రయోగము లిచ్చి అదంతముగానే గ్రహించినది. కాఁగా ఉదంతరూపము ప్రబంధ ప్రసిద్ధము కాదు. 'మడమ యంచనఁగను, అని ఆం. భా. కూడ నదంతరూపము నే గ్రహించినది.

(17) కోడంద్రము. 'కోడంట్రము' అని గ్రాంథికరూపము. చి. ని. ఆం. భాలు కూడ దీనిని ట్రమధ్యముగా గ్రహించినవి. "కోడంట్రికము, కోడంట్రము, కోడజికము, కోటజికము, కోటరము" అని దీని రూపాంతరములు. ప్రయోగములందుఁగూడ ట్రమధ్యమే. కాఁగా డ్రమధ్యరూప మప్రయుక్తము (చూ. సూ. ని.)

(18) సంయూట. ఇది 'సయ్యాట' అని. శ. ర. ప్రయోగములందు నిర్ధారకముగాఁ బ్రాసస్థానములఁ జూపినది. బహుగ్రంథములయందును, వ్యవహారమందును నిది 'సయ్యాట' గానేయున్నదిగాని 'సంయాట'గా లేదు. కాఁగా 'సంయూట' గ్రాంథికముగాదు.

ఇక్లే, తిరుగా, మెప్పము, పిడిగల్లు, ఏకసంత, బబ్బిలికాయలు, సింధూత్తము, మున్నగురూపము లగ్రాంథికము లని గ్రహింతురుగాక. మఱియు, పిలుపించు, ఎఱుఁగించు, వంటిరూపములు గూడఁ గొన్ని ప్రతులఁ గలవు. ఇట్టివి ప్రాచ్యలిఖితప్రతులలో నెంత సార్వత్రికములుగా నున్నను భాషాసంప్రదాయవిరుద్ధము లని త్యజింపవలసినదే. అవి

ముగాఁ జూపిరి. కాఁగా నీప్రమాదము చింత్యము.

(6) తేఁటిపిండురపురావము (౬. ౨౮౭. శ్రో).

ఇట సమూహార్థక మగు 'పిండు' అనుదానిపై 'రము' స్వార్థమునఁ జేరినది. 'పిండురము' అనుపద మేనిఘంటువునను గానరాదు. కొందఱట 'తేఁటిపిం డురవురావము, ఉరవు=విస్తార మైన, అని యనుచున్నారు. అప్పుడు, 'ఉరవురావము' అనునది చెవి కింపుగా లేదు. అట్టిపాఠ మెచటను లభ్యము కాలేదు. కాఁగా, పిండురము, అనుదాని స్వరూప మేమో? మఱియు నీ పాదమున 'రావము' అనునది పునరుక్త మైనది. ఇట సరియైన పాఠమేదియో?

(7) పోచుక్. (౮. ౧౫౭౭ శ్రో.)

'పోవుచుక్' అనురూపమునకుఁ బైరీతిగా సూరన వాడియున్నాఁడు. దుజ్ముత్తులు పర మగునపుడే వులోపముకదా! ఇట 'చుక్' అట్టి దేదియుఁ గాదే. కాఁగా నీరూప మెట్లు సిద్ధించును? ముద్రితములందెల్ల నిది యిట్లే యున్నది. ఇది సూరనస్వాతంత్ర్యమా?

(8) కన్పఱచు. (౪. ౩౦. శ్రో)

'కనుపడు' అనురూపము వ్యావహారికమున 'కనపడు' అనుదానికి దగ్గర. దీనికి 'దృశ్యమగు' అనియర్థము. ఇటీవలి కవులును గ్రంథముల వాడియున్నారు. దీనిప్రేరణరూపము 'కన్పఱచు' అగుట కవకాశ మున్నను ఇది ప్రామాణికులప్రయోగముల లేదు.

(9) జోడుముట్టు, చోడుముట్టు, ఇవి యపరూపములు. ముద్రితము లన్నిటను నీరూప మిట్లే యున్నది. (చూ. ౬. ౨౨౮ వ. ప్ర. ౨౨౫ శ్రో. ప్ర) సోడు=బ్రహ్మరంధ్రము. సోడుముట్టు=బ్రహ్మరంధ్రమును దాఁకు, అనియర్థము. అనఁగా ఘనసారగంధసారపరిమళంబులు నాసామార్గమున నడునెత్తి కెక్కిన వని భావము. ఈ విధమున 'సోడుముట్టు' అనియే పెక్కురు కవులు దీనిని వాడినారు. సూ. ని. చోడుముట్టు=సోడుముట్టు. అనుట పొరపాటు.

(10) అంతర్గతము. ఇది విశేషణముగాని విశేష్యము గాదు. ముద్రితములన్నిట 'అంతర్గతంబున' అని విశేష్యార్థమున నీయఁబడినది. అంతరంగమున అని శ్రోత్రప్రతి.

## పరీక్షిప్తము

సత్యరంభ కృత్రిమరంభ నెట్లో స్వర్లోకగమనమను యుక్తివన్ని దానికామె యసమర్థయగుటచే సవతిపోరు తప్పించుకొన్నది. తరువాత నామెకు నలకూబరద్వయమునందెవఁడు దనప్రియుఁడో నిర్ణయించికొన వలసెను. కృత్రిమనలకూబరుఁడు గూడ రంభా మనోహరాకారుఁడగద ! వేషభాషలలో నీషద్భేదమున్నను రంభను వంచించుట పరునకుఁ బొసఁగదుగద! అట్టియెడ రంభయెదుట నలకూబరుల కిద్దఱకుఁ గలహము పెఱిఁగినది. వారు వేవిధములఁ బోరాడిరి. అట్లు పోరుచుండ.

"అట్టియెడను బచ్చపట్టుదట్టీచేత
నొప్పుతనదు ప్రియుని నుజ్జ్వలంపు
ఠీవినెఱపు చంద్రకావి దట్టీచేతఁ
బరుని గుఱుతెఱింగి సురవధూటి."

అనుపద్యము ముద్రితవ్రాఁతప్రతులన్నిట నున్నది. పచ్చపట్టుదట్టీగల తనప్రియుని, చంద్రకావిదట్టీగల పరునిం దెలిసినదఁట నిజరంభ. రంభను వంచింప నలకూబరరూపము దాల్చినపరుఁడు దట్టీరంగులలో మాత్రము సరిపుచ్చుకొని రాలేకపోయినాఁడా? సరిగా నలకూబరుఁడై వచ్చెనని గదా పూర్వము చెప్పెను. ఇంతలో నీ భేదమెట్లేమెం: కంటఁబడినదో? ఆ వెనుక తిరిగి పరీక్షింపుచు గళాపూర్ణుని పూర్వవృత్త మడిగి, చెప్పిన వానిని సత్యనలకూబరుగా నెంచికొన్నది. ఇట రెండు నిర్ణయములైనవి. సత్యముగా రెండవనిర్ణయమే నిర్ణయముగాని పై పద్యములోనిది నిర్ణయమే గాదు. కాని పై పద్యముమాత్రము అసందర్భముగా నడుమ వచ్చిపడినది. పరిశీలింప నీ విషయము తెలియక సూరనగారు రచించి రందమా! అట్టివాఁడా సూరన? అవులించిన ప్రేవులు లెక్కపెట్టువాడు. ఇంతజిగిగల గజిబిజితో కథాకల్పన మొనర్చిన యాతనికా యీ యసందర్భకల్పనము నంటగట్టుట? కాదు కాదు. నిజమాలోచింపఁ బ్రకరణము

గాంచితిమేని యీ పద్యమెవ్వారో వ్రాసి చొప్పినట్లు స్పష్టమగును. అదికిన పద్య మదికినట్లుగానే వ్రేలాడుచున్నది చూడుఁడు.

ఇట్లనేక ప్రకారంబులఁబోరుచుండ, 3-ఆ. 266 గద్యము. దీని చివరిభాగము ' శ్రీమం, బెక్కుడుగాఁజేసినిలిచి రెడగా నంతఁ ' అని 268 వ పద్యము.

"రంభయు వారిరూపు ననిప్రౌఢియుఁ దుల్యతఁ జూచి" అని 269 వ పద్యము మొదలును గ్రమముగా నన్వయముగలిగి నరిపడినవి. కాఁగా ఆనడుమ గద్యము తరువాత నున్నపద్యమును ప్రక్షిప్తముగాఁ దోఁచుచున్నవి. ఈక్రమమందు ప్రక్షిప్తపద్యమందలియనుపపత్తితోలఁ గునుగాని,పోరుచుండ,టక్కునఁబోరాడి,అను పునరుక్తి మాత్రము 266 గ॥ 268 ప॥ చూచిన కననగును. అపుడు గద్యమందలి చివరిభాగము 'పోరు చుండఁ, అనునంతవఱకేచాలును. ఎట్లయిన నిచట నాపద్య మప్రసక్త ముగానున్నది. ప్రతులింకను పరిశీలింప వలసియున్నవి. లేనిచో సూర నార్యుని కథాసంవిధానమునిది తేలికపఱచి తీఱును.

# చిన్నయసూరి

చిలుకూరి పాపయ్యశాస్త్రి

ఆంధ్రభాషామతల్లి కపూర్వభక్తితో సేవఁజేసి పండితాదరము నకుఁ బాత్రుఁడైన మహనీయుఁడు చిన్నయసూరి. నియమనిబద్ధమై సర్వాంగసుందరమైన నూతనశక్తిని వెలుఁగున వెలయించి యాదర్శ పూరుషులుగా నెన్నుకొనఁదగినమహనీయులలో నగ్రగణ్యుఁడు నన్నయ. అనుగణ్యుఁడుచిన్నయ. ఇట్టి భాషాసేవకుని పరిశ్రమమును గూర్చి యొక్కింత ప్రసంగింతును.

శ్రీసూరిగారి తండ్రిపేరు, రంగరామానుజాచార్యులవారు. పర వస్తు మఠము వారి కేతద్వంశీయులు శిష్యులగుటచే వీరికి 'పరవస్తువా' రను గృహనామ మేర్పడినది. ఒకప్పు డీమఠమువా రుత్తరదేశమునుండి దక్షిణయాత్రకు బయలుదేఱినపుడు రంగరామానుజాచార్యులవారు తమభార్య శ్రీనివాసాంబతోను, వితంతు వగుకుమారితోను గూడి చెన్నపట్టణము తిరువళ్లిక్కేని రామానుజకూటములో బసచేసి యుండిరి. అప్పుడు ప్రతివాదిభయంకరం శ్రీనివాసాచార్యులవారు వీరిని పెరుంబుదూరు గొనిపోయి, అచ్చటికోవెలలో ద్రావిడవేదాధ్యా పకులుగా నియమించిరి. రామానుజాచార్యులవారికి సంస్కృత ప్రాకృత ములందును తెనుఁగునందును మిక్కుటమగు పాండిత్య మేర్పడియుండు టచేఁ బెక్కురు వారికి శిష్యులై విద్యలఁ బడసిరి. పెరుంబుదూరున నేఁటి కిని వారి శిథిలగృహ మొండు గల దఁట.

పుత్రసంతతి లేక కుందుచున్న రామానుజాచార్యులవారిచే శ్రీని వాసాచార్యులవారు పుత్రార్థముగ నొకహోమము చేయించి, శ్రీని వాసాంబ ఋతుస్నాతయైనతఱి మంత్రపూత మైనపాయసమును దంప తుల కిచ్చిరి. తత్కాలమున నామె గర్భవతియై క్రీ.శ. 1806 ప్రభవసంవత్స రమునఁ బుత్రునిగనెను. ఆపుట్టిన శిశువునకు 'చిన్నయ' నామ మిడిరి. ఈయది సూరి జన్మవృత్తాంతము.

## వి ద్యా భ్యా స ము

సూరి పదునాలు వత్సరముల ప్రాయము వఱకు నక్షరాభ్యాసమునకుఁ గడంగియుండలేదు. గారాపుబిడ్డఁ డగుటచేఁ దండ్రిగారు వీరి విద్యాభ్యాసవిషయమున శ్రద్ధ గైకొనలేదు. తల్లితోఁగూడి పేరంటములకుఁ బోవుచు మృదుమధురముగఁ బాటలు పాడుటయే యాతని కలవడినది. ఒకప్పుడు సూరిగారి జనకులకు మిత్త్రులయిన కంచిరామానుజాచార్యులుగారు పెరుంబుదూరు వచ్చి, నిరక్షరుఁడగు చిన్నయను జూచి పరితపించి "యిట్లు విద్య లేకుండుట నీకుఁ దగ"దని మందలించిరి. అంత మాత్రముననే యభిమానముతోఁ గుందుచు, చిన్నయ తనతండ్రిగారితో విద్య నభ్యసించెద నని తెలిపి, వారియనుమతిని శ్రీనివాసాచార్యుల వారియొద్ద నక్షరాభ్యాసము సాగించెను. అక్షరము లన్నియు నొక్క రోజుననే నేర్వఁగలిగెను. క్రమముగ వారియొద్దఁ జదువుకోఁదగిన గ్రంథముల నన్నిటి నచిరకాలముననే చదివి ముగించెను. పిమ్మట తమ తండ్రిగారియొద్దనే సంస్కృతప్రాకృతవ్యాకరణములు చదువ మొదలిడెను. అప్పటికి రంగరామానుజాచార్యులవారిని గాజుల లక్ష్మీనృసింహ శాస్త్రిగారు ఈస్టిండియా కంపెనీ సుప్రీము కోర్టులో న్యాయవాదులనుగా నియమించిరి.

తండ్రిగారియొద్ద వ్యాకరణవిద్య సమగ్రముగా నభ్యసించిన వెనుక కంచి రామానుజాచార్యులవారి శిష్యత్వమున తర్కాలంకార గ్రంథములఁ జదివెను. ఇంతలో నరసింహశాస్త్రిగారియొద్దఁ బండితులుగ నెలకొనియున్న రామశాస్త్రులుగారికి సూరియం దభిమాన మేర్పడిన కతమున నాతనికి హయగ్రీవమంత్రము నుపదేశించిరి. నియమముగ పురశ్చరణము సల్పియుండుటచే నామంత్రసిద్ధియు నీతనికి లభించెను. కావుననే సూరిగారు తాము రచించిన గ్రంథములకన్నిటికి నారంభమున 'శ్రీహయగ్రీవాయనమః' అనుచునే వెలయించినారు. ఆమంత్రప్రభావమువననే వీరి కసాధారణ శేముషీగరిమ యలవడినది. ఇట్లుండ క్రీ.శ.1836లో సూరిగారి తండ్రిగారు స్వర్గధామము నలంకరించిరి.

అప్పటికే సూరిగారికి గృహయాత్రా నిర్వహణభారము శిరముపైఁ బడినది. కొలఁదిగ నాంగ్లము నభ్యసించియుండుటచే వీ రల్పవేతనముపై 'అట్టన్' మిషనుపాఠశాలలోఁ దెలుఁగు పండితులుగఁ బనిచేయ మొదలిడిరి. వేదము వెంకటరమణశాస్త్రిగారు (వేదము వెంకటరాయశాస్త్రిగారి తండ్రిగారు) అప్పటప్పట వీరితోఁ బ్రసంగించుచు వీరిశేముషీమహిమ కబ్బురపడుచుండెడివారు. సాహితీసేవలో వీరిసాహాయ్యమునుగూడఁ బడయుచుండెడి. ఆపండితపదవిలో నుండుతఱిని బ్రౌనుదొరగారు, కొండఱు పాదరీలును, వీరివద్ద తెలుఁగు నభ్యసించిరి. క్రమముగ సూరిగారి విజ్ఞానమున కచ్చెరువడి యాప్రముఖులు పచ్చయప్పకళాశాలా ప్రధానాధికారులగు శ్రీనివాసపిళ్లెగారికి జాబువ్రాసి పంపఁగా వీరి కాకళాశాలలోఁ బ్రధానపండితపదవి లభించెను. ఆస్థానమున క్రీ. శ. 1848 వఱకుఁ బనిచేసినట్లుగ నాకళాశాలయందలి కార్యనివేదికలు (Annual reports) దెలుపుచున్నవి. ఆసమయమున 'పచ్చయప్పయశోమండనము' అను పేర సూరిగారు రచించిన పద్యములు కడు హృద్యములు. మచ్చున కొండు రెండు నిక్రిందఁ బొందుపఱుచుచున్నారు.

చ. అనయము భిక్షితాశనమ యాట, దురంతవిషాదభావముం
గొని, వసనంబులేవడికిఁ గుండి, సగం బయినట్టి పార్వతీ
శుని ముకప్రమోవ నన్న మిడి, శుద్ధదుకూల సమర్పణంబులం
దనియఁగఁజేసెఁ; బచ్చనరనాథుఁడు గేవలదాతృమాత్రుఁడే?

సీ. చందనహిమవారి సమభిషేకంబునఁ
దలమేటి పెనునాచుఁ దలఁగఁజేసి
కమనీయ కస్తూరికా సంకుమదచర్చఁ
బూదిపూఁతలరొచ్చు బోఁకువెట్టి
హుకుముంజి ముత్యాలచెఱఁగు హారంబట్టుచే
తొలుతచేలపుశేవ తొలఁగఁజేసి
యమృతోపమాన దివ్యాన్నార్పణంబునఁ
గంఠగరళ కటుకత్వ ముడిపి

గీ. హరు మహాదేవు నిత్యసమర్చనా క్రి
యాకలాపంబులను దనియంగఁ జేయు
మహిత బుధలోక జేగీయమానుఁడైన
పచ్చనృపమౌళి యాశ్రిత పద్మహేళి.

వ్యాకరణరచయితల కిట్టి ధారాపాటవము కల్గుట యబ్బురము. కాని యీరచన శ్రీనాథుని శైలిని దలఁపించుచున్నది. తెలుఁగునందే గాక సంస్కృతమునందును నీతనికవితకుఁ బాటవము గాన్పించుచున్నది. తిలకింపుఁడు:—

శ్లో. ఏకాం కలాం భువనజాతహితాం దధాన
స్సర్వజ్ఞతాం వద కథం లభతే గిరీశః
బహ్వీః కలా భువనజాతహితా దధాన
స్సర్వజ్ఞ ఏష ఖలు పచ్చపమానవేంద్రః.

శ్లో. గుణస్య బాధికాం వృద్ధిం కృతవాన్ పాణినిప్రభుః
అబాధితగుణాం వృద్ధి మకరోత్పచ్చపప్రభుః.

ఇట్టి పచ్చయప్ప కళాశాలయందుఁ బనిచేయునపుడే ఇంగ్లీషు లాచట్టములకు భాషాంతరీకరణము (ఆంధ్రానువాదము) నొనర్చినట్లు తెలియవచ్చెడిని. అందలిభాషయు వ్యావహారిక మఁట. దానిస్వరూప మెట్టిదో చెన్నపురియందలి ఆంధ్రభాషాపరిశోధకులు నిర్ణయించి పాఠకుల కెఱిఁగించెదరుగాక.

పిమ్మట సూరిగారు ప్రెసిడెన్సీ కళాశాలలోఁ బ్రధానపండితులుగ నియమింపఁబడిరి. ఆనాఁడు మద్రాసు యూనివర్సిటీ కార్యదర్శిగానుండిన 'ఆర్బతు నాటు' దొరగారు కాశీనుండి కొందఱు పండితులను రప్పించి శాస్త్రములందుఁ బరీక్ష చేయింపఁగా వీరు ప్రథములుగను హాయగ్రీవశాస్త్రిలుగారు రెండవవారుగను వచ్చిరి. అప్పుడు వీరికి బంగారు పదకముతోపాటు 'సూరి' యని బిరుదమొసంగఁబడినది. నాఁటినుండి వీరు 'చిన్నయసూరి' అని వ్యవహరింపఁబడుచు వచ్చిరి.

## సూరిగారి ముద్రితాముద్రితకృతులు.

1. ఆంధ్రశబ్దశాసనము.
2. ఇంగ్లీషులాచట్టముల భాషాంతరీకరణము
3. చాటుపద్యములు.
4. రాణీగారినుకటాక్షి షేక పద్యములు
5. సంస్కృతబాలబోధ
6. సంస్కృతసూత్రాంధ్ర వ్యాకరణము.
7. ఆంధ్రశబ్దచింతామణివ్యాఖ్య
8. బాలవ్యాకరణము
9. నీతిచంద్రిక
10. శబ్దలక్షణసంగ్రహము.
11. అక్షరగుచ్ఛము
12. పద్యాంధ్రవ్యాకరణము.
13. విభక్తిబోధిని.
14. అకారాదినిఘంటువు.
15. విశ్వనిఘంటువు టీక.
16. ఆదిపర్వవచనము.
17. సుజనరంజనీపత్రిక.
18. ఆంధ్రధాతుమాల.

## ఈకృతులనుగూర్చిన విశేషములు.

సూరిగారు సంస్కృతవ్యాకరణమున నసాధారణమైన పాండితి గల్గియుండుటచేఁ దెలుఁగునందును నట్టి ప్రౌఢిమగల వ్యాకరణము రచియింప సమకట్టి సఫలత గాంచిరి. పాణినీయసూత్రముల నెన్నినతరువాత సూరిగారి సూత్రముల నెన్నఁదగు. 'అల్పాక్షర మసందిగ్ధం సారవ ద్విశ్వతోముఖమ్' ఇత్యాదిసూత్రలక్షణము వీరిసూత్రములం దెల్లెడ ననన్యానతిరిక్తముగ సమన్వితము. వీ రాంధ్రభాష నుద్ధరించుటకై రచియించిన సూత్రగ్రంథము లనేకరీతుల వెలసినవి. వానిలో 'శబ్దలక్షణసంగ్రహము' అను తెలుఁగుసూత్రములతోఁగూడి వెలువడినగ్రంథము తొలుతటిది. ఆనాఁటికి వ్యాప్తిలోనుండిన చింతామణి, అథర్వణకారికలు, అప్పకవీయము, అహోబలపండితీయము మున్నగులక్షణగ్రంథములను బాగుగ విమర్శించి యందలి ముఖ్యసిద్ధాంతము లిముడున ట్లీసూత్ర

ములు రచించిరి. అంతియగాని భాషాప్రవంతి కడ్డుగట్టఁ దలంపుతో నేయొక్కయక్కరమును వ్రాసియుండలేదు. సూరిగారిశబ్దలక్షణసంగ్రహమును, దమకు మొదటనుండి బాసటగా నుండి భాషాసేవకు ప్రోత్సాహకులైన గాజుల లక్ష్మీనృసింహశ్రేష్ఠిగారి కంకితమిచ్చి 1853 జూలై నెలలో ప్రథమముద్రణము గావించిరి. కొందఱు విమర్శకు లీగ్రంథము సూరి రచియించినది కా దందురు. అయ్యది యవిచారమూలకము. సూరిగారి యితరరాంధ్రవ్యాకరణసూత్రములతోఁ బోల్చి చూచిన పోలిక లెక్కుడు గానవచ్చుటచే విమర్శకుల యూహ గ్రాహ్యముగాదు. సూరిగారి ప్రథమశిష్యులగు బహుజనపల్లి సీతారామాచార్యులవారి యీవచనములచే సూరిగారే యీగ్రంథమును రచించినట్లు సుస్పష్టము.

1853 లో బాలవ్యాకరణము ప్రథమముద్రణము కావింపఁబడినది. అయ్యది సర్వథా నిర్దుష్టము. తరువాతి ముద్రణములలో సూరిగారి మతమునకు విరుద్ధమగు సంస్కారములు గావింపఁబడినవి.

క. మును మదుపజ్ఞం బగుచుః
దనరిన వ్యాకృతిని సూత్రతతి గొంతం
దెనిఁగించి యిది ఘటించితి
ననయము బాలావబోధ మగుభంగిఁ దగః.

అను సూరిగారి ప్రతిజ్ఞావచనముచే నీ వ్యాకరణము బాలురకు వచనరచన సేయు కౌశల మేర్పడుటకుఁ గూర్పఁబడినది. కావుననే—

క. అనయము లలితోక్తులతో
నెనరుపడం గూర్చి లక్ష్యయోజన మొప్పం
గను బాలవ్యాకరణం
బనఁగా లక్షణ మొనర్తు నాంధ్రంబునకుః.

అని నొడివియున్నారు. దీని ముద్రించుకాలముననే నిఘంటునిర్మాణయత్నమును కొనసాఁగుచుండుటచే నీరీతిగ సూచించియున్నారు.

ఆ. దిక్ప్రదర్శనముగఁ దెలిపెద నిందు ల,
క్షణము గానఁ బూర్వకవుల లక్ష్య
ములను లాఁతిలక్ష్యములఁ గాంచి తక్క ల,
క్షణ మెఱింగికొనుఁడు చతురమతులు.

అని హెచ్చరించియున్నారు. నిఘంటువు రచించునప్పుడు లక్ష్యముల నను సరించి కావింపవలసిన లక్షణవిస్తృతిని గావించియే యున్నారు.

1955 లో నీతిసంగ్రహము వెలువడినది. అందు, "ప్రాచీన పద్యంబులు కొన్నింటితోడం జెక్కలభించిన పద్యంబులు గూర్చి బాలురకు నీతిబోధంబుకై యీకృతి రచియింపఁబడియె. పరవస్తు చిన్నయసూరి" అని కలదు.

నీతిచంద్రిక 1853 లోఁ బ్రథమముద్రణము నందినది. ముఖ పత్రమునః—

To

A. J. Arbuthnot Exq
Secretary to the Madras University and college of fort saint George.

This work is respectfully dedicated as a mark of respect by
his most obedient and humble servent
P. Chinniah soore, Telugu Head master
in the Madras University.

అని కలదు. ఇట్లీ గ్రంథము తమ కాశ్రయ మొసఁగి గౌరవించిన ఆర్బతు నాటుదొరగారి కంకిత మీయఁబడినది. 1865 డిసెంబరు నెలలో వెలువడిన సుజనరంజని పత్త్రికలో చిన్నయసూరిగారిని గూర్చియు వారినీతి చంద్రికను గూర్చియు బహుజనపల్లి సీతారామాచార్యులుగారు. పి. సుబ్బారాయలు నాయుఁడుగారు కృష్ణమాచార్యులుగారును గలిసి యీక్రింది ప్రకటన గావించిరి.

"ఈవచనకావ్యము మిక్కిలి ప్రౌఢముగాను లక్షణములకు లక్ష్యము గాను, చక్కనిప్రయోగములు గలదిగాను గానఁబడుటచేత లోకమునం దిది విశేషవ్యాప్తి గలిగి యుండఁదగినది. దీనిని రచియించిన పరవస్తు చిన్నయసూరిగారి కాంధ్రమందును దదుపయుక్తమగు సంస్కృతప్రాకృతములందును దలస్పర్శియగు పరిజ్ఞానము గల దని వారు చేసిన లక్ష్యలక్షణ గ్రంథములే నిరూపించుచున్నవి. మేము వారితోఁ జిరకాలము సావాసముఁజేసి, యాంధ్రమందలి యనేకవిషయంబుల నెఱింగినవారము; గనుక వారిపాండిత్యము మా కనుభవసిద్ధము. వారు రచించిన గ్రంథములలో ముఖ్యములు శబ్దలక్షణసంగ్రహము, బాలవ్యాకరణము, నీతిచంద్రిక. వీ రారంభించి ముగింపనివి అకారాదినిఘంటు వొకటి, సంస్కృత సూత్రాంధ్రవ్యాకరణ మొకటి, విశ్వనిఘంటవుటీక యొకటియు. ఈమూఁడును ముగిసియుండెనేని యాంధ్రభాషకు మఱి యపేక్షణీయ మేమియు నుండ నేరదు. ఆంధ్రభాషయొక్క యభాగ్యమే వారిని కీర్తిశేషులను జేసినది. ఈగ్రంథములను సమగ్రములనుగాఁ జేయవలె నని మ. రా. రా. Honerble గాజుల లక్ష్మీనరసింహులు సెట్టిగారు c. s. i. బహుప్రయత్నము చేయుచున్నారు. వారియత్నము సఫలము గావలయునని మేము సర్వేశ్వరునిఁ బ్రార్థించుచున్నాము" అని.

శబ్దరత్నాకర కర్తలగు సీతారామాచార్యులవారి పైవాక్యములె సూరిప్రతిభావిశేషమును, ఆతనిగ్రంథప్రాశస్త్యమును వేనోళ్లఁ జాటుచున్నది. పై ప్రకటనయందు ముఖ్యముగ గమనింపఁ దగినయంశములు కొన్ని గలవు. అవియేవి యన—శబ్దలక్షణసంగ్రహము చిన్నయసూరికృతమే యనియు, సీతారామాచార్యుల వారి యాంధ్రభాషాజ్ఞాన మంతయు గురువులగు చిన్నయసూరిగారివలన లభించిన దనియు, నీతిచంద్రిక అత్యుత్తమగ్రంథ మనియు—నివి.

నాఁడుపాఠశాలలలోఁ జదువుబాలుర యుపయోగార్థమై రచింపఁబడిన నీతిచంద్రిక నేఁ డంతయుఁ గాకున్నను గొంతభాగ మైనను విద్యార్థు

లకుఁ బాఠ్యముగా తప్పక కూర్పఁబడుచున్నే యున్నది. సూరిగారీ గ్రంథము తుదిముట్టఁ జదివిన బాలుర కోలి భాషాజ్ఞానము పొదలుటకును నీతికుశలత్వము కొదలేక కుదురుటకును,పంచతంత్రహితోపదేశములఁ బరికించి, వానిలోని యంశములను, అభినవంబుగఁగొంతయును గూర్చి కృతి యొనర్చిరి. ఈగ్రంథము నందలి వచనరచన చాలవఱకు నన్నయ వచనరచన ననుసరించినది. మఱియు,

క. ఘను నన్నయభట్టును ది,
గ్ఘన నేరాపెగ్గడఁ బ్రోగడ యలికేంబును న
క్షీని జాఁచినట్టి సర్వ
జ్ఞాని నాచనసోమునాఖు స్తుతి యొనరింతుక్.

అని గ్రంథారంభమున స్తుతించిన కవులయు, శ్రీనాథాది యుత్తమ కవులయు నుత్తమరచనలయందలి సారవచనముల నేర్చికూర్చినాఁడు. ఆయాకవులకావ్యములలో నటనట విరళముగ నున్న మేలిపదజాలమును సందర్భోచితముగ నదికి నూత్నావిష్కారము నొనర్చినాఁడు. ఈరచన కిదియే సాటి. సూరిగారికిఁ బూర్వమునఁ గొన్ని కేవలవచనగ్రంథములు వెలువడినవి. కాని యవి శైలిలో పద్యప్రబంధములతోఁ దులతూఁగు నవియే గాని పై విలక్షణపథము నందినదివి గావు. కందుకూరి వీరేశలింగము పంతులుగారు శ్రమగొని నీతిచంద్రికయందలి కొదువభాగములను బూరించిరే గాని సూరిగారి శైలిమాత్రము వారి కలవడలేదు. అట్టిరచన విలక్షణప్రతిభాసమున్మేషమున సహజముగ నుప్పతిల్లవలెనే గాని యను కరణమున లభించునదిగాదు. కేతన పెద్దనముస్నగు ప్రాచీనాంధ్రలాక్ష ణికులును లక్షణగ్రంథములను లక్ష్యగ్రంథములను రచించియున్నారు. అటులనే సూరిగారును బాలవ్యాకరణము లక్షణముగను, నీతిచంద్రికను లక్ష్యముగను సంతరించినారు. బాలురయుపయోగమునకై రచించిన యవి నేఁడు ప్రౌఢులకును దురూహ్యము లైనవి. విద్యార్థులకిడి వ్రాయుట

కధికారము నపేక్షించువారికి వెగటు గల్గించునది యైనను నీతిచంద్రిక నియమబద్ధరచన నపేక్షించువారికి హృద్యమై యమందవి కాసమునొదవించుచున్నది. ఒకవాక్యమున నొక్కపదము ప్రయోగింపఁబడినచోఁ దరువాతి రెండువాక్యములలో భంగ్యంతరమున నాపదవివరణముండి తీరును. ముద్దుల మూటగట్టు తెలుఁగునుడికారముసొంపు గాంచవలయు నన్నచో సహృదయతతో నీతిచంద్రిక తనివి దీఱఁ జదువవలయును.

1931 వ సంవత్సరమున కొత్తపల్లి సూర్యారావుగారు ఆంధ్రసాహిత్యపరిషత్పత్రికలో " సూత్రాంధ్రవ్యాకరణములు " అనునొక గ్రంథమును బ్రకటించియున్నారు. అందు సూరిగారు బాలవ్యాకరణము తుదిని "మును మనుపక్షం బగుచుం దనరిన వ్యాకృతిని సూత్రతతి గొంతం దెనిఁగించి యిది ఘటించితి" నని తెలిపిన సంస్కృతాంధ్రవ్యాకరణ సూత్రములును, 'ఆంధ్రశబ్దానుశాసన' మను పేరుగల తెలుఁగు సూత్రములును, పద్యాంధ్రవ్యాకరణ మను పేరఁ బరగిన పద్యములును గలవు. ఈసంగ్రహ మంతయు సూరిగారి బంధుగులును, చెన్నపురి కోమలేశ్వరముపేట కార్పొరేషను పాఠశాలలో నుపాధ్యాయులు నగు నారాయణవనము వకుళాభరణము గారి హస్తపుస్తకము (Hand note book ) నుండి సేకరింపఁబడినది. వకులాభరణముగారు సూరిగారికి బంధుగులును శిష్యులును గూడ. ఆపుస్తమునందే వారు సూరిగారి జీవితచరిత్రాదులను వ్రాసికొనియుండిరి. అందు వకుళాభరణముగారు తమకు దొరకిన యీసూత్రములు సూరిగారి చిత్తుప్రతినుండి వ్రాసికొంటి మనియు, సంస్కృతసూత్రాంధ్రవ్యాకరణము శుద్ధప్రతి ఆత్మకూరు సంస్థానము చేరియుండె ననియు వ్రాసికొనియున్నారు. పరిషత్తువారికి లభించిన వకుళాభరణముగారి ప్రతి ననుసరించియే సూత్రముల నెత్తి వ్రాయించి స్వరూపోచ్ఛేదము కాకుండు నట్లుగ యథార్థముగ సంస్కరించి 'సూత్రాంధ్రవ్యాకరణము' లను బ్రకటించియున్నారు.

సంస్కృతసూత్రములలో సంజ్ఞాపరిచ్ఛేదము తుదిని గానవచ్చు నీక్రింది గద్యమువలన సూరిగారి వంశాదిక మెఱుఁగ నగుచున్నది. "ఇతి

సకలభాషాకవికమలమిత్త్రి గార్గేయసగోత్ర ఆపస్తంబసూత్ర యజుశ్శాఖాధ్యాయి వేంకట రంగరామానుజార్యపుత్త్ర శ్రీనివాసాంబాగర్భశుక్తి ముక్తాఫలాయమాన దిగంతవిశ్రాంత చిరంతనకీర్తి విరాజమాన సంస్కృతాంధ్రభాషానుశాసన బహులక్ష్య లక్షణగ్రంథరచనాధురీణ సర్వదర్శనసంగ్రహ కలమాంబుధి మహాభాష్య శ్రీభాష్యభగవద్విషయ పాఠప్రవచనపారీణ చాత్తాద శ్రీవైష్ణవకుల కలశాంబుధి పూర్ణచంద్రేణ ఆంగ్లరాజకీయ సర్వకళాశాలాంధ్ర ప్రధానపండిత చిన్నయసూరిణా ప్రణీతగీర్వాణభాషాపూర్వాంధ్రశబ్దానుశాసన సంజ్ఞాపరిచ్ఛేదః"

ఈగద్యమును చిన్నయసూరిగారు స్వయముగ రచియించి రనుటకుఁ దగిన యుపపత్తి గానరాదు. కాని సూరిగారి పాండిత్యాదికమున కిది నిదర్శకము. ఇట్టి సూత్రము లతివిపులముగనే యున్నవి. శుద్ధమైన రూపము సందకపోవుటచే సూరికృతము లగునా? కాదా? యని కొందఱకు సందియము నొదవించుచున్నవి. కాని యట్టి సంశయమునకు మాత్రి మవకాశము లేదు. సూరిగారు తమనిఘంటుపదసూచికలో వీనిలోఁ గొన్నిసూత్రిములకు వ్యాఖ్యానము వ్రాయ మొదలిడిరి. అట్టివ్యాఖ్యానముతోఁ గూడినవి కొన్నిసూత్రిములే. అవియు ముద్రితములైన యీ సూత్రిములు నొక్కరూపు గలవియే. వారు స్వయముగ వ్రాసికొనిన ప్రతి లభించినచో విమర్శకుల కప్పుడు శంక గలుగఁ దావల ముండఁబోదు. ఈసూత్రిములఁ గొన్నిటిని వీరికి ముఖ్యశిష్యులు మిత్త్రులు నగు బ.సీతారామాచార్యులవారు తమ ప్రౌఢవ్యాకరణమునఁ బరివర్తనముచేసికొని యున్నారని యీవఱకే నేను భారతిపత్రిక (1940 నవంబరు) "సూరిగారి సూత్రాంధ్రవ్యాకరణములు" అనువ్యాసమునఁ దెలిపియుంటిని. సూరి నిఘంటువ్రాతప్రతులు సీతారామాచార్యులవారికి లభించి యుండుటను గూర్చి క్రమముగఁ దెలుపుదును.

1930 లో 'ఆంధ్రధాతుమాల' అనుపేరఁ బరిమత్తున సూరిగారి రచన వెలువడినది. ఇం దాంధ్రధాతువులు సంస్కృతభాషావివరణముతోఁ గూడియున్నవి. పలుతావుల ననేకార్థము లీయఁబడినవి. సక

ర్మకాకర్మకవిభాగముఁ జేయఁబడినది. ఈగ్రంథమునకుఁ బీఠిక వెలయించుచు శ్రీ కత్తి సాంబమూర్తిశాస్త్రిగారు గ్రామ్యములగు స్వరూపములు గానవచ్చినవి గాన నీయవి చిన్నయసూరికృతములు గావేమో యని సంశయించిరి. కాని యట్టిసంశయ మక్కఱలేదనియే నాయూహ. ఏలయన— ఈధాతుసంచయము చిన్నయసూరిగారి నిఘంటువ్రాఁత ప్రతులతోపాటు లభించినది. నిఘంటుప్రథమసంపుటమున సంజ్ఞావివరణ పట్టికలో గ్రామ్యమునకు 'గ్రా' అనుసంకేతము నాతఁడు వ్రాసికొనినాఁడు. అయినపట్ల నట్టి రూపముల నిచ్చుచునే వచ్చుట తటస్థించినది. గ్రామ్యముల సేకరింప మను ప్రతిజ్ఞ వారికిఁ గానరాదు. భాషావిభాగమున నట్టి వానిలో ననింద్యముల గ్రహించియేయున్నారు. మఱియు నిఘంటు సంపుటములందును పదసూచికలయందును తెలుఁగుధాతువులు సంస్కృతార్థములు నెడనెడఁ గానవచ్చుచునే యున్నవి. ఆతనిరచన సమగ్రము గాకుండుటచేఁ గొందఱ కప్పుడప్పుడు సంశయ మొదవినను నీరీతి ననందిగ్ధముగ నాంధ్రధాతువుల కర్థనిర్ణయము సేయుట సంస్కృతాంధ్రములందుఁ దలస్పర్శియగు జ్ఞానము గలసూరిగారివంటి పండితప్రకాండులకే గాక యన్యులకు సాధ్యపడునది గాదని నామనవి.

1859 లో 'విభక్తిబోధిని' ప్రచురింపఁబడినట్లు వకుళాభరణముగారి హస్తపుస్తకమునఁ గలదు. ఈగ్రంథస్వరూప మెట్టిదో యెఱుఁగుటకై ఆంధ్రగ్రంథపరిశోధకులు పూనుకొనెదరుగాక.

'అక్షరగుచ్ఛము' ముద్రితము. కాలాదికము తెలియరాదు. 'బాలశిక్ష'యని దీనికి నామాంతరము. అందలిగుణితసూత్రములు మాత్రము కొన్ని యుపలభ్యము లగుచున్నవి. వాని నీక్రిందఁ బొందుపఱిచెదను. 1. పరుషంబులకు మీఁద బరక్షరంబు లగు 2. సరళంబులకు హార్షుప్పు లగు 3. ఉభయంబులకు సమానాంతస్థ లగు 4. వర్గసమంబులకు సగు 5. కతేన ఫసలు సాకగు (తాదిపంచకమునకు శచవర్గములు లేవు) 6. చఛబభమ యలు శాకగు 8. జ ఝ ఞ మయలు శాకగు 9. శాకుఢనలలు లేవు 10. కగహరషహాంబులకు ణకారం బగు 11. అనునాసికలకు స్వస్వవర్గంబు లగు 12. జాకుం దఱచుగా నన్నియు సగు 13. మాకు ణాంతస్థంబు లగు

14. ణాకు నమయవలు నగు 15. నరలకు సర్వంబు నగు 16. చణలకు నకారంబు లేదు 17. చథలకు మకారం బగు 18. ఖఠథరలకు రేఫంబు లేదు 19. ఝాకు యకారం బగు 20. షాకు వకారం బగు 21. యశలకు యవ లగు 22. కగపఫమయవలహాలు లా కగు 23 శాకు నమాంతస్థ చఛశ లగు 24. కటప ఖఠఫ మయవషలు కాకగు 25. వాకు నాంతస్థము లగు 26. హాకు మకారంబు నగు 27. వికృతిని ఋౣ్విసర్గనమజఞశషలులేవు. 28. హల్లు లెల్లం దమకుఁ దా మగు 29. హాకు యోగంబు లేదు. 30. నరలకు సర్వ మగు 31. తటలు వాకు లేవు 32. సర్వంబునకు క్రార యగు 33. చరణహారలకు లేవు 34. కగచతపమలవలు డా కగు 35. టాకు నలలగు 36. తకారంబు సా కగు. 37. ఉగ్మలి మవ్వ మష్టిష్ట చెయ్యూటు చెద్దిచెద్దుము. అవశిష్టంబుగలిగిన శిష్టప్రయోగంబుల గ్రహించునది. ఇందుఁ గా వ్యన్యవహారగోచరంబులే నిరూపింపఁబడియె.

## అకారాదినిఘంటువు.

ఆంధ్రసాహిత్యపరిషత్కార్యాలయమునఁ బ్రవేశించి పనిచేయు నాఁడు ప్రారంభమున నే నాభాండాగారమునందలి ముద్రితాముద్రిత గ్రంథములఁ బరికించుచుండఁ 'చిన్నయసూరీయము' అను పకుళాభరణముగారు పరిమత్తర కొసఁగిన గ్రంథము నాదృక్పథమునఁ బడినది. పుటలు తెఱచి చూడఁగ నొకచో 'అకారాదినిఘంటువు' అను శీర్షికతో నీక్రింది వాక్యములు గానవచ్చినవి.

"సూరిగారికిఁ బూర్వమునఁ దెనుఁగున అకారాది నిఘంటువు లేకయుండుటయు, గాజులలక్ష్మీ నరసింహముశ్రేష్ఠిగారి ప్రోద్బలమునను, ఈగ్రంథము వ్రాయ మొదలిడి యటుల కొంతవఱకు వ్రాసి యుండిరి. హాకారముపఱ కంచుకు.(అ ఊహా)విశ్వనిఘంటువు కూడ వ్రాయుచుండిరి. అప్పుడు వారికి 1861 సంగిన రాచపుండు తటస్థించి 1862 దుందుభి సంవత్సరమున గతించిరి. సూరిగారి కుమారులలో కొందఱు గతించియుండిరి. సూరికోడలివద్ద నీవ్రాఁతప్రతి యుండెను. సీతారామాచార్యులవారు

వీరి ముఖ్యశిష్యులు వీరు సూరిగారి కోడ లుండుచోటునకు వచ్చి మీామామగారు రచించియుండు అకారాదినిఘంటువును హానరబిల్ లక్ష్మీనరసింహము శ్రేష్ఠిగారు కొన నుద్యమించియున్నారనియు, నేనీవ్రాఁత ప్రతి వారికిఁ జూపి పైక మిప్పించెద ననియుఁ జెప్పి, గ్రంథమును దీసికొనిపోయిరి సుమారొక వర్షము వఱకు నేవిషయమును దెలియక యుండఁగా నామె పరితపించి యచ్చట కాపురముండిన వారలలో కె. విజయరాఘవులు నాయుఁడుగారిని వీరివద్ద కంపఁగా, ఆచార్యులవా రొక ప్రతివ్రాసుకొని సూరిగారిప్రతి నాయుఁడుగారిచేతి కిచ్చి యిది యిప్పు డనవసర మనియు, గ్రంథము పూర్తిగ ముగింపలే దనియు మిషబెట్టి పంపివేసిరి. ఈగ్రంథ మెట్టులో విద్వాంసులచేతులఁ బడి తుదకు పీఠికాపురాధీశ్వరుల గ్రంథ భాండాగారము నలంకరించినది. ఆచార్యులవారు అకారాది నిఘంటువు పూర్తి యొనర్చి శబ్దరత్నాకర మను పేరిడి యాంధ్రదేశంబున మిగుల నుపయుక్తమగు నిఘంటురాజం బొసంగినందులకు వారల కెంతయు కృతజ్ఞులము. సూరిగారికి పూర్వము తెలుఁగున నిఘంటువులు లేకయుండిన వనియు, సూరిగారే నిఘంటు పితామహుఁ డనియు శబ్దరత్నాకరంబునఁ దెలిపిరి.''

N. Vakulabharanam.

పై వాక్యములను జదివినదాదిగ నాకు సూరిగారి నిఘంటు వ్రాఁతప్రతులను జూడవలె నను నాతురత హెచ్చినది. అప్పటికి శ్రీ సూర్యరాయాంధ్రనిఘంటు కార్యాలయము పిఠాపురమున నుండెను. అచ్చటికిఁబోయి సూరిగారి ముక్తాఫలములఁ బోలు నక్కరములతోఁగూడిన యా వ్రాఁత ప్రతుల నన్నిటిని దమియూరఁ జూచి తనివిచెందితిని.

## నిఘంటు నిర్మాణ పద్ధతి

నన్నయ మొదలుగ కూచిమంచి తిమ్మకవి వఱకుఁ గలఁ యుత్తమకవుల ప్రబంధములయందలి ప్రామాణిక ప్రయోగములును, అందలి పదపదార్థములును తొలుత నిఘంటుపదసూచిక, అను పేర

గానవచ్చెడిని. భారతపదసూచిక ప్రారంభమున "ఏప్రియల్ ౨౩ వ తేది" అని యున్నది. రామాభ్యుదయ పదసూచిక తుదిని "సౌమ్యనామ సంవత్సర పుష్యమాసము తేదులు ౨౬. ౧౮౫౦ జనవరి నెల ౧౨ తేదీ శుక్రవారమున వ్రాసి ముగిసినది" అని కలదు. నృసింహ పురాణ పద సూచిక తుదిని "సౌమ్యసం ఆవణి నెల ౧౨ తేది వ్రాసి ముగిసినది, అనికలదు. ఇట్లీపదసూచిక ప్రతు లన్నిటి యందును తేదులు"గానవచ్చు చున్నవి. కావున 1850 సం॥ మొదలు 1862 సం॥ వఱకు సూరిగారీని ఘంటు రచనను సాగించి రని యూహింపనగును.

పదసూచికలలో ప్రతిగ్రంథాంతమున నకారాదిగపదముల పట్టిక వ్రాసియున్నది. ఇట్టిపదము లన్నియు 'అ' మొదలు 'హ' వఱకు వేఱొక ప్రతిలో వ్రాయఁబడినవి. తరువాత నీపదము లన్నియు నుదా హరణములతోపాటు ఏడు సంపుటములలో విపులముగ వ్రాయఁబడినవి. ఒక్కొక్కపుటలో అయిదు పదములు మాత్రమే వ్రాయఁబడినవి. అట నట నర్థనిర్ణయము గలదు. పశుపక్ష్యాది నామవాచకములకును, వృక్ష లతాగుల్మాదివాచకములకును అసందిగ్ధార్థములు కూర్పఁబడినవి. ఆయా ప్రాంతములందలి వాడుకలు కొన్నిపట్టులఁ బ్రదర్శింపఁబడినవి.

పదసూచికప్రతులలోను నిఘంటుప్రతులలోను అటనటఁ బ్రయో గముల ననుసరించి తెలునట్టి వ్యాకరణవిశేషాంశములు సేకరింపఁబడినవి. ప్రౌఢవ్యాకరణమున నీయంశములే పెక్కులు గానవచ్చెడిని. ఇట్టి వ్యాకరణాంశము లన్నియు సంస్కృతభాషయందే గలవు. ఏడవసంపు టము తుదిని "హకారాదికాండము సంపూర్ణము. ప్రయోగసారంబు సంపూర్ణము" అని కలదు. పిమ్మట 'లక్షణము' అనుపేర భారతాది గ్రంథస్థపద్యము లుదాహరింపఁబడినవి. అయ్యవి తా నంతవఱకు రచించిన సూత్రముల కుదాహరణములు కొన్నియు, కావించు సూత్రముల కాధారములు గొన్నియును.

ఉదాహరణమునకై కైకొనినపద్యములను స్వతంత్రించి యిచ్చ వచ్చినట్లు సవరించినవిధము గానరాదు. సందిగ్ధస్థలములందు పెక్కు తావుల "మఱియొక మాతృక చూడనగు" అను వ్రాఁతలు గలవు. అట్లు

మాతృకాంతరములఁ జూచి నిర్ణయించుకొనిన పాఠములు తరువాతఁ జేర్చిన గురుతులును పెక్కుచోట్లఁ గలవు. మఱియొక విశేషము. సూరిగారి పాఠములు చాలవఱకు వ్రాఁతప్రతుల పాఠములతో సరిపడుచునే యుండును.

కవులప్రామాణికత్వము నిర్ణయించుటలో సూరిగారికి మొగమోట మినుమంతయుఁ గానరాదు. కావుననే ద్విపదకావ్యములందలి యుదాహరణములు, భాగవతమునందలి ప్రయోగములు మొదట వదలి తరువాతఁ గూర్పఁబడినవి. లక్షణవిరుద్ధవిషయములకు సుస్పష్టమయిన ఖండనలును గలవు. మారన మార్కండేయపురాణమునందలి పదము లెత్తి తుది నిట్లు వ్రాసియున్నారు—1. గ్రంథకారోఽయం లఘ్వలఘ్వోః రేఫయోః వళిప్రాసస్థలే అనాదృత్య కృతి మకరోత్. 2. కూర్మపురాణం బలాత్కృణిక గ్రంథం బగుట నందలి యుదాహరణంబులు గ్రహింపఁ బడవయ్యె. 3. పుల్లయకవి ప్రణీతమైన బ్రహ్మోత్తర ఖండంబున మూఁడు పదములుమాత్రము సేకరించి ఈగ్రంథంబు బహు ప్రదేశంబుల లక్షణవిరుద్ధంబయి కానంబడియెడి. మఱియు భారతాదుల, యందలి పదములకర్థనిర్ణయము సేయుటకై తెలుఁగు సంస్కృతభారత శ్లోకము లుదాహరింపఁబడినవి. పూర్వోత్తర విరోధపరిహారమునకును ప్రామాణికత్వ సంపత్తికిని పూర్వోత్తరోదాహృతులు చూడవలయు నను వ్రాఁతలు అడుగడుగునఁ గానవచ్చెడిని.

తాము గ్రహించిన ప్రతిపదమును సాధ్యమగునంతవఱకు యతిప్రాసల నిర్ధారణ గలవానినే సేకరించుట పరిపాటి. నిఘంటుసంపుటములలో సందిగ్ధస్థలములందును, విశేషార్థములు గల తావులందును మాత్రమే యర్థములు గానవచ్చును. తద్భవములకు పలుచోట్ల నెల్లెడను జనకము లగు సంస్కృత ప్రాకృత పదములు వ్రాయఁబడినవి. సూరిగారి ప్రాకృతవ్యాకరణ జ్ఞానము నావ్రాఁతలు తేటపఱుచుచున్నవి. ఆయా తావుల నిర్ణయము గాకున్నపుడు 'ప్రా.' అని వదలివేయుటయే గాన

వచ్చెడిని. ఇట్టి వ్రాతలను గనులారఁ గాంచినచో నా మహనీయుని భాషాపరిశ్రమము విమర్శనము నిష్పాక్షికము సుశ్లాఘ్యము నని పాఠకుల కెఱుకపడును.

పదములకు అర్థముల నేర్పఱచుటలో సూరిగారిపాటవ మగ్రగణ్యము. ఆంధ్రభాషా పరిపాటికి సరిపడు నుచితతరార్థమును వ్యక్తీకరించుటలో సూరిగారికి సరిపడు ధీశాలురు వేఱొక్క రుండఁ బోరనియే తెలఁపనగును. ఒండు రెండుతావులఁ గనుఁడు—

ఓలగంపము = స్నానమునను శరీరమార్జనార్థము గావించిన పిష్టాదికము. క్రింత = శుభార్థము తెచ్చు మంగళద్రవ్యసంతానము. ఇట్టివిశేషములు గాంచినచో లెక్కకు మిక్కిలిగ నుండును, ఆంధ్రమున నీవఱకు వెలువడిన నిఘంటువులకు సూరిగారి నిఘంటువు పునాదియని చెప్పిన నతిశయోక్తి కాఁజాలదు.

పదసూచిక ప్రతులలో నొకచోఁ దాము ప్రయోగార్థమై గ్రహించిన గ్రంథముల పట్టిక వ్రాయఁబడినది. ఆపట్టికలో నెత్తాప్రెగడ రామాయణము నుదాహృతము. దీన నాలుగువేల తాటియాకు ప్రతులతో నిండిన సూరిగారి గ్రంథభాండాగారమున నీరామాయణమును వెలసియే యుండునని యూహింపనగు. మఱియు నముద్రితసంస్కృతగ్రంథ సంకేతపట్టికలో ప్రాకృతమనోరమ త్రివిక్రమవ్యాకరణము, హేమచంద్ర వ్యాకరణమును జేర్కొనఁబడినవి. ఈయవి ముద్రింపఁదగిన వను సూచన కావింపఁబడినది. ఇందుమూలమున సూరిగారిప్రాకృతగ్రంథ పరిశోధనము తెలియవచ్చుచున్నది. ఉత్తమసంస్కృత కావ్యముల నన్నిటిని నెన్ని, ముద్రింపవలసినవిగా వ్రాసినారు.

ఈ వఱకుఁ దెలుపఁబడిన నిఘంటువునుగూర్చిన యంశము లన్నియు శ్రీసూర్యరాయాంధ్ర నిఘంటు కార్యాలయమునఁ బనిచేయునప్పుడనుదినము శ్రీసూరిగారిగ్రంథములఁ బరికించుటచే, నాయూహకుఁ బొడమినవానిని ప్రత్యక్షముగఁ జూచియే వ్రాసియుంటిని. సూరిగారు వ్రాసికొనిన నిఘంటు సంపుటములందలి యక్కరము లన్నియు వారి

స్వహస్తలిఖితములే. అస్వహస్తప్రసార మెచ్చటను గానరాదు. అక్కరములన్నియు ముత్యముల వరుసలే. అక్షరవిన్యాసమునఁగాని విషయప్రదర్శనమునఁగాని సంకీర్ణత యెచ్చటను గానరాదు. నేఁటికి నూరువత్సరములకుఁ బూర్వము వ్రాయఁబడిన యావ్రాఁతతీరు, నాఁడు వారుపయోగించిన సిరాయును, కాగితములు శిథిలము లగుచున్నను వన్నెకెక్కుచునేయున్నవి.

ఈ నిఘంటువునకు సంబంధించిన కొన్ని భాగములు కాలగర్భమున నణఁగిపోయినవి. మఱికొన్ని యన్యహస్తగతము లైనవి. కొన్ని క్రిమిదష్టము లైనవి. ఉన్నంతదనుక, లభించినంతవఱకు రత్నములమూటయే గాని వేఱొండు గాదు. ఆమహనీయుని పరిశ్రమ సమగ్రము గాకయుండుటను గాంచిన సహృదయున కెవ్వనికైనను గంటఁ దడివెట్టక తప్పదు. ఇంతవఱకైన శ్రీసూర్యరాయ ప్రభువర్యుల యౌదార్య గరిమచేతను వారి కాంధ్రమునఁ గల గౌరవాదరములచేతను రక్షింపఁబడుట యాంధ్రుల యహోభాగ్యము. ఆయాంధ్రభోజుని కరుణాప్రసారమును గాంచకపోయినచో నీవఱ కెన్నఁడో యీయమూల్యరత్నరాశి భూగర్భమున నణఁగిపోవలసినదే. సూరిగారి వ్రాఁతప్రతు లనేకములు ఆళువందారయ్యగారను వారిచే ననేకుల కీయఁబడిన వని తెలియవచ్చుచున్న దని వకుళాభరణముగారు తమ హస్తపుస్తకమున వ్రాసికొని యున్నారు. మఱియు వారే ముద్రింపించిన సూరిగారి జీవితచరిత్రములో నీక్రింది వారిని సూరిగారి శిష్యులనుగాఁ జేర్కొనినారు.

సూరిగారి శిష్యులు.

1. బి. సీతారామాచార్యులవారు (ప్రౌఢవ్యాకరణ శబ్దరత్నాకరాది గ్రంథకర్తలు)
2. కృష్ణమాచార్యులవారు.
3. రామానుజాచార్యులుగారు. (కళాపూర్ణోదయ వ్యాఖ్యానకర్తలు)
4. రంగమన్నారయ్యగారు (దేవరాజసుధీ తండ్రిగారు.)
5. పంచాంగం తేవప్పెరుమాళ్ళయ్యగారు. (సూరిగారి శిష్యులై మనుచరిత్రాది బహుగ్రంథములకు వ్యాఖ్యలు రచించినవారు; పెక్కుగ్రంథములఁ బరిశోధించి ముద్రింపించినవారు.)

6. రామానుజ సూరిగారు,
7. కొమ్మి రంగయ్య సూరిగారు.
8. వరదాచార్యులుగారు
(Senior Telugu Pandit of Wesleyan College)
9. సుబ్బారాయలు నాయుడుఁగారు.
10. అ. వరదయ్యగారు.
11. కరాలపాటి రంగయ్యగారు (స్నేహబృందము)
12. ఆర్బతునాటు దొరగారు ( మద్రాసు విశ్వవిద్యాలయాధికారులు )
13. బ్రౌను దొరగారు (బ్రౌణ్యనిఘంటు నిర్మాతలు)
14 రంగనాథశాస్త్రులుగారు.
15. గాజుల లక్ష్మీనృసింహ శ్రేష్ఠిగారు.
16. కుమారస్వామి శాస్త్రులుగారు.
17. శ్రీనివాస మొదలియారుగారు.
18. వైయాకరణ రామానుజాచార్యులుగారు.
19. తిరువల్లిక్కేణి ఈచ్చంబాడి శ్రీనివాసరాఘవాచార్యులుగారు.
20. శేరయూరి శ్రీనివాసరాఘవాచార్యులుగారు.
21. శిరోమణి అప్పలాచార్యులుగారు.
22. తిరుమొయి రామచంద్రాచార్యులవారు.
23. తిరుక్కోట్టియూరు సుందరాచార్యులుగారు.
24. తిరుమహేంద్రపురము వరదాచార్యులుగారు.
25. వైయాకరణ విజయరాఘవాచార్యులు గారు
26. వింజమూరి రాఘవాచార్యులు గారు

ఇట్లీ సూరిగారి శిష్యపరంపరకుఁ జెందినవారు చెన్నపురి యందు నెలకొనిన ఆంధ్రభాషాభిమానులు సూరిగారి గ్రంథములను సేకరించి, వాని నుద్ధరించి ప్రకటించి వానిని లోకముఖమున వెలుఁగునట్లు చేయఁ బ్రార్థన.

సూరిగారి వ్రాఁతలను బరిశీలించిచో ఆంధ్ర భాషాలక్షణ నిర్మితిలో కావింప నెంచిన విషయము లెన్నియో గానవచ్చెడిని. వారి యుపక్రమము లన్నియుఁ బూర్తియయినచో మనభాష కింత కెన్నియో మహంగులు వికాస మేర్పడి యుండెడిది.

సమకాలికులగు సంస్కృతాంధ్రపండితులచేఁ గొనియాడఁబడి, మాతృభాష కపారసేవ సలిపి, యఖండ గౌరవకీర్తులఁ బడసిన సూరిగారి యెడలఁ గృతజ్ఞత గలిగియుండుట యాంధ్రభాషా సేవకుల కత్యావశ్యక మని విన్నవించువాఁడ.

ప్రయోగసారము—సంస్కృతప్రాకృతములు.

అడియాలము=అభిజ్ఞానము
అతివస=సం. అతవిషా
అత్తి=ఏనుఁగు. సం. హస్తీ. ప్రా. అత్థీ
అద్ద=సగము. ప్రా. అద్ధం. సం. అర్ధమ్
అప్పన, అప్పనము=ఒప్పగింత. ప్రా-అప్పణం. సం. అర్పణమ్
అప్ప—అచ్చః పుః. చోహలీతి చద్వయస్య పరసవర్ణః
అబ్బెసము=అలవాటు, వాడుక. సం. అభ్యాసః. ప్రా.
అమ్మ=జనని, తల్లి. సం. అంబా.
అర=సగము. సం. అర్ధమ్
అరదము=తేరు. సం. రథః
అలంది=పసుపు. సం=హరిద్రా. ప్రా. హళద్ధి
అలఁతి=మిక్కిలియల్పము. సం. అల్పిష్ఠమ్. ప్రా.
అలసంద=కాయధాన్యభేదము. ప్రా-అలసందో. సం. అలసాంద్రః
అవారి=బహుళము. ప్రా. అపారమ్. సం. అపారమ్
అవ్వారి=అనవధికము. ప్రా. అవారమ్. సం. అపారమ్
అసడ్డ=శ్రద్ధలేమి. సం. అశ్రద్ధా. ప్రా. . అసద్ధా
అవ్వ=తల్లి-సం. అంబా
అసోద=కృష్ణుని తల్లి. సం. యశోదా

అఱఁడి=పసుపు సం. హరిద్రా. ప్రా. హళద్ది
ఆడి=శరారి, బాతు. సం. ఆటిః. ప్రా. ఆడీ
ఆదరువు=ఆశ్రయము. సం. ఆధారః
ఆముడము=ఏరండము. సం. ఆరండః
ఆరతి=నివ్వాళి. సం. ఆరాత్రిః. ప్రా. ఆరత్తి
ఆరియము=ఉపవనము. సం. ఆరామమ్
ఆఱెకుఁడు=తేలాఱి. ప్రా. ఆరక్ఖో. సం. ఆరక్షః
ఆలతి=ఆలాపము. సం. ఆలప్తిః. ప్రా. ఆళత్తి
ఆలవట్టము=వలువతో నిర్మించిన వీవన. సం. ఆలావర్తమ్.
ప్రా. ఆరావట్టము
ఆసత్తి=ఆసంగము. ప్రా. ఆసత్తీ. సం. ఆసక్తిః
ఆస=వాంఛ. సం. ఆశా. ప్రా. ఆసా
ఆళతి, ఆళత్తి=ఆలాపము. సం. ఆలప్తిః. ప్రా. ఆలత్తీ.
ఇంగలము=నిప్పు. సం. అఙ్గారః. ప్రా. ఇంగాలో
ఇంచు=చెఱకు. సం. ఇక్షుః. ప్రా.
ఇంతి=నారి. సం. స్త్రీః. ప్రా. ఇత్థీ
ఇటిక=మంటిఱాయి. సం. ఇష్టకా. ప్రా
ఇట్టిక=ఇటిక. సం. ఇష్టకా
ఈఁదు=ఈఁతచెట్టు. సం. హింతాళః. ప్రా
ఈరసము=ఓరువనితనము. పాళి. ఈసా. సం. ఈర్ష్యా
ఉంగరము=ఊర్మిక. సం. అంగుళీయకమ్. ప్రా
ఉంగుటము=అంగుష్ఠము. సం. అంగుష్ఠః ప్రా. అంగుట్ఠో
ఉమ్మెత్త=దూస్తూరము. పాళి. ఉమ్మత్తో. సం. ఉన్మత్తః
కందము=౧. మాత్రాబద్ధపద్యవిశేషము. పాళి. ఖంధఅ.
సం. స్కంధకా

శ్లో. చావత్తా అట్టపువ్వుద్ధేతి హాోంతిసమహా ఆ. సోఖంధ ఆపియాణ హాు సజ్జలిపభణే ఇముద్ధి బహుసంభే ఆ॥ అని తల్లక్షణమునందు

౨. పశుకంఠము. ప్రా. ఖంధో. సం. స్కంధః

కంపిల్లము=రోచని యనుచెట్టు. ప్రా. కంపిల్లో. సం. కాంపిల్యః

కప్పడము=మలినవస్త్రవిశేషము, మాపు. మాసినవలువ.

ప్రా. కప్పడో. సం. కర్పటః

కరడ=పూవులబుట్ట. సం. కరండః

కరటి=పూవులబుట్ట సం. కరణ్డీ

కరటిక=పూవులబుట్ట. సం. కరణ్డికా. పాౢ. కరండిగా

కరదూపము=పాౢ. ఘరధూమో. సం. గృహధూమః

కరవాలు=ఖడ్గము, పట్టియము. సం. కరవాలః

కరణిక, కరణియ=మృదంగముఖచర్మమందలి కృష్ణమండలము సం. కర్ణికా

కర్ణము=కెలసము సం. కార్యమ్

కల్లు=ఆసవము, కాదంబరి పాౢ. కల్లా సం కల్యా. పాౢ. కల్లిం సం కల్యమ్

కళ్లము=ధాన్యమునుఱుచు తావు. సం. ఖలమ్

కారము=ఒట్ట పాౢ. కారో. సం. కటుః

కాలజము=గుండియ. సం. కాలేజమ్. "కాలేజమ్ కాలఖణ్డాకమ్" ఇతిరభస

కాటియ=యాతన. ప్రా. కారిఆ. సం. కారికా

కాళంజి=తమ్మపడిగము. సం. కలాచీ

కాళియ. ప్రా. కాహ ఆ. సం. కాహాళికా

కోట=ప్రాకారదుర్గము,సాలము, నగరప్రాకారము. సం. కోట్టః 'కోట్టదుర్గే పునస్సమే' ఇతి హేమచన్ద్రః.

కోన=మూల. సం. కోణః

గంబూరము=ఘనసారము. సం. కర్పూరః

గజ్జె=తీటపొక్కు ప్రా ఖజ్జా సం ఖర్జూః
గడన=సంఖ్యానము, లెక్కించుట సం గణనా
గాటము=నితాంతము, మిక్కుటము సం గాఢమ్
చదుకము=చతుష్పథము ప్రా చదుక్కమ్ సం చతుష్కమ్
చదురుడు=విదగ్ధుడు, జాణడు, నేర్పరి. ప్రా చదురో సం.చతురః
చల్లడము=లాగు ప్రా చళనం సం చలనం "చండాతకమ్
చలన' మితి హేమచన్ద్రః.
చిత్తరువు=ఆలేఖ్యము సం. చిత్రమ్.
చిత్తిని=స్త్రీజాతిభేదము. (రతిశాస్త్రప్రసిద్ధము) ప్రా. చిత్తిణీ
సం. చిత్రిణీ
చింత=తింత్రిణీ. సం. చిఞ్చా
చింద=ఆతాయి యనుపక్షి సం. చిల్లః
చుప్పనాతి=రావణుని చెలియలు సం. శూర్పణఖా
చామ=స్త్రీవిశేషము సం. శ్యామా ప్రా. సామా
శ్లో॥ శీతే సుఖోష్ణసర్వాఙ్గీ గ్రీష్మేతు సుఖశీతలా
తప్తకాఞ్చనవర్ణాభా సా స్త్రీ శ్యామేతి కథ్యతే.
ఇతి భట్టివ్యాఖ్యానే భరతః. అప్రసూతా శ్యామేతి కేచి దాహుః
'అప్రసూతాఙ్గనాయాంచ శ్యామా సోమలతౌషధా'వితి విశ్వః
'శ్యామా యౌవనమధ్య' స్థే త్యపరే.
చామనము=మేచకము సం. శ్యామః ప్రా. సామలో
చామలు=తృణధాన్యవిశేషము సం. శ్యామాకః ప్రా.
సామాఅ
జన్నియ=దివ్యదోహదము ప్రా. జణ్ణిఅం. సం. యజ్ఞియమ్
జమ్మి=సక్తుఫలావృక్షము సం. శమీ
జవళి=ఆపణము, అంగడి, లోకు లీశబ్దమును వస్త్రాపణమునకు
వ్యవహరింతురు.

జవ్వనము = తారుణ్యము సం. యౌవనమ్
జాజి = మాలతీలత సం. జాతిః
జెట్టి = ఉత్తమమల్లుఁడు ప్రా. జేట్ఠీ సం. జ్యేష్ఠీ
జ్యేష్ఠికః కథ్యతే మల్లో విద్యాకాయ బలాధికః ఇతి
తత్త్వ రత్నాకరే
'మల్లాశ్చ త్రివిధా జ్ఞేయా ఉత్తమాధమమధ్యమాః
ఉత్తమో జ్యైష్ఠికో నామాంతరజ్యేష్ఠస్తు మధ్యమః
కనిష్ఠో గోబలో జ్ఞేయః కాయప్రాణగుణాన్తరా' దితి
జోదు. ప్రా. జోద్ధా. సం. యోద్ధా
టక్కు = మాయ, ఉక్కివము. సం. ఠక్కః
తక్కలి = బుడ్డబుసరచెట్టు. పా్రి. తక్కాలీ. సం. తర్కారీ
తగరు = ఏడకము, పొట్టేలు సం. తగరః
తమగము = మంచకము, మంచె సం. తమఙ్గః,
ఇంద్రక్రోశ స్తమఙ్గ ఇతి హేమచన్ద్రః
తామర = పద్మము. సం. తామరసమ్
దండియ = వీణావిశేషము ప్రా. దండిఆ సం. దండికా.
ఇదియ తంబుర నాఁబడు
దాయి = ఉపమాత.సం. ధాత్రీ
దిగ్గియ = దీర్ఘచతురశ్ర మగు బావి.ప్రా. దిగ్ఘి ఆ. సం. దీర్ఘికా
దివియ, దివ్వియ, దివ్వె = దీపము ప్రా. దీవి ఆ. సం. దీపికా
దుగ = యుగలము,జంట,సం.ద్వికమ్. ఇది యక్షద్యూతము సం.
దఱుచుగా వ్యవహరింపఁబడు.
దుగుణము = ఇబ్బడి సం. ద్విగుణమ్
దుగ్గ = పార్వతి ప్రా. దుగ్గా. సం. దుర్గా
దుస్ససేనుఁడు = దుర్యోధనునకు రెండవతమ్ముఁడు.సం.దుశ్శాసనః
దేవళము = దేవాలయము,గుడి ప్రా. దేవులం. సం. దేవకులమ్

దేవరాయఁడు = వరదరాజు. సం దేవరాయః
దేవేరి = కృతాభిషేకయగు స్త్రీ సం. దేవి.
ద్రోవది = ద్రుపదపుత్రి సం ద్రౌపదీ
నివ్వటిల్లు = వెలయు ప్రా నివ్వట్టు ఇ. సం నిర్వర్తతే
'ర్తస్యటః' ఇతి సూత్రమ్
పజ్జ = వెంబడి ప్రా పచ్చా సం పశ్చాత్
పడగ అప పడాగా సం పతాకా
పన్నిదము = పందెము ప్రా పణిదం సం పణీతమ్
పబ్బము = ఉత్సవము పండుగ ప్రా పబ్బం సం పర్వ
పుత్తడి బొమ్మ. సం పుత్తలీ. సాలభంజీ స్తుత్తలికే త్యమరపద
పారిజాతే
పెక్కణము = చుట్టునుండి జనులు చూచుట కనువుగా నొనరిం
చిన మల్లరంగాదిస్థానము ప్రా పెక్ఖణమ్. సం. ప్రేక్షణమ్
పొట్ట = ఉదరము ప్రా పొట్టో
పోఁక = క్రముకము సం పూగః
బందియ = పయిరు మేసిన పశువులను వానియొడయనిచే
దండుపుగొనుట ప్రా బంధ అం సం బంధకం
బొజుగు = విటుఁడు, వేశ్యాపతి సం భుజంగః
మడాసు = పాగ ప్రా ముడాసో సం మూర్ణవాసః
ముద్దు = మంజిమము, మధురము ప్రా ముద్దం సం ముగ్ధమ్
రక్కసుఁడు = నిశాచరుఁడు సం రాక్షసః
రిత్త = శూన్యము సం రిక్తమ్
వంజ = అవ్రినవ ప్రా వంఝా సం వంధ్యా
వక్కణము = వివరణము ప్రా వక్ఖాణం సం వ్యాఖ్యానమ్
వాగియ = రశ్మి, కళ్ళెయపుఁబగ్గము. ప్రా వాగి అ సం వాగికా
వెన్నుఁడు = విష్ణుఁడు ప్రా వేణ్ణూ సం విష్ణుః
వేసడము సం వేసరః

సంపగి = చంపకవృక్షము ప్రా చంపగో సం చంపకః
సారంగము = కన్నము సం సురఙ్గః
సెల=గిరిపరివాహము సం ఝులః "ఝూరీ ఝరీ ఝుల శ్చాప్యేతి పారిజాతే" ఉదా—మనుచరిత్రే
సాలియ = తంతువాయజాతి ప్రా సాలిఓ సం శాలికః
శాలికః పటకార స్స్యాత్ ఇతి పారిజాతే.

---

సూరి ప్రయోగసారమునందలి వ్యాకరణవిశేషములు.

అద్రుచు = ఆక, అదురుట.
చుగాగమం బని కొంద అండ్రు. ఆపక్షంబున నకర్మకత్వరత్వం బులు దుస్సాధంబులు.

ఉలివు=ధ్వానము. ఉలియ క్షివుః.
ఊఁత=అవలంబము. ఊఁద స్తమ్భ్.
ఊరుచు=ఊరు ధాతువునకు స్వార్థమందు రేఫంబొండె నగు.
గెలుచు=జయించు.
అస్యాణౌ కర్తా ణౌ కర్మ భవతి.
టక్కు=మాయ, ఉక్కివము. సం ఠక్కః.
ఈశబ్దము మాయార్థక మయినను, డక్కుశబ్ద మిందు గుణ మాత్రంబున వ్యవహరింపఁబడు.
తఱువు. ప్రే=క్షయించుట.
తఱుగోః వుక్.
తూపు=బాణము, అమ్ము.
క. చాపాభ్యాస ప్రౌఢిమ
చూపఁజ మెచ్చంగ రాజసూనుఁడు ద్రైర్యా
టోపంబు పెంపు దూలఁగఁ
దూపులు గీల్కొలిపె సమరదుర్దమలీలన్. భాస్కర. యుద్ధ.
"కంపుతూఁపులు గలవన్నెకానిఁ గాంచె".

నని యప్పకవి సార్థబిందూదాహరణంబు నిరాకరం బని యెఱుంగునది.

త్రాగించు. త్రే. క్రోలించుట.

తడయక యబ్బ్యాది శుక్రుఁ ద్రావించి రొగిఁ. ఆది.

గతిబుద్ధీత్యాదిసూత్రంబుచే నిచటం బ్రయోజ్యకర్తకుం గర్మత్వం బని యెఱుంగునది.

త్రయ్య=భాగము, ఖండము.

త్రయో వ్యాః.

దున్నపోతు—స్వార్థే పోతుప్రత్యయః.

జ్యోతిః ప్రాదుర్భావే పొడచు రిత్యకారమధ్యత్వ మనుమీయతే.

'పొడతెంచు' రితి ప్రయోగదర్శనాత్.

డుః—ప్రసన్నుఁడయ్యెడుఁ.

ప్రసన్నులయ్యెడుఁ ... ... ఆది. ఆ. ౧.

ఉ. దేవమనుష్యలోకములు ... ... ఆరణ్య. ఆ. ౨.

మృగావళులం గలిసి, మృగావళులతోఁ గలిసి.

కారకోదాహరణంబులు.

జైమినిభారతోదాహరణంబులు—

చే—సీ. మునినాథుచే ధర్మతనయుండు వీడ్కొని.

అనుజ్ఞాం గృహీత్వే త్యర్థః

వారిధి నితి పంచమ్యా ద్వితీయా.

క. కౌరవసభలో లజ్జా, వారిధిఁ దగ నుద్ధరింపవా ద్రౌపది.

క. మహారథునిచేత తురగంబు పట్టువడి... తానునుం గట్టువడియె.

నిర్వచనోత్తరరామాయణము—

ఎల్లిదము=లఘువు. బల్లిదాదిః. ఎల్లిదుఁడు, ఎల్లిదురాలు.

నృసింహపురాణము—

ఘటికములు—కంధరాదిః.

లేదుగదయ—ఏతి దాంతంబుమీఁద బరుషంబునకు సరళాదేశము.

పద్మపురాణము—

పురూరవుఁడు—పురూరవసో నిత్యం లోపో దృశ్యతే.

వేదములుఁ దదంగములు......ఏడాది భజించె నేని

గురుఁ డాతని ... ......గీ. ఆ.

అత్ర ఏడు ఆది ఇతి పదద్వయమ్. అతఏవ స్వరవళిః

సాగోః పుక్—సాపు.

1. వృద్ధాదే ర్డుజః 2. సమా త్సాంబుద్ధేః 3. భృంగాదే ర్నోః 4. ఇదమతో స్సర్వనామ్న ష్టిక్. 5. రేయిప్రభృతేః 6. అంతాదే ర్వీభాషా.

సభాపర్వము—

ఇందులకు—ఈయది యేకత్వమునం బ్రయోగింపఁబడియె.

క. మంటి హరుదేహ మంటన్...

ఆర. 1. ఆ

ఇత్యాదిపద్యే ఎల్లాదిశబ్దానాం కేషాంచి ద్డుజా వినాపి సంబోధనే ప్రయోగో దృశ్యతే. తథాత్రాపి. కఱకంఠేతి.

భోజరాజీయము. ౪ ఆశ్వాసము.

అస్మి న్పద్యే మహత్యమహాతోః పరామర్శే అపి త్యమహ దూ్రిపం దృశ్యతే.

తోరణస్య మోః కట్టా—లు గి త్యనువర్తతే. బహుళ మితి చ.

తోరణకట్టి, తోరణముకట్టి.

అకటాదీనాం ప్లుతో బహుళం.

లాతాసీనాం వా దీర్ఘః—

లాతము, గోణము, వీణము, ఏతము, గోతము, పెండ్లము, కళ్లము, గుడ్డము.

చనుమి చోః పత్వం క్వాపి దృశ్యతే. కవిత్రయగ్రంథేషుతు న.

మూలం మృగ్యమ్.

గృహ్ణాతే రిందో వా విధ్యాదౌ మధ్యమే

హృద్యమ్ము లింద మందు కొమ్మా యిాతి కథమ్.

విభక్త్యాగమ సముచ్చయాత్మా నుద్ధృతః
ఏభ్యో నామభ్యో ధాతుభ్యశ్చ చుక్.
చిగురు, తలిరు, ఇగురు, పొకారు, వెలారు.
ఆవాపశబ్దస్య ఆవప ఇతి ప్రయోగ స్సాహిత్యదర్పణే.

తరవణి—శరిమెన యని వాడుచున్నారు.

సూళిగేరు—ఉ. దేశము. ప్రా. సూళిఘురం.

సూళీతి వేశ్యాయాః ప్రాకృతే దేశ్యః. ఈశబ్దమునకు భోగినీ గృహవాటికం బ్రయోగంబు గానంబడియెడు.

నేః కర్మధారయే స గ్వక్తవ్యః. కమ్మందేన
మ. మరువాలారు శరంబుల న్వైరియు కమ్మందేనెనై. ష. ౨. ఆ.
డాపల. ఇ. టి. ంటేః ప్రయోగః కాశీఖండే ద్రష్టవ్యః ౬. ఆ.
తొలకరి—తొలుకుశబ్దా దరిప్రత్యయః
నీరు—ఇ స్త్రీవా. నీరను, నీటను,నీరున కాశీఖండము. ౧. ఆ

డోలుచు—ప్రే. దొర్లించుట. డోల్లో శ్చుక్.

విచ్చేయు—అ. వచ్చుట.

విచ్చేయుము తల్లికడుపు విడిచి ముకుందా. ఇతి భాగవతే.

ఏవం—వేంచేయు, విజయంచేయు.

భవే ద్విజయతే శ్చేయు ర్గతౌ కర్తృప్రపూజనే
మో రఖండో భవే ద్బిందు ర్వా తత్సంతస్య వేం విచౌ
విజయముచేయు, విజయంచేయు, వేంచేయు, విచ్చేయు.

దొరయు-స. పోలు అస్య కర్మణి స్తోడో వా.
నాతో దొరసె, నన్ను దొరసె.
ఆరగించు—ఆహారశబ్దాత్ 'ఆర'ఇతి ధాతు ర్నిష్పన్నః తస్య గుల్.
ఆర స్యాగణిఙ్-ఆరోగణము.
ఈదూనూదేభ్యః ఖితః
అనుచు—పోవో శ్చ గన్వాదేశః.

అప్పుడు—అప్పుడాదే ర్ద్విత్వలోపా ప్రథమాయామేవ.

అలజడి—అలయో ర్జడిష్. అలపు—అలయోః పుక్

అలమట—అలయో ర్మటష్. అలయిక—అలయో రికః.
అలయు—శోకేఽపి.
అలసత—అలయ స్సటష్. అలుకు=విలేపనము. అలుకో రుః
అలుకుడు—అలుకో డ్డుః.
ఆటవిడుపు—వేదము చదువుకొనుబాలు నాటకై విడుచుట.
ఉంచు—ఉంచో శ్చ్య గంతలోపో. ఉలివు—ఉలియ ష్షివుః.
ఎడమడవు—అన్యోన్యవిరోధము.

క. పొడవునఁ బ్రాయంబునఁ గడుఁ
గడిఁదిబలంబునను జూడఁగా నసదృశు నీ
కొడు కని యాతని నెంతయు
నెడమడుగుగఁ జూపె దేల యందఱు నగఁగాన్. భార. ఆది. 3.

ఇట్టి లోకవిరుద్ధంబుల కే మోడుదు మి త్యనుపదమేవ విర
శబ్దేన తదర్థో విదితః.

ఏటవాలు—పక్కవంపు. ఏటమునకు=పక్కకు, వాలు=వాలియుండుట
అచ్ఛిక స్యోత్తరపదే లోపో మోః క్వాపి దృశ్యతే
యనంబట్టి ఏటశబ్దంబు ముపర్ణలోపం బని యెఱుంగునది.
కను—దర్శనప్రసవప్రాప్తిషు.
కఱచు—ప్రయోజ్యకర్తు ర్దంశాదే ర్విభాషా కర్మతా భవేత్.
కఱపు—కఱచః పుక్. కలఁచు—కలఁగో శ్చుక్.
కాఁక—కాఁగః షక్కః.
కానుపించు—ఇది తెలుచుగఁ గర్మకర్త్రర్థంబునం బ్రయోగింపఁబడు
కాఱియ=యాతన ప్రా. కారి అ.
క్వాపి తద్భవే ఽ ప్యలఘురేఫో దృశ్యతే.
చెలియ—సందియాదిత్వా న్నషేః
డొంగ=చోరుఁడు, డొంగువాఁడు. డొంగువాఁడు గావున డొంగ నాఁ
పదరాదే యనువిధిని దీని కప్రత్యయం బని యెఱుంగునది
బహువచనంబు పరంబగునపు డెద్దానియుపధ కలఘుల
బగు దానికి—లి—

తోడరు—స. స్పృశించుట, అంటుట.

దీనికర్మంబునకు షష్ఠియు నగు.

క. పనివడి యహింసవ్రతముగ
గొని వనమున నున్నమునులకుం దోడర హిం
సనము... ... ... ... భార. అర. ౫.

త్రోసించు=త్రోచో రించుక్.

దండడిపవోదాహరణమున
డగ్గఱియె ని తీయు గ్దృశ్యతే. విరా. ౪. ఆ. ౧౮౪.

ప్రాస్వ స్స్యా దపరాద్యస్య తద్భవే న భవే త్క్వాచిత్.

మసాణః—మసనము. పయాణః—పయసము.

ఆకాశః—ఆకసము. కర్పూరః—కప్పురము.

కుంభారో—కుమ్మర. పడాణ—పడగ. విరాటః—విరటుఁడు.

కథం మారః—మరుఁ డితి. స్మరశబ్దే సలోపే మరుఁ డిత్యవధేయమ్.

మానార్థా న్నిత్య మేకత్వే ఎఁడుః స్యా త్పరిమాణకే.

మానెఁడు, పుట్టెఁడు — ఇత్యాది. పరిమాణే కిమ్. వడ్లు మూఁడుపళ్లు. బియ్యము నాలుగు పళ్లు. ఎఁడువర్ణకపకత్వాభిధాయకః స్యా దిత్యర్థాంతరమ్. విశేష్యస్య పరిచ్ఛేద్యస్య బహుత్వేఽపి ఎఁడు వర్ణకాంతం నిత్య మేకవచనాంతం భవిష్య తీత్యర్థః

పడెఁడు నూవులు. వడ్లు తూమెఁడు.

చాగము. సం. త్యాగః ప్రా. చాగో.

త్యథ్యద్యామ్ చచ్ఛజా ఇతి వరరుచిసూత్రే,

పాయు—ణ్యర్థే యు క్పలోపశ్చ

పాయేణ పాపుదు రితి దర్శనాత్ ......

ఇంచుక్-కిం తర్హి? పుగాగమ ఏవ.

అస్య ధాతోః పేరణేంచుక్ప్రకా వితి మంతవ్యమ్. అతఏవ ఎడవాపె నిత్యాది సిద్ధమ్. అన్యథా ముత్పరత్వాభావేన పత్వస్య దౌర్లభ్యాత్.

క. అంపమున దీనికంతము

త్రెంపి విడుతు......అత్ర త్రెగోః పూరణే పుక్.

దంపుదుమే కుభృత్పరివృఢంబుల మొత్తుదుమే.

దంచో ర్ద్రా పః-పక్షే దంతుము.

మేలుకనుపు—మేలుకనోః పుక్.

మేపు. స. మేయఁజేయుట

మేయః ప్వాః కర్మణి.

రాజనములు=వ్రీహిభేదము. సంబావు లని ద్రవిడదేశము వారు వాడుదురు. ఇది రాజాన్నశబ్దభవ మని చెప్పుదురు.

వారుచు—వడియించుట. చుక్. గంజి వార్చి.

విచ్చేయు—౧ విజయముచేయుట. ౨. పోవుట.

ఈధాతువు కర్తృపూజయందు వాడఁబడు.

విజయంచేయు, విచ్చేయు, వేంచేయు నా మూఁడు రూపంబులు నొందు నని యెఱుంగునది.

వినుచు—వేఁ. శ్రావణము, వినిపించుట. వినో శ్చుక్.

కొల్చియుండెదన్ ఇత్యేకవచనం దృశ్యతే. అత్రాత్మార్థ వ దస్మచ్ఛబ్దస్యాపి క్వచి త్తార్థ్య మితి జ్ఞేయమ్.

# గ్రంథస్వీకారము.

## 1. శ్రీసర్పపురక్షేత్రమాహాత్మ్యము.

### పద్యప్రబంధము కూచిమంచి తిమ్మకవి కృతము.

సర్పవరం దేవస్థాన ట్రస్టీలచేఁ బ్రకటితము. ప్రాప్తిస్థానము, కాకినాడ. వెల పది అణాలు. డెమ్మీసైజు 56 పుటలు.

ఇది 'అభినవవాగనుశాసనుఁడు' 'కవిసార్వభౌముఁడు' అను బిరుదము లంది క్రీ. శ. ౧౭, ౧౮ శతాబ్దముల మధ్యకాలమున విలసిల్లిన కూచిమంచి తిమ్మకవి క్రీ. శ. ౧౭౫౪ర సంవత్సరము రచించినప్రబంధము. ఇందలి కథాభాగము బ్రహ్మకైవర్తపురాణోక్తమైనసర్పనగరక్షేత్రమాహాత్మ్యమునకు ఆంధ్రీకృతి. అంబరీషచక్రవర్తియాస్థానమునకు వసిష్ఠమహర్షి విచ్చేసినప్పుడు అంబరీషుఁ డాతనిం బూజించి కుశలసంభాషణానంతరము 'సర్పపురాఖ్యాన మెట్టిది? భావనారాయణదేవుఁ డట నేల యుదయించె? ఆదేవు నచట నెవ్వరు ప్రతిష్ఠించిరి? అందలిపుణ్యసరోవరము లెవ్వి? ఆతీర్థములఁ గ్రుంకులిడినఫల మెట్టిది?' అని యడుగఁగా వసిష్ఠుఁ డీమాహాత్మ్యము నుగ్గడించెను.

ఈసత్ప్రబంధమును దొలుత నీలాసుందరీపరిణయముతోఁ గలిపి వావిళ్లవా రెపుడో ముద్రించిరి. ఆతరువాత నిదియే ద్వితీయముద్రణమై యుండును. కూచిమంచి తిమ్మకవి మహాకవిసార్వభౌముఁడు. ఈతని కవిత్వము ఏనుఁగు లక్ష్మణకవిమాటలలో :

> "హాటకగర్భవధూటీ
> లాటన చలితాంఘ్రి నూపురారావ శ్రీ
> పాటచ్చరములు తేనియ
> తేటలు మా కూచిమంచి తిమ్మయమాటల్".

కవిత్వమా మృదుమధురమైనది. కావ్యవస్తువా పరమపవిత్రమైనది. కాకినాడకు రెండుమైళ్లలోఁ గలయీపవిత్రక్షేత్రమాహాత్మ్యమెల్లరకుఁ బారాయణయోగ్యము. ఈయుత్కృష్టప్రబంధమును జక్కని కాకితములపైఁ జక్కఁగా ముద్రించి ప్రకటించిన శ్రీ సర్పవర దేవస్థాన ట్రస్టీ లభినందనీయులు.

ఇట్టిగ్రంథమున కొంకసమగ్ర మగుపీఠిక, తేటతెల్ల మగుకథాసంగ్రహము సమర్థుఁ డగుపండితునిచే వ్రాయించి చేర్చి యుండినచో గ్రంథగౌరవ మినుమడించి యుండెడిది. ప్రాచీనప్రబంధముల నచ్చు వేయించి ప్రకటించువా రిట్టిపీఠికాదుల విలువగ్రహింపకపోవుట పెద్ద లోపము. దేవస్థానమువారు పునర్ముద్రణసమయమున కాకితమునకుఁ గక్కుఱితిపడి గీతములను రెండుపంక్తులలో నిఱికింపక సీసములను పది పదునొకండు పంక్తులలోనుంచక గ్రంథము మఱింతసుందరముగ నుండు నట్లు జాగరూకత వహింతురుగాక !

## 2. పుష్పబాణవిలాసము.

ఆంధ్రీకృతి. రచయిత విద్వాన్ కవికిశోర శంకరప్రసాదు. లలితకళాసమితి. కాకరపఱ్ఱు. పశ్చిమగోదావరిజిల్లా. చిన్నసైజు 32 పుటలు. వెల నాలుగుఅణాలు.

ఇది సంస్కృతమున నెవరు వ్రాసిరో తెలుపుట కష్టము. కాళిదాసకృత మిది యని నానుడి యున్నది. దీనిని నిదివఱలోఁ బలువు రాంధ్రీకరించిరి. ప్రస్తుతము శంకరప్రసాదుగారు దీని నాంధ్రీకరించిరి. శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రిగారు 'ఆశీస్సు' నిచ్చిరి.

ఇందలిపద్యములు ధారాళములు సరసములు. కాని, ఇంకను జిగిబిగులు చాలవు. రచయిత ముందుముందు రాణింపఁగలకవిత వ్రాయఁగలవాఁ డనిమాత్రము దీనినిబట్టి చెప్పవచ్చును. ఇందలిశ్లోకము లిరువదియాఱు. ఆశ్లోకములను ఎడమపుటలో నచ్చొత్తించి కుడిప్రక్క పుటలో అనువాదపద్యము అచ్చొత్తించిన చాల బాగుగా నుండియుండెడిది. అపుడు మూలశ్లోకములకై వెదకుకొనునక్కఱలేకుండెడిది. మచ్చున కొకపద్యము.

> "అందముఁ జిందుగోపికల నందఱిఁ గూడి రమించుచుండుగో
> విందుని నందనందనుని వింతగుచేచరితంబు లోకమం
> దంచెఁ బ్రసిద్ధి; దానిఁ గొని యాదిరసానఁ గృతిం బొనర్చున
> న్నుం దనియింప శారదయునుం గృపతోడఁ బ్రసన్న యయ్యెడున్."

ఈయనువాకము రచయిత కవితారంభస్థితిఁ దెలుపుచున్నది. అటనట 'మధ్య' "మేనునన్" "మారుజయేందిరో యనన్" "మహోంచు" "దాకుటన్ అపుడ" మున్నగు దుష్ప్రయోగములు కాన నగుచున్నవి. శిష్టశిక్షణమున నీకవి ముందుముందు సత్కవియై వర్ధిల్లుఁ గాక !

3. లలితకళాసమితి వార్షికోత్సవసంచిక.

ఇది కాకరపర్రు లలితకళాసమితివారిచేఁ బ్రచురితము. ఇందు సమితిచరిత్రనివేదికయే కాక, 'రూపరసగంధస్పర్శము' లను వచనవ్యాసము, 'శృంగారవీధి' 'అచ్చతెలుఁగునాయికలు' 'అనుతాపము' 'ఆంధ్రభోజుఁడు' 'ఆలోకనము' 'నిరీక్షణము' 'స్మృతి' అనుయువకవులఖండికలును గలవు. సలక్షణరచనాసక్తు లగునీయువకవులు తగుపరిశ్రమమునఁ గృతార్థు లగుసూచనలు ఈరచనములఁ గలవు.

బు. వేం.

# శ్రీ సూర్యరాయాంధ్ర నిఘంటువు

—— :o: ——

శ్రీ పిఠాపురం మహారాజావారి ధనసాహాయ్యముచే రచియింపఁబడుచున్న పెద్దనిఘంటువు. నాలుగుసంపుటములు ముద్రితమై విక్రియమునకు సిద్ధముగానున్నవి. ఇందు, అకారము మొదలు నకారము వఱకునుగల సంస్కృతాంధ్రశబ్దము లన్నియుఁ గలవు. ఈ నిఘంటువునందు సంస్కృతశబ్దములు పూర్వనిఘంటువు లన్నిటియందుకంటె మిక్కిలి యధికముగా నీయఁబడినవి కావున సంస్కృతవిద్యార్థులకు గూడ మిక్కిలి యుపయోగకరముగా నుండును. ఇది యున్నచో సంస్కృతనిఘంటువుల యపేక్షయుండదు. ఆచ్ఛికపదములకుఁగల యర్థభేదములఁ గనఁబఱిచి వానికిఁ బ్రమాణవాక్యములు పూర్వగ్రంథములనుండి విపులముగా నీయఁబడినవి. లభ్యమైనంతవఱకుఁ దెనుగుశబ్దములకు సంస్కృత ప్రాకృత ద్రావిడాదిభాషలయందుఁగల సజాతీయపదములు చూపఁబడినవి. కేవలము విడిశబ్దములేగాక సందర్భానుసారముగ సమస్తపదములు (Phrases) ను వానికిఁగల యర్థములును బ్రయోగములనుగూడ నీయఁబడినవి. జనకశబ్దములక్రింద జన్యశబ్దములు చూపఁబడినవి. ఈపుస్తకమును రచించుటకు, ముద్రించుటకు విశేషద్రవ్యము పట్టినను ధనవంతులకేగాక జనసామాన్యమునకుఁ గూడ లభ్యముగా నుండవలయునను తలంపుతోఁ దక్కువవెల నిర్ణయింపఁబడినది.

సాదాబైండు సంపుటము 1 కి రు. 5-0-0

కాలికోబైండు ,, 6-0-0

# కాకినాడ - ఆంధ్ర సాహిత్యపరిషత్తులో

## వెలకు దొరకు గ్రంథములు

| | | |
|---|---|---|
| 1. | అకారాద్యముద్రితగ్రంథసూచిక | 0- 8-0 |
| 2. | అమరుకము - ,, జయంతి రామయ్యపంతులుగారు ... | 1- 0-0 |
| 3. | అజవ దేశమునందలి ఆంధ్ర వాఙ్మయము అక్కిరాజు ఉమాకాంతముగారు ... | 0- 4-0 |
| 4. | ఆర్యభాషావిభాగము - శ్రీమాన్ మేడేపల్లి వేంకటరమణాచార్యులుగారు | 0- 8-0 |
| 5. | ఆంధ్రధాతుమాల | 1- 0-0 |
| 6. | ఆంధ్రకౌముది - గణపవరపు వేంకటపతికవి | 0-12-0 |
| 7. | ఆధునికాంధ్ర వాఙ్మయవికాసవైఖరి జయంతి రామయ్యపంతులుగారు ,, ... | 1- 8-0 |
| 8. | ఉత్తరరామచరిత్రము - జయంతి రామయ్యపంతులుగారు బి. ఏ. బి. ఎల్. ... | 1- 0-0 |
| 9. | ఉన్మాదసహస్రము, (వేయిపద్యములు) వెఱ్ఱికి వేయివిధములు క్రొ. సూర్యరావుగారు ... | 0-12-0 |
| 10. | కవిజనోజ్జీవని-సమస్యలు-శ్రీకోటి రఘునాథ తొండమాన్ మహీపాలుఁడు ... | 0- 4-0 |
| 11. | కావ్యాలంకారచూడామణి పాఠభేదములు ... | 0- 8-0 |
| 12. | కాళిందీ కన్యాపరిణయము (ప్రథమభాగము) అహోబలపతి | 1- 0-0 |
| 13. | డిటో ద్వితీయభాగము | 0- 8-0 |
| 14. | చంద్రభానుచరిత్రము - తరిగొప్పుల మల్లనకవి | 1- 0-0 |
| 15. | చంపూరామాయణము - (ఆంధ్రము) జయంతి రామయ్యపంతులుగారు ,, ... | 1- 0-0 |
| 16. | చాటుధారాచమత్కారసారః- (సంస్కృతము) ... | 0- 8-0 |

35. తార్కికన్యాయవివరణము - శ్రీమాన్ మేడేపల్లి వేంకటరమణాచార్యులుగారు ... 0-12-0 14-8-0

36. శతకసముచ్చయము (మొదటిభాగము) 1- 0-0

37. డిటో (ద్వితీయభాగము) 1- 0-0

38. శాసనపద్యమంజరి - జయంతి రామయ్య పంతులు బి. ఎ. బి. ఎల్. 1- 0-0

39. శాసనపద్యమంజరి (ద్వితీయభాగము) 0- 8-0

40. శివతత్త్వసారము - మల్లికార్జున పండితారాధ్యులు 1- 0-0

41. శివరాత్రిమాహాత్మ్యము - శ్రీనాథ మహాకవి 1- 4-0

42. షోడశకుమారచరిత్రము - వెన్నెలకంటి అన్నయ్య 1- 0-0

43. సర్వేశ్వరశతకము - యథావాక్కుల అన్నమయ్య 0- 4-0

44. సాంబోపాఖ్యానము - రామరాజు రంగప్పరాజు ... 1- 0-0

45. సింహాసనద్వాత్రింశిక (ప్రథమభాగము) కొరవి గోపరాజకవి 1- 0-0

46. డిటో (ద్వితీయభాగము) ,, 1- 0-0

47. సీతారామచరిత్రము - బాలకాండము మంత్రిప్రగడ సూర్యప్రకాశకవి ... 0-12-0

48. సూత్రాంధ్రవ్యాకరణము - చిన్నయసూరి 0-12-0

49. హంససందేశము (తెలుగుపద్యములు) కల్లూరి వేంకటరామశాస్త్రిగారు 0- 2-0

50. హాస్యరంగములు - కొత్తపల్లి సూర్యారావుగారు 0- 8-0

51. Dravidian Lexicography జయంతి రామయ్యపంతులుగారు బి. ఏ. బి. ఎల్. ... 0- 8-0

52. పరిషత్పుస్తకభాండాగారము III భాగము ... 1- 0-0

## —♦ పిఠాపురము మహారాజా వారి ప్రచురణములు ♦—

| | | |
|---|---|---|
| 1. ఆంధ్రసూత్రభాష్యము 4 సంపుటములు పురాణపండ మల్లయ్యశాస్త్రిగారు | ... | 8- 0-0 |
| 2. కళాపూర్ణోదయము—పింగళి సూర్యనార్యుఁడు శ్రీ కాశీభట్ట సుబ్బయ్యశాస్త్రిగారిచేఁ బరిష్కరింపఁబడినది. | ... | 2- 8-0 |
| 3. ధర్మఖండము - ఈదులపల్లి భవానీకవి (రెండుభాగములు) | ... | 1- 8-0 |
| 4. పరమయోగివిలాసము-(ద్విపద) తాళ్ళపాక తిరువేంగళనాథుఁడు | ... | 1- 4-0 |
| 5. భద్రాపరిణయము-అల్లమరాజు సుబ్రహ్మణ్యకవి | ... | 1- 4-0 |
| 6. మహేంద్రవిజయము- ,, ,, | ... | 1- 0-0 |
| 7. యతిరాజవిజయము—దేవులపల్లి వేంకటకృష్ణశాస్త్రి | ... | 0-10-0 |
| 8. రామచంద్రోపాఖ్యానము-వారణాశి వేంకటేశ్వరకవి | ... | 1- 0-0 |
| 9. రామరాయవిలాసము—దేవులపల్లి సుబ్బరాయశాస్త్రి | ... | 0-12-0 |
| 10. విష్ణుమాయానాటకము - చింతలపూడి యెల్లనార్యుఁడు | | 1- 8-0 |
| 11. శ్రీపీఠికాపురస్థానచరిత్రము-శ్రీరామ వీరబ్రహ్మకవి | ... | 1- 4-0 |
| 12. Life of Pingala Surana—Tekumalla Achyutarao | | 2- 0-0 |

# ఆంధ్రసాహిత్యపరిషత్తు

## ప్రతిష్ఠాపకులు.

శ్రీశ్రీశ్రీ రావు వేంకటకుమార మహీపతి సూర్యారావు బహద్దరు వారు సి. బి. ఇ. డి లిట్. పిఠాపురం మహారాజులుంగారు.

శ్రీశ్రీశ్రీ వేంకటగిరి మహారాజావారు.

శ్రీశ్రీశ్రీ బొబ్బిలి మహారాజావారు.

## ఉద్ధారకులు.

శ్రీ రాజా వేంకటాద్రి అప్పారావు బహద్దరువారు (జమీందారు, ఉయ్యూరు యెస్టేటు)

## అధ్యక్షులు.

మహామహోపాధ్యాయ, కళాప్రపూర్ణ, కవి సమ్రాడిత్యాది బిరుదాంకితులగు శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రిగారు.

## కార్యదర్శులు :

శ్రీ కిడాంబి రాఘవాచార్యులుగారు ఎం. ఏ. బి. యల్.

సాహిత్య శిరోమణి ఉభయభాషాప్రవీణ

శ్రీ చతుర్వేదుల సత్యనారాయణగారు [illegible]

[illegible]

శ్రీ [illegible]


శ్రీ [illegible]

శ్రీ [illegible]

శ్రీ

# ఆంధ్రసాహిత్యపరిషత్పత్రిక

## కాకినాడ





దేశభాషలందుఁ దెలుఁగు లెస్స.

సంచిక

౧-3

# సంపాదకవర్గము

ప్రధానసంపాదకుఁడు :

శ్రీ కిళాంబి రాఘవాచార్యులుగారు, ఎం. ఏ. బి. యల్.

సహాయ సంపాదకులు :

శ్రీ ఈయుణ్ణి వేంకట వీరరాఘవాచార్యులుగారు ఎం. ఏ.
శ్రీ విద్వాన్ వేదుల రామచంద్రకీర్తిగారు ఎం. ఏ. ఆనర్సు., బి. ఇడి.
శ్రీ విద్వాన్ బులుసు వేంకటేశ్వరులుగారు, బి. ఏ.
శ్రీ సాహిత్యవిద్యా, భాషాప్రవీణ, చిలుకూరి పాపయ్యశాస్త్రిగారు
శ్రీ బండారు తమ్మయ్యగారు.



# విషయసూచిక.

శ్రీ

# ఆంధ్ర సాహిత్య పరిషత్పత్రిక

కాకినాడ

రెండు నెలల కొకసారి ప్రకటింపఁబడును.

(Journal of the Telugu Academy.)

చందా సంవత్సరమునకు మూఁడు రూపాయలు.

సంపుటము ౪౧. { నందన సంవత్సరం చైత్ర-భాద్రపదములు } సంచిక ౧-3

## ఆంధ్ర రాష్ట్రము.

1952 డిసెంబరు పందొమ్మిదవ తేది యాంధ్రులకు శుభదినము. శ్రీపొట్టి శ్రీరాములుగారి యాత్మార్పణ ప్రేరితులై భారతదేశ ప్రధానమంత్రి యానాఁడు సత్వరాంధ్రరాష్ట్రనిర్మాణమును గూర్చి సన్నిహితములై యున్న తెలుఁగుమాటాడు ప్రాంతములన్నియుఁ, గలసి యాంధ్రరాష్ట్రముగా నేర్పడునని కేంద్రశాసన సభలో నొక ప్రకటనముగావించిరి. నలువది సంవత్సరములనుండి యాంధ్రులొనర్చుచున్న నిరంతర కృషి నేఁటికి ఫలోన్ముఖమైనది. ఇంతవఱకు హిందీ ఆంగ్లభాషల దాడికి నలుగుడువడి యున్న యాంధ్రభాషామతల్లి కిఁకఁ గొంత యూఱటగలుగవచ్చును. ప్రభుత్వము మనచేతిలో లేనందువలన మన భాషను బోషించుటకు మనకెట్టి యవకాశము లేకుండెను. రాష్ట్రవిభాగముతో మనకు సమగ్రావకాశము చేకూరఁగలదు. ఈస్థితిలో నాంధ్రులు భిన్నభిన్నాభిప్రాయములతో వేర్వేఱుపట్టుదలలతోఁ బరస్పర కలహాములతోఁ గాలయాపన మొనరింపక యాంధ్రభాషాభివృద్ధికై పాటుపడవలెను. "దేశభాషలందుఁ దెలుఁగు లెస్స" యని మనపూర్వులార్జించిన ప్రతిష్ఠను సార్థకము చేసికొనవలసిన బాధ్యత మనపై నున్నది. ఒకభాష మఱియొకభాష కంటె వెనుకఁబడియున్నదన్నచో, ఆలోపము భాషోపాసకులదేగాని భాషది కాదు. ఒకప్పుడు దేశభాషలలో లెస్స యనిపించుకొని, నేఁడు మనపాలఁబడి, తెలుఁగుభాష యితరదేశభాషల

కంటె వెనుకఁబడి యుండుట మనకు మిక్కిలి యవమానకరము. ఇప్పటికైన నీయవమానము తెలుఁగువారికి దుస్సహమనిపించినచోఁ దెలుఁగునకు మంచిదినములు వచ్చినవన్నమాట.

ఆంధ్రసారస్వతపరిషత్తు

ఈజనవరి 11-14 తేదీలలో అలంపూరుగ్రామమున నీపరిషద్వార్షికోత్సవము జయప్రదముగా జరిగెనని తెలిసి మాసంతోషము వెలిఁబుచ్చుచున్నాము. పరిషత్తుస్థాపింపఁబడి పదిసంవత్సరములే యైనను హైదరాబాదురాష్ట్రము నలుమూలల వ్యాపించి ప్రజలయాదరమును జూఱఁగొనుట గొప్పవిశేషము. రాష్ట్రప్రభుత్వము దీనికన్నివిధములఁ దోడ్పడుట మిగులఁ బ్రశంసనీయము.

ఆంధ్రవ్యాకరణము

ఈమధ్య "కిన్నెర" పత్రికలో "వాడుకభాష-విశ్వవిద్యాలయములు" అనువ్యాసము పడినది. అది వాడుకభాషయొక్క ప్రాశస్త్యమును దెలిపి యుట్టిప్రశస్తమైన భాషను విశ్వవిద్యాలయములు వెంటనే యాదరింపవలెనని నివేదించెను. ముందట నది చిన్నయసూరి పై ధ్వజ మెత్తెను. అనంతరము వ్యావహారిక భాషాపోషకులనుగా కందుకూరి వీరేశలింగముపంతులుగారిని, గిడుగురామమూర్తి పంతులుగారిని గురజాడ అప్పారావు గారిని బ్రశంసించెను.

చిన్నయసూరి లోపముల వారిట్లు వివరించిరి—చిన్నయసూరికిఁ బూర్వము వాడుకభాషలో గ్రంథరచనము జరుగుచుండెడిది. ఈయన బయలుదేఱి బాలవ్యాకరణమును రచించి తెలుఁగు భాషాసౌకుమార్యమును బాడుచేసెను. చిన్నయసూరి చెన్నపట్టణపు ప్రాంతములలోఁ బుట్టి పెరిగినవాఁడు. అందుచే "తెలుఁగు దేశానికి సన్నిహితంగా ఈతనికి అంతసంపర్కం లేకపోయింది. కావున జీవద్భాష అయినజాను తెనుగుతోను తెనుగుదేశపు విశిష్ట సంప్రదాయంతోను సూరిగారికి పరిచయం లభించలేదు," అనివ్రాసినారు. పూర్వగ్రంథముల నుండి యనేక లక్ష్యముల నొసంగుచు నొకచేతిమీఁదుగా తెలుఁగునిఘంటువు నంతయును వ్రాయనేర్చిన పండితోత్తముఁడు, పలుమంది పండితులతో

నిత్యసంబంధము లభింపఁగల తెలుఁగు రాజధానియగు చెన్నపురియందు నివసించిన సూరికి జాను తెనుఁగు తెలియదని చెప్పుట యతిసాహసము. వారింకను వ్రాసిరి-సూరి ప్రెసిడెన్సి కాలేజీలోఁ దెనుఁగుపండితుఁడుగానుండి యధికారబలముచేఁ దన వ్యాకరణమును విశ్వవిద్యాలయములలోఁ బ్రవేశపెట్టి వాడుకభాషకట్టి యవకాశముగల్గకుండఁ జేసినారు అని నిజ మారసినచో మనకులభించెడి తెలుఁగు వ్యాకరణములలో బాలవ్యాకరణమువలె సులభమైనది సమగ్రమైనది మఱియొకటి లేదు. అందువలనఁ దెలుఁగు దేశమంతయు దానిని శిరసావహించెను. తెలుఁగు దేశము దేనిని శిరసావహించెనో దానినే విశ్వవిద్యాలయము లాదరించినవి. బాలవ్యాకరణమునందలి గుణమును గ్రహించియే విశ్వవిద్యాలయము లాదరించినవిగాని చిన్నయసూరి యధికారమును జూచికాదు.

వాడుకభాషలో గ్రంథములు వ్రాసి తత్ప్రచారమునకై నడుముకట్టిన గిడుగు రామమూర్తి పంతులుగారిని, గురజాడ అప్పారావుగారిని ప్రశంసించిన నర్థమున్నదిగాని లాక్షణికభాష నంగీకరించిన కందుకూరి వీరేశలింగముగారిని బొగడుటచే వీరికేమి లాభమో తెలియుట లేదు. పంతులుగారు తమరచనలన్నిటిఁ బండితపామరులకర్థమగు మనోహరమైన లాక్షణికభాషలోనె వ్రాసిరి. వారి ప్రహసనములలోని వాడుకభాష పాత్రోచితముగాఁ బ్రయోగింపఁబడినదేగాని యాభాషయందలి యాదరముచేఁగాదు. పైవిధముగా సూరిమీఁద, వారిబాల వ్యాకరణముమీఁద దాడి వెడలి వ్యాసాంతమున "నేటి కాలానికి దిగ్దర్శన ప్రాయంగా సూపింపగల వ్యాకరణం ఒకటిఅవసరం. అట్టి వ్యాకరణమే విశ్వవిద్యాలయాలలో పఠనీయగ్రంథంకావాలి" అని వ్రాసిరి. జీవద్భాష కెవరును సమగ్రమైన వ్యాకరణము వ్రాయలేరు. నేటిభాషకు బాలవ్యాకరణము సమగ్రమైన వ్యాకరణము కాదు. కావున నిదియు దిగ్దర్శనప్రాయమైన వ్యాకరణమే యని చెప్పవచ్చును. ఇట్టిబాలవ్యాకరణము దూషించి వీరెట్టి వ్యాకరణమును రచింతురో తెలియకున్నది. నేఁడువ్యాకరణము రచింపవలెనన్న నొకరు వ్రాయఁగడంగుట సమంజసముగాదు. ఒక్కరేతమకుఁదోఁచిన విధమున వ్రాయఁదలంచినచో దానిని వారికూటము వారెవరైన నాదరింతురేమోకాని

ఉపయోగకళలు కూడ శరీరసౌఖ్య సంధానముద్వారా మానవుల మానసముల కించుక సంతోష మావహించుట నిజమే. కాని యీ యానందము లౌకికమే కాని బ్రహ్మానంద తుల్యమైనదికాదు. అంతేకాక యది సవ్యాజమై యుండును. రుచికరమైన యాహారమును మనము భుజించినచో నది మనకడుపు నింపి యాఁకలిఁ బాపును. అది మనకు సంతోషము నొసంగుటకు క్షుద్బాధానివారణము కారణము. ఆకారణమే లేనిచో నది యెంతవిలువగల శుచియైన పదార్థమైనను మనకుఁ బ్రీతి కలిగింపఁజాలదు. లలితకళలవలన నాఁకలి దప్పులు తొలఁగుటవంటి శరీరసౌఖ్య లాభమేమియు సంధిల్లకపోయినను మైమఱపింపఁజాలు మహానందమొకటి కలుగుచుండును. అందుచేతనే లలితకళాజన్యమైన యానందమునకు నిర్వ్యాజత్వమొక లక్షణముగాఁ జెప్పవచ్చును.

ఉపయోగకళ లనుభవింపఁబడు కొలంది నల్పపరిమాణములై పోవును. పాకకళానిపుణుఁ డొకఁడు రుచ్యమైన వంటకమును సిద్ధము చేసె ననుకొందము. పదిమంది చేరి దాని ననుభవింప నారంభించినచో నది యల్పకాలముననే యదృశ్యమైపోవును. మఱియు నొకసారి యనుభూతమైన యాపదార్థము నింకొకసారి యెప్పుడైన నెవ్వరైనఁ దిరిగి యనుభవించుట కవకాశ ముండదు. లలితకళ లట్లు కాక యెంద ఱెన్నిసారు లనుభవించినను దఱుగక కరుగక మెఱుఁగెక్కును. నిచ్చక్రొత్తలై యనుభవించుకొలంది నానంద మినుమడింపఁ జేయుట లలితకళలందలి రెండవలక్షణము.

ఉపయోగకళలలో నొకటగు ధాతువాదము నొకఁడునేర్చి పెట్టెఁడు బంగారము చేసె ననుకొందము. అది యాచేసినవాని కొక్కనికే యానందము కలిగించును. ఇతరు లది చూచి యసూయావిస్మయము లొందిన నొందవచ్చును గాని యానందమును మాత్రము పొందఁజాలరు. మఱియొక్కఁడట్టి యానందము నొందవలె నన్న నాకళ తాను నేర్చి యపరంజి కూర్చుకొనవలయును. లలితకళలవిషయ మట్లుకాదు.

అవి యెల్లరకు నానందము కలిగించుటయేకాక యేకకాలమున ననేకుల నానందము నొందింపఁ శక్తిగల్గియుండును. గాయకుఁడు గొంతెత్తి త్యాగరాజ కీర్తన శాస్త్రీయముగాఁ బాడుచుండ వినుచుండు సభ్యులెల్లరు నేకకాలమున నానందతన్మయు లగుదురు. రమణీయమైన శిల్పమును గాని చిత్రమును గాని చూచువారును రసవంతమైన కావ్యమును వినువారును నిట్లే పలువు రేకకాలమున నానంద తన్మయత్వము నొందుచుందురు. దీనినిబట్టి సర్వజనీనత లలితకళలయందలి యింకొక లక్షణముగా గోచరించుచున్నది.

లౌకికకళల విషయమునవలె లలితకళల విషయమునఁ బరిమాణమున కంతప్రాధాన్యము లేదు. వండఁబడిన పదార్థము లెంతయధికముగా నున్న నంతయెక్కువమంది వానిని భుజించి తృప్తినొందుదురు. లక్షల కొలఁది రసికుల మెప్పించుటకుఁ జిన్నదైన చిత్రలేఖనమొక్కటి చాలును. రసవంతమైన వాక్యమొక్కటి చాలును. కాళిదాసుని మేఘదూతము సంస్కృతకావ్యము లందెల్లఁ బరిమాణమునఁ జిన్నదయ్యుఁ బాటవమున నితర కావ్యములకన్న మున్నె న్నఁదగి యున్నదికదా !

ఈవిధముగా లౌకికకళలకును లలితకళలకును భేద మధికముగా గోచరించినను సూక్ష్మముగాఁ బరిశీలించినచో నీరెండు తెగలు కొంతవఱ కన్యోన్యాశ్రియములై యనాదికాలము నుండియు జంటగా వర్ధిల్లెనని చెప్పవచ్చును. ఆదిమకాలపు మానవుఁడు శీతవాతాతపముల బాధ భరింపలేక మొదట గృహనిర్మాణకళ నభ్యసించెను. ఇట్లది ప్రాథమికావస్థలో నుపయోగదృష్టితో నేర్పడినదే యయ్యుఁ దరువాతఁ గ్రమక్రమముగా సుందరములైన దేవాలయములకును రమణీయములైన స్తూపాదులకును ద్రోవ చూపెను. ఇట్లే మానవుఁడు మొదటఁ జలిబాధపడలేక బట్టలునేయుట నేర్చుకొనెను. కాని తరువాత సౌందర్యపిపాసువై వానికి వివిధవర్ణ సుందరములైన అంచు లద్దుటకును రంగులువేయుటకును బ్రయత్నించెను. పైయుదాహరణములు లౌకికకళలు లలితకళలకుఁ గొంత

వఱకు బీజావాప మొసరించె ననుటకు దృష్టాంతములుగా నున్నవి. ఇట్లే కొన్నిచోట్ల లలితకళలు లౌకికకళల యావిర్భావమునకుఁ గారణములైనవి. కవులు కావ్యములు చెప్పఁగా మొదట వ్రాఁతయుఁ దరువాత ముద్రణమును నేర్పడినవి. చిత్రకారులు తమకళ కభివృద్ధిచేసినకొలంది వర్ణపరిశ్రమ విజృంభింప నారంభించినది.

లలితకళల కానంద జనకత్వమే ప్రధానప్రయోజనమైనను నవి లౌకికముగాఁగూడ నుపయోగపడవచ్చును. శిల్పకళకుఁ బరాకాష్ఠయని చెప్పఁదగిన తాజమహాలువంటి సుందరభవనము సర్వావకాశములు కలవారెవ్వరైన నివాసగృహముగాఁ జేసికొన్నఁగాదను వారెవ్వరు ? కాని యట్లుచేయుట కప్పురమిచ్చి యుప్పుకొనుటవలెఁ బరిహాసాస్పదము గానుండును. లౌకికకళలు జీవితోపయోగ నిర్వాహణమునకు వలె నానంద ప్రదానమున కంతగాఁ బనికి రావు, వానిప్రయోజనము శరీరమర్యాద దాఁటి యాత్మ నందుకొనఁజాలదు.

౨

లలితకళ లనుకరణములా లేక స్వతంత్రసృష్టులా యను విషయమున నభిప్రాయభేదము కలదు. గ్రీకు తత్త్వవేత్తలలో నగ్రగణ్యుఁడును పాశ్చాత్య లాక్షణికుల కాచార్యప్రాయుఁడునగు నరిష్టోటలు లివి యనుకరణములని నుడివెను. విశాలమును, స్థావరజంగమాత్మకమునగు బ్రహ్మసృష్టినిజూచి యందలి రామణీయకము ననుభవించి కళానిర్మాతలు తమకళలలో దాని ననుకరింతురని యాతనిభావము. కాని కొందఱు కళావిమర్శకు లీతని యూహ నునిరసించి లలితకళలు బ్రహ్మసృష్టికిఁ బ్రతిసృష్టులో, పునఃసృష్టులో లేక ప్రతినిధులో యయియుండును గాని యనుకరణములు మాత్రము కావని యభిప్రాయపడిరి. మూలపదార్థముకంటె నీలలితకళలందలి పదార్థము (లేక ద్రవ్యము) భిన్నమైయుండు ననునంతవఱకవి ప్రతిసృష్టులో పునఃసృష్టులో యను నంగీకరింపవచ్చును. కాని మూలవస్తువులకును వీనికిని పోలికయే లేదనుట యనుభవ

విరుద్ధముగాఁ గానఁబడును. అన లనుకరణములేకాని మూలవస్తువులు కళావిషయములు కాఁజాలవు. సుందరాంగియైన యొకయువతి ప్రత్యక్షముగా మనకుఁ గానఁబడిన నామెనుగాంచి లౌకికదృష్టితో మనము సంతోషింతుమే కాని కళాదృష్టితో నానందింపము, కాని చిత్రకారుఁడెవఁడైన నట్టిచిత్రమును జిత్రించినను గవి యెవఁడైన నట్టిపాత్రను వర్ణించినను మనము చూచి, విని, కళానందమును జూఱఁగొందుము. కళానిర్మాతలు మూలవస్తువుల నెంతయధికముగా ననుకరింపఁజాలిన మనకానందమంతయెక్కువగాఁ గలుగుచుండును. అనుకరణమునందలి మూలసన్నిహితత్వము కళాకారుల ప్రతిభాశక్తిపై నాధారపడి యుండును.

కవియొకఁడు యుద్ధమును వర్ణింపఁదలఁచుచోఁ దాను జూచిన యథార్థయుద్ధము ననుకరింప యత్నించును. ఆతఁడు రథ గజ తురగ పదాతుల యాకృతులను, వాని చలనములను, వివిధ పరికరములను, శంఖారావములను, నిహతయోధుల శరీరములనుండి స్రవించు నెత్తురు ధారలను వర్ణించి యొకయుద్ధ వాతావరణమును గల్పించి పఠితలమనోవీధుల యుద్ధమును బ్రత్యక్షముచేయును, ప్రత్యక్షయుద్ధము నీవర్ణన యెంతనిశితముగా ననుకరించిన నాచిత్రము మన కంత యాకర్షకముగా నుండును. అతఁడునిజమైన యుద్ధమునందలి విషయముల ననుకరింపక వేఱేదైన వర్ణించినచో నావర్ణన యెంతసుందరముగా నున్నను. వాడినశబ్దములెంత మృదుమధురములైనను మనకు యుద్ధభావము స్ఫురింపదు. ఇట్లే చిత్రకారుఁడుసుందరమైన యశ్వమును జిత్రింపఁదలఁచినఁబ్రత్యక్షముగాఁదాను జూచిన యశ్వమును దృష్టియందిడుకొని దానియవయవాదుల ననుకరించును. అట్లుకాక యాతఁడు మూలమును విడిచి యథేచ్ఛముగాఁ జిత్రణము సాగించినచో నాచిత్ర మితరవిధముల నాకర్షకరముగా నున్నను మనకశ్వమను నూహ జనింపఁ జేయదు. శిల్పము విషయముకూడ నింతే. నటుఁడొక మహారాజు పాత్ర నభినయింపఁ దలఁచుచో రంగమున మహారాజు వేషభాషల ననుకరింపవలయును. అట్లుచేయక యాతఁ డితరవిధములు నెన్నఁదగిన యభినయ మెంత నిపుణముగా నొనరించినను సామా

జికులకు రాజభావము కలిగింపఁజాలఁడు. ఇట్లు లలితకళలలో సర్వత్ర యనుకరణము గోచరించుచున్నది. ఈయనుకరణ మహత్త్వము లేనిచోఁ గళాకారుఁ డెంత నేర్పరియయ్యుఁ దా నుద్దేశించు వస్తుభావము ననుభవించువారిలో నుత్పాదింపఁజాలఁడు.

పైని వివరింపఁబడిన రూపానుకరణముతో పాటు భావానుకరణముకూడ నుండినఁగాని లలితకళలు సమగ్రత్వము నొందఁజాలవు. కవి యొకానొక సన్నివేశమునందలి వ్యక్తిని వర్ణించు సందర్భమున దద్రూపములేకాక సన్నివేశమున కనుగుణమైన తద్భావమునుగూడ వర్ణింపవలయును, అప్పుడే యా సన్నివేశముయొక్క చిత్రణము సంపూర్ణమగును. ఇట్లే శిల్పిచిత్రకారులును కేవలరూపమునే కాక ప్రత్యేకభంగిమలచే, రేఖలచే భావమునుగూడ స్ఫురింపఁజేయవలయును. నటుని సందర్భమున నీవిషయము మఱింత స్పష్టముగా గోచరించును. అతఁడు పాత్రల రూపము ననుకరించినంత మాత్రమునఁ బ్రయోజనము లేదు. అవయవ విన్యాసములద్వారా, ఉచ్చరించు శబ్దములద్వారా యాతఁడు భావానుకరణముకూడఁ జేయవలెను. వియోగినీపాత్రము నభినయింపఁగోరు నటి లేక నటుఁడు వేషముచే ముఖభ్రూవిక్షేపాదులచే నిజముగా వియోగము నందున్న స్త్రీభావముల ననుకరింపవలెను. రూపానుకరణము కంటె భావానుకరణ మించుక కష్టసాధ్యమైనదే. కాని యదియెంత సమగ్రముగా నిర్వహింపఁబడిన నంతయధికమైన ఫలము నొసంగును.

లోకమునఁ గవిబ్రహ్మ కవితాసృష్టియను మాటలు వాడుకలో నున్నవి. ఈమాటలు వినినంతనే కవియు బ్రహ్మవలె శూన్యమునుండి రూపముల సృజించుననియు నాతఁ డందు బ్రహ్మవలెనే స్వతంత్రుఁడనియు భావములు స్ఫురించును. కాని యీమాటలు గౌణార్థమున వాడఁబడినవేకాని యౌగికార్థమున వాడఁబడినవి కావు. ఏలయన బ్రహ్మసృజించుపదార్థముల కాతనియూహా సంకల్పములే కారణములు కాని వానికి మాతృక లని చెప్పఁదగిన యితరవస్తువు లేవియుఁ గారణములు కావు. మఱి కవియో చిత్రకారుఁడో నిర్మించు రూపములకు వారి యూహాబలముకూడ నించుక తోడ్పడినను అవి యుపమాతృకములైనవి మాత్రము

కావు. వానికి మాతృకలైన వెప్పుడో యెచ్చటనోయుండి తీరవలెను. అందుచేతనే వారిసృష్టి స్వతంత్రసృష్టి కాదనవలసి వచ్చుచున్నది.

ఇంకఁ జిత్రలేఖన కవిత్వాదులు సృష్టికిఁ బ్రతినిధు లను నభిప్రాయమును బరిశీలింతము. రూపసామ్యములేని కేవల ప్రాతినిధ్యమువలన మనకు వస్తువుయొక్క సమగ్రస్వరూపము ప్రత్యక్షము కానేరదు. "ఆవు" అనుజంతువున కారెండక్షరములును వాని నుచ్చరించునప్పుడు శ్రవణ గోచరమగు ధ్వనియుఁ బ్రతినిధులు. ఆవను నక్షరములను జూచినప్పుడు కాని తత్ప్రతిపాదితమగు ధ్వనిని విన్నప్పుడు కాని మన కావు వర్ణనమునో చిత్రలేఖనమునో చూచినప్పుడు కల్గునంత రూపస్ఫూర్తి కలుగదు. దుష్యంతుఁడు విరహవేదనాదూయమానుఁ డగునప్పు డతనికి శకుంతల యనుపదమునందలి యక్కరములఁ జూచినను అవి కలిగించు ధ్వనిని వినినను గలుగు నుపశాంతికంటె శకుంతలా చిత్రమును జూచినచో బాటిల్లునూఱట యధికముగా నుండు ననుటలో సందేహములేదు. అందుచే లలితకళలు బ్రహ్మసృష్టికి రూపసామ్యముతోడి ప్రతినిధులు రూపసామ్యమనఁగా ననుకరణమన్నమాటే. లలితకళల ననుభవించువారు తత్కళాజనితానందమును సమగ్రముగాఁ బొందవలె ననిన నవి యనుకరణము లను సంగతి విస్మరింపరాదు. అట్లుకాక యవి యథార్థములే యని భావించుచో వారి కానందమునకు బదులు భయజుగుప్సాకోపాదులగు నితర భావము లుప్పతిల్లును. అనుభవమునుబట్టి చూచిన నీవిషయము విస్పష్టమగును. ఇరువురు యోధులు నిశితకరవాలములు దాల్చి యొండొరులఁ జంప నుంకించుచు యుద్ధమొనరించు దృశ్యమును జూచునప్పుడు మనకు భయకంపాదులే కాని యానందము కలుగదు. అట్టిదృశ్యమును జూడలేక భయాక్రాంతులమై మనము దవ్వుగాఁ బోనెంతుము. అట్లుకాక ప్రతిభాశాలియైన మహాకవి యిరువురు యోధులు కావించు పోరాటమును సవిస్తరముగా వర్ణించుచుఁ బద్యములు వ్రాసినచో నాపద్యములను జదువునప్పుడు మన మానందము నొందుటేకాక వానిని మాటిమాటికిఁ జదువ నూహింతుము. ప్రకృతిలో దుఃఖమును

గలిగించు నభిమన్యువధాది ఘట్టములను మనము మాటిమాటికిఁ జదువ నువ్విళులూరుటకును, హరిశ్చంద్రనాట కాదులందలి కరుణ రసపూరిత ఘట్టముల ననేకపర్యాయములు రంగమునఁ జూడ నుత్సహించుటకును, పంది, గాడిద మున్నగు నసహ్యాకరములగు జంతువుల చిత్రములనైనను బదింపదిగా నవలోకింపఁ దివురుటకును నిదియే కారణము. దీనినే పండితరాయలు "అయం హి లోకోత్తరస్య కావ్యవ్యాపారస్య మహిమా యత్ప్రయోజ్యా అరమణీయా అపి శోకాదయః పదార్థా ఆహ్లాద మలౌకికం జనయన్తి. విలక్షణో హి కమనీయః కావ్యవ్యాపారజ ఆస్వాదః ప్రమాణాన్తరజా దనుభవా" త్తని రసగంగాధరమున నుడివియుండెను. ఈవిషయ మొక్క కావ్యమునకే కాక యితర లలితకళలకును నన్వయించును. ప్రకృతిలో భయ చింతాజుగుప్సాదులను గలిగించు దృశ్యములే కళారూపము నొందినప్పుడు మన కానందజనకములగుట కవి యనుకరణము లేకాని యథార్థములు కావని మనభావమున స్థిరముగానుండు జ్ఞానమే కారణము. మనము దారిని బోవునప్పుడొక కుక్క మొఱిఁగిన చో భయపడి పాఱిపోదుము. హాస్యకారుఁడు కుక్కకూఁత ననుకరించుచో మన మచ్చెరువుపడి నిల్చి విని యానందింతుము. హాస్యకారుఁడు మనకుఁ గనఁబడకుండ మఱుఁగున నున్నచో మన మాకూఁత నేవిని యది నిజమైన కుక్కకూఁతయే యని యెంచి దానినిగూర్చి యిసుమంతైనను నాలోచింపక మనదారిని బోవుదుము. లలితకళలు మూలములు కాక యనుకరణము లనుటకిది ప్రబలమైన నిదర్శనముకదా !

3

లలితకళల ననుకరణకళలు అననుకరణ కళలు అని రెండువిభాగములు కావించి సంగీత చిత్రలేఖనముల నందలి రెండవ విభాగమునకుఁ జేర్తురు. చిత్రకారుఁడు భౌతికరూపమును గాక యాధ్యాత్మికరూపమును మాత్రమే చిత్రించునని వారివాదము. సాధారణ మానవులు చర్మచక్షువులద్వారా వస్తువుల భౌతికరూపమును మాత్ర మారయఁజాలుదురు. లోకమున భిన్నవస్తువులు భిన్నరూపముల ధరించి యాకారసార్థక్యము కలిగి భాసిల్లుచున్నవి.

అందుచేతనే యల్పజ్ఞానము కలిగిన బాలురసైతము దర్శన మాత్రముచే నిది యీవస్తువు, ఇది యీవస్తువు అని స్పష్టముగాఁ జెప్పఁజాలుచున్నారు. చిత్రకారులు చిత్రించు చిత్రములయందుఁగూడ నాకారసంబంధమైన వేఱుపాటు స్పష్టముగాగోచరించుచుండును. ఈవేఱు పాటే లేనిచోఁ జిత్రమునందుఁ జిత్రితమైనయాకృతి కుక్కదో నక్కదో, గాడిదదో గుఱ్ఱముదో, చెట్టుదో గుట్టదో మనము చెప్పఁజాలము. అందుచేఁ జిత్రకారుఁడు భౌతికరూపమును బూర్తిగా విసర్జించుచో నాతఁడు చేయుపని నేలవిడిన సాము మగును. కాని యొక్కవిషయము మాత్రము మనము చెప్పవచ్చును. ఒకేవస్తువును భిన్నవ్యక్తులు చూచునప్పుడు వారందఱు దానియాకృతి నొకేదృష్టితోఁ జూడరు. దృష్టవస్తువునందలి వివిధభాగములలోఁ గొందఱికిఁ గొన్ని యెక్కువ యాకర్షకములుగా నుండును. వారి నడిగినచో వారు తమ్మధికముగా నాకర్షించినభాగముల ముందుగాఁ బ్రశంసింతురు. అట్లే చిత్రకారులు వివిధవస్తువులఁ జిత్రించునప్పుడు తమ యభిరుచులనుబట్టియు, నావస్తువులను దర్శించునప్పుడు తమకుఁ గలిగిన యాకర్షణమునుబట్టియు వాని వివిధవిన్యాసములకు రూపొసంగుచుందురు. ఇట్టి స్వల్పభేదములున్నను జిత్రకారులు చిత్రించు రూపములలో భౌతికమైన సామ్యము గోచరించుచునేయుండును. సామాన్యమానవులకంటెఁ గళానిర్మాణప్రతిభ కలమేధావులు దృశ్యమాన వస్తువులందలి సౌందర్యము నెక్కువ నిశితముగాదర్శించి యనుభవించు శక్తి కలిగియుందురు.

ఆధ్యాత్మికరూప మనఁగా నాత్మసంబంధమైన రూపము. యోగీంద్రులకుఁదప్ప సామాన్యుల కీరూపమును దర్శింపఁగల శక్తియుండదు. వారు సర్వవస్తువులయందు బ్రహ్మపదార్థమునుదర్శించి "సర్వం ఖల్విదం బ్రహ్మ"యను సూక్తియందలి యాథార్థ్యము ననుభవింతురు. సామాన్యమానవు లిట్లొనర్చుట యసాధ్యము. తాత్త్వికముగాఁ జూచినచో సర్వవస్తువులును నాత్మాంశకములే. కావున వాని యాధ్యాత్మికరూపము

లన్నియు సమానములై యుండవలయును. అట్టియెడఁ జిత్రకారు లాధ్యాత్మికరూపములను మాత్రమే చిత్రించినచో నెందఱు చిత్రకారు లెన్ని చిత్రములఁ జిత్రించినను అవియన్నియు నేకాకృతులై యుండి పోవును. అనుభవమునుబట్టిచూడ నిది యన్యథా గోచరించుచుండుటచే నీవాదమును మనము విశ్వసించుట కవకాశము లేకపోవుచున్నది. చిత్రకారుఁ డాధ్యాత్మికరూపములనే చిత్రించు ననువాదము నంగీకరించినను అది చిత్రకళ యనుకరణ మనుట కేవిధముగను బాధకము కాఁజాలదు. ఏలయన నప్పుడైన నాతఁడు తాను గుఱియం దుంచుకొనిన యాయాధ్యాత్మికరూపమునే యనుకరింపకతప్పదు.

ఇంక లలితకళలన్నిటిలో సంగీతమునమాత్ర మీయనుకరణాంశము మిక్కిలి తక్కువయైనట్లు గోచరించును. గాయకుఁడు వివిధస్వరముల సమ్మేళనముచే వివిధరాగములతోఁగూడిన ధ్వనుల నుత్పాదించుచుండును. ఈధ్వనులు సృష్టిలో మనకుఁ దఱచుగా వినఁబడునట్టివి కావు. మనము నిత్యము వినుచుండు ధ్వనులకంటె ఎంతో వైలక్షణ్యము వైశిష్ట్యము కల్గి శోభిల్లుచుండును. గాయకులు కోపభయహర్షశోకాది భావములలో నీభావముల నీరాగము లెక్కువగా సూచించు నని సంగీతశాస్త్రగ్రంథములనుండియో గురువులనుండియో తెలిసికొని యట్లాచరించుచుండవచ్చును. కాని సృష్టిలో నాభావములకు గుఱియైనవా రట్టి ధ్వనులఁ గలిగించుట మనకు గోచరింపదు. కోకిలాదిపక్షుల కూజితములు శ్రవణానందకరములుగానుండుమాట నిజమే. కాని గాయకులా కూఁతల నట్లే యనుకరింతు రని మనము చెప్పఁజాలము.

ఒకవిధముగాఁ జూచినచో సంగీతముకూడ ననుకరణమే యని చెప్పుటకించుక యవకాశము కలుగును. కుమారుఁడు మరణించినప్పు డొకతల్లి యాతని పూర్వగుణచర్యల నుగ్గడించుచు గొంతెత్తి యేడ్చుచున్న దనుకొనుఁడు. ఆయేడుపు వినునప్పుడు మనహృదయములు కరుణరసార్ద్రములై కలఁతనొందును. ఆమె యేడ్చుచు వెలువరించుధ్వనిలోఁ గరుణరసోత్పాదకమైనదేయొక గుణ ముండుట నిశ్చయము, ఆగు

ణమునే విశేషముగాఁ బెంపొందించి పరిణతమైన యొకరాగముగా నాలాపించి గాయకుఁడట్టి భావమును శ్రోతలకుఁ గలిగింప వచ్చును. అట్లే కోకిల కూజితమును యథాతథముగా ననుకరింపకపోయినను గాయకుఁ డదిపాడునప్పుడు శ్రవణగోచరమగు మాధుర్యగుణమును గాలోచితముగా ననుకరింపవచ్చును. సంగీతములోనుండు ననుకరణాంశ మేతన్మాత్రమే. అరిస్టోటలు సంగీతముకూడ ననుకరణ మని యభిప్రాయపడుట యీదృష్టితోడనే సంతోషవిషాదాదిభావములు కలిగినప్పుడు సృష్టిలో వ్యక్తము లగుచుండు ధ్వనులను సంగీత మనుకరించు నని యాతనిభావము. మొత్తముమీఁద నితర లలితకళలకన్న నీసంగీతమున ననుకరణము తక్కువయని చెప్పవలయును.

౪

లలితకళానిర్మాతలును దద్రామణీయకము ననుభవించు రసికులును బరస్పర సానుభూతి కలిగియుండవలయును. లేనిచో నాకళలు రెండుపక్షములవారికిని నిష్ప్రయోజనములుగనే పరిణమించును. కళాకారుఁడు నిర్మాణవిషయమునఁ దానెంత స్వతంత్రుఁడైనను దనకళ ననుభవించు ప్రజల యభిమానాభిరుచుల నించుక దృష్టియందిడుకొనవలయును. అతఁడట్లుకాక యతిస్వతంత్రుఁడై వర్తించుచోఁ 'కాలోహ్యయం నిరవధిః విపులాచ పృథ్వీ'యని సంతృప్తిపడియున్న నిబ్బందిలేదుకాని లేనిచోఁ దననాఁటి రసికుల కంతగా నానందము సంధింపలేఁడు. అట్లే రసికుఁడు కళల ననుభవించునపుడు తనభావములు, అభిరుచులు, అనురాగద్వేషములు విస్మరింపవలెను. ఒకనికి సంపెంగపూ వన్న నొడలుమంట. ఆవాసన కతఁడు ముక్కుమూసికొని దవ్వుగాఁ బోవును. అట్టివాఁడు సంపెంగపూవువర్ణనము చదువునప్పుడును, దానిచిత్రమును జూచునప్పుడును దనభావములు విస్మరించి యాకవి, చిత్రకారుఁడు సంపెంగపూవు రామణీయకాదుల నెంతగాన నుభవించి తనచే ననుభవింపఁజేసె ననునదియే పరికింపవలెను. అట్టిభావము లేనిచో నాకావ్యమును జిత్రలేఖనమును నత్యంతరమణీయములయ్యు నాతని పాలి కసలు లేకుండనే పోవును.

అందుచే గళారస పిపాసి కహంకార పరిత్యాగ మొకయనివార్యధర్మము గాఁ గానఁబడుచున్నది.

లలితకళలు నిర్మించునపుడు తన్నిర్మాత లావేశపూరితులై యుందురనియుఁ దదారాధకులు రసతన్మయులై వాని ననుభవించుచుందురనియు మనము వినుచుందుము. అది నిజమేకాని యాయావేశమును, దన్మయత్వమును మేరమీఱి యతివేలములై యుండరాదు. తాను గళ ననుభవించుచున్నానను జ్ఞానము తదారాధకుఁడును వహించియుండుట యవసరము. కవి శుచియుఁ, గరుణామతియుఁ, బ్రశాంతుఁడునై యుండవలె నని లాక్షణికులు చెప్పువిషయమొక్క కవియెడనేకాక యితర కళాకారులయెడఁగూడఁ జెప్పఁదగినదే ఆవేశ ముండవలెనుగాని కళాకారుఁడు ప్రశాంతుఁడై యాయావేశమునెంత నిగ్రహించుకొన్న నంత యుదాత్తమైన కళ నావిర్భవింపఁ జేయును. రసికులయెడ నీనిగ్రహము మఱింత యవసరము. ఇదియు నొకవిధముగా నహంకారత్యాగమునకు సంబంధించినదే. మహమ్మదీయులు తమ దండయాత్రల సందర్భమునఁ గళాసర్వస్వము లని చెప్పఁదగిన దేవాలయాదులను, విగ్రహములను జంకుగొంకులేక నాశనము చేసియుండుటకు మతాభిమానముతోపాటు నిగ్రహములేని యట్టి యావేశముకూడఁ గారణమే యని చెప్పనగును. ప్రహ్లాదనాటకము ప్రదర్శింపఁబడు సమయమున హిరణ్యకశిపుఁడు ప్రహ్లాదునిఁ బెట్టుపాట్లు చూచి సహజదయాశాలియైన యొకసామాజికుఁడు హఠాత్తుగా లేచి హిరణ్యకశిపునిపై బూతులవర్షము కురియించుచు నంతవఱకును గరుణరసము ననుభవించుచున్న సోదరసామాజికుల కించుక హాస్యరసాస్వాదముకూడఁ గలిగించి పరస్పరవిరుద్ధములైన యారసముల కేకత్ర పరిపోషణము సాధించె నఁట! అందుచే నత్యావేశ మొక్కొక్కప్పుడు రసానందానుభవమునకు మాఱు రసాభాసమునకు దారిచూపును.

కళానిర్మాతలకు శాస్త్రజ్ఞానము, గురుశుశ్రూష మున్నగువాని కంటె భగవత్ప్రసాదితమైన ప్రతిభాశక్తి నిండారియుండుట మిక్కిలి

ముఖ్యము. ఆశక్తియున్నచో శాస్త్రాభ్యాస గురుబోధాదులు దానికి వన్నెచేకూర్చును. అదిలేనిచో మిగిలినవెంత యధికముగానున్నను బ్రయోజనముండదు. ప్రపంచమునఁ బలువురు పండితులయ్యుఁ గళాకారులు కాకపోవుట కిదియే హేతువు. ఈశక్తి శాస్త్రాధ్యయనముచేఁగాని, పరికరసంపాదనముచేఁగాని బహుశ్రమయత్నముచేఁగాని సాధ్యమగునట్టిదికాదు. రంగులును గుంచెయు నున్నంతమాత్రమున నెల్లరును జిత్రకారులును, బదజాలమును ఛందోజ్ఞానమును సంపాదించినంతమాత్రమున నెల్లరును గవిసార్వభౌములును గాఁ గలిగినచోఁ బ్రపంచమున మనము లక్షలకొలఁది రవివర్మలను గోట్లకొలఁది కాళిదాసులను గాంచియుందుము. ప్రతిభావిశేషము శాస్త్రజ్ఞానాదిలోపమును మఱుగుపఱుచును; శాస్త్రజ్ఞానము పుష్కలముగానున్నను బ్రతిభలేనిచో నాలోప మనుక్షణమును గోచరించుచునే యుండును. కళాకారులు రసికుల యాదరాభిరుచుల నరయవలె ననుట నిజమేకాని యది వారిస్వాతంత్ర్యము నరికట్టరాదు. శాస్త్రములు ప్రతిభాసంపన్నులైనవారికి విధేయములై యుండవలెనేకాని వారిపై నధికారము నిర్వహింపరాదు. చిత్రకారుఁడు చిత్రమున నిట్టిచోట నిట్టిరంగే వాడవలయును, శిల్పివిగ్రహము చేతులింతకంటెఁ బొడువుగా నిర్మింపరాదు, కవి యిట్టివానినే నాయకునిఁజేసి యిట్టివర్ణనలకే కావ్యమునఁ దావు కల్పింపవలయును అని నియమములు నిర్ణయించుట నిర్నిరోధ నిరాఘాటముగా విహరించువారి ప్రతిభాశక్తికి సంకెళ్లువేయుటయే యగును. ప్రతిపదమున నిట్టి నియమములకు లోఁగియుండినచోఁ గళాకారుఁడు శాస్త్రము చేతికీలుబొమ్మయై జీవరహితమును వైవిధ్యహీనమునైన యల్పకళను మాత్రమే సృజింపఁజాలును. అట్టి కళ శాస్త్రకారులనే తృప్తిపఱుచునుగాని రసికుల కానంద మీయఁజాలదు. ఆంధ్రవాఙ్మయమునఁ గొన్నిప్రబంధములకిట్టి గతియేపట్టినది. అవి నియమానుసరణమున నెంతశ్రద్ధవహించెనో రసానందజనకత్వమున నంతశక్తిహీనములగుట సంభవించెను. ఇట్టి నియ

మముల నెక్కువగావిధించుట కళాకారుల ప్రతిభ నరికట్టుటయే కాక దినదినప్రవర్ధమానము కావలసిన కళాగతిని నిరోధించుటకూడ నగు ననుటలో సందేహములేదు. అప్పుడు కళ నిశ్చలమై నూత్నరీతులకు, సంప్రదాయములకుఁ దావొసంగలేక పోవుట సంభవించును.

లలితకళలన్నిటిలో బహిరంతరములు రెండింటికిని దగిన ప్రాధాన్యమొసంగి రెండవదానియెడ నుపేక్షవహించుట సమగ్రఫలప్రాప్తి కంతరాయము కలిగించును. చిత్రలేఖనమున వర్ణాదులును, గవిత్వమున ఛందశ్శబ్దాదులును, శిల్పమున శిలామృదాదులును, నాట్యమున వేషాలంకారాదులును,సంగీతమున నాదమును బాహ్యము లైనవి. వీని సాయమునఁ బ్రకటింపఁబడు భావము లేక యర్థము కళలన్నింటికిని నాంతరస్వరూపము. క్షీణయుగమునందలి యాంధ్రకవులు శబ్దమున కధిక ప్రాధాన్యము నొసంగి భావమునెడ నౌదాసీన్యమువహించిరి. ఆధునికులలోఁ గొందఱు భావమే ప్రధానమనుకొని శబ్దమునెడ నుపేక్ష వహించుచున్నారు. ఈయిరుతెఱఁగుల కవిత్వమును బఠితల కానందము కూర్పఁజాలకపోవుటలో నాశ్చర్యము లేదు. ఇందుబహిరంతరములకు సామరస్యమును, సమప్రాధాన్యమును లేమియే యిందుకుఁ గారణము. రమణీయార్థప్రతిపాదకమైన శబ్దము కావ్యమని కొందఱు లాక్షణికులు నిర్వచించుట యీదృష్టితోడనే. ఇందర్థ మాంతరము. శబ్దము బాహ్యము. ఇట్లు బహిరంతరముల కుచితమైనకూడిక యుండవలెననుట కావ్యమునకువలెనే యితరకళలకుఁగూడ నప్రతిమానమైన రామణీయకమును జేకూర్చును.

ఔచిత్యపరిపోషణము కళాకారు లందఱు నవశ్యముగాఁ బాటింపవలసిన పరమధర్మము. ఔచిత్యలోపము రసాభాసమునకు మార్గము. ఔచిత్యము కావ్యచిత్రలేఖన నాట్యసంగీతములం దనేకవిధములుగా భాసిల్లుచుండును. పాత్రోచితములైన భాషాచేష్టలవర్ణనము కావ్యనాటకములకును, రసోచితమైన రాగకల్పనము సంగీతమునకును, నన్ని

వేశానుగుణమైన వాతావరణ నిరూపణము చిత్రలేఖమునకును నౌచిత్యపోషకములై యుండును. పుత్త్రమరణాతురయై తల్లి యేడ్చుసమయమున సంస్కృతసమాసభూయిష్ఠమును నలంకారపూరితమునైన రచన సాగించుటయు, రాజువచ్చినప్పుడు పరివారము కూర్చుండినట్లు చిత్రించుటయు, సూర్యోదయకాలమునఁ బద్మములు ముకుళితములై యున్నట్లు చూపుటయుఁ, గరుణరసమునకో భక్తిభావమునకో భూపాలరాగము నాలపించుటయు ననౌచిత్యమున కాకరములై రసభంగము కలిగించును. ఇట్టి యనౌచిత్యమును బరిహరించుటకై కళాకారుఁడు సర్వవిధముల యత్నింపవలయును. అనౌచిత్యమున్న రసభంగమునకు వేఱు కారణము వెదక నవసరములేదు.

౫

లలిత కళలింద్రియములద్వారా మానసముల రంజింపఁజేసి యానందము నొసంగును. కన్నులు లేనివాఁడు శిల్పచిత్రలేఖనముల సౌందర్యమును, వీనులులేనివాఁడు సంగీతరసమును ననుభవింపఁజాలకుండుటయే దీనికిఁ దార్కాణము. ఇట్లు లలితకళానందమును జూఱ యొసంగు సాధనములఁ బురస్కరించుకొని యాకళలను మూఁడురకములుగా విభజింపనగును. శిల్పచిత్రలేఖనము లొక్క నేత్రేంద్రియమును, సంగీత మొక్క శ్రోత్రేంద్రియమును మాత్రము తనుపఁజాలును. ఇందు మొదటి వానిని దృశ్యకళ లనియు రెండవదానిని శ్రవ్యకళ యనియుఁ జెప్పనగును. కావ్యమునుగూడ శ్రవ్యకళగానే పేర్కొనవచ్చును. కాని వ్రాయఁ బడినప్పుడును ముద్రితములైనప్పుడును గావ్యములను నేత్రముల ద్వారా గ్రహించి తజ్జన్యమైన యానందము ననుభవింపవచ్చును. అందుచే దీని నుభయకళ యనిచెప్పుట యుచితము. ఉభయేంద్రియ తర్పణశక్తి కావ్యమునందుఁ గంటెను నాట్యమునం దధికముగాఁ గలదు. అందుచే నుభయకళలకు నాట్యమును సమగ్రమైన నిదర్శనముగాఁ జెప్పవచ్చును.

దృశ్యకళలు దర్శనశక్తిగల యెల్లవారి నానందింపఁ జేయును. వారికా కళయందుఁగాని దానికి సంబంధించిన శాస్త్రము నందుఁగాని

పరిచయములేకున్నను ఇబ్బందిలేదు. కావ్యము శ్రవణమాత్రముచేఁ గూడ నించుక యానందమొసంగుమాట సత్యమేకాని యందలి రసమును బూర్తిగా గ్రహించుటకుఁ బఠిత లేక శ్రోత సంస్కారముకలిగి యుండవలెను. ఈసంస్కారముయొక్క పరిమాణమునుబట్టి కావ్యజనితానందముకూడ న్యూనాధిక్యముల నొందుచుండును. సంగీతము కేవల స్వరమయము సాహిత్యసమేతము నని రెండు తెఱఁగులు. ఇందు స్వరమయమైనది వీను లున్నవారి నెల్ల రంజింపఁజేయును. వారు పండితులు కానక్కఱలేదు. జ్ఞానవంతులైన మానవులనేకాక పశుపక్ష్యాదులనుగూడ నది యాకర్షింప శక్తిగల్గియుండును. దీనిని గూర్చియే 'శిశుర్వేత్తి పశుర్వేత్తి వేత్తి గానరసం ఫణీః' అని లోకమునఁ జెప్పఁబడుచున్నది. సాహిత్యసమేతమైనది పామరులకంటెను బండితులకధికతరమైన యానంద మొసంగును. త్యాగరాజాది కృతులు విను నప్పుడు కలుగు నానందములో గానకావ్యజనితానందములు రెండును నిమిడియుండును. ఆకృతులును దత్సదృశములు నందుచేతనే గేయకావ్యములని ప్రశస్తి నందుచున్నవి.

దృశ్యకళలకును శ్రవ్యకళలకును నొకభేదము కలదు. దృశ్యకళల యొక్క సమగ్రస్వరూపమును మన మొకేసారి చూచి యానందింపవచ్చును. శిల్పచిత్రలేఖనములఁ గాంచినప్పుడు పరిశీలనము ముగిసినంతనే యానంద మనుభూతమగును. కావ్యాదులను (శ్రవ్యకళలను) వినునప్పుడేక్షణమున కాక్షణమే కొంతయానందము గలిగినను సమగ్రానందానుభవమునకుఁ గొంత కాలము పట్టును. ఈభేదమును బురస్కరించుకొని కొందఱు వీనిని సమయావచ్ఛేదకములు, స్థలావచ్ఛేదకములు నని విభజించిరి. ఉభయకళయైన నాట్యము లక్షణద్వయోపేతమైనను, ఈదృష్టితోఁజూచిన సమయావచ్ఛేదక కళయనియే చెప్పఁదగియున్నది.

౬

లలితకళ లింద్రియముల ద్వారా మానవ మానసముల కానందము చేకూర్చి తమ్ముపాసించువారికిఁ గించిత్కాలమైన బ్రహ్మానంద

మునెయొక్క పరమార్థము నెఱింగించు ననువిషయము గ్రహించి బుద్ధిమం తులు తాత్కాలికమైన యాకళానందమునుండి శాశ్వతమైన బ్రహ్మా నందమునకు దారిచూపు ప్రయత్నము లాచరింపవలయును. అట్లుచేసి ననాఁడే వారికళోపాసన సాఫల్యమునందినదని చెప్పవచ్చును. లేనిచోఁ గళోపాసనాసమయమున నానందలోకమున విహరించి యది ముగిసినం తనే వారు మరల సుఖదుఃఖరాగద్వేషాది ద్వంద్వములతోఁగూడిన దృశ్యమానలోకమున కరుదేరవలసివచ్చును. యోగీశ్వరులకును గళో పాసకులకును నదియే భేదము. వారు నిరంతరముగా బ్రహ్మానందసాగ రమున నోలలాడుచుండ వీరెడనెడ దానిని జవిచూచి మరల విశ్రాంతిఁ బొరయుచుందురు.

చిత్రలేఖనము చక్షురింద్రియముద్వారా మానసమున కానం దముచేకూర్చును. కన్నులు భావగంభీరమైన సుందరచిత్రమును జూచి నంతనే యావర్జితములై మానసమును బహిర్లోక విస్మారకమైన యానం దరసమున నోలలార్చును. చిత్రలేఖనమున మనము చిత్రితవస్తువు యొక్క సంపూర్ణాకారమును గాక యందలి యేకదేశమును మాత్రమే దర్శింపఁజాలుదుము. అదియునుగాక చిత్రకారుఁడు దృశ్యమునుబాగు గాఁబరిశీలించి తనమానసమునకు మెచ్చుగొల్పిన యొకానొకసమయ మునందలి దానివిన్యాసమును జిత్రమున రూపొందించును. ఆక్షణము గడచిపోయినచో నాదృశ్యముయొక్క స్థితియందుఁ గొంతమార్పు సం ఘటిల్లును. ఈమార్పును గూడ సూచింపఁ దలఁచినచోఁ జిత్రకారుఁడు మఱియొక చిత్రమును రచింపవలసినదే. ఇట్లే వస్తువుల దశలను క్షణ చాంచల్యమానము లగుచుండును. గావునఁ జిత్రకారుఁడా దశలనన్నిం టిని దనచిత్రమునఁ జూపఁజాలఁడు. ఆతనిచిత్రము వస్తువుయొక్క యేకైకదశావిన్యాసమును మనకుఁ బ్రదర్శింపఁజాలునంతే.

శిల్పము కూడఁ గొంచెమించుమించుగాఁ జిత్రలేఖనము వంటిదే. ఇదియుఁ జక్షురింద్రియముద్వారా మానసమును దనియించునట్టిదే. ఇం దును వస్తువుయొక్క కించిత్కాలస్థాయియైన యేకైకవిన్యాసమే ప్రద ర్శింపఁబడును. కాని శిల్పియందు వస్తువును సంపూర్ణాకృతిగాఁ బ్రద

ర్శింపఁజాలును. శిల్పి చెక్కిన సమగ్రవిగ్రహములందు మనము ముందు వెనుకలను పార్శ్వములనుగూడ దర్శింపఁ జాలుదుము. అదియును గాక చిత్రలేఖనమువలెఁగాక యిది త్వగింద్రియమునకుఁగూడ గోచరించుట కవకాశము కలదు. చిత్రలేఖనమును మనము స్పృశించి చూచి నచో నందలి విశేష మేమియును గ్రహింపఁ జాలము. శిల్పమున నట్లు గాక స్పర్శచే నందలి నిమ్నోన్నతభాగముల గుర్తించి పరిశీలింప గలము. అందునఁ జిత్రలేఖనమును దదాలంబన మైన పటపత్త్రాదిక మును నిర్విశేషమే. శిల్పమునై నచో నాతఁడు చేతితోఁ దడవి చూచి స్పర్శప్రభావముచే దాని రామణీయకము నంతను గాకపోయినను గొంచెమైన గ్రహించి యానందించుట కవకాశమున్నది. ఈవిషయమున శిల్పము చిత్రలేఖనముకంటెఁ గొంచెమాధిక్యసమేతమని చెప్పవచ్చును. ఇట్లే శిల్పమునలేని విశేషమొక్కటి చిత్రలేఖనమునఁ గానన గును. చిత్రకారునివలె శిల్పి సూర్యోదయము, సూర్యాస్తమయము మున్నగు ప్రకృతి రామణీయకముతోఁగూడిన దృశ్యములను జక్కఁగాఁ బ్రదర్శింపఁజాలఁడు.

సంగీతము శ్రవణేంద్రియము ద్వారా మానసమున కానందము నుత్పాదించును. వివిధస్వరముల విన్యాసముచేఁగలుగు నొకానొక యనిర్వచనీయమైన సామరస్యముచే నిది వినువారి డెందముల నాకర్షించి వారి కందేకాగ్రత కలిగించును. ఇది భావాశ్రయముకాని రసాశ్రయముకాని కాదు. ఒక విధముగాఁ జూచినచో దీనిని దాళుల యాశ్రయమైన నృత్తమువంటిదని చెప్పవచ్చును. అయ్యునిది చిత్తాకర్షకత్వమున నితరకళలకుఁ దీసిపోదు. పంచేంద్రియములలో నితరములైనవానికన్న శ్రవణేంద్రియమున కెక్కువ ప్రభావమున్నట్లు గోచరించును. రంజకమైన రాగాలాపము నాలించినంతనే యది విషయాంతరలగ్నమై యున్నదానినైన మనమును బలవంతముగా నాకర్షించి తదేక పరాయణము కావించును. పాశ్చాత్త్యులు లలితకళ లన్నిటికిని సామానప్రాధాన్యమునే యొసంగుదురు. భారతీయులట్లుగాక చిత్రలేఖన శిల్పములకంటె సంగీతమునకును, సంగీతముకంటె నాట్యకవిత్వ

ములకును నధికమైన ప్రాధాన్య మొసంగుచుందురు. దీనిని శ్రీవణేం ద్రియసమ్మోదము ద్వారా మానసమునకుఁ గలుగు నానందమున వారికిఁగల యభిమానమే కారణమై యుండవచ్చును.

నృత్యము భావాశ్రయమైనది. ఇది పదార్థాభినయాత్మకమైన మార్గమని ప్రసిద్ధినంది యున్నది. జనులు సాధారణముగా నృత్యనాట్య ము లందలి భేదము గుర్తింపక రెంటిని సమానార్థకములుగా వాడు చుందురు. కాని దశరూపకకారుఁడు "అన్యద్భావాశ్రయం నృత్యమ్మ నియు" ధనికుఁడు "రసాశ్రయా న్నాట్యాద్భావాశ్రయం నృత్యమన్య దేవ" యనియు నా రెంటికిని భేదము నిరూపించియున్నారు. రసాశ్రయ మైన నాట్యమున వాక్యార్థాభినయము గోచరించును. నృత్యమున నాంగికాభినయము ప్రాధాన్యము వహించు నాట్యము సాత్త్వికాభినయ బహుళమై యొప్పారుచుండును. "అత్రనృత్యేదర్శనీయమేవ సర్వం భవతి. నతుశ్రవణీయం. "నృత్యే కావ్య సంబంధాభావాదిత్యర్థః" అని దశరూపకవ్యాఖ్యలలో నొకటగు ప్రభలో వివరింపఁబడియున్నది. దీనినిబట్టి నృత్యముకూడ నృత్తమువలెనే శ్రవణేంద్రియమున కంటెఁ జక్షురింద్రియమునకే యెక్కువ ప్రీతికలిగించునని తెలియుచున్నది. నృత్తనృత్యములకు గాత్రవిక్షేపసామ్య మున్నప్పటికిని నృత్తమునలేని యనుకరణము నృత్యమున నుండుటచే నిది సర్వవిధముల దానికంటె నతిశయవంతమగుచున్నది. నృత్యమాంగికాభినయ బహుళమగుటచేఁ జిత్రలేఖన శిల్పములవలెనే చక్షురింద్రియమునకుఁ బ్రీతి సంధించును. కాని యవి వస్తువుయొక్క యేకక్షణవ్యక్తమగు స్థిరవిన్యాసమునే సూచింపఁగల్గియుండ నృత్యము క్షణక్షణ పరివర్తమాన దశావిపర్యాయ మును గూడ సూచింపఁ జాలియుండును. ఇదియే శిల్పచిత్రలేఖనముల కంటె నృత్యమునఁ గల గుణాధిక్యము.


కావ్యము రసాశ్రయమైనది. ఇది శ్రవణేంద్రియమున కపారప్రీతి కలిగించి మనస్సు నధికముగా నాకర్షించును. ఇతర లలితకళలం దెచ్చట

శైలేఖ వాక్సామర్థ్యము దీనికిఁ గలదు. ఈ సామర్థ్యముచేఁ గవి దృశ్యమాలను సమగ్రముగా వర్ణించి వానిని బఠితల మనఃఫలకముల సాక్షాత్కరింపఁజేయును. ఈ విధముగా నిందు సంగీతచిత్రలేఖనముల గుణములు రెండును మిశ్రితములై మానసమున కమేయానందము కలిగించును. కవివాక్కుల సాయమున బమ్మెర పోతనవలె దివ్యసంగీతమును వినిపింపఁగలఁడు. తిక్కనామాత్యునివలె క్షణక్షణము మార్పు చెందుచుండు దృశ్యముల దశావిన్యాసములను జక్కఁగాఁ జిత్రింపఁగలఁడు. వాక్ప్రభావ మింతింతని చెప్పవలని కాదు. ఈ వాక్కే లలితకళలలోఁ గావ్యమున కగ్రస్థాన మొసంగుచున్నది.

నాటకముకూడఁ గావ్యభేదమే. కాని యిది దృశ్యకావ్యము. శ్రవ్యకావ్యములలో శ్రవణేంద్రియమునకు, ప్రీతి నంధించుశక్తియే హెచ్చు. దృశ్యకావ్యమగు నాటకము చక్షుఃశ్రవణేంద్రియములు రెండింటికిని సంపూర్ణమైన యానందము చేకూర్చును. ఇందు లలితకళలైదును మూర్తీభవించి యుండును. శ్రవ్యకావ్యములలో మనోనయన మాత్రగోచరములగు దృశ్యములు దృశ్యకావ్యములందుఁ జర్మచక్షువులకుఁ గూడ గోచరించి యింతింతయనరాని సంతోషము సంతరించును. అందుచేతనే లలితకళలలో గావ్యమునకువలెఁ గావ్యభేదములలో నాటకమున కగ్రతాంబూలము లభించుచున్నది.

# పురాణయుగములో ఆంధ్రదేశము

కుందూరి ఈశ్వరదత్తు




[ అఖిలభారత రేడియో విజయవాడ కేంద్రమునుండి
11—7—52 తేదీని చేసిన ప్రసంగము. ]

## పురాణములు వాని విశిష్టత.

సర్వసాధారణముగా పురాణము లనఁగా వెంటనే రామాయణ, భారత, భాగవత గ్రంథములు మనకు స్ఫురణకు వచ్చును. పురాణములు పదునెనిమిది. అందు భాగవతమొకటి. మిగిలిన పదునేడు, బ్రహ్మ, పద్మ విష్ణు, శివ, నారద, మార్కండేయ, ఆగ్నేయ, భవిష్య, బ్రహ్మవైవర్త, లింగ, వరాహ, స్కాంద, వామన, కూర్మ, మత్స్య, గారుడ, బ్రహ్మాండ మనునవి. రామాయణ భారతములు సహితము పురాణములలోనికే గణనకు వచ్చును. నన్నయభట్టు రాజరాజు కొల్వుకూటమును వర్ణించుచు, దానిలో భారతరామాయణాద్యనేక పురాణప్రవీణులు పరివేష్టించి యున్నట్లు వ్రాసియున్నాఁడు. పురాణ శబ్దమున కర్థము పూర్వవృత్తము. పురాతనాఖ్యానము ప్రతిపాదించునదియే పురాణము. పురాణములలోఁ జెప్పఁబడిన ముఖ్యవిషయము లైదు. వీనినే పంచలక్షణము లందురు. అవి యేవనఁగా సృష్టి, ప్రతిసృష్టి, మునుల దేవతల వంశక్రమము, మన్వంతరములు, చంద్రసూర్యవంశరాజన్యుల చరిత్రములు. అన్ని పురాణములలో నీదైన విషయము లుండవచ్చును, లేకపోవచ్చును. ప్రాచీన భారతదేశచరిత్ర కుపయుక్తములుగా నున్న విషయము లెన్నో యీ పురాణములందుఁ గలవు. వానిలో ముఖ్యముగా భూగోళ విన్యాసమునుగూర్చి ప్రశంస యొకటి. నేఁడు భూమండలమునంతయు, ఆసియా, ఐరోపా, అమెరికా, ఆస్ట్రేలియా యని వేర్వేఱు ఖండములుగా విభజించినట్లే, మన ప్రాచీనులు సహితము భూభాగము నేడు ద్వీపములుగను, నేడు సముద్రములుగను విభజించిరి.

'సప్తద్వీపావసుమతీ' యని మార్కండేయము.

'సప్తద్వీపవతీమహీ' యని బ్రహ్మాండము.

## సప్తద్వీపములు - జంబూద్వీపము

సప్తద్వీపము లేవియనఁగా, జంబు, ప్లక్ష, కుశ, క్రౌంచ, శాక, శాల్మలి, పుష్కరములు. పురాణములలో వర్ణింపఁబడినప్రకారము జంబూద్వీపమే యీ యేడు ద్వీపములకు నడుమనున్నది. ఈ జంబూద్వీపమే, యిప్పటి ఆసియా (Asia) ఖండమునకును, దానికి తూర్పు దక్షిణములోఁ గల ద్వీపములకును సరివచ్చును. ఈ జంబూద్వీపములోని మొదటి పదము, నేఁటి జమ్ము- కాశ్మీరము (Jammu and Kashmier) అను రాష్ట్రములో జమ్ము విభాగములో శేషించియున్నది.

## భరతవర్షము

జంబూద్వీపము మరల తొమ్మిది వర్షములుగ విభజింపఁబడినది. ఈ జంబూద్వీపములో నేడు కులపర్వతములు గలవు. అవి హిమవంతము, హేమకూటము, నిషధము, మేరువు, నీలగిరి, శ్వేతాచలము, శృంగవంతము ననునవి. ఈ కులపర్వతము నంటుకొని యేడు వర్షములు గలవు. అవి ఇలావృత, భద్రాశ్వ, కేతుమాల, హరి, కింపురుష, రమ్యక, హిరణ్మయ, కురు, భరతవర్షములు. వాయుపురాణములో,

నవవర్షం ప్రవక్ష్యామి జంబూద్వీపం యథాతథా
ఉత్తరం యస్సముద్రస్య హిమవద్దక్షిణం చయత్ ।
వర్షం తద్భారతం నామ యత్రేమాం భారతప్రజాః
పూర్వేకిరాతా హ్యస్యాంతే పశ్చిమే యవనాః స్మృతాః ।
బ్రాహ్మణాః క్షత్రియా వైశ్యా మధ్యే శూద్రాశ్చ భాగశః
యదిదం భారతం వర్షం యస్మిన్ స్వాయంభువాదయః॥

హిమవన్నగమునకు దక్షిణమునను, సముద్రమున కుత్తరమునను భరతవర్షముగలదనియు, ఈ భరతవర్షమునకు తూర్పున కిరాతులు పశ్చిమమున యవనులు, మధ్యమమున బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య శూద్రులు గలరనియు వ్రాయఁబడినది. ఈ భారతవర్షాంతరభాగమే

నేటి భరతఖండము. హింధూదేశము, భరతఖండము, అని (India i.e. Bharat) మన రాజ్యాంగశాసనమునందుఁ గలదు. భరతఖండమునకీ పేరు ఏల గల్గెనో పురాణములందుఁ దెలుపఁబడినది. స్వాయంభువ మనువు తనయుఁడైన ప్రియవ్రతునకు తొమ్మండుగురు పుత్త్రులు. వారిలో ఆగ్నీధ్రుఁడను పుత్త్రుని జంబూద్వీపపాలకునిగా నియమించెను. ఈ ఆగ్నీధ్రునికిఁ దొమ్మండుగురు పుత్త్రులు వారిలో ఋషభుఁడను వానిని హిమవంతమునకు దక్షిణఖండమున కధిపతినిగాఁ జేసెను. ఋషభునకు భరతుఁడను కుమారుఁడు గలఁడు. ఋషభునితర్వాత భరతుఁడీ భూమండలమును బాలించెను. కావున నీ ఖండమునకు భరత ఖండమని పేరు వచ్చెను.

## భరతఖండము - ఆంధ్రదేశము

భరతవర్షము మన పురాణములోఁ దొమ్మిది విభాగములుగఁ జేయఁబడినది. వాని నామములు, ఇంద్ర, కేతుమంత, తామ్రవర్ణ, గభస్తిమంత, నాగ, సౌమ్య, గాంధర్వ, వారుణ, కుమారికా ద్వీపము లు. నాఁటి కుమారికా ద్వీపమే, నేఁటి హింధూదేశముతో సరిపోవును. ఈ కుమారీద్వీప మేడు విషయములుగ విభజింపఁబడినది. అవి, మధ్య, ఉదీచ్య, ప్రాచ్య, దక్షిణాపథ, అపరాంత, వింధ్య, హిమాలయప్రదేశ ములు. ఇందలి దక్షిణాపథమే నేటి డక్కన్ పీఠభూమి. ఈ దక్షిణాపథ దేశములలో, పాండ్య, కేరళ, చోళ, కుల్య, మహారాష్ట్ర, మహిష, కళింగ, విదర్భ, కుండల, ఆంధ్ర దేశములు తెలుపఁబడినవి. మార్కండేయపురాణాదులలో ఆంధ్ర దేశము దక్షిణాపథ దేశములలోఁ జెప్పఁబడినది. కాని నాఁటి దేశముల యెల్లలు పురాణములలో వివరింపఁబడ లేదు. స్థలనిర్దేశము ననుసరించి, ఆంధ్రదేశము కళింగదేశమునకు దక్షిణముగను, ద్రావిడదేశమున కుత్తరముగను, కర్ణాటకమహారాష్ట్ర దేశములకు పశ్చిమమున నున్నట్లు మాత్రము చెప్పవచ్చును. ఈస్థల నిర్దేశము సంస్కృతకావ్యయుగమునందును, తర్వాత శిలాశాసనము లందును స్పష్టము చేయఁబడినది.

## రామాయణ- భారతములు—ఆంధ్రదేశము.

నేఁటికిని మనము సంకల్పములో 'జంబూద్వీపే, భరతఖండే, దండకారణ్యే, కృష్ణాగోదావరీ మధ్యదేశే' అని చెప్పుకొందుము. నేఁటి ఆంధ్రదేశము సగముభాగము దండకారణ్యములోను, సగము భాగము కిష్కింధారాజ్యములో నిమిడియుండెను. వింధ్యపర్వతమునకు దక్షిణమునను, కృష్ణాస్రవంతి కుత్తరమునను మలయ మహేంద్రపర్వతములకు మధ్యమమున, దండకారణ్యముండెను. దానిలోఁ దూర్పుభాగము జనస్థానము. కృష్ణకు దక్షిణమున కిష్కింధారాజ్యముండెను. రామాయణకాలమున రావణుని సోదరుఁడగు ఖరుఁడు ఈ జనస్థానమున కధిపతి. ఈ జనస్థానమందే పంచవటి కలదు. శ్రీ రామభద్రుఁడు సీతాసౌమిత్రి సమేతుఁడై, ఈ పంచవటియందే కొంతకాలము కాపురముండెను. ఇచ్చటనే సీతాపహరణము జరిగినది. ఈ పంచవటి ఆంధ్రదేశములోని తూర్పుగోదావరీ మండలములో భద్రాచలక్షేత్రమున కుత్తరముగా నిరువదిరెండు మైళ్ళదూరమున నున్నది. శ్రీ మద్రామాయణము, కిష్కింధాకాండములో హనుమదాదులను సీతను వెదకుటకై దక్షిణదిక్కునకుఁ బోయి, దండకారణ్యమున కరిగి, యచట గిరివనదుర్గముల, గోదావరీతీరముల, నండ్రపుండ్ర కేరళ కురుదేశములఁ బరికించి రండని యాజ్ఞాపించినట్లు గలదు. కాని క్రీ. శ. పూర్వమూఁడవ శతాబ్దమున వాల్మీకిరామాయణము రచింపఁబడెననియు, దానిలో దాక్షిణాత్యములైన ఆంధ్ర, చోళ, పాండ్యాది దేశముల ప్రశంస ప్రక్షిప్తమనియు, నాఁటి కా పేరఁ బ్రజలుగాని, రాజ్యములుగాని యుండలేదనియుఁ గొందఱు చరిత్రకారులు వ్రాయుచున్నారు.

మహాభారతములో సభాపర్వమునందలి సభాక్రియాపర్వణాధ్యాయమునందును, సహదేవుని దక్షిణ దిగ్విజయ యాత్రాసందర్భమునను, నిమంత్రితరాజానుగమనములోను, భీష్మపర్వములో భారతీయనద్యాదికథనములోను ఆంధ్రదేశప్రశంస యున్నది. ధర్మజుని కొల్వుకూటమును బరివేష్టించియుండిన నృపాలురలో ఆంధ్రభూమీశుఁడు కలఁడు. ఈతని పేరు తెలియదు. తిక్కన సోమయాజియు,

ఆంధ్రీకృతభారతములో ఆంధ్రదేశమును మూలమున కనుగుణముగా, దాక్షిణాత్యజనపదములలో నొకటిగా వ్రాసెను. భీష్మపర్వములోని ఆంధ్రజనపదము కృష్ణాగోదావరీ మధ్యదేశమని

ఆంధ్రకాః కృష్ణాగోదావర్యోర్మధ్యే విద్యమానదేశః॥

అని వ్యాఖ్యానముఁ గలదు. కురుపాండవ సంగ్రామములో దాక్షిణాత్యజనపదములైన, ఆంధ్ర, కేరళ, కొంకణ, కర్ణాట, కోసల, కాళింగ, కుంతల, విదర్భములు కౌరవపక్షమునఁ జేరెను. పాండ్యచోళ జనపదములు మాత్రము పాండవపక్షమునఁ గలిసెను కర్ణునికిఁ బ్రాపై పుళింద, కొంకణ, బాహ్లీక, ఆంధ్రసైన్యములు పోరినట్లును, పాండ్యుఁడైన మలయధ్వజుఁడీ సైన్యములతోఁ బోరాడి నిహతుఁడైనట్లును కర్ణపర్వమునందుఁ గలదు.

ఆంధ్రదేశము - తెలుఁగుదేశము.

మనభాష తెలుఁగుభాషయనియు,మనము తెలుఁగు వారమనియు మన దేశమునకు తెలుఁగుదేశమనియు పేర్లుగలవుగదా. పురాణములలో నత్యంత ప్రాచీనమైనవానిలో మార్కండేయ పురాణ మొకటి ఇది క్రీ. శ. నాల్గు, ఆఱవ శతాబ్దముల మధ్యమున రచింపఁబడెనని పురాణము లన్నింటిని గూలంకషముగా బరిశోధించిన, హైందవ ఆంగ్ల పరిశోధకుల యభిప్రాయములు. ఈపురాణములను బరిష్కరించి, ప్రచురించిన పర్గిటార్ దొరగారు (Par giter) తత్పురాణములో కూర్మ సంస్థాపన వర్ణనమునందలి కూర్మదక్షిణకుక్షియందలి దేశవిభాగములో గల క్రిందిశ్లోకమునుగూర్చి, యిట్లు వ్రాసియున్నారు.

తిలింగో కుంజరదరీ కచ్ఛవాసాశ్చ యే జనాః।

తామ్రపర్ణీ తథాకుక్షి రితికూర్మస్య దక్షిణః॥

పై శ్లోకములోని తిలంగులనువారు నేఁటి తెలుఁగువారనియు వారు నివసించు దేశమే తెలుఁగు దేశమనియు, దీని ప్రసక్తిననుసరించి, ప్రాచీనాంధ్ర జనపదమునకు సరివచ్చుననియు వ్రాసియున్నారు. మనము తిలింగులమనియు, కావుననే మన భాషకు తిలింగ భాషయనియు, దేశమునకు తిలంగ దేశమనియు మొదటపేర్లుగల్గి, తర్వాత

తిలంగపదమె, తెలుఁగుగా మాఱెననియుఁ జెప్పవచ్చును. ఈమార్కండేయ పురాణములోఁ దక్క ఈపద మీరూపమున నేపురాణములలో నెక్కడనులేదు. కాని యొక విచిత్రమేమనఁగా, క్రీ. శ. 1876 సం॥ లో తెలుఁగులిపిలో ముద్రింపఁబడిన సంస్కృత మార్కండేయ పురాణములో, ఈశ్లోకములోని తిలింగపదము త్రిలింగపదముగాఁబరిష్కర్తలు దిద్దినారు. మార్కండేయ పురాణములోని యీతిలింగపదము ఆంధ్రభాషాచరిత్రకారులకేమి, ఆంధ్రచరిత్రపరిశోధకులకేమి యత్యంత ప్రాధాన్యమైన విషయము. మారన ఆంధ్రీకృత మార్కండేయ పురాణములో కూర్మసంస్థాపన వర్ణనము ను సంక్షిప్తముగా నొసర్చి మూలములోని వేర్వేఱు జనపదవాసుల వర్ణింపలేదు. ఈవిషయ మిదివఱకు ఆంధ్రసాహిత్య పరిషత్పత్త్రిక 23 వ సంపుటము 4 వ సంచికలో సవిమర్శముగాఁ జర్చించి యున్నాము.

## స్కాంద బ్రహ్మాండ పురాణములు.

### త్రిలింగ దేశము.

మనభాష ఆంధ్రభాష, తెలుఁగుభాష, మనదేశము ఆంధ్రదేశము, తెలుఁగుదేశమని యెట్లు వ్యవహరింపఁబడుచున్నదో, అట్లేమన భాష త్రిలింగభాష మనదేశము త్రిలింగదేశమనియు వ్యవహరింపఁబడుచున్నది. కానినేఁడు త్రిలింగపదమునకు బహుళ వ్యాప్తిలేదు. త్రిలింగదేశవిభాగము స్కాంద బ్రహ్మాండ పురాణములందు మాత్రముగలదు. స్కాందపురాణములో త్రైలింగులనువారు వింధ్యదక్షిణ వాసులలో నొకరుగఁ జేర్కొనఁబడిరి. ఆంధ్రదేశము శ్రీశైలము, భీమేశ్వరము, కాళేశ్వరములను మూఁడు శివక్షేత్రములమధ్య గత దేశమని వ్రాయఁబడినది. శ్రీశైలము కర్నూలుమండలములోని సుప్రసిద్ధమైన శివక్షేత్రము. భీమేశ్వరము తూర్పుగోదావరి మండలములోని దక్షారామమను మఱియొక శివక్షేత్రము. కాళేశ్వరము నైజాము రాష్ట్రములోని నెలగండలమండలములోఁ గల మంథని (మంథాను) యను గ్రామసమీపమునఁగల వేఱొక శివక్షేత్రము.

బ్రహ్మాండ పురాణమునననుసరించి 'ఆంధ్రవిష్ణు'వనువాఁడు శ్రీశైలము, భీమేశ్వరము, కాళేశ్వరము, మహేంద్ర పర్వతమును గూడఁగలి యున్నట్లుగాఁ బ్రాకారములు నిర్మించి, యామూఁటిని ద్వారములుగాఁ జేసెననియు, నీద్వారములయం దీశ్వరుఁడు శూలపాణియై ప్రమథగణములచేఁ గొలువఁబడుచు లింగరూపములను దాల్చి యుండెననియు, ఆంధ్రవిష్ణువు సురల సాహాయ్యమునొంది దానవాగ్రేసరుఁడగు శంభునితోఁ బదుమూఁడు యుగములు యుద్ధముచేసి వానిని హతుని గావించి, గోదావరీ తటమునందలి ఋష్యాశ్రమములలో వానినివాసము నాక్రమించుకొనెననియు నప్పటినుండియు, నీదేశము త్రిలింగ దేశమని పేరఁబరగుచున్నదనియు, దెలియుచున్నది. ఈత్రిలింగపదము, తెలుంగ పదమున కన్న ప్రాచీనమైనదని చెప్పరాదు. స్కాంద బ్రహ్మాండ పురాణములలో లెక్కలేనన్ని సంహితలు, ఖండములు, మాహాత్మ్యములు, ఎవరికి దోచినవివారు, ఎప్పటికప్పుడు చేర్చుచుండిరి.

వీనిలోని విషయములు పెక్కుభాగములుఅథునికములు. ఈత్రిలింగపదము ఆంధ్ర దేశములో కాకతీయులకాలమున శైవమతము విజృంభించినసమయమున, నుత్పత్తి నొందియుండును. పదుమూఁడవ పదునాల్గవ శతాబ్దములనాఁటి ఆంధ్ర దేశపు శాసనములలో త్రిలింగపదములు బహుళముగాఁ బ్రయోగింపఁబడెను. ఆనాఁటి సంస్కృత కావ్యములందు త్రిలింగపదముగా కవులు ప్రయోగించిరి. కాకతీయ ప్రభువులు త్రిలింగపరమేశ్వరులని వర్ణింపఁబడిరి. ఈత్రిలింగదేశప్రసక్తి కాకతీయ రాజ్యకాలమునఁ బ్రభవించి, రెడ్లరాజ్యకాలమున సారస్వతములోను, శాసనములలోను బహుళవ్యాప్తిని గావించెనని ఘంటాపథముగఁ జెప్పవచ్చును. తెలుఁగు పదమువేఱు, త్రిలింగ పదమువేఱు. త్రిలింగపద తద్భవము తెలుఁగుకాదు. ఆకాలమునాఁటి పండితులెవరో త్రిలింగసంబంధమైన శ్లోకమును బ్రహ్మాండ, స్కాందపురాణములలో పదునాల్గవ శతాబ్దము ననో తరువాతనో చేర్చియుందురు. పాశ్చాత్యచరిత్రకారులలో కొందఱు ఈరెండుపురాణములలోని విషయము లర్వాచీనములనియు, ననేక విషయములు ప్రామాణ్య రహితములనియు వ్రాసియున్నారు.

పురాణములు, ఆంధ్రులు, ఆంధ్రరాజవంశములు

పురాణములలో ఆంధ్రులు కిరాత, హూణ, పుళింద, యవన దేశీయులతోఁ జేర్చి, వీరు నికృష్టజాతిగ వర్ణింపఁబడిరి. భాగవతము ద్వితీయ స్కంధములో,

"కిరాతహూణాంధ్రపుళిందపుల్కసా ఆభీరకంకాయవనాఃకషాదయః
యేఽన్యే చ పాపా యదుపాశ్రయాశ్శుధ్యంతి తస్మైప్రభవిష్ణవేనమః"

అని ఆంధ్రులు పాపజాతిగ వర్ణింపఁబడిరి. మఱియు నవమస్కంధములో భవిష్యద్రాజేతిహాసములో దుష్యంతుని కుమారుఁడగు భరతుఁడు ఆంధ్రహూణయవన దేశీయులను జయించెననియు, వీరందఱు మ్లేచ్ఛులనియుఁ జెప్పఁబడెను.

"కిరాతహూణాన్ యవనాంధ్రాన్ వంగాన్ శకాన్ కషాన్
అబ్రహ్మణ్యాన్నృపాంశ్చాహన్ మ్లేచ్ఛాన్ దిగ్విజయే బలాత్"॥

ఆంధ్రీకృతభాగములో శక, శబర, బర్బర, కిరాతక, హూణ మ్లేచ్ఛదేశములు మాత్రము పేర్కొనఁబడి, ఆంధ్రులమాట వదలివేయఁబడినది. భాగవతము ద్వాదశస్కంధములో నాంధ్రరాజ్యస్థాపకుఁ డొక వృషలుఁడని యీ క్రింది విధముగ వ్రాయఁబడినది.

"మఱియుఁ గణ్వవంశజుఁడగు సుశర్ముండను రా జుదయించిన వాని హింసించి తద్భృత్యుం డంధ్రజాతీయుండైన వృషలుం డధర్మమార్గవర్తియై వసుమతీ చక్రం బవక్రుండై యేలె".

ఆంధ్రులు మగధరాజగు జరాసంధునితోఁ జేరి యాదవులతోఁ బోరాడిరి. చాణూరుఁడను ఆంధ్రమల్లుఁడు శ్రీకృష్ణునితో మల్లయుద్ధమునందు నిహతుఁడయ్యెను. శ్రీమహావిష్ణువునకుఁ జాణూరాంధ్రనిషూదనుఁడను పేరు విష్ణుసహస్రనామములలో నొకటి. ఈవిష్ణు సహస్రనామములు మహాభారతములో అనుశాసనిక పర్వాంతర్భాగము.

మత్స్యపురాణ మాంధ్రదేశచరిత్ర కత్యంతప్రధానమైనది. ప్రాచీనాంధ్రరాజ్యస్థాపకులఁ గూర్చి యిందు విపులముగ వ్రాయఁబడినది. కాణ్వవంశీయులగు బ్రాహ్మణప్రభువులలోఁ గడపటివాఁడగు సుశర్మయనువానిని సంహరించి ఆంధ్రుఁడగు శ్రీ శిశుకుఁ డనువాఁడు

సంచిక. ౧-౩

శుంగ రాజ్యాధికారమును నిర్మూలించి ఆంధ్రభూమీశుఁ డయ్యెనని చెప్పఁబడినది.

"కాణ్వాయనస్తతో భూపాః సుశర్మాణః ప్రసహ్యతామ్ ।
శుంగానాంచైవ యచ్ఛేషం క్షిపిత్వాతుబలీయసః॥
శిశుకోంధ్రః సజాతీయః ప్రాప్స్యతీమాం వసుంధరామ్
త్రయోవింశసమా రాజా శిశుకస్తు భవిష్యతి॥

273 - అధ్యాయము

ఈశిశుకుఁడే విష్ణుపురాణములో శ్రీప్రకుఁడనియు, సింధకుఁడని వాయుపురాణములోను చెప్పఁబడెను. మత్స్యపురాణములో పందొమ్మండుగురు ఆంధ్రరాజులు నాల్గుచందల యెబువది వత్సరములు పాలించిన తర్వాత వారిరాజ్యముభృత్య వంశముల పాలయ్యెనని కలదు.

"తేషాంవర్ష శతానిస్యు శ్చత్వారిషష్టిరేవచ।
ఆంధ్రాణాం సంస్థితే రాజ్యే తేషాం భృత్యాన్వ యేనృపాః॥

పైవిధముగ పురాణములలో నాంధ్రదేశమును గూర్చియు, ఆంధ్రులనుగూర్చి దిక్ప్రదర్శనముగ వివరించి, ప్రసంగమును విరమించుచున్నాను.

( అఖిల భారత రేడియో విజయవాడ కేంద్రము అనుమతిని )

# శ్రీ సూర్యరాయాంధ్ర నిఘంటువు

—— □ ——

శ్రీ పిఠాపురం మహారాజా వారి ధనసాహాయ్యముచే రచియింపఁబడుచున్న పెద్దనిఘంటువు. నాలుగుసంపుటములు ముద్రితమై విక్రియమునకు సిద్ధముగానున్నవి. ఇందు, అకారము మొదలు నకారము వఱకునుగల సంస్కృతాంధ్రశబ్దము లన్నియుఁ గలవు. ఈ నిఘంటువునందు సంస్కృతశబ్దములు పూర్వనిఘంటువు లన్నిటియందు కంటె మిక్కిలి యధికముగా నీయఁబడినవి. కావున సంస్కృతవిద్యార్థులకు గూడ మిక్కిలి యుపయోగకరముగా నుండును. ఇది యున్నచో సంస్కృతనిఘంటువుల యపేక్షయుండదు. అచ్ఛికపదములకుఁగల యర్థభేదములఁ గనఁబఱిచి వానికిఁ బ్రమాణవాక్యములు పూర్వగ్రంథముల నుండి విపులముగా నీయఁబడినవి. లభ్యమైనంతవఱకుఁ దెనుగుశబ్దములకు సంస్కృత ప్రాకృత ద్రావిడాదిభాషలయందుఁగల సజాతీయపదములు చూపఁబడినవి. కేవలము విడిశబ్దములేగాక సందర్భానుసారముగ సమస్తపదములు (Phrases) ను వానికిగల యర్థములును బ్రయోగములునుగూడ నీయఁబడినవి. జనకశబ్దములక్రింద జన్యశబ్దములు చూపఁబడినవి. ఈపుస్తకము రచించుటకు, ముద్రించుటకు విశేషద్రవ్యము పట్టినను ధనవంతులకేగాక జనసామాన్యమునకుఁ గూడ లభ్యముగా నుండవలయునను తలంపుతోఁ దక్కువవెల నిర్ణయింపఁబడినది.

| | | |
|---|---|---|
| సాదాబైండు సంపుటము 1 కి | రు. | 5—0—0 |
| కాలికోబైండు ,, | | 6—0—0 |

# భీమేశ్వర పురాణము - కొన్ని స్థల విశేషములు.

శ్రీ చిలుకూరి పాపయ్యశాస్త్రి.

శ్రీనాథుఁ డాంధ్రభాషలోఁ గ్రొత్తయుగమును మొదలుపెట్టిన కవి. అతనిరచన యారంభ మగునంతవఱకుఁ బురాణముల ననువదించుటయే కొనసాగినది. ఒండు రెండు ప్రబంధములు వెలువడినను, వానిలో సంస్కృతకావ్యపద్ధతులు కొన్ని తెలుగులోని కవతరించినను, ప్రబంధ రచన కొరవడిపెట్టఁ దగినట్టి నైషధమువంటి ప్రౌఢకావ్యము వెలువడ లేదు. అట్టితరుణమున సంస్కృతభాషలో నారికేళపాక మనఁ బరగిన నైషధమును జేఁబట్టి, సంస్కృతపదభూయస్త్వముతోపాటు తెలుఁగు పొంక మీఁడఁబోకుండ రచన సాగించి, ఆరచనతో దేశమునం దంతటను బ్రౌఢకవి యనిపించుకొని, రాజాస్థానములలో స్థానము నాక్రమించి, పెదకోమటివేమభూపాలుని పేరోలగమున విద్యాధికారియై, తరువాతికవులకు ప్రబంధరచనకుఁ బథప్రదర్శకుఁ డైనాఁడు.

కొండవీడు వదలి కాంచికిఁ బోయి, అవచితిప్పయ్యకు హర విలాసమును గృతిగా నిచ్చి, దేశమంతయుఁ దిరిగి, తుదికి రాజమహేంద్రవరము చేరునాఁటికి వయఃపరిపాకమును గవితాపరిపాకమును గూడ ప్రౌఢము లైనవి. వీరభద్రారెడ్డియాస్థానమునఁ గవీశ్వరుఁడై వెలయుటకు నాందిగా నాతనిమంత్రియగు బెండపూడి అన్నమంత్రికి భీమేశ్వరపురాణమును కృతిగా నందిచ్చినాఁడు. ఈవిషయమును కాశీఖండములో "ప్రౌఢనిర్భరవయఃపరిపాకమునఁ గొనియాడితి భీమనాయకుని మహిమ"నని వాకొనియున్నాఁడు. ఈభీమనాయకుని మహిమతో పాటు భీమమండలి నంతయుఁ గొనియాడి, తనకుఁ గల యాంధ్రదేశాభిమానమును వెలువఱిచి, నాఁటి తెలుఁగునారిపరిపాటుల నెన్నియో యెఱుకపఱచినాఁడు. కేవలము తీర్థక్షేత్రమాహాత్మ్యములతో

నిండి నీరస మనిపించుకొనఁదగిన యితివృత్తమును దీసికొని, రసవత్తర మయిన ప్రబంధముగా భీమేశ్వరపురాణమును నిర్మించియున్నాఁడు.

ఈప్రబంధమును మొదట స్కాందాగ్గతమైన గోదావరీఖండము నూఁతగఁగొని తెనుఁగుకరువునఁ బోసి కావ్యముగఁ దయారుచేసి భీమ నాథునకే కృతియొసఁగినాఁడు. కావుననే షష్ఠ్యంతములతుదిని "అభ్యుదయపరంపరాభివృద్ధిగా నాయొనర్పంబూనిన యిమ్మహాప్రబంధమునకుఁ గథానాయకుండైన భీమేశ్వరమహాదేవునకుఁ బ్రియధామంబైన దక్షారామపురవరం బెట్టి దనిన" యని దక్షారామ పురవర్ణనము నారంభించినాఁడు. దీనినిబట్టి తొలుత నీతనిప్రబంధమునకు నాయకుఁడు దక్షారామభీమేశ్వరుఁడే యయ్యు, వీరభద్రారెడ్డియాస్థానిలోఁ బ్రవేశము వడయుటకై బెండపూడి అన్నామాత్యుఁడు కృతినాయకుఁ డైనట్టు తోఁచెడిని. ఈపరిపాటి హరవిలాసమునందుఁగూడ మనకుఁ గానవగును. సిరియాళునిచరిత్రము పార్వతీపరిణయము కిరాతార్జునీయములకు సంబంధించిన కథాంశములను ముందుగనే తెలుఁగుభాషలో సంతరించికొని, కృతిపతిగా నవచి తిప్పయ్యసెట్టి లభింపఁగా నాతనిఁ గృతిపతి చేసి యీ కథాఖండముల నాతనికిఁ గృతిగా నిచ్చినాఁడు.

## భీమమండలము.

శ్రీనాథుఁడు ప్రసాదపంచాక్షరీమంత్రోపాసకుఁడు. శివుఁ డాతనికిఁ బరమోపాస్యుఁడు. శివుని మహిమాభివర్ణన మాతని కభీష్టతమము. తాను రచించిన కావ్యములలో నేరసమున్నైనను బరమేశ్వరాలంబనముగనే కొనసాగించినాఁడు. భీమేశ్వరపురాణమున దక్షారామ భీమేశ్వరుఁ డీతనికిఁ గథానాయకుఁడు. దక్షారామము పంచారామములలో నొకటి. ఈపట్టణమున కధిపతియైన భీమేశ్వరుని మహిమ మీప్రబంధమునఁ బ్రధానముగ వర్ణించి, దీనికి 'భీమేశ్వరపురాణము' అని నామకరణము చేసినాఁడు.

భీమేశ్వరపురాణము - శాసన స్థలపు ఋజువులు

ఈభీమేశ్వరుఁడు నెలకొనిన దక్షారామము నవధిగఁ జేసికొని మూఁడుయోజనములు మేరగ చక్రాకారవలయ రేఖ భీమమండలముగఁ బేర్కొనఁబడినది.

ఉ. అంబుధి మేర తూర్పునకు నబ్ధియ సీమటు యామ్యదిగ్విభా
గంబునకుం బ్రతీచికిని గౌతమి సీమ యుదీచికిం బ్రమా
ణంబు త్రియోజనంబు సురనాథుఁడు దక్షిణకాశి భీమలిం
గంబున కేకభోగముగఁ గట్టడచేసె వసుంధరాస్థలిన్.

భీమ. ఆశ్వా. ప. 76.

తూర్పుదిక్కున భైరవపాళెపుసముద్రము, దక్షిణమున అంతర్వేది సముద్రమును, పడమర రాజమహేంద్రవరమునందలి గౌతమియు, ఉత్తరమున పీఠికాపురమును సరిహద్దులుగ నడుమ నుండెడి మూఁడు యోజనములమేర యీభీమమండలిలోనికి వచ్చును. ఈసరిహద్దుల నడుమ దక్షారామము, కుమారారామము (సామర్లకోటభీమవరము) భీమారామము, లేక సోమారామము (గునుపూడిభీమవరము) క్షీరారామము పాలకొల్లు) అను నాలు గారామములున్నవి.

ఈ యారామములను గూర్చి భీమేశ్వరపురాణమునం దిట్లు వ్రాయఁబడియున్నది "అనంతరం బాయంబికావల్లభుండు.....కృతకృత్యుండై త్రిపుర దైతేయుల కులదైవతంబైన యద్దివ్యలింగంబును బంచబ్రహ్మ పంచాక్షరీ పంచతత్త్వ పంచభూతమయుం బగుటంజేసి పంచఖండంబులుగా ఖండించి కృష్ణవేణీమహానదీతీరమున ధరణాలకోట యనుగ్రామంబున (నేఁడు దీనిని ధరణికోట యందురు) నమరేశ్వరుని చేతం బ్రతిష్ఠితుఁడగుటం జేసి యమరలింగంబునాఁ బ్రసిద్ధంబైన యమరారామంబును (అమరావతి) గౌతమీతీరంబున దక్షిణకూలంబున గుణపూడి యనుగ్రామంబున సోముని చేతం బ్రతిష్ఠితం బగుటం జేసి సోమలింగంబనఁ బ్రఖ్యాతంబైన సోమారామంబును (నేఁడు దీనిని గునుపూడి

భీమవరము అందురు; బాలకోట యనుగ్రామంబున శ్రీరామచంద్రునిచేఁ బ్రతిష్ఠితం బగుటం జేసి రామలింగంబు నాఁ బ్రసిద్ధంబైన క్షీరారామంబును, చాళుక్యవంశరాజధానియగు చాళుక్యభీమవరనామగ్రామంబునఁ గుమారరత్నంబైన కుమారస్వామిచేతం బ్రతిష్ఠితంబగుటంజేసి కుమార భీమలింగంబనఁ బ్రఖ్యాతి నొందిన భీమారామంబును, మొదలిమామ యగుదక్షప్రజాపతి యునికిపట్టైన యారామం బగుట దక్షారామంబున శివసన్నిధానంబై తా నుండునట్లుగా నీప్రకారంబున భోగమోక్షప్రదంబులైన పంచారామంబులను బ్రతిష్ఠ నొందించి తానును దక్షవాటంబున శ్రీభీమేశ్వరలింగమునం దధివసించె".

ఈప్రసంగమునుబట్టి త్రిపురాసురసంహారానంతరము తదుపాస్యమైన లింగము పంచఖండములై నెలకొనిన స్థానములు పంచారామములైనట్లు తెలియుచున్నది. ఈపంచారామములయుత్పత్తినిగూర్చి మఱి యొక మైతిహ్య మిట్లున్నది. కుమారస్వామి తారకాసురసంహారము సేయునపుడు అతని కుపాస్యమైన లింగమును భేదింపఁగా నది యయిదు తునకలై యైదుచోటు లందుఁ బ్రతిష్ఠితముకాఁగా నవి పంచారామములైనవి. ఈతారకాసురవధ గోస్తనీనదీతీరమున 'తణుకు' అనుగ్రామమునకు సమీపమున జరిగినట్లు లాప్రాంతములందలి గ్రామములు తార్కాణించుచున్నవి.

1. తణుకు—తారకాసురపురము. ఇది నేఁడుపశ్చిమగోదావరి జల్లాలో వసిష్ఠానది కెనిమిదిమైళ్లదూరమున గోస్తనీనదీతీరమునం దున్నది. దీనికి నాలుగైదుక్రోసులలో నీక్రిందిగ్రామము లున్నవి.

2. వేల్పూరు—దేవతలు విడిసినచోటు

3. కావలిపురము—దేవతల రక్షణశిబిర మున్నచోటు. దీనిని నేఁడు 'కావలిపాడు' అని యందురు.

4. ఇలేంద్రపురము—భూమిలో దేవేంద్రుఁడు విడిసినచోటు. నేఁడు దీనిని 'ఇలేంద్రపఱ్ఱు' అని యందురు.

5. అర్జునపాలెము—దేవతలకు సహాయముగా వచ్చిన కార్త వీర్యార్జునుఁడు విడిసినచోటు.

6. కుమారపురము—కుమారస్వామి విడిసినచోటు. దీనిని నేఁడు 'కొమరారము' అని యందురు.

7. సోమరాజిలేంద్రపల్లు — ఈసమీపముననే యీపేరిటి గ్రామ మొకటి గలదు. సోముఁడు ఇంద్రుఁడు కలిసి విడిసినచోటు కానోపును.

8. దేవదానవులపుంత—ఇది 'జుత్తిగ' యను గ్రామసీమలో నున్నది. దేవదానవుల కిరువురకును యుద్ధము జరిగిన తావగుటచే దీని కీపేరు వచ్చియుండును. నేఁటికిని ప్రభుత్వపులెక్కలలో దీనికీపేరు చెడకుండ నిలిచియున్నది. క్షీరారామము భీమారామము నీప్రదేశమునకు రెండుయోజనములమేరలో నున్నవి. కావున నీమైతిహ్యము గూడఁ గొంతసరిపడుట కవకాశము లేకపోలేదు. స్కాందాంతర్గతమైన 'గోస్తనీ నదీమాహాత్మ్యము' వెలువడలేదు. అం దీమైతిహ్య ముండునేమో యని సంశయము.

ఈభీమమండలి యాంధ్రమండలములలోఁ బరమపవిత్రమైన దనియు, ఇతరమండలము లేవియు దీనికి సాటియైనవి లేవనియు శ్రీనాథుఁ డిట్లుగ్గడించియున్నాఁడు.

ఉ. ఎక్కడఁ జూచిన స్సరసి, యెక్కడఁ జూచిన దేవమందిరం
బెక్కడఁ జూచినం దటిని, యెక్కడఁ జూచినఁ బుష్పవాటికం
బెక్కడఁ జూచిన న్నది, మహీవలయంబున భీమమండలం
బెక్కడ ? యన్యమండలము లెక్కడ భావన చేసి చూచినన్ ?

సీ. ఒకచోటఁ గోటిపల్లుపాడు రాజకోటీర
విభ్రాజితోత్సంగ వృద్ధగంగ
ఒకచోటఁ జటులనక్రకుళీరపాఠీన
తోయగర్భాభోగ తుల్యభాగ

ఒకచోటఁ బీతాంబికోన్నత స్తనభరా
స్ఫాలజర్ఝరితకల్లోల యేల
ఒకచోట నప్సరోనికరసంసేవితాం
తరము శ్రీసప్తగోదావరంబు
సమరు నాగరఖండసిద్ధాంతజాతి
నాగవల్లీసమాక్రాంతపూగఖండ
మండితోద్యానవాటికాఖండవిభవ
పాత్రమగు భీమమండలీక్షేత్రమునకు.

ఈభీమమండలమునందు దన్నిదిక్కులందును గోదావరీనది శాఖోపశాఖలుగాఁ బ్రవహించి యీమండలమునంతను నాఁటికి నేఁటికి బహుసస్యభరితముగా నొనరుచున్నది. ఒకవైపున కోటిపల్లివాసియైన సోమేశ్వరుని చంద్రకళచే విభ్రాజితమైన వృద్ధగంగానది. ఈనది అమలాపురము తాలూకాలోఁ గొంతమేరఁ బ్రవహించి సముద్రమునఁ గలియును. ఆసాగరసంగమస్థలమును 'బ్రహ్మసంవేద్యము' అని యందురు. ఈనదీతీరము నేఁటికిని నారికేళవనీసమావృతమై బహుసారవంతమైనది.

ఒకచెక్కని నక్రకుళీరాదిజలజంతువులతోఁ గూడిన తుల్యభాగానది. ఇది ధవళగిరి (ధవళేశ్వరము దగ్గఱ గౌతమినుండి విడువడినదియై రామచంద్రపురము తాలూకా, కాకినాడతాలూకా గ్రామములమీఁదుగాఁ బ్రవహించి, కాకినాడకు సమీపమునందున్న "చొల్లంగి"యను క్షేత్రమున సముద్రగామి యగుచున్నది. ఈనదీతీరభూమి మిక్కిలి సారవంతమైనది. ఈనదీతీరమునందలి పవిత్రక్షేత్రములను శ్రీనాథుఁ డిట్లు గ్గడించియున్నాఁడు.

శా. చేతోమోద మెలర్పఁ గట్టెదుటఁ గాంచె న్భారతీనాయకుం
డాద్యంతత్రిగ్రథనాబ్జసంభవుఁడు. వేదవ్యాసుఁ [illegible]త
జ్యోతిర్లింగమయస్వరూపుల జటా[illegible]
వాతాపీల్వలవైరిగౌతమ[illegible].

గ్రియు నిమిడియున్నవి. ఈవిగ్రహము చిరకాలము జలనివాసము చేసి, యటికి వచ్చి యాదేవళమునం దింతవఱకుఁ దలదాఁచుకొని యున్నది. ఈపీఠికాంబిక ఏలానదీతీరమునం దున్నది. ఈపిఠాపుర పీశ్వరుదివ్యక్షేత్రము. ఇచట కుక్కుటేశ్వరుఁడు, కుంతీమాధవస్వామియుఁ నీనదీతీన దేవతలు. కుక్కుటేశ్వరునియాలయమునెదుట నున్నకొలనికి నను 'గయ' అని పేరు. గంగానదీతీరమున నుండిన గయ గయాశీర్ష ములు ౨, ఇది పాదగయ యనియు నందురు. ఇది హుంకారిణీశక్తిపీఠము. తుల్యాగ్రిణీశక్తిపీఠ మీనాఁడు గానరాదు. కాని యీపిఠాపురమును సంగపే శ్రీనాథుఁ డిట్లుగ్గడించియున్నాఁడు.

గ్రామధ్ కుక్కుటేశ్వరం బయ్యుపాంతము మేడ
ముండ   హుంకారిణీదేవి యోలగంబు
శాఖతో   'ముమ్మోల నేలేరు ప్రవహించుఁ
ముతో సడ   బృధిపికి ముత్యాలపేరువోలె
యీశ్వరుని   టయజువదిమూర్తిభేదములతో
కదంబవనము   విహరించు నేపీట వేల్పుపిండు
ముగనే యుస్సా   యోగపీఠి హుంకృతిదుర్గ
దలి మతియొక   నిచి కాపుండు నేనగరి కేలన
భాగాతీరంబున   కూర్మి మేనల్లుఁడు
భిల్లుండైన వలిగొండ   నేపీట మరగినాఁడు
పశాయాగ్రామంబును నేఁడు 'స

జేరువను తుల్యభాగానదీతీరమున 'ముక్తీశ్వరుఁడు' గలఁడు. శ్రీనాథుని నాఁటి కాతఁడు బిల్వవనాటవీమధ్యమున నుండెనఁట. ఆముక్తీశ్వరుని వ్యాసుఁడు శిష్యులతోఁగూడి బిల్వదళములతోను పదాఱువన్నెబంగా రును బరిహసించు తేలపూవులతోను బూజించె నని తెలిపినాఁడు.

ఉ. వేదవిభాగముం బరిఢవించినపుణ్యుఁడు వేడ్కఁ బూన్చె బి
ల్వీదళపూజనంబు గడులెస్సఁగఁ గూరిమిశిష్యపంక్తితో
నాదిమభిల్లు నిత్యకరుణామృతపూరముఁజల్లు పుండరీ
కోదరభల్లు నృత్తకరిమాధవుమల్లునిఁ గొండయల్లునిన్.

ఒకచోటఁ బీఠాంబికోన్నత స్తనభరా
స్ఫాలజర్ఝరితకల్లోల మేల
ఒకచోట నప్సరోనికరసంసేవితాం
తరము శ్రీసప్తగోదావరంబు
సమతు నాగరఖండసిద్ధాంతజాతి
నాగవల్లీసమాక్రాంతపూగఖండ
మండితోద్యానవాటికాఖండవిభవ
పాత్రమగు భీమమండలీక్షేత్రమునకు.

ఈభీమమండలమునం దన్నిదిక్కులందును గోదావరనది ప్రసిద్ధమైన శాఖలుగాఁ బ్రవహించి యీమండలమునంతను నాఁటికి నేఁజర్ఝరితమైన సస్యభరితముగా నొనర్చుచున్నది. ఒకవైపున కోటిస్థావున నిట్లు సోమేశ్వరుని చంద్రికళచే విభాజితమైన వృద్ధగంగాన అమలాపురము తాలూకాలోఁ గొంతమేరఁ బ్రవహించి గలియును. ఆసాగరసంగమస్థలమును 'బ్రహ్మసంవేదముక్త' యందురు. ఈనదీతీరము నేఁటికిని నారికేళవనీసమావృతంతశ్శ్రీ వంతమైనది.

ఒకచక్కని వక్రికుళీరాదిజలజంతువుల్లోసేతండు భక్తితోన్.
[illegible] భీమ. 2-59.

ఈపీఠాంబ యొకచేత బంగారుపానపాత్రియును, వేఱొకచేత బాగుగాఁ బండిన మాదీఫలమును, ఒకచేఁ ద్రిశూలమును, మఱియొక చేతను లోహదండమును ధరించి నేఁటిపీఠాపురమునకు సమీపమున నాల్గువీథులు కలిసెడిచోటున శ్రీనాథునినాఁ డుండినట్టు లీపద్యము తెలుపుచున్నది. ఇట్టి విగ్రహ మొకటి యీనాఁడు పీఠాపురము క్రొత్తపేటలో నున్న కుమారస్వామియాలయమునం దున్నది. ఈవిగ్రహమునకు నాలుగుచేతులు, నాలుగుచేతులలోను పైనఁ దెల్పిన సామ

గ్రియు నిమిడియున్నవి. ఈవిగ్రహము చిరకాలము జలనివాసము చేసి, బయటికి వచ్చి యీ దేవళమునం దింతవఱకుఁ దలదాఁచుకొని యున్నది. ఈపీఠికాంబిక ఏలానదీతీరమునం దున్నది. ఈపిఠాపుర మొకదివ్యక్షేత్రము. ఇచట కుక్కుటేశ్వరుఁడు, కుంతీమాధవస్వామియుఁ బ్రధాన దేవతలు. కుక్కుటేశ్వరునియాలయమునెదుట నున్నకొలనికి 'పాదగయ' అని పేరు. గంగానదీతీరమున నుండిన గయ గయాశీర్ష మనియు, ఇది పాదగయ యనియు నందురు. ఇది హుంకారిణీశక్తిపీఠము. హుంకారిణీశక్తిపీఠ మీనాఁడు గానరాదు. కాని యీపిఠాపురమును గూర్చి శ్రీనాథుఁ డిట్లుగ్గడించియున్నాఁడు.

సీ. అదె కుక్కుటేశ్వరం బయ్యుపాంతము మేడ
హుంకారిణీదేవి యోలగంబు
ఏపట్టణముమ్రోల నేలేరు ప్రవహించుఁ
బృథివికి ముత్యాలపేరువోలె
మున్నూటయఱువదిమూర్తిభేదములతో
విహరించు నేపీట వేల్పుపిండు
పీఠాంబచెలి యోగపీఠి హుంకృతిదుర్గ
ననిచి కాపుండు నేనగరికెలన
కుంతీమహాదేవి కూర్మిమేనల్లుఁడు
మాధవుం డేపీట మరగినాఁడు
పెద్దగవనుల నేపుటభేదనమున
నెలమి నిలుచుండు క్రీడావిహీనజఘనుఁ
డట్టిపీఠాపురముఁ జేర నరుగుదెంచెఁ
బరమశైవుండు శ్రీపరాశరసుతుండు.

పీఠికాపురసమీపప్రాంతమున నేలేటికాల్వల సొబగుచూచిన నిజమున కవి పుడమికిముత్యాలహారములవలెనే యుండును. ఆపట్టణపరిసర మంతయు బహువృక్షవాటికావాసము పేతమై చూపఱకు విరాళి గొలుపు చుండును. ఆపట్టణమునందలి కుక్కుటేశ్వరాలయమునఁ గలకాలభైరవ విగ్రహము క్రీడావిహీనజఘనమై నిలిచియున్నది. కాని చూచువారి

కందఱకు నది సిగ్గును గలిగించును. ఆవిగ్రహము శ్రీనాథునికంటెఁ బడి నంతనే దాని నీపద్యములోఁ జిత్రించి వదలినాఁడు. ఏలేటికాల్వల నీటి సాయమునఁ దనరెడిసస్యసమృద్ధిని ఫలసమృద్ధిని పుష్పసమృద్ధిని శాక ములను శ్రీనాథుఁ డిట్లుచిత్రించియున్నాఁడు.

సీ. ఏఁటేట విరినీట నిరుగారునుం బండుఁ
 బ్రాసంగువరిచేలుఁ బసిఁడిచాయఁ
 బరిపాకమున వేరుపనసపండులతావి
 యిందిందిరములకు విందు సేయు
 వేఁబోఁకఁ బాలుపారు వింధ్యాద్రిపవనంబు
 పోఁకపువ్వులతావిఁ బుక్కిలించు
 వేశ్యవాటికలందు విహరించు వలరాజు
 ననయంబుఁ జెఱకువిల్లును ధరించి
 నారదంబులవలపు పొన్నలఁ బెనంగి
 విచికిలామోదములతోడ వియ్యమందుఁ
 బాటలీపుష్ప కేతకీపరిమళములు
 పొదల విలసిల్లుఁ బీఠికాపురమునందు.

ఈపద్యములోఁ బేర్కొనిన సస్యములు ఫలములు పుష్పములు చాలవఱకు నేఁటికిని నీప్రాంతములం దుపలభ్యములే. నేఁడు పోఁక తోఁట లంతగఁ గానరావు. వేఱుపనసలు గానరావు; గాని సదాపన సలు మాత్రి మెల్లపుడు పండ్లతో నిండియుండును. ఏలేటిప్రాంత మంతయు చెఱకుపండుటకు మంచి నెలవు. ఈక్రిందిపద్యములోఁ బేర్కొనిన శాకములన్నియు శ్రీనాథునినాఁటను నేఁడును గూడ సమృద్ధముగ నేయున్నవి.

సీ. త్రిపుసపుష్పలతామతల్లీ పటోలికా
 కారవేల్ల కుడుంగకములతోడఁ
 గూష్మాండ వృంతాంక కోలక చించికా
 శ్రాయమాణకదంబకములతోడ

శాకినీ మూలక చ్ఛత్రిక సారణీ
ధాన్యాక మేఘనాదములతోడఁ
బిప్ప ల్యుపోదకీ పీతపలాండుక
వాస్తు శాఖా కోటి వాటితోడ
రాజనలతోడ శృంగబేరములతోడఁ
జిఱుగడపుఁ బెండలముతోడఁ జేమతోడ
నొప్పు నాలుగుపొలములం దుపవనములు
భువనసారము పీఠికాపురవరమున.

ఈశాకజాతియంతయు ననుదినము కాకినాడలో నీనాఁ డవతరించుచుండును. పీఠికాపురసమీపప్రాంత మంతయు నతిసారవత్తరము బహువిధఫలవృక్షభరితమును. ఈపిఠాపురము మీఁదుగాఁ బ్రవహించిన యేలానది, అచటికి యోజనదూరములో 'పొన్నాడ' యను గ్రామసమీపమున సముద్రగామి యగుచున్నది. అచట నీయేలానదిలో అన్నవరముసమీపమునఁ బ్రవహించెడి పంపానదికూడ వచ్చి కలియుచున్నది. ఈనదీసాగరసంగమప్రదేశమునజగన్నాధమునవలెనే జగన్నాథస్వామి బలభద్రస్వామి సుభద్రాదేవి ప్రతిష్ఠితులై యున్నారు. ఈప్రదేశమును పూరీజగన్నాధముతో సమానమైన దివ్యక్షేత్రమునుజేయవలయునని యెంచి ఒడ్డెరాజులతో విరోధము నూనిన గజపతులు (తూర్పువిజయనగరాధీశులు) ఈవిగ్రహముల నిచట స్థాపనచేసి యున్నట్టు లీవిజయనగరరాజుల చరిత్రమువలనఁ దెలియుచున్నది. ఇచటి జగన్నాధస్వామి నాప్రాంతమువారు మొండిజగ్గప్ప యని వాకొందురు. చేతులు మొండిగా నుండుటచే నీతని కాపే రేర్పడినది. ఇదియు నొక పుణ్యస్థలమే. శ్రీనాధునికాలమున కవతరింపకపోయి యుండవచ్చును.

## కుమారారామము.

ఈ పీఠికాపురమునకొక యోజనమేరలో దక్షిణమున కుమారారామమున్నది. ఇచటి యీశ్వరుఁడు భీమేశ్వరుఁడు. విష్ణువు రాజనారాయణస్వామి. ఈయాలయములు రెండును సామర్లకోట రైలుస్టేషనుకు వెనుకభాగమునం దున్నవి. ఈ ప్రదేశమును నేఁడు సామర్లకోటభీమవరము అని యందురు. శ్యామలాదుర్గము సామర్లకోట యయిన దని

యచటివారు చెప్పెదరు. చాళుక్యకోట సామర్లకోట యయినదేమో! చాళుక్యభీమున కిది రాజధాని యని శ్రీనాథుఁడే తెలిపియున్నాఁడు

ఈకుమారారామమునందలి భీమేశ్వరాలయమునకు దక్షారామ భీమేశ్వరాలయమునకు ప్రాకారాదులను నిర్మింపఁజేసినవాఁడు చాళుక్యభీముఁడే. కావుననే యీయాలయములు రెండును ప్రాకారావరణాదినిర్మాణములన్నిటియందును సర్వవిషయములందును సరిపోలియున్నవి. భేద మించుకయుఁ గానరాదు. ఆలయముల కుపయోగించిన శిలలు శిల్పులు శిల్పములు అన్నియు నొక్కటియే. భేద మించుకయుఁ గానరాదు. ఈకుమారారామమునుగూర్చి శ్రీనాథుఁడు వర్ణించుపరిపాటిలో నచటివాయువులచల్లఁదనము నిట్లుగ్గడించినాఁడు.

సీ. కోమటేటికల్హార కమలషండంబుల
 సౌరభ్యభారంబు సంతరించి
నారికేళాటవీ నవపుష్పకుహళికా
 వితతికి నెరికంబు వీడుకొలిపి
యప్సరఃకాంతా విహారహాటకహర్మ్య
 శశికాంతమణిగవాక్షములఁ దూరి
భీమనాయకదేవు పేరురంబునఁ గ్రాలు
 భుజగహారములకు భుక్తి వెట్టి
రాజనారాయణస్వామిరమ్యభవన
తార్క్ష్యకేతనపతికి నర్తనము గఱపి
పొలసె నధ్వపరిశ్రాంతిపోడ ముడుఁగ
వానివరుపైఁ గుమారవనానిలములు.

కాశిఁ బాసి దక్షిణకాశికి శిష్యవర్గముతోఁ గూడి వచ్చువ్యాసునకు కుమారారామమునందు గాలులు మార్గాయాసము శమియింప వీచినవఁట. ఈవాయువులు భీమనాయకునిరేవుచుట నున్న కోమటేటి పద్మముల పరిమళభారమును వహించినవి. కొబ్బరితోటలలోని పూల మొగ్గలను పుష్పింపఁజేసినవి. అప్సరఃకాంతల చంద్రకాంతమణిగవాక్ష విహారభవనములఁ జొచ్చినవి. భీమేశ్వరుని వక్షస్థలమునందలి పాములకు మేఁత వెట్టినవి. ఆభీమేశ్వరుని పార్శ్వమునందున్న రాజనారాయణ

స్వామి గుడిమీఁది గరుత్మంతునకు నాట్యము నేర్పినవి. శ్రీనాథునినాఁడు గుడిమీఁద కేతనముగా నుండిన గరుత్మంతుఁ డీనాఁ డాతాపునండు లేక ఆలయము క్రిందికి దిగినాఁడు. శ్రీనాథునికంటఁబడుటచేఁ బద్యములోని కెక్కినాఁడు.

## స ర్ప పు ర ము.

కుమారారామమునకు యోజనముమేర తూర్పుగ సర్పపురము. దీనిని నేఁడు సర్పవరము, సర్పారము అని యందురు. ఇచట భావనారాయణ స్వామి నెలకొనియున్నాఁడు. ఇది యొకపురాతనమైన విష్ణుక్షేత్రము. ఈభావనారాయణస్వామి మూలయమున కెదురుగనున్న కొలనికి 'నారదకుండము' అనిపేరు. ఇచట వైష్ణవులు పెక్కురాస్వామి నాశ్రయించిన వారు నేఁటికిని గలరు. ఈక్షేత్రమును వ్యాసుఁడు దర్శించి భావనారాయణస్వామికి శనివారోత్సవము చేసినట్లు శ్రీనాథుఁ డిట్టు లుగ్గడించినాఁడు.

శా. కాంచెన్ సర్పపురాభిధానముఁ ద్రిలింగక్షోణివైకుంఠమున్
ముంచెన్ నారదకుండికాజలముల నామోదంబుతో దేహమున్
జించెన్ గాళివియోగదుఃఖము మహాక్షేత్రింబు వీక్షించి ద
ర్శించెన్ సన్మునిలోచనోత్సవముగా శ్రీభావనారాయణున్.

భావనారాయణస్వామివిగ్రహము లాయాలయమున రెండున్నవి. అవరణలో నొకగుహవంటిచోట నున్నవిష్ణువిగ్రహమును పాతాళభావనారాయణస్వామి యని యందురు. ఆవిగ్రహము లోచనోత్సవమై దృష్టి నాకర్షించును. శనివారోత్సవములో శ్రీనాథుఁడు దనకుఁ బ్రియములైన పిండివంటలను వ్యాసునిచే భావనారాయణునకుఁ బెట్టించినాఁడు. ఈపద్యము శ్రీనాథునినాఁటిఖాద్యములను మనకుఁ దెలుపుచున్నది.

మ. శనివారోత్సవ మాచరించె ముని శిష్యవ్రాతముం దానుఁ గ
మ్మనిపక్వాన్నరముతోడ బూరెగమితో మండెంగఖండంబుతో
ఘనకుంభాష్టకముతోడఁ బాండరకలమాహారములతో నేతితో
శుభసారంబాహ్వల ఖండశర్కరలతోఁ గారుణ్యపాథోధికిన్.

ఈవిధమైన ఆంధ్రదేశమున నుపయోగించు భక్ష్యభోజ్యముల నీసర్పవరమున నీవైష్ణవదివ్యక్షేత్రమునందు భావనారాయణున కర్పింపఁ జేయుట సహజమే కాశిలో నన్నపూర్ణాదేవి వ్యాసునకు శిష్యులకు భోజనము పెట్టునప్పుడు గూడ శ్రీనాథుఁ డీభక్ష్యభోజ్యములను వారి కవతరింపఁజేసినాఁడు.

ఉ. పప్పును బిండివంటలును బాయసముల్ ఘృతము ల్గుడంబులున్
గుప్పలుగాఁగఁ జుట్టునను గూర్పఁగఁ గూడినయేరుఁబ్రాల తె
ల్లప్పూరభోగివంటకముఁ గమ్మని తాలిపుసాజ్జపిండితో
నొప్పఁగ భుజించిరి బుధోత్తము లాకటిచిచ్చు పెచ్చునన్.

భీమ. 2-139.

పిండివంటలు తెల్లని కర్పూర భోగపు టేరుఁబ్రాలవంటకము, కమ్మనితాలింపుసాజ్జపిండియు నాంధ్రదేశములోఁబ్రసిద్ధమైన విషయములు. శ్రీనాథునకు కర్పూరభోగపువంటకము ఖండశర్కర, అరఁటి పండ్లు పప్పు క్రొత్తగఁగాచిననేయి మండెగలు చాలప్రియమైనట్టు లీక్రింది పద్యములవలనఁ దెలియుచున్నది.

శా. ద్రాక్షాపానకఖండశర్కరలతో రంభాఫలశ్రేణితో
గోక్షీరంబులతోడ మండెఁగలతోఁ గ్రొన్నేతితోఁ బప్పుతో
నక్షయ్యంబుగ నేరుఁబ్రాలకలమాహారంబు నిశ్శ్కతం
గుక్షుల్నిండఁగ నారగించితిమి యక్షుద్రక్షుధాశాంతికిన్.

ఈవిధమైన భోజనము ఓరుగల్లులో లక్ష్మణవజ్ఝల పూటకూళ్ల యింట నొకరూకకు దొరకునని చెప్పినాఁడు.

ఉ. కప్పురభోగివంటకము కమ్మనిగోధుమపిండివంటయున్
గుప్పెడు పంచదారయును క్రొత్తగఁ గాచినయాలనే పెస
ర్పప్పును గొమ్మునల్లనఁటిపండులు నాలుగు నైదు నంజుడుల్
లప్పలతోడఁ గ్రొంబెరుగు లక్ష్మణవజ్ఝలయింట రూకకున్.

క్రీడాభిరామము.

ఇట్టిఖాద్యములు భోజ్యములు శ్రీనాథున కానాఁ డీభీమమండలిలోఁ దఱుచుగా లభించె ననుట కాతనియీరచనయే తార్కాణము.

ఏలాతుల్యభాగానదీతీరభూములవలె సారవంతమయినది, బహువిధఫలభూరుహము చేత వనవాటికాసహితమైనదియు నగు కౌంతేయీనదీతీరభూమియు నీ భీమమండలిలో నిమిడియున్నది. ఈ ప్రాంతము నీనాఁడు కోనసీమ యని వ్యవహరింతురు. ఈ విషయమును శ్రీనాథు డిట్లు పేర్కొనియున్నాఁడు.

"భీమమండలమునఁ బండ్రెండు యోజనంబులమేర కైవల్య కల్యాణమంటపంబును, భోగలక్ష్మీవిభవపుండరీకంబును నై, కుండలాముఖ సంవేద్య శార్దూలతీర్థంబులు మొదలుగా శాఖోపశాఖాతీర్థంబులు గలిగి, దక్షిణజలనిధి వేలావనోపకంఠంబున వేదండవదన శుండాకాండ చుళికితోన్ముక్త సప్తగోదావర సలిలధారాఝుణఝుణత్కార బృంహిత బ్రహ్మాండగోళంబును, తుల్యభాగా ప్రవాహలహరికాఘోష ఘుమఘుమాయమాన దిగ్విభాగంబును, ఏలానదీమాతృకాయమాన కేదారక్షేత్రసంవర్ధితానేకవ్రీహిభేద సంపత్సమున్నతంబును, ఫలభరిత నారికేళషండ మండిత ప్రౌఢపీఠాపురోపకంఠ సీమాబహిర్భాగంబును, మాతృకాయమాన గోదావరీతీర పుణ్యాగ్రహారపరంపరా భూనిలింప సంపత్సంపాదితాధ్వరక్రియా సమాహూత పురుహూతాదిదేవతాకదంబ సంబాధసంచరితంబును, కౌంతేయవాహినీప్రాంత సంతన్యమాన సహకారకాంతార ఫలరసాస్వాద మోదమాన పుంస్కోకిల కుటుంబకంఠనాళకోమల కుహూకారకోలాహలవిపంచిత పంచమంబును...నశేషకల్యాణనిలయంబై యొప్పు సమ్మహాస్థానంబున" నీ నాఁటికి శ్రీ నాథుని నాఁటి విశేషములు గానవచ్చుచునే యున్నవి.

కౌంతేయినది నీనాఁడు కౌశికినది యని యందురు. ఇప్పటికి నీనదీతీరమున మధురరసఫలభరిములైన మామిడితోఁటలు పెక్కులున్నవి. నారికేళవనాటవులు హెచ్చు. మంచిరుచిగల చెఱకుతోఁటలు మధురరసభరితములైనపనసచెట్లు కదళీవనములు మెండు. ఈనదీతీరమున బ్రాహ్మణాగ్రహారములలో, అటనట నీనాఁటికి వేదవిద్యాభ్యాసము గానవచ్చుచున్నది. నేఁటికి నటనట యాగక్రియాకలాపము లీగోదావరీనదీశాఖాతీరాగ్రహారములలోఁ గొనసాగుచునే యున్నవి.

ఈకాంతేయు (కౌశిక) నదీతీరమున 'వ్యాఘ్రేశ్వరము' అను గ్రామ మొకటి గలదు. ఈయూరఁ బ్రతిష్ఠితుఁడైన యీశ్వరుని పేరు వ్యాఘ్రేశ్వరుఁడు. ఈయీశ్వరుని యుత్పత్తినిగూర్చిన యైతిహ్య మొక్కటి గలదు. ఆగ్రామవాసియగు బ్రాహ్మణుఁడొకనాఁటి శివరాత్రివేళ నీశ్వరుని బిల్వదళములతోఁ బూజించుటకై సమీపమునందు బిల్వవృక్షము లున్నతావునకుఁబోయెను. అచట బిల్వములు కోయుచుండఁగా వ్యాఘ్ర మొక్కటి హుంకరించుచు నచటికివచ్చెను. అదిచూచి బ్రాహ్మణుఁడు బిల్వవృక్షమునెక్కెను. క్రింద పులి హుంకరించుచు నాతనికై యెదురుచూచుచు నిలిచియుండెను. క్రమముగ రాత్రి గడచిపోవుచుండెను. పులి కదలెడియత్నము కానరాలేదు. లింగోద్భవకాలము సమీపించునరికి నాతని కారాట మెక్కువయై మొగ్గుఅచి మంత్రము లుచ్చరించుచు వ్యాఘ్రమునే శివుఁడని భావించి చెట్టుమీఁదనుండియే బిల్వదళములతోఁ బూజింప దొరఁకొనెను ఆతనిపూజపూర్తియగునరికి వ్యాఘ్రము మృగరూపమునువదలి యీశ్వరలింగముగా మాఱిపోయెను. కావున నే యచటియీశ్వరుఁడు వ్యాఘ్రేశ్వరుఁడైనట్లు లాప్రాంతమునందీ యైతిహ్యము నలుగడలఁ బ్రసిద్ధమైయున్నది. ఈప్రాంతము బహుసారవంతము.

శ్రీనాథుని కంటఁబడిన విహారప్రదేశ మాతనిగ్రంథములలో నెదోయొకచోటి కవతరింపక మానదు. ఈభీమమండలిలో 'కోరంగి' యనెడు క్షేత్రము శివరాత్రిమాహాత్మ్యములోఁ బ్రవేశించినది. అందు చతుర్థాశ్వాసములో మహాశుకునివాసరములు వర్ణించుపట్టున దక్షారామభీమేశ్వరుని కోరంగి కంపినాఁడు. "భువనరక్షాదాక్షిణ్యుండు దక్షారామభీమేశ్వరుండు దక్షిణజలధి వేలావలయితంబులగు నేలాలవంగలవలీమతల్లి కాకుడుంగ క్రోడంబులఁ గ్రీడించుటకునై సారంగలోచనలుం దానును గోరంగినడుల" శివరాత్రి. 4 ఆ. 30.

ఈకోరంగి యమునది కురంగేశ్వరుని నిలయము. శ్రీరాముఁడు కురంగరూపుఁడయిన మారీచు నిటఁజంపి కురంగేశ్వరుని బ్రతిష్ఠించెనని యైతిహ్యము. ఈ కోరంగిసమీపమున ఆత్రేయానది సముద్రగామియయినది. ఈకోరంగిగ్రామమున కెదురుగ ఏలాలవంగాదులు లేకున్నను లవలీమతల్లి కాకుడుంగ క్రోడంబులు నేఁడును గలవు.

# వ్యక్తివివేకము

శ్రీ భాగవతుల కుటుంబరాయశాస్త్రి, ఎమ్. ఏ.

## ప్రథమ విమర్శ.

ఉపోద్ఘాతము:—

"అనుమానేఽన్తర్భావం సర్వస్యైవ ధ్వనేః ప్రకాశయితుమ్
వ్యక్తివివేకం కురుతే ప్రణమ్య "మహిమా" పరాం వాచమ్.

మహిమభట్టు, పరావాక్కునకు నమస్కరించి, అనేకవిధములుగ నున్న ధ్వని కంతకును,అనుమానమునం దంతర్భావమును బ్రకాశింపఁ జేయుటకై, 'వ్యక్తివివేక'మను గ్రంధమును రచించుచున్నాఁడు.

వివరణము:— ధ్వన్యాలోకమున నానందవర్ధనుఁడు- "కావ్యమున కాత్మ ధ్వని" యని తెల్పినాఁడు. ఈ ధ్వని యనునది అనేకవిధములుగ నున్నది. ధ్వనిభేదము లన్నియును, ధ్వన్యాలోకమున వివరింపఁబడినవి; ఈ "ధ్వని" యనుదానిని క్రొత్తగా సృష్టింప నక్కఱలేదనియు, ధ్వనిసిద్ధాంత ప్రతిపాదనకుఁ బూర్వమే, తర్కశాస్త్రమునందుఁ బ్రసిద్ధమైయున్న "అనుమానము"నందే యిది యంతర్భావము నొందుననియు మహిమభట్టు సిద్ధాంతము. ఈ సిద్ధాంతమును నిరూపించుటకే యీ గ్రంథము ప్రారంభింపఁబడినది.

అనుమానము:— ఇది తర్కశాస్త్రప్రసిద్ధము. పొగను (వ్యాప్యమును) జూచి, ఇచట నగ్ని (వ్యాపకము) ఉన్నదని నిశ్చయించుట యనుమాన మని సాధారణముగ మనము తెలిసికొనవచ్చును, (వ్యాప్య దర్శనముచే వ్యాపకనిశ్చయము సేయుట—లేక అనుమితికి సాధనమైన వ్యాప్తిజ్ఞానముకూడ ననుమాన మగును.

అన్నివిధములైన ధ్వనియు ననుమానమునందే యంతర్భావము నందు నముటచే, ఏవిధమైన ధ్వనికి ననుమానముకంటె విలక్షణముగా, అస్తిత్వము లేదని తెలియవలెను.

ప్రకాశింపఁజేయుట:— ఇంతకుఁ బూర్వమే సిద్ధమై, కప్పడక యున్న వస్తువు నిపు డందఱకును దెలియునట్లు ప్రకటించుటను

ప్రకాశింపఁజేయుట యని యందుము—ధ్వని యనునది అనుమానము తో గతార్థమగుట, అనుమానమునం దంతర్భావము నందుట యను నది, ఇంతకుఁబూర్వము సిద్ధమే. మహిమభట్టు క్రొత్తగా దాని నంతర్భ వింపఁజేయుట లేదు. కాని, యిదివఱ కావిషయము నెవరును గన్గొన లేదు. అందుచే మహిమభట్టావిషయమును బ్రకటనచేసి, ధ్వనికిని, అనుమానమునకును భేదము లేదని నిరూపించుచున్నాఁడు.

వ్యక్తివివేకము:— మహిమభట్టు వ్రాసియనున్న గ్రంథముపేరు వ్యక్తివివేకము. వ్యజ్యతే అర్థో అనయా ఇతి వ్యక్తిః— అర్థము దేనిచేఁ బ్రకాశితమగునో అది "వ్యక్తి" యగును. అనఁగా వ్యంజనా' వ్యాపారమని తెలియ నగును. ఆ వ్యంజనయొక్క వివేకము, అనఁగా విచారణ- వ్యక్తివివేకము. ఆ వ్యంజనా విభేదముల నన్నిటిని బరిశీలించి, అవి యన్నియు, ననుమానముతో గతార్థ మగునని నిరూపించుటయే యీ గ్రంథముయొక్క తాత్పర్యము.

పరావాక్కు:— శబ్దము నాల్గువిధములు. పరా, పశ్యన్తీ, మధ్య మా, వైఖరులు; ఇందు పరావాక్కు, బ్రహ్మస్వరూపమని శబ్దబ్రహ్మ వాదుల యభిప్రాయము. ఆ శబ్దబ్రహ్మమునకు మహిమభట్టు గ్రంథా దిని నమస్కరించుచున్నాఁడు. శబ్దశక్తిని విచారించుటకే యీ గ్రంథము ప్రస్తుతమైనది. అట్టిచో శబ్దబ్రహ్మకు నమస్కరించుట యెంతయు నుచి తముగ నున్నది.

యుక్తో యమాత్మ సదృశాన్ ప్రతి మే ప్రయత్నః
నాస్త్యేవ తజ్జగతి సర్వమనోహరం యత్,
♦ కేచి జ్జ్వలన్తి, వికస న్త్యపరే, నిమీల
న్త్యన్యే, యదభ్యుదయభాజి జగత్ప్రదీపే.

ఈ గ్రంథ మెవరి న ద్దేశించి వ్రాయఁబడినది? అను ప్రశ్నమునకు సమాధానముగా నీ విషయమును దెల్పుచున్నాఁడు.

---

♦ ఇచ్చట జ్వలన్తి—మండును; కోపపడుదురు.
వికసన్తి—వికాసమునొందును లేక విచ్చును; ప్రసన్నులగుదురు.
నిమీలన్తి—మూసికొనును: దుఃఖమునొందుదురు.
అని రెండర్థములను తెలియవలెను.

నాతో సదృశులైనవారికొఱకు (నైయాయికుల కొఱకు) ఈ ప్రయత్నము చేయుచున్నాను. ఇతరుల కీకృతి ఇష్టము కాకపో వచ్చును. అంతమాత్రమున దోషమేమియును లేదు. ఈ ప్రపంచమున సర్వమనోహరమైన వస్తు వేదియును లేదు. దృష్టాంతమున కీవిషయమును బరిశీలింప వచ్చును. జగత్ప్రదీపమగు సూర్యుఁ డుదయించి నపుడు కొన్ని జ్వలించును. (సూర్యకాంతమణులు జ్వలించును) కొన్ని వికసించును (పద్మములు) మఱికొన్ని ముకుళితములగును. (కలువలు) ఇది లోక దృష్టమే. అటులే ధ్వని సిద్ధాంతవిషయమునందలి భ్రమను పోఁద్రోలి విశేషజ్ఞానము నిచ్చు నా వ్యక్తివివేకగ్రంథము పైకివచ్చినంతనే, నా మతముతో నేకీభవింపనివారు మండిపడవచ్చును (కోపపడవచ్చును). సుహృదులైనవారు ప్రసన్నులు కావచ్చును. మఱికొంతమంది దుఃఖ ము నందవచ్చును. కావున, నాయీ రచన యందఱకును అభీష్టము కాకున్నను నాకు ఖేదము కలుగదు.

ఇహ సమ్ప్రతిపత్తితోఽన్యథా వా
ధ్వనికారస్య వచో వివేచనం నః,
నియతం యశసే ప్రపత్స్యతే య
న్మహతాం సంస్తవ ఏవ గౌరవాయ.

ఈ నా రచనయందు, ధ్వనికారుల మతమును నే నంగీకరించినను, ఖండించినను, ఆతని వాక్యవిమర్శనమే, నాకుఁ గీర్తిని గల్పించును. ఏలన, గొప్పవారియొక్క నామోచ్చారణము చేయుటయే గౌరవము నిచ్చును. వారి రచనను బరిశీలించునపు డిఁకఁ జెప్పవలయునా ?

సహసా యశోఽభిసర్తుం సముద్యతాదృష్టదర్పణా మమ ధీః,
స్వాలంకారవికల్పప్రకల్పనే వేత్తి కథ మివావద్యమ్.

"హృదయదర్పణ"మను గ్రంథమునం దింతకుఁబూర్వమే ధ్వని కారుని మతము ఖండితమైనది. ఆ గ్రంథమును జూడకయే, వేగిరముగఁ

గీర్తి నభిసరింప నెంచిన నాబుద్ధి, ఈ నారచనయందలి దోషముల నెట్లు తెలిసికొనఁగలదు ♦

ధ్వనివర్త్మన్యతిగహనే స్ఖలితం వాణ్యాః పదేపదే సులభమ్
రభసేన యత్ప్రవృత్తా ప్రకాశకం చన్ద్రికాద్యదృష్ట్వైవ.

ధ్వనిమార్గ మతిగహనమైనది. ఈ మార్గమునఁ బ్రకాశము నిచ్చు, చంద్రిక (ధ్వన్యాలోకవ్యాఖ్యానము) వెన్నెల అని రెండర్థములు) మొదలగువానిని జూడకయే, తొందరపాటున నుపక్రమించిన, నావాణి వాక్కు ప్రతిపదము నందును సులభముగనే స్ఖలితము నంద వచ్చును *

---

♦ ఇచట శ్లేషబలమున మఱియొక యర్థము స్ఫురించుచున్నది.

ఒక అభిసారికానాయిక తన ప్రియునొకచో నొకని యమిత కాలమునకుఁ గలియుదు నని తెల్పినది కాని విలంబమైనది ఇపుడైనఁ దొందరగా వెళ్లవలయునని యత్నించుచున్నది. అతొందరపాటులో, అద్దము చూడకయే నగలతోఁ దనశరీరము నలంకరించినది—ఆనగలు సరిగనున్నవో లేవో యామెకుఁ దెలియు టెట్లు? —

శ్లేష—దర్పణము—అద్దము; హృదయ దర్పణమను గ్రంథము.

అభిసరణము—ప్రియుని గలియుటకై వెళ్లుట.

స్వాలంకారవికల్పప్రకల్పనము—1. తనయలంకారములను సరిగా నుంచుకొనుట,

2. వ్యక్తివివేకమునందలి సిద్ధాంతములను సమంజసములుగఁ బ్రతిపాదించుట,

* పైశ్లోకమున—బుద్ధి(ధీః) యందు అభిసారికాత్వవ్యవహారము గోచరించినది, ఇట వాణి (వాక్కు) యందు అభిసారికాత్వవ్యవహారము స్ఫురించుచున్నది. వెన్నెల లేకయే, చీకటియందు, వెళ్లుచు అడుగడుగున కాలు జారిపడుచున్న యభిసారిక యిచట వ్యంగ్యము—విశేషణములు మార్గమునకును ధ్వనిగ్రంథమునకును రెండింటికి నన్వయించును.

అతిగహనము—1. అనేక ప్రమేయములచే (శాస్త్రీయవిషయములచే) నతి కష్టమైనది. చీకటితో నావృతమైనది.

స్ఖలితము—1. తప్పు 2. కాలుజారిపడుట,

చంద్రిక—1. చంద్రికయను ధ్వన్యాలోకవ్యాఖ్యానము 2. వెన్నెల.

కిన్తు తదవధీర్యార్యైః గుణలేశే సతత మవహితై ర్భావ్యమ్
పరిపవనవదథవా తే జాత్యైవ న శిక్షితా స్తుషగ్రహణమ్.

కాని, ఆర్యులైనవారు, దోషములను జూడక, ఇందుఁగల గుణలేశమునందే శ్రద్ధాళువులై యుండవలయును. అయినను నే నీవిషయము చెప్పనక్కఱయే లేదు. చేట మంచి గింజలను గ్రహించి యూఁకను వదలివేయును. అటులే యార్యులైనవారు సహజముగనే దోషములను ద్రోసివేసి, గుణములనే గ్రహింతురు.

## ధ్వని లక్షణము.

ముందు ధ్వనిలక్షణమును దెలిసికొనవలయును. ధ్వనికారుఁడే ధ్వని కీలక్షణముఁ జెప్పినాఁడు.

యత్రార్థశ్శబ్దో వా తమర్థ ముపసర్జనీ కృతస్వార్థౌ
వ్యఙ్క్తః కావ్యవిశేష స్స ధ్వనిరితి సూరిభిః కథితః

ఏ కావ్యమున నర్థముకాని శబ్దముకాని, ఉపసర్జనీకృతస్వార్థములై, ప్రతీయమానార్థము నభివ్యక్తి సేయునో, యాకావ్యవిశేషము "ధ్వని" యని పండితులచేఁ జెప్పఁబడినది ♦

---

♦ 1, ధ్వనికర్తభావమిది 1. వాచ్యార్థము, ప్రతీయమానార్థము నభివ్యక్తి సేయునప్పుడు, తా నప్రధానమైయుండి, ప్రతీయమానార్థమునకే, ప్రాధాన్యము నిచ్చును—అటులే శబ్దము తనచే వాచ్యమగు నర్థము నప్రధానముగాఁ జేసికొని, ప్రతీయమానార్థస్ఫురణను గలుగఁజేయును.

"ఉపసర్జనీకృత స్వార్థౌ" అను పదమున కిదియే అర్థము—;

2. పైలక్షణశ్లోకమునకుఁ బ్రతిపదార్థమిది—

యత్ర=ఏ, కావ్యమునందు, అర్థః వా శబ్దః, వా=అర్థముకాని శబ్దముకాని, ఉపసర్జనీకృత స్వార్థౌ=వాచ్యార్థము తానప్రధానమై యుండినను, శబ్దము తన వాచ్యార్థమున ప్రధానముగాఁ జేసికొనినను, తమ్=అప్రతీయమానార్థమును (వ్యఙ్గ్యార్థమును), వ్యఙ్క్తః=వ్యఙ్గ్యముగ చేయుచున్నవో (ద్వివచనము) సః కావ్యవిశేషః=ఆకావ్యవిశేషము, ధ్వనిః ఇతి=ధ్వనియని, సూరిభిః=పండితులచేత, కథితః=చెప్పఁబడినది.

3. వ్యఙ్క్తః= వ్యంగ్యముచేయుచున్నవి.— ఇదిద్వివచనము — దీనిననుసరించి యొక విషయము తెలియుచున్నది — శబ్దముతోఁగలిసిన అర్థము, అర్థముతోఁగలిసిన శబ్దమును, ప్రతీయమానార్థము నభివ్యంగముసేయును — కేవల శబ్దముకాని కేవలమర్థము కాని వ్యంగ్యార్థప్రతీతిని గలుగఁజేయవు. శబ్దార్థములు రెండును గలిసియే వ్యంగ్యార్థప్రతీతిని జేయును. అందుచేతనే 'వ్యఙ్క్తః' అని ద్వివచన ముపయోగింపఁబడినది

4. అర్థోవా, శబ్దోవా= "వా" శబ్దమునకు సామాన్యముగ వికల్పమర్థము-
"శిరఃశ్వా, కాకో వా ద్రుపదతనయో వా పరిమృశేత్"॥

శిరసును, కుక్కగాని, కాకిగాని ద్రుపదతనయుఁడుగాని స్పృశించుఁగాక.

అనుచోట వా శబ్దమునకు కేవలము వికల్ప మర్థము, పైవారిలోనే యొకరైనను స్పృశింపవచ్చు ననియే అర్థమువచ్చును అందుచేతనే "పరిమృశేత్" అని ఏకవచన ముపయుక్తమైనది అందఱును కలిసి స్పృశింతురను నర్థమిందులేదు. కావుననే బహువచనము ప్రయుక్తముకాలేదు. — ఈరీతిననుసరించియే "అర్థోవా శబ్దోవా" అనుచోట, గూడ వ్యాఖ్యానించితిమేని, అర్థమొక్కటియేగాని, శబ్దమొకటియేగాని వ్యంగ్యార్థమును వ్యంగముచేయును, అని యర్థముచెప్పవలసి వచ్చును. అపుడు క్రియ వ్యఙ్క్తః అని ద్వివచనమువందు కాక, వ్యనక్తి అనియేకవచనమున నుండవలసి వచ్చును — కానియిట్లు వ్యాఖ్యానించుట మూలకారుని యభిప్రాయమునకు భిన్నము. శబ్దసాహాయ్యములేని అర్థముకాని, అర్థసహాయ్యములేని శబ్దముగాని యొంటరిగ ప్రతీయమానార్థము నభివ్యక్తిచేయు ననుట ధ్వనికర్తకు సమ్మతమైన విషయముగాదు— అందుచేత నిచట "వా" శబ్దము "అభివ్యక్తిసేయుట" యనుక్రియయందు శబ్దమునకును, అర్థమునకునుగల కర్తృత్వమునందు వికల్పమును బోధింపదు. అనగా అభివ్యంగము చేయుటయను క్రియకొకప్పుడు, శబ్దము, మఱియొకప్పుడర్థమును కర్తయగునని తెల్పదు. మఱిమన, అభివ్యక్తి చేయుటలో శబ్దార్థములకుఁగల ప్రాధాన్యమునందు, వికల్పతను "వా" శబ్దముబోధించును, శబ్దము ప్రధానముగానుండిగాని, అర్థము ప్రధానముగానుండిగాని అభివ్యక్తిచేయును, అనితెల్పును. అపుడభివ్యక్తి చేయుటలో శబ్దార్థములకుఁ గలప్రాధాన్యము నకే వికల్పము.—శబ్దము ప్రధానముగ నున్నను, అర్థముగూడ నప్రధానముగ నైననుండి వ్యంగార్థమును స్ఫురింపఁజేయును, అటులేయర్థము ప్రాధాన్యము వహించినపుడుగూడ శబ్దమున కప్రధానముగనైనఁగర్తృత్వముపోలేదు. ఈవిధము ప్రధానముగనైనను, శబ్దార్థములురెండును గలిసి అభివ్యక్తి క్రియయందు కర్తలే యగుచుండుట ద్వివచనము ఉపపన్నమే యగుచున్నది. వాశబ్దము కేవలశబ్దార్థకర్తృత్వగత వికల్పమును బోధింపదని తెలియవలెను.

5. కావ్యవిశేషః— కావ్యంచ, తద్విశేషశ్చ అసౌకావ్య విశేషః—అని కర్మధారయ సమాసమును జెప్పవచ్చును. అపుడు శాస్త్రాదులకంటె విలక్షణమైన ఈకావ్యము—అనునర్థము వచ్చును.

కావ్యస్య విశేషః—అను షష్ఠీసమాసమును చెప్పుకొనవచ్చును.— కావ్యము యొక్క విశేషము అనునపుడు విశేషశబ్దమునకు 'ఆత్మ' యని యర్థము చెప్పుకొనవలయును.— కావ్యమున కాత్మయగునది—ధ్వని—అని తాత్పర్యము వచ్చును.

కేవలము 'విశేషః' అను పదమును ప్రయోగింపక కావ్యవిశేషః, అని కావ్యశబ్దమును గ్రహించుటలో విశేషము కలదు. గుణాలంకారయుతములగు శబ్దార్థముల నుండి సిద్ధించినపుడె, ఈప్రతీయమానార్థమునకు ధ్వనియని పేరుగల్గును. లేనపుడీ ధ్వని వ్యవహారము కలుగదు. లోకములోఁగూడఁ గొన్నివాక్యములు వినినచో వాచ్యేతరమైన యొక యర్థము స్ఫురించుచుండును-ఉదాహరణమునకు దేవదత్తుఁడు పగలు భోజనము చేయుటలేదు, కాని బలిసియున్నాఁడు. అనువాక్యమును విన్నవారికి, వెంటనే అతఁడు రాత్రిభోజనము చేయుచున్నాఁడను నర్థము. స్ఫురించును. దీనినే శ్రుతార్థాపత్తియందురు, భోజనముచేయనిచో బలిసియుండుట కుదురదు కావునను దేవదత్తుఁడు బలిసియుండుటచేతను, రాత్రిపూట తప్పక తినియుండవలెనను విషయము అర్థవశమున సిద్ధించుచున్నది.— ఇచట నీప్రతీయమానార్థమును ధ్వనియని పిలువము. పిలువఁగూడదు. ఈవిషయమును దెలుపుటకే, "కావ్యః" అను పద మువాత్తమైనది.

సః = అది-కావ్యవిశేషమైన అది, ధ్వని ఆకావ్యవిశేషము ధ్వని యనునపుడు "అది" యను దానికర్థమేమి? కావ్యమున, శబ్దము, వాచ్యార్థము, వ్యంగ్యార్థము, శబ్దార్థవ్యాపారము, నను నాల్గున్నవిగదా యని ప్రశ్న రావచ్చును. ఇటనాల్గును ధ్వని శబ్దవాచ్యములు కావచ్చును. 'ధ్వనతీతిధ్వనిః'—అని వాచ్యార్థమునకును శబ్దమునకును వర్తించునపుడును, "ధ్వన్యతే ఇతి" అని వ్యంగ్యార్థపరముగను, 'శబ్దార్థయోఃధ్వననం ధ్వనిః' అని వ్యాపారపరముగను, వ్యుత్పత్తిని జెప్పుకొనవలయును. కాని యిట ధ్వని శబ్ద మీనాల్గిటి యొక్క సముదాయమైన కావ్యరూపమునే ప్రధానముగఁదెల్పును.

---

ఆలోచించినచో నీలక్షణము "అనుమానమునకే" కుదురును. మఱి దేనికిని గుదురదు.

ధ్వని నుద్దేశించి చెప్పిన యీ లక్షణమునం దీదోషములు కలవు.

1. "అర్థ ముపసర్జనీకృతాత్మా" అని చెప్ప నక్కఱయే లేదు. "ఇచట పొగ కన్పడుచుండుటచే నగ్నియున్నది" అనునపుడు, "అగ్నియున్నదని సాధించుటకొఱకు హేతువుగా పొగను గ్రహించినాము. ఈ "పొగ" యనునది, ఎప్పుడు నుపసర్జనమే యగును. దానికిఁ బ్రాధాన్య ముండనే యుండదు. ఈ విధముగనే ప్రతీయమానార్థమును వ్యంగ్యముచేయుటకై యున్న వాచ్యార్థ మెప్పుడు నుపసర్జనమే యగును. (అప్రధానమే యగును) దానికి ప్రాధాన్య ముండుట యెట్లు?

"మఱియొక వస్తువుయొక్క సిద్ధికొఱకు హేతువుగా గ్రహింపఁబడుట
యే యిటువంటి యప్రధానవస్తువులకు లక్షణము. (ఈ అప్రధానవస్తు
వునే- గుణము- ఉపసర్జనము అని యందురు) దానికి లక్షణమే యది
యైనపుడు తిరిగి "అప్రధానమై" అని చెప్పనేల? "నీలోత్పలము"
నల్లకలువ- అని చెప్పినా మనుకొనఁడు. ఎఱ్ఱకలువలు కూడ నుండుటచే,
ఎఱ్ఱ కలువలను గ్రహింతుమేమో యని "నల్లకలువలను తెమ్ము" అన్న
వాక్యము సార్థకమగును. అట్లుగాక "ఉష్ణముగా నున్న యగ్నిని తీసి
కొనిరమ్ము" అని యెవరైనఁ జెప్పుదురా?

అటులే ప్రతీయమానార్థసిద్ధికొఱకున్న వాచ్యార్థ మెప్పుడు
నుపసర్జనమే యగును. అట్టిచో "అర్థ ముపసర్జనీకృతాత్మమై" యని
చెప్ప నక్కఱ యేమి?

ఆక్షేపము:—"సమాసోక్తి" యను నలంకారమునందు వ్యంగ్యా
ర్థమునకుఁ బ్రాధాన్యము లేదు. వాచ్యార్థమునకే ప్రాధాన్యము కలదు.
అందువలననే సమాసోక్త్యలంకారము గుణీభూతవ్యంగ్యమని వ్యవహరిం
చుచున్నాము. "అర్థ ముపసర్జనీకృతాత్మమై" అని యనినచో, సమా
సోక్త్యలంకారముకూడ "వ్యంగ్యము, లేక ధ్వనికావ్యమున" కుదా
హృతి కావలసివచ్చును. అట్టి యాపత్తిని వారించుటకై యీ పద
ముపయుక్తమైనది. కావున నిందు దోషమేమి?

సమాధానము:—సత్యమే- సమాసోక్త్యలంకారమున వాచ్యార్థ
మునకే ప్రాధాన్యము కలదు. కాని యీప్రాధాన్యముయొక్క స్వరూ
పమును మీరు తెలియుట లేదు. ఇచట వాచ్యార్థము దేనికంటె ప్రధా
నమై యున్నది? ప్రతీయమానార్థముకంటె కాదు. ప్రకరణము ననుస
రించియే వాచ్యార్థము ప్రధానమై యున్నది. అనఁగా నిట వాచ్యార్థము
ప్రస్తుతమునకు సంబంధించినదై యుండును. వ్యంగ్యార్థ మప్రస్తుతమై
యుండును. అందువలననే యీ చోటిలో వాచ్యార్థమునకు ప్రాముఖ్యము కల్గి
నదే కాని, ప్రతీయమానార్థముకంటె వాచ్యార్థము ప్రధానమైనదని
తాత్పర్యము కాదు. ఉదాహరణము చూడుడు.

* ఉపోఢరాగేణ విలోలతారకం
తథాగృహీతం శశినా నిశాముఖమ్
యథా సమస్తం తిమిరాంశుకం తయా
పురోఽపి రాగాద్గలితం నలక్షితమ్.

"అతిశయమైన రాగమును ధరించిన శశాంకుఁడు విలోలతారకమైన నిశాముఖము నెంతయో వేగముగ గ్రహించినాఁడు. ఆ వేగతీవ్రత వలన సాంధ్యరాగానంతరము, తనముందే జాఱిపోయిన తిమిరాంశుకమునుగూడ రాత్రి చూడనే చూడలేదు."

ఇచటఁ బ్రస్తుతమునకు సంబంధించిన యర్థమిది.

సంధ్యాకాలమున నెఱుపుగనున్న చంద్రుఁడు, చంచలముగనున్న నక్షత్రములు గల రాత్రి నొక్కసారిగఁ బ్రకాశింపఁజేసినాఁడు. అట్లు తటాలున చంద్రోదయమగుటచే ప్రదోషసమయ మెప్పుడు వచ్చినదో, ఎపుడు పోయినదో గూడ లోకులకుఁ దెలియలేదు. ఇది వాచ్యార్థము.

కాని యిచట "నిశా" యను స్త్రీలింగపదము, "శశీ" యను పుంలింగపదముల మహిమచేతను, రాగము, ముఖము, గలితము విలోలతారకము, తిమిరాంశుకము. అను పదములకు రెండర్థములుండుటచేతను, మనకు మఱియొక యర్థము స్ఫురించుచున్నది. అది యప్రస్తుతమే కాని స్ఫురించుచున్నది. ఒక నాయికానాయక వ్యవహార మిందుఁ గోచరించుచున్నది. ఇదియే యిట వ్యంగ్యార్థము.

---

* ఉపోఢరాగేణ=అతిశయమైన రాగమును (ప్రేమను) ధరించిన,శశినా = చంద్రునిచేత (ఉపనాయకునిచే నని గమ్యము) విలోలతారకం = చంచలమైన నక్షత్రములుగల (చంచలమైన కనుగ్రుడ్లుకల) నిశాముఖం = రాత్రియొక్క ప్రారంభము (నాయికయొక్క ముఖము) తథాగృహీతమ్ = ఆవిధముగా గ్రహింపఁబడినది- అనఁగాఁబ్రకాశింపచేయఁబడినది —(ముద్దిడుట కుపక్రమించినాఁడు)

♦ యథా = ఎట్లనఁగా, పురః = ముందు, అనఁగా తూర్పుదిక్కున (తనముందు) రాగాత్ = సంధ్యాకాలపు, ఎఱుపురంగుతరువాత, (ప్రేమవలన) తయా = రాత్రిచేత (నాయికచేత) సమస్తం = అంతయు, తిమిరాంశుకం = చీకటియనెడి వస్త్రము (నల్లనివస్త్రము) గలితమపి = పోయినను (జాఱిపోయినను) నలక్షితం = చూడఁబడలేదు—

ఉపనాయకుఁ డొకఁడు ప్రేమభరమున నాయికను ముద్దిడు కొనుటకై తటాలున నామె ముఖమును గ్రహించినాఁడు. ప్రేమవశమున నామెయు, మైమఱచినది. తన వస్త్రము జాఱిపోయిన విషయమునైనను దెలిసికొనలేకపోయినది. ఇది వ్యంగ్యార్థము. నిజమున కిది ప్రస్తుతమగు సంధ్యాసమయవర్ణనతో సంబంధించినది కాదు. కాని నిశాశశాంకులయందుఁ గవి, నాయికానాయక వ్యవహారము నారోపించి, చమత్కృతిని చూపినాఁడు. నిశాశశాంకుల వ్యవహారమే యీ శ్లోకమునకుఁ బ్రధాన తాత్పర్యము. కాని కేవల నిశాశశాంకులు గాదు. సమారోపిత నాయికానాయక వ్యవహారముగల నిశాశశాంకులే ఈ శ్లోకమున వర్ణితులైనారు. కావుననే, ప్రతీయమానార్థముతోఁ గలిసియున్న వాచ్యార్థమే ఇచట ప్రధానముగ భాసించుచున్నది.

ఇంతవఱకుఁ బై శ్లోకమున కర్థమును తెలిసికొనినాము. ఇఁక నిచట విషయ మిది. ఇచట నిశాశశాంకవిషయకమైన వాచ్యార్థము ప్రస్తుత సందర్భమునకు తగియుండుటచేఁ బ్రధానమైనది. కాని, "ప్రతీయమానార్థమగు నాయికానాయక వ్యవహారమును" దృష్టి నుంచుకొని నపుడీ వాచ్యార్థము, దానికి నుపసర్జనమే (అప్రధానమే) యైనది గదా. అనఁగా, ప్రతీయమానార్థమును సాధించుట కిచ్చట వాచ్యార్థము సాధనమే యైనది. సాధ్యమునకు సాధనమెపుడును నుపసర్జనమే యగును. అందుచే వాచ్యార్థమున కిచటఁగూడ నప్రాధాన్యమేగాని ప్రాధాన్యము లేనేలేదు. అందుచే సమాసోక్త్యాద్యలంకారములయందు ధ్వని లక్షణము వర్తింపకుండఁ జేయుటకై, ధ్వని లక్షణమున "అర్థ ముపసర్జనీకృతాత్మమై" యని యన నక్కఱలేదు.

ఆక్షేపము:—పై వాదము సమంజసము కాదు. ఇది ప్రధానము, ఇది అప్రధానము అనుటకు ఆధారము, ప్రకరణము (సందర్భము) గాదు. మఱే మనఁగా "చారుత్వము"- చారుత్వమున కేది కారణమో అది ప్రధానము. ప్రస్తుతము సమాసోక్త్యలంకారమున వ్యంగ్యార్థము కంటె వాచ్యార్థము ఎక్కువ సుందరముగ నుండుటచే నిదియే ప్రధానమని మే మనుచున్నాము. అందుచే నిట వాచ్యార్థమున కప్రధానత కుదురుట యెట్లు!

సమాధానము:—ఒకవేళ నిట వాచ్యార్థమునకు ప్రాధాన్యము లేదని చెప్పుకొన్నను, "అర్థ ముపసర్జనీకృతాత్మనౌ" యనుట నిష్ప్రయోజనమే- ఏలన, గుణీభూతవ్యంగ్యకావ్యమునందును వాచ్యార్థమునకే కాక, ఒకప్పుడు వ్యంగ్యార్థమునందుఁగూడ చారుత్వాతిశయము కన్పడుచున్నదని మేము కావ్యవైశిష్ట్యనిరాకరణ ప్రస్తావమున నిరూపింపఁబోవుచున్నాము. అందుచే నెటుచూచినను ఈ విశేషణము నిష్ప్రయోజనమే యని సిద్ధాంతము చేయుచున్నాము. ♦

2. యత్రార్థః శబ్దోవా- అనుచో, "శబ్దః" అను పదప్రయోగము కూడ వ్యర్థమే- తనకుఁగల యర్థమును తెల్పుట యొకటియే, శబ్దమునకుఁగల వ్యాపారము. వేఱొక వ్యాపారము లేనేలేదు. వస్తువును ప్రకాశింపఁజేయుట యను నదొకటియే దీపమునకుఁ గల వ్యాపారమైనట్లే, అజ్ఞాతజ్ఞాపన మొకటియే శబ్దమునకుఁగల వ్యాపారము. తన అర్థమును దా నుపసర్జనముగఁ జేసికొనుటయను వేఱొక వ్యాపారము శబ్దమునకు లేనేలేదు. శబ్దము తన యర్థము నుపసర్జనముగఁ జేయుట యనునది, అనుకరణస్థలమునందు మాత్రమే కన్పడును.

ఉదా:— తం కర్ణమూలమాగత్య రామే శ్రీః న్యస్యతామితి
కైకేయీశంకయేవాహ పలితచ్ఛద్మనా జరా —
(రఘువంశము 12-౨)

♦ ఇట్లు తనవాదమునంతయుఁ జెప్పినతరువాత, నీగ్రంథకర్త, తనవాదమునంతయు సూత్రప్రాయముగఁ దెల్పుశ్లోకము నొకదానిని వ్రాయును. దీనిని సంగ్రహశ్లోకమందురు ఇందులోఁగూడఁబూర్వోక్తమైన వాదమేయుండుటచే, ఈసంగ్రహశ్లోకములకుఁ బ్రత్యేకముగఁ దెనుఁగువ్యాఖ్య వ్రాయుట వ్యర్థమనితలఁచి, మూలమున వీని నిచ్చుటలేను. అయినను, ప్రతివాదాంతమునను, పాఠకులసౌకర్యముకొఱకై, పుటల కడుగుభాగమున వానినిగూడ నిచ్చుచున్నాను. అవసరమైనపుడుమాత్ర మర్థము వ్రాయఁబడును.—ఈవాదాంతమునందలి సంగ్రహశ్లోక మిది—

"ఉక్తం గుణీకృతాత్మత్వం యదర్థస్య విశేషణమ్,
గమకత్వాన్న తత్ తస్య యుక్తమవ్యభిచారతః

తా. అర్థమునకు, ఉపసర్జనీకృతాత్మమైన అను విశేషణము, వ్యర్థము. ఏలన, అది ప్రతీయమానార్థమునకు సాధనమే యైనపుడు తప్పక ఉపసర్జనమేయగును. ఉపసర్జనము కాకుండుట యనునది లేనపుడీ విశేషణము వలనఁబ్రయోజనమేమి ?—

తా. దశరథుఁడు ముసలివాఁడైనాఁడు. చెవిదగ్గఱ వెండ్రుకలు కూడ నరసినవి. వెండ్రుకలు నరయుటయను నెపమున, ముసలితనము, కైకేయి వినిపోవునే మోయను భయముననో యనునట్లు, దశరథుని చెవిలో రామునకు రాజ్యపట్టాభిషేకము చేయుమని చెప్పినది.

శ్లోకమునందు "రామే శ్రీః న్యస్యతాం" అనుపద సమూహము తరువాత ఇతి (=అని) శబ్దమున్నది. ఇట్లుండుటచే నిది అనుకరణశబ్దమని తెలియుచున్నది. ముసలితనము చెప్పిన వాక్యము అనుకార్య శబ్దము, ఆ వాక్యము ఈ శ్లోకమున ననుకరింపఁబడినది. శ్లోకమునందలి "రామే శ్రీః న్యస్యతామ్" అను శబ్దసమూహమునకు, ఆ శబ్దసమూహ స్వరూపమే యర్థము. అనఁగా అనుకార్యశబ్దమే అనుకరణశబ్దమున కర్థమైనది. అనుకరణశబ్దమునకు సామాన్యముగ, మన ముందుననుకొను రామునియందు రాజ్యలక్ష్మి నుంచుము అను నర్థములేదని తెలియవలెను. ఇచ్చట ఈశబ్దమునకు సహజముగఁ గలయర్థము అప్రధానమై శబ్దస్వరూపమే భాసించుచుండుటచే ననుకరణస్థలమునందు మాత్రము, అనుకరణశబ్దము, తన యర్థము నప్రధానముగఁ జేసికొనునని తెలియుచున్నది.

అగుచో నిచ్చట నర్థప్రతీతి కలుగుట యెట్లందురా? అనుకార్యశబ్దమే యర్థమును చెప్పును. అనుకార్యమైన శబ్దములు రెండు విధములు. సార్థకములు, నిరర్థకములు;- ఈ శ్లోకమునందలి యనుకార్యశబ్దమునకు వ్యవహారయోగ్యమైన యర్థము కలదు. అందుచే నిది సార్థకము. పటత్ పటత్ ఇతి—కుహూ కుహూ అని మొదలగు తావులనున్న యనుకార్యశబ్దమున కాశబ్దస్వరూపమే యర్థముకాని, వ్యవహారయోగ్యమైన వేఱొక యర్థము లేదు. అందుచే నివి నిరర్థకానుకార్యశబ్దములగు చున్నవి.

---

♦ జరా = ముసలితనము, పలితచ్ఛద్మనా = వెండ్రుకలు నరయుట అను నెపమున. కైకేయీశంకయా ఇవ = కైకేయి వినిపోవునేమో యను సంశయముచే నాయనట్లు, కర్ణమూలమ్ ఆగత్య = చెవిదగ్గఱకు వచ్చి, "రామే శ్రీః న్యస్యతామ్" = రామునియందు రాజ్యలక్ష్మి నుంచుము. ఇతి = అని. తం దశరథం = ఆదశరథునుద్దేశించి, ఆహ = పలికెను.

ఈ విధముగ ననుకరణస్థలములందు, అనుకార్యమగు శబ్దము నుండియే వ్యవహారయోగ్యమగు నర్థము సిద్ధించుచున్నది కాని, అనుకరణశబ్దమునుండి కాదు. అనుకరణశబ్దమునకుఁ గల యర్థ మప్రధానముగనే యుండునని తేలినది.

అనుకరణేతరశబ్దము తన యర్థము చెప్పునపుడును, అనుకార్య శబ్దము తన యర్థమును జెప్పునపుడును, శబ్దమే యర్థమున కుపసర్జనమగును. అర్థమునకు శబ్దము సాధనమే యగును.

ఇట్లనుకరణేతరస్థలములలో నర్థమును దెల్పుట కొరకే శబ్దముండుటవలన, శబ్ద మెప్పుడును, అర్థమున కుపసర్జనమయియే తీఱును. కాకుండ నుండనే యుండదు. అగునపుడు "శబ్దము తన యర్థము నుపసర్జనముగాఁ జేసికొని" అని ప్రత్యేకముగఁ జెప్పుటవలనఁ గలుగు ప్రయోజనమేమి? ఉదకమును దీసికొని వచ్చుటకై సాధనముగఁ గుండను దీసికొని వచ్చినాము. ఇచట నుదకము ప్రధానము, కుండ యప్రధానము. దీనికి విపరీతముగఁ గుండయే ప్రధానమై, ఉదక మప్రధానముగ నగుట యెప్పుడైనఁ దటస్థించునా? తటస్థింపదు. లేనిచో, ఇది ప్రధానము, ఇది అప్రధానము, అను వ్యవస్థయే కుదురదు. ఈ విధముగ శబ్దమున "కుపసర్జనీకృతార్థత్వము" అను లక్షణ మొకటను సంభవము కాకుండుటచే నిచట నసంభవమను దోషము వచ్చినది.

ఇట నొక యాక్షేపము రావచ్చును- గుణీభూతవ్యంగ్యములయందు, చారుత్వవిషయమున, వ్యంగ్యార్థముకంటె వాచ్యార్థము ప్రధానముగ నుండుటచే, అట్టి స్థలములను వారించుటకై, "అర్థము గుణీకృతాత్మనౌ" అని ప్రయుక్తమైనదని ఇదివఱకే తెల్పితిమి - శబ్దమునకు విషయమునఁ గూడ "ఉపసర్జనీకృతార్థమై" యను విశేషణమవశ్యమే - ప్రతీయమానార్థమును తెల్పుటయందు, శబ్దము తన వాచ్యార్థమును, ఉపసర్జనముగాఁ జేసికొనుటలేదా? - అందుచే నీ రెండు విశేషణములును సార్థకములే కదా—

సమాధానము :—ఒకవేళ, ఇట్లని యంగీకరించినను, - లక్షణమున దోషము పో లేదు. అర్థాన్తరము నభివ్యక్తి సేయుటకై ప్రయుక్త

ముతైన శబ్దార్థములకు 'ఉపసర్జనీకృతస్వార్థత్వము,' మనము చెప్ప కయే సిద్ధించినది - అట్టిచో మనము తిరిగిచెప్పుట పునరుక్తియే యగును.—

ఆక్షేపము:—పార్థుఁడే ధనుర్ధరుఁడు - ఇతరుఁడుకాఁడు - అను వాక్యములలో, 'ఇతరుఁడు కాఁడు' అను వాక్యము, పూర్వవాక్యస్వరూప స్వభావములను దెల్పుట కుపయుక్తమైనట్లే, ఇచటఁగూడ ఈవిశేషణ ములు, స్వరూపమాత్రానువాదఫలములే యని యేలచెప్పఁగూడదు ?

సిద్ధాంతి సమాధానము :— అదియును పునరుక్తియేయగును —

శబ్దమునకు, వాచ్యార్థమును తెల్పు అభిధావ్యాపారముకంటె భిన్నమైన వేఱొక వ్యాపారము లేదని సిద్ధాంతముచేసినాము - ఈసిద్ధాం తము ననుసరించి, ధ్వనికర్త యిచ్చిన - 'సువర్ణపుష్పాం పృధివీం' అను నది సుసంగతము కానే కాదు.

'సువర్ణపుష్పాం పృధివీం చిన్వన్తి పురుషాస్త్రయః
శూరశ్చ కృతవిద్యశ్చ యశ్చజానాతి సేవితుమ్'.

'శూరుఁడు, విద్యానిష్ణాతుఁడు, సేవించుట నెఱిఁగినవాఁడు - అను నీముగ్గురు పురుషులును, భూమిని బంగారు పూవులుపూఁచు దానినిగాఁజేయుదురు' అని తాత్పర్యము - ఇచట భూమి బంగారు పూవులను బూఁచుటయను నర్థ మసంగతముగనున్నది. అందుచే వాచ్యా ర్థమిచట వివక్షితముగాదు లక్షణావ్యాపారము నాశ్రియించి, ఆశూ రాదులు, సులభముగ సంపత్సమృద్ధినొందుదురను నర్థమును దెల్పుచు న్నది. శూరాదుల ప్రాశస్త్యమిట ధ్వనించుచున్నది.

ఈశ్లోకమును, అవివక్షితవాచ్యధ్వని కుదాహరణముగా ధ్వని కర్త యిచ్చినాఁడు. ఇది లక్షణామూలమైన ధ్వనియగును - లక్షణా వ్యాపారమను నదొకటియున్నచో నప్పుడిది సిద్ధించును. అభిధకంటె నితరమైన వ్యాపారమే లేనపు డిఁక లక్షణయనుకారణము,దానినుండి కలి గినధ్వని యనుఫలము నుండుటెట్లు? కావున నిది సహజమైన స్వరూపమే తప్ప, కార్యకారణధర్మముల నాశ్రయించినదే కాని, సిద్ధమై, సుసంగతమై

నదికాదు. అందుచే "సువర్ణపుష్పాం" అను శ్లోకమును వివక్షితవాచ్య ధ్వని కుదాహృతియనుట చెల్లదు.

3. ధ్వనికారుని లక్షణములో, అర్థమును, శబ్దమునుచెప్పినట్లే, శబ్దార్థవ్యాపారరూపమైన యభిధనుగూడఁ జెప్పవలసియున్నది. అట్లు చెప్పకుండుటవలన, అవ్యాప్తియను దోషము కలిగినది. ఈదోషముండుటచే, ధ్వనియున్న స్థలములలోఁగూడ నీలక్షణము కొన్నిచోట్ల పట్టదు. ఉదాహరణమునకు, దీపకాలంకారమునుండి యుపమాలంకారము భాసించుచున్నది. అనఁగా, ఉపమాలంకారము ధ్వనించుచున్నది. - అలంకారములనునవి భంగిభణితులలో, (వక్రోక్తులలో) నొకరూపమే యగుటచే, నవి యభిధాస్వరూపములేయని సిద్ధాంతము. వాచ్యార్థస్వరూపములుగావు. - ప్రస్తుత మభిధను 'యత్రార్థశ్శబ్దోవా' అను లక్షణమునఁ జేర్పకపోవుటచే నభిధారూపములైన యలంకారము లుపసర్జనీకృతస్వార్థములై, వేఱలంకారములను భాసింపఁజేయుచోట ధ్వనిలక్షణము పట్టుటలేదుగదా!

ధ్వనివాది ఆక్షేపము.

"అలంకారాన్తరస్యాపి ప్రతీతౌ యత్ర భాసతే
తత్పరత్వం న వాచ్యస్య నాసౌ మార్గో ధ్వనేర్మతః".

'వేఱొక యలంకారము భాసించుచున్నను, వాచ్యార్థము తత్పరముకానప్పుడది ధ్వనికి విషయముగాదు.' అని ధ్వనికర్త చెప్పినాఁడు. ఇచట, దీపకాలంకారము, ఉపమాలంకారపరముగ లేదు. అందుచే నిట్టిచోట్ల ధ్వని లేదని తేలినది. ఇచ్చట ధ్వనియున్నదని, ధ్వనికర్త యంగీకరించిననాఁడు, మీరు, ధ్వనిలక్షణమిచట పట్టదని దోషమును జూపవచ్చును. ఇపు డాయవకాశమేలేదుగదా!

<u>సిద్ధాంతి:</u>—ఇచట ధ్వనిని నిషేధించుటకు, హేతువు "వాచ్యము వ్యంగ్యపరముగ లేద"నియేగదా! ఆహేతువేకుదురదు. ఇచట నున్న ఉపమానోపమేయభావమును ప్రధానముగ తెల్పుటకే యియ్యే,

శా. బంధూకప్రసవాతిరక్తవదనుఁ బ్రఖ్యాతునిం రామహృ
ద్బంధున్ వాయుతనూభవున్ దలఁచి విద్వత్కోటి మద్వాగ్విభూ
తిం ధాత్రిన్వినుతింప భాగవతమం దేకాదశద్వాదశ
స్కంధంబుల్ దెనిఁగింతుఁ బూర్వకథిత స్కంధానుసారంబునన్. 4

క. మారుతసుతుఁ డట కృతిపతి
పారీణత భాగవతము పలికెడి దట యీ
సారస్య మిచట గల్గఁగ
వేఱొక మార్గమునఁ బోవు వెఱ్ఱియుఁ గలఁడే. 5

క. శ్రీ రాఘవపదసేవా
పారాయణ భక్తలోక బహుళాపన్ని
స్తారకరజనీచరసం
హారాధిక జయసనాథ హనుమన్నాథా! 6

వ. నారాయణ చరణకమల ధ్యానామృతపాన పరవశులగు శౌనకాది
మునివరులకు సకలవేద వేదాంత పురాణేతిహాస కథావ్యాఖ్యానవైఖరీ
సమేతుం డగు సూతుం డిట్లనియె; నట్లు పరీక్షిన్నరేంద్రునకు శుక
యోగీంద్రుం డిట్లనియె. 7

క. జననవ్యాధుల కౌషధ
మనయంబును గర్మబంధహరణము తిరమై
వినుము నృపాలక! హరికథ
వినిపించెదఁ గర్ణములకు వేడ్క దలిర్పన్. 8

సీ. అంతట శ్రీకృష్ణుఁ డధికసైన్యముఁ గూడి
సకలరాక్షస బలక్షయముచేసి
హర్షంబుతోడుత నఖిలభూభారంబు
మానిచి సురలు సమ్మతమునొంద
దుర్ద్యూత హేళనాదులు నిమిత్తముచేసి
పాండవకురుభూమిపాలబలము
లను జంపి నందాదులకును సంతోషంబు
గావించి లోకరక్షణముచేసి

యంతలోపల నిజభక్తులైన యాద
వుల సమూహంబు చెలరేఁగి పొదవఁజూచి
ఋషుల శాపంబు దలపోసి రోషమంది
తద్వినాశము సేయంగ దలఁచి యపుడు. 9

మ. విదితుండై సకలామరుల్ వొగడ నుర్వీభారమున్ మాన్చిదు
ర్మదసంయుక్త వసుంధరాధిపతులన్ మర్దించి కంసాదులన్
దుదముట్టన్ వధియించి కృష్ణుఁ డతిసంతుష్టాత్ముఁడై యున్నచో
యదుసైన్యంబులు భూమిలోనను నసహ్యం బయ్యె నత్యుగ్రమై. 10

వ. ఇవ్విధంబున యశోదానందనుండు పూతన, కేశి, ప్రలంబ, తృణావర్త, శకట, ధేనుక, వత్స, ముష్టిక, చాణూర, కంస, సాల్వ, శిశుపాల దంతవక్త్రాదులం బరిమార్చి దుర్ద్యూతనిమిత్తంబునఁ గురుపాండవసైన్యంబుల నేపణంచి యంత నిజసేవాపరులైన యాదవులబలంబు లుదిలంబులై భూమికి వెక్కసంబులై ప్రక్కటిలుచు వర్తించునెడ వారలం జూచి మనంబున నిట్లనియె.

గీ. మత్సమర్పిత శక్తిచే మలయుఁ గాన
నన్యపరిభవమెఱుఁగ దీయదుబలంబు
వీరిఁ బరిమార్ప నేఁదక్క వేఱె మఱొక
దైవ మోపునె త్రిభువనాంతరములందు. 12

క. అని విప్రశాపమూలం
బున యాదవబలము నణఁచి భూభారము మా
న్చిన మీఁదఁ బరమపదమును
జనియెన్ వసుదేవసుతుఁడు సంరంభమునన్. 13

వ. అని పలికిన మునివరునకు రాజవరుం డిట్లనియె. 14

సీ. బ్రహ్మణ్యులై జగత్పావనమూర్తులై
వాసుదేవాంఘ్రి సేవాధురీణు
లగువట్టి యాదవులకు నెట్లు భూదేవ
శాపంబు.దగిలె నాశాప మెట్లు

హరి మాన్పలేడయ్యె నఖిలలోకేశ్వరుఁ
డతనికి సమ్మతంబయ్యె నెట్లు
యే మూలమున వచ్చె నీశాపకాలాగ్ని
నేరీతి హతమయ్యె నీబలంబు
నిట్టి వృత్తాంతమంతయు నేర్పడంగ
విమలవాక్ప్రౌఢితోడుత విస్తరించి
శ్రవణపుటయుగ్మమునకు నుత్సాహ మొనవ
నఖిలమునిలోకవంద్య నా కానతిమ్ము. 15

వ. అవి పలికిన నరపాలపుంగవునకు యతిపుంగవుం డిట్లనియె. 16

క. విను భూపాలక యాకథ
వినిపించెద మనములోన వేడుక పుట్టన్
ఘనతర మద్వాగ్విభవం
బునఁ దోఁచినకొలఁది నధికమోదముతోడన్. 17

క. నిరుపమసుందరదేహము
ధరియించి సమస్తకర్మతత్పరుఁడై యా
చరణంబుచేసి ధర్మము
హరి మనమునఁ దలఁచె నణఁప యాదవబలముల్. 18

వ. ఆసమయంబున జటావల్కల జపమాలాదండకమండలు సహితులైన విశ్వామిత్ర, అశిత, కణ్వ, భృగ్వాంగీరస, కశ్యప, వామదేవ, అత్రి, వసిష్ఠ నారదాది మునివరులు స్వేచ్ఛావిహారంబున ద్వారకానగరంబున కరుగుదెంచి, యందు మంజుశింజానమంజీర కీలిత వివిధ రత్నకాంతిచ్ఛటాపుంజ పింజరిత పాదాంబుజాత యుగళుండును ఝణ ఝణత్కార ముఖర రత్న ఘంటికాసమంచిత కటిస్థల విరాజమాన పీతాంబరాలంకృతుండును నానావిధరత్నహార దేదీప్యమాన వక్షస్థల నిత్యనివాస లక్ష్మీసమాలోకన స్మితముఖాంబుజాతుండును అంబుజాత సమానకర్ణకంకణ క్రేంకారసంకుల-దశదిశాభ్యంతరుండును

అభ్యంతరనిలయ చతుర్దశభువన పరిపూర్ణుండును పూర్ణాబ్జమండల స్వచ్ఛకపోలస్థల విలంబమాన మకరకుండల ద్వయదీప్త శ్యామ లలితకంబుకంధరుండును కంధరపోత నికరశ్యామల నిజాకారభాసురుండును సురనికరమౌళిరత్ననానావిధరంజిత పాదాభిరాముండును నిజకిరీట సముల్లసద్గారుత్మతమణి సహస్రద్యుతి పిశంగీకృత నిజాస్థాన ప్రదేశుండును కరుణారస పరిపూర్ణ కటాక్ష వీక్షాసముజ్జ్వలుండును శంఖచక్రగదాసిశార్ఙ్గాద్యుదాయుధ ధరుండును మదనకోటిలావణ్యా దేదీప్యమానుండును నైన యప్పుండరీకాక్షుం గనుంగొని తత్సమర్పితసవిన యార్ఘ్యపాద్యంబు లంగీకరించి హేమాసనసమాసీనులై మునివరులు వాసుదేవ సమ్ముఖంబున నిట్లనిరి. 19

క. దలమయిన కలుషజాతము
డొలఁగును భాగ్యంబులెల్ల దూకొనఁగలిగెన్
ఫలియించెను మాతపములు
ఫలములు నేఁ డంబుజాతపత్త్రశుభాక్షా. 20

చ. కలిగెను నేఁడు భాగ్యములు కంటిమి నీపదపద్మయుగ్మమున్
బొలిసెను పాపసంఘములు పోయె నవిద్య సమస్తయోగి హృ
జ్జలరుహ మధ్యవర్తి వగు శాశ్వతమా నిజమూర్తి నిచ్చటన్
నెలకొని చూడఁగల్గె నిదె నిర్మలమైన విలోచనంబులన్. 21

సీ. ఒకవేళఁ బరమాణువులకన్న మిక్కిలి
సూక్ష్మరూపము దాల్చి సూక్ష్మమగుదు
వొకవేళ విభురూప మొనరించి వేడ్కతో
విశ్వంభరుండవై వెలయుచుందు
వొకవేళ సగుణంబు నొంది రుద్రాదులు
వినుతింపనుందువు విమలచరిత
యొకవేళ నిర్గుణయుక్తమై యోగీంద్ర
మానసంబులయందె కానఁబడుదు

విట్టిరూపంబు వాఁడని యెట్లు నిన్ను
నిశ్చయముతోడఁ దెలియంగ నేరనగునె
వామనాచ్యుత గోవింద వాసుదేవ
నీమహత్త్వము నేము వర్ణింపఁగలమె. 22

సీ. నీనామకీర్తన నిఖిలమర్త్యస్తోమ
పాపతూలాహార్య పవనసఖుఁడు
నీపాద యుగభక్తి నిర్మలకమలాల
యాకర్షణంబున కాశ్రయంబు
నీగుణశ్రవణంబు నిబిడజన్మార్జిత
కర్మపాశచ్ఛేద కర్తరగును
భవదీయసద్భక్త పదసేవ ముక్తికి
బాటయేర్పఱుచు చొప్పరి ముకుంద
సర్వపరిపూర్ణ సర్వేశ సర్వతుల్య
నీ నిజాకార మిట్లని నిర్ణయింప
నెమ్మితోడుత వర్ణింప నిర్జరేంద్ర
హరవిరించాదులకునైన నలవియగునె ? 23

క. శ్రీనాయక నీనామము
నానావిధకర్మరోగనాశమునకు వి
న్నాణంబగు నౌషధ మిది
గానరు దుష్టాత్ము లకట ! కంజదళాక్షా ! 24

వ. అని సన్నుతించిన మునివరుల వీక్షించి వసుదేవకుమారుం డిట్లనియె.

మ. భవరోగఘ్నము లిందుశేఖరహరిబ్రహ్మాది ధార్యంబు లు
త్సవసన్మంగళ కారణంబు లాగి సంతాపఘ్నముల్ నిత్యసం
భవపాపచ్ఛిదముల్ జయప్రదము లెవ్వాటన్ మహత్త్వప్రదున్
భవదీయాంఘ్రిసరోజసంజనిత విభ్రాజద్రజఃపుంజముల్. 25

క. ధరణీసురుల మనంబుల
పరితాపము మాన్చి వారి భక్తిని భజయిం
తురఁ యెవ్వరేని వారికి
సిరి యాయువు గలిగియుండుఁ జిరకాలంబున్. 26

వ. అని పలికి వెండియు, 27

క. విచ్చలవిడి మును లందఱు
నిచ్చట మామీఁది భక్తి నెలమి దలిర్పన్
విచ్చేసినకారణ మిది
చెచ్చెర నా కానతిండు శీఘ్రముతోడన్. 28

వ. ఇట్లు బలభద్రానుజుండు పలికిన మునులి ట్లనిరి.

క. వనజాతరమ్యలోచన
మునిహృదయాంతర్నివాస మోదముతోడన్
బనివింటిమి నిను దర్శిం
పను నింతకు నెక్కుడైన పనులుం గలవే. 29

వ. అని సన్నుతించి మునువరులు నిజనేత్రచకోరంబులచే వాసుదేవ వదనచంద్రచంద్రిక పానంబుచేసి తద్విసృష్టులై ద్వారకానగరంబున కనతిదూరంబున పిండారకంబను పుణ్యతీర్థంబున కరిగి రంత. 30

సీ. దర్పితులైన యాదవకుమారులు గూడి
జాంబవతీసూను సాంబుఁ బిలిచి
సకల భూషణములు సమకూర్చి వానిని
గామినిరూపంబుగా నొనర్చి
మూకలై నవ్వుచు మును లున్నచోటికిఁ
జని దుర్వినీతులై సాగి మ్రొక్కి
యడుగ పిబ్బితిపడి యట మాటుపడియున్న
దీగర్భవతియైన యింతి కెవ్వ
రుదయమయ్యెడ రూహించి హృదయమందు
నట్టి వృత్తాంత మంతయు నానతీయ
వలయు నని పల్కి ముందఱ నిలచినట్టి
డింభకులఁ జూచి మునులు సంరంభమునను. 31

కవిరాజ విరాజితము.

అని యదుబాలకు లాడిన మాటలు మునులందఱు నాత్మఁదలం
చినఁ బరిహాసముచిహ్నాలు దోఁచిన జిఱ్ఱనఁగోపము చిత్తములం
దెనయఁగ మోముల నెఱ్ఱలు దేరఁగ నీపశుబాలుర నీక్షణ చే
సిన యటమీఁదట జిహ్వాల నిప్పులు చెచ్చెర రాలగఁ జెప్పి రయో!

క. వాలాయము యదుకుల ని
ర్మూలకరంబైన యట్టి ముసలం బొక డి
బ్బాలిక కుదయించుం బోం
డాలస్యము లే దటంచు నటఁ బల్కుటయున్. 33

వ. అంత మదోద్రేకాంధులైన యదుబాలకులు మునుల శాపదగ్ధులై వణంకుచు సాంబుకుక్షి సిక్షిప్తచేల గ్రంథిమోచనంబు సేయు సమయంబున ముసలం బొక్కటి భూతలంబంబునఁ బతితంబైన విస్మయం బంది, దానిం బట్టుకొని వాసుదేవసమక్షంబున కరుగుదెంచి ఏతత్కథావృత్తాంతం బెఱింగించిన నంత డాత్మకల్పితమాయారూపం బగుట యెఱింగియు నెఱుంగని యట్ల వారలం జూచి యిట్లనియె.

చ. మదిమదినుండి యాదవ కుమారకులెల్లను మూఁకమూఁకలై
మదమునఁ గన్నుఁగానక సముగ్రతపోమహిమానురక్తులై
పొదలెడు సన్మునీశ్వరుల బొంకఁగఁ జేయుద మంచు వారలం
గదియఁగఁ బోవఁగా దరలె గ్రక్కున శాపము నాశహేతువై. 35

ఆ. ఇట్టి విప్రశాప మేరీతినైనను
నడ్డుపెట్ట నొరుల కలవిగాదు
శర్వ కమలజాత శక్రాదులైనను
దిరుగఁబెట్టలేరు తెలిసిచూడ. 36

వ. అది గావున — 37

ఉ. వారిధితీరమందు నొకవర్ణితమైన మహోపలంబు వి
స్తారముతోడ నున్నయది చక్కఁగ మీ రట కేఁగి యాదవుల్
దారుణ బాహుసత్త్వములు దప్పక యీ ముసలంబు నూరఁగాఁ
జారిన చూర్ణమంతయును జల్లుఁడు నీటఁ బడంగ సంగతిన్. 38

వ. అని యివ్విధంబునఁ గృష్ణుం డానతిచ్చిన యదువీరులమ్ముసలంబు పట్టుకొని సముద్రతీరంబునం గల సుమహోపలంబుమీఁద జూర్ణంబుగాఁ దివిచి జలంబులం గలిపి తత్కీలితమగు లోహఖండంబును సరకుసేయక సముద్రంబునం బడవేయ నది మత్స్యంబు గ్రహించుటయు, నామత్స్యంబును లుబ్ధకుండు జాలమార్గంబునఁ బట్టి తదుదరగతంబైన లోహఖండంబును బాణాగ్రఫలంబుగా నొనరించుటయును నిట్లు తత్కథావృత్తాంతం బెఱింగించిన పరీక్షిన్నరేంద్రునకు శుకయోగీంద్రుం డిట్లనియె. 39

సీ. వినుము నృపాలక వివరించి చెప్పెదఁ
బూర్వమయినకథ పొలుపుమీఱ
పరమేశభుజగుప్త పాలితద్వారకా
నగరంబునకు వచ్చి నారదుండు
తద్దయుఁ గృష్ణసందర్శన కాంక్షియై
హర్షంబుతోఁ దద్గృహాంతరమున
కరిగిన వసుదేవుఁ డమ్మునీంద్రునిఁ జూచి
తఱితోడ నర్ఘ్యపాద్యముల నొసఁగి
యుచితహేమాసనంబున నునిచి గంధ
పుష్పములచేత మిక్కిలి పూజచేసి
చేర దగ్గఱి యాహ్వాని సేమమడిగి
పలికె నాతఁడు నమ్రుఁడై భవ్యచరిత. 40

క. ఏనరుఁడైననుగానీ
శ్రీనాథుని చరణయుగము సేవించిన య
మ్మానవునకు నమృతము వి
న్నాణంబుగ నేవిధంబునం గవియునొకో. 41

సీ. నీసమాగమ మది నిఖిలదేహములకు
మంగళార్థంబు నిర్మలచరిత్ర
తల్లిదండ్రులభంగి ధరణి భూతములకు
సుఖదుఃఖరూపమై సొంపుమీఱ

నచ్యుత స్థిరచిత్తులైన మీవంటి స
జ్జనుల రాకలు సుఖాశ్రమము లగును
పరువడి దేవతాభజనంబు చేసిన
హారిని దేవతల్ వదల రెపుడు
ఛాయమాడ్కిని సత్కర్మసచివులైన
సజ్జనులు దీనులైనట్టి జనులయందు
భక్తి సేతురు గాన నీ భాగవతము
లైనధర్మంబు లడిగెద నానతిమ్ము.

క. ఏ ధర్మంబులు విని యమ
బాధలలోఁ బడక నరుఁడు పావనుఁడై లో
కాధారపదముఁ జెందునొ
యా ధర్మము లానతిమ్ము హర్షం బొదవన్. 43

క. శ్రీ రమణుఁ దొల్లి సుతుఁగాఁ
గోరితి భువిలోన ముక్తిగోచరమార్గం
బారూఢి నడుగ మఱచితి
దారుణసురమాయచేతఁ దత్తరపడుచున్. 44

క. ఏ రీతిని జిత్తవ్యధ
నా రక్షితమైన యాశ్రయంబగు నీ సం
సారచ్ఛేదక మెట్లగు
నారీతిని నానతిమ్ము హరికథ లనఘా. 45

వ. ఇట్లు వసుదేవకృతప్రశ్నుండై నారదుండు హరికథాసల్లాప సం
స్మారితుండై సంతసంబంది యిట్లనియె. 46

సీ. నీవు చేసినప్రశ్న నిర్మల సుజ్ఞాన
జనకంబు సాత్త్వతర్షభ సమస్త
శాస్త్రవేదంబుల సారమ్ములౌ భాగ
వతధర్మముల నడిగితివి యనఘ

విశ్వపావనములై వినినఁ బఠించిన
నాదరించినఁ జిత్తమందు నిలుప
సద్ధర్మచయము విశ్వద్రోహినైనను
బావనుఁజేయు విభ్రాజమాన
పరమకళ్యాణుఁడై నట్టి పరమ పురుషుఁ
డాదిదేవుఁడు భగవంతుఁడైన విష్ణు
మనములోపలఁ బరితోష మినుమడింప
స్మారితుండయ్యె నీచేత సత్యవినుత. 47

వ. అది గావున విష్ణుభక్తి జనకంబై ముక్తిపదప్రాప్తికరం బగు నార్షభవిదేహ సంవాదంబు నాఁబరగు నొక్క పురాతనంబగు కథా వృత్తాంతం బెఱింగించెద నాకర్ణింపుము. 48

సీ. వినుము స్వాయంభవుండను మనువునకు
రమణ నుదయించెనట ప్రియవ్రతుఁ డనంగ

... ... ... ...
... ... ...
... ... ... ...
.. ... ...
... ... ... ...
... ... ...
... ... ... ...
... ... ... ...

తనయుఁడాతని కాగ్నీధ్రుఁడను సుతుండు
జాతుఁడయ్యెను భువన విఖ్యాతుఁడగుచు. 49

క. ఆగ్నీధ్రునకు న్నాభను
ప్రాజ్ఞుండగు సుతుఁడు పుట్టి బలిమిం ద్రిజగం
బాజ్ఞాసిద్ధిగ నేలుచు
సాజ్ఞామాత్రంబుచేసె సకలాహితులన్. 50

క. మతమున నానాభికి స
త్సుతుఁడయి ఋషభుండను పుట్టి సుందరహృదయు
స్థితి విష్ణు భక్తుఁ డగుచును
జతురతతో నతఁడు తనుజశతముం బడసెన్. 51

వ. ఇట్లు గాంచిన ఋషభకుమారశతంబున కగ్రజుండైన భరతుం డనుమహాత్ముండును నారాయణపరాయణుండై ఇహలోకసుఖంబుఁ బరిత్యజించి ఘోరతప మాచరించి జన్మత్రితయంబునం బరమపదంబు నకుం జనియె నతనినామంబున భారతవర్షం బనియెడి నామంబు జగంబునఁ బ్రసిద్ధంబయ్యె మఱియు నందు తొమ్మండ్రు కుమారకులు బలపరాక్రమ తేజోరూపసంపన్నులై, నవఖండంబులకు నధీశ్వరు లయిరి. మఱియు నెనుబదియొక్కండ్రు కుమారకులు కర్మతంత్రనిష్ఠులై విప్రత్వం బంగీకరించిరి. అందు శేషించినవారలు కవి, హరి, యంతరిక్ష, ప్రబుద్ధ, పిప్పలాయన, ఆవిర్హోత్ర, ద్రవిళ, చమస, కరభాజను లనంబరగిన సుతనవకంబు నూర్ధ్వరేతస్కులై యాత్మవిద్యావిశారదులై సకలజగంబును బరమాత్మాధిష్ఠితంబుగాఁ దెలియుచు ముక్తులై యవ్యాహతగమనులగుచు సురఁ సిద్ధ సాధ్యగంధర్వ యక్షకిన్నర నాగలోకంబుల స్వేచ్ఛావిహారంబు సేయుచు నొక్కనాడు :— 52

మ. త్రిజగన్నాథుని సద్గుణంబులొగి భక్తిన్ సన్నుతుల్ సేయుచున్
విజితాత్మేంద్రియులైన యట్టి మును లుర్వీభాగమధ్యంబునన్
దజనాభక్షితిపాలపుంగవుని యజ్ఞాంతంబున న్వచ్చినన్
యజమాన ర్త్విజులన్నెదుర్కొనరి సూర్యాభీలతేజస్కులన్. 53

క. నారాయణరూపములగు
వారలఁ దోతెంచి భక్తిపై భవనుగుణో
దారుండైన విదేహ
క్ష్మారమణుఁడు పూజచేసె సభలోన నృపా.

## ఏకాదశస్కంధము

సీ. దివ్యకాంతుల చేతఁ దేజరిల్లెడు మిమ్ము
హరికి బార్షదుల నానెఱుఁగుచుందు
విష్ణురూపంబులవెలయు మూర్తులు లోక
పావనంబునకునై పరగుచుండు
క్షణభంగురములైన సకలదేహములందు
మానుషాకారంబు పూను టరుదు
ఆమానవాకృతియందు దుర్లభమగు
విష్ణు సద్భక్తులవీక్షణంబు
నట్లుగావున మిమ్ము నాత్యంతికస్వ
రూపమయినట్టి సేమంబు రూఢితోడ
నడుగవలసెను సంసారమందు సుజన
సంగతించుక స్వేపైనఁ జాలమేలు.

క. నారాయణుఁడు ప్రసన్నుని
కేరీతిని నిజశరీర మిచ్చును దయతో
నారీతి విష్ణుకథలను
తేరకొనఁగ నేఁడు నాకుఁ దెలుపుఁడు మీరల్.

వ. అని యిట్లు విదేహుం డడిగిన హరిచరణస్మరణామృత మత్తనిజస్వాంతులై శాంతులైన నవమునుల సమాజంబునందు యను మహాత్ముండిట్లనియె.

సీ. ఉద్విగ్న బుద్ధిసంయుక్తుఁడయ్యు పదాత్మ
భావుఁడై నిత్యంబు బరగునట్టి
వానికి సంసారవార్ధిలో నెప్పుడు
నచ్యుతపాదయుగాబ్జసేవ
విశ్వంబు నాత్మయు వేఱుగా భావన
సేయ జయం బెల్లఁ జెఱచు మఱియు
నజ్ఞులయినవారి నాత్మవిజ్ఞానార్థ
మైహరి యేయుపాయములఁ జెప్పె

నప్రమాదములై నట్టి యాయుపాయ
ముల మనుష్యుండు తానొంది మురువుతోడ
బరగు బ్రహ్మాదిసన్నుతంబగుచు మీఁద
నుజ్జ్వలంబగు విష్ణుసాయుజ్యమునకు. 57

గీ. నయనములు మూసికొని చక్కనైన త్రోవ
బరువువెట్టుచు నటఁ దొట్రుపాటు లేక
చనెడి మనుజుని మాడ్కి నిశ్చలయథార్థ
భక్తిచేఁ బొందు సులభంబు పరమపదము. 58

క. పరువశిఁ గాయవచో హృ
త్సరసేంద్రియ బుద్ధిభావ సంఘముచేతన్
నరుఁడేమిచేసె భక్తిని
హరి కర్పణ సేయవలయు నాకర్మములన్. 59

సీ. ఈశాదిజేత యయినవానికి ద్వితీ
యాభినివేశాన నధికభయము
దోఁచినఁ దన్మాయతోడ సంకలితుఁడై
స్మృతివిపర్యయములఁ జెందుచుండు
నదిగాన గురుదేవతాత్ముఁడై బుధుఁడు శ్రీ
విభు నేకభక్తిసేవింపవలయు
స్వప్నమనోరథచ్ఛాయ సీశుఁడ విద్య
మానుఁడై తోఁచును మనమునందు

సర్వసంకల్పనాశకచలనహేతు
వైనదాని నరుఁడు కుదియంగఁ దిగిచి
సంతతధ్యాన మేప్రొద్దు జరిపెనేని
కలుగు నతనికి ముక్తి విఖ్యాతముగను. 60

మ. అనయంబున్ హరిజన్మకర్మకథలన్ హర్షంబుతో వీనులన్
వినియుం బాడుచు నాడుచున్ వ్రతముతో విశ్వంబులో సంచరిం
పను లజ్జింపక లోకబాహ్యుఁడగుచున్ భావంబులో నవ్వుచున్
ఘనతత్పాదకృతానురాగుఁడగుచున్ గాంతారదేశంబులం
దునె వర్తించును వెఱ్ఱివానిక్రియఁ దల్లోకోత్సాహసంపన్నుఁడై. 61

వ. మఱియు నాకాశంబును వాయువును నగ్నిసలిలంబులను ధరణిని తేజంబును దేశంబులను మహీరుహంబులను నదులను సముద్రంబులను నారాయణశరీరంబుగా విచారించి భేదంబు సేయని ప్రసన్నునికి భుజియించెడివానికి నొక్క కాలంబునం దతుష్టియు, క్షుధాపాయంబునునైన చందంబున భక్తియుఁ బరేశానుభవంబు నన్యత్ర విరక్తియుం గలుగు; నిట్లచ్యుతాంఘ్రిసేవాపరుండై భాగవతుండు సాక్షాత్కారంబునంద వసియించు నని వారి భక్తిప్రకారంబు చెప్పిన విని విదేహుం డిట్లనియె. 62

ఆ. వరుసతోడ భాగవతధర్మ మెద్ది చ
ర్చింప భాగవతుల చిహ్న లెవ్వి
అతఁడ యేమి పలుకు నాచరించునో యెద్ది
చెలఁగి యెట్టికథలు చెప్పవలయు. 63

వ. ఇట్లు విదేహుం డడిగిన నందు హరియను మహాత్ముం డిట్లనియె. 64

సీ. సర్వభూతములందు సర్వేశుభావంబు
సర్వేశునందును సర్వభూత
భావంబునొనరించుఁ బరమ భాగవతుండు
ఉత్తమోత్తముఁడన నుర్వి వెలయు
పరమేశ తదధీన బాలిశరిపులందు
ప్రేమమైత్రియు గృపాపేక్ష లొనఁగు
నతఁడు మధ్యముఁడగు నర్చావతార స
ద్భక్తిసంయుక్తుండు ప్రాకృతుండు

ఏనరుండైన నర్థంబు లింద్రియముల
చేత గ్రహించియును సర్వజాతులందుఁ
గ్రమము దప్పక యొక్కమై సమముగాను
యోగమును జూచు నాతఁడ భాగవతుఁడు. 65

సీ. అనయంబు దేహేంద్రి యప్రాణహృద్బుద్ధు
లకు నేవి గాలంబు ప్రకటమగుచు
సొరిది జన్మాప్యయక్షుద్భయతర్షాది
బహుళసంసార సంభవములైన
యట్టి ధర్మములచే నవిముహ్యమానుఁడై
కర్మకామంబుల కాశ్రయంబు
గాక జన్మాదికకర్మ వర్ణాశ్రమ
జాతివర్గంబులచేతఁ జెడక
స్వపరవిత్తాత్మభేదంబు సలుప కఖిల
భూతములయందు సమమైన బుద్ధి కలిగి
పరమపురుషుని పాదాబ్జభక్తిఁ దనరు
పరమపుణ్యుఁడు వాఁడువో భాగవతుఁడు. 66

వ. మఱియు సన్యస్త సకల కర్మారంభుండై యఖిలజీవవత్సలుఁడైన పరమేశ్వరభక్తుండు బాలభాస్కరుండు కిరణరేణు చయంబుచే లోకత్రయంబును బావనంబు సేయుచందంబున నతండు నిజపాద జనిత రజఃపుంజంబులచేత జగంబు పవిత్రంబు సేయుచు సురాసుర మృగ్యంబైన భగవత్పాదారవిందంబుల భక్తివలన లవమాత్రంబును జలింపక చంద్రోదయంబున భాస్కరజనిత తాపనివారణం బగుచందంబున భగవత్పాదాంగుళి నఖమణి చంద్రికా నిరస్తహృదయతాపుండై యాత్మీయభక్తికతన వాసుదేవాంఘ్రి సరోరుహంబు గలుగునతండు భాగవత ప్రధానుండని యెఱింగించిన విని విదేహుం డిట్లనియె. 67

# ఉపోద్ఘాతము.

ఈ యన్యాపదేశ ప్రాస్తావిక పద్యావళి రచించిన కవితల్లజుఁడు శ్రీమచ్ఛ లక్ష్మీనారాయణకవి. తండ్రి శ్రీవిక్టోరియా మహారాజ్ఞీదత్త సుబేదార్ మేజరిత్యాది చిహ్నప్రకాశిత శ్రీశ పదధ్యానానూనానంత స్వాంత వసంతరాయఁడు. ఈకవి యాయుధోపజీవి, శార్దూల భంజనాంకుఁడు, పావన తెలగవంశోద్భవుఁడు. శ్రీకాకుళ మండలాంతర్గత వంశధారానదీతీరస్థ జల్మూరు గ్రామనివాసి. 19 వ శతాబ్దియంతము నవాఁడు. రమారమి యేఁబది వత్సరముల క్రింద నీకవిసత్తముఁడు పరమపదించెను.

చిత్ర చిత్ర బంధ గర్భాశేషాశుశ్లేష వ్యంగ్య శృంగారకవన రచనాధురీణుఁడు, సంతత శ్రీరామనామ చింతన పరాయణుఁడు. శుద్ధాంధ్ర నిర్వచన నిరోష్ఠ్య కుశచరిత్ర నిర్మాతయగు శ్రీమచ్ఛ వేంకట విద్వత్కవి యీతని సన్నిహితబంధువు. ఆదినుండియు నీమచ్ఛకుటుంబము కవిత కాలవాలము. ఈతనికవిత మృదుమధురము. వ్యంగ్యవైభవ మీతని సొత్తు. వ్యంగ్యప్రధాన మగు నీతని కవితనుగూర్చి యితని బావమఱఁది 'శృంగార వనోత్కర్ష' కృతిపతియగు గయినీడి వేంకట స్వామినాయఁడు-

"మును సంస్కృతమున మాఘుని
తెనుఁగున నల భట్టుమూర్తి ధీరుని వెనుకన్
నినుఁదక్క నన్యులను నసఁ
జనునే యిఁక వ్యంగ్య కావ్యచాతురిఁ జూపన్—" అని ప్రశంసించెను.

శ్రీకాకుళముజిల్లా నరసన్నపేఁట తాలూకా జల్మూరు గ్రామములో నేను ఉద్యోగము చేయునప్పుడీ కవిగారి బంధువర్గమునుండి యాపరిసర ప్రదేశములలో నీప్రాస్తావిక పద్యావళిని సేకరించితిని. ఆగ్రామములో నీకవి శిఖామణి కవితాధోరణి నిప్పటికిని బ్రశంసించుచుందురు—
ఈకవి రచించిన గ్రంధములు.

1. శృంగారవనోత్కర్షము (ముద్రితము)
2. శ్రీరామోత్కర్షము (అసమగ్రము, అముద్రితము.)
3. చెన్నకేశవ రామాయణము-శతకము- ... ... ...
4. అవలింగి జగన్నాథశతకము- ... ... ...
5. శ్రీరామదండకము, ... ... ...
6. ఇతర చాటువులు. ... ... ...

ఈకవివతంసుని యముద్రితమైన యీయన్యాపదేశ ప్రాస్తావిక పద్యావళి ప్రకటించు భాగ్యము నాకుఁగలిగించి నందులకుఁ బరిషత్తునకెంతయుఁ గృతజ్ఞుఁడను, ఈమహనీయుని యితరచాటువుల నీపత్రికాముఖమునఁ ద్వరలోఁబ్రకటింతును.

గొల్లపాలెము.
19-1-1953

కొయ్యా చల్లయ్య.

శా. దీనిన్ హైందవసార్వభౌమి యగుచున్ దీపించు విక్టోరియా
నేనన్ మెచ్చుచు బ్రిదారగుచు నాఁడిం గొప్పిలిక్ గొట్టి న
నా సైనంబందు వసంతరాయసుతరత్నంబైన శ్రీమచ్ఛ్రీల
క్ష్మీనారాయణ నామసత్కవి రచించెన్ సృష్టిశాస్త్రంబుగన్.

# ప్రాస్తావిక పద్యావళి

మచ్చ లక్ష్మీనారాయణకవి.

## 1. నేత్రోపదేశము

ఉ. ఆయినఁ బ్రాపులేనియెడ నంతయు శూన్యము లోకబాంధవుం
డాయన యట్టిమిత్రుని మహాప్రభఁ జూడఁగఁ జాల వక్షి ! నీ
వాయన నీటిబుగ్గవుగదా పరమాత్ముఁ డొకండు దక్కఁగా
నేయెడ నేరికిన్ సతమె యింతకు లాభము లేదు తత్క్రియన్ 1

క. పాపలు గల్గియు మీరీ
పాపని పై దృష్టివైవఁ బాడియె సమసెన్
బాపవునయనములారా!
తూపులు మీకంటె మేలు త్రుంచుఁ జగతునిక్. 2

క. కని, కరము సంతసింపుము
కనికరము వహింపు మవని గలవానిని శే
మిని గుందువాని నిది చ
క్కనిమార్గము నేత్రయుగ్మకమ! వినుమవశ్యమీ 3

క. అనయముఁ గాపాడుచుఁ జెం
తనఁదగు రెప్పలను జూడు దార్ఢ్యములేదో
కనులార! దేవుఁ జూచితి
మనుడంబముఁ గట్టిపెట్టుఁడది నమ్ముఁడు రే. 4

క. నాలుక దయ కుండలములు
దాలిచెఁ గర్ణములు వానితప్పేమి కనన్
మీలరయఁదగున నోర్ద్రకు
శ్రీలబ్బినఁ జెడు గుణంబు నీ కన్నులారా. 5

క. గంజాధామ మహత్త్వమునం
జూచితి నంటిగాని నయనమ ! మునిరాట్
కుంజరులయినను బరమా
త్మం జూచిరె మాంసదృష్టి మున్నును నేఁడున్. 6

క. (పాఠా) గంజాధూమ మహత్త్వము
నం జక్షువ! జూచితంటి నలినజుఁడైనన్
సంజూడుగన్నులఁ బరమా
త్మం జూచెను జ్ఞాననయనమున నేమొ కనన్. 7

క. నల్లనిమచ్చ యొకండా
హల్లకబాంధవుని జెఱచినది లేకున్నన్
జెల్లదె పొగడఁగ నని నగి
తల్లదె యద్దంబు జూడు మక్షీ! తెలియున్. 8

తే. గీ. కాంచితిని గాశి ననుచును గడుఁ జెలంగు
దంబకమ! నిక్కమగును బరాంగనాను
షంగదృష్టిలఁ దగు నీకుఁ జాలదదియ
ముందు రెట్టిగ లభియించు మోదమందు. 9

క. అంబక! పాపేచ్ఛను పెర
శంబరనేత్రలనుగాంచి సంజ్ఞసలిపె దా
యంబుజమిత్రాత్మజు చటు
లాంబకముల కెట్టులోర్తు వాపయిఁజెపుమా? 10

క. మనమును నీవును నొకఁడై
ధనకాంతానంత వాంఛఁదవిలించి జగం
బునుఁ బాప కూపనిచయం
బునఁ ద్రోయుదు రీక్షణంబ! మూర్ఖతగాదే 11

2 భృంగాపదేశము

ఉ. మాలతిఁ జేరఁబోయి మధుమాసమునం దవమాన మందు దే
చాలును నున్నపర్వ నన షట్పద! పౌషమునందు మల్లియన్
బోలునెచేరఁ, గూడదని పూనివచించిన నాది తప్పు? హా
కాలమునెంతు రే? మధువికారపరీతమలీమసాధమున్ 12

గీ॥ పగలునాక రజోవతి తగదునాక
యమిత మధుపానమత్తత నట్టెత్రుళ్ళి
బిసినిఁగూడిన చెడునలీమసులు మిమ్ము
నంటఁగూడునె పరమచండాలులార. 13

తే॥ గీ॥ తేనెసూనె మెఱుంగులు దీవ్రితరర
జోహారిద్రియుఁ దగఁగల్వజోటి రాజు
కొఱకుఁ బత్రకవాటముల్ దెఱవ నదను
దొరకె నని దూఱితివె తేఁటి దొసకారి. 14

గీ॥ బంభరాచార్య యీకీటడింభకంబు
పాటనేర్చెను ఱెక్కలువచ్చె బ్రతుకు
సంతియేకాదు నీశిక్ష నార్య తెన్నఁ
గాంచె మధుపానసాహితీకౌశలంబు. 15

క॥ ప్రతిదినము మధుపానము
మితిరహితముగాఁ జేసి మే మఱచుమధు
వ్రతమా! కనకమునకు నీ
కతిమూరము తొలఁగు భోగి కది తగు నరయన్. 26

గీ॥ లీల నలరుచు మాధవిప్రోలఁగ్రాల
నేల! మాలతిఁ జేరితి పాలుమాలి
పరిభవమెకాని యందులఫలము గలదె
సమయమెఱుఁగవె యోవెఱ్ఱిచంచరీక ! 17

చ॥ కలువపరాగ మంగమునఁ గ్రాలఁగఁ దమ్మికిఁ జేరఁ దద్రజః
కలితవపుర్విలాసమునఁ గల్వకుఁ జేర మనోరథంబులోఁ
గలఁగక తీర్చి పుచ్చుటయెకాని యసహ్యతలేదు వానికో
యలివర! నీదుపూర్వ సుకృతాతిశయంబులొ లేక నేర్పులో 18

క॥ కాదుద్దేశము కంత్యము
గాదు గరుద్భవము నీదుగానమె యది గా
దా దెస విను మళి యళిపిక
నాదము దత్ప్రజ్ఞ యది జనస్తుత్యముగన్. 19

ఉ॥ పొమ్ము మధువ్రతత్వమిట ముఖ్యముగాఁగ యథార్థమయ్యె నో
తుమ్మెద! కాంచనంబు విడి తుచ్ఛ సుఖానుభవంబుఁ గోరి యీ
యుమ్మెతకేలవచ్చితి వొహో! మెయి శాశ్వతమే! క్షణంబెనీ
వమ్మహనీయ వాసనల నందెదు భాగ్యము యోగ్యతామతిన్. 20

చ॥ అనవరతస్ఫుటంబగుట నందెదమేలని పెండ్లి జీల్గుపు
వ్వును గని చేర వచ్చితివె పో! మధుపా! రసహీనమైన బెం
డనుచు నెఱుంగవో తొలుత నావినదే యని స్వీకరింతు; వే
జనుము ప్రభాతమయ్యె విలసన్మకరందముఁ ద్రావఁదన్మికిన్ 21

గీ॥ మాధుకరకులవీర! యొకమాట యేని
కర్ణమిడి హాస్యమునకు మాకంన మొల్ల
కాల మలరుచు నిడలేదు కరుణాబ్ధిఁ 22
బిప్పలముఁ జేరు మట్లబ్బు గొప్పదాత 22

ఉ॥ బంధురమౌ సుగంధములఁ బ్రస్తుతిఁగాంచినపూల మాని ని
ర్గంధసుమాళిఁ బైకొని విరాగిలి తింతియకాక యిష్టదు
ర్గంధలతాంత సంతతులఁ భ్రాంతిని జేరి తయారె! యౌను బు
ష్పంధయ మప్పు డబ్బుటయు చాలును మద్యమ దానుషంగికిన్ 23

గీ॥ మాలతీమల్లికాదులు మాధుకరకు
లవర! బికిరము లర్హ వేళల నొసంగ
తనివి నెడఁ బాసి పేరాసఁగనకమునకుఁ
బోవఁగా నేల హా! యటఁజావ నేల 24

క॥ లతకూనలు లతకూనల కితవుగఁ
బెండిళులునేయు నెడదూఱిమధు
వ్రతమా! తమకద్దే నని రఘుం
కృతిఁ జీకాకొందవఁ జేయుదేరు పిలిచిరో! 25

3 భృంగ్యుపదేశము

ఆ॥ గీ॥ పెంచికొనెదు జాతినెంచక పరుల పి
ల్లలను దెచ్చి మెప్పులొందు నాకో
మధువు నాని స్థిరత మంటలోఁ గలిపెదు
వేశ్యవనుట కేమి వెతితె భృంగి! 23

తే॥ గీ॥ [illegible] పెరలబిడ్డలఁ [illegible]
[illegible]
[illegible]
[illegible] 24

4 శిరోపదేశము

క॥ తిరుపీథికి వేంచేసెను
హరిపూజాపసులు నూడ నాటకు రోసుం
దరి శిరమా ! చను తత్పద
సరసిజ రజ మాన నిదియ సమయము సుమ్మీ 28

క॥ హరునభిషేక జలంబుల
గుటిచి కదా సోమసూత్రకుండిక నిడవో
శిరమ ! యఘమున్న వేశ్యా
తరుణీనిలయ ప్రణాళీదగుజల మానక 29



5 కీరోపదేశము

క॥ కూర్మితో డను బెంచిన
వారిని విడనాడి పోవచ్చునె యదియా
పూ రేటికిఁ దగు నెంచఁగ
గీరమ! చదు వెరుఁగు దీవు కృతమెఱుఁగ వాకో? 30

క॥ అర్థజ్ఞానము దెలియని
వ్యర్థపుఁ జదువేల ? దాన నవనీ స్థలిలో
సార్థకము సుంత లేదు ని
రర్థక కష్టంబు రసన కది బింబోష్ఠీ ! 31

క॥ రాముండెవఁడో వానికి
నీమహిఁ దన్నావ మేలయే తెంచెనో నీ
కేమియుఁ దెలియునె వైనను
గామాశ్వమ ! తారకంబుగాన ఫలించెన్ 32

తే॥ గీ॥ పిలుతు పూరక వేర్వేఱఁ బేరువెట్టి
కార్యమావంతయును లేని కాలములను
జిలుకరాయఁడ ! నీ ధాటు చేరునప్పు
డూరకుండుదు వది జ్ఞానమో యెఱుంగ 33

## 6 జిహ్వోపదేశము.

మ॥ రద నాసా గళ తాలు దంతపట మూర్ధంబుల్ ననున్ లేవనె
త్త దరంబించుక లేక సత్సభఁగవిత్వప్రౌఢి గాన్పించ నే
ను దయన్ జేఁడిదె! గుండలంబులవి వీనుల్ దాల్చె సంచల్లుదే
ముదముంబొందు రసజ్ఞ! కీర్తి యొదవెన్ మోతల్లదా వానికిన్. 34

ఉ॥ కన్నులుఁగర్ణముల్ దెలిసి గల్గఁజేయుదు దాతకల్గినన్
మన్ననఁగల్పవే నరుల మాటికిమాటికి బొంకి నాల్కనే
నెన్నఁడు కొట్టి తిట్టితిని నీతని; జేఁడు వివేకియాటచే
నన్నుక్షమించె లేనియెడ నాపనియేమగు మంచిసాక్ష్యమే. 35

క॥ క్రీడను విడి తలవాకిలి
వీడక గయ్యాళి వగుచు వినువారు నగన్
జూడాపృష్ఠములకుఁ గడుఁ
గీడొనరించితి వృథాసుకీర్తియె నాల్కా.

## 7 సింహోపదేశము

క॥ కేసరికిశోరమా ! నీ
కే సరి కరికుంభదళనకేళీనిపుణో
ద్భాసితనఖములు, కుక్కల
కాసంపద గలుగ విట్చరావళిపై కే. 36

క॥ (పాఠాంతరము) కేసరికిశోరమా ! నీ
కే సరి కరికుంభదళనకేళీనిపుణో
ద్భాసిత శిఖరనఖాళి శ
బా సవి భషకముల కున్న ఫలమేమి ధరన్. 37

ఉ॥ గర్జయొనర్చి వన్యమృగకాండము వారిగఁ జేరఁబోవుచున్
దుర్జయసత్వసంపదను దూఁకి వధించుచు తచ్ఛవోపిశితం దా
స్వార్జితమే భుజించు నితరార్జితమాన్సము నోకలింపు నీ
[illegible]రటికామినీహాయము దోర్బలశాలి స్వభావ మిట్టిదే 38

ఉ॥ భృంగనినాదమున్ ముకుళబృందమరందములం దలంచి యో
సింగము!బృంహితం బనుచు సిబ్బెమటంచును దానమంచు ను
త్తుంగమదావళభ్రమను దూఁకితె చీఁకటిచెట్టుమీఁద నా
వంగడమే కదా మన కభంగమహోన్నతమర్మ; మొప్పనే ? 39

క॥ శౌర్యమున సత్యమున నని
వార్యపరాక్రమమునందుఁ బడితివి పేశా
దార్యం బేనుఁగుమాంసము
హార్యత్వా! కీర్తి కుపమ యగు దీవు బళీ ! 40

8 జలూకాపదేశము

మ. క్రకచారాళకరాలఘోరతరదంష్ట్రాచండమండంబు వ
జ్రికఠోరోగ్రనఖాగ్రభీకర కరప్రాబల్యమున్ గల్గు నీ
మకరేంద్రుండొకవేళ స్థానబల సంపచ్ఛోభితమై నిల్చు నే
మొ; కరింబట్టితి నిల్పనెంచితివె పో పో! సాగునే రక్తపా! 41

9 ఖర్యపదేశము

క॥ పరభృద్రవమునకును నా
పరభృతరవ ముద్దిగాని పగిదిని మాయీ
ఖరిరవమునకున్ బంభర
గరుదురురవ ముద్ది గాదు గణుతింపంగన్ 42

10 వీణాపదేశము

క॥ వీణా ! యూపలుగాకుల
వీనులకున్ రాముపాట విషము; కఱచునే
పోనిమ్ము రమ్ము శుకసం
తానములకుఁ గఱపు;మట వృథాశ్రమ మేలా. 43

ఉ॥ పాడితి వార బర్హి వలెఁ బాడితి హైసరె కోడెవైఖరిన్
బాడి తయారె మేకగతిఁ బాడితి బాపురె కొంచరీతిఁగాఁ
బాడితి చాగురే పికము భాతినిఁ బాడితి మేల్ హాయ్ క్రియన్
బాడి తయారె దంతిబలెఁ బాడుదె గాడిదవోలె వల్లకీ ! 44

## 11 మలయమారుతాపదేశము

చ॥ తలఁగు సమీరదారక! లతాశతముల్ గల వింధు చాలవే
మలయజశాఖ నంటుటకు మాటికిమాటికిఁబోదు కూడ దం
దలఘురుషాగ్ని భీషణవిషాహి నినుఁ గబళించు నక్కటా
తలఁపటు లుంచు మూర కిటు ప్రాణము దానముసేయ నేటికిన్. 45

ఆ॥ గీ॥ అన్ని కుసుమలతలయట్లు మాటికినీవు
మల్లెఁజేరఁబోకు మలయపవన !
యచట విషము లుమియు నహి గాచియుండు నా
వలపు దయ్య మెఱుఁగు వలవ దుడుగు. 46

## 12 చరణాపదేశము

ఆ॥ గీ॥ సన్యసింప మీకు సమ్మతిగలదేని
యడుగులార ! వేశ్యకడకుఁ బోందు
ఈషణముల పేరియీముండ్లఁ బడనీక
తొలఁగఁజేసి మంచిత్రోవఁజూపు. 47

## 13 మశకాపదేశము

ఉ॥ భృంగికి బోలె నిట్టికడు బీదను బెండిలిమైననాకు సా
రంగమదంబె దాహ్మదము నానిన నానఁగవచ్చునే యటం
చంగన వల్కవే చని మహత్తరపిచ్ఛిలతత్కపోలభి
త్తిం గరులంటఁ జిక్కితి కదే మశకాధమ ! జ్ఞానహీనతన్. 48

## 14 కరాపదేశము

క॥ హరిపదతీర్థముఁ బోసితి
కరమా ! యీనోటికేమికార్యము వెలసుం
దరిపదతీర్థము బోయుము
గురుకల్మషహరము పరమగోప్యము సుమ్మా. 49

క॥ ఆర్థికిఁ బ్రత్యర్థికిని య
థార్థముగాఁ దెలిసె నిడుదు దానంబనుచున్
బార్థివునకుఁ జెయికావున
సార్థకమని బిరుద కంకణాదు లొనంగెన్ 50

15 మక్షికావదేశము

ఉ॥ పోతరమో తరం బెఱుఁగవో చెడుమక్షిక! దూష్యకశ్యపా!
నాతివివేకహీనత మహాకరినాథుని జుల్కఁజేసి హా
దూతను బంచితే రణకుతూహలి వాచఁదదీయ ధూత్కృతో
ద్భూతసమీరణార్ధలవముఁ సహింయింతువె మ్రోల నిల్తువే. 51

16 చాంపేయాపదేశము

ఉ. రేయి సరోవరాంతర పరిస్ఫుటకైరవపంక్తి, వేగసఁ
దోయజవారముం గదిసి త్రుళ్లునఁజొచ్చి మధూరుపూరముల్
గాయ మెఱుంగ కాని యిటఁ గంతుగొనఁ బధికుండు గాంచెఁ జాం
పేయమ! నిందరా దతఁడు మిత్రుఁడె? నీ కళిచర్యగోప్యమే? 52

17 ఘూకకుమార్యపదేశము

క॥ శారియుఁ గీరియు ఘూకకు
మారీ! నీమృదుల భవ్యమంజువాగ్ఝరీ
వారమ్మును బ్రతికూల వ
చోరభటిని నిల్పనేర్చునా? కల్ల సుమీ. 53

చ॥ కలువలు, మీల్, చకోరములు, గాటుకపిట్టలు, దేంట్లుఁ, దోఁకచు
క్కలు, జలజంబు, లేణములు గాసిలె నీకనుదోయి కట్టి నీ
కలుముల నీను జూడ్కులను గ్రాలుచు నెవ్వనియిల్లు మెట్టితో
గళమునఁ దాళి లే దదియకా యనుమానము పేచకాత్మజా. 54

18 కర్ణాపదేశము

ఉ॥ ఏ లోకో కర్ణ నామము వహించుట కుండలముల్ ధరించుటల్
శ్రీ లనిపించుకొంట నగ రే శ్రుతినింద వినంగఁజాలనే
నాలుకయూరకుండ దది నావశమానె శ్రవంబులార! హా
కేలునుబోలి యావిఁటటు కీర్తిని మించ నుతించిరే బుధుల్ 55

## 19 భేకాపదేశము

గీ॥ పరభృతారవంబు బంభరఝంకృతి
చిలుకపలుకు నాటపులుగుఁ గేక
బెదరఁజేయ లేవు ప్రియుఁడు నేకులేఁ గాని
దర్దురార్భటులకుఁ దాళఁజాల. 56

## 20 కింశుకాపదేశము

క॥ శుకపండితపికగాయక
నికరము నిన్జేర దనిన నేరమె ? మధుప
ప్రకరము మన్నించెదు కిం
శుక! మాడలుగల్గునంత క్షోణి నురవాకో. 57

## 21 ఖరాపదేశము

శా॥ శ్రీకంఠుండవుగావు భూతిమెయి నర్థిం దాల్చినన్, జంద్రరే
ఖాకల్పంబుగతిన్ ఖరీఖరఖురోద్యచ్చిహ్నఁ జెన్నారినన్,
గోకన్ గట్టక సంచరించినను, నీకున్ వానికాయుద్ది సీ,
లోకుల్ నమ్మ రిదేటివేస గింకఁ జాలున్ బాలబాలేయమా. 58

ఉ. పీసరవోని మోహమున వేఁగదియం జని సత్య తన్నఁగా
నాసరసాగ్రగణ్యుఁడగు నచ్యుతుఁడోపి మహారహస్య మి
ట్లీసరి కేరు వెల్లడిగ నీధర నోపెడువారు లేరహో
ధూసరవాసరాధిపతి! తొయ్యలితాపుల కీవు దక్కఁగన్. 59

ఉ. హాటకచేలుఁ డామధురయం దుదయించెడు వేళ వీణఁ దా
మీటుచు నారదుం డతనిమీఁదఁ బదంబులు పాడుచోట, నీ
పాటయె మెప్పుఁగాంచె నట బాపురె చాలదె, వేరు నిక్కమీ
పీటను నిన్ను బోల్చెదు వివేకులు రాసభ గాయకోత్తమా. 60

శా. శూరాగ్రేసరులెంచ నుద్భట జవస్ఫూర్జద్గతిన్, వైరిరా
ణ్ణీరంధ్రోన్నతదుర్గలంఘనఘనోన్నిద్రింబులై గెల్చి త
ద్ధీరన్ వార్వములాత్మ నాయకునకర్థిన్ గూర్చుటన్ గ్గాలై ఐం
జీరాద్యంకములో ఖరాధమ! వృథా సిద్ధించునే నీకిలన్. 61

తే. గీ. నీదు భోజనసౌఖ్యంబు నీదు తల్ప
సుఖము నే రాజుకున్నైనఁ జూడ మంబ
రంబులని లెక్కపెట్టఁగ రాదు శంక
కర్ణకులకంధి సంపూర్ణ కైరవాప్త. 62

క. ఆరోహణావరోహణ
సారతరాకుంఠ కంఠసాధకమునకున్
నారదుఁడు నీకుఁ దుల్యుఁడె ?
యారా బాలేయ ! గాయకాన్వయతిలకా. 63

క. వరకాంభోజీరాగము
ఖరగాయక ! నీదు సొమ్ము గావునఁ బాడన్
మరులునఁ జేరరె గర్దభ !
గురుకుచ లా కృష్ణుకడకు గోపికలగతిన్. 64

క. (పాఠాంతరము) వరకాంభోజీరాగము
ఖరగాయక నీదు సొమ్ము కావునఁ బాడన్
మరులునఁ జేరుచు, నీ సఖి
కఱగి మనోధనము నీకుఁ గానుకయీదే. 65

చ. రజకధరాధరామరవరప్రకరం బురుగాయకోత్తమ
వ్రజములలోన మిన్నలను వార్త జగద్విదితంబు, మీర ల
క్కజముగ వారిచెంత ఘనకాండ బహూకృతులందినార లీ
గజపతిమో నిషాదబలగర్వి యెఱుంగునె పొమ్ము గాలిగా. 66

క. కాలజ్ఞ గానగరళం
బీలల నాశ్రుతికి నింప దింపు విసిగెడిన్
గోలెంత ! నీదుగానోద్వేల
సుధాధార నింపవే వేడ్కపడున్. 67

మ. వరసంగీతకళా విశారదుల గెల్వన్ వచ్చుసత్కీర్తియో
దరరాజంబు గలస్వనాపజితమై దాస్యార్థమై నిల్చెనో
దరహాసం బెపుడున్ స్వభావమగుటన్ దచ్ఛాయ దీపించెనో
ఖర! లేకున్న భవన్ముఖాబ్జము పయిన్ గన్పట్టునే బొల్లి; పో. 68

చ॥ శతధృతిమేలు గోరి మును శంకరువాహగళస్వనంబు భా
రతి యిదె 'రి' స్వరంబనుచు రాగములందని యంద్రు కాదు ము
న్వేతకె విభూతి ధారణకు నీవపు డేగితి లేక యున్ననం
చితముగ నీగళస్వనమె చేర్చదె శంఖముఖాశ్వరత్నమా. 69

క॥ తిరుమణిజననముతోడన్
బరగెన్ దృణమబ్జ బైడినగముగఁ దలఁతే
హరిదాసులు సముతే యు
ర్వరఁ జక్రీవంత భాగవతమణి నీకున్. 70

## 22 శునకాపదేశము

చ॥ ఎఱుఁగు సమస్తమంచు మతిహీనులు వాకొన మోరలెత్తి బి
ట్టఱచినయంతమాత్రమున నందఱు నమ్మరు రెట్లు రెంటనీ
వెఱుఁగుదువన్న నమ్మఁజను; నెంగిలియాకులవేళ దుమ్మురన్
గొఱికెడు నేర్పు నిన్నిచటఁగోరిరె, ఛీ, చను సారమేయమా. 71

ఉ. గుఱ్ఱులు భౌ నినాదము లకుంఠగతి న్మినుముట్ట డాసెఁ దా
గొఱ్ఱెయటంచు నెంచితివె కొండలనైనను బిండిఁజేయుపెన్
వెఱ్ఱిగజంబుసుమ్మది వివేకముతో మనుటొప్పుఁ జాలునీ
బుఱ్ఱయె దీనిఁబట్టెదవె, పో, శునకాధమ యేలయాగ్రమల్. 72

ను॥ నీరజాస్త్రశాస్త్రమెల్ల నీరుగాఁగఁ ద్రావె నీ
బైరవాశ్వశాస్త్రి తత్ప్రబంధమెంత బ్రాతియో
వారికైనఁ జాటులేదు వాంఛకగ్గనేని వే
చేరవచ్చుఁ గీలుదెల్పి శిష్యుఁగాఁగఁ జేకొనున్. 73

తే॥ అతను దివ్యప్రబంధంబునందు నెందు
ఫేరవాచార్యమణియును పెద్దగాని
వంచకుఁడు కుక్కురాచార్యవర్య దాచుఁ
గరుణఁదద్గ్రంథిఁ దెల్పుమీ ఖరకులునకు. 4

తే॥ మీప్రబంధవిజృంభముల్ మెచ్చఁబోము
పణ్యాలమెగాని గోప్యంబుఁ బరువులేదె
పొందు మీబోటిబోటుల పొంతకున్నఁ
గొట్టెదరు చేటికలు చిత్తకుక్కలార ! 75

23 ఘూకాపదేశము

ఉ॥ ప్రాకటమంజువాగ్విభవ బంధురకీరమరాళశారికా
నీకము లుండ, నాకొఱకు నిన్నొకదయ్యముగాఁ దలంచి య
స్తోకరహస్యముల్ నుడివి దోకొనిరమ్మనఁ, బిల్వవచ్చితే
ఘూకమ! యేమిదెల్పె వెడఁగుంజెలి తెల్పవె పార్శ్వవర్తివై. 76

క॥ కౌశికవిప్రవరా ! నీ
యాశీర్వాదంబమోఘ మది తాఁ గొనితా
నాశూరుఁడు సని యని మును
నాశూరవిభేదనక్రియార్హుండయ్యెన్. 77

ఉ॥ నందనజావనీజసుమనఃపరికల్పితతల్పకాప్సరో
బృందకుచోపగూహనమహీనధృతిన్ మతిఁగోరు శూర సం
క్రందను లాజిఁ గౌశికశిఖామణి నిన్ మునుమున్నుగాంతు ర
ట్లుందఱికున్ లభించునె త్వదంచితదర్శనలాభసౌఖ్యముల్. 78

ఉ॥ చీకునిజంబు పీనికిని నీయనులోకులకేలికేమి ? హా
శ్రీకరమా భవన్ముఖకుశేశయమున్ జనముల్గనంగొనన్
దాకును దృష్టి; నష్టియది తప్పదు విప్పి యెఱుంగఁజెప్పితిన్
రాకు సుమీ దినంబునఁ బరాకునన్నై నను ఘూకనాయకా. 79

క. సహజునకుఁ రాజ్యంబిడి
బహుదినములనుండి యటవీ పర్వతగుహాలం
దహాహా తప మిట్లు సేసెదు
సహనవిరీహాతలు నీకె చను ఘూకజటీ !

క॥ ధరసూర్యోపాసకులం
దఱు శిరముల వంచికొనుచుఁ బ్రపఁజెందఁగ, నా
ఖరకరుఁ జూచుచు నతి దు
ర్భరతపమును సలుపు దెంచ వశమె దివాంధా !

ఆ॥ పికకుహూరవంబు, మకరాంకుహాయ హేష,
పావురముగుబాళ, మీవెలందిఁ
జంకఁజేయలేవు సఖుఁడబ్బె నేని ఘూ
త్కారమొకఁడు సేయు కాకవైరి.

తే॥ పులుఁగుపిట్టదొరా! నీవు పురికిరేయి
నేగి ప్రజకష్టసుఖముల నెఱఁగి నెమకి
కడిమి బలుగాకులకు శిక్షఁదొడఁగి చేయ
నసురకృత్యం బటందు రీ యవనిజనులు

## 24 కాకాపదేశము

ఉ॥ దేవుఁడులేఁడు బొమ్మ; నతి తిక్కతనం బను వారి కింపుగా
గోవెలఁ జేరిరెట్టనిడి గూలఁగఁ జేసినయట్టినిన్ జిరం
జీవిగఁ జేసెఁ గావున నశేషజగజ్జన దూషణార్హుఁడై
యావిధి నిందపాల్పడియె హాబలి పుష్టమ! వేశ్మదూరుఁడై.

చ॥ చిలుకకుఁ బోలెఁ బంజరముఁ జేర్చితి నేర్పితి రామనామముల్
బలుకఁగ లేదు మొద్దనెదు భామకు వెఱ్ఱినవ్వనామమేర్పడన్
బలికెదు నీకుఁ బెద్దబరువా యదియున్ గలమేకదా కటా
తలఁపదు నీవిరోధియభిధానమటంచు సకృత్రిజోత్తమా.

# ఆంధ్రసాహిత్యపరిషత్తు

ప్రతిష్ఠాపకులు.

శ్రీ శ్రీ శ్రీ రావు వేంకటకుమార మహీపతి సూర్యారావు బహద్దరు వారు సి. బి. ఇ. డి. లిట్., పిఠాపురం మహారాజులుంగారు.

శ్రీ శ్రీ శ్రీ వేంకటగిరి మహారాజావారు

శ్రీ శ్రీ శ్రీ బొబ్బిలి మహారాజావారు.

ఉద్ధారకులు.

శ్రీ రాజా వేంకటాద్రి అప్పారావు బహద్దరువారు
(జమీందారు, ఉయ్యూరు యెస్టేటు)

అధ్యక్షులు.

మహామహోపాధ్యాయ, కళాప్రపూర్ణ, కవి సమ్రాడిత్యాది బిరుదాంకితులగు శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రిగారు.

కార్యదర్శులు :

శ్రీ కిళాంబి రాఘవాచార్యులుగారు, ఎం. ఏ. బి. యల్.

శ్రీ సాహిత్యశిరోమణి, ఉభయభాషాప్రవీణ, చతుర్వేదుల సత్యనారాయణగారు, ఎం. ఏ., బి. ఒ. యల్.

కోశాధ్యక్షులు :

శ్రీ ప్రతివాదిభయంకర పార్థసారధి గారు, బి. ఎ, యల్. యల్. బి.

శ్రీ వలేశ్వరపు వేంకటరమణ సుబ్బారావుగారు, బి. ఏ, బి. యల్.,

కార్యనిర్వాహక సభాసభ్యులు :

శ్రీ పురాణం భద్రయ్యనాయఁడుగారు, ఎమ్. ఏ, యల్. టి.

,, కోకా శివనాథశాస్త్రిగారు

రా.సా. మాదిరెడ్డి సీతారామయ్య నాయఁడుగారు, బి. ఏ, బి. యల్.

శ్రీ కొమ్మిరెడ్డి కేశవ రామమూర్తినాయఁడుగారు, బి. ఏ.

,, వేమల రామచంద్రకీర్తిగారు, ఎం. ఏ. (ఆనర్సు) బి. ఇడి.

,, ఈయుణ్ణి వేంకట వీరరాఘవాచార్యులుగారు, ఎం. ఏ.

,, ఎండమూరి వేంకటరమణగారు, ఎమ్. ఏ. బి. యిడి.

,, బులుసు వేంకటేశ్వరులుగారు, బి. ఏ.

,, సాహిత్యవిద్యా, భాషాప్రవీణ, చిలుకూరి పాపయ్యశాస్త్రి గారు

,, బండారు తమ్మయ్యగారు.

శ్రీ

# ఆంధ్ర సాహిత్య పరిషత్పత్రిక

## కాకినాడ



దేశభాషలందుఁ దెలుఁగు లెస్స

| సంపుటము | సంచిక |
| --- | --- |
| ౪౧ | ౪-౬ |

# సంపాదకవర్గము

ప్రధానసంపాదకుఁడు :

శ్రీ కిళాంబి రాఘవాచార్యులుగారు, ఎం. ఏ. బి. యల్.

సహాయ సంపాదకులు :

శ్రీ ఈయుణ్ణి వేంకట వీరరాఘవాచార్యులుగారు ఎం. ఏ.

శ్రీ విద్వాన్ వేమల రామచంద్రకీర్తిగారు ఎం. ఏ. ఆనర్సు., బి. ఇడి.

శ్రీ విద్వాన్ బులుసు వేంకటేశ్వరులుగారు, బి. ఏ.

శ్రీ సాహిత్యవిద్యా, భాషాప్రవీణ, చిలుకూరి పాపయ్యశాస్త్రిగారు

శ్రీ బండారు తమ్మయ్యగారు.

---

# విషయసూచిక.

శ్రీ

# ఆంధ్ర సాహిత్య పరిషత్పత్రిక

## కాకినాడ



దేశభాషలందుఁ దెలుఁగు లెస్స


సంపుటము ౪౧

సంచిక ౭-౮

శ్రీ
# ఆంధ్ర సాహిత్య పరిషత్పత్రిక
కాకినాడ
రెండు నెలల కొకసారి ప్రకటింపఁబడును.
( Journal of the Telugu Academy )
చందా సంవత్సరమునకు మూఁడు రూపాయిలు.

సంపుటము ౪౧. { నందన సంవత్సరము } రెండు సంచికలు

## విషయసూచిక

శ్రీ

# ఆంధ్రసాహిత్యపరిషత్పత్త్రిక

కాకినాడ

రెండు నెలల కొకసారి ప్రకటింపఁబడును.

Journal of the Telugu Academy

చందా సంవత్సరమునకు మూఁడు రూపాయీలు.

| | | |
|---|---|---|
| సంపుటము. ౨౧. | [illegible]సంవత్సరం ఆశ్వయుజ ఫాల్గుణము | సంచిక ౫-౬ |


## వార్షికసభ

వార్షికసభ:—ఈసంవత్సరము వార్షికసభ జరుపుటకై యెంతయుఁ బ్రయత్నించుచున్నాము. ఆంధ్రభాషాభిమానులెల్లరు సాయపడినచో మాప్రయత్నము త్వరలోనే సఫలముకాఁగలదని తలంచుచున్నాము.

ప్రస్తుత మాంధ్రసారస్వత లోకమున వ్యాకరణావశ్యకతను గూర్చి విమర్శనములు జరుగుచున్నవి. ఆంధ్రభాషాభిమానులు నాలుగు తెగలుగాఁగానవచ్చుచున్నారు. వీరిలో నొకతెగవారు ఆంధ్రభాష లక్షణానుసారముగా నుండవలయునని వాదించుచున్నారు. ఆలక్షణము వ్యాకరణము కావచ్చును, లేక ప్రామాణికులగు పూర్వకవుల ప్రయోగములు గావచ్చును. ఎవరియిష్టము వచ్చినట్లువారు రచించుటకు వీ రంగీకరింపరు. రెండవతెగవారుకూడ లక్షణము ననుసరించువారే; కాని లక్షణములందలి క్లేశములను బరిహరింపవలయునని వీరియభిప్రాయము. అరసున్నల శకటరేఫలనిర్బంధము వీరి కనభిమతము. మూఁడవతెగవారు వ్యావహారికవాదులు. పై రెండుతెగలవారివలె వీరికిని భాషయందు మంచి సంస్కారము గలదు. లక్షణమునందుఁగూడ నభిమాన మున్నట్టులే చెప్పెదరు. కాని తమయిచ్చవచ్చిన చోటులందు లక్షణము నుల్లంఘింపుటకు సంశయింపరు. నాల్గవ తెగవారు యథేచ్ఛావాదులు. వీరికి

లక్షణ మక్కఱలేదు. భాషావిషయమున నెట్టినియమమును విధి పాటింపరు. జనసామాన్యమైన విషయమునుగూర్చి తోఁచినట్లు వ్రాయుటయే వీరిపద్ధతి.

ఈవిధముగ నాంధ్రభాషావాదులలో సామరస్యము గానవచ్చుటలేదు. వీరై నంతవఱకు సామరస్యమును గల్పించుట వార్షికసభ జరుపుటకుఁ బ్రధానోద్దేశము. వార్షికసభకు ముందుగనో తరువాతనో యీవిషయమును జర్చించుటకై పండితసమావేశము కావింపఁబడును. మనదేశమునందలి కవులు పండితులు భాషాభిమానులును మాయాహ్వానముగైకొని సభలకు విచ్చేసి యాంధ్రభాషావ్యవస్థను గావించుటలో మాకుఁదోడ్పడఁ బ్రార్థించుచున్నాము.

<u>ఉపకారప్రదర్శనము (Benefit performance</u> :—పరిషత్తునకు ధనము సమకూర్చుటలో ఉపకార ప్రదర్శనమొక సాధనముగాఁబెట్టుకొంటిమి. క్రిందటి వత్సరమున కాకినాడలోనే సంగీతనృత్యప్రదర్శనము గావించి మూఁడువేలరూప్యములు సంపాదించితిమి. దానితో పరిషత్తునకున్న ఋణము చాలవఱకుఁదీఱినది. ధనాభావముచేఁ బరిషత్కార్యములు చుఱుకుగా సాగుటలేదు. మరల నెచ్చటనైన ఉపకారప్రదర్శనము జరుపవలెనని తలంచుచుండఁగా, విజయనగర కళాశాలా ప్రధానార్థశాస్త్రోపన్యాసకులగు శ్రీ ఆర్. కృష్ణమూర్తిగారు తమనగరమున నట్టి ప్రయత్నముగావింపుఁడని కోరిరి. ఆంధ్రా ఆర్టిస్టు అసోసియేషన్ వారి పాండవోద్యోగ విజయములు ప్రదర్శించినచో చాలధనలాభముకలుగఁగలదని తలంచితిమి. ఆనాటకసమాజమునఁ బ్రధానులగు శ్రీమాధవపెద్ది వెంకటరామయ్యగారు, శ్రీ అద్దంకి శ్రీరామమూర్తిగారు, శ్రీ పీసపాటి నరసింహమూర్తిగార్లకు మాయభిప్రాయమును నివేదించితిమి. వారును సహజౌదార్యముచేతను, పరిషత్తునందలి యభిమానముచేతను, తమకుఁగల సారస్వతాభినివేశముచేతను మే మడిగినదియే తడవుగ మాప్రార్థన నంగీకరించిరి.

ఇది సంఘమునకు సంబంధించిన కార్యమగుటచే పలకట్టిన సంవత్సరమునకుఁగాని యాచరణములోఁ బెట్టలేకపోయితిమి. ఈసంవత్సర వ్యవధిలో విజయనగరము స్థితిగతులు తారుమారైనవి. అచటిప్రధాన వస్తువులకు ధరలు పడిపోయినవి. తన్మూలకముగ ధనాభావక్లేశము హెచ్చుగా నుండెను. ఏది యెట్లున్నను 15-2-53 వ తేదీని ఆంధ్రాఆర్టిస్టు ఎసోసియేషనువారు విజయనగరమున పాండవోద్యోగ విజయములు ప్రదర్శించిరి. ఈప్రదర్శనవిషయమున మాకుఁబురప్రముఖులు పలువురు బహువిధముల సాయమొనర్చిరి. వీరిలో మొదటఁ బేర్కొనఁదగినవారు విజయనగర కళాశాలాధ్యక్షులు శ్రీ. ఏ. యల్. నారాయణగారు. వీరు మాపరిషత్తునం దెంతయు నభిమానము చూపి నాటకమునకుఁగావలసిన కుర్చీలు బెంచీలు సమకూర్చిరి. వారికి మాయందు గల యభిమానము చూచి వారియనుయాయులుకూడ మాకెంతయు సాయమొనర్చిరి.

మేమీప్రదర్శనమునకు సంకల్పించినది మొదలు చివరవఱకు మాకుఁ గావలసిన సౌకర్యములను సాహాయ్యముల నొనర్చి మాతోపాటు కష్టసుఖములఁ బాల్గొనినవారు శ్రీ ఆర్. కృష్ణమూర్తిగారు. మాతోఁగూడ శ్రమపడిన వారిలో శ్రీ డి భగవానులుగారు పేర్కొనఁదగినవారు. ధనసంపాదనమున మాకుఁదోడ్పడుటయేగాక తామధ్యక్షులుగా నున్న సంస్థానమువారి 'హస్తబల్' హాలును పరిషత్తునకు నాటకప్రదర్శనమున కుచితముగా నొసంగిరి. శ్రీ సన్యాసయ్యదొరగారు (శ్రీ సన్నిబాబుగారు) మాకమూల్యమైన సాహాయ్యము నొసంగిరి. పట్టణమునందలి న్యాయవాదులందఱు మాయెడ మిగుల నభిమానముఁ జూపిరి. న్యాయవాది సంఘకార్యదర్శులగు శ్రీజోగారావుగారు మాతోఁ గూడఁ దిరిగి మిగుల శ్రమఁగొనిరి. పైఁబేర్కొనిన పెద్దలందఱకు మావినయపూరితమైన కృతజ్ఞతాభినందనముల నర్పించుచున్నాము. ఈక్లిష్ట పరిస్థితులలో వీరి సాహాయ్యముననే మేము నష్టములేక కొలఁది లాభముతో బయటఁబడఁగల్గితిమి.

ఈసందర్భమున 'విజయా మెడికల్ సిండికేట్' ప్రొప్రయిటర్లగు శ్రీ సురభి జగన్నాథరావుగారికి, శ్రీ పేరి శ్రీహరిగారికి మా కృతజ్ఞతాభివందనములఁ దెలుపుచున్నాము. వీరు కాకినాడ వాసులగుటచే మేము చనవుతో మా కార్యమునకు సాయముచేయ నర్థించితిమి. వారు మా యందలి యాదరముతో, పరిషత్తునందలి యభిమానముతో, నాటక ప్రదర్శనమునకుఁ గావలసిన సౌకర్యములనెల్ల సమకూర్చిరి. వారి సాహాయ్యమువలననే నాటకప్రదర్శనమునం దెట్టిలోపము జరుగకపోయెను.

ఇంకను పలువురు పలుతెఱంగుల ఈనాటక ప్రదర్శన సందర్భమున మాకుఁ దోడ్పడిరి. వారికి మా కృతజ్ఞతను దెలుపుచున్నాము.

చందాదారులు :— ఈసంవత్సరము కాకినాడపురమునందే అఱువదియైదుగురు చందాదారుల నదనముగాఁ జేర్పించితిమి. ఇంకను ఈపురమున పలువురు భాషాభిమానులు, ఉదారులగు ధనికులును గలరు. వారందఱిదగ్గఱకు నేగుటకు మాకవకాశములేక యూరకుంటిమి. ఈసంవత్సరము వార్షికసభ నాఁటికి పురప్రముఖులనందఱిని దర్శించి పరిషత్సభ్యులుగాఁ జేరఁ బ్రార్థించెదము. ఈసాహిత్య పరిషత్తు అఖిలాంధ్ర దేశమునకు సంబంధించినదైనను కాకినాడ పురమున స్థాపింపఁబడియుండుటచే దీని నిర్వహణ బాధ్యత కాకినాడ పురజనుల యందధికముగాఁ గలదు.

ఈసంవత్సరము నూఱు రూపాయీలు చెల్లించి యీక్రింది వారు పరిషత్తునందు యావజ్జీవ సభ్యులుగాఁ జేరిరి.

1. శ్రీ ఏమూరి సీతారామారావుగారు (రిటైర్డు తాసీలుదారు-కాకినాడ.
2. శ్రీ ఆచంట వెంకటేశ్వర రావుగారు.
   రిటైర్డు డిప్యూటీకలెక్టరు-కాకినాడ.
3. శ్రీ కాఖూరి రామచంద్ర సత్యనారాయణ రావుగారు.
   భూస్వాములు, కాకినాడ.
4. శ్రీ దంటు సూర్యారావుగారు
   (ప్రొప్రయిటర్ D. S. నారాయణ కంపెనీ-కాకినాడ
5. శ్రీ వేలూరి లక్ష్మీనరసింహ వెంకటరమణయ్య గారు.
   (భూస్వాములు. ఉల్లితోట వీధి, రాజమండ్రి).

ఈ యుదారాశయులకు మా కృతజ్ఞత దెలుపుచున్నాము.

# ప్రాచ్యపాశ్చాత్య సాహిత్య సిద్ధాంతములు

శ్రీ భాగవతుల కుటుంబరావు, M. A.

వస్తుతత్త్వావగాహనమున భారతీయుల ప్రజ్ఞ యకుంఠిత మైనది. సుజ్ఞేయమగు నాత్మతత్త్వమును కరతలామలకముఁ జేసికొనిన వారికి ప్రపంచిక వస్తుస్వరూపస్వభావనిరూపణములు కష్టసాధ్యములు కావు. యవిజ్ఞానముచే సర్వవిజ్ఞానము కల్గునో ఆయాత్మవిజ్ఞానము భారతీయుల సొమ్ము. సాహిత్యవిజ్ఞానము తదనుపాతియు నంతఃపాతియునై యుండక తప్పదు.

ప్రాచీనభారతీయమహర్షి "రసో వై సః" అనినాఁడు. రసము, బ్రహ్మ, ఆనందము, పర్యాయపదము లనినాఁడు "ఏతస్యైవానన్దస్యాన్యాని భూతాని మాత్రాముపజీవన్తి" యని తెల్పుటతో కావ్యానందము గూడ బ్రహ్మానందాంశరూపమే యని సూచించినాఁడు. భరతముని రససూత్రమును నిర్వచించినాఁడు.

"ఇతివృత్తం తు కావ్యస్య శరీరం పరికీర్తితం" అని "తు"శబ్దము నుపయోగించుటతో, ఇతివృత్తము కావ్యమునకు శరీరము మాత్రమే. ఆత్మ కానేరదని సూచించినాఁడు భామహాదులు సాహిత్యపాథోధిని మథించినారు. ఆనందవర్ధనాభినవగుప్తాదులు కొందఱు మాత్రమే యమృతసిద్ధినొందినారు. ఇతరులా యమృతాస్వాదనమునఁ దుష్టిపుష్టులనొందినారు. ధ్వన్యాలోకము, అభినవభారతి, రసగంగాధరము, సాహిత్యదర్పణము మొదలగు గ్రంథము లీయమృతమును తరతరములవారి కందఁజేసినవి. భారతీయసాహిత్యసిద్ధాంతములు సర్వతోముఖ వ్యాప్తినొంది సర్వసహృదయ హృదయోల్లాసమును గల్పించినవి.

ఇది యిట్లుండ, భారతీయసాహిత్యశాస్త్ర మసమగ్ర మనియు, అలంకార నిరూపణమాత్రపరితుష్ట మనియు నాధునికులు విమర్శించుచుండుట విజ్ఞులకుఁ దెలియనిది కాదు. భారతీయాలంకారశాస్త్ర కర్తా

విషయమును కొంతవఱకు క్లుప్తముగ నిరూపించుటకే యీరచన ముపక్రాంతమైనది.

కావ్యలక్షణము-1 "శబ్దార్థౌ సహితౌ కావ్యమ్"(భామహుఁడు) (2) "రీతిరాత్మా కావ్యస్య" (వామనుఁడు) (3) కావ్యస్యాత్మా ధ్వనిః" ఆనందవర్ధనుఁడు (4) "తదదోషౌ శబ్దార్థౌ సగుణావనలంకృతీ పునః క్వాపి" (మమ్మటుఁడు) (5) "వాక్యం రసాత్మకం కావ్యం" (విశ్వనాథుఁడు (6) రమణీయార్థప్రతిపాదకః శబ్దః కావ్యమ్" (జగన్నాథుఁడు) అనియు భారతీయాలంకారికుల కావ్యలక్షణములు కన్పడుచున్నవి.

ఇందు మొదటిలక్షణము శబ్దార్థములు కావ్యమని తెల్పుచున్నది, అనఁగా అలంకారయుతములైన శబ్దార్థములు కావ్యములని భావము. రసము నదొకటియున్నదని యీలక్షణకర్తయగు భామహునికిఁ దెలియకపోలేదు. కాని యీతని మతమున నలంకారములకే కావ్యమునఁ బ్రధానస్థానము గలదు. రసము గూడ దీనిలో నంతర్భావమునొందు ననియే యీతని యభిప్రాయము. "శరీరం తావదిష్టార్థవ్యవచ్ఛిన్నా పదావళిః" అనియు,"కావ్యశోభాకరాన్ ధర్మా నలంకారాన్ ప్రచక్షతే" అనియుఁ దెల్పినదండియు నీమార్గమునే యనుసరించి గుణ,రీతి, మార్గములకుఁగూడ నలంకారమునందే యంతర్భావమును జెప్పినాఁడు.

ఈవాదమునందు, సహితములైన శబ్దార్థములకుఁ బ్రాధాన్యముండుట A.C. Bradley మహాశయుఁడుఁదెల్పిన "If substance and form mean anything in the poem, then each is involved in the other and the question in which of them the value lies, has no sense అను వాక్యములను స్మృతికిఁ దెచ్చును.

రీతిరాత్మాకావ్యస్య యను రెండవలక్షణము "Style is the man" అను నింగ్లీషునందు ప్రసిద్ధమైన భావమును తలపునకుఁ దెచ్చుచున్నది. మమ్మటుని కావ్యలక్షణము భామహాదులనే యనుసరించి, కావ్యసామా

న్యమునకుఁగూడ సరిపోవుచున్నది. విశ్వనాథుని లక్షణము రసమునకు ప్రధానస్థాన మిచ్చుచున్నది. ఆనందవర్ధన, జగన్నాథపండితుల లక్షణములు, పూర్వము తెల్పిన యంశముల నన్నిటిని తమలో నంతర్భావము జేసికొని సమగ్రముగు రూపమున నున్నవి. తుదకు నిష్పన్నమగు నర్థ మేమనఁగా, రసము, లేక యానందమును గలిగించు నుత్తమ రచనమే కావ్యము.

ఇఁకఁ బాశ్చాత్యుల కావ్యలక్షణములను బరిశీలింతము.

1. What is poetry but the thoughts and words in which emotion spontaneously embodies itself (John Mill).

2. By poetry we mean the art of employing words in such a manner as to produce an illusion on the imagination, the art of doing by means of words what the painter does by means of colours. (Macaulay)

3. "Poetry is the language of the imagination and passions". (Hazlitt)

4. Poetry is the antithesis of science, having for its immediate subject pleasure, not truth. (Coleridge)

5. Poetry is simply the most delightful and perfect form of utterance that human words can reach. (Matthew Arnold)

6. It is the art of producing pleasure by the just expression of imaginative thonght and feeling in metrical language. (Courthope)

7. (An artist is one who, through the imposition of form on his particular material, creates for himself, and potentially for others, a unified contemplative experience, highly objective in character:) A poet is one who through the metrical arrangement of words, creates an experience of this kind and a metrical arrangement of words having such an effect is a poem.

— — — — — — —

I give the name poem not to the experience (although that is the end of all poetry) but to the words through which the experience is created. (G. Rostrevor Hamilton)

ఈలక్షణములు, భారతీయాలంకారికుల కావ్యలక్షణముల వలె స్పష్టార్థప్రతిపాదకములు కాకున్నను వీనియన్నిటి యందును ఆనంద జనకత్వమునకును కవిప్రతిభకును ప్రాధాన్యము కన్పడు చున్నది. కాల రిడ్జిమహాశయుని లక్షణము 'వాక్యం రసాత్మకం కావ్య'మను వచనమును పోలియున్నది. అయిదవ లక్షణము చదివినవారికి జగన్నాథపండితుని కావ్యలక్షణము జ్ఞప్తికి రాకుండదు. అట్లనే మిగిలిన లక్షణములు గూడ భారతీయాలంకారికుల లక్షణములతో నభిన్నములు కాకున్నను సదృశార్థస్ఫోరకములు కాకపోలేదు. ఇట్లు కావ్యమునకు లక్షణమును దెలుపుటయందే పాశ్చాత్యభారతీయ సాహిత్య సిద్ధాంతములలో సాదృశ్యము కనఁబడు చున్నది.

కావ్యనిర్మాణ సామగ్రి.

దండియనునాలంకారికుఁడు కావ్యనిర్మాణసామగ్రి నిట్లు తెల్పినాఁడు

నైసర్గికీ చ ప్రతిభా శ్రుతం చ బహునిర్మలమ్
అమన్దశ్చాభియోగోఽస్యాః కారణం కావ్యసంపదః.

ప్రతిభా, వ్యుత్పత్తి, అభ్యాసము, లోకశాస్త్రకావ్యాద్యవేక్షణ మును గవికిఁ గావలసిన సామగ్రి యని విజ్ఞుల యభిప్రాయము. అందును ప్రతిభయే ప్రధానము. ప్రతిభయున్నచో మిగిలినవి లేకున్నను అంతగా దోషము కాదు. మిగిలిన సామగ్రి యెంతయున్నను ప్రతిభ లేనిచో వ్యర్థమే యగును.

(1) అవ్యుత్పత్తికృతో దోషః శక్త్యా సంవ్రియతే కవేః
యస్త్వశక్తికృతో దోషః స ఝటిత్యవభాసతే.

(2) న కావ్యార్థవిరామోఽస్తి యది స్యాత్ప్రతిభాగుణః.

ఇవి యానందవర్ధనుని వాక్యములు. ఈ ప్రతిభను గుఱించి యాలంకారికు లెంతయో వర్ణించిరి.

"అపారే కావ్యసంసారే కవిరేవ ప్రజాపతిః
యథాస్మై రోచతే విశ్వం తథేదం పరివర్తతే.

శృంగారీ చేత్కవిః కావ్యే జాతం రసమయం జగత్
స ఏవ వీతరాగశ్చేత్ నీరసం సర్వమేవ తత్
భావా నచేతనా నపి చేతనవచ్చేతనా నచేతనవత్
వ్యవహారయతి యథేష్టం సుకవిః కావ్యే స్వతన్త్రతయా.

అను వాక్యములు కవియందలి ప్రతిభాశక్తిని వర్ణించునవే ఆంగ్లసారస్వతవిమర్శకు లందఱును (creative imagination) అనునది కవికి ముఖ్యమని తెల్పుచున్నారు (imagination) అనుదాని యనంత భేదములను సోదాహరణముగ నిరూపించుచున్నారు.
మన యాలంకారికులు వర్ణించు ప్రతిభాశక్తి కిది సన్నిహితమైనదియే యని విమర్శకులకుఁ దెలియఁగలదు.

The powers requisite for the production of poetry are, first those of observation and description .... ... .... secondly, sensibility, thirdly reflection ... .... fourthly imagination and fancy,— to modify, to create and to associate. Fifthly, invention ... ... and lastly judgment,— to decide how and where, and in what degree each of these faculties ought to be exerted. (Wordsworth.)

This energy is an absolute essential of poetry and of itself would constitute a poet, though not one of the highest class (Coleridge.)
వర్డ్స్వర్తు, కాలరిడ్జి, లైహంటు (Leigh Hunt) మొదలగువారీప్రతిభాశక్తి విశేషములను నిరూపించిరి. Ernest G. Moll అనునాయన తన Appreciation of poetry అను గ్రంథమున నాల్గవ యధ్యాయమున నీప్రతిభను Practical, reproductive, and creative అని మూడు విధములుగ విభజించి సోదాహరణముగ నిరూపించిరి. ఆయాభేదములను జదివి, మన యాలంకారికులు తెల్పిన అలంకారవిభేదములను సోదాహరణముగాఁ బరికించిన వారికి, ప్రాచ్యపాశ్చాత్యసిద్ధాంతములకుఁ గల సాదృశ్యసంబంధములు చాలవఱకుఁ దెలియఁ గలవు.

కావ్యప్రయోజనములు :— ఈ విషయమున నభినవగుప్తా చార్యు లీవిధముగఁ దెల్పినారు.

"తత్రకవేః తావత్ కీర్త్యాపి ప్రీతిరేవ సంపాద్యా. యదాహ "కీర్తిం స్వర్గఫలా మాహుః" ఇత్యాది. శ్రోతౄణాం చ వ్యుత్పత్తిర్యద్య ప్యస్తి, యథోక్తమ్ "ధర్మార్థకామమోక్షేషు వైచక్షణ్యం కలాసు చ కరోతి కీర్తిం ప్రీతిం చ సాధుకావ్యనిషేవణం-ఇతి. తథాపి ప్రీతిరేవప్రధా నమ్. అన్యథాప్రభుసమ్మితేభ్యో వేదాదిభ్యః మిత్రసంమితేభ్యశ్చ ఇతి హాసాదిభ్యఃవ్యుత్పత్తిహేతుభ్యః కోఽస్యకావ్యరూపస్యవ్యుత్పత్తిహేతోః జాయాసంమితత్వలక్షణో విశేష ఇతి ప్రాధాన్యేన ఆనంద ఏవోక్తః. చతు ర్వర్గవ్యుత్పత్తే రపి చానన్దఏవ పార్యన్తికం ముఖ్యం ఫలం" ఈ వ్యాఖ్యాన మునకు మూలమగు నానందవర్ధనుని వాక్య మీయర్థమునే సూత్ర ప్రాయముగఁ దెల్పినది- "అథచ రామాయణమహాభారతప్రభృతిని లక్ష్యే సర్వత్రప్రసిద్ధవ్యవహారం లక్షయతాం సహృదయానాం ఆనన్దో మనసి లభతాం ప్రతిష్ఠాం ఇతి ప్రకాశ్యతే"

దశరూపకకర్త తెల్పిన యభిప్రాయమిది—

ఆనన్దనిష్యన్దిషురూపకేషు వ్యుత్పత్తిమాత్రం ఫలమల్పబుద్ధేః
యోఽపీతిహాసాదివదాహ మూఢః తస్మై నమః
స్వాదుపరాఙ్ముఖాయ"

ప్రసిద్ధమైన యీక్రింది శ్లోకము గూడ కావ్యప్రయోజనములనే తెల్పుచున్నది.

"కావ్యం యశసేఽర్థకృతే వ్యవహారవిదే శివేతరక్షతయే
సద్యః పరనిర్వృతయే కాన్తాసమ్మితతయోపదేశయుజే"

వీనియన్నిటికంటెఁ బ్రాచీనమైన భరతుని నాట్యశాస్త్రమున నాట్యప్రయోజనమును గుఱించి యీవిధముగ నున్నది.

"క్రీడనీయకమిచ్ఛామో దృశ్యం శ్రవ్యంచ యద్భవేత్"
"ధర్మ్యమర్థ్యం యశస్యం చ సోపదేశం ససంగ్రహమ్
భవిష్యతశ్చలోకస్య సర్వకర్మానుదర్శకమ్
సర్వశాస్త్రార్థ సంపన్నం సర్వశిల్ప ప్రవర్తకమ్
నాట్యాఖ్యం పంచమం వేదం సేతిహాసం కరోమ్యహమ్"

ఇచటనే యభినవగుప్తుల వాక్యములను గొన్నిటిని అభినవ భారతినుండి తెలిసికొందము.

(1) "దృశ్య మితిహృద్యం శ్రవ్య మితివ్యుత్పత్తిప్రదం
ఇతిప్రీతివ్యుత్పత్తిప్రదమిత్యర్థః"
(2) "తేనానధికృతానామపి సుకుమారాణాం వ్యుత్పత్తిదాయి
నాట్యం శ్రుతశాస్త్రాణామపి సంవాదాదవిచలకార్యా
కార్యవివేక సిద్ధిరితి".

ఈ పై వాక్యముల యర్థములను బరిశీలించితిమేని కావ్యమునకు ఆనందమే పరమప్రయోజనమైనను, ఉపదేశముగూడ నొకప్రయోజనమే యనియు ననిపించును. కావ్యప్రయోజనము విషయమై మూఁడువాదములు ప్రధానముగఁ గనఁబడు చున్నను, మన ముపదేశానందములు రెండును కావ్యప్రయోజనములే యనిచెప్పుట కవకాశ మెక్కువ కనఁబడుచున్నది. విచారించినచో నుత్తమానందజనకమగు నదేదియు, ననుద్దిష్టముగ నైనను నుపదేశబోధకము కాకుండదు. ఈయుపదేశ గ్రహణాచరణముల వలనఁ గూడఁ గలుగునది తిరిగి యానందమేయగును. ఉపదేశసమయమున నానందమే సాధనమై, ఉపదేశగ్రహణాచరణ తత్ఫలప్రాప్త్యనంతర మాయానందమే సాధ్యమైనది. ఇది యిచటిరహస్యమని తోఁచుచున్నది.—మనయాలంకారికుల యభిప్రాయము లిట్లుండ పాశ్చాత్త్య విమర్శకుల భావములు గూడ నేతత్సదృశములే యగుట పాఠకుల కాశ్చర్యము గొలుపరాదు. ఏలన, ధీమంతు లన్నితావులను,

సాధారణముగ నొకరీతిగనే తలపోయుచుండు—పాశ్చాత్యవిమర్శకు లేమి తెల్పిరో చూడుడు.

1. Poesy therefore is an art of imitation ... ... ... ... with the end to teach and delight.

Sir P. Sidney, Apology for Poetry.

2. The right use of Poetry is to mingle profit with pleasure, and so to delight the reader with pleasantness of his art, as in the meantime his mind may be well instructed with knowledge and wisdom.

W. Webbe, A discourse of English Poetry.

3. Delight is the chief, if not the only, end of Poesy; instruction can be admitted but in the second place, for poesy only instructs while it delights.

J. Dryden, Defence of an essay of Dramatic Poesy

To instruct delightfully is the end of all Poetry.

J. Dryden, Preface to Troilus and Cressida.

వీరిలోఁగూడ నుపదేశాదులు కళకు ప్రయోజనములు కావనియు, కళ కొఱకే కళనారాధింప వలయుననియు తెల్పినవారున్నారు.

Art is to be loved, not because of its effects, but because of itself; not because it is useful for spiritual pleasure, or even for moral culture, but because it is art and the highest in man, and the soul of all Beauty. To inquire after its utility would be like inquiring after the utility of a God ... .... .... ...

T. Carlyle, State of Grammar Literature.

అయినను Hudson తన గ్రంథమున * తెలిపినట్లు, ఈవాదమును ప్రముఖు లనేకు లంగీకరింప లేదు — ఇంకను పలువురు విమర్శ

* An Introduction to the study of Literature

కులు ఆనందమే కావ్యప్రయోజనమని తెల్పుచు ఉపదేశము ప్రబంధవ్యంగ్యముగా నుండవచ్చు ననియు నుండవలెననియు నందుచే నుపదేశము ప్రధానముగ చెప్పరాదనియు సూచించినారు. ఈక్రిందివాక్యములను కొన్నిటిని పరిశీలించుచో నవీనవస్తుసంవిధానములు తెల్పిన వాక్యముల కివి స్వేచ్ఛానువాదములో వ్యాఖ్యానములో యనిపించును. మనయాలంకారికులు ప్రబంధవ్యంగ్యమనునది యుండుననియు, నది గ్రంథమంతయుఁ జదివిన తరువాత స్ఫురించు నర్థమనియు చెప్పి భారతము నందలి గాథలను, భారతమును గూడ నుదాహరించినారు. కావ్యమునందు నీతి వాచ్యముగా నుండకూడదనియే మనవారు తెల్పినారు. కాన్తాసమ్మితతయోపదేశయుజే యనుటలోనే ధర్మములు వ్యంగ్యములే యని తెలియుచున్నది. ఇఁక నీక్రింది యాంగ్లవాక్యములఁ జదువుదము.

1. that in metaphysical language, the moral of an epos or a drama should be immanent, not transient; or otherwise that it should be vitally distributed through the whole organisation of the tree, not gathered or secreted into a sort of red berry or racemus, pendent at the end of its boughs.

   T. Dequincey, Milton V. Southey and Landor

2. Poetry or any one of the five arts can teach only as nature teaches, as forests teach as the Sea teaches, as infancy teaches viz by deep impulse, by hieroglyphic suggestion. Their teaching is not direct or explicit, but lurking, implicit, masked in deep incarnations. To teach formally and professedly is to abandon the very differential character and principle of poetry .... .... .... The great moral, for instance, the last result of the "Paradise lost" is once formally announced viz "to justify the ways of God to man !, but it teaches itself only by diffusing its lesson through the entire poem in the total succession of events and purposes; and

even this succession teaches it only when the whole is gathered into unity by a reflex act of meditation; just as the pulsation of the physical heart can exist only when all the parts in an animal system are locked into one organization.

T. De Quincey—Alexander Pope.

3. A poem deserves its title only in as much as it excites by elevating the soul. The value of the poem is in the ratio of this elevating excitement ... ........ That pleasure which is at once the most pure, the most elevating and the most intense, is derived, I maintain from the contemplation of the beautiful. In the contemplation of beauty we alone find it possible to attain that pleasurable elevation or excitement of the soul, which we recognise as the poetic sentiment, and which is so easily distinguished from truth ... .... ... ... .... ... It by no means follows, however, that the incitements of passion, or the precepts of duty, or even the lessons of truth, may not be introduced into a poem and with advantage; for they may subserve, incidentally, in various ways, the general purposes of the work; but the true artist will always contrive to tone them down in proper subjection to that beauty which is the atmosphere and the real essence of the poem.

Dividing the world of mind into its three most immediately obvious distinctions, we have the pure intellect, taste, and the moral sense. I place taste in the middle, because it is just this position which in the mind, it occupies. It holds intimate relations with either extreme; but from the moral sense is separated by so faint a difference that Aristotle has not hesitated to place some of its operations among the virtues themselves. Nevertheless we find the offices of the two marked with a sufficient distinction. Just as the intellect concerns itself with truth, so taste informs us

of the beautiful, while the moral sense is regardful of duty. Of this latter, while conscience teaches the obligation, and reason the expediency, Taste contents herself with displaying the charms:— waging war upon vice solely on the ground of her deformity - her disproportion - her animosity to the fitting, to the apropriate, to the harmonious - in a word, to Beauty.

ibid.

4. The office of poetry is not moral instruction, but moral emulation, not doctrine, but inspiration.

G. H. Lewes — Inner life of Art.

కావ్యము ధర్మార్థకామములకు సంబంధించిన దని యెప్పుడు తెల్పితిమో అపుడే కావ్యము సంఘమునకును జీవితమునకును సంబంధించిన దనియు, నుత్తమకావ్య ముత్తమ జీవితప్రబోధకముగ నుండు ననియు మన మూహింపవచ్చును. ఉత్తమజీవిత మెప్పుడు నుత్తమాదర్శప్రబోధకముగనే యుండును. అవినీతి కందు తావుండదు. ఇంక ప్రసిద్ధ విమర్శకులగు Arnold గారి యీక్రింది వాక్యములను చదువుడు.

"A poetry of revolt against moral ideas is a poetry of revolt against life."

గొప్పతత్త్వవేత్తయు, కవియునగు కాలరిడ్జిగారు, ఎమర్సను పండితులును ఈక్రింది యభిప్రాయముల నీవిషయమునం దెల్పిరి.

No man was ever yet a great poet without being at the same time a profound philosopher. (Coleridge)

The great poets are judged by the frame of mind they induce. (Emerson)

ఈ పై వాదములను చూచినవారికి, అభినవగుప్తాచార్యులు తమ యభినవభారతి వ్యాఖ్యానమున దెల్పిన "ప్రీతి వ్యుత్పత్తిప్రదమ్" అను వాక్యార్థమునకు మూలమగు భరతముని తెల్పిన "దృశ్యం శ్రవ్యంచ"

యనువాక్యార్థము—ఆనందమే పరమప్రయోజనమను వాదమునకును, నీతియే పరమప్రయోజనమను వాదమునకును మధ్యస్థమై యుక్తి యుక్తముగ నున్నదని యంగీకరింపకపోదు. S. H. Burton అను విమర్శకమహాశయుఁడు గూడ The criticism of poetry అను గ్రంథమున నీ రెండు వాదముల స్వరూపమును సూక్ష్మముగ స్పష్టముగఁ దెల్పి, ఈవిషయమున నిర్ణయము జేయుట కష్టసాధ్యమనియు తెల్పియు నీమధ్యస్థమార్గమునే పెక్కురు నేఁడెంతు లనుసరించుచున్నారని చూపినారు.

"Many thoughtful readers of poetry are agreed in rejecting the extremeties on both sides, yet still they find with Coleridge the poetry which merely gives pleasure is fanciful, and poetry which combines the giving of pleasure with the discovery of truth is imaginative. They condemn poetry which too obviously and narrowly teaches, but while enjoying that poetry which is full of "natural magic," they find their deepest and most abiding satisfaction and pleasure in poetry which unites "natural magic and moral profundity" (Matthew Arnold) They expect in other words, that a poem shall enlarge their experience and modify their sensibility before they will accord to it the title of great."

## కావ్యవస్తువు.

కావ్యమునకు వస్తు వేది యుండవలయును? "జగద్గ్రావప్రఖ్యం నిజరసభరాత్సారయతిచ" అనురీతిని అచేతనములగు శిలలవలె నీరసమైన వస్తువుల నన్నిటిని రసమయముగఁ జేయుశక్తి గలకవికి 'యస్మిన్న కించిదపి కించిదివావభాతి' అనువిధమున శూన్యమునకు గూడ రూపమును ప్రసాదింపఁ గల కవికి ప్రపంచమున నేవిషయమైనను నుపాదేయమే యగును—ఈవిషయ మాలంకారికు లంగీకరించినారు. కాని మహాకావ్యమునకును, రూపకములలో నాటకమునకును ప్రఖ్యాతేతివృత్తము, పురాణాది ప్రసిద్ధ ముండుటయే మంచి దనినారు. అప్పుడు

కవిశ్రమ కొంతేగాఁ దగ్గననియు, దోషము లంతేగా నుండవనియు, కవి కథానిర్మాణమునకై యెక్కువ బాధ పడనక్కఱలేదనియు, రస పోషణమును చూచుకొనినఁ జాలుననియు, నీవిమర్శకుల యభిప్రాయము— కథను గ్రహించునప్పుడే కవి జాగ్రూకతను వహించి, విభావానుభావాదిసామగ్రీవర్ణనమునకే కథ యుచితమో దానినే గ్రహింపవలయును. గ్రహించిన దానిలో నక్కఱయగు సన్నివేశములను మాత్రమే గ్రహించి మిగిలిన వానిని వదలవలెను. గ్రహించిన వానిని రసమయముగాఁ జేయవలయును.

"యదితిహాసాదిషు రసవతీషు కథాసు వివిధాసు సతీష్వపి యత్తత్రి విభావాద్యౌచిత్యవత్ కథాశరీరం తదేవగ్రాహ్యం నేతరత్ వృత్తాదపిచ కథాశరీరాత్ ఉత్ప్రేక్షితే విశేషతః ప్రయత్నవతాభవితవ్యమ్ । తత్రహ్యనవధానాత్ స్ఖలతః కవేరవ్యుత్పత్తిసంభావనా మహతీభవతి ।

సన్తిసిద్ధరసప్రఖ్యాయేచ రామాయణాదయః కథాశ్రయా
నతైర్యోజ్యాస్వేచ్ఛా రసవిరోధినీ॥

పాశ్చాత్యవిమర్శకులలోఁ గూడ గొందఱు ఏవస్తువైనను, అది యెంత యల్పమైనను, కావ్యమునకు విషయముగా నుండవచ్చునని వాదించిరి. అయినను ఉదాత్తవస్తువును గ్రహించుటయు, రసపోషణ కనువగు కథను స్వీకరించుటకు రచయితకుఁ జాలసాయము చేయునని తెల్పినవారును గలరు. కొన్ని యభిప్రాయములను చూడుడు—

1. Poetry is not debarred from any matter which may be expressed by pen or speech.

   W. Webbe—Discourses of English poetry.

2. Poesy ought not to be employed upon an unworthy matter and subject, nor used to vain purposes.

   G. Puttenham—Art of English poetry.

3. As the description of great men and great actions is the constant design of a poet, so the descriptions of worthy

circumstances are necessary accessions to a poem, and being well performed are the jewels and most precious ornaments of poesy.

T. Hobbes—Answer to Davenant.

4. The subject of a poet either in tragedy or in an epic poem is a great action of some illustrious hero.

J. Dryden - Essay of Heroic poetry.

5. It is the honourable characteristic of poetry that its materials are to be found in every subject which can interest the human mind. The evidence of this fact is to be sought, not in the writings of critics, but in those of poets themselves.

W. Wordsworth—Advertisement to lyrical ballads.

6. Let our poets look to this : is their feeling really finer, truer, and their vision deeper than that of the men – they have nothing to fear, even from the humblest subject; it is not so — they have nothing to hope, but an ephemeral favour, even from the highest.

T. Carlyle - Essay on Burns.

7. In my mind, the highest of all poetry is ethical poetry, as the highest of all earthy objects must be moral truth.

Lord Byron - Letter to John Murray.

8. The subjects of poetry are as various as Nature herself ... ... They are no great subjects but such as are made so by the genius of the artist .... ... .... Genius can ennoble the lowest subject, as the want of it may debase the highest.

W. Roscoe—Poetical character of Pope.

9. "The poet then has in the first place to select an excellent action; and what actions are the most excellent ? Those certainly, which most powerfully appeal to the great primary human affections; to those elementary feelings which subsist permanently in the race

and which are independent of time. These feelings are permanent and the same.

M. Arnold - Preface to poems.

"Their theory and practice alike, the admirable treatise of Aristotle, and the unrivalled works of their poets, exclaim with a thousand tongues "All depends upon the subject; choose a fitting action, penetrate yourself with the feeling of its situations; this done everything else will follow."

ibid.

"I only counsel him to choose for his subjects great actions, without regarding to what time they belong. Nor do I deny that the poetic faculty can and does manifest itself in treating the most trifling action, the most hopeless subject. But it is a pity that power should be compelled to impart interest and force to his subject, instead of receiving them from it, and thereby doubling his impressiveness. There is, it has been excellently said, an immortal strength in the stories of great actions; the most gifted poet, then may well be glad to supplement with it that mortal weakness which in presence of the vast spectacle of life and the world, he must for ever feel to be his individual portion.

ibid (2nd edition)

## శాస్త్ర నియమములు

ప్రాచీన వాఙ్మయమున నుత్తమగ్రంథములను జూచి, యాలంకారికు లుత్తమకావ్యనాటకములకు వలయు లక్షణములను తెలిపి, కవి కాఁదగిన వానికి మంచికావ్యము వ్రాయనెంచినవానికి మార్గదర్శకము లగు నియమములను సూచించిరి. కాని కవులు గ్రుడ్డిగా నీ నియమము లనే పాటింపవలయునని తెలుపలేదు. ఈనియమములన్నియు రసాభివ్యక్తి కనుగుణముగనే యుండవలయుననియు కవియగు నతఁడు స్వతం

ముగ నాలోచించి సాహిత్యమును పరిశీలించుటయే ప్రధానలక్షణ మనియు నుపయోగించునట్టి లక్షణము తెల్పినాడు. ఆనాన గుణముగ కథమునకు ఆరోపణలు చేయుటకు ప్రయత్నించుటయు చెప్పినాడు.

విభావ భావానుభావ సంచార్యౌచిత్యచారుణః
విధిః కథాశరీరస్య వృత్తస్యోత్ప్రేక్షితస్య వా
ఇతివృత్తవశాయాతాం త్యక్త్వాననుగుణాం స్థితిం
ఉత్ప్రేక్ష్యోప్యన్తరాభీష్ట రసోచితకథోన్నయః
సంధిసంధ్యంగఘటనం రసాభివ్యక్త్యపేక్షయా
న తు కేవలయా శాస్త్రస్థితిసంపాదనేచ్ఛయా॥

పాశ్చాత్త్యవిద్వాంసుల సరణియు నిట్టిదె.

1. Better a mechanic rule were stretched or broken than a great beauty were omitted.

J. Dryden - Dedication of the Aeneis.

2. To judge .. .. of Shakespeare by Aristotle's rules is like trying a man by the laws of one country who acted under those of another.

A Pope. Preface to Shakespeare.

3. The precepts of the art of poesy were posterior to practice — — — A petulant rejection, and an implicit veneration of the rules of the ancient critics are equally destructive of true taste.

J. Warton —Essay on Pope.

4. "For rules like crutcpes are a needful aid to the lame, though an impediment to the strong."

E. Young - Conjectures on original composition.

5. The art of poetry is — — —, universally, the art of pleasing and all its rules, but so many means which experience finds most conducive to that end.

R. Hurd - On the idea of universal poetry.

6. Could a rule be given from without, poetry would cease to be poetry and sink into a mechanical art.

S. T. Coleridge.

భారతీయాలంకారశాస్త్రమున ఔచిత్యమను సంశమునకు ప్రముఖస్థానము కలదు. కావ్యమున కాత్మ రసధ్వని. ఆరసమున కౌచిత్యమాత్మ యగును. కావున నౌచిత్యభంగము కంటె భిన్నమైన రసభంగ కారణము లేదని యానందవర్ధనాదుల మతము.

1. "అనౌచిత్యాత్ ఋతే నాన్యత్ రసభంగస్య కారణమ్
ఔచిత్యోపనిబన్ధస్తు రసస్యోపనిషత్పరా॥
2. వాచ్యానాం వాచకానాంచ యదౌచిత్యేన యోజనమ్
రసాదివిషయేణైతత్ ముఖ్యంకర్మ మహాకవేః॥

(ధ్వన్యాలోకము)

3. ఔచిత్యస్య చమత్కారకారిణశ్చారుచర్వణే
రసజీవితభూతస్య విచారం కురుతేఽధునా॥

(క్షేమేన్ద్రుడు)

ఔచిత్య మనేకవిధములఁ గలదు. ఒక్కొక్క భావమును తెల్పుటకొక్కొక్క వృత్తమే యుచితముగ నుండును. శాన్తిప్రియులు మాట్లాడు భాష వేఱు. రౌద్రప్రియుల పలుకుబడి మఱియొకతీరు. శృంగారరస ప్రతిపాదనమునకుఁ బనికివచ్చు భాష రౌద్రరసమునఁ బనికిరాదు. సమాసములన్ని యెడలను సౌందర్యము నీయవు. సమాస విరహితమైన భాష యొక్కొక్కచో పేలవముగ నుండును. దేవతలకు సంబంధించిన పరాక్రమాతిశయవర్ణనమునకును మనుష్యాశ్రయపరాక్రమాతిశయవర్ణనమునకును విభేద ముండవలయును. ఇటులే మాధుర్యాది గుణముల విషయమునను గూడఁ దెలియవలెను. ఈవిధముగ నన్ని యంశములును అన్నివిధముల నుచితములుగఁ గన్పడినప్పుడే కావ్యము రసాకరమై హృదయాహ్లాది యగును. ఇది ఆనందవర్ధనక్షేమేంద్రాదుల మతము. ఆనందవర్ధనుని ధ్వన్యాలోకమునను, క్షేమేంద్రుని ఔచిత్య విచారచర్చయందును, ఈవిషయములు వర్ణితములైనవి. పదౌచిత్యము వాక్యౌచిత్యము, ప్రబన్ధార్థౌచిత్యము, గుణౌచిత్యము, సంఘటనౌచి

త్యము, క్రియౌచిత్యము, విశేషణౌచిత్యము, కారకౌచిత్యము, లింగౌచిత్యము మొదలగు నౌచిత్యభేదము లనన్తములుగ నీరెండుగ్రంథముల యందు నుదాహృతములైనవి.

"గుణానాశ్రిత్యతిష్ఠన్తి మాధుర్యాదీన్ వ్యనక్తిసా
రసాంస్తన్నియమే హేతు రౌచిత్యం వక్తృవాచ్యయోః"
విషయాశ్రయమప్యన్యదౌచిత్యం తాం నియచ్ఛతి
కావ్యప్రభేదాశ్రయతః స్థితా భేదవతీహి సా
ఏతద్యథోక్తమౌచిత్యమేవ తస్యానియామకమ్
సర్వత్రగద్యబన్ధేపి చ్ఛన్దోనియమ వర్జితే
రసబన్ధోక్తమౌచిత్యం భాతి సర్వత్ర సంశ్రితా
రచనా, విషయాపేక్షం తత్తుకించి ద్విభేదవత్."

ఈయౌచిత్యమునే పాశ్చాత్త్యవిమర్శకులు Propriety అని యందురు. వారుగూడ నీయౌచిత్యము ప్రతిరచనమున కావశ్యకమే యనియు, లేకున్న నాకావ్య మంగసౌష్ఠవానురూప్యములు లేని శరీరమువలె వికృతముగానే యుండుననియు, దెల్పియే యున్నారు. ధ్వనికర్తయు సంధిసంధ్యంగఘటనము రసాభివ్యక్తి కనుగుణముగ నుండవలయునని వివరించినాడు. రసపోషణ మానందదాయక మగును గదాయని తలచి, రసప్రతిపాదనమునే ఎక్కువగునట్లు సేయగూడదు—అట్లని అల్పాల్పముగ వర్ణింపరాదు.

అకాండ ఏవ విచ్ఛిత్తి రకాండేచ ప్రకాశనమ్
విస్తరేణాన్వితస్యాపి వస్తునోఽన్యస్య వర్ణనమ్
పరిపోషం గతస్యాపి పౌనఃపున్యేన దీపనమ్
రసస్యస్యాద్విరోధాయ వృత్త్యనౌచిత్యమేవచ
—— —— —— పునశ్చాయ మన్యోరసభంగహేతురవధారణీయో యత్పరిపోషంగతస్యాపి రసస్యపౌనఃపున్యేన

దీపనమ్. ఉపభుక్తోహిరసః స్వసామగ్రీలబ్ధపరిపో
షః పునఃపునరామృశ్యమాణః పరిమ్లానకుసుమకల్పః
కల్పతే — ధ్వన్యాలోకము.

ఇక పాశ్చాత్యపండితుల యభిప్రాయములను పరికింతము.

I. It must have also a magnitude – for the beauty consists in magnitude and order—the unity here spoken is ... ... ... relative and compound, a unity consisting of different parts, the relation of which to each other and to the whole is easily perceived at one view. On this depends the perception of beauty—Twining— Poetics.

The second requisite of manners is propriety. There is a manly character of bravery and fierceness which cannot, with propriety be given to a woman.

Poetics—Aristotle

"To employ with propriety any of these modes of speech .... .... is a great excellence" Aristotle

"One must mind however that the episodes are appropriate .... ... Aristotle.

A metaphor ought not to be so far-fetched as that the similitude may not easily appear.

Hobbe's Digest of Aristotles Rhetoric.

Elocutions are made decent

1. By speaking feelingly, that is with such passion as is fit for the matter he is in; is angerly in matter of injury.
2. By speaking as becomes the person of the speaker; as for a gentleman to speak eruditely.
3. By speaking proportionately to the matter as of great affairs to speak in high, and of mean in a low style — ibid

II. High language is not for indiscriminate use ; for to put great and dignified words on petty trifles would be like putting a tragic mask on a baby.

Longinus—on the sublime.

III. The rightful metre for the exploits of princes and leaders and the sad story of war has been shown us by Homer .... ... A comic theme refuses to be unfolded in tragic verses .... ....
Let each style maintain the fitting place which belongs to it. ... ...
Either follow tradition or invent a consistent story. If in your tale you represent the renowned Achilles, let him appear restless, passionate, inexorable dauntless etc .... ... ...
You must mark the character of every age and assign a seemly manner to man's shifting dispositions and years .... .... ...
If the speaker's words fail to express his mental state, a Roman audience, high and low will roar with laughter .... ....
Art of poetry—Horace (Monon).

IV. Beauty usually designates proportionate arrangements of constituents ... ... T. Sturge Moore.

V. The desire of carrying things to a greater height of pleasure and admiration than, omnibus trutinatis, they are susceptible of, is one great cause of the corruption of poetry. S. T. Coleridge—Anima Poetae.

## రీతి లేక శైలి.

రీతి మార్గము, అనువిషయమున అలంకారశాస్త్రములయందు విశేషవ్యాఖ్యానము లున్నవి. రీతిని గుఱించి వివరింపని యాలంకారికుఁడే లేడనవచ్చును — ప్రధానముగ వైదర్భి, గౌడి, పాంచాలి అను మూఁడు విధముల రీతులు మనపూర్వులు తెల్పినారు. ఇంకను అనేక నామములతో ననేకులు, ముఖ్యముగ వక్రోక్తి జీవితకర్తయగు కుస్తకుఁడు మొదలగువారు రీతులను వర్ణించినారు. మాధుర్యము, ఓజస్సు ప్రసాదము అనుగుణములు గూడ నీరీతులకు సంబంధించినవియే. కొన్ని శబ్దములే మాధుర్యవ్యంజకము లగును. ఓజోవ్యంజకములగు శబ్దములును కొన్నియే. అటులే ప్రతిపాద్యమగు రసము ననుసరించి యీరీతి

గుణాదులు గూడ మారుచుండును. — ఇంను వైదర్భీరీతియు, ప్రసాద గుణమును ఎక్కువ మన్ననను పొందినవి — పదములయొక్క సంఘటనయే రీతియని యాలంకారికుల మతము.- ఈసంఘటనను గుఱించి యానందవర్ధనాచార్యులు గూడ విశేషముగ వివరించినారు. అలంకారికు లందఱును గుణదోషములను విపులముగ వర్ణించినారు. ఇవన్నియు పాఠకులు సమగ్రముగ నేదేని యలంకారగ్రంథమునఁ జూడనగును. దిఙ్మాత్రముగ కొన్ని ప్రమాణవాక్యములిచ్చుచున్నాను.

1. శ్లేషః ప్రసాద స్సమతా సమాధిః మాధుర్యమోజః పదసౌకుమార్యమ్
అర్థస్య వ్యక్తిరుదారతాచ కాన్తిశ్చ కావ్యస్యగుణాదశైతే.
నాట్యశాస్త్రము.

2. సమగ్రగుణావైదర్భీ
ఓజః కాన్తిమతీ గౌడీయా
మాధుర్య సౌకుమార్యోపపన్నా పాంచాలీ
తాసాం పూర్వాగ్రాహ్యగుణసాకల్యాత్ — వామనుడు.

3. వైదర్భీ - పాంచాల్యౌ ప్రేయసి కరుణే భయానకాద్భుతయో
లాటీయా-గౌడీయే, రౌద్రేకుర్యాత్ యథౌచిత్యమ్--రుద్రటుడు

కుస్తకు డీనామములను తీసివేసి సుకుమారమార్గము విచిత్రమార్గము, మధ్యమామార్గము అని మఱియొక విధముగ నామకరణముఁ జేసినాడు- అనగా వైదర్భి మొదలగు నామములు దేశము ననుసరించి వచ్చినవి. కుస్తకుఁడు కవిస్వభావము ననుసరించి నామకరణము చేసినాడు. ఇతని సుకుమారమార్గమునకు మాధుర్యము, ప్రసాదము, లావణ్యము, ఆభిజాత్యము అను గుణములను తెలిపి వివరించినాడు.

4. గుణానాంహి మాధుర్యప్రసాదప్రకర్షః కరుణ విప్రలంభ శృంగార విషయఏవ । రౌద్రాద్భుతవిషయ మోజః । మాధుర్య

ప్రసాదో రసభావతదాభాస విషయో వేవ "ఆనందవర్ధనుడు"
సర్వాసుచ సంఘటనాసు—ప్రసాదాఖ్యోగుణో వ్యాపీ
ఆనందవర్ధనుడు

ఈరీతికి వక్తృవాచ్యవిషయౌచిత్యములు నియామకములనియు నానన్దవర్ధనుని మతమింతకుం బూర్వ మౌచిత్యనిరూపణప్రకరణమున నుదాహృత మైనది.

5. మూర్ధ్ని వర్గాన్త్యగాః స్పర్శాః అటవర్గారణౌలఘూ
అవృత్తిర్మధ్యవృత్తిర్వా మాధుర్యే ఘటనాతథా
యోగ ఆద్యతృతీయాభ్యా మన్త్యయోః రేణతుల్యయోః
టాదిః శషౌవృత్తిదైర్ఘ్యం గుమ్ఫఉద్ధతఓజసి

ఇక నొక్క ప్రధానవిషయమును గూడ మన మిచట పరామర్శింప వలయును. శబ్దమునకు అభిధా, లక్షణా, వ్యంజనా అనువ్యాపారములు మూఁడుకలవనియు, అటులే అర్థముగూడ వాచ్యము, లక్ష్యము, వ్యంగ్యము నని మూఁడువిధములుగ నుండుననియు, అందు వ్యంగ్యార్థ ప్రధానమైన కావ్య ముత్తమ శ్రేణికిఁ జెందుననియు, కవియగు నతఁడు ప్రతిశబ్దము నుపయోగించునపుడు శ్రద్ధాళువై యుండవలయుననియు నానన్దవర్ధనుఁడు తెలిపినాఁడు.

"ప్రతీయమానం పునరన్యదేవ వస్త్వస్తి వాణీషు మహాకవినాం
యత్తత్ప్రసిద్ధావయవాతిరిక్తం విభాతి లావణ్య మివాంగనాసు"
ఉక్త్యన్తరేణాశక్యం యత్తచ్చారుత్వం ప్రకాశయన్
శబ్దోవ్యంజకతాం బిభ్రత్ ధ్వన్యుక్తేర్విషయీభవేత్"
సోఽర్థస్తద్వ్యక్తిసామర్థ్య యోగీశబ్దశ్చకశ్చన
యత్నతః ప్రత్యభిజ్ఞేయౌ తే శబ్దార్థౌమహాకవేః" ధ్వన్యాలోకము.

ఈవిషయమునఁ గూడ పాశ్చాత్త్యవిమర్శకుల యభిప్రాయములు తుల్యముగనే కనుపడుచున్నవి.

అరిస్టాటిల్ మతమున సాహిత్యకశైలియు, వాదశైలియు పరస్పర భిన్నములు.

1. The style that should be read ought to be more exact but the style of pleader ought to be suited to action and pronunciation.
2. డెమెట్రియస్ అనువిమర్శకుఁడు శైలిని గుఱించి ప్రత్యేక గ్రంథము వ్రాసినాఁడు.
   - (a) The simple kinds of style are four—plain, stately, polished, and powerful.
   - (b) A long syllable at the beginning produces an explosive effect, and at the end it leaves the hearer on a stately note.
   - (c) Compound words are out of place in the plain style. These too, belong to the opposite style.
   - (d) Sometimes harshness of language adds power especially when the theme requires.
   - (e) An idea suggested is more weighty; simplicity of statement excites contempt.
3. "For different styles with different subjects sort
   As several garbs with country town and court".
   Pope-Essay on criticism.
4. Perspicuity is 'the first and most necessary qualification .... .... it must also be sublime.
   Addison-Spectator.
5. The infallible test of a blameless style .... ... (is) its untranslatableness in words of the same language without injury to the meaning.
   S. T. Coleridge-Biographia Literaria.
6. Arnold గారు grand severe, grand simple అని రెండువిధములగు రీతులను చెప్పినారు. "Both these styles, the simple and severe, are truly grand.
   On translating Homer.
7. All style prosaic as well as poetic involves a consideration of the fact that words do these two different things-they convey meanings and they convey suggestions.
   R. M. Alden.

8. It has always been recognised that words do more than merely express meaning, they sound and they suggest.... .... John Sparrow.

9. Language may be divided according to its uses into two broad classifications (1) emotional, suggestive or evocative language .... .... (2) Symbolic language.

H. R. Huse.

10. Literary art therefore will always be in some degree suggestion; and the height of literary art is to make the power of suggestion in language as commanding, as far reaching as vivid, as subtle as possible.

Abercromby.

11. "Plato pointed out in the cratylus that long vowels a and β (e) suit the expression of largeness and length. P'(R) suggests motion & violence; λ (l) slipping and smoothness, the sibilants δ, ℨ and ξ s, z, notions of seething, shivering and windy sounds, while the dentals δ and λ (d, t) express bending and rest. R prevails in descriptions of harsh noises generally."

Henry Bett.

## రసానుభవము

కావ్యజన్యానందమునకు రసమని పేరు పెట్టినారు. విభావానుభావసంచారిభావసంయోగమువలన రసనిష్పత్తి యగునని భరతముని సూత్రము తెల్పుచున్నది. భావములను సంచారిభావములనియు స్థాయిభావములనియు విభాగము చేసినారు. మానవుని హృదయమున స్థిరముగ నుండు భావములను, సహజముగ నుండు భావములను స్థాయిభావములనినారు. క్షణికములుగ నుదయించువానిని సంచారిభావములనినారు. ఆధునిక మనస్తత్వశాస్త్రజ్ఞుల యూహలు మన యాలంకారికుల భావములతో సరిపోవునని విమర్శకులు తెల్పుచున్నారు. Mcdougall అను పాశ్చాత్యపండితుఁడు fear, danger, positive self feeling. negative self feeling, laughter, disgust, tender emotion, wonder and lust అనునవి primary emotions అని తెల్పినాఁడు, ఇవి మనవారు తెల్పిన స్థాయిభావములకు సరిపోవు

చున్నవి. ఇంక విభావానుభావవిభాగము సరియైన దనుటకు సామాన్య విజ్ఞానమే చాలును. కాంగా కావ్యనాటకాదుల వలనంగలుగు నానంద ము బ్రహ్మానందసబ్రహ్మచారి యని మనవారు తెల్పినారు. కావ్యా నందము బ్రహ్మానందము కాదు. తత్సదృశము అనియే ఈ వాక్యమున కభిప్రాయము. మన యాలంకారికు లింతటితో నాగలేదు. ఈయానంద స్వరూప మెట్లుండునో వివరించినారు. ఇది "వీతవిఘ్నా" అనినారు. అనగా ఏ విధమైన విఘ్నములును లేని అనుభవము. ఈ స్థితిని పొందు టకుం బూర్వము పేక్షకుని మనస్సున నెట్లు కరిణామపరిణతి కల్గునో యభినవగుప్తుండు వర్ణించినాండు. అభినవగుప్తాదుల వాక్యములను, పాశ్చాత్యపండితుల వాక్యములను పరిశీలించువారికి, మనపూర్వుల ప్రతిభ హృదయమునకు గోచర మగును.

రసప్రతీతి కేడు విఘ్నములు గలవని యభినవగుప్తులు తెల్పి నారు.

"విఘ్నాశ్చాస్యాం సప్త, (1) ప్రతిపత్తావయోగ్యతా సంభావ నావిరహోనామ (2,3) స్వగతత్వపరగతత్వనియమేన దేశకాలవిశేషా వేశః (4) నిజసుఖాదివివశీభావః (5) ప్రతీత్యుపాయవైకల్యస్ఫుటత్వా భావః(6) అప్రధానతా (7) సంశయయోగశ్చ. ఈవిఘ్నములు తొలంగి నపుడే యానందము కల్గును. ఇవి తొలంగుటకు నటుల వేషరచనాదులు కొంతవఱ కుపకరించును.

"అయ మత్ర సంక్షేపః. ముకుటప్రతిశీర్షకాదినా తావన్నటబుద్ధి రాచ్ఛాద్యతే. గాఢప్రాక్తనసంవిత్సంస్కారాచ్చ కావ్యబలానీయమా నాపి నతత్రరామధీ ర్విశ్రామ్యతి. అతఏవోభయదేశకాలత్యాగః రో మాంచాదయశ్చ భూయసా స్తరతిప్రతీతికారితయా దృష్టాస్తాపి లౌకి కాదేశకాలానియమేన తతిరతిం గమయన్తి। యస్యాం స్వాత్మాపి తద్వాసనావత్త్వా దనుప్రవిష్టః అతఏవ తటస్థతయా రత్యవగమః, నచ, నియతకారణతయా, యేనార్జనాభిష్వంగసంభావనా, నచనియతపరా త్మకగతతయా యేనదుఃఖద్వేషాద్యుదయః తేన సాధారణీభూతా,

సన్తానవృత్తే రేకన్యా ఏవవాసంవిదః గోచరీభూతా రతిః శృంగారః సాధారణీ భావనాచ విభావాదిభిరితి—" అభినవభారతి.

"విఘ్నబహులేభ్యో విలక్షణం నిర్విఘ్నప్రతీతిగ్రాహ్యం సాక్షాదివహృదయేవివిశమానం, చక్షుషోరివ విపరివర్తమానం భయానకోరసః" అభినవభారతి.

పాశ్చాత్యపండితుల యభిప్రాయమును పరామర్శింతము. పాశాత్యపండితు లందఱును Universality అనునది కావ్యానంద హేతువని తెల్పుచున్నారు. Universality అనునది మన యాలంకారికులు తెల్పిన సాధారణీకరణమునకు సరియైన పదము. స్కాపెన్‌హార్ పండితుఁడీయానందానుభూతి నిట్లు వర్ణించినాఁడు. "He who is sunk in this perception is no longer individual, for in such perception the individwal has lost himself but he is pure, willess, painless, timeless subject of knowledge."

స్టర్జ్‌మూర్ "Sturge Moore" అను పండితుఁడు Armour for Aphrodite అను గ్రంథమున నీభారతీయసిద్ధాన్తమును, యోగసిద్ధాన్తమును తిరస్కరించి దూషించినాఁడు. ఆ వాదమును నిరూపించి ఖండించుటకిచట తావు చాలదు. కాని యాతని కీభారతీయ సిద్ధాన్తము అర్థము కాలేదని మాత్రము తెలుపవలసియున్నది. ఈ విషయము నొక ప్రత్యేకవ్యాసమున నిరూపింతును.

స్టర్జ్‌మూర్ గారు సౌందర్యము,సౌందర్యానుభూతియు దృశ్యాత్మకమని వాదించినారు. మనయాలంకారికు లీవాదము నంగీకరింపరు. కాని పాశ్చాత్యులలో గూడ స్కాపెన్‌హార్ వలెనే, సౌందర్యము కేవలము దృశ్యాత్మకము గాదని వాదించు వారనేకు లున్నారు. ముఖ్యముగ పై స్టర్జ్‌మూర్ గారి సిద్ధాన్తములను Richards గారి సిద్ధాన్తములను విమర్శించుచు G. Rostrevor Hamilton గారు Poetry and contemplation. (A new preface to poetries) అను గ్రంథమును వ్రాసినారు. కొలది భేదమున్నను, వీరు మనసిద్ధాన్తములతో సదృశములగు సిద్ధాన్తముల నిందు వివరించినారు.

"An aesthetic experience is emphatically not a whole made up of separable parts."

Neither beauty nor fine organization can be attributed to the bare image but only to the aesthetic object, that is to the object of the developing aesthetic experience, which experience is highly objective."

"What is the aesthetic attitude? .... .... It may be described as the altitude of pure disinterested attention. It is partly to be defined by negation. Thus it lacks both curiosity and practical interest."

"We shall rightly say then that beauty does exist in the object of aesthetic experience. In the consummation of such experience we forget ourselves, the distinction between subject and object almost vanishes, we lose ourselves in the object. We enjoy the ecstacy of contemplation far from action far from reflection however soon they may follow."

ఇక నొక్కయంశముతో ముగింతును.

భరతుని హాస్యరసలక్షణము

అథహాస్యోనామ, హాసస్థాయి భావాత్మకః. సచ వికృతపరవేషా లంకారధార్ష్ట్యలౌల్యకుహకా సత్ప్రలాపవ్యంగదర్శనదోషోదహరణాది భిర్విభావై రుత్పద్యతే............ .......... ................
అత్రానువంశ్యే ఆర్యేభవతః

"విపరీతాలంకారై ర్వికృతాచారాభిధానవేషైశ్చ
వికృతై రంగవికారైః హసతీతిరసః స్మృతో హాసః

ఈలక్షణమును చూచి, ప్రసిద్ధవిమర్శకుండగు Max Eastman పల్కినవాక్యములివి.

To my mind the old philosophers of India approached this problem wisely. They approached it as a laughing infant must, impersonally. "The comic" they said "in which the permanent condition is mirth may arise from the fun of distorted shapes, words, dresses, gestures etc. That

is the simple truth, in the permanent condition called mirth and called by us the play attitude."

ఇట్లు సామాన్యసూత్రములలోఁ జూచిన ప్రాచ్యపాశ్చాత్య సాహిత్యసిద్ధాన్తములు పరస్పరభిన్నములు కావనియు నందుచే నొకరు మఱియొకరిని నిందింప నక్కఱలేదనియుఁ దెలియుచున్నది. ఒక కావ్యమును గాని, నాటకమును గాని గ్రహించి అదిపాశ్చాత్త్యుల దృష్టిలో నేదిగొప్పదైనదో, ప్రాచ్యవిమర్శకుల దృష్టిలో నదియేల యుత్తమ కావ్యమైనదో మనము పోల్చి చూచితిమేని రెండు విమర్శనములును సదృశములుగనే యుండును. కాకున్న నొకవిషయమును మాత్రము గమనింప వలయును. ప్రాచ్యపాశ్చాత్త్యుల తత్త్వశాస్త్రములలో భేద మున్నది. పాశ్చాత్త్యుల యాధ్యాత్మికదృష్టి ప్రాచ్యులదృష్టికంటె భిన్నమైనది. ఈభేదచ్ఛాయలుమాత్రమాయాసిద్ధాన్తములలోఁగన్పడు చుండును.

[సూచన—ఇది నేనురచించిన "హృదయదర్పణమను" అముద్రితగ్రంథములో నాల్గవ యధ్యాయమున నొకభాగమునకు సంగ్రహ రూపము. ఏనాఁడో నేను ధ్వన్యాలోకము ననువదించినపుడే, ఈగ్రంథ స్వరూపమును సూచించియు, నినాటివఱకును, ముద్రణకు వలయు సౌకర్యములులేకుండుటచే నాగ్రంథమును వెలువరింప లేకపోతిని. ఆగ్రంథమున నేకదేశమైనను, ఈరూపమున వచ్చుట కుపకరించిన ఆంధ్రసాహిత్యపరిషత్పత్రిక వారికి కృతజ్ఞుడను ]

భాగవతుల కుటుంబరావు.

# గ్రంథస్వీకారము

(1) అరుంధతీవసిష్ఠము:—పద్యకావ్యము—ఆశ్వాసములు మూఁడు-పుటలు 64. కావ్యకర్త శ్రీవిద్వాన్ బులుసు వేంకటేశ్వరులు గారు, బి. ఏ. రామారావుపేట, కాకినాడ. వెల రు 1—0—0.

కోనసీమలో సనాతనధర్మపరాయణతకు విశ్రుతిగన్న వైదిక కుటుంబమున జనించిన యీ కవి కుమారునకు, ఆర్షసంస్కృత్యభిమానము, గురుభక్తి తత్పరత సహజగుణములు; అందుచేఁ దద్విశేషములు వీరి రచనముల కాలంబమగుట స్వతస్సిద్ధము- ఇట్టి సంస్కృతి సంపన్నతతో నింతకుమున్ను వీరు ప్రకటించిన "అహల్యాగౌతమము" వంటిదే ప్రకృతకృతి- కర్దమప్రజాపతితనయ యరుంధతి తన యనుపమ భక్తిమహిమమున వసిష్ఠబ్రహ్మర్షిని మెప్పించి, వరించి, పతివ్రతాతిలకమై వఱలిన చరితమిందలి యితివృత్తము- ఉమామహేశ్వరులు, లక్ష్మీనారాయణులు వలెనే, అరుంధతీవసిష్ఠులు జగంబున కాదర్శకమయిన పురాణదంపతులు- అరుంధతీపాతివ్రత్య మద్వితీయశోభాయమానము- సీతారాముల పునస్సమాగమమునకు భవభూతిమహాకవి తన యుత్తర రామచరితమున అరుంధతీవచః ప్రామాణ్యమునే ప్రబలసాధకముగాఁ గొనియుండుట సర్వవిశ్రుతము.

ఇసుకతో నన్నపానీయముల ఘటింపఁగల్గుశక్తిమున్నగు విషమ పరీక్షలలో నుత్తీర్ణయై యరుంధతీదేవి వసిష్ఠునిఁ జేపట్టుట, ఆతనితోఁ గాఁపురము సేయుకాలమున గంగాతీరమునఁ దమ యాశ్రమమున కవతలియొడ్డున వసించు అగస్త్యమహర్షి కాతిథేయము నొసంగి వచ్చు దినములలో నొకనాఁడు నది పొంగిపొరలుచుండఁగా నిజాశ్రమము నుండి వెడలునపుడు సదా బ్రహ్మచారి పనుపనియు, అగస్త్యాశ్రమము నుండి మరలివచ్చునప్పుడు నిత్యోపవాసి యానయనియు మనవిసేయ నా మె కానదీమతల్లి తెరువిచ్చుటయు నీ కావ్యమందలి ప్రధానాంశ

ములు- క్రీ॥ శ॥ 1020 ప్రాంతమందుండిన తేడరదాసిమయ్యయను శివభక్తవరుని వరించుసమయమున దుగ్గళవ్వయను భక్తురాలిట్టులే యిసుకతో నన్నమునుగూర్చు పరీక్షకు లోనయి యాతనిని జేపట్టెనని వీరశైవవాఙ్మయమున నొక యైతిహ్యమున్నది. ఏకాలమందయినను అచంచల పతిభక్తి సంపన్నలగు పతివ్రతామణుల కసాధ్యమైనది లేదు. గురుప్రసాద లబ్ధమయిన యీ కృతికర్త కవితాధారకు ప్రసాదసౌకుమార్యములు సహజాలంకారములవుటచే గావ్యమంతయు మృదుమధుర శైలితో నలరారుచున్నది. మచ్చున కొకపద్యము_

మ. మునిమూర్ధన్యుఁడు భక్తిమ్రొక్కి పరమా ♦ మోదంబునం జేతఁగై
కొని నేత్రంబుల కద్దికొంచు శుచియై ♦ ఘోరాఘసంతానముల్
కనిదాదవ్వులనుండి పాఱఁగ జగ ♦ త్కల్యాణ దంబై యవి
ద్యను నాశంబొనరించు నక్షసరముం ♦ దాల్చెం మహోత్సాహియై.
(ఆ 3 వ 60)

అందందుఁ గొన్ని విశేషప్రయోగములు, యతివిశేషములు నీలఘుకృతియందుఁ గానవచ్చుచున్నవి. మచ్చునకుఁ గొన్ని.

1. జగ జెట్టికిఁ బుట్టువులనీఁగు సిరిమంతునకుం (ఆ 1 వ 23)
2. సృష్టిగా నామె చేడ్పడి చూడనతఁడు (ఆ 1 వ 95)
3. ముదమొప్పం విహరించుచున్ వెలయు పూవుంబోఁడి (ఆ 2 వ 48)
4. లకో రులుమఱినమ్మి ముత్తయిదులుం సమకూర్చి గృహప్రవేశముం. (ఆ 3 వ 10).

(2) శ్రీమహర్షి జీవితకథామృతము- 3 వ భాగము- వచనము- పుటలు 103. వెల రు 1—0—0.

దీని కర్తకూడ శ్రీ వేంకటేశ్వరులుగారే. వీ రింతకుమున్ను ప్రకటించిన యొకటి రెండుభాగములలో ఇరువదియిద్దఱు మహర్షుల చరితములున్నవి. అంగిరసుఁడు, ఔర్వుఁడు, కండుఁడు, కణ్వుఁడు, కర్దముఁడు, గర్గుఁడు, గౌరముఖుఁడు, జాబాలి యనెడి మఱియెనమండ్రు మహా

ర్షుల చరిత్రములు ప్రస్తుతభాగమున వివరింపఁబడినవి. ఆర్ష సంస్కృతి భారతీయులలో నడుగంటుచున్న నేటి కాలమున నిట్టి గ్రంథములు రచించి దాని కుజ్జీవనము గలిగింపవలసిన యావశ్యకత యెంతేని యున్న దని చెప్పనక్కఱలేదు. వైదికపౌరాణికవాఙ్మయములఁ బరిశోధించి వేర్వేఱు తావులనున్న మహర్షి జీవితచరిత విశేషముల సంకలన మొనర్చి యొక్కచోఁ జేర్చికూర్చెడి వీరి యుద్యమము ప్రశంసనీయము. పద్యశైలివలెనే వీరి వచనరచనగూడ లలితమయి మనోహరముగ నున్నది. తక్కిన భాగములఁగూడఁ ద్వరలో బ్రకటించుటకు వలసిన యాదరప్రోత్సాహముల గ్రంథకర్త కాంధ్రలోక మొసంగుఁగాక !

గురుభక్తి తత్పరులగు వీరు పై రెండు కృతులనుగూడఁ దమ సద్గురుమూర్తికే యంకితమొనర్చుట ముదావహము.

(౩) వీరశైవాంధ్రవాఙ్మయము- వచనము- పుటలు 400. వెల 5-0-0 కర్త శ్రీ శిష్టా రామకృష్ణశాస్త్రిగారు, M. A. B. O. L. ప్రకాశకులు:- శ్రీ వేంకటేశ్వరప్రాచ్యపరిశోధనాలయము- తిరుపతి.

ఆంధ్రవిశ్వకళాపరిషత్తువారు 1947 సంవత్సరమున "సర్. ఆర్. వేంకటరత్నము రీసర్చిమెడలు" ప్రదానమునకయి నియమించిన విషయము "వీరశైవాంధ్రవాఙ్మయము". అప్పుడు దానికయి యభ్యర్థులు పంపిన వ్యాసములలో (Theses) ఒహుమతి నొందిన తమ వ్యాసమునే గ్రంథకర్తలు కొన్ని మార్పులు, చేర్పులుగావించి ప్రస్తుతగ్రంథ రూపమునఁ బ్రకటించి యున్నారు. తెలుఁగులో శైవవాఙ్మయము పురాణములు, ప్రబంధములు, చరిత్రలు, శతకములు, స్తుతులు, మాహాత్మ్యములు, గద్యలు, రగడలు, యక్షగానములు, వచనములు- ఇత్యాది శాఖోపశాఖలుగా నున్నది. భారతీయుల మతములలో శైవము చాలఁ బ్రాచీనమయినది. శ్రుతిస్మృతిపురాణములు, శివాగమములు, ఉపనిషత్తులు దీనికిఁ బ్రమాణగ్రంథములు. ఈ మతమునందు శివాగమములలోఁ గొన్నిట నాలుగు, మఱికొన్నిట ఏడు, పది యవాంతరభేదములు చెప్పఁబడియున్నవి. వీనిలోఁ గేవలము ఇష్టలింగధారణ

ము విహితముగా విధింపఁబడినది వీరశైవము. దశవిధావాంతరభేదములను సూక్ష్మముగఁ బరీక్షింపనివారు కొందఱు, ఇష్టలింగధారణ మానుషంగికముగాఁ గల శ్రౌతమార్గశైవములను గూడ స్థూలదృష్టితో వీరశైవముక్రిందనే గణింతురు. వీరశైవులకు విశిష్టములయిన అష్టావరణములలో (భూతి, రుద్రాక్ష, మంత్రము, గురువు, లింగము, జంగమము, పాదతీర్థము, ప్రసాదము) మొదటి మూఁడు తదితరశైవులకుఁ గూడ విహితములవుటచేతను, వాని మాహాత్మ్యవర్ణనాదికములు సాధారణముగా శైవవాఙ్మయమందంతట నుండుటచేతను, శైవ, వీరశైవవాఙ్మయ విభాగమును సరిగా నిర్ధరించుట కష్టమే యగును. శివాగమపరిజ్ఞానము, వీరశైవసంప్రదాయజ్ఞత తగినంతలేక గ్రంథకర్తలు కేవల మితరులందందుఁ బ్రకటించిన వ్యాసములను, గ్రంథములను, పీఠికలను, అవలోకించి వాని సాయమునఁ బ్రకృతగ్రంథమును గూర్చుటచేఁ బూర్వోక్తవిభాగమున నేమి, వీరశైవమతచరిత్ర తత్త్వనిరూపణమున నేమి కొన్ని లోపము లిందు దొరలినవి.

ఇందు మొదటి 33 పుటలు ఉపోద్ఘాతమునకు నియుక్తమయి, తక్కిన గ్రంథభాగము, మల్లికార్జునపండితారాధ్యుఁడు, పాలకురికి సోమనాథుఁడు, పిడుపర్తి కవులు, శైవమతము, పురాణములు, మాహాత్మ్యములు, ప్రబంధములు, శతకములు, యక్షగానములు, పరిశిష్టము, అను పది ప్రకరణములుగ విభక్తమయినది.

“ప్రస్తుతవిషయము కేవలము వీరశైవాంధ్రవాఙ్మయమగుటచే సామాన్యశైవమునకు సంబంధించిన నన్నెచోడ కుమారసంభవము, శ్రీనాథుని గ్రంథములు మొదలైనవానినన్నిటిని పరిహరించితిని” అని పీఠికలో గ్రంథకర్త లుగ్గడించినారు. కాని యట్టివేయగు శ్రీశైల మాహాత్మ్యము, శివరహస్యఖండము, (అక్కనార్యుని) శివరాత్రి మాహాత్మ్యము, నవనాథచరిత్రము, ఒడయనంబివిలాసము, మల్హణ చరిత్రము మున్నగు నితరకృతు లనేకములు పరిగ్రహించి గ్రంథవిస్తర మొనర్చియున్నారు. మల్లికార్జున పండిత, శ్రీపతి పండితుల చరితములు

గల పండితారాధ్య చరిత్ర, ధర్మగుప్తాభ్యుదయకృతులను గైకొనియు, ఉద్భటారాధ్యునిగూర్చి తెనాలిరామలింగకవి రచించిన ప్రబంధమేల విడనాడిరో తెలియకున్నది. ఇట్లే తా ముదాహరించిన పయి నిర్వచనమునకే భిన్నముగా, అవసరములయిన కృతులు కొన్ని పరిహరించుట అనవసరములయినవి కొన్ని పరిగ్రహించుట జరిగించియున్నారు.

ఇంక వీరశైవతత్త్వవిషయమున శ్రౌతమార్గశైవ, వీరశైవ విభేదములను, వీరశైవపంచాచార్యులయుఁ దత్పీఠములయుఁ బ్రాచీనతను గుర్తింపక మల్లికార్జునపండితాది మార్గశైవులు వీరశైవపంచాచార్యుల సంప్రదాయమునకుఁ జెందినవారని తలంచుట మున్నగు భ్రమప్రమాదములకు లోనయి తదనుగుణముగ సత్యేతరములగు నభిప్రాయములు కొన్ని ప్రకటించియున్నారు.

గ్రంథము మొదటి మూఁడు ప్రకరణములు తన్నామముల బట్టియే వీరశైవాంధ్రవాఙ్మయనిర్మాతలలోఁ బ్రధానులయిన మల్లికార్జున పండిత, పాలకురికి సోమనాథ, పిడుపర్తి బసవనసోమనాథాదుల చరిత్ర కృతివివరణములకై వినియుక్తమగుట విస్పష్టము. విమర్శకలోకమున వివాదగ్రస్తములుగ నున్న పాలకురికి సోమనాథుని కులకాల విషయకచర్చలలో నీ గ్రంథకర్త లోకపక్షమునకుఁ జెందినవారు. అనుభవసారము సోమనాథుఁడు బాల్యమున రచించిన ప్రథమకృతియని వీ రంగీకరించియు నందాతఁడు వీరశైవసంప్రదాయ సిద్ధముగఁ జెప్పికొన్న భృంగిగోత్రజత్వము శివకులీనత్వము నాతని సహజవీరశైవత్వమునకే సాధకములు కాఁగలవని గ్రహింపకుండుట యుక్తిసహము కానేరదు. "అనుభవసారరచనాకాలమునకు సోమనాథుఁడు బసవని పేరయిన వినియుండఁడు" అని వీరు వ్రాసిన వాక్యము సత్యమనుటకు వీలులేదు. మల్లికార్జునపండితుని శివతత్త్వసారమును లెస్సగాఁ జదివి యా గ్రంథమును బండితునిఁ బ్రత్యేకముగా మూఁడు పద్యములలో అనుభవసారమున నుతించిన సోమనాథునకు మల్లికార్జునపండితునిచే శివతత్త్వసారమున మూఁడు పద్యములలోఁ బ్రశంసింపఁబడిన బస

వేశ్వరునియొక్కయు, మఱికొన్ని యితరపద్యములలో స్తుతింపఁబడిన తత్సమకాలీనులగు మఱికొందఱు భక్తులయొక్కయు నామములైన నెఱుఁగరావని విజ్ఞులెవరు చెప్పనేర్తురు ? పిన్నతనమునఁ గూర్చిన కృతి యవుటచే అనుభవసార రచనాకాలమునాఁటికి సోమునకుఁ గొంతవఱ కాంధ్రగీర్వాణభాషాజ్ఞానమే గాని, కర్ణాటభాషాపరిచయము, ఆభాషలో బసవేశ్వరుఁ డుత్కృష్టధర్మ, సత్య, వేదార్థప్రతిపాదకములుగ రచించిన కృతులయొక్క పరిజ్ఞానము, తన్మూలకమయిన బసవభక్తి పారవశ్యము కలుగలేదని తలంచుటయే సత్యసమ్మతముగ నుండును.

సోమనాథుఁడు తాను పండితారాధ్యకృపాసముద్గతుఁడగు కరస్థలి సోమనాథునివలన బసవపురాణ కథాసూత్రముల గ్రహించితినని చెప్పికొనుట, పండితారాధ్యుని సమకాలీనుఁడయిన బెలిదేవ వేమనారాధ్యుని మనుమని శిష్యుఁడనని వ్రాసికొనుట, పండితారాధ్యచరిత్ర రచనాకాలమునాఁటికి సజీవులై యున్న పండితారాధ్యుని పౌత్రులఁ బేర్కొని వారి నాశీర్వదించుట, సహజసరళ సక్రమమార్గముల సమన్వయించినచో నాతఁడు రెండవ ప్రతాపరుద్రుని కాలమునకుఁ బూర్వుఁడనియే గోచరింపఁగలదు. పండితారాధ్యకృపాసముద్గతుఁడనఁగా పండితారాధ్యునిచే హస్తమస్తకసంయోగ పూర్వకలింగదీక్షనొందిన శిష్యుఁడనుటయే సంప్రదాయసిద్ధమయిన యర్థము. దీనికి "పండితు నుపాసించుటచే (జనకులకు) పుట్టినయని యర్థము చెప్పవలయును" అని వీరు గావించిన నిర్వచనమును, సోమనాథుని ప్రయోగసంప్రదాయములను, మతసంప్రదాయములను గుర్తించినవా రంగీకరింపఁజాలరు. ఇట్లే స్వపక్షసమర్థనమునకయి వీరు సోమనాథుని కాలవిషయమున వెలువరించిన సంగతులు సత్యసహములనుటకు వీలులేకున్నది.

ఈగ్రంథమున నుదాహృతములయిన పూర్వకృతులనేకము లముద్రితములు - ప్రాచ్యలిఖిత పుస్తకాలయ మందలి తాళపత్త్రప్రతుల బట్టి గ్రంథకర్తవాని నిందు వివరించుటచేఁ దదపూర్వకముగ నిదిపాఠక లోకమున కత్యంతోపకారకమని చెప్పనక్కఱలేదు. ఆంధ్రభాషలో

వివిధరూపములనున్న వీరశైవవాఙ్మయస్వరూపమును గుర్తింపనెంచు వారికీ గ్రంథము మిక్కిలియుపయోగించును- గ్రంధాంతమునఁ జేర్చిన (1) వీరశైవాంధ్రకవులు; వారిగ్రంథములు (2) వీరశైవాంధ్రద్విపద గ్రంథములు; తత్కర్తలు; (3) ఏకకథావిషయము నాశ్రయించి చేసిన వివిధరూపకరచనములు; తత్కర్తలు, (4) కర్తృనామములు తెలియని గ్రంథములు; (5) నష్టగ్రంధములు; తత్కర్తలు, అనెడియనుబంధ ములుగూడఁజాల నుపయుక్తమయినవి.

వీరశైవాచార సంగ్రహకర్త శివరామలింగకవి గోకర్ణ మఠాధీ శ్వరుఁడయిన సోమశేఖరదేవుఁడనివీరు వ్రాసినదిసరిగాదు. ఆకృతిచివ రిగద్యవలన నాతఁడుగోకర్ణమఠాధీశ్వరుఁడుగాక యామఠమునకుఁజెందిన శిష్యుఁడనియేస్పష్టమగును. 3వ అనుబంధములో ప్రభులింగలీలకృతికర్త లలో పిడుపర్తిసోమన పేరు పద్యకావ్యములక్రిందను, పిడుపర్తి బసవప్ప పేరు ద్విపదలక్రిందను తారుమారుగ నుదాహృతములయినవి. ఇట్టిలోప ములుగూడ నందందుఁగలవు. ప్రకాశకులయశ్రద్ధచే అచ్చుతప్పులుగూడ హెచ్చుగా దొరలినవి. శుద్ధపత్రికయైనను జేర్పలేదు.

గ్రంథము పునర్ముద్రణమొందుచో గ్రంథకర్త ప్రకాశకులు గూడ గ్రంథసంస్కరణ విషయమున విశేషశ్రద్ధవహింపఁదగును.

---

శ్రీ వేంకటేశ్వరస్తుతి రత్నమాల:—ద్వితీయపరము, పుటలు 88+౩౩ (పీఠిక). వెల రు 2-0-0

ఇదికూడ శ్రీ వేంకటేశ్వర ప్రాచ్యపరిశోధనాలయ ప్రచురమే; పూర్వాంధ్రకవుల గ్రంథములలో శ్రీతిరుపతి వేంకటేశ్వరస్వామిస్తుతి పరముగా నున్న పద్యములఁ గొన్నిటిని కీ. శే. శ్రీవేటూరి ప్రభాకర శాస్త్రిగారు సంకలన మొనర్పఁగా నవి యీ పేరితోనే యీపరిశోధనాల యమువారే యిదివఱలోఁ బ్రథమపరముగాఁ బ్రకటించి యున్నారు. ప్రభాకర శాస్త్రిగారి యనంతరము వారిపదవియందు నియుక్తులైన శ్రీకోరాడ రామకృష్ణయ్య ఎం. ఏ. గారు, ఇట్టిపద్యములను మఱికొన్నిటినిగూర్చి ప్రకృతగ్రంథమును సంఘటించినారు. శ్రీకృష్ణ దేవరాయలు రచించిన "ఆముక్తమాల్యద" మొదలుకొని క్రీ. శ. 1500–1850 మధ్య రచింపఁబడిన పందొమ్మిది కృతులనుండి యేర్చిన శ్రీ వేంకటేశ్వరస్తుతి రత్నము లిందుఁగలవు. వేర్వేఱు కాలములందలి యాంధ్రకవులు గావించిన శ్రీవేంకటేశ్వర స్తుతిపద్యముల నొకచోఁజదివి యానందించుటకిట్టి సంకలనగ్రంథములు భక్తులకు మిక్కిలి యుపకరింపఁగలవు. వేంకటాచలము నచ్చట వెలసిన వేంకటేశ్వరస్వామిగూర్చినప్రశంసలు,స్తుతులు, ఆంధ్రకృతులలోఁ బదునాల్గవ శతాబ్దికి ముందు గానరాకుండుటకుఁగల కారణములనుగూర్చి శ్రీరామకృష్ణయ్యగారు పీఠికలోఁగొంతచర్చించి యున్నారు. చరిత్రజిజ్ఞాసువులకిది యుపయుక్తము.

ఇందుఁగైకొనిన కృతులలో తాళ్లపాక అన్నమాచార్యుని కుమారుఁడు పెదతిరుమలయ్య రచించిన "వేంకటేశశతక" మొకటి. అందలి పద్యము లాఱెందుచాహ్నతములయినవి. ఈ కవి క్రీ. శ. 1500–1530 ప్రాంతమువాఁడు. ఈసీసపద్యశతకములోని

"పడుసరాడెడిమాట పాటిరైయి ధరఁజెల్లు। నొక్కడాడినమాట యొక్కడెందు నుఱకయుండినవాని కూరెల్ల నోపదు। నిజముమందరకల్ల. నిలువదెపుడు"

అను పద్యపాదముల కనువాదరూపకమయినదొకటి

వేమనపద్యములలోఁ గలదు. గుంటుపల్లి ముత్తనామాత్య (క్రీ.శ.1623) ప్రశంసనమున్నగు నాధారములతో, వేమన కొండవీటి రెడ్డిరాజకుటుంబములోని వాఁడుగాక క్రీ.శ.–1700 ప్రాంతమందుండిన కర్షకకుటుంబము

# రసము కెవ్వి నిష్ఠము?

దివాకర్ల వేంకటావధాని, ఎం. ఏ. (ఆనర్సు).

కావ్యమునకుఁ బరనిర్వృతి కారణమైన రసానందమే పరమ ప్రయోజన మని సంస్కృతలాక్షణికు లెల్ల రంగీకరించి యున్నారు. ఈయానందము రసానుభవహేతుక మైనట్టిది. బ్రహ్మసృష్టివలెనే కావ్యసృష్టియుఁ బంచభూతాత్మకమై యుండును. కవి, వస్తువు, భావము, శబ్దము, పాఠకుఁడు అను నైదును గావ్యసృష్టికి సంబంధించిన పంచ భూతములు. ఇందు వస్తువు, నాయకాదులు, తద్వ్యాపారము అని రెండువిధములు. భావము, శబ్దము, నాయకాది వ్యాపారభూతమైన వస్తువు అనునవి రసానుభవమునకు సాధనము లైనవే. కాని సాధకము లైనవి కావు. ఇంక మిగిలిన కవి నాయక పాఠకాదులలో రసము ననుభవించువా రెవ్వరో నిర్ణయింప వలెను. భట్టతౌతుఁడు కావ్య కౌతుకమున "నాయకస్య కవేః శ్రోతుస్సమానోఽనుభవస్తతః" అని పై ముగ్గురును సమానమైన యనుభవమునే పొందుదు రని చెప్పి యుండెను. కాని యితర లాక్షణికులు పలువురు రసము పాఠక (సామాజిక) నిష్ఠ మనియే యభిప్రాయ పడియుండిరి.

సంస్కృత లాక్షణికులలోఁ దొలుఁదొల్త రసవిషయకమైన చర్చ కావించిన వాఁడు భరతముని. ఆతఁడు నాట్యశాస్త్రములో "విభావాను భావ వ్యభిచారి సంయోగా ద్రసనిష్పత్తిః" అనియొక సూత్రమును వివరించెను. ఇందు రసమునకుఁ బూర్వరూపమైన స్థాయిభావము ప్రసక్తియే లేదు. పైఁగా నిందలి సంయోగనిష్పత్తి పదము లస్పష్టా ర్థములుగా నున్నవి. ఈసూత్రము నాధారముగా గ్రహించి పలువురు లాక్షణికులు రసపరిణామ ప్రకారమును వివరింప యత్నించిరి. వారిలో భట్టలోల్లట, శ్రీశంకుక, భట్టనాయక, అభినవగుప్తులు నలుగురును నాలుగు భిన్నవాదముల నావిష్కరించి యుండిరి. వానికిఁ గ్రమముగా నుత్పత్తి, అనుమితి, భుక్తి, అభివ్యక్తి వాదములని పేరు. వానిని బరి శీలించినచో రసము యద్గతమో తెలియవచ్చును.

పైనలుపురు లాక్షణికులలో లోల్లట శ్రీశంకుక భట్టనాయకుల గ్రంథము లిప్పు డుపలభ్యమానము లగుటలేదు. అభినవగుప్త మమ్మటాదులు భరతరససూత్రమునకు వ్యాఖ్యానము చేయుసందర్భమున స్వమతముఁ బ్రతిష్ఠించుచు విమర్శన పూర్వకముగా పైవారి వాదములను సూచించి యుండిరి. వా రుద్ధరించిన వాక్యములను బట్టియే రసవిషయమునఁ బై లాక్షణికులకుఁ గల యభిప్రాయములను మనము గ్రహింపవలయును.

భట్టలోల్లటుని మతమున రసము నుకార్యనిష్ఠమైనది. అనుకార్యులనఁ గా నా యా కావ్యములందు నాయకులైన రామాదులు. ఆలంబన విభావములైన సీతామారాదుల చేతను, నుద్దీపనవిభావములైన యారామాదులచేతను, నాయకులైన రామాదులందు రత్యాదులగు స్థాయిభావము లుదయించి, కటాక్షభ్రూవిక్షేపస్మితాదులగు ననుభావములచే స్పష్టత్వమునొంది, నిర్వేదగ్లాన్యాదులగు వ్యభిచారిభావములచేఁ బరిపుష్టమై రసముగాఁ బరిణమించును. నాటకకర్త నాటకమున రామాది నాయకుల ప్రేమను లలితోచితములైన శబ్దములతో వర్ణించును. నటుఁడు వారి భావములను, వ్యాపారములను గడుంగడు మెలఁకువతో నభినయించును. అభినయసందర్భమున నటులు ప్రదర్శించు నైపుణ్యముచే సామాజికులు రామాదులగు ననుకార్యుల మానసిక ప్రవృత్తులే వారియందును నున్నట్లు భ్రమింతురు. అనఁగా వారు నటులందు రామత్వాదు లారోపించి వారే రామాదులని భ్రాంతి నొందుదురు. అప్పుడు నిజమునకు రామాద్యనుకార్యుల యందే యుండు రసము వారిభూమికల ధరించి నటించు నటులయందు లేకున్నను ఉన్నట్లే భాసించును. అట్టి నటుని దర్శించుటవలన రామాది నిష్ఠమగు రసము స్ఫురించుటయుఁ దజ్జన్యమగు 1. చమత్కారము వశమున సామాజికు లానందిం

1. "నటేతు తుల్యరూపతానుసంధానవశా దారోప్యమాణః సామాజికానాం చమత్కారహేతుః" అని ప్రదీపకారుఁడును "సహోభయోరపి ముఖ్యయా వృత్త్యా రామాదా వనుకార్యేఅనుకర్తరి చ నటే రామాది రూపతానుసంధానబలాదితి" యని అభినవ గుప్తుఁడును జెప్పుచున్నారు.

చుటయు సంభవించును. నటునియందుఁ గలుగు ననుకార్యభ్రాంతి సామాజికుని కానందము కలిగించుటకు రజ్జువును జూచి సర్ప మని భ్రమించి భీతినొందు మానవుల వ్యాపారము దృష్టాంతముగాఁ జూపఁ బడినది. ఈ వాదము ననుసరించి రసము రామాదులం దుత్పన్న మగు చుండుటచే దీని కుత్పత్తి వాదమను పేరు కలిగినది.

ఈ వాదమునఁ గార్యకారణములకు సామానాధికరణ్యము లేక పోవుట ప్రధానదోషము. రామా ద్యనుకార్యగతమైన రసము వారికా నందము కలిగించును గాని సంబంధము లేని సామాజికుల కెట్లానం దము కలిగింపఁ జాలునో యిందు స్పష్టముగా వివరింపఁ బడలేదు. సీతాదులు రామాదులకే విభావములుకాని సామాజికులకు విభావ ములు కార్తు గదా? రామాదుల యానందమును జూచి యానందము నొందు సామాజికులు వారు దుఃఖము నొందు నప్పుడు దుఃఖము కూడఁ బొందుదు రని చెప్పవలసి వచ్చును. అందుచేఁ గరుణము ప్రధానరస ముగాఁ గల నాటకాదులు సామాజికుల కానందము నెట్లొసంగునో యిట వివరింపఁ బడియుండలేదు. ఇచ్చట దృష్టాంతముగాఁ జూపఁబడిన రజ్జుసర్పభ్రాంతికిని నటనాయకభ్రాంతికిని బోలికలేదు. మొదటిదాని యందు భ్రాంతికారణము, భయము కార్యము. ఈకార్యకారణములు రెండింటికి నాకరమైన వారొక్కరే. రెండవ దానియందు స్థాయిభా వము కారణము, ఆనందము కార్యము. కారణ మనుకార్యుని యం దుండఁ గారణము సామాజికునియందుఁ గానవచ్చుటలో సామంజస్యము లేదు. ఈవాదమున సామాజికుఁ డనుభవించునది చమత్కార జనిత మైన యానందమేకాని రసము కాదు.

శ్రీశంకుకుని మతమున రస మనుమితివిషయమైనది. నటు లభిన యమునందుఁ దమకుఁగల నేర్పుచే నాయకాదుల వ్యాపారములను జక్కఁగా ననుకరింతురు. అప్పుడు సామాజికు లాయనుకరణమును జూచి నటులే యనుకార్యులని (నటులు నాయకాదులకంటె భిన్నులు

కారని తలంతురు. నటులభినయించు విభావానుభావవ్యభిచారులయొక్క సంయోగమువలన తార్కికవ్యాప్తి ననుసరించి వారు నటులయందుఁ గూడ రత్యాదుల ననుమానింతురు. ధూమ మున్నచోట నగ్ని యుండు ననియు, ధూమములేనిచోట నగ్ని లేదనియు ననుకొనుటకుఁ దార్కిక వ్యవహారమున వ్యాప్తి యనిపేరు. ఈవ్యాప్తి ననుసరించి సామాజికులు నాయకాభిన్నులుగా గ్రహింపఁబడిన నటులందు రత్యాదు లుండుటచే రసము కూడ నున్నదని యనుమానింతురు. తరువాత నటులందలి రత్యాది స్థాయిభావములనే వా రనుభవించి యానందింతురు. ఈమతమున నటుఁడొనరించు నిపుణమైన యనుకరణముచే సామాజికుఁడు చిత్రతురగన్యాయము ననుసరించి నటులే నాయకాదులని విశ్వసించుచు నాయకాదు లందలి రసముకూడ నటనిష్ఠమై యున్నట్లనుమానించును. అందుచేతనే దీని కనుమితివాద మని పేరు కలిగినది.

భట్టలోల్లటుని మతమున వలెనే యిందుఁగూడఁ గార్యకారణములకు సామానాధికరణ్యము కానఁబడదు. నాయకాదు లందుండి నటులందనుమానింపఁబడిన రసము సామాజికుల కెట్లానందము కలిగించునో యిట వివరింపఁబడలేదు. చిత్రతురగన్యాయ మిచ్చట సరిపడదు. చిత్రము నందలి తురగ మెంతనిపుణముగాఁ జిత్రింపఁబడినను యథార్థ తురగమువలె నుండునే కాని నిజముగాఁ దురగము మాత్రము కాఁజాలదు. మఱియుఁ బ్రత్యక్షజ్ఞానము చమత్కారమును గలిగించునట్లను మానజ్ఞానము గలిగింప నేరదు. రసమును బ్రత్యక్షముగా ననుభవించుచున్నా నను మాట లోకమున నుండఁగా సామాజికుఁ డనుమానజ్ఞానముచే రసము ననుభవించుచున్నాఁ డనుట స్వభావవిరుద్ధము. తా మెన్నఁడును జూడని నాయకాదుల వ్యాపారములను నటు లనుకరించుటయు, వానిని జూచి సామాజికులు నటులే నాయకాదులని యనుమానించుటయు విశ్వసనీయవిషయములు కావు. ప్రఖ్యాతనాయ

"ఏతదస్యాహ్లాదయ గ్రాహి హ్యతః ప్రత్యక్షమేవ జ్ఞానం సచమత్కారమ్, నానుమిత్యాదిరితి లోకప్రసిద్ధి మపహ్నూయాన్యథాకల్పనే మానాభావః", కావ్యప్రకాశముపై ప్రదీపము.

కుల వ్యాపారములను గ్రంథస్థితవర్ణనాదుల ననుసరించి నటు లనుకరింపఁ జాలినను గల్పిత నాయకాదుల వ్యాపారములను గూడ వా రను కరించి రనుట హాస్యాస్పదము గానుండును.

భట్టనాయకుని మతమున రసము ప్రతీయమానము కాని, ఉత్పాద్యమానము కాని, అభివ్యజ్యమానము కాని కాదు. "కావ్యనాట్యములం దభిధాశక్తి కంటె భిన్నమును, విభావాదిసాధారణాత్మకము నగు భావకత్వవ్యాపారముచే భావ్యమానమై స్థాయిభావము సత్త్వోద్రేక ప్రకాశానందమయసంవిద్విశ్రాంతి సతత్త్వమగు భోగముచే భుజ్యమాన మగుచున్న దని భట్టనాయకు నభిప్రాయమైనట్లు కావ్యప్రకాశము నుడువు చున్నది. రసాస్వాదము పరబ్రహ్మ సాక్షాత్కార తుల్యమైన దనియుఁ బరబ్రహ్మవలెనే రసముకూడ నానందమయ మైన దనియు భట్టనాయకుఁడు తలంచెను. ఈతని మతమున శబ్దమున కభిధాశక్తి కాక భావనాభోగీకృతులను మఱి రెండు వ్యాపారములు కూడ నుండును. వీనికే భావకత్వవ్యాపారము, భోగకృత్త్వవ్యాపారమునని నామాంతరములు. 1. అభిధావ్యాపార మలంకారశాస్త్రనిర్దిష్టమైనదే. ఇది శబ్దముయొక్క వాచ్యార్థమును బోధించును. ఇది ముగిసిపోఁగానే భావకత్వవ్యాపార మారంభించును. ఇది శబ్దము యొక్క రసాదులను బోధించును. (శృంగారరస సందర్భమునఁ బరుషపద ప్రయోగ ముచితము కాదనుట యీ వ్యాపారము చేతనే. పరుష శబ్దమునకైనను లలిత శబ్దమునకైనను వాచ్యార్థమాత్రబోధకమైన యభిధావ్యాపారము సమానమే) ఈవ్యాపారముచే సీతారామాదులగు విభావములు తమ ప్రత్యేకతను గోల్పోయి సామాజికునికి సామాన్యములుగా గోచరించును. అనఁగా సీతాదులు సాధారణస్త్రీత్వముతోడను రామా

---

1. అభిధా భావనా చాన్యా తద్భోగీకృతి రేవచ
   అభిధా ధామతాం యాతే శబ్దార్థాలంకృతీ తతః
   భావనాభావ్యఏషోఽపి శృంగారాదిగణో మతః
   తద్భోగీకృతిరూపేణ వ్యాప్యతే సిద్ధిమాన్నరః

అను శ్లోకముల నభినవగుప్త హేమచంద్రు లుదాహరించిరి.

దులు సాధారణ పురుషత్వముతోడను గోచరింతురు. ఇట్లు విభావ ములు సాధారణములుగాఁ జేయఁ బడుటచే సాధారణీకరణ మనిపేరు. దీనివలన సామాజికునకు నాయకాదులతో నభేదత్వ మావహిల్లును. ఇంతటితో భావకత్వవ్యాపారప్రభావ మవసితమగును. అంత మూఁడ వది యైన భోగకృత్త్వ (భోజకత్వ) వ్యాపారము పనిచేయ మొద లిడును. దీనిచే సాధారణీకృతములైన రత్యాది స్థాయిభావములు సామా జికులచే ననుభవింపఁ బడును. అప్పుడు వా రానందమయ మైన యొకా నొక స్థితిని బొందుదురు. ఇదిసాధారణము లైన యనుభవముల కంటెను స్మృతులకంటెను విలక్షణమై పరబ్రహ్మాస్వాదతుల్యమై, స్వసం వేద్యముగా నుండును. ఈస్థితిలోఁ జిత్తమునకు ధృతి, విస్తారము, వికా సము అను ధర్మము లేర్పడును.

భోగకృత్త్వవ్యాపారముచే సామాజికు లందలి రజస్తమోగుణ ము లడంగి వారిహృదయముల సత్త్వోద్రేక మతిశయించును. అప్పుడు వారానందమగ్నులై పరిసరములనే కాక తమ్ముఁగూడ మఱచి విను చున్న లేక చూచుచున్న వస్తుదృశ్యములతో నేకీభావము నొందుదురు. ఈమతమున విభావాదులు భోజకములును, రసము భోజ్యము నగుటచే దీనికి భుక్తివాదమని పేరు కలిగినది.

భట్టనాయకుఁడు తనమతమునఁ గార్యకారణములకు సామానా ధికరణ్యము లేకపోవుట యను దోషమును బరిహరింప యత్నించెను. కాని భావకత్వవ్యాపారముచే విభావములును రత్యాదులును సాధార ణీకృతములైనను సామాజికులు మొట్టమొదటఁ దమయందు బీజరూ పముగానైన లేనట్టి స్థాయిభావముల ననుభవించుటయు నాయకాద్య భేదము నొందుటయు నించుక యసంగతములుగా నున్నవి. అదిగాక భట్టనాయకుఁడు శబ్దమున కుండునని చెప్పిన యభిధాభిన్నములైన భావకత్వభోగకృత్త్వవ్యాపారములు కేవల కల్పితములైన వగుటచేఁ బ్రామాణికసమ్మతము లైనవి కావు. వ్యంజనయే భావకత్వవ్యాపారము నిర్వహించుచుండ దానికై యొక క్రొత్తవ్యాపారమును గల్పించుట

యనవసరము. అభినవగుప్తుఁడీవ్యాపారము విభావాదులదే యని చెప్పెను. తా ఏవ పరిహృతవిశేషా రసహేతవః అని భరతముని చెప్పిన వాక్యముకూడ నీవిషయముననే బోధించుచున్నది. విశ్వనాథుఁడు విభావాదులకు సాధరణీకృతి యను పేరుగల యొక వ్యాపార మున్నదని స్పష్టముగాఁ జెప్పియుండెను.

లోచనకారుఁడు చెప్పిన దానిని బట్టి భట్టనాయకుఁడు కూడఁ గావ్యమునకు రసమే యాత్మ యనియు నది వ్యంగ్యముగా నుండుననియు విశ్వసించినట్లు తెలియుచున్నది. "సచ కావ్యవ్యాపారైకగోచరో రసధ్వనిరితి. సచధ్వనిరేవేతి. సఏవ ముఖ్యతయాత్మేతి"కాని యాతఁడు రసాస్వాదము వర్ణింప సలవికాని దనియుఁ గావ్యమున కాత్మభూతమైనది రసధ్వని యొక్కటే కాని వస్త్వలంకారధ్వనులు కావనియు నభిప్రాయపడియుండెను. ధ్వని మతమునకును నాతని యభిప్రాయము నకును గలభేద మింతే.

భట్టనాయకుఁడు రసము సామాజికనిష్ఠమని యే చెప్పెనుగాని దానికి బీజములు స్వల్పముగానైన సామాజికులం దుండునని యంగీకరింపలేదు. అభినవగుప్తుని మతమున రస మభివ్యక్తము సహృదయుల హృదయములందు రత్యాదులు వాసనారూపమున నడఁగి యుండుననియు నవి విభావానుభావాదికములచే సముల్లాసితములై రసములుగాఁ బరిణమించుననియు నాతని వాదము. ఈతని మతమున నీవాసన లేనిచో రసాస్వాదము కలుగదు. అందుచేతనే వైయాకరణులకును మీమాంసకులకును రసాస్వాదము కలుగదని ధ్వనికారుఁడు చెప్పియుండెను. వాసనారహితులైన సామాజికులకు రసాస్వాదనము మృగ్యమనియు, నట్టివారు రంగాంతఃస్థితకాష్ఠకుడ్యాశ్మసన్నిభు లనియు ధర్మదత్తుఁడు వివరించి యుండెను. వ్యంజనాశక్తి ప్రభావముచే రస

1. వ్యాపారోఽస్తి విభావాదేర్నామ్నా సాధారణీకృతిః.

నభివ్యక్త మగుననియు రసాస్వాదమును వివరించి వర్ణింపవచ్చుననియు నభినవగుప్తుఁడు నుడివియుండెను. ఆతఁడు భట్టనాయకుని భావకత్వ వ్యాపారమును బూర్తిగా నుజ్జగించెను. రసభోగమని చెప్పక యాతఁడు రసప్రతీతియనియు రసచర్వణ మనియు నుడువుచుండును. ఈతనివాదము ననుసరించి సహృదయుల హృదయములందు వాసనారూపముననున్న స్థాయిభావములనే విభావాదులు వ్యక్తము చేయుననియు నావ్యక్తములైన స్థాయిభావములే రసము లనియు స్పష్ట మగుచున్నది. అందుచేతనే దీని కభివ్యక్తివాదమని పేరు వచ్చినది. అభివ్యక్తి యనఁగా నున్నదానిని వ్యక్తము చేయుట. భట్టనాయకుని మతమున నీ వాసనాప్రసక్తియే లేదు. భుక్త్యభివ్యక్తివాదములందలి ముఖ్యభేదములలో నిదియొకటి.

ఈవిధముగా రసము సామాజికనిష్ఠమని తేలినది. సామాజికుఁడు విభావాదుల ననుసంధించుకొని చర్వణము చేయు చున్నంత కాలమును రసానందము ననుభవించుచునే యుండును ఈచర్వణ మెప్పుడు ముగియునో రసాస్వాదనము కూడ నప్పుడే ముగియును. కేవలానందమైన బ్రహ్మానందము శాశ్వతమైనది. విభావాదికారణమైన రసానందము తాత్కాలికమైనది. అందుచేతనే దీనిని బ్రహ్మానందసహోదరమని చెప్పుదురు.

అభినవగుప్తుని మతమున భరతుని సూత్రము నందలి సంయోగపదమునకు వ్యంగ్యవ్యంజకభావ మర్థము. నిష్పత్తి యనఁగా నభివ్యక్తి. రత్యాదులగు స్థాయిభావములు వ్యంజకములగు విభావానుభావాది భావములచే వ్యంగ్యములై రసము లగును.

భరతుఁడు ముఖ్యముగా దృశ్యకావ్యములను మనసున నుంచుకొని రససూత్రమును వివరించెను. లోల్లటాదులును నాదృష్టితోనే దానికి వ్యాఖ్యానము కావించిరి. ధ్వనికారుఁడైన యానందవర్ధనుఁడు రససిద్ధాంతమును శ్రవ్యకావ్యముల సందర్భమునఁ గూడ సమన్వయిం

చెను. దృశ్యకావ్యములందు నటులమూలమున విభావాదులు ప్రత్యక్షమగుచుండును గాన సామాజికులు నాయకాభేదమును బొంది యానందము ననుభవింతురు. శ్రవ్యకావ్యములలో నాయకాదులు ప్రత్యక్షము కారు కావున సామాజిక స్థానీయులైన పాఠకులు నాయకాభేదము నొంది రసానందము నెట్లనుభవింతురని సందేహము కలుగవచ్చును. వాక్యపదీయకారుఁడైన భర్తృహరి "పాఠకులు శబ్దోపహితరూపములు గల్గి బుద్ధివిషయత్వము నొందిన కంసాదులను బ్రత్యక్షములైన వారినివలె సాధనములుగా గ్రహింతు" రని తెల్పి యాసందేహమును నివారించినాఁడు. అనఁగా శ్రవ్యకావ్యములందుఁ గవులు వాడు శబ్దములచేతను జేయు వర్ణనాదులచేతను నాయకాదులు రూపమును బొంది, పాఠకుల హృదయములు చొచ్చి, ప్రత్యక్షముగా గోచరింతురు. వారు రంగమునఁ జర్మచక్షువులచేఁ జూచు నాయకాదులనే శ్రవ్యకావ్యముచు విను సందర్భమున హృదయరంగమున మనోనేత్రముచేఁ దిలకించి, తదభేదమునొంది రసానందము ననుభవింతురు.

---

1. శబ్దోపహితరూపాంస్తాన్ బుద్ధేర్విషయతాం గతాన్
ప్రత్యక్షానివ కంసాదీన్. సాధనత్వేన మన్యతే.

# శ్రీసూర్యరాయాంధ్ర నిఘంటువు.

---0---

శ్రీ పీఠాపురము మహారాజా వారి ధనసహాయముచే రచియింపఁబడుచున్న పెద్దనిఘంటువులోని రాయల్ సైజు 1000 పుటలుగల ప్రథమ సంపుటమును, 955 పుటలుగల రెండవసంపుటమును, 930 పుటలుగల మూఁడవసంపుటమును, 950 పుటలుగల చతుర్థసంపుటమును, ముద్రితములై విక్రయమునకు సిద్ధముగానున్నవి. ఇందు ప్రథమసంపుటమున అకారము మొదలు, ఔకారము వఱకునుగల యచ్చులాదియందుఁగల సంస్కృతాంధ్రశబ్దములన్నియుఁగలవు. రెండవసంపుటమున 'క' మొదలు 'జ' వఱకుఁగల శబ్దములును, తృతీయసంపుటమున 'చ' మొదలు 'తృ' వఱకుఁగల శబ్దములును, చతుర్థసంపుటమున 'తె' మొదలు 'న' వఱకుఁగల శబ్దములును గలవు. ఇదివఱకున్న నిఘంటువు లన్నిటికంటె నిది సర్వవిధముల నుత్తమమైనది. ఈ పుస్తకమును రచియించుటకు ముద్రించుటకు విశేషద్రవ్యము పట్టినను ధనవంతులకే గాక జనసామాన్యమునకుఁ గూడ లభ్యముగా నుండవలయు ననుతలంపుతో నీ క్రింది వెల నిర్ణయింపఁబడినది.

క్యాలికో బైండింగు ఒక్కొక్క వాల్యూము రూ 6 లు

---

# విజ్ఞానశాస్త్రపు సరిహద్దులు.

డాక్టరు. యస్. భగవంతంగారు.

ప్రపంచమునందు మనకు గోచరించు ప్రకృతి బహుముఖములుగ విస్తరించి యున్నది. ఒకవైపున మహత్సృష్టిసర్గమునకుఁ జెందిన సూర్యమండలములు, నక్షత్రములు, తేజోమేఘములు మనల నెదిరించుచున్నవి. మఱియొకవైపున సూక్ష్మాతిసూక్ష్మములైన అణువులు, పరమాణువులు, వీనిస్వరూపగుణధర్మములు మన సాధనకు లోఁబడక తప్పించుకొనుచున్నవి. ఇట్లు బహుముఖప్రదర్శనము అనాదిగాను అనంతముగాను మనయెదుట ప్రదర్శించుచున్న ప్రకృతియొక్క రహస్యములను, ముఖ్యముగా ప్రత్యక్షముగాఁ గనిపించుచున్న సృష్టిలోని నిత్యవికారమును, అట్టి పరిణామములలోని కార్యకారణపరంపరలను విచారించి వానిలోనున్న సత్యము నన్వేషించుటయే విజ్ఞానమనఁబడినది. విజ్ఞానమనెడి పదమున కర్థము పాశ్చాత్యపరిభాషలోఁగాని మనదేశపరిభాషలోగాని కొంచె మించుమించుగా నిదేయని చెప్పవచ్చు. ఈసత్యాన్వేషణ, సృష్టికి సంబంధించినది గనుక సృష్టివలెనే అనంతమైనది కనుక విజ్ఞానము జీవనదివలె నిరంతరము పాఱుచున్నది. విశ్వవిజ్ఞానమునకుఁగాని, అట్టి విజ్ఞానసాధనకుఁగాని, ఆద్యంతములున్నట్లు కనఁబడదు. సృష్టిలో మానవుఁడు ఒక ప్రత్యేక వస్తువుగా జన్మించినాఁడు. సృష్టిలోని యితర జీవులకులేని యొకప్రత్యేకత మనుష్యునిలో నున్నది. అది యేమనఁగా, తనచుట్టునున్న ప్రకృతిని గొంతవఱకు నర్థము చేసికొని ప్రకృతిలో నుండి ఉద్భవించు శక్తిని తనకొఱకును తనతోపాటు జీవించియున్న యితరజీవుల యుపయోగమునకును వినియోగపఱచుకొనుటకుఁ దగిన బుద్ధికుశలతయే. అట్టిప్రయత్నములలో మానవుఁడు వివిధములైన ప్రయోగములను వివిధములైన పద్ధతులను, దృక్పథములను అనేక కాలములయందు, అనాదిగా భిన్నభిన్నసిద్ధాంతముల సాహాయ్యముచే నుపయోగించినట్లు కనఁబడును. ఉదాహరణ

మునకు తత్త్వవిచారము, తార్కికపరిభాష, యిత్యాదు లొకవైపున చెప్పవచ్చును. ఈపద్ధతిలో ముఖ్యదృక్పథము ఊహావాదము, తార్కికచర్చయును. మఱియొకవైపున విజ్ఞానశాస్త్రములను జెప్ప వచ్చును. పదార్థవిజ్ఞానము, రసాయన శాస్త్రము, ఖగోళ శాస్త్రము మొదలైనవి యుదాహరణములు. వీనిలో స్వల్పప్రత్యేకత ఒక్కొక్క దానిలో నున్నను మొత్తము మీఁద నీశాస్త్రములలోని దృక్పథము ముఖ్యముగా మనకు అనఁగా మానవశరీరములోని సర్వేంద్రియములకే గాక యితరమానవకల్పిత పరికరసహాయములతో కూడినప్పుడుగూడ నింద్రియములకు గోచరమగు సృష్టిలోని ప్రదర్శనవిశేషము లన్నిటిని క్రోడీకరించి వాని భావమును సాధించుటయే యగును. కొంచె మించు మించుగా రెండులక్ష్యములు నొక్కటే. పద్ధతులు వేఱు. పరిభాష వేఱు. ఎన్నిమార్గము లవలంబించినను, ఎన్నిశాస్త్రము లుపయోగించి నను, ఏయేపరికరములు సృష్టించినను, ఎట్టి వాదములలోఁ బొల్గొన్నను జివరకు ప్రకృతి పరిణామరహస్య మెఱుఁగుటయే పరమావధి యని చెప్పవలసివచ్చును. పరమావధిని జేరుకొనుటలో శతాబ్దములుగా మానవుఁడు శ్లాఘనీయమైన కృషి నెంతో జరిపినట్లు కనఁబడును; గాని, అట్టి ప్రయత్నములలో తాను జెందిన వైఫల్యముల, నిప్పటికిని తన వంతుచిక్కని విషయములను ప్రకృతిలోఁ దాను క్రోడీకరింపలేని కార్య ముల నొకసారి సింహావలోకనము చేసినచో; వాని ముందర తనకుఁ దెలిసిన విషయములు, తాను గ్రహించిన సూత్రములు, క్రోడీకరించిన సిద్ధాంతములు,చాల స్వల్పముగాను సంకుచితముగాను, కనబడఁ గలవు. సంపాదించిన విజ్ఞానము ముందర, తాను కూడఁబెట్టిన యజ్ఞానము తాను సాధింపలేకపోయిన రహస్యములు మహాసముద్రములవలెఁ గను పించును. అందు కొన్ని అభేద్యముగాను,అనంతముగాఁగూడ స్ఫురించును.

ప్రస్తుతము విజ్ఞానముయొక్క పరిస్థితి యిదియని నిరూపించు టకు నేశాస్త్రము నైన నెత్తుకొని నేను సాధారణ ప్రశ్నలు కొన్ని ఉదాహరణములుగాఁ జూపఁగలను. మనము ఎందువలన నవ్వెదము? నవ్వుటయెట్లు కలుగును? ఏడుపు ఎందుకు వచ్చును? వచ్చు ముందర

శరీరములో జరిగెడిమార్పులు ఏమి ? ఇవి సాధారణ ప్రశ్నలు. ఈప్రశ్నలకు జవాబులు ప్రయోగమానసిక శాస్త్రములో దొరకఁగలవు. కాని యాజవాబులను నేనిప్పుడు మీకు విశదపఱచిన యెడల వానిని విని మీలోఁ గొందఱు ఇంత అజ్ఞానమా అని నవ్వుదురు. కొందఱు ఇంత స్వల్పవిషయమున కింత అర్థముకాని పరిభాషయా అని ఏడ్వనుగూడ వచ్చును.

ఇదే విధముగా నితర శాస్త్రములకు సంబంధించిన ప్రశ్నల నేకముల నుదహరించవచ్చును. మనుష్యుల తలవెండ్రుక లెందుకు చిన్న వయస్సులోనే నెరసిపోవుచున్నవి ? వెండ్రుక లన్నియు రాలిపోయి తలలు బోడియగుటకుఁ గారణమేమి ? ఈరెంటికిని సరియైన జబాబుగాని, ఆయావ్యాధులకు తగు చికిత్సలు కాని కనుఁగొనఁగలిగిన యెడల ఆవ్యక్తి అధికధనసంపాదన చేయఁగలఁ డన్నమాట అందఱకును దెలిసిన విషయమే. కాని చేయలేముకదా. ఈసృష్టిలో నిత్యానిత్య వస్తువుల మధ్య భేదమేమి; జీవకోటికి మృత్యువు తప్పదా ! అణుశాస్త్ర రహస్యములు కనుఁగొనఁ గలము గాని యీప్రశ్నకు జబాబు చెప్పలేము. స్త్రీ పురుష భేదమునకుఁ గారణమేమి. ఎట్టి మార్పులు ప్రయోగశాస్త్ర రీత్యా కలుగఁజేసిన యెడల సృష్టిలో స్త్రీత్వమును కాని పురుషత్వమునుకాని మార్చఁగలము. ఇవి క్లిష్టమైన సమస్యలు. అంత క్లిష్టమైన సమస్యల నుదాహరించి కొంతవఱకు విజ్ఞానము యొక్క దుర్బలతను నిరూపించితినే గాని యీసమస్యలన్నియుఁ గూడ విజ్ఞానముయొక్క పరమావధి అనగా సృష్టిలోను, ప్రకృతిలోను ఉన్నమూలసూత్రములు, వాని ననుసరించికొని యున్న సత్యాన్వేషణలోనివే. ఈప్రశ్న పరంపరలకు జబాబులు సమకూర్చు ప్రయత్నము లెప్పుడు జరుగుచునే యున్నవి. కొన్నింటికి ఏదోవిధమైన జబాబు దొరుకుచునే యున్నది. అట్టి విజ్ఞానాభివృద్ధి యీనాఁటిగాథ కాదు. అనేక శతాబ్దములుగా జరుగుచున్నది. ఇంకను అనంతముగా జరుగనున్నది. తత్ఫలితముగా ననేక విచిత్రసంఘటనలు సామాన్య విషయములుగా తేటపడుచున్నవి. ఒకప్పుడు ఏడురంగుల యింద్ర

ధనుస్సు అనగా Rainbow నుచూచి అది మానవాతీతమైన దృశ్యమని భావించేడివారము. ఈరోజున దానికి గారణము సులభముగా నర్థము చేసికొని కొన్ని ప్రయోగముల నుపయోగించి అట్టిధనస్సునే కృత్రిమసృష్టి చేయవచ్చును గదా. ఒకప్పుడు తేనెటీగ అంత తెలివిగా తేనె యెక్కడనున్నదో కనుగొని అజ్ఞానము నితరతేనెటీగల కందజేసి విచిత్రముగా నతిత్వరితముగా నా తేనె యంతయు నెట్లు తుట్టెలోనికి జేర్చుచున్నదో తెలియక వైజ్ఞానికులు బాధపడిరి. ఇప్పుడు తమసృష్టిచే దీనిని సాధింపగలిగిరి. ఇదియే కాదు. ఇటువంటి వనేకవిషయములను తెలిసికొనగలిగిరి. ఈ వివిధశాస్త్రాన్వేషణములో అనేకప్రయోగములను సృష్టించి వానిని తమసౌకర్యముల కుపయోగించుకొనుచున్నారు మానవులు.

కాని యీశాస్త్రజ్ఞులను కొంత షక్కీ-మార్చి కొన్ని ప్రశ్నలు అడిగిచూచిన యెడల కొంత రసాభాసమై జబాబులు దొరకవు. దొరికినను ఆపరిభాష అడిగెడివాని ఊహలతో సమన్వయము కాదు. అందుకొన్ని యుదాహరణము లేమనగా మానవుని చుట్టు ప్రపంచ మంతయు నావరించియున్న యీసృష్టియొక్క అర్థమేమి? ఈనాటక మంతయు నెందుకు జరుగుచున్నది? ఒకవ్యక్తి మరణించిన తరువాత నేవిధమైన పునఃసృష్టి యున్నదా? ఈప్రశ్నలే కాదు. ఇట్టివి యింకను జాల అడుగవచ్చు. కేవల విజ్ఞానశాస్త్రఫలితముగా నీప్రశ్నలకు జబాబులు దొరకు నవకాశము కనబడదు. అట్టి వైఫల్యమునకు గారణములు కొంత విచారింపవలెను. ఆధునికవిజ్ఞానపద్ధతులలోనే అవి యిమిడియున్నవి. ఆధునికవిజ్ఞానము, ముఖ్యముగా ప్రయోగ ప్రమాణసిద్ధము. వైజ్ఞానికులు ప్రయోగేతరప్రమాణము లందంతగా విశ్వాస ముంచరు. ప్రతిసిద్ధాంతమును ప్రయోగించి చూచి తమ హేతు వాదములతో బంధింపబడిన ప్రాకారములో నిముడకపోయిన యెడల దానిని నిరాకరించెదరు. అనగా వైజ్ఞానికుడు ఊహాప్రపంచములో మేడలు కట్టుటకు వీలులేదు. తనకు వ్యక్తమగు విషయములను సత్యమని నమ్మవలెను. అనిత్యమని, మాయయని త్రోసివేయుటకు

వీలులేదు. ఈనిబంధనలతోఁ గూడుకొన్న శిక్షణ వైజ్ఞానికునకు ఆయువుపట్టు. జగదుత్పత్తికి మూలకారణ మేమి అను మహత్తరమైన ప్రశ్నను సాధించినప్పుడైనను, సూర్యాస్తమయకాలమందు సూర్యుఁ డెఱ్ఱనిరంగు ధరించుటకు కారణమేమి అను స్వల్పవిషయమును సాధించినప్పుడైనను, వైజ్ఞానికుఁడు తన శాస్త్రములకు పునాదులైన కట్టుదిట్టములకు, పద్ధతులకు లోఁబడియే తనబుద్ధికుశలత వలన విజ్ఞానసౌధమును నిర్మించవలెను. అట్టి కట్టుదిట్టము లెప్పుడంగీకరింపఁ బడ్డవో, వెంటనే కొన్ని విధములైన ప్రశ్నలు విజ్ఞానశాస్త్రములకు లొంగఁజాలవని విశదము కాఁగలదు.

నానావిధములుగ విస్తరించియున్న యీజగత్తులో, అనఁగా ఒకవైపున మహత్తరమైన జ్యోతిర్లోకములోని గ్రహసంపుటులు వాని కూటమి వలన ఉద్భవించిన యితర ప్రపంచకములలో నుండిగాని; మఱియొక వైపున సూక్ష్మాతిసూక్ష్మములైన అణులోకములలో నుండిగాని, ఏవిషయమునైనను ఉదాహరణమునకు దీసికొని, ఆవిషయమును విమర్శించిన యెడల రెండువిధములైన ప్రశ్నలు పర్పడఁ గలవు. ఒకటి ఆవిషయ మెందులకు సంఘటించినది. రెండు అది ఎట్లు సంఘటించినది. ప్రత్యేకించి చెప్పినయెడల ప్రతిదినము నిర్విఘ్నముగా సూర్యోదయ మెందుల కగుచున్నది అన్నది యొక్క ప్రశ్న. దీనికి ప్రత్యుత్తరము విజ్ఞానశాస్త్రి మీయలేదు. ఆసూర్యోదయమే యిన్ని నిమిషములకు ఎటువైపున నెట్లువుచున్నది అన్నది యింకొకప్రశ్న. దీనికి చక్కని ప్రత్యుత్తరము ఖగోళశాస్త్రములో దొరకును. ప్రకృతిలో సృష్టియెందుకు జరుగుచున్నది. ఏవ్యక్తియొక్క ఆనందము కొఱకు ఏవ్యక్తియొక్క కోరిక మీద జరుగుచున్నది. అట్టి ప్రశ్న విజ్ఞానశాస్త్రపు సరిహద్దులలోనిది కాదు. విజ్ఞాన శాస్త్రములో తన అభివృద్ధికి మూలసూత్రములుగా నేర్పఱుచుకొన్న నిబంధనల ఆవరణలో నున్నంతకాల మట్టిప్రశ్నలను శోధింపలేదు. కాని సృష్టి యేవిధముగా జరుగుచున్నది. పద్ధతులేమి. సూత్రములేమి. అను ప్రశ్న

లకు వివిధశాస్త్రములలోనుండి కొంతవఱకు సంతృప్తికరమైన జబాబులు దొరకఁగలవు. అనఁగా విజ్ఞానములోని వివిధ శాస్త్రములు చాలవఱకు జగత్సృష్టిని, అందుగోచరమగు చిత్రవిచిత్రములను మన అనుభవసిద్ధమగు ప్రమాణములుగా తీసికొని అవిఎందుల కీవిశాలమైన జగన్నాటకములో నిమిడినవో ప్రశ్నించక, అవి పొందు పరిణామమేకారణముల ఫలితములో అవిమట్టుకే విచారించి, క్రోడీకరించి కొన్ని ముఖ్యసూత్రములను నియమించి విజ్ఞాన సర్వస్వమును చేకూర్చు చున్నవి. ఈనిబంధనల ననుసరించి పదార్థమునకును, శక్తికిని గల అన్యోన్యాశ్రయము విమర్శించెడిది పదార్థవిజ్ఞానశాస్త్రము. అట్లే ఖగోళనిర్మాణపరివర్తనపద్ధతులను సాధించెడిది ఖగోళ శాస్త్రము. ఇంకను భూశాస్త్రము, ఖనిజశాస్త్రము, ఎన్నియో శాస్త్రములు గలవు. కాని వానికి పునాదియైన సూత్రములు, నిబంధనలు పైనఁజెప్పినట్లు కొన్నిరకములైన ప్రశ్నలకే ప్రత్యుత్తరములు సమకూర్చుటకు ప్రయత్నించగలవు కాని, ఆశాస్త్రము లేర్పఱచిన నిబంధనల కతీతమైన ప్రశ్నలను పరిశోధింపలేవు. మానవుని మనస్సు నానావిధముల పనినెట్లుచేయునో, పదార్థవిజ్ఞాన శాస్త్రములోని సూత్రములతో నిరూపింపలేము గదా. అట్లే ప్రకృతిలోని చిత్రములెందుకు ప్రదర్శితము లగుచున్నవో, వాని యొక్క ప్రయోగ పద్ధతులనే విమర్శింపఁ గలిగిన శాస్త్రసహాయములచే అర్థము చేసికోలేము. అట్టి శాస్త్రముల కవి అందరానివి.

— ——

[ Radio Talk Broadcast from Hyderabad on 9—9—1952 at 8—15 p. m. ]

# కళాసమీక్ష

చిలుకూరి వీరభద్రశాస్త్రి

నిరుపాదానసంభార మభిత్తావేవ తన్వతే
జగచ్చిత్రం నమస్తస్మై కళాశ్లాఘ్యాయ శూలినే॥

ఆకర్షకము హృద్యము నయిన కల్పనతో నిండిన రచన— "కళ" అనినఁ జాల దూరము వఱకు కళానిర్వచనము పొసఁగు నట్లు కనిపించుచున్నది

ప్రపంచములో అందమయిన వస్తువులు చూచి, సొంపైన ధ్వనులు విని, ప్రతివాఁడును అది యెంతకళగా నున్నది. ఎంత అందముగా నున్నది యని యనును. కళాస్వరూపమును "అందముగా నున్నది" అను మాటలలోఁ దెలియఁ బఱచుచున్నాఁడు. అయినను 'అందము, కళ' ఒకటే కాదు. అందముగా ఉన్నదనినఁ గళతో నిండియున్న దని తెలియ నగును. కనుక అందమును ఇచ్చునది, అందమును దెచ్చునది కళాస్వరూప మన వచ్చును, లక్షణ మనినను అంత తగవు లేదనుకొనవచ్చును.

ముందుగ అందము వస్తుగతమా? భావుకునిఁబట్టియా? చూపఱుఁ బట్టియా? అనునది పెద్దచర్చనీయాంశము. కొందఱకు లోకములో నున్న ప్రతివస్తువు అసహ్యముగాఁ గనఁబడును. వీతరాగులకంటెను వీరు మహానుభావులు.

నాత్రాతీవ తు కర్తవ్యం దోషదృష్టిపరం మనః
దోషా హ్యవిద్యమానాఽపి తచ్చిత్తానాం ప్రకాశతే॥

అట్టి పురోభాగులమాట వదలిన, ఒకొక్కనికి వస్తువు అందముగాఁ గన్పట్టును. అదివాని కమృతాయమాన

కావ్యం సుధా రసజ్ఞానాం కామినాం కామినీ సుధా
ధనం సుధా సలోభానాం శాంతిః సన్యాసినాం సుధా.

వేద మిష్టమయిన వానికి గానము రోదన మనిపించును. చిత్రకారునకు చిత్రకళ ఇంచినట్లు మఱియొకటి రుచింపదు.

పరివ్రాట్కాముకశునాం ఏకస్యామేవ యోషితి
కుణపః కామినీ భక్ష్యం ఇతి తిస్రో వికల్పనాః

వస్తువు ఒకటే అయినను వారి వారి రుచినిఁ బట్టి మఱియొక రీతిగఁ గనఁబడును. ఇష్టము లేనిది వికృతిగఁ గాను సుందరముగఁ గన్పించును. "భిన్నరుచి ర్హి లోకః". ఇంతకు వస్తుగతము కా దనినప్పుడు భావుకుని మనస్సు అందము తెచ్చునని యన వలయును. అప్పుడు అన్నిటికిని ఉన్నదన వలసి వచ్చును. అటుల అనుట మంచిదికాదు. అనుచు కాదు. ఏకొందఱకే నీయిష్టము లేకపోయినను సమాజమున కెట్లు రుచించినదని పరీక్షించుకొని ఆవస్తువు సమాజములో మెప్పు వడసిన దానికిఁ గళాముద్ర వేయవచ్చును.

వస్తువు లోకేమాదిరిగా నున్నను అందము కొన్నిటికే యుండును. కన్నులు, ముక్కు, చెవి, నోరు, కరచరణాద్యవయవములు స్త్రీ లందఱకు లెక్కకుండినను "ఈయమె అందముగా నున్నది" అని కొందఱినే ఒప్పుకొందుము. అటులనే వస్తునిర్మితికి సామగ్రి ఒక్కటయినను, సృష్టింపఁబడు ఒక్కవస్తువే అందముగా నుండును. అన్నియు నుండవు అందఱు చేసినవస్తువులు నందముగా నుండవు. ఒక్కఁడు చేసినదియే అందగించును. చీరల నందఱు నూలితోనే నేయుదురు. చీరల కందఱు నంచు నుంతురు. ఒక్కొక్కఁడు నేసిన దానికే అందము వచ్చును. అందఱును నందముగా నేయుట యలవడదు. చీరలకు నూలు ఒక్కటయినను, అంచువల్ల అందమునకే కాక చీరకంతకు నందము వచ్చినట్లు అలంకారాదు లుండినను

ఒక్కొక్క ఆనందానికే అందముండునట్లు కొన్నివస్తువులే అందముగా నుండును. ఆ అందమును తెలుపునదే "కళ" అనఁగా—

ప్రతీయమానం పునరన్యదేవ వస్త్వస్తి వాణీషు మహాకవీనాం
యత్తత్ప్రసిద్ధావయవాతిరిక్తం విభాతి లావణ్యమివాంగనాసు.

అని కావ్యములలో వ్యంగ్యార్థము వంటిది.

కళ ఒక స్త్రీ వంటిది. పురుషుఁడు స్త్రీకి బాగను తీసికొనివచ్చుటకు ప్రయత్నించునట్లు, కళకు, కళతోఁగూడిన వస్తువులకు బాగును తీసికొనివచ్చుటకుఁ బ్రయత్నించుట కళాకారుని కర్తవ్యము. అందుచే కళాకారులు తమ కళాసృష్టిలో నిమగ్నులయి, ఏకాంతముగా నాలోచించి భావనలో నూహించి, వివిధ సామాగ్రిలో నింపుటకుఁ బ్రయత్నింతురు, నింపుదురు. కళ కుపయోగపడు సామగ్రులను ధ్యానింతురు. పరిశీలింతురు, రూపొందింతురు. తమ కళలో తాము నిమగ్నులయి ఆనందింతురు బాగున్నదనుకొని వీధికిఁ దెత్తురు అంత వఱకే కళాకారుని కర్తవ్యము.

కళ మానసిక సృష్టి కుమ్మరి కుండలకుఁ గ్రొత్తరూపు తీసికొని వచ్చినను, కవి కావ్యరచనలోఁ గ్రొత్త పోకడలు తీసికొని వచ్చినను, చీరలు కంచుపేయుటకు ముద్రలు చెక్కినను, మనస్సులో ముందు భావించికొని బయటికి అభివ్యక్తి చేయఁజాలఁడు. తన మనోభావములను మానసిక రూపములను పైకి వెలువఱచుటకు వస్తువులనియు, రంగులనియు, శబ్దములనియు, స్వరములనియు, ఏవేవియో తీసికొని కళను రూపొందించుటకయి ప్రయత్నించును. తనకు సామగ్రి లోటయినను, బూర్ణముగ వ్యక్తీకరింపఁ జాలఁడు. (భావనాబలము లోటయిననేమి యు వ్యక్తపఱుపఁ జాలఁడు. కాని ఒకరీతి క్రొత్తదనమును దీసికొని వచ్చును. కొందఱు వారిదృష్టిలో బాగున్నదని మెత్తురు. కొందఱు

పోన్పును. వెక్కిరింతురు. వెక్కిరించినను బాధ చెందక నా యిష్టము నాకు నచ్చినది. మీకు భావుకత్వము లేదు. నా కళ యింతే అను వారును కళాకారులే కాని "కళ కళకొఱకే" అను వారగుదురు.

కళోత్పత్తికి మనస్సు కారణమయినట్లుగ కళ మనస్సు లోనికి జొచ్చుకొనిపోవుట యవసరము. కళ మనస్సులో వెలువడి, రూపొంది అభివ్యక్తమయి బాహ్యేంద్రియములద్వారా మనుజు నాకర్షించి, ఇంద్రియానుభూతిని కల్పించి తద్ద్వారా భావుకుని మనస్సులోఁ బ్రవేశించి మనోరంగములోఁ జిరకాలము నటింపఁగలిగిన నప్పుడది సరియైన కళ కాఁగలదు.

పెద్దపెద్ద పట్టణములలో రేడియోలు, గ్రాంఫోన్లు, ఆకాశవాణులు శబ్దయంత్రము వీధినెంబడిఁ బడి అంతఃపురశాలలంటి పాటలు పెట్టుచున్నను, సినీమాలలో భక్తిమార్గము తెలియఁ బాడుచున్నను, వానికేమియు విలువలేనట్లు మనుచరిత్ర వెలువడిన నాఁటినుండి యనేక ప్రబంధములు తత్సమములు ఇంచుమించు వందలకొలఁది చరిత్రలు వెలువడినను వానివైపు కన్నెత్తిఁ జూడనట్టులు గాంధీ శిలావిగ్రహ మొకటి అందముగనని మొదట వెలువడ నిప్పుడు ప్రతిగ్రామములో తద్రూపము కొంచెమైనను లేని వేలకొలఁది విగ్రహములు వెలువడి అడుగడుగునకు నున్నను, వానిపైకి దృష్టిని సారించనట్టులు, కళ ఆకర్షకము కాకపోవుట యనుబంధ నొకతకల్పించు ననినచో కళ తన ఉత్పత్తిలో, నిలకడలో, ఉపయోగములో ఉండవలసిన స్థితిలో నున్నప్పుడే చిరకాలము స్థాయిగ నుండఁగలదు. ఇంతకు కళ మానసిక పరివర్తనము చేయఁగలుగ వలయును.

కళకు క్రొత్తమార్గములు, క్రొత్తనడకలు, క్రొత్తవస్తువులు దిగుమతి అయివచ్చిన యీ దినములలో, కనువేఁదులు, వినువేఁదులు, ఎదవేఁదులు అగునట్లు కళలు వెలువడుచున్నవి. అసలుగా నింద్రి

ప్రాకృతికములగువట్టి అభివ్యక్తమగుచున్నవి. కాని యీవి ఇంద్రియముల కంటె ఆకర్షకములగుచున్నవి? బాహ్యమున నంతగా మనుజుని హృదయము నూహాకాశమును జూపుచు చపలునిగా నొనరించుచున్నవి. మనుజుని మానసిక పరికారము చేయుట యందుగా మనస్సునకు మాత్రకొంత స్థిరరూపము నిచ్చుట మంచిదియె. వానివల్ల వచ్చు ననుభూతి ఆనందము స్థిరముగ నుండగలదు. ఇంద్రియములు తమ అనుభూతుల మనస్సునకుం బంపును. "ఆత్మా మనసా సంయుజ్యతే, మన ఇంద్రియేణ, ఇంద్రియమర్థేన తతః ప్రత్యక్షం" అని మనః ప్రవృత్తి చేసెనని చెప్పబడెను. బాహ్యజగత్తు అనుభూతి ఆనందము నిచ్చును. మనస్సునకు బలి చేయును. అయినను ఈ యానందము "రాజసిక" "తామస" ఆనందములలోనికిఁ బరిణమించుచున్నది. అందువలననే యీ ప్రకృతి మనుజుని చపలునిగా నొనరించుచున్నది. వానికే దలమొత్తించి క్షణములో దినపత్రికవలె గతి కల్పించుచున్నది. ఈ రాజసికానందము కల్గించుటయే, యీ తామసానందము ననుభవించుటయే యిప్పటి కళాకారుని లక్ష్యము, కళ పరిణామము అయియున్నది.

మఱికొందఱు కళకుఁ బ్రయత్నించి సాంప్రదాయిక వనరము లేదు -ప్రకృతికి -పర్వతము, నదులు, సముద్రములు, చెట్లు, లతలు, మేఘములు, ఆకాశము, ఇంద్రధనుస్సు, పచ్చికబయళ్లు, ఋతువులు, రేయింబవళ్లు, సూర్యుడు, చంద్రుడు, చీకటి, వెన్నెల, వెలుతురు, నీడ, పశువులు, పక్షులు, సరీసృపములు, ప్రాణులు -కళాసంపద స్వాభావికమగునట్లు, ఉన్నది యున్నట్లుగాఁ జిత్రించి, ఉన్నది యున్నట్లుగా వర్ణించి సర్వమునుగాఁడ యానుచేయుటయే కళాస్పదకు మిక్కిలి పరాకాష్ఠ అంశము నసిగొదను (ప్రకృతి చిత్రి) మెంతవఱకు వనసరమో. ఏ కళలోఁ బ్రకృతి చిత్రణావసరమో యెంతవఱకు ఘట్టము

...గాఁ (పెంచుకొనుచు) కాని యుండి చంద్రరేఖావిలాసప్రబంధమునకు నుండును. అట్టి కవిత ఒక్కడే ఏకాంతముగాఁ జదువుకొని యానందింప గలఁడు, అనుభవింపఁ గలఁడు. నృత్తనృత్యముల స్త్రీలు పురుషులు కలిసి సాగించెదరు. అట్టివారు తమకు సమాజమునకు సంబంధము ఏర్పరచుకొనఁ గలుగు సమర్థులు కావలెను.

కళ సమాజమునకుఁ జెందినదికాని ఒక్కనికిఁ జెందినదికాదు సమాజమే కళాకారుని పరీక్షించి నిగ్గుదేల్చి ఉన్నతస్థితికిఁ దీసికొనుచున్నది. సమాజము కళాకారునకు స్థానమిచ్చును. తన కిచ్చినట్టి స్థానమును మొదటి యత్నములోనే చిరస్థాయిగాఁ జేసికొని తన్నల్లుకొన్నవారిని స్మరింపఁ జేసికొనఁగలిగినవాఁడే నాఁడే సత్తమకళాకారుఁడు కాఁగలఁడు. ఏ కళాకారునకయినను తాను నూతనకళాకారుఁడ నని యనుకొనుటయును, తనసృష్టి "నభూతో న భవిష్యతి" అనిపించుకొనవలయుననియు దీక్ష యుండవలయును.

వాల్మీకి, కాళిదాసు, భవభూతి, దండి, భట్టబాణుఁడు, నన్నయ, తిక్కన, ఎఱ్ఱన, శ్రీనాథుఁడు, మొదలగువారిమాట వదలివేయుదము. వారిదే అగ్రాసనము. ఏనాఁడు వ్రాసినారో పెద్దన "ఆసందో బ్రహ్మ యుటన్న" నుడులుగల పద్యములను. తెలుఁగువారి స్వాటికి నాలుగువైపుల నుండి ఆ పద్యములను వినిపించెదరు. అనఁగా మనుచరిత్ర పట్టనివారుండరు. సత్యభామారోషము "ఏమేమీ" యనిరాఁగ అది తప్పించుటకయి (మొక్కు- "జలజాతాసన" ఘట్టమునందలి పద్యములు తెలుఁగునాట రానివారుండరు. వినిన నవశిరఃకంపము గాను, ముద్దుబాలుకు పలుకులు కనుక. "నవీనసాహిత్యరహస్యము" "కలికిఁ జొంపము" "ఆడాబిల్లి" ఈ పద్యములు పుట్టక పోవుట అరుదు. చెవిని బడకపోవుట విచార్యము. భాష మారి యేమైనది భట్టుమూర్తిగారిని అడిగ నవదమ్మ? చదువని వారుండరు "ఈ

కనకాంబరి వంటివి లేవు" అన్న బెనారసివారిని జూచినవారుండిరి "కంచిపట్టుచీరల ముగాలు, తమిళ్లు కట్టిన గిల" అను పత్రికాయోక్తులుగల సింగళివారి బంగారపుముక్కెరలేదను వారుండిరి గాని మనువస్త్రములకి త్యాగరాజులవారి కృతులకీసివారు, "అన్నమాచార్య కృతియెంత" అనగలిగే దాని వారుండిరి."

భారతీయ శిల్పకళలన్నియు కళాసృష్టిలో వెలువడినవి ఉత్తమకళాకారుల చేతిలో సృష్టింపబడినవి, "అమరావతి, అజంతా, ఎల్లోరా" గుహాలలో వెలువడిన శిల్పకళలన్నిటిలో నేడు మేటికీర్తులై వెలుగొందుచున్నది. ఈ కళలన్నియు సౌకర్యకరములు. మానసోల్లాసదాయకములు. శాస్త్రీయ సంప్రదాయకమైన ప్రశస్తమైనవియని. ఇట్టి కళలన్నియు ఆనందము కలిగించును.

ఆనందము కలిగినప్పుడు, ఆనందము కలిగించు వస్తువు మనుజునకు తనకున్నను మాత్రము కోరును. ఆనందము కలిగించిన దాని నొప్పుకొని యైనా సరేము, నా యిష్టమని యనును. అప్పుడే తన భావములు వ్యక్తరూపమును పొందును. ఇంతకు కళ ఆనందమును గలిగించునది మనుజున కొక మార్గమును కుదిర్చికొని వెడలునని యొప్పుకొనవలసియున్నది. ఆనందము కలిగించుట కళల కన్నిటికి సమానమని యనుకొంటిమి.

కళావిన్యాసములవలన గలుగు నానందము చిరస్థాయిగా నుండుట కళమీద నాధారపడి యుండును. అయినను గళలు తా మిచ్చు నానందమునుబట్టి రెండువిధములుగనున్నవని యనుకొనవలయును. వృత్తికళలు— లలితకళలు— అని. వృత్తికళలన్నియు "Art for markets sake" "కళ అమ్మకము కొఱకు" అను ధోరణిలో చలామణి అయిపోవును. వాని కుపదేశకత్వముకాని గాని, నీతిగాని గాని, సంబంధబాంధవ్యము లనవసరము. అట్టి కళ క్షణకాలములో దమూనగును దానికై కళా

కాముకునకు సంభోగావశ్యకత యున్నదికాని లలితకళలను సృష్టించు శిల్పిక నున్నంత జంజాటము మక్కఱలేదు. దానికి వచ్చు మెప్పు పద్యార్థుల సంఘమువంటిది. ఆర్థికముగ నున్నతి యుండినను నుండవచ్చును. వాళ్లు రోజులుమాత్రము వానిని మెచ్చి "బళా" అని యందురు. వారము రోజు లయిపోయినవారి "పోషమ్ము" అనిన నందురు. అట్టి వృత్తికళానిర్మాతలు నిర్మించునవి "నేర్పు" అను సిద్ధాంతము సరిపోవునేమో యూహించుచును. ఈ నేర్పునకు మానసిక భావావిష్కరణ యక్కఱలేకపోవు చేష్టలోను, క్రియలోను నెక్కువ అవసరము దీపించును. ఈ కళాకారులకు లలితకళాకారుల కున్నంత స్థిరోన్నతి, శాశ్వతకీర్తి, సంఘగౌరవము, నుండదు. తనకనే యీకళాకారుడు సృష్టించుకళ స్థిరానందము నీయ లేదు. దానివలన గలుగు నానందము మనస్సులోనికి జొరలేదు. వచ్చి నను క్షణికముగ నుండును అమరావతి శిల్పసౌందర్యము, మీనాక్షీ మూర్తికళాసౌష్ఠవము, మాలలకు నంగరాగాదులకు రానేరదు.

వృత్తికళ-లలితకళా ప్రస్తావము వచ్చినది కావున ప్రాచీనకాలమునుండియు "కళ" లని పరిగణింపబడిన వెన్నియో ఇట స్మరించుట మంచిదని యీ దిగువ వ్రాయుచుంటిని.

౧ గీతము, ౨ వాద్యము, ౩ నృత్యము, ౪ నాట్యము, ౫ ఆలేఖ్యము, ౬ విశేషకచ్ఛేద్యము, ౭ తండులకుసుమబలివికారము, ౮ పుష్పాస్తరణము, ౯ దశనవసనాంగరాగము, ౧౦ మణిభూమికాకర్మము, ౧౧ శయనరచనము, ౧౨ ఉదకవాద్యము, ౧౩ ఉదకఘాతము, ౧౪ చిత్రాయోగము, ౧౫ మాల్యగ్రథనవికల్పము, ౧౬ శేఖరాపీడయోజనము, ౧౭ నేపథ్యయోగము, ౧౮ కర్ణపత్రభంగము, ౧౯ గ్రంథయుక్తి. ౨౦ భూషణయోజనము, ౨౧ ఇంద్రజాలము, ౨౨ కౌచిమారయోగము ౨౩ హస్తలాఘవము, ౨౪ చిత్రశాకా

పూపభక్ష్య వికారక్రియ ౨౫ పానక రసరాగాసవయోజనము ౨౬ సూచీవానకర్మము ౨౭ సూత్రక్రీడ ౨౮ ప్రహేళిక ... ౨౯ ప్రతిమాల ... ౩౦ దుర్వాచకయోగము ౩౧ పుస్తకవాచనము ౩౨ నాటకాఖ్యాయికా దర్శనము ౩౩, కావ్యసమస్యాపూరణము ౩౪, పట్టికావేత్రవాణవికల్పము ... ౩౫ తక్షకర్మ, ౩౬ తక్షణము, ౩౭ వాస్తువిద్య, ౩౮ రూప్యరత్నపరీక్ష, ౩౯ ధాతువాదము, ౪౧ మణిరాగజ్ఞానము, ౪౨ వృక్షాయుర్వేదయోగము, ౪౩ మేషకుక్కుటలావక యుద్ధవిధి, ౪౪ శుకశారికా ప్రలాపనము, ౪౫ ఉత్సాదనము, ౪౬ కేశమార్జన కౌశలము, ౪౭ అక్షరముష్టికాకథనము, ౪౮ మ్లేచ్ఛితకవికల్పము .... ౪౯ దేశభాషాజ్ఞానము, ౫౦ యంత్రమాతృక ..., ౫౧ పుష్పశకటికా నిమిత్తజ్ఞానము, ౫౨ ధారణమాతృక ..., ౫౩ సంపాట్యము, ౫౪ మానసకావ్యక్రియ ౫౫ క్రియావికల్పము. ౫౬ చలితకయోగము ౫౭ అభిధానకోశచ్ఛందోజ్ఞానము, ౫౮ ద్యూతవిశేషము, ౫౯ ఆకర్ష క్రీడ, ౬౦ బాలకక్రీడనము, ౬౧ వస్త్రగోపనము, ౬౨ వైనాయిక విద్యాజ్ఞానము, ౬౩ వైజయిక విద్యాజ్ఞానము. ౬౪ వైతాలిక విద్యాజ్ఞానము, అని అఱువదినాలుగు.

## కళ — అనుకరణ.

కళాజీవి స్వతంత్రుఁడై క్రొత్తగాఁ గళను సృష్టించిననాఁడే కళాకారుఁడు గాఁగలఁడు. అనుకరణ చేసినచో నాదొంగతనము తాత్కాలికముగాఁ గనపడక పోయినను, ఏకొలదియేని నందముగాఁ గప్పట్టినను, పైమెఱుఁగు వలె కొంతకాలమునకు నాపూఁత అఱఁగిపోయి నిజవస్తువు బయటఁబడును. కళ శోభాహీనమగును.

అనుకరణ పనికిరాదనుటకుఁ గారణము కళాపరిశిష్టితత్వమును బొందనేరకుండుట అనుకృతి కనుక, ప్రతిభ లేమి నే నీదెనొకే యంగముమీఁద

సృష్టి సౌందర్యపూర్ణమయి కళ కాజాలదు. ఒకకన్ను, ముక్కు- ఇట్టిదియే అంశముగానుండి మిగిలిన అవయవములు వికృతముగా నున్నయెడల దానికన్ను మాత్రమే అందముగా నున్నదని యనియెదము. ఒక్కమాట మాత్రమే అ అనుటయును. అందముగాఁ బొమ్మను చేయుటకు యత్నించినను, సామగ్రియున్నను ప్రతిభ లేకపోవుటచే నంతటి సృష్టి కల్పన కానేరదు. సిద్ధహస్తుఁడు చేయునంతటి ప్రయత్నము చేసినను వికృతముగాఁ దయారయినది. అందము వికారము ప్రతి వస్తువునను మిశ్రితమయియే యుండును. వికృతి ప్రతిభ తక్కువయైనఁ బైకివచ్చును. ప్రతిభ యెక్కుడైన నందగించును అందమయినది, ప్రతిభాస్పష్టమయినది చూచి తలలూఁచిన మనుజులు అనుకరణవస్తువులను చూచి ఆనందింపఁ జాలరు దినపత్రికను జార్చివేసినట్లు జార్చివేయుదురు. ఈ అనుకరణము నృత్తకళలకుఁగూడఁ బనికిరాదు ఈ అంధానుకరణము దానికున్నదో "Art for markets sake" అను ప్రయోజనముఁ గూడ ఉండదు.

లలితకళలకు ననుకరణము పనికిరాదు. ఈ అనుకరణమును సర్వథా బహిష్కరించుట ఎవ్వరితరము కాదు. అయినచో ననుకరణ మెన్నివిధములుగ నున్నదో ఆవిషయము ననుకొనినఁ దేలు నీవిషయము. అక్షరముల ననుకరింప కుండను పదముల ననుకరింప కుండఁగను నెవ్వండును కావ్యము వ్రాయఁజాలఁడు "నహా వాచస్పతినా ప్యక్షరాణి సదాపివా కానిచిదపూర్వాణి ఘటయితుం శక్యం తే" అని ధ్వనికారుఁడు ఇవి రెండు ననుకరించుట సంగీతములో సప్తస్వరములనే ప్రతిగాఁ బట్టుకొని స్వీకరించినటులు. ఒకవిధమయిన రాగములనే గ్రహించినటులును.

ఇంక నొకఁడు చేసిన స్వరకల్పముననే మఱియొకఁడు చేసి ఒకఁడు పాడినపాట నన్నివిధముల నదేవిధముగ హిందీ చలనచిత్రస్రష్టలు ఒక

పాటకొక్కశైలి కల్పించిన నాచెంబు తెలుఁగు చిత్రములకుఁ గాలు కవ్యాదియే శైలితీసికొని పద్యరచన; వ్రాసిన శ్రీనాథుఁ డుంచిన భావములనే, వాక్యములనే కథావస్తువులనే పెట్టనయుంచఁగ పెద్దన్న ఉంచినవే తరువాతివారు నుంచిన నద్యాది అసహ్యమగును. ఒక్కొక్కవారి భావములు కొన్ని ఒకేరీతి నుండవచ్చు. దానిని దినకళవే స్థగితము చేయవచ్చును; కాని మొదటినుండి తుదివఱకు నొకేయాకారము, ఒకేశైలి. ఒకేవస్తువు ఒకే భావములు ఒకరీతిగనే వర్ణనము, ఒకేరీతిఁ బాత్రపోషణమున్నచో నద్యాది సంవాదముకాదు. విసంవాదము అద్యాదికళకాదు, కాకళ. ఒక్కొక్కపద్యము ఒక్కొక్కశ్లోకము సర్వాత్మనా సమమైనది అనేక ప్రబంధములలోఁ జూచుచుంటిని. భావమొక్కటిగా నున్నను కళకట్టినవి చూచుచుంటిమి. అటులఁగాక వస్త్వైక్యము, కల్పనైక్యము, భావైక్యము, వాక్యైక్యము, పదైక్యము లాగినచోఁ జూడఁజాలము, విడఁజాలము. ఆ అనుకరణము ప్రతిబింబానుకరణము నంటిది. భావములలో నైక్యత యున్నను ఈ క్రిందిపద్యములు కళకు సంధియుండుటచే నొండు పోనఁగూర్చుచున్నవి—

శ్రీనాథుఁడు కాశీఖండము—

కొసరి వసంతకాలమునఁ గోయిల కొల్పినదభంగ నేర్చిన
బ్బిసరుహనేత్రి కొండవఱకెఁ బెద్దయెలుంగున నెక్కివెక్కి వె
క్కసమగు మన్యువేగమునఁ గాటుకకన్నుల నీరుసోన లై
యుసిరికగాయలంతలు పయోధరముల్ దిగువాఱునట్లుగాన్.

పెద్దన—

పాటునకింతులోర్తురె కృపారహితాత్మక నీవు కోరిన ని
చ్చోటు భవన్నఖాంకురము సోఁకెఁగనుంగొను మంచుఁజూపి చ

హాలాహలంబుఁ బోవిడిచి గ్రోలఁ దలంచు కలఙ్కసంబులో
మేలగు విద్యుదభ్రదనుజుల్ గనుగొంచు పెండ్లిగన్.

తెనుఁగుకవి—

తనుఁ దొట్టి పెంపము హెచ్చిన లోకి దవానలంబుచే
గాసిలి సోఁగ బొగ్గి విభుకత్తెపటన్ లలితాంగి పంకజ
శ్రీ సఖమైన మోమునఁ జెలఁ జెలువొంగెడి బాలపల్లవ
గాత్రకపోలకంఠ, కింకరి వసూకలకాలలిప్యాఁన్.

భట్టుమూర్తి—.

అజాబిల్లి వెలుంగు వెల్లికలు డాయున్ లేక రాకా నిశా
రాజశ్రీసఖమైన మోమునఁ బటాగ్రిం బాసి మెత్తెనుగా
రాజీవానన మోహ్వఁ గిన్నరపథా రాజత్కరాం భోజ కాం
భోజీమేళవిపంచికారవ సుధాప్రారంభ తోరంబుగాన్.

రోదనమును (అందఱుఁ దీసికొన్నను అందము దీసికొనిరాఁ గలిగినారు)
అటుల నుండవచ్చు గాని ఒకరాజు. రాజు విహారమునకుఁ బోవుట. అచట ఒక స్త్రీని గాంచుట చాటుననో మాటుననో, ప్రత్యక్షముగనో పరోక్షముగనో, ఇద్దఱును బద్ధానురాగులగుట. కలసియో, కలయకయో విడిపోవుట, ఉభయులకు విరహవేదన, శిశిరోపచారములు, ఒకరికొకరు వార్తలందించుకొనుట, వివాహము, పుత్రోత్పత్తి. ఆ పుత్రుఁడుఁ గూడ దనకుఁ బుత్రోత్పత్తి పర్యంత మిటులనే యుండుట. ఇట్టి యవస్థ, ఈకథ సాగులోపల, మొదట పట్టణవర్ణనము, తరువాత కోట, ఆ వెంట హస్త్యశ్వరథ పాదాతివర్ణనము, చాతుర్వర్ణ్యవర్ణనము, గణికావర్ణనము, వివాహమునకు పయనమై వెళ్ళునప్పుడు గాని, వివాహమయి వచ్చునప్పుడు గాని నాగరస్త్రీలందఱు దిదృక్షాసంభ్రమములో గవాక్షాంగ పరిష్కారవర్ణనము, ఆపాదమస్తకముగ నొకమాఱు, లేక రెండు మాఱు

లో ఒక స్త్రీ వర్ణనము. ఈరీతి నొక కావ్యము వెలువడిన పుస్తకవిక్రేత పవిత్రమైనయు వర్ణించ వలసినదే. రక్తకథలను వ్రాసినను [illegible]యు నొక్కకీర్తన నుండవలె నన్నంత వేఱే యీ యనుకరణమునకు ఇదియే ప్రతిబింబానుకరణ. ఇది యొకటి.

రెండవది ఆలేఖ్యము: ప్రతికృతి, ఫోటో, వంటివి. దీనికి వైశిష్ట్యము ఉండ నేరదు కాని అనుకార్యయునట్లు దయారగును. వ్యక్తిత్వ ముండును. దీనికి వస్త్వైక్యత లేకపోయినను. స్వరకల్పన ఒక్కటియు మిగిలిన కృతిసంతయు మార్చినట్లు, శైలిని మార్చినట్లు భావము లోకే తీసికొనుండి చాలవఱ కనుకరింపఁబడిన దీనికిఁ జెందును. "ఇయ్యది ఫలకమునందు నొక మనుజుని యాకృతి తయారాయినది. రంగులతో స్పష్టమయినది. అదియు బాగుగనే యున్నది. దాని అందము దీనికిఁ దీసికొని రాఁగలిగినాఁడు శిల్పి" అని మాటిమాటికిఁ జూచి అందముగా నున్నదియని ఆనందించెదరు. ఆ మనుజుఁడే ఇయ్యది యని తెలియు మనే యుండును. ఇయ్యది యాలేఖ్యానుకరణము.

మూఁడవది మనుజుని బోలిన మనుజుఁ డున్నట్లు. ఒక మనుజుని మనస్తత్త్వము వేఱు, వాని యభిరుచులు వేఱు వాని క్రియలు వేఱు, రెండవవాని మనస్తత్త్వము, ఆయాయి చేష్టలు, అభిరుచులు అన్నియును వేఱే మొదటివాని శరీరాకృతి వీనికి వీని యాకృతి వానికి మాత్రము నట్లు లీయనుకృతియుండును. ఈరీతి అనుకరణ ఉండవచ్చు, ఉండును, ఉండవలెను. అసలుగా నొక కీర్తనకు రాగముండును. పల్లవి యుండును. స్వరకల్పన యుండును; అన్నట్లు లీయనుకృతి. ఉత్తమకళాస్రష్ట కావ్య లక్షణమును స్వీకరించి, అక్షర- పద-వాక్య-అభిధేయలక్ష్య-వ్యంగ్య ములకు అర్థములను-గుణ-రీతి-వృత్తి- పాక- శయ్యాదులను- అలంకారాదులను స్వీకరించుటలోనే మతియొకరితో సంవాదముండినట్లు లీయను

కరణము వీ.కి వైశేష్యము అత్మ ఉండును. ఈ అనుకరణమునకే "దేహి" అనికరిరా- మనుజునిగోలిన మహామహుండినర్లుండును

ఇతర కళాసామగ్రి నిర్భరముగ నున్నచో పట్టైక్యతియున్నను కళకు లోటు వాటిల్లనేరదు కాని వస్తువునే తెచ్చి అంతస్థాది శుష్క సామగ్రితో గ్రుచ్చి కథ నడిపితిమికదా అనురీతిలో 'గళ' ఉన్నమయినచో నయ్యది యథానుకృతి. వస్తువు నింకొకండు చూపినది మఱియొకండు చూపినను దానికి కళాపరినిష్ఠితి యుండవలయును. తాను వస్తుకల్పన చేయజాలనినాడు ఇతిహాసములనుండి యావస్తువును దెచ్చుకొనవచ్చును. తనకళతో స్థగితముచేసి యితిహాసమును నడిపెనను మాటలేకుండ మెఱపింపవలయును. ఇది కళకట్టించదని అనినం జాలు.

అక్షరావిరచనేన యోజ్యతే ఏతి వస్తురచనా పురాతనీ
నూతనే స్ఫురతి కావ్యవస్తుని వ్యక్తమేవ ఖలు సానవ్యతా.

అని పురాతనవస్తు రచన యైనను బాధలేదట. అందముగా నున్నదియా? లేదా? నూత్న లావణ్యముల్లసిల్లినచో దానిని "కళ" అని ఒప్పుకొనవలెనని నాడు అనుకృతి అయినను సరే

యదపి తదపి రమ్యం యత్ర లోకస్య కించిత్
స్ఫురితమిదమితీయం బుద్ధిరభ్యుజ్జిహీతే
అనుగతమపి పూర్వచ్ఛాయయా వస్తుతాదృక్
సుకవిరుపనిబధ్నన్నిన్ద్యతాం నోపయాతి ॥

భావుకులుగాని లోకులుగూడం జూచి యానందించి సప్పుడు బిఱ్ఱబిగిసి సిహోక్కుడవు నిందించినను సతుడు పూత్తము కళాకారుడే అగునని నాడు ధ్వనికర్త.

త్యాగరాజు, సూరదాసు, తులసీదాసు మొదలగు ప్రసిద్ధ గానకళాచతుర్ముఖులు. వారందరు కారకులు, రామాయణమునే తీసికొనిరి.

భాగవతమునే గ్రహించిరి. తమ గానకళా ప్రతిపాద్య విషయము, త్యాగయ్యమాట తలంచుకొనిన సతతము గానకి భావబ్రహ్మ అని చెప్పదే అట్టివారే సూరదాసు, తులసీదాసు. వారి సమయములోనే గానకళ పెంపొందినవి. నూతనసృష్టి నందింపని అంతయు చెప్పనవిషయము. ఉన్న సప్తస్వరములనే, పరిమితవస్తువునే, పరిచరితరాగములనే, పరిమిత తాళములనే చిత్రాతిచిత్రముగా మిళితము చేసిరి నాదబ్రహ్మోపాసన చేసిరి. నాదబ్రహ్మమును దేశమందంతటను వ్యాపింపజేసిరి లోకము [illegible]ంచిరి.

ఒకమాట– ప్రకృతి ననుకరించుట కూడ గళాకారులకుం గొంతవఱ కనివార్యము. ప్రకృత్యనుకృతి నానావిధములుగా నుండును. జడవస్తువులను జూచి వానిని యథాతథముగ వర్ణించుట. తన మనోభావములను జడవస్తువులతో మేళవించి వర్ణించుట ప్రపంచములోని జడవస్తువులను జూచి అసహ్యించుకొనుము. చెట్లు, డొంకలు గొంత కొన్నిఁ గనిపించును. ఆ వస్తువులే కవికవితలోనికెక్కి వానిపోతను వదలి కొని తమ జాడ్యమును వీడి అందముగం నుండును.

తులసీ॥ దామిని దమక రహీం ఘనమాహీం, ఖల కే ప్రీతి యథా థిరనాహీం,

ఘుద్రనదీ భరి చలి ఉతరాఈ, జనధారేఫన ఖలభౌరాఈ,

ఉదిత అగస్త్య పంథజలసోఖా, జిమిలోభహిం సోఖసంతోషా,

బూంద అఘాతసహైంగిరికైసే, ఖలకే వచన సంతసహైజైసే।

ఇచ్చట ప్రకృతి వర్ణనము రెండు విధములుగా సాగినది ప్రకృతిలో నున్న మనోభావములను ఒకరీతిలో వర్ణించి జడ పదార్థములను చిత్రించినాడు.

ఖలునకుం బ్రీతి యేవస్తువుల యందు స్థిరముగా నుండనట్లు, మేఘములో [illegible] క్షణికముగా విలసిల్లును. ఖలునకు సంపదలు

కావున "ఘటన క్రియాకర్తృత్వము" అను లక్షణముగల ఘటత్వమే ఘట శబ్దమునకుఁ బ్రవృత్తి నిమిత్తమగునుగాని, కేవలము ఘటత్వ మను జాతిమాత్రము, ప్రవృత్తి నిమిత్తముగాదు. ఇట్టి లక్షణముతోఁ గూడిన ఘటత్వమునే, యీశాస్త్రమునందు ఘటనమని వ్యవహరించు చున్నాము—

ఆక్షేపము—"ఘట" అనుధాతువునకు, ఘటించుట యను నర్థమున "అచ్" మొదలగు ప్రత్యయములఁ జేర్చుట వలన ఘట శబ్దము రూపొందినది. కావున "ఘటన" మను క్రియయే ఘటశబ్దమునకుఁ బ్రవృత్తి నిమిత్తమని మేము నంగీకరించుచునే యున్నాము. ఇటులే మిగిలిన శబ్దముల విషయమునఁ గూడ నంగీకరించు చున్నాము. కావునఁ బై యుపన్యాసము వ్యర్థమని మాయభిప్రాయము.

సిద్ధాంతము—సత్యమే, మీరు నంగీకరించుచునే యున్నారు. కాని మీరు చెప్పు "ఘటనము"-అనుక్రియ ఘటశబ్దమునకు.•వ్యుత్పత్తి నిమిత్తమేగాని, ప్రవృత్తి నిమిత్తముగాదు.- ఈరెండును పరస్పరము భిన్నములే. ఎటులనఁ గొందఱి (ఉపాధివాదుల) మతమున గోవు మొదలగు శబ్దములకు "గమనము" మొదలగు క్రియలు వ్యుత్పత్తి నిమిత్తము. ఈగమన క్రియయు, గోత్వ మనుధర్మమును సమవాయ సంబంధముచే "గోవు" అను నొకేద్రవ్యము నందుండుటచేత గోత్వమ నునది ప్రవృత్తి నిమిత్త మగుచున్నది. అందువలననే నడుచుచున్నను, నడువకున్నను, గోవునుఁ దెల్పుటకు గో శబ్దము నుపయోగించు చున్నాము.

---

•వ్యుత్పత్తినిమిత్తము—ఒకశబ్దమే ధాతువు నుండి, యేప్రత్యయముఁ జేర్చుట వలన నుత్పత్తి నొందినదో తెలుపు నది వ్యుత్పత్తి నిమిత్తము. అనఁగా నొకశబ్దము యొక్క యుత్పత్తికి ఏధాత్వాదులు మూలము లను విషయము నిది తెల్పును- అట్లు త్పన్నమైన శబ్దము లోకములో నొకయర్థమును దెల్పుటకే ధర్మము నిమిత్త మైన దియో యది ప్రవృత్తి నిమిత్తము. సామాన్యముగఁ దెలియవలయునన్న-పంకజశబ్దము నకు- పంకము నందుఁ బుట్టుట యనునది వ్యుత్పత్తినిమిత్తము, పంకజత్వ మనునది ప్రవృత్తి నిమిత్తము. దీననే యుపాధి మనియు నందురు.

ఇటులే ప్రస్తుతముగూడ, ఘటాది శబ్దములకు, చేష్టాది క్రియలే వ్యుత్పత్తి నిమిత్తములని తేలుచున్నది. ఈఘట శబ్దమునందలి "ఘటన మను" క్రియకంటె పూర్వకాలత్వమును నిర్దేశించుట కయియే "విపచ్య ఘటో భవతి" (కాలి, కుండ అగుచున్నది) అను ప్రయోగమున "విపచ్య" అనుచోట క్త్వా ప్రత్యయము (ల్యప్) ప్రయుక్తమైనది.- "విపచ్య" అనుశబ్దము నందలి విపాకక్రియ, ఘటనక్రియ కంటె ముందైనదని తెలియవలెను. "అధిశ్రిత్య పాచకో భవతి" (పొయి మీఁద పెట్టి పాచకుఁ డగుచున్నాఁడు) అనునపుడు గూడ నధిశ్రయణమను క్రియ పచనక్రియ కంటె ముందైనదని తెలియవలెను. ♦ విపాకాధిశ్రయణక్రియల యందలి పూర్వకాలత్వము భవన క్రియాపేక్షము గాదు. భవతి (అగును) యను క్రియాశబ్ద మవశ్యము ప్రయోగింప నక్కఱలేదు. ప్రయోగింపకున్నను, ప్రతిపదార్థమునందును, "సత్త" తప్పకయుండుటచే భవతి ప్రయోగము వలనఁదెలియవలసిన భవనక్రియ ప్రతీయమాన మగుచునే యుండును. అంతమాత్రమున, విపాకాది క్రియాపౌర్వకాల్యము భవతి క్రియాపేక్ష మనఁజెల్లదు. భవతిక్రియ విపాకాదిక్రియకు బహిరంగ మగుటయే గాక, యోగ్యము కూడ కుదుర కుండుటయే ఇందుకు హేతువు. క్త్వా ప్రత్యయముచే సూచిత మగు పౌర్వకాల్యము, సాధారణముగ ప్రయుజ్యమానమైన క్రియ నపేక్షించియే యుండును గాని ప్రతీయమానక్రియాపేక్షమై యుండదు. ఇట్లు కానిచో

---

♦ ఒకే కర్తగల క్రియలు రెండున్నచో, అందులో, నేక్రియ పూర్వకాలమునకు సంబంధించినదో, ఆక్రియకు క్త్వా ప్రత్యయము సంస్కృతమునఁ జేర్పఁ బడును. ఆక్రియా వాచక శబ్దమునకు పూర్వ ముపసర్గయున్నచో క్త్వా కు బదులుగ ల్యప్, వచ్చును- ప్రస్తుతము విపచ్య ఘటో భవతి అనునపుడు విపాకము, ఘటనము, భవనము (అగుట) అనుమూఁడు క్రియలు మూఁడు శబ్దములలో నున్నవి. ఇందు విపాకక్రియ ఘటన క్రియకే ముందైన దని తెలియ వలెనే గాని, భవన క్రియకు ముందని గాదు. అటులే అధిశ్రిత్య పాచకోభవతి అనునపుడు, అధిశ్రయణక్రియయొక్క పూర్వకాలత్వము పచనక్రియాపేక్షమే గాని, భవనక్రియాపేక్షము గాదు.

శ్రుత్వాపి నామ బధిరో, దృష్ట్వాప్యన్ధో,జడో విదిత్వాపి
యో దేశకాల కార్యన్యపేక్షయా పండితస్స ప్రమాణ.

మొదలగు ప్రయోగము లన్నియు ననుపపన్నములగును—

పై శ్లోక తాత్పర్యము— దేశకాలకార్యముల ననుసరించి, ఏవఁడో కవిషయమును వినియు చెవిటివాఁడో చూచియు గ్రుడ్డివాఁడో, తెలిసికొనియు జడుఁడో యాపురుషుఁడే పండితుఁడు-

ఇచట "శ్రుత్వాపి బధిరోభవతి" "దృష్ట్వా ప్యన్ధో భవతి" వినియు బధిరుఁడగునో కనియు నంధుఁడగునో-యనునపుడు, భవతి యను క్రియ (=అగును) ప్రతీయమాన మగుచునే యున్నది. అయినను వినుట యనుక్రియ వినలేకుండుట (బాధిర్యము) అనుక్రియకే పూర్వకాలము గలది యగును కాని "అగును" (భవతి) అను క్రియ కంటెఁ బూర్వకాలపుది కాదు. అట్లే యగుచో "విని యగును," అనగా నెవఁడు వినునో వాడు పండితుఁడగును అను నర్థము వచ్చును. ఈయర్థ మసంగత మగును గదా! బాధిర్య మనుక్రియ కంటెఁ బూర్వకాలతనే "శ్రుత్వా" యనుక్రియలోని క్త్వా ప్రత్యయము తెలుపుచో నీ యసంగతత్వము పోవును.

అనేక క్రియ లొకచో నున్నపుడు, పూర్వపూర్వక్రియల పౌర్వకాల్య ముత్తరోత్తర క్రియాపేక్షమే యగును. స్నానముచేసి, తిని, త్రాగి వెళ్లుచున్నాఁడు (స్నాత్వా, భుక్త్వా, పీత్వావ్రజతి) యనునపుడు స్నానము చేయుట, తినుటకంటెను; తినుట, త్రాగుట కంటెను; త్రాగుట, వెళ్లుటకంటెను; బూర్వకాలమున జరిగిన దని తెలియవలెను. ఇటులే "విపచ్య ఘటో భవతి" యను నప్పుడు గూడ,విపచనము, ఘటనము, భవనము అను క్రియ లనేకము లున్నవి. ఇందు పచన క్రియ యందలి పౌర్వకాల్యము, ఘటనక్రియాపేక్షమే యగును. "ఘటః" "అనునపుడు" "అచ్" ప్రత్యయమును, భవతి యనునపుడు "తిప్" ప్రత్యయమును, ఈరెండును కూడ కర్తనే సూచించును. ఈయంశములో ఘట శబ్దమునకు, భవతి శబ్దమునకును భేదములేదు కావున నుత్తరోత్తర క్రియాపేక్షమే పూర్వపూర్వక్రియ పౌర్వకాల్యమనుట యుక్తము.

అన్నితావులయందు దిక్ష్మీ యున్నను, ఈవిషయము గుర్తింపఁ బడుట లేదు. కృత్ప్రత్యయము కర్తను తెలియఁ జేయును. శబ్దమునందు ప్రత్యయార్థమునకే ప్రాధాన్య ముండును. ప్రకృత్యర్థ మప్రధానము. అట్లగుటచే కృత్ప్రత్యయనిర్దేశ్యమైన కర్తకు, ప్రకృత్యర్థమైన క్రియ యుపాధిభావమును పొందినదై, స్ఫుటముగఁ గన్పింపదు. అప్పుడు వ్యాఖ్యాతలు చాలమంది ఇచట క్రియలు భిన్నకర్తృకములని భ్రమపడుచున్నారు. ఉదాహరణమునకు—

"శిశిరకాల మపాస్య గుణోఽస్య నః క ఇవ శీతహరస్య కుచోష్మణః
ఇతి ధియాఽస్తరుషః పరిరేభిరే ఘనమతో నమతోఽనుమతాః ప్రియాః"

శిశుపాలవధ.

తా. అది శీతకాలము- నాయికలకు రోషము కలిగినది. నాయకులు వారికి పాదాక్రాంతులైనారు. నాయిక లాలోచించినారు. ఈశీతకాలమును వదలివేసినచో, (శీతకాలము వెళ్లిన తరువాత) మన కుచముల వెచ్చఁదనమువలన ప్రయోజనమేమి ? ఈయాలోచనతో, రోషము పోఁగొట్టుకొని, యంగీకారమును సూచించు చున్న తమప్రియులను గట్టిగఁ గౌఁగిలించు కొనినారు—♦

ఇచట "అపాస్య" యనునది ల్యబన్తము. "వదలి" అనునర్థము వచ్చును. "వదలుట" యను క్రియయందలి పౌర్వకాల్యమును ఈ ల్యప్ ప్రత్యయము సూచించును. ఏక్రియకంటె బూర్వకాలమును సూచించును? "శీతహరస్య" యనుపదమున, హరించుట యనుక్రియ పై దెల్పిన రీతిని, కర్త కుపాధిభావము నొందియున్నది. ఈహరణక్రియకంటె వదలుట యనుక్రియ పూర్వకాలమునకు సంబంధించిన దని తెలియ

---

♦ శిశిర కాలం = చలి కాలమును, అపాస్య = వదలి, శీతహరస్య = చలి నిపోఁగొట్టు, నః = మనయొక్క, కుచోష్మణః = స్తనములవెచ్చఁ దనమునకు, గుణః కః = ఫలమేమి ? ఇతి ధియా = అనుబుద్ధితో, అస్తరుషః = పోయిన రోషముకల వారై, ప్రియాః = ప్రియురాండ్రు, నమతః = నమస్కరించుచున్నట్టియు, అత ఏవ= అందువలననే, అనుమతాః=అంగీకరింపఁబడినట్టియు,ప్రియులను, ఘనమ్=గాఢముగా పరిరేభిరే = కౌఁగిలించుకొనిరి. —ఉత్ప్రేక్ష-అలంకారము.

వలెను. వదలుట శైత్యమును హరించుట యనుక్రియలకు రెంటికిని "కుచోష్మణో" స్తనముల వెచ్చఁదనమే కర్త యగుటచే నిందు, పూర్వకాలికక్రియ యగు వదలుటను తెల్పు అప అస్ క్రియకు ల్యప్ ప్రత్యయమును చేర్చుట సమంజసముగనే యున్నది ఈవిషయము నిట్లు గుర్తింపక వ్యాఖ్యాతలు కొందఱు అపాస్య యనుక్రియయు, శీతహరణ క్రియయు, భిన్నకర్తృకములని భ్రమించిరి. భిన్న కర్తృకము లైన నప్పుడు పూర్వకాలిక క్రియకు క్త్వా ప్రత్యయము వచ్చుట ప్రమాదమని తలఁచి యాదోషమును వారించుటకై 'అపాస్య' యనునది క్త్వాన్తరూపక్రియ కాదనియు, ల్యబన్తమును పోలిన నిపాతమనియుఁ దెల్పిరి. మఱికొందఱు, అపాస్య, విద్యమానస్య, కుచోష్మణః యని చెప్పఁకొనవలయుననియు 'విద్యమాన'యనుక్రియావాచక పద మిచట ప్రయుక్తము కాకున్నను ప్రతీయమాన మగుచున్నదనియు, నపాస్య యనుక్రియయందలి ల్యప్ ప్రత్యయము, విద్యమాన క్రియాపేక్షమనియు సమర్థించిరి. కాని పై విధమున, శీతహరస్య యనుచో హరణక్రియను గుర్తించుచో, ఈభ్రమ కవకాశము లేదని యిపుడు దెలియఁ గలదు.

మఱియొక యుదాహరణము—

• నిరీక్ష్య సంరంభ నిరస్తధైర్యం, రాధేయ మారాధిత జామదగ్న్యమ్
అసంస్తుతేషు ప్రసభం భయేషు, జాయేత మృత్యోరపి పక్షపాతః॥

కిరాతార్జునీయమ్.

తా. కర్ణు డొకసారి కోపించెనా, శత్రువుల ధైర్యము సడలిపోవును. అతఁడు పరశురాము నారాధించి యనేకాస్త్రములను పొందినాఁడు. అట్టికర్ణుని జూచినచో, మృత్యువునకు (యమునకు) కూడ

• (1) సంరంభ=కోపముచేత, నిరస్త = పోఁగొట్టఁబడిన, ధైర్యం = ధైర్యము కలిగినట్టియు (సంరంభ నిరస్తధైర్యమ్) ఆరాధిత జామదగ్న్యం = సేవింపఁబడిన పరశురాముఁడు కలిగినట్టియు, రాధేయం = కర్ణుని, నిరీక్ష్య = చూచి మృత్యోరపి= మృత్యువునకునైతము, అసంస్తుతేషు = పరిచయములేని, భయేషు = భయముల యందు, ప్రసభం = బలాత్కారముగా, పక్షపాతః = పరిచయము, జాయేత = పుట్టును. — మృత్యువునకు భయసంబంధము లేకున్నను, నున్నట్లువర్ణించుటచేత నతిశయోక్త్యలంకారము,

నింతకు పూర్వ మపరిచితము లైనభయములయందు బలాత్కారము గనే (తప్పక) పక్షపాతము (పరిచయము) కల్గును.

ఇందు, చూచుట (నిరీక్ష్య) భయపడుట, (భయేషు), పరిచయము కలుగుట (పక్షపాతః) అనుక్రియలకు మూఁటికిని మృత్యువాకఁడే కర్త. అనగా, మృత్యువే కర్ణుని చూచును, భయపడును, ఆభయము లందుఁబడును. (పరిచితుఁడగును). ఇందు, భయపడుట యనుక్రియ కంటె, నిరీక్షణక్రియ ముందుజరుగును. కావున, "నిరీక్ష్య" యని ల్యప్ ప్రత్యయము ప్రయుక్తమైనది. ఇఁక భయమునొందుట, (పక్షమున) పడుట యనుక్రియలు విషయవిషయిభావసంబంధమున నుపాత్తములైనవి. అనగా, భయవిషయకమైన పతనమగుటచే, పతనము, విశేష్యముగను, భయము విశేషణముగను నన్వయించును.

మఱియొక దృష్టాంతము.

• "యాం దృష్ట్వాపి సముత్సుకే మనసి మే నాన్యా కరోత్యాస్పదమ్"

తా॥ ఆమెను చూచిన తరువాత, నామన సెంతయుత్కంఠతో నున్నను, నామనసునందు వేఱొకస్త్రీకి స్థానము చిక్కుటలేదు. నామన సామెనే ధ్యానించు చున్నదని తాత్పర్యము—

ఇచట దర్శనక్రియకును, కుతూహలపడుట యనుక్రియకును, మన సను న దొకటియే కర్త. మన సామెను ముందు చూచి తరువాత నుత్కంఠను పొందుచున్నది. అందుచే పూర్వకాలికమగు దృశిక్రియకు, క్త్వాప్రత్యయము చేర్చఁబడినది. - ఈమనను, అన్యస్త్రీకర్తృకమైన "ఆస్పద" క్రియకు (వేఱొక స్త్రీయుండుట యను క్రియకు) అనధికరణమైనది. (స్థానముకాలేదు) ఇట్టి మనసునకు విశేషణముగా నౌత్సుక్యము, (ఉత్కంఠపడుట) యనుక్రియ యుపాత్తమైనది (కుతుకము గల మన సనుసపుడు కుతుకము విశేషణముగ నున్నదిగదా !)

---

• (2) యాం = ఏనాయికను, దృష్ట్వా = చూచియు, సముత్సుకేపి = కుతుకము గల్గియున్నను, మే మనసి = నామనసునందు, అన్యా=వేఱొకతె,ఆస్పదం = స్థానమును, నకరోతి = చేయుటలేదో.

ఒకపు డీక్రియ, కర్తకు సంబంధించినదై భ్రమ హేతువగుచున్నది.

ఉదా॥ "స్మరం, సంస్మృత్య, న, శాన్తి, రస్తి, మే"

ఓమన్మథుడా, సంస్మృత్య=ఆమెను స్మరించియు, మే=నాకు, శాన్తిః న=లేదు నే నామెను స్మరించి శాంతినొందుట లేదని భావము. - ఇచట "నేను" అనునదికర్త. స్మరించుట, శాంతినొందుట యనునవి రెండును క్రియలు. ఇందు పూర్వకాలికమైన స్మృ (స్మరించు) క్రియకు, ల్యప్ప్రత్యయము చేరినది. ఇచట "మే" యనుపదము "నాయొక్క" యను నర్థమును తెల్పును. ఇది సంబంధవాచకము. "నాకు సంబంధించిన శాంతిలేదు" అనునర్థము నామాన్యముగ స్ఫురించి, శాంతి యనునది, అస్మదర్థముతో (మే) సంబంధించిన నామమేగాని, క్రియ కిచట ప్రసక్తి లేదనుభ్రమను కలుగఁ జేయును.

కొందఱు, కర్తృవాచక పదమును, క్రియావాచకపదమును గూడ ప్రయోగింపకుండుటయు, ఈభ్రమకు హేతువులని తలఁచుచున్నారు.

ఉదా॥

నను సర్వ ఏవ సమవేక్ష్య కమపి గుణమేతి పూజ్యతామ్
◆ సర్వగుణవిరహితస్య హరేః పరిపూజయా కురునరేన్ద్ర! కో గుణః

ఇచట, సమవేక్షణము=చూచుట లేక, ఆలోచించుట యను క్రియకును, పూజించుటకును, రెండుక్రియలకును "లోకము" అనున దొకటియే కర్త. కాని "లోకము" అనుపదము ప్రయుక్తము కాలేదు. సామర్థ్యము వలన ప్రతీయమాన మగుచున్నది. "పూజ" యనుక్రియ "పూజ్యతాం" అను పదమున నుపాత్తమైనను, కర్మార్థ ప్రయోగముననుండి, యప్రధానమైనది. అందుచే నిట భ్రాంతి కలుగుచున్నది.

---

◆ కురునరేన్ద్ర - ఓధర్మరాజా, సర్వఏవ=లోకమంతయు, కమపిగుణం= ఏదియో ఒకగుణమును, సమవేక్ష్య=చూచి, పూజ్యతాం=పూజింపఁబడుటకు అర్హతను ఏతి=తెలిసికొనును - సర్వగుణవిరహితస్య, హరేః, =ఏగుణములును లేని విష్ణువు యొక్క, పరిపూజయా=పూజించుటచేత, కో గుణః=ఏమిఫలము ?

క్రియావాచకపదము లోపించుట వలన భ్రాంతికలుగుట కుదాహరణ

♦ (1) అకృత్వా పరసంతాపం అగత్వా ఖలనమ్రతామ్
అనుత్సృజ్య సతాం మార్గం యత్ స్వల్పమపి తద్బహు”

తా॥ ఇతరులకు సంతాపమును కలిగింపక, దుర్మార్గులకు వినీతుఁడుగాక (లొంగక) సత్పురుషుల మార్గమును వదలక, ఏస్వల్పమును సంపాదించినను, నదియే యెక్కువ. - ఇచట "యత్ స్వల్పమపి లభేత" అని యుండవలెను ; కాని "లభేత" అనుక్రియ లేదు. గమ్యమగుచున్నది. అందుచే, అకృత్వా, అగత్వా, అనుత్సృజ్య అనుత్సృజ్య అనుక్త్వాంతములు, భిన్నకర్తృకములని భ్రమగలుగుచున్నది. వాస్తవమున నీక్రియలును, "లభేత" యను క్రియలును నేకకర్తృకములే. అందుచేతనే లభేత అనుక్రియ కంటె పూర్వకాలికములైన క్రియలకు మూఁటికిని, క్త్వా ప్రత్యయము చేర్పఁబడినది.

♦ (2) పైవిషయములన్నియు పూర్వులే సంగ్రహముగఁ జెప్పినారు వాని వాని తాత్పర్యమిది

స్వతంత్రమైన కర్తకు, విశేషణముగఁ గాని, సంబంధించినట్లు గాని చెప్పుటచేతనో, కర్తృభిన్నమైన కర్మాదుల కుపసర్జనముగా నుండుటచేతనో, లేక, కర్తృ క్రియా వాచకపదములను ప్రయోగింపకుండుటచేతనో, క్త్వా ప్రత్యయమునకు ప్రకృతియైన క్రియ భిన్నకర్తృకమని భ్రమ కలుగుచున్నది.

ఇఁక క్రియల పౌర్వాపర్యమునందు రెండువిధములు గలవు. ఒకటి శాబ్దమైన పౌర్వాపర్యము. రెండవది వాస్తవమైన పౌర్వా

♦ 1. పరసంతాపం=ఇతరులకుబాధను, అకృత్వా=చేయక, ఖలనమ్రతాం= దుర్మార్గులను వినయముగనుండుట అగత్వా =పొందక ; సతాం= సత్పురుషుల యొక్క మార్గమును,అనుత్సృజ్య= వదలక, యత్ = ఏ, స్వల్పమపి=కొంచెమైనను (లభేత =పొందునో) తత్ =అదియే, బహు= ఎక్కువ.

2. కర్తురుపాధితయోక్తా, కృద్వావ్యతయా, గతాన్యగుణతాం వా
క్త్వో భిన్నకర్తృకత్వ భ్రమాయ భవతి క్రియాఽవచశ్చ తయోః
పౌర్వాపర్యే క్రియాణాం యత్ వాస్తవం తదపేక్షిణి
క్త్వః పౌర్వకాల్యే కిం తాసాం ప్రాధాన్యేతర చింతయా.

పర్యము —అందు ప్రధానక్రియకును, నప్రధానక్రియలకు గల పౌర్వాపర్యము శాబ్దమనఁబడును —గుణక్రియ (అప్రధానక్రియలకు) లకు వానిలో వానికి పరస్పరము సంబంధ ముండ దనియు, నివి యన్ని యును ప్రధానక్రియ నే సంబంధించి యుండుననియు నొక శాస్త్ర మర్యాద యున్నది. దీనిని శాబ్దపౌర్వాపర్య మని యందుము. ఈపద్ధతి యందు, గుణక్రియ లన్నిటికిని పూర్వకాలతే, ప్రధానక్రియాపేక్ష మయినయే యుండును గాని వానికిఁ గల క్రమమును బట్టి వానిలో వానికి పూర్వకాలత్వ ముండదు.

వాస్తవమగు పౌర్వాపర్య మీయా శబ్దములయొక్క స్థితి ననుస రించియే కలుగును. అపేక్షి కమై గుణప్రధానభావ మీ గుణక్రియలకును సిద్ధించును. "పశ్యమృగో ధావతి" "చూడుము, మృగము పరుగెత్తు చున్నది" అనునపుడు చూడుము - పరుగెత్తుచున్నది అను క్రియలు రెండును ప్రధానములే యైనను వానికి గుణప్రధానభావము కుదురు నట్లు (మృగము బరుగెత్తుటను చూడుము. అనునపుడు చూచుటయను క్రియ ప్రధానము, బరుగెత్తుట యప్రధానక్రియ) గుణక్రియలకుఁ గూడ పరస్పరము గుణప్రధానభావము కుదురును. అపు డీగుణక్రియలలో నేది ముందుగ నుండునో దానికి పౌర్వకాల్యము సిద్ధించును. ఇట్లు వాస్తవమగు పౌర్వకాల్యమును మనసున నుంచుకొనిన నాడు, పూర్వ ముదాహరించిన శ్లోకములలో క్త్వా ప్రత్యయప్రయోగము కుదురు చునే యున్నది-అప్పుడిది ప్రధానక్రియ, యిది యప్రధానక్రియ యని విచారించుట వ్యర్థము—

పైని తెల్పిన వాదము యొక్క సారము నంతయు వ్యక్తి వివేక కర్త యీ సంగ్రహశ్లోకములలో నిచ్చుచున్నాఁడు.

ఘటతీతి ఘటో జ్ఞేయో నాఘటన్ ఘటతాం మియాత్
అఘటత్వా విశేషేణ పటోఽపి స్యాత్ ఘటోఽన్యథా (8)
ఘటనం చ, తదాత్మత్వాపత్తి రూపా క్రియా మతా

ఘటాలంబ తస్యాశ్చిత్రార్థా భాసావిష్కృతి రీశితుః (9)
యః కశ్చిదర్థః శబ్దానాం వ్యుత్పత్తౌ స్యాన్నిబన్ధనం
ప్రవృత్తౌ తు, క్రియైవైకా సత్తాసాదనలక్షణా (10)
తస్యామేవ క్విబాద్యాశ్చ విధేయాః కర్తృమాత్రతః
న తూపమానాదాచారే, తయోరర్థాత్ ప్రతీతితః (11)
యథా హ్యశ్వతి నాలేయ ఇత్యతోఽర్థః ప్రతీయతే
అశ్వత్వమానాదయతి ఖర ఇత్యర్థతః పునః (12)
అశ్వతుల్య సమాచారః ఖర ఇత్యవసీయతే
న తత్త్వాపాదనం యుక్తం తదతుల్య క్రియస్య హి (13)
సత్తాయాం వ్యాపృతిశ్చైషా చిత్రత్వ పరినిష్ఠితేః
సంగచ్ఛతే జడస్యాపి ఘటాదే ర్ఘటనాదివత్ (14)
నామ్నః సత్వప్రధానస్య ధాతుకారోఽతఏవ హి
శబ్దవక్త్రైకదేశాదేః ధాత్వర్థత్వ మపోచత (15)

ఏవం చ విపచ్య ఘటో భవతీతి క్త్వోఽస్య పూర్వకాలత్వమ్
ఘటనాపేక్షం జ్ఞేయం భవనాపేక్షన్తు నాసమన్వయతః (16)
బహిరంగత్వాచ్చ యథా భవత్యధిశ్రిత్య పాచకోఽయమితి
అత్ర హి పాకాద్యపేక్షాధి శ్రయతేః పూర్వకాలతావగతిః 18)
తస్మాన్నామపదేభ్యో యః కశ్చిదర్థః ప్రతీయతే
న, న, సత్తామనాసాద్య శబ్దవాచ్యత్వ మర్హతి (18)
ఇత్థం చాస్తి భవత్యాది క్రియాసామాన్య ముచ్యతే
నాన్తరంగ తయాఽవశ్యం, వక్తార స్తత్ ప్రయుంజతే (19)
క్రియావిశేషోయ స్త్వన్యః పాకాది ర్వ్యభిచారభాక్
బహిరంగతయా తస్య ప్రయోగోఽవశ్య మిష్యతే॥

దీనియర్థమిది.

ఘటత్వమును లేక ఘటాత్మతను పొందుట యను క్రియ యున్నప్పుడే, ఘటము సిద్ధించును. ఆక్రియ యుండుటవలననే అది ఘటమని

తెలియఁ బడుచున్నది. ఘటనము లేనిదే ఘటత్వము సిద్ధింపదు. ఘటన క్రియాకర్తృత్వరూపమగు ఘటత్వము లేకున్నను, ఘటపదార్థముఁ సిద్ధించుచో, ఘటత్వము లేకుండుట యనెడు ధర్మము, పటమునందు గూడ నుండుటచే, పటమును గూడ మనము ఘటమని వ్యవహరింప వచ్చును. అనఁగా నేవస్తువైనను ఘటవ్యవహార యోగ్యమే యగును –కావున ఘటన మున్నప్పుడే ఘటపదార్థము సిద్ధించును.ఘటన మనఁగా ఘటత్వాపత్తిరూపక్రియ (ఘటమునకు ఘటస్వరూపము నిచ్చుక్రియ) –అనఁగా ఘటన క్రియయందు కర్తృత్వమును గలిగి యుండుట అచేతనమగు ఘటమునకు, చేతన ధర్మమగు కర్తృత్వము సిద్ధించుట యెట్లందు రేని, —విచిత్రములైన వస్తువులను (లేక విచిత్రవస్తువులవలె కన్పడునట్లు —సృష్టింపవలెనను నీశ్వరేచ్ఛయే యిందుకు మూలము. అనఁగా వీనిసృష్టియం దీశ్వరేచ్ఛయే కర్త యగుచున్నది. ఈ యీశ్వరేచ్ఛాకర్తృత్వ సంబంధముచే, నీశ్వరచైతన్యావేశ మీ జడపదార్థములయందు కలిగి వీనికిఁ గూడఁ గర్తృత్వము గలుగు చున్నది. —శబ్దముల యొక్క వ్యుత్పత్తి యందు క్రియ నిమిత్తము కావచ్చును. అది యేదైనను, శబ్దము యొక్క ప్రవృత్తి నిమిత్తమునందు మాత్రము సత్తాసాదన లక్షణమగు (ఘటరూపమున ఘటసిద్ధి కలుగఁ జేయు) క్రియయే నిమిత్తమగును. ఇటువంటి క్రియను తెలుపు శబ్దమునకే, అనఁగా నీక్రియకే, కేవల కర్తకంటె, క్విప్ మొదలగు ప్రత్యయములను విధింపవలెను —అట్లుగాక, „ఉపమానాదాచారే" అను వ్యాకరణసూత్రము ననుసరించి, ఉపమానవాచక శబ్దముకంటె, ఆచారార్థమున క్విప్, క్యచ్ మొదలగు ప్రత్యయములను విధింపరాదు. ఉపమానార్థము, ఆచారార్థమును నర్థబలమున (అర్థాపత్తిన్యాయముచే) సిద్ధించుచునే యున్నవి. „అశ్వతి వాలేయః" అనునపుడు వాలేయము (గాడిద) అశ్వత్వమును పొందుచున్నది అనునర్థము లభించును. అశ్వము నందలి క్రియ వంటి క్రియ (చేష్టలువంటి చేష్టలు) లేనిదే,

ఖరమున కర్తృత్వప్రాప్తి యనుచిత మగుటచేత, ఖర మశ్వతుల్యసమాచారము గలది (అశ్వము నందలి క్రియల వంటి క్రియలుగలది) యగునని తెలియుచునే యున్నది. ఇచట ఖరమున కర్తృత్వ మెట్లు కలుగునని సంశయము రావచ్చును. పూర్వము జడమగు ఘటమునకు ఘటన క్రియాకర్తృత్వము లభించినట్లే, ఖరాదుల కర్తృత్వము గూడ, నాయీశ్వరుని చిత్తాంభావవిస్ఫూర్తి వలననే లభించునని తెలియవలెను. ఇట్లు, శబ్దముల కన్నిటికిని క్రియయే ప్రవృత్తి నిమిత్తమగుట చేతనే, సత్త్వప్రధానములగు నామములకుఁ, గూడ ధాత్వర్థత్వమునే తెల్పినాఁడు. [అనఁగా ధాతుపాఠమునందు, "అణ, రణ, భణ శబ్దార్థాః" అనియు, "గడి వదనైకదేశే" అని, రణ, భణ, శబ్దములను గడి శబ్దమును, పఠించినాఁడు. "అణ" అనున దొక నామము. గడి (కపోలము- వదనైకదేశము) యనుననియు నొకనామమే. ఇవి సత్త్వ ప్రధానములు (లింగ సంఖ్యాన్వయము గలిగి యుండుట సత్త్వము అయినను, వీనిని గూడ ధాతువులుగ పఠించుటచే అణ, రణ యను నామములకు. అణారణ యను శబ్దమగుట యనియు, గడియను పదమునకు కపోల రూపము నొందుట యనియు క్రియ, లేక క్రియాకర్తృత్వమే యర్థ మగునని తెలియుచున్నది.] కావున "వినచ్య ఘటో భవతి" మొదలగు స్థలములందు క్త్వా ప్రత్యయము తెల్పు పూర్వకాలత్వము, ఘటనక్రియాపేక్షమే యనియు, భవనక్రియాపేక్షము గాదనియుఁ దెలియవలెను. భవనక్రియ, బహిరంగమగుటచే, పచన క్రియతో నన్వయింపదు. అధిశ్రిత్య పాచకో భవతియనునప్పుడునిట్లే తెలియునది. కావున నామపదములు తెలుపునేయర్థమైనను, సత్తారూపమైన క్రియను పొందకయే భాసింపదు, శబ్దవాచ్యమును గాదు. ఈవిధముగ 'అస్తి, భవతి' మొదలగు సామాన్యక్రియలంతరంగము లగుటచే సామాన్యముగ ప్రయోగింపఁ బడవు విశేష క్రియలగు పచనము మొదలగునవి, నియమముగనుండి తీరవలసిన

యొక్కఁటి లేకుండుటచే నవి బహిరంగము లగును. అందుచే వానిని ప్రయోగించి తీరవలయును. ♦

ఆఖ్యాతము భావప్రధానము (క్రియా ప్రధానములు) —ఉపసర్గలు, నిపాతలు, కర్మప్రవచనీయములును సత్త్వములగు వానిని (లింగసంఖ్యలులేని) తెల్పును. అనఁగా నవి యద్రవ్యవాచకములు. ఉపసర్గలన్నియు నసత్త్వములే యైనను, వ్యాపారప్రయోగ నియమముల ననుసరించి, మూఁడువిధములుగ విభక్తము లైనవి. ఉదా॥ క్రియ యొక్క స్వరూపము నం దతిశయమును తెలియఁజేయు "ప్ర" మొదలగునవి యుపసర్గ లగును. ఇవి ధాతువులకుఁ బూర్వమే ప్రయోగింపఁబడును. —ఇటులే క్రియలకును, ద్రవ్యములకును వానిలో వానికి గల భేదమును తెల్పు "చ" మొదలగునవి నిపాతలగును. "పచతి పఠతి, చ" వండును, మఱియు చదువును. ఇచట "చ" అనునది రెండుక్రియలును పరస్పరభిన్నములని తెల్పును. అటులే రామః కృష్ణశ్చ అనునపుడు, రామునకు కృష్ణునకు గలభేదమును "చ"కారము తెల్పును. ఈనిపాతలు భావములకు, ద్రవ్యములకు, రెంటికిని భేదమును తెల్పుచునే వాని సముచ్చయమును గూడ తెల్పును, ఈచకారాది నిపాతలు, సముచ్చేతవ్యములైన భావద్రవ్యములకు తరువాత ప్రయోగింపఁబడును. —క్రియా విశేషమువలన పుట్టిన కార్యకారణభావాది సంబంధములను నిశ్చయము

♦ ఈవాదమున మహిమభట్టొక నూతన సమన్వయమార్గమును జూపుచున్నాఁడు.

1. వైయాకరణులు, వాచ్యములగు క్రియలకంటె పౌర్వకాల్యమును క్త్వా ప్రత్యయము తెల్పుననిరి. ఈతఁడు, కృదంతాదులలో ప్రతీయమానమగు, (అంతర్భావము నొందియున్న) క్రియకంటెఁ గూడ పౌర్వకాల్యము కుదురు ననుచున్నాఁడు.

2. అశ్వతి = అశ్వ ఇవ ఆచరతి—అనునపుడు, వైయాకరణులు అశ్వశబ్దమునకు "అశ్వసదృశము"నను లక్షణను చెప్పుకొందురు. ఇతఁడశ్వశబ్దమునకు ముఖ్యార్థమునందే క్విప్ మొదలగు ప్రత్యయములను విధింపవచ్చుననియు, లక్షణ యొక్కటి లేదనియుఁ దెల్పును.

అశ్వశబ్దమునకు "అశ్వత్వాపాదనరూప క్రియయే" ముఖ్యార్థమని యీతని మతము ఇపుడు "ఉపమానాదాచారే" యను సూత్రమే వ్యర్థమని యీతనిభావము,

చేయునవి కర్మప్రవచనీయములు "జపమను ప్రావర్షత్" అను నపుడా "అను" అను కర్మ ప్రవచనీయము జపమునకును, వర్షమునకును గల కార్యకారణ భావ సంబంధమును తెల్పును. ('అను'న దిచట ఉపలక్షణార్థము.) నిపాతలవలె నివియును శబ్దమునకు తరువాతనే ప్రయోగింపబడును.

♦ 1. కొందఱు పదములు సుబన్తములు, తిఙన్తములు నని రెండువిధములే యనిరి. కొందఱి మతమున నామాఖ్యాతోపసర్గలని పదములు నాల్గువిధములు. మఱి యితరుల మతమున "నామాఖ్యాతోపసర్గనిపాతకర్మ ప్రవచనీయము"లని అయిదు విధములు. వైయాకరణ దర్శనమునందు వాక్యము నుండియే అర్థము తెలియును. "రామ" అనుపదమునుండి, రమ్ అనునది ధాతువనియు, ఘఞ్ ప్రత్యయమనియు, నెట్లు విడదీసి చెప్పుచున్నామో, యటులే, వాక్యమునుండి గూడ పదములను విడఁదీసియే చెప్పుచున్నాము. వాక్యమునుండి గూడ పదములను విడఁదీయుటను గుఱించి ముందు తెల్పెదము.

వాక్యమునందు క్రియయే ప్రధానము కావునను, ఆక్రియ యొకటియే యగుటచేతను, వాక్య మొకవిధమే. పూర్వులు నీవిషయము నిట్లేచెప్పిరి.

♦ 2. పూర్వుల మతమున వాక్యలక్షణ మిది. అఖండవాక్యమును, విడదీసినపుడు, ఆవాక్యావయవములైన పదములన్నియు, సాకాంక్షములై యుండవలెను. అఖండముగనే యున్నపు డితర శబ్దాకాంక్ష యుండదు. క్రియయే ప్రధానమై యుండును. క్రియాకారక విశేషణములతో కూడియుండును. (లేదా కారకములన్నియు ప్రధాన

♦ 1. "ద్విధా కైశ్చిత్ పదం భిన్నం చతుర్ధా పంచధాపి వా
అపోద్ధృత్యైవ వాక్యేభ్యః ప్రకృతి ప్రత్యయాదివత్"

♦ 2. "సాకాంక్షావయవం భేదే పరానాకాంక్షశబ్దకమ్
క్రియాప్రధానం గుణవదేకార్థం వాక్యమిష్యతే"

క్రియతో నన్వయించును - మొత్తమున కొకే యర్థము ప్రధానముగ నుండును ఈ లక్షణములు గలది వాక్యమగును.

శబ్దము వలెనే, అర్థముకూడ రెండు విధములు - వాచ్యము - అనుమేయము. శబ్దవ్యాపారమునకు విషయమైన యర్థము వాచ్యార్థము. అదియే ముఖ్యార్థ మనంబడును. - ఈవిషయమునే యీశ్లోకము చెప్పును.

"శ్రుతిమాత్రేణ యత్రాస్య తాదర్థ్యమవసీయతే
తం ముఖ్యమర్థం మన్యన్తే, గౌణం యత్నోపపాదితమ్"

ఒకశబ్దమును వినిన వెంటనే, ఆశబ్దమే యర్థమును స్ఫుటముగ, ప్రధానముగ తెలుపునో, ఆయర్థమును వాచ్యార్థమందుము. అదియే ముఖ్యమైన యర్థము. ఆశబ్దమునకుఁ గల ముఖ్యార్థము కుదురనపుడు, సామర్థ్యమువలన ముఖ్యార్థమునకు సంబంధించిన మఱియొక యర్థమును చెప్పుకొందుము. అది గౌణార్థము లేక యముఖ్యార్థ మందుము. (ఈ యముఖ్యార్థము నితరులు లక్ష్యార్థ మందురు. వ్యక్తివివేకకర్త, దీనిని యనుమేయార్థ మనును) - ఈవాచ్యార్థము నుండి గాని, వాచ్యానుమితమై, హేతువుగ నుండు నర్థమునుండి గాని, యేయర్థాంతరము సిద్ధించునో, అది యనుమేయార్థము (వ్యక్తివివేకకారుని మతమున, లక్షణావ్యాపారము, వ్యంజనావ్యాపార మనునవి యనుమితి వ్యాపారము నందే యంతర్భావము నొందును. లక్షణావ్యంజనావ్యాపారముల నీత డంగీకరింపఁడు) - ఈ యనుమేయార్థము మూఁడువిధములు. - కేవల వస్తువు, అలంకారము, రసాదులు నని. అందు, వస్త్వలంకారములు వాచ్యములుగఁ గూడ నుండును రసాద్యర్థము మాత్ర మనుమేయమే. అందు పదముయొక్క యర్థము వాచ్యమేగాని యనుమేయము గాదు. పదమునం దవయవవిభాగము లేకుండుటచే, నందు సాధ్యసాధన భావము కుదురకుండుటయే ఇందుకుఁ గల హేతువు.

శ్రీ భాగవతుల కుటుంబరాయశాస్త్రి, ఎం. ఏ.

# ఏకాదశస్కంధము

—హరిభట్టారకుఁడు.

మాయయగుం బారి నొయ్యన
మాయలఁ బొందించు నట్టి మాయాజనకుండు [illegible]
మాయను వినుతింపఁ [illegible] హరి
మాయాతత్వార్థ మెఱిఁగి మర్త్యం [illegible]. 68

తనుఁడు సంసారతాపసిద్ధుఁడై [illegible]
[illegible]
[illegible]
[illegible] 69

వ. అనిన విని యంతరిక్షుం డిట్లనియె. 70

సీ. భువనసృష్టిగా పరబ్రహ్మాంశ సంపూను
దనకు విశ్వాయు జనకమై
స్థానంబు దోఁచను సర్వేశుఁ దేవరాయు
చేతను జగము విఖ్యాతిముగను
నిర్మించి యటమీఁద నిశ్చింత్యుఁడై యుండి
విహరించు నదియు శ్రీవిష్ణుమాయ
ఇంద్రియార్థభ్రమం బిదియు జాగ్రదవస్థ
మానసభ్రమము దుర్మదుం డెపుడు
స్వప్నజావస్థ మఱియుఁ దద్వాసనలకు
సాధకంబగు బీజంబు సుప్త్యవస్థ
నరుసఁ బరమేశు నొండ నన్వయము సేయు
నదియు పరికింప నాల్గవదగు నవస్థ ॥ 71

వ. మఱియు స్వప్నమందు గ్రాహ్యగ్రాహకగ్రాహిత్వ భేదంబులచే మూఁడు విధంబులై యీ చందంబున జ్ఞానంబును మాయామయసమాన్వితంబై త్రివిధంబై ప్రత్యవసించు మనోరథంబు స్వప్నావస్థయందణంగిన గ్రాహ్య త్రివిధం బగు మాయయు నాత్మయందే లీనంబగు; పరమేశ్వరుండు మొదలను పృథివ్యాదిమహాభూతమయంబైన సృష్టి సృజించి పంచధాతువుల చేతఁ బ్రవేశించి యాత్మ నేకాదశేంద్రియంబులచే భేదంబు పుట్టించుచు గుణంబులచేత గుణంబుల సంగీకరించుచు నాత్మప్రద్యోతిత గుణంబుల చేతను గుణానుభవంబు సేయుచున్నవాఁడై యీసృష్టిని నాత్మీయంబుగా విచారించుచు దేహ కర్మమూలంబులగు నైమిత్తిక కర్మంబుల నాచరించుచు దత్ఫలం బంగీకరించి యుక్తుండై తపసుండై వర్తించు; పెక్కువిధంబులం బొందిన యీ దేహ కర్మఫలంబుల నంగీకరించుచు, భూతసంప్లవపర్యంతము పరవశుండై జన్మంబులం బొందుచుండు, నంత ధాతూప్లవం బాసన్నంబైన ద్రవ్యగుణస్వరూపంబగు జగంబుల. అనాదినిధనంబగు కాలంబును, బ్రకృతింబొందుచు నటమీఁద శతవర్షంబులు వర్షంబులేమియు నంత సూర్యుండు నిజతేజంబుచే సకల లోకంబులు దహించుచుండు, నా తాపలోకంబు పాదసంకర్షణ ముఖజనితాగ్నిబాహ్యాగ్నిముఖ్యంబై వాయువహ్నులంబై దిక్కులయందును వర్తిల్ల నంత సంవర్తక మేఘంబులు నూఱుసంవత్సరములు ధారావర్షంబులు గురియు నంత విరాట్స్వరూపంబగు; నంత నైరాజపురుషుండు నిరింధనంబగు నగ్ని చందంబున నవ్యక్తంబుఁ బ్రవేశించు నంతభూమి వాయుహృతగంధంబై జలరూపంబుఁ బొందు; నా జలంబు హృతరసంబై తేజోరూపంబునొందు; నా తేజంబు తమోవినిహత సారంబై వాయువందణంగు; నా వాయువు హృతస్పర్శగుణంబై యాకాశంబునందు సంక్రమించు; నా యాకాశంబును వితతశబ్దగుణంబు గలదై యాత్మయందణంగు; నంత నింద్రియంబులు

మనంబును బుద్ధియు వికారగుణంబులతోడ నహంకారంబునందుఁ బ్రవేశించు;
నా యహంకారంబును స్వగుణయుక్తంబై పంచమాత్రం జేరు; నిట్లు త్రివర్గా
త్మంబైన మహామాయారూపంబు మాహాత్మ్యంబిది యని చెప్పిన విని నృపా
లకుం డిట్లనియె 72

ఆ॥ జ్ఞానహీనులైన నరుల కేదారియుఁ బ
దాని మహామాయ నతిరాత్మ మెట్లు
నట్టి దాని పదము డాటంగఁ జనుగుంకు
ట్టి కథలు నాకు నానతీవె. 73

వ. అనిన నంతఁ బ్రబుద్ధుం డిట్లనియె। 74

క. సంసారము దుఃఖ విచారము
కోరికను ఘనమైన సుఖమ్ము కోరికను గర్మ
మ్మారంగఁ జేయు నరునకు
నారీతిగ వ్యయము చుండు నాక విపరీతమ్ముల్. 75

క. గొనదినము దుఃఖకర మా
యున విత్తగృహాప్త పుత్ర హితపశువులచేఁ
బనువేమి సంతసం బొర
గా వును గాన సకలుఁ దిగుచుమంచును వృథమై। 76

చ॥ అతిశయ తుల్యనాశముల కాశ్రయమైన జగంబు సూగి దా
సతతము నశ్వరం బని విచారము సేయుచు విష్ణుభక్తి సం
పదలను విజ్ఞబిగుచుఁ బ్రసన్నతఁ బొందిన యట్టి సద్గురున్
బ్రతిదివసంబు తీవ్రమగు భక్తిని సేవ యొనర్ప మేలగున్॥ 77

చ॥ మొదలను సాధుసంగమము ముక్తిద విష్ణుకథానురాగమున్
బ్రాణదయము నందు భూతదయ హీనవివర్జన మాత్మశౌచమున్
బదలక బ్రహ్మచర్యమును ద్వంద్వసమత్వము వేదశ్రోవలన్

బహువిధికుంట చూడ నిదె భాగవతోజ్జ్వల ధర్మపద్ధతుల్ ॥ 78

సీ॥ ఊరకుండక యొకవేళ హరిగుణంబులెంచు నెయ్యముల్
సేయుచు హరికథల్ సెప్పుకొనుచు
పులకాంకురంబులం గొదలి బాష్పాశ్రులై
యొకవేళ సంతోషముప్పొంగుచును
నొకవేళ భాషించు నొకవేళ నాట్యంబు
సలుపుచు రథిక పద్యంబులగుచు,
నొకవేళఁ బరమాత్మ నూహించు చాత్మలో
నొకవేళఁ జూపును సకలజగము
సత్పథంబున వర్తించు ధన్యమతుల
చేత దరియింపవచ్చు విశ్వేశుమాయ
నన్యమతులవర్తించు శక్తివాడు
యెట్లు దాటంగనోపు సుర్వీశ్వరేశ ॥ 79

వ. అనిన విని నరపాలపుంగవుండు నారదుల కిట్లనియె. పరమభాగవతోత్తమా! సకల లోకవాదకుండగు నారాయణుం డాభీష్టాఖ్యానంబు గల పరమాత్మని నిష్ఠ వివరంబుగ నానతిండని పలికిన వంగు పిప్పలాయనుం డిట్లనియె ॥ 80

క. మునిసంఘములకు సన్నుతు
నమలకు హృదయంబులో నివాసుండగు నా
పరమాత్ము నిష్ఠ చెప్పెద
నరసుత నాలింపవయ్య సౌభాగ్యనిధీ ॥ 81

వ. మఱియు సకలలోకస్థిత్యుద్భవ లయ కారణంబై స్వప్న జాగ్రత్సుషుప్త్యవస్థల యందుఁ గలుగుచున్న దేహేంద్రియ ప్రాణంబు లెవ్వని చేత సంజీవితంబు లగు నదియ పరంబు జ్వాలలు దిమగ నగ్ని

జంగమా ప్రవేశింప గ నిత్యనిద్రితంబు లాత్మయందుఁ బ్రవేశించు. త్రిగుణ బోధక సిద్ధింబగుఁ జేసి యుపశ్లోకముఁ జెప్పెను. మొదలను సత్త్వరజస్తమోగుణంబులను మహదహంకారరూపంబుగఁ జెప్పంబడు. మఱియు బ్రహ్మార్థఫలరూపంబుల గల రూపంబని జీవంబుగఁ జెప్పబడు. ఇది సంసారప్రవాహంబునం బర్యవసించు. దీనికి వేఱైన పరమాత్మ యొకండె బ్రహ్మమని సన్నుతింతురు. ఇట్టి పరమాత్మ స్వరూపంబు నాశ్రితుండై వృద్ధి క్షయంబుల నొందక సుఖదుఃఖ విరహితుండై మండూకాదికలహంసలంబు జీవంబుల బాసి తన్మయత్వంబున వేఱై వర్తించును. మఱియు సమ్యక్త్వ సర్వసామ్రాజ్యాతింబగు సాకారంబు వస్తుంబైన మానసంబునం బాసి స్వప్రకాశక వర్తించు నిర్మలదృష్టిగలవానికి సూర్యప్రకాశంబు నోచనగతి జ్ఞానసంతోషము హరిభక్తి చేత గుణకర్మనిర్మితంబులైన చిత్తదోషంబులం బరిత్యజించి భగవత్పదంబు చేరునని చెప్పిన రాజర్షి యిట్లనియె. 32

క. పురుషుం డేకర్మము లా
చరించునో వాని చేత సత్కృతియై (శ్రీ)
హరిపాదము లెఱుఁ జేయునొ
పరితంబులఁ బాసి సంతత త్యాగహామునన్ ॥ 33

వ. అనిన విని యావిప్రోత్తముం డిట్లనియె॥ 34

సీ. కర్మాకర్మ వికర్మంబులను వేద
వాదంబు లౌకిక వర్తితంబు
గాన సంశయములు సర్వేశ్వరుండు గాన
మొనసి విద్వాంసులు మోహితులు
కట్టి వేదంబు కర్మాచారమునె చెప్పఁ
జనినతి కర్మమోక్షంబు కలుగు

విష్ణుమూలంబుగా వేదోక్తకర్మంబు
లాచరింపక ఫలంబందు వాంఛ
సేయు వారలు వివిధ జన్మాయుతములఁ
బొందు చుందురు మోక్షంబు నొందఁగోరు
వాండ్రు తంత్రోక్త మార్గాన వనజనాభు
పూజ సేయంగ వలయు సమ్మదము గోరి ॥ 85

వ. ఆపూజా ప్రకారం బెట్టి దనిన. 86

సీ. శుద్ధాత్ముఁడై దేహశోధనం బొనరించి
శ్రీనాథ సన్నిధానీయుఁ డగుచు
పూజాది చిహ్నంబు పూతంబుగాఁ జేసి
సకలలబ్ధోపచారముల చేత
నభినవద్రవ్య భూమాత్మలింగంబులు
సంప్రోక్షణముఁ జేసి చక్రధరున
కాసనంబును నర్ఘ్యమాచమనీయంబు
పాద్యంబు భక్తి సమర్పణఁ జేసి
పుష్పగంధాక్షతల చేతఁ బూజసేసి
భక్తినొందుచు దీపధూపంబు లొసఁగి
బహువిధాన్నంబు లారగింపంగఁ జేసి
గరిమ జేయంగవలె నమస్కారములను ॥ 88

క. ఈరీతిని బరమాత్మను
శ్రీరమణుని భక్తిఁ బూజ సేయుచు నతనిన్
నిరాగ్న్యవ్యాకులం ?
దారయు చింతించు నతఁడు హరిఁ జేరు నృపా ॥

వ. అని పలికిన విదేహుం డిట్లనియె ॥ 89

ఈశ్వరుండు విష్ణుదేవుడు కర్మంబు
ఆచరించె నాకు నావ తెంగు
బోధిది యుష్మదీయ సూక్తులు విని నాదు
చిత్త మంతకంతె పొంగలించె

వ. అని పలికిన నందు ద్రమిళుండు ఇట్లనియె. 90

భూరేశ విన్నవచ్చును
నే రతివిధ్నంబు త్రిభువనేశ్వరు గుణములు
(ధీశతశ్ర) నెఱుంగుదు మను
వారలు నో బాల బుద్ధివారు నృపా ! 97

ఆత్మసృష్టంబులైన యుదధికమైనపంచ
భూతసంఘంబుచే బుర మొనర్చి
యా పురంబుందు నిజాంశంబుచే జొచ్చి
నారాయణాభిధానంబు గలుగ
నట్టి సర్వాత్ము నాదిదేవుండు వెం
నీ దేహ మాశ్రయించి బీజసొర
తే. మునీశ్వరుల రసేంద్రియముల చేత
నీ దేహాధారుల నింద్రియములు
పాలితములయ్యె మఱియు భూభాగమునను
జగము రక్షింప నిర్మింప సమయంబు జేయు
గాలి సూత్రసృష్టికై రాజసంబు మొఱపి
దవిజనిగాములు మెచ్చ వర్తించు నతండు ॥
రాజసంబున బ్రహ్మయై రమణ మొఱసి
సత్వ గుణమున విష్ణుండై జగము నిలిపి

త్రైమాసంబున నుద్యోగ తపమునఁ బరమ
పురుషుఁ డౌ కృష్ణుని గురుణా సంప్రాప్తుఁ డగును ॥ 93

వ. అట్టి నారాయణు చరిత్రంబుఁ జెప్పెద నాకర్ణింపుము. 94

సీ. ధర్మరాజునకుఁ గాంచె దక్షుని సుతయైన
నారాయణాభిధానంబు గలుగు
శాంతిమంతుఁ డైన మునివర్యు నాతఁ డొనరించె
నైష్కర్మ్యమగు లక్షణంబు మీఱ
నఖిల సుజ్ఞానియై యఖిల సన్మానినంద్యుఁ
డగు మునీశ్వరుఁడు నమరవిభుఁడు
తలఁకించి శంకించి యున్న లోఁ బెగ్గిలి
యితఁడు మత్పదవిఁ గోరి తపించు
ననుచు మదనుని రప్పించి యమరలోక
కామినులఁ గూర్చి నాదివేగంబు తోడ
నిమ్మహాత్ముని సామర్థ్య మెఱుఁగ లేక
రమణఁ బనిచెను బదరికాశ్రమమునకును. 95

వ. ఇట్లు పనిచిన నారాయణ సహోదరుండైన మదనుండు నిజబలంబులఁ గూడి నారాయణాశ్రమంబుఁ బ్రవేశించె నంత ॥ 96

చ॥ వనమునఁ గల్గు భూజములు వర్తిల్లి పుష్పఫలాళి
ఘనతరములయ్యె షట్పద బృందనినాద మనోహరంబు
ఘనవసంతంబుఁ గోకిల కలారవ సంకులమయ్యె నా
వనమున కామినీ సహితుఁడై మదనుండు చరించె నంతటన్ ॥ 97

ఆ. మరుఁడు ... సంతసమున
సురకాంతల మూఁపు ... సురుచిరబా...

త్రోటికములను భేదపఱచెను
చిరముగ నారాయణు హృదయదేశం బధిపా ॥ 98

క. జలచరకేతన మాయెను
దలకక హృదయకుంభములోనఁ దాత్పర్యముతో
బలభిన్మానసు ఋషి దాఁ
దెలిసి కనుంగొనియె నచట దేవాంగనలన్ 99

వ. అంతట నారాయణమునీంద్రుండు త్రికాలవసంతారంభము నిరీ క్షించి మనంబున చిరంబు దప్పక శాంతాజనసహాయుండైన మదను నాలోకించి యుల్లసిల్లెను. 100

క. వెలయక మును మత్స్యకేతన
సురకాంతాజనములాగ సొంపున నచటన్
కరమొప్పఁ గ్రీడ సల్పెడు
పురుహూతుని యాజ్ఞ చేసి పూజితు లగుచున్ ॥ 101

వ. అని నారాయణ మునివరుం డొసఁగిన మాజ్ఞానమిత కంధ రులై సురకామినులు పల్కిరి. దేవా! పరమపదంబు గోరెడు సమ్యగ్జ్ఞాన భరితులై నిశ్చలంబున బ్రహ్మేంద్రాదిస్వర్గ సౌఖ్యభోగ్యంబుల యందా సక్తి వర్జించి పరమపద నివాసంబు గోరెడు తపం బాచరించు పరమ పుణ్యులకు సురకృతంబులైన విఘ్నంబులు ప్రాప్తంబులు గాని బర్హిస్సు లందు సురభాగంబులైన బలులం బెట్టెడి కర్మనిష్ఠులకుఁ దత్ప్రత్యూహా యంబులు చెందవు. క్షుత్తును, తృష్ణయుఁ ద్రికాలగుణంబులును పంచ మహాభూతంబులును జిహ్వామోహన వికారంబు లనియెడి మహాసముద్రము లను పరమయోగి మనోవికారగుణంబులను మహిమను దరియింపలేక క్రోధవశులై తపంబును దిగనాడి గోష్పదోదకంబు నందె మునుంగు దురు. మునిపుంగవా! నీ తపోమహత్త్వంబు మహనీయంబు మహిమ

గుణంబులు సన్నుతింప బ్రహ్మరుద్రాదులుగాని మదీయవాచాగోచరంబు
గాదు. మా వలని యపరాధంబులు సహింపవలయునని దండప్రణామ
పూర్వకంబుగా సన్నుతించి సమ్ముఖంబున నిలిచి యున్న సమయంబున: 102

క. ఆ మునివరుఁడు సృజించెను
కామినులను నూరుకోట్ల ఘనభూషణులన్
ఆ మానినులను జూచిరి
వేమఱు సురలోకసతులు విస్మయ మొదవన్. 103

వ. ఇట్లు నారాయణమునీంద్రుఁడు నిజశరీరంబు వలనఁ గాంతల
సృజించి యంత ॥ 104

గీ. వీరిలోన నొక్క నారీశిరోమణిఁ
బొదుపుమీఱ నూర్వశిక పొందఁబెట్టుచు
నారది ప్రముఖలైన సురలోక కాంతల
కానతిచ్చె మునివరాగ్రవరుఁడు. 105

వ. అని మునీశ్వరుఁ డివ్విధంబున నొసఁగిన దేవతలు నసిత
సతులందు మిక్కిలి వర్ణితంబగు నూర్వశిం గొని దివంబునకుఁ జని యాకథ
గోత్రభేదను పెద్ద కొల్వునఁ దగ విన్నవింపఁ గొత్త నెమ్మునోన నింద్రుఁడు
బెగ్గిలెన్ ॥ 106

క. ఈ నారాయణ చరితం
బేనరుఁడుఁ బఠించు నాతఁ డిహలోకమునన్
మానిత సంపత్సహితుం
డై పరహరి పదముఁ జేరు నటమీఁదఁ దగన్ ॥ 107

సీ. పరమహంసుఁగ స్వరూపంబున బుషభుఁడు
కాత్మయోగముఁ జెప్పె నమ్మునీంద్రుండు
ధారుణిలో జగద్భారావతరణంబు

కోఱకు మత్స్యాకృతిఁ గోరిపొంది
సోమకాసురుఁ జంపి సొరిది వేదము లాయ
శ్రీశ వక్త్రంబున నిలుకొల్పి
మందరధరాహార్యు యుటరాత్రి చరియించి
యమునకాశి వలన సర్వేయొక్క
బలభి మధనంబుఁ జేసిరి సమరమంది
కూర్మరూపంబు వహిఁ దాల్చి కుధర మెత్తి
మాకరిఁ జేఁ బక్కెముఱవెట్ట మత్తి కనుఁ
గాంచి హేయంబు దివిజసంఘుంబు పొగడ. 108

చ. సహస్రఘనమంబు నాధుల బట్టి వధించి దర్పితా
సురహ్యాతి దేవకాముని సుందర పిరాజవరానలన్
జెక్క విడించి గాఢముగ చీకటిఁ డాగిన గోత్రభేదునన్
బమునఁ జెచ్చి నాకమున బట్టము గట్టెను సంతసంబునన్. 109

క. ఈడాడ దినాస లాడుచు
వేషమున బచ్చనడుగు వేషమున్
శిక్షించుచు లక్ష్మినేఁడు
మూర్ఖులగుగుల గరుజా నడిగి ముదముగ ఘనశీల. 110

క. అత్యున్నసరమునఁ భార్గవుఁ
డత్యున్నతులు బాసి ఘనశరాసనసహితుఁ
మదోన్మత్తులు రాజుల
నత్యంతము నిర్జించె ఘనపరాక్రమమునన్. 111

చ॥ దశరథనందనుం డగుచు దర్పితునా ఘన యాతుధానునిన్
సితశరాళిచే దుణిమి సీతను దాడి సమస్తు..టా

కౌశలః బలంబు గొల్వ నట దేవగణంబులు సన్నుతింపఁగా
దశవదను వ్యధించెను బ్రతాపము మీఱఁగ సానుజాతుఁడై ॥ 112

క. విదితాయువుల వధింపను
నవయుండై దివిజ వరుల సంరక్షింపన్
ఉదయింపఁ గలఁడు కృష్ణుఁడు
యదుకులమున కృష్ణ రాముఁ డనియెడి పేరన్ ॥ 113

క. గురుమతి బుద్ధరూపస్థై కర్మయోగ
మును బ్రవర్తించు వారల మోహపఱచు
కలియుగాంతంబు నందున కల్కియగుచు
సకల శూద్రక్షితీశులఁ జంపఁగలఁడు. 114

వ. అని యివ్విధంబున ననంతంబులైన భగవజ్జన్మ కర్మంబులఁ
జెప్పిన విని విదేహనరపాలకుఁ డిట్లనియె. 115

క. హరిపాద యుగళసేవా
పరతంత్రులు గాక మనసు పరమార్గములన్
జరియింపఁ జేయుచుండెడి
నరులకు గతి యేది మానినాథమునీంద్రా ॥ 116

వ. అని పలికిన నందు చమసుం డిట్లనియె ॥ 117

క. శ్రీరమణీశుని ముఖబా
హూరు పదాబ్జముల వలన నుద్భవమయ్యెన్
ధారుణి నాశ్రమములతో
నారెపడిన్ భూసురాది జాతులు నమరన్ ॥ 118

క. వీనరులం జెప్పెడు శ్రీ
మానినిపతి పాదసేవ మానుగఁ జేరిన్

యానరుఁడు నరకరూపము
లోన వడున్ గూలుహీనలోకస్థితుఁడై ॥ 119

చ. కలియుగమందు శూద్రులును గామినులున్ హరిపాదభక్తి సం
కలితులు గాన వారు హతకల్మషు లెచ్చటనైన భూసురా
దులు ప్రజపంబు సేయుచును దుర్మదులై కమలాధినాథభ
క్తుల దర్శించి నవ్వుదురు దూరమునన్ ఘనకర్మ సంగులై ॥ 120

క. సునతులుఁ బురుషులు దఱచై
సదనంబులయందుఁ గ్రీడసల్పుచు నటన
మ్మ్రదమునఁ బశుసంఘము జం
పుదు రవిధానంబు తోడ భూసురు లనఘా ॥ 121

క. సిరిచేతఁ గులముచేతను
సరసంబగు విద్యచేత జాగముచే దు
ష్టరులు మదంబున గానక
హరిభక్తుల నవ్వుచుందు రతిగర్వమునన్ ॥ 122

గీ. ఆకసంబుమాడ్కి సకలజీవులయందు
పూర్ణుఁడైన పరమపురుషు కథలు
వినక కోర్కులందు విచిత్రపడుత్తులై
ఖలులు చనుదు రంత్యగతుల కడకు

క. ఘనధర్మైకఫలంబగు
ధనమును జ్ఞానంబు పుత్రదారాప్తులచే
తను బూర్ణమైన గృహమం
దును నిలుచుచు నెఱుగ రాత్మ దుర్మృత్యువులన్ ॥ 123

సీ. బహువిధానములచేఁ బ్రారంభితంబగు
శాస్త్రీయమైన పశ్వాదిహింస

వసుధ నీమతిఁ బ్రత్యవాయకరంబుగా
వదికర్మమార్గ మర్యాద జూడ
శాస్త్రంబు వర్జించి సద్విధానము లేక
దుర్జనుల్ పశువులఁ దునుముచుందు
రాఖలుల్ పరమేశు నందు రోషించుచు
దుర్గతిఁ జెందుచుందురు నృపాల
పొలుపుగ ముక్తిమార్గంబుఁ బొందలేక
జ్ఞానహీనతఁ బొంది యజ్ఞాన మొదవి
యాత్మఘాతకులైన దుష్టాత్మకులను
కాలమృత్యువు సమయించుఁ గరుణ లేక ॥ 124

శా॥ అప్రత్యక్షము విముక్తమార్గమని విద్యాగర్వసంపన్నులై
విప్రుల్ గొందఱు దారపుత్త్ర సమితిన్ వీక్షించి విత్తార్థులై
యప్రామాణ్య పదంబున న్దిరుగుచున్ యజ్ఞానసంప్రోల్లస
త్సుప్రాజ్ఞాగహితాత్ములై నిలుతు రస్తోకాగతిన్ మాధవా॥ 125

సీ॥ కామార్తులై మిగులఁ గానక వరకాంత
కామిని కుచనేత్ర కచము లందు
కరికరాభోరుల వక్త్రాబ్జపాదాధర
ప్రకటకుంతలతనుప్రభల యందు
గండద్వయాధార ఘననితంబము లందు
వర్ణితోరుద్వయాసన్న మందు
భూషణాంబరరమ్యభాషణంబుల యందు
తీవ్రులఁ బచరించు చూపు లందు
మమత సేయుచు హరిభక్తి మఱచి కాల
మనుదినంబును గడుపు చున్నట్టి నరులు

బహువిధాంతర ఘనపాశ బద్ధులగుచు
ఘోరనరకములలోనఁ గూలువారు ॥ 126

క. సుతులందు గృహములందును
సతులందును మమతఁ జేసి సర్వేశునం
దతిదిసము విముఖు లగు దు
ర్మతులకు నరకంబుఁ గలుగు మానననాథా ! 127

వ. అని మునివరుం డానతిచ్చిన విదేహుం డిట్లనియె॥ 128

సీ. ఏ యుగంబునందు నేరీతి వర్తించు
నెట్టిరూపు వాఁడు నేవిధాన
మున నుతింపఁ బడును మునిదేవగణముచే
విష్ణుఁ డవ్యయుండు విశ్వవిభుఁడు. 129

క. నానాకారంబులతో
దానవులను సంహరింప ధరణిస్థలితో
శ్రీనాథుఁ డుద్భవించును
మానితమై ప్రతియుగమున మహనీయుండై ॥ 130

వ. మఱియు నప్పురాణపురుషుండు కృతయుగంబు నందు శుక్ల వర్ణుండై చతుర్బాహుండై జటావల్కల కృష్ణాజినోపవీత జపమాలా దండకమండలధరుండై స్వచ్ఛుడై శాంతుడై తపోధ్యాననిష్ఠుడై తద్యుగ సంభవులైన మనుష్యులచే హంసయు సువర్ణుండును నమలుండును ఈశ్వరుండును పురుషుండును పరమాత్ముండును ననంబరగు దివ్యనామంబుల చేత సన్నుతింపంబడు; త్రేతాయుగంబునందు రక్తవర్ణుండై బాహు చతుష్క విరాజమానుండై మేఖలాత్రయ సహితుండై హిరణ్యకేశుండై స్రుక్స్రువాద్యుపలక్షణుండై విష్ణువు యజ్ఞపురుషుండును, పృశ్నిగర్భుండును సర్వదేవమయుండును, వృషాకపియు, జయంతుండును,

నునుగాయుండు నని బ్రహ్మాదులచేత వినుతి సేయంబడును; ద్వాపర సంభవుండై పరమేశ్వరుండు శ్యామలదేహుండును పీతాంబరధరుండును బాహుద్వయోపశోభితుండును దివ్యనిజాయుధధరుండును శ్రీవత్స కౌస్తుభవనమాలా విరాజమానుండును మహారాజోపలక్షణుండునునై వాసుదేవ సంకర్షణానిరుద్ధ ప్రద్యుమ్న నారాయణ మహాపురుష విశ్వేశ్వర విశ్వరూప సర్వభూతాత్మ కాదినామంబుల వెలయుచు నరపాల పుంగవులచేత సన్నుతింపఁబడు. కలియుగంబందు కృష్ణవర్ణుండై పీతాంబరధరుండై దివ్యనిజాయుధ శ్రీవత్స కౌస్తుభ వనమాలా కిరీట ధరుండై హరి- రామ- నారాయణ- నృసింహ- కంసారి- నలినోదరు నామంబుల వెలయుచు భక్తరక్షకుం డగు పుండరీకాక్షుండు బ్రహ్మ మునీంద్రులచే యజ్ఞ సంకీర్తనలచే వినుతిసేయంబడు నని చెప్పి మఱియు నిట్లనియె॥ 13

క. హరి కమలాసన చింత్యము
పరిభవహరణంబు భక్తపాపఘ్నము సు
స్థిరపద సంధాయక మగు
హరిపాద జలంబుఁ దలఁతు ననురాగమునన్ ॥

సకలదేవ బృంద సంప్రార్థితంబైన
రాజ్యలక్ష్మి విడిచి రమణి కోర్కె
నై మృగంబు వెంట నడవిలోఁ దిరుగాడు
నట్టి మూర్తిఁ దలఁతు నాత్మలోన ॥

క. ఈరీతిని బ్రతియుగమున
నారాయణుఁ డవతరించి నరముఖ్యులచే
శౌరిన్నృసింహుఁడు హరికం
సారిన వినుతింపఁ బడుఁ బ్రసన్నత తోడన్ ॥

# ప్రాస్తావిక పద్యావళి.

మచ్చ లక్ష్మీనారాయణకవి.

తే॥ గీ॥ సతులు పరదేశగతు లగు పతుల రాకఁ
గూర్చి వెతఁ జెందఁ గనట! శకునము దెల్పి
తండులంబులు గొనియెదు దంభచర్యఁ
జిక్కి తెలియఁగనె మందుల చేత రాక. 86

ఉ॥ బంగరురంగు రంగనికృపాగరిమం గను వంగపండుపు
ల్గుం గని తన్వి భాస్ఫురణఁ గోరి సతీకుచసన్నపన్న శా
సంగసరస్తటాంబువుల స్నానముసేసెదు మధ్య నెట్లు వ
చ్చుం గడు నీచనీలరుచి చొప్పడి-యుండిన నీకుఁ గాకమా 87

తే॥ గీ॥ వృద్ధులకు బాలురకుఁ గొల్త నిడి భుజించు
నట్టి మధురపదార్థంబు లపహరించుఁ
జెనఁటి కాకి యటంద్రు నిన్ జీర్ణశక్తి
బాయువారల కుపకృతిఁ జేయఁ జనదె. 88

తే॥ గీ॥ అందఱిని నేకదృష్టిగా నరయు నిన్నుఁ
గేకరుండ వటంచును గేలిగొంద్రు
వసుధ జనులకు నిజ మెంతవారికైన
వాయసాధిప! మెప్పించ వశము గాదు. 89

కం॥ లోకులు మా వా రనుచున్
గాకాధిప! వారి నొక్కకంటఁ గనెడి నిన్
గేకరుఁ డని యుపేక్షించెద
రీకలికాలమున న్యాయమ్మే మది తలంపన్. 90

కం॥ మాటలుఁ బాటలు నాటలుఁ
బాటిగ శుక, పిక, మయూర, పాళికిఁ దగు నీ
బోటికి నెంగిలి కాదే
యేటికి వాకళి! యసూయ వృథ యేమి యింకన్ 91

## 24 — సరటాపదేశము —

ఉ॥ పీకఁ బయోధి దాఁటి రఘువీరుని పంపున నాంజనేయుఁడం
బాకడఁ దత్కథం జదివి యాత్మఁ దోకంబు వచింప నవ్వి బల్
కోఁతులు గల్గుమాకులములోపల నేరిక సాధ్యమంటివో
పోకిరితొండ! పల్వలము వోయిది యంబుధి కేమి దాఁటుటా॥92

కం॥ మాటికి మాటికిఁ దల నీ
వేటికిఁ బంకించి తెలుపఁగవే తరములు నీ
బోటులకు డేగ వెఱచు నె
యాటోపము చాలుఁజూడవా నసుఁ దొండా, 93

మ॥ అనిలో నొచ్చి గుహాన్ నృపాలకుఁ డొకండార్తి న్నసింపంగ నే,
తనపత్కీర్తిలతావితానములొ నాఁదద్వారముస్ దంతులన్
గన రాకుండఁగ నేని లూతయుతనిన్ గావన్ శిరస్సంజ్ఞనా
తనిఁ బ్రత్యర్థికి నప్పగించు సరటాధ్యక్షుండ వివేకదా 94

## 25 — నారికేళాపదేశము —

ఉ॥ పొట్టకుఁ దృప్తిగా నిడెడు భోజనమంతకు మున్నె దాహము
న్నెట్టనఁబాఱఁ దోలెదవు నీరమొసంగి మహోన్నతుండ వా
దట్టి వదాన్యశేఖరుని నేఁగనఁ గొబ్బరికాయ తేడ! హా
కొట్టకమున్నె యియ్య వదిగో యశ కూడదు పీడు వేడెదన్, 95

తే॥ గీ॥ పావము జలోదరము నీకు, బనసపండ్లి
కిరయఁగా గజ్జి, పెనుకోఁగ మజ్జి గుక
ఫలమునకుఁ, జూతమునకును బల్లి, నారి
కేళఫలరాజమా! పిలుపొలఁ బడెదె? 94

26 — చకోరాపదేశము —

కం. ఇత్తిరువీధిని వెలిఁగెడు
మత్తాంబునుగాంచి చంద్రమండల మనుచున్
దత్తరమునఁ దినఁజేరితె
మత్త చకోరంబ! తొలఁగు మడియుదువు గదా. 96

27 — వృషభాపదేశము —

ఆ॥ వె॥ ఏల బుజ్జి మూప నెద్దా! శివంబు నీ
కెచట నుండి వచ్చె నేలవట్టి
నప్పుఁడెవఁడొ యెఱుఁగుదా వెఱ్ఱిసకియ నీ
కంటె నెద్దునమ్మి కాళ్ళుగడిగె. 93

మ॥ సవమాసంబులు మోసి నిన్ గనుతఱిన్ గండంబొకండబ్బ శ్రీ
ధవుచే రక్షిత యౌచు వత్సలత దుగ్ధంబిచ్చి పోషించు, మా
త వయఃకాలము రాఁగ పీడితివి యెద్దా! గడ్డిపోచైననీ
యవుగా నెన్నఁడు నీకృతఘ్నతకునే నాశ్చర్యముం బొందితిన్ 90

28 మకరాపదేశము

మ॥ సుకుమారాంగలతాన్వితామల మహాశుద్ధాంత సీమంతినీ
ప్రకరంబున్ గనినాఁడ నుత్సవములన్ వారేలయుట్లుంచుగం
డకవాహద్విషశల్యఘోణివర కాంతాసంతతిన్ గల్చినీ
మకరేంద్రాత్మజ! కోమలావయవసంపత్ప్రోజ్ఞ కాంత్యున్నతిన్ 100

## 29 నాగోపదేశము

కం॥ ఘనవస్తువు పాది నొసఁగ
బసవస్తుమాత్రంబు దప్ప నైకము చెను క్రి
యను నాచార్యుల పలి మిడె
చమునుఁడు దన్మగ్రిపలస నవి లభియింపన్ 101

తే॥ సీ॥ అపుడ శేషావతారు మీాఁదునఘుఁడైనని
పాదకైంకర్య మబ్బును బ్రహ్మకైన
గాని సన్నిధిగేమ చాలు గలుగు ముక్తి
జనుఁడు మాసలక యోా వెత్తిమనుజులారా. 102

కం. వనముల మెలఁగుచు వాయువుఁ
దినుచును గుబుసము ధరించి దివిజాంతకుఁపు
ద్వనజాంకముచే వెలుఁగుచుఁ
జనునే క్రోధమును గెలువఁజాల వురగమా. 103

ఉ॥ కోపము సున్న; లేదు పగ కోయు; నుళక్క-; !ద్విజిహ్వాభావమా
హా! పరికింప వర్తనమొయున్నను దిన్నని జేను; దన్నినన్
బాపము తేజిచూడ వటువంటి నిస్పహేంగా వలంతు రీ
చాపలయుక్తులా నరులజా డది సున్ము ద్విజోత్తమోత్తమా 10

శా॥ కాలంద్రోక్కిస నూరకుందురె యిసీ కాకోదరస్వామి; యి
ట్లేలల్ నీఘనశౌర్యమున్ దలఁప కట్టే మందప్రసంగంభం
బాలాకేత్వము దాకుకొమ్ము మహా నాగాయుంచుని తే ల్లే విష
జ్వాలాభీలమహోగ్రదంష్ట్రిల పటిష్ఠత్వంబదిం కేటికిన్. 10

చం॥ తిరమగుబత్తిఁ గోడ నిసుకింపుచు ధావిసుధార్థమష్టరై
సను లరుదెంచి మీాదు భవనస్థలిఁ గాన్కలొసంగ నిల్చినన్
గనికరిఁ జూడ్కు రత్తి నురసపరిధు శేఖరులార యిష్ట దు
ర్భరవరిధూర్గ్రిదంబహార్తిఁ బాపఁ గఠంగు వెఱుంగు కేఁడిటన్, 106

ఆ॥ గీ॥ మణులు గలుగుచుంత ఘనులయి పోయిరే
చేయిఁ జాప భయము; వేయియేండ్లు
బ్రతికియుందురైన ఫలమేమి? మీాకంటెఁ
బలుగురాలు మేలు పాములార. 107

ఆ॥ గీ॥ పెరిమఁ బాలువోసి పెంచి ముద్దిడువారి
గఱచి చను మహోపకారి వహహ!
యుట్టినీవు దవముచుట్టి వేఁడెదుసుమ్ము
వెడలఁ దీయునంత వెఱ్ఱిగలదె 108

30 — పల్వలాపదేశము —

మ॥ సరసాగ్రేసరుఁ డోట ధీరుఁ డపుటన్ సంతోష మేపార నం
బరమిందున్ గని సత్కళాన్వితుఁడు రాఁ బ్రాంచద్గతిం బొంగి యీా
ధరనర్ఘ్యంబగుటన్ సముద్రుఁడు భళి తాదృగ్విధుల్ వానికే
పరిగున్ బల్వలమా! భవాదృశులకా ప్రాపించు దద్భాగ్యముల్.

31 — మేఘాపదేశము —

చం॥ వినువక సర్వజీవుల కభీప్సితమిచ్చినదానశూరు నీ
రసగన నిన్నె కాని కవిరాడ్భయదాకృతి దానమిచ్చుచోఁ
గనుకట మానవా వెనుకఁ గాంచెము వెల్లఁదనంబు వేఁడెదన్
హసనము గాదు తత్క్రియ ఘనా! ఘుమమా త్యజింపుమా

32 — కతకాపదేశము —

తే॥ సీ॥ పంకసంకరమగునట్టి వారి కమల
పావనత్వంబు సమకూర్పఁ జాలువాఁడు
నాత్మహానిక నోర్చినయట్టివాఁడఁ
గతక దేశిక! నీవుఁ జక్కఁగాన నిప్పుడు. 111

33 — మూషకాపదేశము —

తే॥ సీ॥ ఓష్ఠ నెవ్వియ్యెనైనను నుర్వి గడన
యనుచుఁ గాపులసొత్తును నపహరించి
గడకు ఖలునకుఁ గొసఁగి మేన్ గ్రద్దకొసఁగి
గాంచితివె సౌఖ్య మెలుకా! రాకప్పు నవ్వ. 112

34 — ఖడ్గాపదేశము —

చం॥ అరరె మహోజ్జ్వలప్రభ నహర్పతి మించెదు నీయసీశ్వరుం
దరిదరిఁ జేరి భీతి నభయంబును గోరిన లేక వీక సం
గరమును గోరినన్ దెగువఁ గైకొని నాకపదంబు గూర్చు ను
ర్వరవరదానశూరుల కవశ్యము తద్విధులే కలాపముల్. 113

తే॥ సీ॥ స్వప్రతాప మగ్ని వారిపైఁ జూపిన
నాటిపోవు ఖడ్గమా యెఱింగి
రాతి నలుక జన దరాతులు వేఁడినఁ
దల్లిమీఁద వాడిచెల్లు నెట్లు. 114

35 — బకోటకాపదేశము —

శా॥ చంచత్సార తరంగిణీల హరికాస్నానంబుఁ జక్కర్చునో
దంచన్న వ్యమృణాలఖాదనముఁ దచ్ఛైత్యాచ్ఛనస్నాక్షికా
కించత్త్రైకతనుప్తిసౌఖ్యము జనుల్ గీర్తింప మున్నట్టి రా
యంచం జెందుట కో బకోటమ! యసూయాబుద్ధి నీ కేటికిన్. 115

36 — కుక్కుటోపదేశము —

ఉ॥ పేరిడ నాఘనుం దగున జెలవె యుంటివి వాని గాని యీ
ఘోరరణంబునన్ రిపులఁ గూల్చెదు నీమహసాక్రమంబు గ
న్నారఁగఁ జూడ సంశయము లాదె సయూరె కిరీటి హోమనా
హోరాత్ర లానసాంసమ యశోధన శోధన మింక నేటికిన్. 116

శా॥ కాంత ల్గానుము పత్ ప్రహారపతి! నీకున్ హోరనామంబు ప్ర
స్ఫీతంబై తగె దాని కర్హముగ నాభీశోరుపంభోళిధా
రాత్రీవ్రామృతచంచటు-దమహాత్మా కస్వైరభాసాధిపు
డేశోవం జనుదెంచు నెంచ వలదే యోలా వృకాటోపముల్. 117

కం॥ శూరత్వము నీకౌదవె న
పారయశోలతల కది యుపఘ్నము తగునీ
జారత్వము చోరత్వ ము
సారము లవి వాని విడువఁ జనుఁ గృకవాకూ. 118

37 — దుగ్ధసముద్రాపదేశము —

మ॥ పటుగాంభీర్య మఖండధీరతయు శుంభద్దానశౌరేయసా
త్కటభావంబును నీకు సొమ్ములు యథార్థంబౌ యశోరాశి కీ
వట తార్కాణ మయారె యట్టిది కదా యంచత్కళాశాలి రా
కట ఘోషించెదు నీ కసర్హ మరయంగా క్షీరవారాన్నిధీ. 119

38 — వజ్రాపదేశము —

సీ॥ బ్రహ్మజాతియందుఁ బ్రభవించి కీర్తికిఁ
బోల్పఁ బసుచు దేజమును వహించి
పురుషరత్నమనఁగ సరవి వజ్రమ నీవు
వాయు వేల గరళభావ మకట. 120

క॥ సతతక్రోధగసంబులను
నతికాఠిన్యంబు మాన నగునే నీ పి
క్షితి క్షత్రియ జాతిని ను
ప్పతిలినవజ్రంబ వాసిఁ బాసి వెలుఁగుమా. 121

39 — వ్యాఘ్రోపదేశము—

చం॥ దలముగఁ బిట్టరెట్టలను దద్దయుఁ బట్టెలు వెట్టి యాకలం
జలన మునంగఁ గట్టి ఫణిశాయిని బాడుము నీచు మానితిన్
ఫలము లొసంగు మంచు సముద్బోర్ధనఁ జేసెదు నేనెఱుంగుదున్
బులి భవదీయవైష్ణవము పొమ్ము కపీంద్రుఁడు నీకఁ జిక్కునే.

40 — సూకరోపదేశము—

కం॥ చందన పన్నీరాంభో
మందసువాసితము లీ సమంచితపాత్రల్
కందాశ్వసద్భోగికే
పందీ! నీకేల బురదబంటుకుఁ జనుమా. 123

41 — కళింగ శలాట్వుపదేశము—

కం॥ తిన్నదినిను కోయిగూరకె
టన్నను జిట్టులను గోసిరాగునన్మదిజా
యన్నలువురుఁ గనితగ్గక
యున్నారా పుచ్చకాయ యెచ్చముగాదె. 124

42 — మేఘోపదేశము—

తే॥ గీ॥ అండజమును నన్నదానాస్థ్మ లగుదు రనుచు
నొకనికడ నవ్వఁ గొని వచ్చియుర్వి సకల
జీవులను బ్రోచెదవు గాని చెప్పనేల
యొసఁగి తెలెనెఁ బోదని యొప్పదు ఘన! 125

# ఆంధ్రసాహిత్యపరిషత్తు

## ప్రతిష్ఠాపకులు.

శ్రీ శ్రీ శ్రీ రావు వేంకటకుమార మహీపతి సూర్యారావు బహద్దరు వారు సి. బి. ఇ., డి. లిట్., పిఠాపురం మహారాజులుంగారు.

శ్రీ శ్రీ శ్రీ వేంకటగిరి మహారాజావారు

శ్రీ శ్రీ శ్రీ బొబ్బిలి మహారాజావారు.

## ఉద్ధారకులు.

శ్రీ రాజా వేంకటాద్రి అప్పారావు బహద్దరువారు (జమీందారు, ఉయ్యూరు యెస్టేటు)

## అధ్యక్షులు.

మహామహోపాధ్యాయ, కళాప్రపూర్ణ, కవిసమ్రాడిత్యాది బిరుదాంకితులగు శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రిగారు.

## కార్యదర్శులు:

శ్రీ కిడాంబి రాఘవాచార్యులుగారు, ఎం. ఏ., బి. యల్.

శ్రీ సాహిత్యశిరోమణి, ఉభయభాషాప్రవీణ, చతుర్వేదుల సత్యనారాయణగారు, ఎం. ఏ., బి. ఓ. యల్.

## కోశాధ్యక్షులు:

శ్రీ ప్రతివాదిభయంకర పార్థసారథి గారు, బి. ఎ, యల్. యల్. బి.

శ్రీ ఏలేశ్వరపు వేంకటరమణ సుబ్బారావుగారు, బి. ఏ, బి. యల్.,

## కార్యనిర్వాహక సభాసభ్యులు:

శ్రీ కోకా శివనాథశాస్త్రిగారు

రా. సా. మాదిరెడ్డి సీతారామయ్య నాయఁడుగారు. బి. ఏ, బి. యల్.

శ్రీ కొమ్మిరెడ్డి కేశవ రామమూర్తినాయఁడుగారు, బి. ఏ.

,, వేదుల రామచంద్రకీర్తిగారు, ఎం. ఏ. (ఆనర్సు) బి. ఇడి.

,, ఈయుణ్ణి వేంకట వీరరాఘవాచార్యులుగారు, ఎం. ఏ.

,, ఎండమూరి వేంకటరమణగారు, ఎమ్. ఏ., బి. యిడి.

,, విద్వాన్ బులుసు వేంకటేశ్వరులుగారు, బి.ఏ.

,, సాహిత్యవిద్యా, భాషాప్రవీణ, చిలుకూరి పాపయ్యశాస్త్రిగారు

బండారు తమ్మయ్యగారు.